

ప్రభువు నామములో మీకు నా శుభములు. ఎన్నిక లేని నాచేత దేవుడు ప్రచురింపజేసిన ఎన్నో అద్భుత సాక్ష్యాలు అనేక చదువరుల జీవితాల్లో క్రీస్తు పట్ల ప్రేమను మేల్కొలిపాయి, ఆత్మీయ ఉజ్జీవాన్నిచ్చాయి. అనేకమందిని దైవసేవకై ప్రేరణనిచ్చిన సాక్ష్యాలకై ఆ దేవునికే స్తుతి, మహిమ, సవినయంగా సమర్పిస్తున్నాను.

ప్రతి విశ్వాసిపట్ల దేవుడు తన చిత్తమును నెరవేర్చుటలో శ్రద్ధ కల్గి ఉంటాడనే సత్యము నా జీవితంలో నెరవేరుట ఆ ప్రభుని కృపయే వయస్సు పరిమితిని దేవుడు చూడడు గనుక నా 60వ సంవత్సరములో ప్రవచనాత్మకంగా పుస్తక రచనలకై ప్రేరణనిచ్చి నాలుగు సంవత్సరాలలో తొమ్మిది పుస్తకాలు రచించి, సేకరించిన అనుభవంతో పదవ పుస్తకంగా ఈ గ్రంథాన్ని నన్నాదరించి అభిమానించిన పాఠకులకు అందిస్తున్నాను. ఈ తరంలో క్రీస్తు ప్రభుని సాక్షుల అద్భుత అనుభవాలు నాలో ఆత్మీయంగా నూతనాగ్నిని రగిలించి పక్షిరాజు వలె, కాలేబు వలె క్రీస్తుకై ఎదురుచూస్తు, సొమ్మసిల్లక నూతనబలంతో పరుగెత్తి సాగిపోయే ధన్యతనిచ్చాడు.

జ్ఞానుల కానుకలలో పరమార్థం గ్రహించి భయభక్తులతో క్రీస్తును వెంబడిస్తూ నిత్యత్వం చేరుకొనే ధన్యత ప్రతి పాఠకుడు పొందాలని నా ప్రగాఢ ఆకాంక్ష.

పాఠకులు క్రీస్తువంటి బంగారు మనస్సు కలిగి బంగారు సమయాన్ని క్రీస్తుకివ్వాలనీ, సాంబ్రాణి వంటి ధూప పరిమళం సాక్ష్యజీవితమై, బోళం అర్థం కలిగిన లోకాశలకు చనిపోయి పునరుత్థాన బలంతో క్రీస్తు పాదసేవ చేయాలని నా దీన ప్రార్థన.

అట్టి ధన్యతకై కనిపెడుతూ, ప్రభువు నందు

సదా మీ సేవలో


సోదరి గ్రేస్ విజయం

(gantagrace@gmail.com)

ప్రచురణ
ఫిలిప్స్ పబ్లికేషన్స్, శ్రీ సుందరరావు & శ్రీమతి గ్రేస్ విజయ,
డోర్ నెం. 47-2-7, లూర్థు నగర్, గుణదల, విజయవాడ - 520004, ఫోన్: 0866-2451783.

Gandhi Printers Cell : 92906 62821

# ఈ తరంలో క్రీస్తు ప్రభుని సాక్షులు



శ్రీమతి గ్రేస్ విజయ టియస్

# TELUGU CHRISTIAN FELLOWSHIP OF NEW JERSEY



Dearly beloved in the lord : Grace, mercy and peace to you from God the Father and his son Jesus Christ. "Beloved I wish above all things that thou mayest prosper and be in health even as your soul prospereth" (3John:2). Serve him with gusto and bring in a rich harvest of souls for our lord before he returns and I don't have to tell you that he is coming back very soon.

Iam grateful to God and to my cousin sister Grace vijaya tsappidi for this privilege to say a few things about this book she has produced and to congratulate her for the grace of god given her to come up these books for the edification of believers and people of other faiths as well. So far she had produced 4 books and sure many were blessed by these books. Now God once again enabled her to release this 5th edition like the previous ones to bless the readers again immensely. To God be the glory.

Hebrews 11th Chapter talks about God's people who were heroes of faith. Hebrews 12th Chapter Starts with these words "wherefore seeing we also are compassed about with so great a cloud of witnesses let us lay aside every weight and the sin which doth so easily beset us and let us run with patience the race that is set before us"

"Looking unto Jesus the author and finisher of our faith who for the joy set before him endured the cross despising the shame and is set down at the right hand of throne of God"

These verses tell us of the importance of God's witnesses for us to give us guidelines as to how to to run our races patiently to the finish line looking unto Jesus the author and finisher of our faith. Ofcourse He wants us to be careful about casting aside every weight (God does not want us to carry them but sadly some of us do) and to be watchful about the sins that easily besiege us (again God does not want us to be in that situation but unfortunately some do not being careful).

Eventhough we can't add anymore names to Hebrews chapter II God has many witnesses since then and the list goes on and on. Testimonies of God's people edify not only believers and more so makes believers of non-believers. Sister Grace vijaya understood the life transforming power of Jesus Christ through testimonies and started collecting them to put into the hands of people in a book form. This is a very effective ministry God has given her and she is being very faithful to this task. My prayer for her is that God will continue bless her ministry through her books and that many names will be written in the Lamb's Book of life.

I used to publish testimonies of people of other faiths who have accepted Christ lord and savior in a magazine annually in connection with christian family conferences that God enabled me be involved in but presenting many in a book form is really wonderful and I admire her for that evangelistic work. May God bless her works.

Your servant in Christ
Bro. David Chigurupati.

## అంకితం

నాకు అత్యంత ప్రియమైన ఆప్తుడు, నా రక్షకుడు, నన్ను క్రీస్తు ప్రభుని సాక్షిగా నిలిపి, నా హృదయాధిపతిగా నిలిచిన దేవుని పాదములకు నా పదవ పుస్తకాన్ని అంకితము చేస్తున్నాను. రెండవ స్థానంలో ఎందరో అభిమానులు, ఆత్మీయులు స్వయంగా, ఫోనుల్లో, ఇ-మెయిల్ ద్వారా అభినందనలతో ప్రోత్సాహాన్నిచ్చిన చదువరులకు అంకితమిస్తున్నాను.

చివరిగా చెరగని నవ్వులతో అతి భయంకర కాన్సరు వ్యాధితో పోరాడి ఈ దేవుడి చ్చిన శ్రేష్టమైన తమ జీవితంలో మమతా సమత మంచికి క్రొత్త పేరిచ్చి స్వకీయులకు అనేకులకు క్రీస్తు ప్రేమలో క్రొవ్వొత్తిగా కరిగిపోయి కనుమరుగయిన నా ప్రియమైన సన్నిహితులు గ్లోరీరాజ్, వర్జీనియా సుగుణ, గ్రేస్ సుహాసిని, ఎలిజబెత్ వదినమ్మ వీరి అకాల మరణంవల్ల నా గుండెల్లో సన్నని బాధతీరుటకు వారికి అంకితమిస్తున్నాను.

## E-mail Compliments

Dear Madam,

I greet you in the name of Lord Jesus Christ. I saw your precious priceless tremendous work in your books ( Jesus Witnesses of this generation etc.) when I was searching eagerly for spiritual food in the Net.The fruits of your great (long lasting) work are seen now in your books. I filled with a great joy and inspiration. God people shine themselves like a light and they make others to shine . You are a light lit by the God. How blessed are you. My name is Ravindra , 44 years old, working as Asst. Div. Engineer in Railways, Vijayawada. I blessed with two daughters. Though my mother and wife accepted Jesus long ago, I did not try to know about Jesus. In 2006, one night I saw Jesus face with thorny crown and shedding blood in dream. He was saying with sweet pleasant voice " I can not bear these pains" and then disappeared. I did not find the meaning immediately. After two days I decided to read the Bible. While reading, my eyes were opened . I realized and found the truth. I left all un wanted things gradually . I have been seeing many amazing things in my dreams. Now I am not interested to see the news paper also. I watch only gospel TV shows. Day by day my thirst and hunger increasing in Jesus Christ. Till today, I have not gone to any church . My inner voice warns me. Now after reading your books I want to go to church and take baptism. I am waiting for this happy moment. Thank you very much madam. I pray God to bless your family abundantly. Praise the lord.

Your Sincerely,
Ravindra.

# ముందుమాట

## సాక్షుల పరిచయం

క్రీస్తు ప్రభు నామమున మీకు శుభములు, వందనాలు. ఈ తరం సజీవసాక్షుల సేకరణలో నా ప్రభువు నా వృద్ధాప్యములో చేయూతనిచ్చి నా ఈ సాక్షుల అద్భుత అనుభవాల ప్రభావంతో ఆత్మీయ పరిపక్వతతో దేవుని ఆరాధించే ధన్యతనిస్తున్నందుకై ఆ ప్రభునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. ప్రతి సంవత్సరము అమెరికా నుండి మన ప్రాంతాన్ని చేరి ప్రియులను దర్శించి అనేకులకు క్రీస్తు ప్రేమను వాక్యపరిచర్య ద్వారా, చిరుకానుకల ద్వారా స్వచ్ఛంద సేవలు చేయగల్గుచు పుస్తకమును ప్రచురించే కృపనిచ్చారు. నా ఈ భారాన్ని నా ముగ్గురు సంతానము సహకారాన్నిస్తున్నారు. వారితో చేయి కలుపుతూ నాకు అతి ప్రియమైన వ్యక్తులు చిరుకానుకలతో నా ఈ పర్యటనను సఫలం చేసిన వారికి నా నిండు కృతజ్ఞతలు. గ్లోబల్ తెలుగు వారి అధినేత అమెరికాలో తెలుగు వారి సమైక్యతకు సదా పాటుపడే డాక్టరు చిగురుపాటి డేవిడ్ అన్నయ్య నా ప్రతిపుస్తకాన్ని అందుకొని అభినందిస్తున్నారు. పదవ పుస్తకానికి అభినందన, ఇ-మెయిల్ ద్వారా అందించి నన్నానందింపజేసిన అనుభవంకైనా నిండు కృతజ్ఞతతో దేవునికి అన్నయకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

www.uecf.net వెబ్ సైట్ ద్వారా అనేక ప్రాంతాలలో పుస్తక పరిచయం ద్వారా ఎందరో అభినందనలకు ఆధారమైన ప్రెసిడెంట్ గారైన జాషువా ఫణిగార్కి నా ప్రత్యేక కృతజ్ఞత. ఆర్థికంగా నా భారాన్ని పంచుకొనుటకై స్వచ్ఛంద సేవలకై సహకారాన్నిచ్చిన జాషువా ఫణి, హవీలా ప్రభాకర్ కుటుంబం విజయ్ పెయ్యల, చెల్లి రత్న, డాక్టరు సుశీలక్క మార్గరేటక్క, ఆర్జాలు, శ్రీ రవీంద్ర, శ్రీ విశాల్‌గారి ప్రేమ కానుకలతో క్రిస్మస్ పండుగల సమయంలో కొందరి అనాథలకు వస్త్రాలందించుట వాక్యపరిచర్యలో చిరుకానుకలు పుస్తక ముద్రణలో అమితానందానందించు భాగ్యం పొందాను. ఆ ప్రభునకై స్తుతిమహిమ. gantagrace@gmail.com.

ప్రభుని కృపలో ఎందరో సాక్షుల పరిచయాలు స్వయంగా కలుసుకొన్నవారు. పుస్తకాల్లో సేకరించిన వారు ఇ-మెయిల్ ద్వారా పొందుట, ఫోన్ ద్వారా వినివ్రాయుట ఈ సువార్త మకరందాలను తేనెపట్టులో తీయదనం విభిన్న సుగంధపుష్పాల పరిమళం గల ఈ ఆత్మీయకదంబమాలలో సాక్షాల సారం తప్పక ఆత్మీయ శిఖరాలను చేర్చుతుందని దృఢమైన విశ్వాసముంది.

1. అమెరికాలో విలువైన ఆత్మీయ సేవలనందించు అనంతకుమార్ గారి సాక్షం యవ్వనస్తులకు దైవసేవ పట్ల అభిమానాన్ని పెంచగలదు.

2. కార్తీక్ జీవితం ఒక దివ్యాద్భుతం. వీరి కుటుంబ విశ్వాసం నేటి తరానికి అధ్యాత్మిక మేల్కొలుపు.

3. అమెరికాలో జీవిస్తూ గమ్యం లేని జీవితంలో 700 క్లబ్ టి.వి. ప్రోగ్రాం జీవితాన్ని మార్చిన వైనం. అది రాజశేఖర్‌గార్కి క్రీస్తు పాద సేవకు నడిపించు రీతి అద్భుతమైన ఆశ్చర్యం కల్గించే సాక్షం.

4. విద్యావంతుడై అధిక సంపాదనలో సంతోషం లేక క్రీస్తు పరిచర్యలో ఆనందించు అగ్ని వంటి అభిషేకంగల ఫోర్టుగారి సాక్షం అనుసరణీయం.

5. స్నేహితుల ఆప్యాయత, హెచ్చరికలు జీవితాన్ని మార్చగలవని తెల్పు అభిమన్యు సాక్షం. అవసరాలన్నీ తీర్చు ప్రభువుని కృపను తెల్పుతుంది.

6. పసిపాప మరణస్థితి యేసు నామం శక్తితో సురేష్ దంపతులు క్రీస్తును అంగీకరించి మంచి ఇంజనీరుగానుండుటకున్నా క్రీస్తుకు మంచిసాక్షిగానుండుట ధన్యమని నేర్పిస్తారు.

7. వివాహ వ్యవస్థలో దేవుని సంప్రదించు రీతి దేవుని అద్భుత సహాయాన్ని సూటిగా బోధించే విశ్వాస వీరుడే రవీంద్ర.

8. డేవిడ్‌గారు కడు దీనస్థితిలో నుండి పైకి తననెత్తు ప్రభువునియు చేతబడి శక్తులను యేసు నామంలో దూరపర్చుదువని తెలియచెప్పు సాక్షిగానున్నారు.

9. ప్రార్థనా బలంతో బాల్యం నుండి క్రీస్తును వెంబడించి ప్రతి అవసరాన్ని విశ్వజయంలో అందుకున్న విశ్వాస వీరవనిత హవీలా విద్యలో, వివాహంలో భర్తను పొందుటలో బిడ్డను కోరినట్లు పొందిన ధన్యత ఆశ్చర్యాన్ని కల్గించకమానదు.

10. తల్లి అసహాయస్థితిలో నుండగా బాల్యంలో క్రీస్తు దర్శించి గొప్ప సాక్షిగా శుభవార్త పరిచర్యలలో దేవుని సేవచేయు విశ్వాసి లిల్లీగారు.

11. అసాధారణ శక్తి గల ఒక సామాన్యుని నడక వ్రాసిన అజర్యాగారు చికాగోలో భార్య శశికళ హిందు మతం నుండి క్రీస్తును నమ్మిన విద్యావంతురాల్ని పొంది శుభవార్త పరిచర్యలో రక్షణ స్వరం అనే పేరున ప్రతి బుధవారం ఉదయం 6.00 గంటలకు అమెరికాలో రాత్రి 8.30 వరకు లభించే సందేశాలు, ఆదర్శాలు వీరి ఇమెల్ azariahbs@ yahoo.com. చికాగోలో అజరయ్య, శశికళ స్నేహితురాలు లక్ష్మి సాక్షాన్ని అందించారు. అజరయ్యగారి తల్లి సుశీలగారు వారి భార్య, అక్కగారు సంఘస్తులైన రమణగారు హైమావతి, మేరీ, వరలక్ష్మిగార్లు వారి సాక్షాలు అందించారు. నెలవారీ ఇంగ్లీషు పత్రికలు గైడ్‌పోస్టు వారి సాక్షాలులో శెల్బీస్కాట్, దెబోరా, రసెల్, వారెన్, కెరోలీనా, సెమ్ కెనడా, ఎవలిన్, జిమ్, జిమ్మీ, కెన్, మారిసన్ వీరి అద్భుత సాక్షాలు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి. బ్రియాన్, బెన్, మిల్లరు, సేమ్ ఫ్రాలిక్లెన్ వాల్టెన్‌గారి గొప్ప రచనలు పుస్తకరూపంలో విసిడిలుగా సిద్ధమవుతున్నాయి. క్లుప్తంగా వారి అపూర్వ అచంచల విశ్వాస పరిచర్య ఆధ్యాత్మిక మెళుకులనిస్తాయి. న్యూజెర్సీ సెల్‌ఫోన్ ప్రార్థనలలో పరిచయమైన ఆర్జాలుగారు వారి సాక్ష్యాన్ని వినయంగా అందించారు. ప్రపంచ

ప్రఖ్యాతిగాంచిన పండిత రామా బాయిగారి సేవలలో తరించిన కొందరి విశ్వాసుల సాక్షాలు వారి అద్భుత త్యాగపూరిత సేవలో కుముదిని, సరోజ, సుహాసిని, కిరణ్, స్వప్న జీవితాలు కళ్ళ నీళ్ళు తెప్పిస్తాయి. ఒకసారి తెలుగు సమావేశంలో యు.యి.సి.యఫ్ ఆదివారం ఆరాధనలో పరిచయమైన రూబీ అనే అమ్మాయి వారి తల్లిదండ్రులైన థామస్‌రెడ్డిగార్ని స్నేహితులు ప్రమీల, అభిమన్యు సాక్షాలందించగా నా పుస్తకాన్ని అధిక యు.ఎ.సి.ఎఫ్. ఆరాధనలో ఆసభ్యులకు నా పుస్తకాన్ని చదువుకోమని ఇవ్వగా అత్యానంద భరితులై మేము మా జీవితాలలో దేవుడు చేసిన గొప్ప మేళ్ళను వ్రాస్తాము అందరూ తెలిసికొనే రీతిగా అయోగ్యులను యోగ్యులను చేసిన దేవునికి ఈ రూపంగా కృతజ్ఞత తెల్పాలని వారం రోజులు ఓర్పుతో నన్ను దర్శించి నోటితో చెప్పిన విశాల్‌గారి సాక్షాన్ని వ్రాయగల్గాను. వారి జీవితాలు ధన్యము జయలక్ష్మిగారు హవీలా ప్రభాకర్ తల్లిగారు తల్లిభక్తి జీవితం వివరణను బట్టి అణిముత్యంగా నిలిచిన హవీలా ధన్యురాలు ఫోను ద్వారా పరిచయమైన విశ్వాసి భారతిగారు సహవిశ్వాసులతో ఫోను ప్రార్థనలలో ఉత్సాహపర్చు విశ్వాసి ప్రేమ విజయ్ అనే దాతుర్యంగల విశ్వాసుల తల్లి బంగారు రాజుగారు మేము స్వంతంగా నిర్మించిన యెహోవా ఈరే మధిర సమీపంలో చర్చివారి ద్వారా పరిచయిమైన మంచి విశ్వాసి స్వయంగా వారి సంఘాలలో బలపరు స్తున్నారు. వారి సంఘంలో పరిచయం (సభ్యులను) నండూరి పద్మగారు మార్తమ్మగారు ఇ-మెయిల్ ద్వారా అందిన సాక్షాలు స్టీవెన్‌బాబు గారిది అనేకులకు స్ఫూర్తినిస్తుంది. ప్రార్థనా శక్తి వాక్య ప్రభావము కన్నీరు పరిశుద్ధాత్మ మన యుద్ధోపకరణాలని ఒక భక్తుని మాట 2 కొరింథి10:4 లో మన యుద్ధోపకరణాలు దుర్గాలను పడద్రోయగలవి అనేక అసాధ్యాలను సుసాధ్యం చేస్తాయి. సామాన్యులైన గొల్లలను సాక్షులను చేయగలదు. గొర్రెలుకాచే దావీదును రాజుగా చేయగలదు. జైలు బాధితుడైన యేసేబును ఫరోవంటి అధిపతిగా మార్చగలదు. చేపలు పట్టే శిష్యులను మనుష్యులను పట్టు జాలరులుగా రూపొందించగలదు. ఇదే ఈతరం క్రీస్తు యేసుసాక్షాలు. ఈ ప్రచురణలో సహకరించిన గాంధీగారు వారి సాంకేతిక నిపుణులకు నా నిండు కృతజ్ఞతలు చదివే మీ అందరికీ ప్రభువు అనుగ్రహం సదా కోరుతూ...

సదామీసేవలో

**సోదరి గ్రేస్ విజయ**

# విషయసూచిక


| | |
|---|---|
| 1. దేవుని అద్భుత కృప నన్ను తాకింది | 1 |
| 2. మనకు జీవమైయున్న రక్షకుడు ప్రభు క్రీస్తే | 4 |
| 3. వెదకి నన్ను రక్షించిన క్రీస్తును వెంబడించుట నాభాగ్యము | 9 |
| 4. అగ్ని వంటి పరిశుద్ధాత్మాభిషేకంతో  సేవ చేయు సేవకుడు | 13 |
| 5. అభి, అభీష్టాన్ని అద్భుత రీతిగా మలిచిన ఆశ్చర్యకరుడు యేసు | 17 |
| 6. గొప్ప విద్యాభ్యాసం మించినదే రక్షకుని సేవ ధన్యమని నేర్వారు. | 22 |
| 7. ఎన్నికలేని నాకు క్రీస్తు రక్తం ద్వారా రక్షణ భాగ్యాన్నిచ్చారు | 24 |
| 8. అయోగ్యుడను, హానికరుడనైన నన్ను యేసయ్య రక్షించారు | 29 |
| 9. అడిగినవన్నీ పొందనున్న క్రీస్తు విశ్వాసిగా నన్ను నిలిపారు | 35 |
| 10. మట్టి విగ్రహాల నుండి విడిపించిన క్రీస్తు నా ప్రభువు | 43 |
| 11. అయోగ్యుడనైన ........................ నన్ను రక్షించాడు. | 49 |
| 12. అసాధారణ శక్తి గల దేవునితో ఒక సామాన్యుని నడక | 50 |
| 13. మన బలమైన దేవుని గానము ........................ నా రక్షణ కర్త | 62 |
| 14. దుష్టశక్తులపై అధికారమున్న క్రీస్తు నా ఆదరణ కర్త......... | 66 |
| 15. ఆత్మతో పాడగలను క్రీస్తుతో సాగిపోగలను | 68 |
| 16. ఈ నాటిదినము నీ దానము దేవా | 73 |
| 17. రెక్కలు లేని దూతలు - పరిచర్య | 76 |
| 18. అడ్రస్ లేని వ్యక్తి సహాయం చేసాడు | 77 |
| 19. కేన్సర్ వ్యాధి కరుణతో నిండిన కార్యాలకు కారణమయింది | 79 |
| 20. కేరోలీనా కలలు క్రీస్తు కరుణతో రాణించాయి | 83 |
| 21. క్రీస్తు కృపలో క్రొత్త జీవితం | 85 |
| 22. నిన్ను విడువను ఎడబాయను ............ నా ప్రభువు | 88 |
| 23. అన్యదేవతల పూజలన్నీ వ్యర్థమని నేర్చిన సజీవరక్షకుడు క్రీస్తు | 93 |
| 24. అద్భుతమహాత్యముగల క్రీస్తు నారక్షకుడు | 97 |
| 25. ఆధునిక యుగంలో అద్భుత స్వస్థత | 101 |
| 26. అంగవైల్యము దేవునిసేవకు ఆటంకము కాదు....... | 107 |
| 27. ఎన్నికలేని నన్ను ఎత్తైన స్థలములో నిలిపి ......... | 111 |
| 28. భయపడరాదు క్రీస్తు విశ్వాసి .................. | 120 |
| 28. కష్టాలు చీకటి కన్నీటి లోయలలో .................... | 126 |
| 29. లిలియన్ డూయర్కెసెన్ | 132 |
| 30. మిస్. ఎల్సి | 132 |

31. దీనులకు అండదేవుడు 135
32. దేవుడు నిర్ణయించిన వివాహం ఘనమైనది 140
33. ముత్యము కంటే అమూల్యమైనదేమి? 142
34. సందేష్ ఇచ్చిన సందేశము 145
35. కన్నీటి లోయలో కమనీయగానం 146
36. కలలు నిజము చేసిన క్రీస్తు స్తుతిపాత్రుడు కల నిజమాయెను. 147
37. అభాగ్యులకు అమ్మ 148
38. మట్టిలో మాణిక్యాన్ని 151
39. జీవితం ఎంతో విలువైనది 155
40. కిడ్నీ దానం దైవాదేశం 158
41. అతనొక్కడు దైవసేవకుడు 161
42. అవ్యవస్థమైన నా జీవితాన్ని సరిచేసిన 165
43. పక్షిరాజు యవ్వనాన్నిచ్చు దేవుడే............ 169
44. నా జీవితానికి క్రొత్త అర్ధానిచ్చి రక్షణానందాన్ని................ 173
45. తల్లి ప్రార్ధన అద్భుతాలకు ఆధారము 179
46. అద్భుతాలు చేయు దేవుని ఆరాధిస్తూ క్రీస్తుని ఘనపర్చుట.......... 183
47. మరణము తప్పించుటకు సమర్ధుడగు క్రీస్తును కీర్తిస్తాను 185
48. అసాధ్యమైన గొప్ప కార్యాలు చేయు క్రీస్తు నమ్మదగినవాడు 189
49. వెదకి నన్ను పిలిచి రక్షించిన క్రీస్తు సజీవుడైన నిజదేవుడు 190
50. పాస్టర్ స్టీవెన్‌బాబు గారి రక్షణ సాక్ష్యం 195
51. పరిశుద్ధాత్మతో సంపూర్ణ సమర్పణ కల్గిజీవించుట 205
52. అవధులులేని ఆత్మాభిషేకము 210
52. అవధులులేని ఆత్మాభిషేకము 214
54. స్వస్థతనిచ్చి రక్షణనిచ్చిన రక్షణ కర్త నా క్రీస్తు 223
55. ఫలించే కొమ్మగా నిలిపిన క్రీస్తు నన్ను సాక్షిగా మార్చారు. 225
56. ఆశ్చర్యకరుడు - మన అద్వితీయ దేవుడు 230
57. యెహోవాఈరే 235
58. తొందర చేసే క్రీస్తు ప్రేమ - హైడా బెకర్ 240
59. ప్రార్థన జవాబుని ఇస్తుంది - లిండ్సే రాబర్ట్ 245
60. దేవుడు రహస్యంగా సేవించదగువాడు కాడు - రిచర్డ్ రాబర్ట్ 247

***ఈ తరంలో క్రీస్తు ప్రభుని సాక్షులు*** ***వెల : రూ.40/-***

ప్రచురణ : ఫిలిప్స్ పబ్లికేషన్స్
**శ్రీ సుందరరావు & శ్రీమతి గ్రేస్ విజయ**
డోర్‌నెం.47-2-7, లూర్ధునగర్, గుణదల,
విజయవాడ-520 004.
ఫోన్ : 0866-2451783

**గాంధీ ప్రింటర్స్**
డోర్‌నెం.61-8/6-1, కోటినగర్, పోలీస్ కాలనీ,
కృష్ణలంక, విజయవాడ-520 013.
సెల్ : 92906 62821, 97043 96596



# 1. దేవుని అద్భుత కృప నన్ను తాకింది

**- అనంతకుమార్, అమెరికా**


"సహాయము చేయుటకు నీ కన్నా ఎవరూ లేరు" కనిపించని పెనుచీకటిలో నమ్మకమే ఆధారం. అబ్రాహాము దేవుడ్ని నమ్మాడు. కంటికి కన్పించేదాన్ని ప్రక్కకు పెట్టాడు. అనుమానాల్ని విడనాడి దేవుని నమ్మ సాగిపోయాడు. విశ్వాసులకు తండ్రి అని పేరు మిగుల్చుకొని ధన్యుడయ్యాడు. నా పేరు అనంత్‌కుమార్ నేను విగ్రహాలు పూజించే హైందవ కుటుంబంలోనే జన్మించాను. అబ్రహాము అందుకున్న పిలుపువలె నేను క్రీస్తును నమ్మి వెంబడిస్తున్నాను. బాల్యంలో హిందూ సాంప్రదాయాలన్నో పాటిస్తూ అన్యాచారాలతో రాజీపడి అదే వాస్తవమని నమ్మిన నాన్నగారు ఆర్మీలో పెద్ద ఉద్యోగం చేసేవారు. ఇద్దరు సోదరులు, ముగ్గురు సోదరీ మణులుగల్గి ఆనందంగా సాగే కుటుంబంలో గడిపాను. మాకందరికీ తృప్తిగా అవసరాలన్నీ తీరిస్తూ అతిశ్రేష్టమైన విధ్యాలయంలో విధ్యాభ్యాసం చేయు ధన్యతనిచ్చారు. కేంద్రీయ విద్యాలయంలో గొప్పవారు. డబ్బుకట్టి చదివే మంచి వాతావరణంగల సంస్థలలో విలువైన బాల్యం గడిపాను. నా 12వ ఏట అనుకోని దుర్ఘటన ఎదుర్కొన్నాను. నా జీవిత గమ్యాన్ని చెదర గొట్టింది. మేము నివసించే ప్రాంతానికి సమీపంలో నున్న నాగపూర్ అనే పెద్ద పట్టణం చూడడానికి నాన్నగారు నన్ను తీసుకొని వెళ్ళారు. నాన్నతో ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉండింది. ఎన్నో ప్రశ్నలకు ప్రేమతో ఓర్పుతో అందించే జవాబులతో నాన్న భుజంపై పరిసరాలు పరికిస్తున్న మా మోటారు సైకిల్‌ను వేగంగా ఢీకొన్న మరొక వాహనం మమ్ములను ఛిన్నులను చేసింది. రక్తపుమడుగులో ఇద్దరం పడిపోయాము. నాకు ఒంటి నిండా గాయాలలో ఎముకలు విరుగుట పుర్రెపగులుట మూడు రోజులు అపస్మారక స్థితిలో పడివున్నాను. 3రోజులు చెవుల గుండా రక్తము స్రవించింది. నేను బ్రతికే ఆశలు డాక్టర్లు లేవని చెప్పేసారు. ఆపరిస్థితులలో నేను ఉన్నాను. నాన్న మరణించారన్న వార్త నేను కోల్కున్న తర్వాత తెలిసి భయాక్రాంతుడను అయ్యాను. నాకు మెళకువచ్చి సృహతెలిసాక ఒంటి నిండా కట్లుతో నిస్సహాయి స్థితిలో పడిఉండగా నన్ను ఒక ప్రశ్న వేధించింది "అనంత్ కుమార్ నీవు నాన్నతో పాటు చనిపోయి వున్నచో ఎక్కడికి వెళ్ళేవాడివి? మరణంతర్వాత నీ స్థితి ఏమి?" క్రమంగా ఆరోగ్యం పుంజుకున్నాను. ఒక్క పూర్తి సంవత్సరము రోగిగానే ఉన్నాను. పైకప్పుకూడా చూడలేని నిస్సహాయస్థితిలో ఉండేవాడిని. తల గుండ్రంగా తిరిగి పోయేది. మేమునమ్మిన దేవతలను పూజిస్తూ నాలో కలవరాన్ని నిమ్మళపర్చుటకై అర్పణలతో పూజలు చేస్తూ మత గ్రంధాలు చదువుట

ఆరంభించాను. ఏదోకాస్త నెమ్మది పొందినట్లు భ్రమపడ్డాను. నాకు ప్రమాదము జరిగినప్పటి వయస్సు 12 సంవత్సరాలు, 16 సంవత్సరాల వరకు నా స్వంత ఆలోచనలతో సతమత మయ్యేవాడిని. జీవితానికి అర్థము వెదకుట ఆరంభించాను. మా నాన్న అధికంగా ప్రేమించే జ్ఞాపకాలతో ఆయన ఆకస్మిక మరణం చూస్తూ నేను అద్భుతంగా సజీవుడనై యుండటను బట్టి ఆశ్చర్యపడేవాడ్ని ఆరోజుల్లో మా పెద్దక్కయ్యకు వివాహం జరిగింది. కాన్పూరులో కాపురముండేవారు. నేను నా విధ్యాభ్యాసాన్ని కొనసాగించాలనే ఆశలో అక్కయ్య దగ్గర ఉంటున్నప్పుడు దేవుడు నన్ను గుర్తించుకొని తన బిడ్డగా సేవకు సిద్ధపర్చారు. ఆమె కాపురము కాన్పూరులో స్థిరపడింది. అక్కడ మంచి స్కూళ్ళు ఉంటాయని నా చదువు పూర్తిచేయదలచాను. ఆస్థలంలో మంచి ఉపాధ్యాయాలలో క్రైస్తవ విశ్వాసములో నున్న డానియేల్ సింగ్‌గారు అనే ప్రేమగల వ్యక్తిని కలిసాను. (అపో :13:47) "నీవు భూదిగంతముల వరకు రక్షణార్థముగా ఉండునట్లు అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను. ఈ వాక్యము నెరవేరునట్లు దేవుడు కొందరిని రక్షణాను భవంలోని కొన్ని చేదు అనుభవాల ద్వారా రప్పించగలరనియు (లూకా : 3:6) ప్రభువు మార్గము సిద్ధపర్చుటకు ఆయన త్రోవలు సరళం చేయుటకు (నహూము : 1:15) "సువార్త ప్రకటించుచూ సమాధాన వర్తమానము తెలియజేయు వారి పాదములు పర్వతముల మీద కనబడుచున్నది. పర్వతముల మీద మాత్రమే కాదు. ప్రతి స్థలంలో వారి పాదాల జాడలను బట్టి ఎందరో అన్యులు ప్రభావితులగుట దేవుని చిత్తము నా జీవితం గననీయమైన మార్పుతో స్పందించుట ఆరంభించింది. డానియేలుగారి సందే శాలు సువార్త నాసున్నితమైన గాయపడిన హృదయానికి ఊరట కల్గించింది. క్రీస్తు జన్మము ప్రవక్తల ప్రవచనాల నెరవేర్పు ఆయన సుబోధలు నలిగిన వారిని దృఢపర్చుట ఉప్పు వెలుగుగా జీవించాలని హెచ్చరించుట, చివరకు మరణము శ్రమలు ఆయన దెబ్బలచే స్వస్థత 3వ దినాన తిరిగి లేచిన గొప్పఅనుభవాలు పరిశుద్ధాత్మ ఉనికి ఇవన్నీ నన్ను ఆకర్షించాయి. ఈ రీతిగా రెండు నెలలుగా బైబిలు బోధలతో ప్రభావితమయ్యాను. నేను పాపినని గ్రహిం చాను. నాకు రక్షకుడు కావాలని తపించాను ఆక్షణంలో ఆరాత్రి ప్రభువైన క్రీస్తు చెప్పిన శక్యమైన శాంతితో నింపారు. ఆరోజు నుండి హిందూ దేవాల యాలకు వెళ్ళుట మాని వేసాను. అర్చణపూజలు, పలహారాలు ఇవ్వడం అనవసరమని భావించాను. ఇవ్వడం అనవసరమని భావించాను. మోకరించి డానియేలుగారి ఇంట్లోనే దేవుని ముందు క్షమాపణ అడుగుట ప్రారంభించాను. నా కండ్లు మూసికోగానే నాముందు టివి తెర కన్పించింది. నాగతమంతా ముందుగా కన్పించింది. అతివేగంగా నా గత జీవితఘట్టా లన్నీ కన్పించగానే దేవుని క్షమాపణ అడిగి కన్నీటిలో మొదటిసారిగా



పశ్చాత్తాప హృద యంలో వేచియుండగా క్రీస్తు అద్భుతంగా నన్ను దర్శించారు. సిలువపై వ్రేలాడు క్రీస్తు ప్రకాశవంతంగా కన్పించారు. అవి అతి అద్భుతక్షణాలు మరపురాని అద్భుత జ్ఞాపకాలు అత్యానంత భరితుడనై, గొప్పశాంతి నాలో నిలిచింది. మరణ భయము నాలో నుండి తొలిగింది నాకు లభించిన క్రొత్త జీవితము ఆ అనుభవం వల్ల నా హృదయంలో క్రీస్తు పట్ల ప్రేమ నన్ను బలవంతం చేయగా ఆయన గూర్చి ప్రకటించాలన్న తపన నన్ను దహించగా అనేక కరపత్రాలు గల సువార్త వీధులలో సిగ్గుపడనక్కరలేని సేవకునిగా తిరిగి అందించుటలో పరమానందాన్ని పొందేవాడిని. పల్లెటూరి వీధులలో సందులలో క్రీస్తేదేవుడని ప్రకటించసాగాను. ఈ ఉత్తరభారత దేశంలో 10పూర్తి సంవత్సరాలు పనిచేసాను. నేను చదివిన ఉన్నత విద్యాభ్యాసం నాకు ఆనందాన్నివ్వలేదు. సంపూర్ణ సువార్తలో గల సంతోషం వల్ల ఆర్మీ సండేస్కూల్లో క్రీస్తు బోధలు చేస్తూ 1985వ సంవత్సరంలో క్రీస్తు ప్రతినిధి సంస్థలో సేవను ఆరంభించాను. 1986లో క్రీస్తు సువార్తకునిగా నిలిచి ప్రముఖ సువార్తీకుడు బిల్లీ గ్రెహీముగారు నిర్వహించు కార్యక్రమాల్లో తర్జుమా చేయు వ్యక్తిగా ఆస్ట్రర్‌డామ్ నందుపని చేసాను. ఇండియలో వివిధ రాష్ట్రాలలో సేవ చేయగల్గాను. ఆతర్వాత రేడియో ద్వారా ప్రసంగాలు చేయుధన్యత నిచ్చారు. దాదాపు 20 దేశాలపైగా దర్శించే ధన్యత లభించింది. క్రీస్తు సువార్త ప్రకటించు ధన్యత చాలా గొప్ప ఆనందాన్ని మిగుల్చగలదని అనుభవం ద్వారా తెలిసింది. అమెరికా దేశానికి దేవుడే ప్రత్యేక నడిపింపు ద్వారా వేరు చేసాను. నాతో నాభార్య అడెలిన్ వుండగా నాకు సేవలో చాలా గొప్ప సహకారాన్నిస్తూ మేముకలిసి మంచి సేవలు చేయుధన్యత లభించింది. వివిధ విశ్వాసముగల విభిన్న వ్యక్తులతో కలిసి దేవుని సేవ చేయుట ఆశక్తి కరంగా ఉంటుంది. ఎందరో పాస్టర్లతో పెద్దలలో అధికార్లతో, స్నేహితులతో వీరందరి అన్యోన్యసహకార ప్రోత్సాహాలతో అనేక మంచి కార్యక్రమాలు సంసిద్ధం చేయుట అనేకును ఆహ్వానిస్తూ ఆత్మీయ మేలునందించుట దేవుని పరిచర్యలో ఒక ప్రత్యేక భాగమై ఉంది. చదువరీ మనమంతాకలసి క్రీస్తు తెలియని వారికి క్రీస్తు సువార్త నందించుటలో ఆనం దించుటకు ఏర్పరచుకున్న ప్రభువైన క్రీస్తుకు కృతజ్ఞతకల్గి ఉందాము. నా అనుభ వంలో నిజదేవుని ఆశ్రయించి నమ్మకం పెంచుకుంటే ఓపికతో ఆయన చిత్తము కనిపెట్టగల్గితే అఖండశక్తిని ఆ క్రీస్తు కృపతో మనకందించే అవకాశాన్ని మనము ఆ ప్రభువునకిచ్చిన వారమవుతాము. అట్టి కృప మీకు నాకు సదానిలిచి ఉండాలని నా నిరంతర ప్రార్థన హల్లెలూయా ఆమెన్. "పలువిధ పథములరసి ఫలితమేమీ కానలేక సిలువ ఎదుట నిలిచాను సిలువే నాకు నిరంతరము శరణం ఆయన కృప నాకు చాలును"







## 2. మనకు జీవమైయున్న రక్షకుడు ప్రభు క్రీస్తే

- కార్తీక్, మద్రాస్

(కీర్తనలు : 46:1) దేవుడు మనకు ఆశ్రయమును దుర్గము నైయున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు కార్తీక్ మద్రాసు తమిళనాడుకు చెందిన సనాతన హిందూ పూజలలో బాల్యాన్ని గడిపాడు తండ్రి త్యాయప్పన్ ఉద్యోగ ములో స్థిరపడి తన ముగ్గురి బిడ్డలకు తన ఇష్ట దేవతల పేర్లు పెట్టుకొని నిబ్బరంగా సుఖ జీవనం చేసేవారు కార్తీక్ ప్రథమ కుమారినిగా మురుగన్ పేరు అమ్మాయికి గాయిత్రి దేవనియు చిన్నబ్బాయికి శక్తిఅని కార్తీక్ తండ్రి పేర్లు పెట్టాడు. ఉన్నత విద్యాభ్యాసం సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా కార్తీక్‌ను చదివించగా సింగపూర్‌లో గొప్ప జీవితంలో 1 సంవత్సరం ఉద్యోగ ప్రవేశం కేవలము హిందూ దేవతల మహిమ అంటూ అతిశయించేవారు. 2000 సంవత్సరము జూన్ 24 తేది అమెరికాలో అట్లాంటాలో ఉద్యోగం లభిం చింది ఆనందంగా అమెరికా ప్రయాణమయ్యాడు. సరిగ్గా మూడు నెలలు గడిచాయి. సెప్టెంబరు 13, 2000 సం॥లో కార్తీక్ జీవితం చిందరవందరైపోయింది. సేదదీర్చే ప్రవాహాలు ఎండిపోయాయి. ఆదుకునేవారు లేకపోయారు. వారి కుటుంబము నిత్యము పూజలు చేసేవారు క్రైస్తవ్యం గూర్చి ఎన్నడూ తెలిసుకోవాలని కోరలేదుగాని చాలా అసహ్యించుకొని చిన్న చూపు చూసే వారు. త్యాయప్పన్‌గారి అక్క కుమారుడు ప్రముఖ క్రైస్తవ సంస్థలో చదువుకొని ఆబోధలకు ప్రభావితుడై ఒక క్రైస్తవ పాస్టరుగారి అమ్మాయిని వివామమాడుటకు నిశ్చయించగా త్యాయప్పన్ అతని కాళ్ళు విరుగగొట్టదలచాడు. అంతే కాదు అతనిని పుట్టిన బిడ్డలను కూడా చేరాదీయక ద్వేషించేవాడు. క్రైస్తవులకు తన ఆఫీసులో ఉద్యోగ ప్రవేశానికి నిరాకరించేవాడు. బైబిలు సత్యాలు తెలియదు. (కీర్తనలు : 37:3) యేహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము. దేశమందు నివసించి సత్యము ననుసరించుము. నిజమైన సత్యము తెలియని ప్రజలెందరో ఉన్నారు. ఎవరైనా వెళతారా అని ఆయన ప్రేమనుచెప్పుటకు త్వరపడాలని విశ్వాసులను కోరుచున్న దేవుని అభ్యర్థన వినేవారు కొందరే. కార్తీక్ జీవితంలో యవ్వన దశలో వింత వ్యాధి సోకింది.



మెదడు వ్యాధికి గురై కోమాలో అసప్మారక దిశకు చేరాడు. తలలో ఆపరేషన్ తక్షణము చేయాలని అమెరికా డాక్టర్లు నిర్ణయించారు. అమెరికా డాక్టర్లు ఆపరేషన్ చేయుటకు తండ్రి అనుమతికై మద్రాసు ఫోను చేయగా “నాబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో 3నెలల క్రితమే అమెరికా చేరాడు. ఆపరేషన్ ఎందుకని? మీరు పొరపాటుగా ఫోను చేసారా?” అని అనుమాన పడ్డాడు. నిర్ధారణతో అమెరికా విచ్చేసాడు. ఆకుటుంబం దుఃఖంలో కుప్పకూలిపోయింది. (యేహోవా : 28:15) “ఉపద్రవము ప్రవాహము వలె వడిగా దాటునపుడు మా యొద్దకు రాదు అబద్ధములను మాకు ఆశ్రయముగా చేసి కొంటిమి” అన్ని అన్యదేవతలకు ఎలుగెత్తి ప్రార్థించారు జ్యోతిష్కము కనుగొన్నారు. పాలాభి షేకము, యజ్ఞాలు, తొమ్మిది గ్రహపూజలు, అంజనేయస్వామికి పూజలెన్నో చేసారు. చివరకు 2000 సం॥ సెంప్టెంబరు 27వ తారీఖు కార్తీక్ తండ్రి అమెరికా చేరి ఎమర్జన్సీలోనున్న తన ముద్దుల కుమారుడు మిషన్ల మధ్య జడపదార్ధంవలె నిర్జీవ స్థితిలో గుర్తించలేని అసహాయునిగా కన్పించాడు. నా అనేవారు లేని ఆదేశంలో ఎలుగెత్తి ఏడ్చుకున్నాడు. 1008 ఓం శక్తి మంత్రాలు చదివాడు. వేదాత్రి మంత్రాలు వల్లించాడు. మా అబ్బాయి తిరిగి మాములు మనిషిగా బ్రతుకుట అరుదు. చనిపోవుట మేలు నెమ్మదిగా మరణించుటకు సిద్ధపర్చుటకు మీ అనుమతి కావాలి. సమ్మతమేనా? అని ప్రశ్నించగా వద్దన్నాడు. (కీర్తన : 18:4,5) “మరణ పాశములు నన్ను చుట్టుకొనగా మరణపు ఉరులు నన్ను ఆవరించాయి. ఏ దేవుడైనా నిజమైనవాడై నాప్రార్థన క్రైస్తవ విశ్వాసి దైవజనుడు మెల్లగా త్యాయప్పన్‌ను సమీపించి ఒంటరిగా ఒక ఇండియా దేశంనుండి బిడ్డకై బాధపడుట గమనించి నేను కూడా మన దేశీయుడను అమెరికాలో నున్నాను. మీకొరకు క్రీస్తును ప్రార్థించమంటారా అని అడిగాడు. ఇష్టం లేకపోయినను ఆ స్థితిలో చేసేది లేక తల వూపాడు ఆప్యాయతలో తనను ఆలింగనం చేసికొని ఓదార్చి కన్నీరు కార్చి తన బాధను పంచుకొని నిన్నువలె పొరుగు వానిని ప్రేమించాలన్న మంచి సమరయ్యుని ప్రేమతో అతి భారంలో విజ్ఞాపన ప్రార్థనచేయుట (మత్తయి :11:20) త్యాయప్పన్‌ను ఆశ్చర్యపరచింది ఇద్దరు, ముగ్గురు ఏకీభవించి ప్రార్థస్తే మనవినే దేవుడున్నాడని గ్రహించాడు. (యాకోబు :5:15) నీతి మంతుని ప్రార్థన బహుబలముగలదై రోగిని స్వస్థపర్చగలదు. కార్తీక్‌లో గణనీయమైన స్వస్థత క్రమంగా కనబడుట అందరినీ ఆశ్చర్యపరచింది. మనుష్యులను గుర్తించగల్గుచున్నాడు. డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. 58 సంవత్సరాలుగా త్యాయప్పన్ చేసిన విగ్రహ పూజలన్నీ వ్యర్థమయ్యాయి. ఆపాస్టరుగారి పేరు జెకబ్‌జార్జిగారు సేమ్‌వర్గీస్ జోయ్‌గార్లను తీసుకొని ప్రతిదినము ఆస్పత్రిలో కార్తీక్‌ను దర్శించి భారమైన ప్రార్థనలు చేసేవారు. మెల్లగా క్రీస్తు సుభోదలను తెల్పేవారు. (రోమా 1:17) నీతిమంతుడు

విశ్వాసమూలంగా జీవించును విశ్వాసముగా అంతకంతకు విశ్వాసం కల్గునట్లు దేవుని చిత్తముంది. త్యాయప్పన్ కార్తీక్ స్వస్థతకావాలనే యేసుకావాలనే ఆశలేదు. క్రైస్తవ మతంలోకి దింపే ప్రయత్నంలో వీరు మతాన్ని రుద్దాలని ప్రయత్నించునట్లు భ్రమపడేవాడు. ఒక రోజు త్యాయప్పన్ వారిచ్చిన బైబిలు గ్రంధాన్ని చదవాలని ఆరంభించాడు వాక్యం ఖడ్గంగా హృదయాన్ని దూసుకుపోగలదని వాక్యం బ్రతికించగలదని త్వరలో గ్రహించాడు. (తిమోథి : 2:25) సత్య విషయమై అనుభవ జ్ఞానము వారికి కలుగుటకై దేవు డొకవేళ ఎదురాడు వారికి మారు మనస్సు దయచేయును ఎదురాడు కార్తీక్ తండ్రికి మారు మనస్సునిచ్చుట దేవుని ప్రత్యేక ప్రణాళిక. మెల్లగా తన పాపస్థితిని దేవుడు స్పష్టంగా చూపించసాగాడు. (తిమో : 1:15) పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చేనను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యముకై యున్నది. ఈ దేవుని వాక్యము నమ్మదగినది. నేను ప్రధాన పాపినని క్రీస్తు విశ్వాసుల ద్వారా తెలుసుకొని హృదయం బ్రద్దలగునట్లు రోదించగా, క్రీస్తు అందించే దివ్యశాంతి అతనిని చేరింది. చెప్పనశక్యంగాని ఆనంద తరంగాలు తనను వెన్నంటాయి. 40 సంవత్సరాలుగా వేధించిన త్రాగుడు వ్యసనము దూరమైంది. అద్భుతములు చేయు పరిశుద్ధ సజీవుడగు దేవుడు క్రీస్తు అని నోటిలో ఒప్పుకొనుటకు సాహసించి క్రీస్తుతో మారుమనస్సు పొందాడు. (2తిమో :1:12) పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచి బలపర్చినందుకు కృతజ్ఞత కలిగియున్నాడు. స్వస్థపర్చు యెహోవాను నేనే ఈ వాగ్దానాన్ని దృఢంగా నమ్మాడు. క్రమంగా కార్తీక్ కోలుకోసాగాడు. డాక్టర్ పాల్సన్‌గారు కార్తీక్‌ను దర్శించి అమెరికాలో కాదు ఇండియాలోనే కార్తీక్ పూర్తి స్వస్థత పొందగలడు. ఆ ప్రదేశంలో అనేకులు ఈ సాక్ష్యం ద్వారా క్రీస్తును వెంబడిస్తారని ప్రవచనం తెల్పారు. కార్తీక్ నివసించే అపార్ట్‌మెంటులో నలుగురు కలిసి నివసించగా వారంలో ఖాళీచేయగా మొత్తం భారం కార్తీక్ వహించుటకు ఆర్థికంగా చాలా సమస్యగా ఉండేది. ఫిజియో థెరఫీకి చాలా ఖర్చుతో కూడిన చికిత్స కనుక తండ్రి కొడుకులు ఇండియా వెళ్ళి పోవాలని నిర్ణయించుకున్నారు. వారి పట్ల మరొక అద్భుతాన్ని దేవుడు సిద్ధపరచారు. కార్తీక్‌ను అమెరికాకు ఆహ్వానించిన సంస్థ అధికారి కార్తీక్ యోగక్షేమాలను విచారించి ఇంతవరకు ఖర్చయిన కొన్ని వేలడాలర్లన్నీ నేనే బహుమతిగా ఇస్తానని అభయమిచ్చి సహాయపడ్డారు. ఎందరో చూపిన ఆప్యాయత ఆర్థికంగా దేవుడే సమయోచిత సహాయాన్నందించి ఆదుకొనుట ద్వారా వీరి విశ్వాసం మరింత దృఢపడింది. క్రీస్తును నమ్మకంగా సేవించుట సాక్షమిచ్చుట



అనేకులను ఆశ్చర్యపరిచింది. మరొక ప్రవచనం ద్వారా ప్రభువు వారిని నడిపించాడు. ఒక ఇండియా కుర్రాడు అస్వస్థతలో తిరిగి వస్తాడు. ప్రభువు స్వస్థతనిస్తారు. వేలమంది రక్షణ పొందుటకు కార్తీక్ శ్రమ ప్రయోజకరంగా మార్చగలరు (యేహోషువా : 24:15) నేను నా ఇంటి వారు యోహోవాను సేవిస్తాము. యేహుషువా నిర్ణయం కార్తీక్ తండ్రికి సవాలుగా నిలిచింది. తన వారంతా క్రొత్త విశ్వాసం గూర్చి ఆశ్చర్యపడుచుండగా దివారాత్రులు వీరందరి రక్షణకై చేస్తున్న ప్రార్ధనలు క్రమంగా జవాబు సిద్ధపరచాయి కార్తిక్ తమ్ముడు శక్తికి కాలేజీలో సీటు అసాధ్య పరిస్థితి కాగా ప్రార్ధన చేసి తన తండ్రి నమ్మకంలో వెళ్ళిన ఇంటర్వ్యూలో అద్భుతంగా అధికారులు అప్లికేషన్ అంగీకరించుట ద్వారా శక్తి గల క్రీస్తును నమ్మాడు. కార్తీక్ చెల్లి గాయిత్రి మొండి పిల్లగా ఉండేది. ఈ ఉదయం ఏదో చెడు జరుగుతుందని శంకించింది. చీర ధరించి లూనా వాహనంలో హైవేదారిలో ప్రయాణిస్తుండగా తన చీర చెంగు చక్రాలలో చిక్కుకుంది. చాలా ట్రాఫిక్ గల ప్రాంతంలో తను మరణించుట తప్పదని ఆపత్కాలంలో వాళ్ళ నాన్న కార్తీక్ నమ్మిన దేవుడు యేసును ప్రార్థించాలని తోచింది. యేసు ప్రభువా! నన్ను దయతో కనికరించి రక్షించండి! అని ఎలుగెత్తి ప్రార్ధించింది. అద్భుత రీతిగా క్షేమస్థలాన్ని చేరుట తనకే ఆశ్చర్యాన్ని కల్గించింది. (కీర్తనలు : 103:13) “తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు తన యందు భయభక్తులు గల వారి యెడల జాలిగల దేవుని మనస్సుతో క్రీస్తును నమ్మింది. (ప్రసంగి : 3:11) “దేనికాల మందు అది చక్కగా నుండు నట్లు సమస్తమును ఆయన నియమించి యున్నాడు. ఆయన శాశ్వత కాలజ్ఞానమును నరుల హృదయంలో దాచియున్నాడు. దేవుని క్రియలు గ్రహించుట అసాధ్యము. కార్తీక్ తల్లి గర్భసంచి దిగజారి సమస్య కాగా ఆపరేషన్ తప్పదన్నారు కార్తీక్ తండ్రి దీనంగా ప్రార్థించారు. నా బిడ్డలు సంరక్షణకై నాభార్య నాకు కావాలి ప్రభువా ఆమెకు ఆరోగ్యాన్నివ్వండి. బలహీనురాల్ని కనికరించండి అని ప్రార్థించాడు. అబ్రహాము ప్రార్ధనవిని లోతుపట్ల శారా, హాగరుపట్ల దయచూపిన దేవుడు కనికరించి అద్భుతంగా ఆపరేషన్ లేకుండా గొప్ప స్వస్థతనిచ్చి డాక్టర్లను ఆశ్చర్య పరిచాడు. ఈ రీతిగా కుటుంబమంతా గొప్ప దేవుని రక్షకునిగా స్వీకరించి అద్భుత ప్రేమ ఆనందాలలో సాక్షులుగా జీవిస్తున్నారు. మృతదేవుళ్లను నమ్మినందున కార్తీక్ తల్లి సిగ్గుపడి ప్రార్ధన ద్వారా క్రీస్తు సజీవుడని నమ్మి గొప్ప సాక్షిగా నిలిచారు. ఎన్నో దర్శనాలు పొందారు. క్రమంగా కార్తీక్ జీవితములో గణనీయమైన మార్పులు కల్గాయి. అతని ఆరోగ్యం, హాస్యం, ఆనందం పునరుద్ధీకరించబడ్డాయి. కార్తీక్ తన అనుభవం ద్వారా గొప్ప సాక్షాన్ని లోకానికందించారు. దేవునికే

మహిమ సర్వశక్తి గల సజీవదేవుడు నాకీ వింత వ్యాధి క్రీస్తును రక్షకునిగా గొప్ప దేవునిగా తెలిసుకొనే కృపనిచ్చినందున నేనెంతో కృతజ్ఞత కల్గియున్నాను. అవధులు లేని క్రీస్తు ప్రేమ కనికరము కృప ఆశీర్వాదాలు అందుకొనుట దేవుని సంకల్పము. నేడు దేవుడు ఎన్నుకున్న మంచి సాక్షులుగా నిలిచే కుటుంబంగా నిలిచామంటే ఇంత ఆనందం అనుభవిస్తూ ఏ సమస్యనైనా, కష్టాలు, హింసలు ఎదుర్కొనుటకు దేవునిలో భయముండదు. దేవుడే మనకు అండ. క్రీస్తులో శాంతి, నిరీక్షణ, ఆదరణ ఆప్యాయతనిస్తూ ఆయన దయగల కౌగిలిలో మనలను భద్రపరుస్తారు. మన బాధలన్నీ వ్యాధి నొప్పి సమస్యను క్రీస్తుతోపాటు సిలువ వేయబడ్డాయి కదా! (ఎఫ్సి : 5:8) మీరు పూర్వ మందు చీకటియై యుంటిరి. ఇప్పుడైతే ప్రభువు నందు వెలుగై యున్నారు. వెలుగు ఫలము సమస్త విధమైన మంచి తనం నీతి సత్యమను వాటిలో కనబడుచున్నవి. గొప్ప అద్భుతాలు స్వస్థతను పొందిన కుటుంబముగా కార్తీక్ కుటుంబ సందేశమిదే "మీలో శాంతి సంతోషము కరువైందా? సమస్యలు, శ్రమలు, అప్పులు, రోగాలుబాధిస్తున్నాయా? మీరు దేవాలయాల చుట్టూ తిరిగుతూ పూజలు చేస్తూ నది స్నానాలు చేస్తూ యజ్ఞాలు, త్యాగాలు, బలులు అర్పించుట ఇవన్నీ వ్యర్థము. సజీవుడైన క్రీస్తు పాదాలు చేరండి. మీ పాప జీవితాన్ని పాపతలంపులను మార్చుకోండి. మన కోసం మరణించిన క్రీస్తు సిలువను ఆశ్రయించాలి. మన ప్రార్థన యదార్థంగా ఉండాలి. ఆచారముకాదు క్రైస్తవ్యం అందరూ అసహ్యించుకొనే మతం కాదు. అది దివ్యమార్గం. నేనే మార్గం, సత్యం, జీవమని చెప్పిన క్రీస్తును వెంబడిస్తే నిత్య జీవాన్ని పొందగలము. నిజ ఆరాధన, క్రమ జీవితం ప్రతి విశ్వాసికి అవసరము సంపూర్ణ సమర్పణ జీవితం కావాలి. మా సాక్ష్యాన్ని విని అనేక వేలమంది క్రీస్తును రక్షణను స్వీకరించిన వారంతా పరలోక రాజ్యవారసులుగా దేవుని దీవెనకు అర్హులయ్యారు. చివరిగా త్యాయప్పన్ తెల్పిన మాటలు "నాకుమారుడు కార్తీక్ వ్యాధి ద్వారా అద్భుత స్వస్థతలు సూచకక్రియలు మహాత్కార్యాలు చేయు కృపగల దేవుని కనుక్కోగల్గాము. ఉన్నత స్థలాల్లో నివసించు ప్రభువు క్షమించలేని పాపంలేదు. నేను 58 సంవత్సరాలు ఆత్మీయ అంధునిగా మూగవిగ్రహాలు సేవించాను. (యోహాను : 9:7) క్రీస్తు గ్రుడ్డివానిని స్వస్థపర్చినప్పుడు దేవుని మహిమ బయలు పర్చుటకే వాడు గ్రుడ్డివాడిగా నున్నాడని తెల్పారు అదే సత్యం నా కార్తీక్ వ్యాధి క్రీస్తును మహిమ పర్చుటకేనని గ్రహించాము. 60వేలు తెలుగు భాషలో మా సాక్ష్యాన్ని ముద్రించాము. 25వేలు ఇంగ్లీషులో ముద్రితంకాగా ఎందరో ఆసక్తితో నిజదేవుని చెంతకు ఆకర్షించబడుతున్నారు. నేను ప్రభువు ప్రేరణతో వ్రాసిన సంపూర్ణ సాక్షము కావలసినచో సంప్రదించు అడ్రస్ ప్రపంచ



వ్యాప్తంగా మా సజీవసాక్ష్యం అందుకొని దేవుని మహిమపర్చుట మాకానందాన్ని కల్గిస్తుంది. నీ పాదం మ్రొక్కిదన్ నిత్యం స్తుతించి నిన్ను పాడికీర్తించెదను యేసయ్యా నీ ప్రేమ పొంగుచున్నది. ఎల్లవేళలా నీవే స్తుతి పాత్రుడవు. నిత్యజీవాన్నందించే సజీవ దేవుడవు. ఎన్నటికీ నీవే దేవుడవయ్యా ఆమెన్.

## 3. వెదకి నన్ను రక్షించిన క్రీస్తును వెంబడించుట నాభాగ్యము



**- రాజశేఖర్**

(ఆదికాండము : 18:14) యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా? భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో అగ్రజాతికి చెందిన వైదీకుల కుటుంబంలో జన్మించాను. నాపేరు వేమూరి రాజశేఖర్ వేదమంత్రాల హైదరాబాదులో అష్టదిగ్గజాల వంటి ప్రతిభగల విద్యావంతులైన తోబుట్టువులున్నారు. ఎనిమిదిమంది సభ్యులలో ఆఖరివాడ్ని మా నాన్న గారు ఒక కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పనిచేసేవారు. అమ్మ ఇంటిపనులు చక్కపెట్టేది. అవధులులేని ప్రేమ ఆప్యాయతల మధ్య అల్లారు ముద్దుగా పెరిగాను. నాకంటి పైనున్న అక్కలు అన్నలు జీవితంలో చాలా సమర్థులుగా మంచి ఉద్యోగాల్లో విదేశాల్లో స్వదేశంలో స్థిరపడ్డారు. నేను మాత్రము చదువు సాగక వెనుక బడినందుకై చాలా విచారపడేవాడ్ని. తప్పిపోయిన కుమారునివలె 7వతరగతి, 10వతరగతి, 12వ తరగతి కూడా రెండుసార్లు చదవవలసి వచ్చింది. అతిగారాబము వల్ల కూడా నా చదువు వెనుక బడిననూ మా హిందూ దేవతల గూర్చిన విషయాలు మత గ్రంథాల గూర్చి పరిజ్ఞానం పెంపొందించు కోగల్గాను. ఈ హిందూ మతంలో గుర్తింప గల వ్యక్తిగా నిలవాలని ఆశించేవాడిని వ్యక్తి గతంగా పేరు తెచ్చిన బిడ్డగా లేను. మంచి సోదరునిగా చదువులో రాణించి గర్వకారణంగా లేను కనీసం తోటివారికి మంచి పొరుగు వాడిగా ప్రవర్తించడం లేదు. ప్రస్తుతము మంచి విద్యార్థిగా లేను కదా! అని తలంచే వాడిని దేవునికి మనుష్యులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ కాలయాపన చేయక అమెరికాలో నున్న కొందరి తోబుట్టువుల యొద్దకు వెళ్ళి ఏదో రీతిగా జీవితంలో స్థిరపడాలని తలంచి 1982 సంవత్సరంలో ఆగష్టులో అమెరికా ప్రయాణమయ్యాను. మా అన్నయ్య ఇంటిలో చేరి వ్యాపారం గూర్చిన కోర్సులలో ప్రవేశించాను. ఈ రీతిగా రెండు సంవత్సరాలు కొనసాగాయి. ఎందుకో వెల్తిగా, బెంగతో ఒంటరితనాన్ని అనుభవించే వాడిని అమ్మ నాన్నలకు దూరంగా నున్నాననే చింతతోనూ స్వతంత్రంగా కాక అతిథిగా నున్నాననే భావం కృంగదీసేది. నా కంటూ చిన్న ఉద్యోగం దొరికిననూ స్వతంత్రంగా జీవిస్తూ నాకాళ్ళ పై నేను

నిలబడగలనని భావించాను. శ్రద్ధగా నాలుగు సంవత్సరాల కోర్సు 1984లో మిచిగన్ విశ్వవిద్యాలయంలో నాకు 3గంటలు ప్రయాణము చేయుదూరంలో నున్న సంస్థలో చేరాను. అనుకోని రీతిగా నాజీవితంలో ప్రధాన నిర్ణయాలు తీసుకొగల మలుపు ఆరంభమయింది. ఆరోజుల్లో నాకొక దైవ జనునితో మాట్లాడుట సంభవించగా ఆయన టివీ ప్రోగ్రాములో ప్రత్యేక కార్యక్రమము గూర్చి తెల్పి వీక్షించమని ఉచిత సలహానిచ్చాడు. అదే వర్జీనియాలో డాక్టరు పేట్‌రాబార్ట్‌సన్ గారి దైవ పరిచర్య ప్రోగ్రాము 1985 సంవత్సరంలో దానిని చూచుట ఆరంభించాను. క్రమంగా 3నెలలుగా చూస్తూ గడిపాను. అదొక అలవాటుగా మారి ఏఒక్క రోజుకూడా ఆప్రోగ్రాం చూడకుండా ఉండలేని స్థితికి చేరాను. ఒక్కొక్కసారి నాలోనేను ప్రశ్నించుకొనే వాడిని నేనొక హిందూ మతస్తుడనేకదా మాకు వ్యతిరేఖత గల క్రైస్తవ మతం గూర్చి నాకెందుకింత శ్రద్ధ ఆసక్తి కల్గుచున్నది? ఒకసారి 1986వ సంవత్సరము జనవరి 12వ తేది స్నేహితులతో కలసి టివి చూస్తున్నాను. అకస్మాత్తుగా 700 క్లబ్ అధినేత పేట్‌రాబర్ట్ సన్‌గారు మాట్టాడారు. యాధాప్రకారం నేను గమనిస్తున్న 700 క్లబ్ అధినేత సూటిగా నావైపుకళ్ళు పెట్టి చూస్తూ చెప్పినట్లుగా భావించాను. ఈక్షణము టివి చూస్తున్న ప్రేక్షకులలో ఒక యవ్వనస్తుడు విదేశీయుడు ఇతర దేవతలను ఆరాదిస్తున్నాడు. కొన్ని సంవత్సరాలుగా సత్యం కోసం అన్వేషిస్తూన్నాడు. ఈ రీతిగా నా జీవిత విశేషాలన్నీ స్పష్టంగా తెలియజేయసాగాడు. వెంటనే మూడు పనులు చేసాను. చాలా దుఃఖంతో ఏడ్పువచ్చింది. శరీరంలో వణుకు ఆరంభమయింది. చివరకు క్రింద పడిపోయాను. ఆయన మాటలింకా కొనసాగాయి క్రీస్తును నమ్ముటకిదే సమయము దేవుడు దొరికే కాలంలోనే వెదకాలి ఈదినమే రక్షణదినము ఆక్షణంలో గతంలో నాపాప దోషాలన్నీ జ్ఞాపకమొచ్చాయి. విగ్రహపూజలు వ్యర్థంగా చేసానా అనే భావం వచ్చింది. ఈ సజీవ దేవుడు తన సమర్థతతో తన భక్తుని ద్వారా నా గతం వాస్తవాన్ని తెల్పగల దివ్య శక్తి ఉందికద! అని ఆ వ్యక్తిని ప్రేరేపించిన వింత శక్తి నన్ను తాకి వణికింప జేసింది కదా! పీట్ రాబర్ట్‌సన్‌గారు చెప్పు శక్తిగల సర్వశక్తిగల సజీవ దేవుడే క్రీస్తుగా గ్రహించాను. నా అన్వేషణ ఫలించిందని నాస్వంత ఆలోచనలన్నింటికి స్వస్థిచెప్పాను. అది 1986వ సంవత్సరము జనవరి 16వతేది సంపూర్ణంగా నాజీవితాన్ని క్రీస్తు పాదాల వద్ద సమర్పించిన దినము. నా హృదయ భారమంతా తొలిగిపోయింది. చెప్పనశక్యమైన దివ్య శాంతి నాలోనిలిచింది. ఆనందంలో ఆహ్లాదంగా గడిపాను. ఈ రక్షణానుభవం తర్వాత క్రీస్తు నా చేయి పట్టి నడిపించగలరన నమ్మకంతో నుండగా ఒక అమెరికన్ యువతితో పరిచయం కల్గింది. అప్పట్లో 6కోర్సులలో ఏదీ పూర్తిచేయలేదు. నావిశ్వాసాన్ని స్వకీయులెవరితో పంచుకోలేదు.



నా చదువు గూర్చి అసంతృప్తిగా నున్న మావాళ్ళు నా ఈ క్రొత్త విశ్వాసాన్ని ద్వేషించ గలరని భయపడ్డాను. నా జీవితంపై విరక్తి కల్గింది. ఎన్నో సంవత్సరాలు నిరాశ శూన్యంగా నిలిచాను. ఒక్క రూపాయి ఆదాయం లేని జీవితం కొనసాగించుటకు ధైర్యంచాలలేదు మరణము శరణ్యం అని భావించాను. మూడు నెలల్లో 3సార్లు ఆత్మహత్యాప్రయత్నం చేసాను. ఒక రోజు రైలు పట్టాలపై పరుండాను. ఒక రైలు మాత్రమే ఆపట్టాలపై వెళ్తుందని అది తెల్లవారి 1గంట సమయంలో పట్టాల ఆప్రయత్నం విఫలమయింది. గత 10సంవత్సరా లుగా రైలు రాకపోవుట ఆరోజుజరుగలేదు. ఆశ్చర్యపడ్డాను. రెండవ ప్రయత్నంగా 50లేదా 60 నిద్ర మాత్రలు టమోటా సూప్‌తో కలిపి త్రాగాను. వాంతయింది. చావురాలేదు. నీరసం ఆవరించింది. మూడవసారి నిద్రలేకుండా రెండు రోజులు. మగతలో కారు ప్రమాదంలో చావాలని ఆశించాను. చివరకు గ్యాస్‌లీక్ చేసుకొని కాల్చుకోదలచాను. ఇన్ని ప్రయాసలలో నిరాశ కల్గిన విధమెందుకనగా అందరి వలె ప్రయోజనకరంగా జీవించుటకు చేతకానందున ఆత్మన్యూనతాభావాలు చివరి ప్రయత్నంగా నన్ను నేను కాల్చుకొని చనిపోవాలని తలంచి చాలా దుఃఖంతో 3గంటలు అవిరామంగా ఏడ్చాను. అది ఉదయం 2 లేదా 3గంటల సమయంలో కళ్ళు తెరువలేని అసహాయస్థితి కల్గింది. ఆదినం తెల్లవారి 2.30 గంటల సమయంలో నేనున్న గది మొత్తము గొప్ప కాంతి ఆవరించింది. కళ్ళు తెరిస్తే కళ్ళుపోతాయేమో అన్నంతగా దివ్య కాంతిగా గ్రహించాను. నా చెవులలో స్పష్టంగా మాట్లాడు స్వరాన్ని విన్నాను. అతి సన్నిహితంగా చెవినితాకిన గుసగసలు భయపడకుము నేను లోకంకొరకు మరణించి తిరిగి పునరుద్ధానం పొందిన సజీవదేవుడను నీకు ప్రతి విషయాలను అర్థమగునట్లు వివరిస్తాను. నిన్ను నిరంతరం నడిపిస్తూ అతి బలమైన రీతిగా నిన్ను ప్రయోజకుడ్ని చేస్తాను. నీవలన అనేకులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించు ధన్యతనిస్తాను. అనేకుల పరలోక రాజ్యవారసులు కాగలరు. నీ హృదయ స్థితినాకు తెలుసు నీవు చాలా మంచి మనస్సాక్షిగలవాడవు. మంచి మనస్సుగల వ్యక్తివిగా గ్రహించాను. తొమ్మిది ఆత్మీయ ఫలాలను మిళితము చేస్తూ నా గంభీర స్వరంతో నీతో ముచ్చటిస్తున్నాను. ఈ మృధుమధుర స్వరం నన్ను సమ్మోహన పర్చగా అప్రయత్నంగా మోకాళ్ళపై నిలిచాను ప్రభూ నీవే గొప్ప దేవుడవు స్తుతి ఆరాధనకు పాత్రుడవని క్రీస్తును ఘనపర్చాను. సర్వలోకాన్ని పాలించు సృష్టికర్తయగు దేవుని ఉనికిని అనుభవించగా నా హృదయ భారాన్ని గ్రహించి నా భవిష్యత్తు గూర్చిన ప్రణాళికలన్నీ నా ముందుంచారు. అసమానమైన దైవజ్ఞాన వివేకాలు నాకు వరంగా ప్రసాదించిన ప్రభువు కృపాకటాక్షాలతో నామార్కటింగ్ కోర్సు 1996 లోపు ముగించాను. ఆరోజుల్లో మానాన్నగారు రక్త కేన్సర్ (లుకిమియా) వ్యాధితో

చనిపోగా నాతల్లి కూడా గర్భసంచి కేన్సరుతో బ్లాడరు కేన్సరుతో చనిపోవుల నాకు దుఃఖకారణమైంది. వీరిపై గౌరవము పై డాక్టరేటు డిగ్రీలు రెండింటిని శ్రద్ధగా చదివి పొందాను. గొప్పచదువు నన్ను చేరుట దేవుని దయ నా అమెరికా జీవితంలో 12 సంవత్సరాలు మిచ్‌గన్ 2 సంవత్సరాలు పెన్సిల్ వేనియా 2 సంవత్సరాలు న్యూయార్కు 6సంవత్సరాలుపైగా న్యూజెర్సీలో గడిపాను ఇన్ని సంవసత్సరాలలో పూర్తికాలము ఉద్యోగం బదులు కొన్ని గంటలు మాత్రమే పని చేయగల్గాను. నన్ను నా క్రైస్తవ విశ్వాసాన్ని గౌరవించి ప్రేమించిన అమెరికా వనితలో వివాహం జరిగింది. ఆమె ప్రముఖ ఫార్మసీ కంపెనీలో స్థిరమైన ఉద్యోగి ఇంటి నుండి కూడా పనిచేయు అవకాశాలు ఉపయోగించగలదు. అప్పటికే నాకు మూడు మంచి డిగ్రీలతో పాటు సైకాలజీలో డాక్టరేటు డిగ్రీ పొందాను. సైకాలజీ క్రైస్తవ కౌన్సిలింగ్ నీతిని స్థాపించు కోర్సులలో స్థిరపడ్డాను. నాకు బోధించాలని ఇతరులతో సంప్రదించాలని సువార్త చెప్పాలని అధికవాంఛ ఉంది. 2001 - 2007 సంవత్సరము వరకు ఫ్లోరిడా నూజెర్సీలో విభిన్న సైకాలజీ కోర్సులు బోధించాను. దేవుడు నాకు తోడుగా నిచ్చిన నాభార్య మంచి విశ్వాసి ఆత్మీయానుభవంతో పరిపక్వత గలది. నా పరిస్థితి గమనించి పుస్తక రచనలో నేను రాణించగలనని ఆశించి నా అభిలాషకు ప్రోత్సాహాన్ని స్తుంది. ప్రప్రథమంగా నేను వ్రాసిన పుస్తకము ఒక హిందూ బ్రాహ్మణుడనని నేను అవకాశాలు దొరికినప్పుడు ఏదైనా క్రైస్తవ సంస్థలో బోధించు అవకాశాలకై ప్రార్థిస్తున్నాను. రెండవ పుస్తకాన్ని రచించుట ఆరంభించాను. సిలువను మోయనిచో కిరీటము ధరించలేరు. మీరు సత్యమును తెలుసుకుంటారు. అసత్యము మనల్ని స్వతంత్రులను చేస్తుంది. ఈ గొప్పసత్యము నాకు మానసికంగా స్వేచ్ఛనిచ్చి చెప్పనశక్యము కాని శాంతినిచ్చింది. మాదాంపత్య జీవితంలోగత 15 సంవత్సరాల క్రితము మాకొక కుమార్తెను ప్రభువిచ్చారు. నా భార్య ఫార్మసీ ఉద్యోగిగా నుండగా నేను పాపను సంరక్షించు బాధ్యతల్ని స్వీకరించాను. పాప అందరి పాపలవంటి సాధారణ ఆరోగ్యంతో లేదు కానీ మానసికంగా వికలాంగురాలిగా సామాన్య జ్ఞానం లోపంగా పెరుగుతుంది. ఒక దేవుని దూతవలె నున్న ఆమె పరిచర్యలో దేవుని ప్రేమను చూస్తున్నాము. ప్రతిదిన పరిచర్యలో 7 నుండి 5 సాయంత్రం గంటల వరకు పాపను సంరక్షించుట, ఆ తర్వాత నా విద్యాభాసం కొన సాగించాను. 15గంటలు పాపను కనిపెట్టుకొంటూ 7 సుదీర్ఘ సంవత్సరాలు నా విద్యా భ్యాసాన్ని క్రమంగా పూర్తి చేసికోగల్గాను. ప్రతిచోట ప్రభుసాక్షిగా ఉండుటకు ఇష్టపడుచూ ఇతరులతో నా ప్రభువు నా పట్ల చూపిన ప్రేమను గూర్చి సాక్షమిస్తున్నాను. నా సాక్షము అమెరికాలో ఇండియాలో ధైర్యముగా ప్రకటించుటకు సిగ్గుపడువాడను కాను. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు మాట్లాడుదేవుడు. నా జీవితమంతా



నాకు ఉద్బో ధించే మెల్లని స్వరాన్ని వింటాను దేవుడు నమ్మదగినవాడు. ఆయనకై నాజీవితమంతా వేచియుంటాను. నీతి మంతుడైనవాడు విశ్వాసమూలంగా జీవిస్తాడు. వీక్షించే బాట కన్నా విశ్వాసపు చూపుమిన్న నా సాక్షాన్ని పంచుకునే భాగ్యాన్నిచ్చిన దేవునికే స్తుతి ఆమెన్.



## 4. అగ్ని వంటి పరిశుద్ధాత్మాభిషేకంతో సేవ చేయు సేవకుడు - ఫోర్డుగారు

హేవర్ట్‌యుల్లికాగారు భారతదేశంలో బెంగుళూరు ప్రాంతానికి చెందిన క్రైస్తవుడు బ్రదర్ ఫోర్ట్ అని పిలుస్తారు. విద్యాభ్యాసాలలో ప్రధమ స్థానంలో ఉత్తీర్ణతతో ప్రతిభ చూపించే వాడుగా సింగపూరులో ఉద్యోగం చేస్తూ చాలా జీతంతో సుఖజీవనం సాగించుచున్న రోజుల్లో క్రీస్తు ప్రేమ తాకింది. రక్షణానుభవంతో గొప్పసాక్షిగా నున్నప్పుడు క్రీస్తు తన సంపూర్ణ సేవకై పిలిచారు. ప్రభూ నా జీవితం ఎక్కువగా నీసేవకై వినియోగిస్తాను. నా విరామ సమయంలో సేవిస్తాను అన్నాడు. కుదరదు నీ పూర్తి సమయం నాకు కావాలి. నీ అవసరతలన్నీ నేను చూచుకుంటానని సూటిగా మాట్లాడారు. ఒక పూర్తి సంవత్స రము సేవ లేకుండా ఆత్మీయంగా సిద్ధపడమని సమయం మౌనంగా ఆయన సన్నిధిలో సిద్ధపడ్డారు. ఆత్మాభిషేకముతో అన్యభాషల సమృద్ధితో వాక్యోపదేశంలో శక్తి, భక్తితో అనేక దేశాలలో విరివిగా వాడబడుట దేవునికృప నేడు అనేక దేశాలు సందర్శిస్తూ సువార్తికునిగా బైబిలు బోధకునిగా జాతి, మత, కుల క్రైస్తవ శాఖలకు అతీతంగా లోతైన మర్మాలతో కూడిన వాక్యబోధ ఎంతో ఆకర్షణీయమైన శైలి ఎందరినో ఆనందపర్చుచున్నది. ఎఫ్.ఎల్. ఎమ్. లాండ్‌మార్క్సు బైబిలు ఇనిస్టిట్యూట్ ఆత్మరక్షణకై క్రీస్తు శిష్యులను తర్ఫీదు చేయుటలో కృషిచేస్తున్నారు. వివాహము ద్వారా భార్య జాక్విలిన్ సేవలో అధిక సహకారాన్నందించగా ఆమె పుస్తక రూపానికి తన ప్రసంగాలు, టేపులు తయారుచేయుటలో ప్రముఖ సహకారిగానుండుట దేవుని చిత్తము. ఈ అనుభవాలన్నీ క్రీస్తును కేవలము మహిమ పర్చుటకే ఘనతనిచ్చి ఆరాధించుటయే నాబాధ్యత అని వినయంగా చెప్తారు. పరిశుద్ధాత్మ అని మంచి పుస్తకాన్ని ఎన్నో వివరాలతో రచించారు. అది చాలా పేరుపొందింది. అనేక ఆత్మలను ఆత్మీయంగా బలపరస్తూ పరిశుద్ధాత్మతో నింపుతుంది. పుస్తకరూపంలో స్వీయానుభవాన్ని తెల్పారు. గత 17వ సం॥లుగా దైవ సేవలో కొనసాగుచున్నాను. నా ముఖ్యమైన ప్రసంగాలన్నీ పరిశుద్ధాత్మా భిషేకము అనే అంశం మీద ప్రసంగించుచున్నాను. చాలా సంఘాలలో బైబీలు స్కూళ్ళు ఉజ్జీవసభలలో ప్రార్థించి చేసిన సేవలో అత్మాభిషేకాన్ని ఎందరో పొందు

కున్నారు. నా ఇంటిలో నా భార్య నేను వ్యక్తిగత పరిచర్యలో పరిశుద్ధాత్మ కుమ్మరింపు భాషలలో మాట్లాడు వరాన్ని పొందుట పరిపాటి నేను విభిన్న డినామినేషన్ల్‌కు చెందినవారు ఆత్మలో నింపబడి అన్యభాషలు మాట్లాడుచు దేవుని స్తుతిస్తూ ఆది అపోస్తులు మేడగది అనుభవంలో అగ్ని నాలుకల ప్రభావితులయిన అనుభవాల్ని చవిచూచాను. పరిశుద్ధాత్మ పొందిన గర్తు ప్రత్యేకత ఏదనగా దురాత్మశక్తులను వదిలించగల ప్రత్యేకాభిషేకం కల్గియుందురు. ఎందరో మామూలు వ్యక్తులుగా కన్పించవచ్చుగానీ ఆత్మపూర్ణులను ఎరుర్కొనగా దురాత్మలు బయలుపడుట గమనిస్తాను. పరిశుద్దాత్మ చేయుపని ఏదనగా ఏదైనా వ్యక్తి జీవితాన్ని పూర్తిగా పరిశుద్ధపరిచి ఆతర్వాత ఖాళీహృదయాన్ని ఆత్మసమృద్ధితో నింపుతుంది. కొన్ని సార్లు తలపై చేతులుంచి ప్రార్థించక మునుపే ఆత్మతో నింపబడుట విశేషము. ఒక సారి బెంగుళూరులో ప్రసంగించుచున్న సమయంలో ఆత్మాభిషేకాన్ని పొందిన వారంతా అన్యభాషలలో మాట్లాడుచున్న వింతను గమనించి చుట్టు ప్రక్కవారంతా పరుగెత్తుకొని వచ్చి మూగిపోయారు. ఏ వింత జరుగుతుంది? ఇంత అర్ధరాత్రి వరకు మీ అనుభవం నన్ను అపోస్తలుకార్యాలు 2అధ్యాయములో యూదులంతా వచ్చి త్రాగినట్లున్నారని విమ ర్శించారు. ఆస్థానిక పాస్టరుగారితో వారందరి తలపై చేతులుంచి ప్రార్థించామని అడి గాను చాలామంది ఆత్మాభిషేకాన్ని పొందారు. పాస్టరుగారు మైకు తీసికొని నేను 12 సంవత్సరాలుగా ఆత్మీయ అంధత్వంతో ఉన్నాను. నేడు ప్రభువు నా ఆత్మీయనేత్రాలు ముట్టారు. నేను చూపు పొందాను హల్లెలూయా అన్నారు. ప్రభువు దయను బట్టి ఎఫ్.ఇ.బి.ఎ. రేడియో పరిచర్యలో పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిగా ప్రసంగించాను. చాలా మంది ఆశీర్వదించబడుట దేవుని ఉచిత కృపయే. ఎందరో సందేహాలెన్నో వాక్యపరిచర్య ద్వారా నివారించబడ్డాయి. దేవునికి మానవుని సందించు వాహనమే పరిశుద్ధాత్మ నాదగ్గర ట్రయినింగు పొందు విద్యార్ధులందరూ ఈ వాహనాన్ని ఉపయోగించగలరు దీనిని పొందుటకు షరతులున్నాయి. ఎడతెగని ప్రార్ధనానుభవం కావాలి. దేవునితో అతిసన్నిహితంగా గడిపే సమయం ఆయనకివ్వాలి. పవిత్రత కావాలి. (1కొరింథి : 14:18) పౌలు అనుభవంలో నేను మీ అందరికంటే ఎక్కువగా భాషలలో మాటలాడుచున్నాను. అందుకు దేవుని స్తుతించెదను. దేవుని కొరకు గొప్ప అనుభవాలను పొందాలంటే పరి శుద్ధాత్మతో నింపబడుటకంటే గొప్పస్థితి మరేది లేదు. ఇది అనుదిన చర్యగా మారాలి. మనము పరిశుద్ధాత్మానుభవంలో నడిపించబడాలి. ఆత్మా నడుపు సత్యములోనికిప్పుడే, ఆత్మా నడుపు పరిశుద్ధాత్మను కోరుమా, జీవమా యేసు ప్రభువుని పేరట వేడుతూ పాడ గలముగాని అనుభవించగలమా? పరిశుద్ధాత్మకులో బడుటలో చురుకుదనాన్ని



చూపాలి. లోపల బోధించే మెల్లనిస్వరానికి విధేయించుటకంటే అవలంబించుట మేలు (ఎపి : 5:18) ఎఫెసెలో పౌలుచెప్పిన మాట మద్యముతో మత్తులైయుండకుడి అయితే ఆత్మపూర్ణులైయుండిడి ఇది కేవలం విన్నపముకాదు ఆజ్ఞగా గ్రహించాలి. ఈ ఆజ్ఞకొన సాగాలి అన్ని సమయాల్లో ఆత్మనింపుదలకావాలి. ప్రతిదినము విశ్వాసికి రెండు శక్తులతో పోరాటమే అందుకే యుద్దోపకరణాలు కావాలి. ప్రార్ధన వాక్యం కన్నీరు పరిశుద్ధాత్మ వీటిలో ప్రాముఖ్యమైనది. పరిశుద్ధాత్మయే శరీరము ఆత్మయు రెండింటి పోరాటంలో విజేతలముగా జీవించాలి. మనము ఆత్మ ననుసరించి జీవించువారిమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము ఈ అనుభవాలన్నీ ఒకే ఒక మార్పుకై వేచియున్నాయి. (రోమా : 29) దేవుని స్వారూప్యము  లోనికిరావాలి. దేవుడెవరిని ముందు ఎరిగెనో గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను. దేవుత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తు నందు నివసించుచున్నది. ఆయన యందు సంపూర్ణులైయున్నారు మన ప్రాచీన స్వభావాన్ని చంపుకోవాలి. నశింపజేయాలి. (గలతి : 2:20)  నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేనుకాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. (యోహోవా : 1:16) ఆయన పరిపూర్ణతలో నుండి కృపవెంబడి కృప పొందితిమి క్రీస్తు యేసుకు గల ఈమనస్సు అనగా సాత్వికమైన మనస్సు కల్గియుండాలి. అట్టికార్యసిద్ధి దేవుడే చేయగలడు ఫోర్టుగారి ప్రసంగాలు గంభీర భావాలు కల్గియుంటాయి. సెప్టెంబరు 2009, 4,5 తారీఖులలో రూతు జీవితంలో ఒక్క వాక్యభాగాన్ని మూడు రోజులు ప్రసగించు ప్రతిభ అమెరికా న్యూజెర్సీ, యు.ఇ.సిఫ్ సంఘంలో తెలుగు విశ్వాసులను మేల్కొలిపింది. జర్మనీ కంపెనీలో పెద్ద ఉద్యోగము వదులుకున్ననూ సర్వలోకానికి పెద్దగా నున్న దేవుని సేవ అనే ఉద్యోగం పెద్దదని మనసారా ఆనందిస్తున్నానన్నారు 1991 నుండి ఇప్పటి వరకు ఆనందయాత్రలో పరిశుద్ధాత్మాభిషేకాన్ని దూరం చేసుకోలేదు. ఈ అనుభవానికి రూపాంతర అనుభవం కావాలి. ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా రక్షణ అనుభవంలోకి రావాలి. ఆత్మపొందాలి. స్వస్థత ప్రాముఖ్యతకాదు. ఆయన సన్నిధికై ఆకలితపన కావాలి. ప్రసంగసారాంశము దేవుని వరుడుగా ఎదుర్కొనుటకు దేవుని వధువు సంఘంలో చేరుటకు సిద్ధపాటుకావాల న్నారు. రూతుకధలో కరవులో ఆరంభమైంది. మరణాలలో ఆరంభమైంది చివరకు బోయాజు సంతతి ఆరంభంలో ముగిసింది. మన ప్రసవ వేదనలకు బిడ్డ జన్మంకావాలి. రక్షణ పొందువ్యక్తులు లేదాని 9సంఖ్య పరిశుద్ధాత్మనుసూచిస్తుంది. 9 వరాలు, 9 ఆత్మ ఫలాలు, 9నెలలు గర్భము కరవుమనలను మూడు అనుభవాలకు నడిపిస్తుంది. తప్పించు కొనుట సహించుట లేదా ఎదుర్కొనుట రొట్టెల ఇంటి నుండి పారిపోయిన నయోమి

ఆత్మలో వెనుజారిన స్థితిని సూచిస్తూ నష్టాలనెదుర్కుంది. ఆత్మీయతలో నాలుగు మెట్లు 1. నీవు స్నానంచేసి 2. తైలం రాసుకొని 3. బల్లులుకట్టుకొని 4. కాళ్ళ వద్ద పండుకొనుట **స్నానము:** రక్షణానుభవం బాప్తీస్మం వాక్యమును ఉదకస్నానము చేత పవిత్రపరిచి పరిశుద్ధ పరుచుటకై అప్పగించుకున్నారు. వాక్యము పాపం నుండి మనల్ని దూరం చేస్తుంది. నూనె వ్రాసికొనుట నూనె రాసుకొనుట ఆత్మాభిషేకమునకు గుర్తుగా ఉంది. దేవునితో గడిపిన సమయాలు ప్రార్థించుట (హెబ్రీ : 1:8,9) నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను నీతిని కూడా ప్రేమించాలి. పాపాల్ని ద్వేషించాలి. దేవుని వాక్యాన్ని ఆహారంగా భుజించాలి. దేవుడు మంచి వారిని కోరుకోడుగానీ అభిషేకం పొందిన వార్ని కోరుతాడు. సువార్తకై ఎందరో హింసపొందారు. మనము అంతే జీవిం చాలి. పాపం మనలో ఆరంభించకముందే పాపతలంపులు మనలో నిలుస్తాయి జాగ్రత్త పడాలి. మూడవ మెట్టు దుస్తులు ధరించుట స్తుతి వస్త్రాల్ని ధరించాలి. (యెషయా : 61:3) సియోనులో దుఃఖించు వారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకు భారభరిత వస్త్రాలకు ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమిచ్చుటకు పంపాడు. రూతు విధవ వస్త్రాలకు బదులుగా పెండ్లి వస్త్రం ధరించింది. ఇండియా డ్రస్, యు.ఎస్.ఎ. వస్త్రాలు ధరించుటలో ఇష్టత కంటె స్తుతి వస్త్రాలు దేవుని వస్త్రాలు ధరించుటకాశించాలి. వస్త్రాలు దీనిని సూచిస్తాయి? మన స్థానాన్ని మన సామర్థ్యాన్ని శక్తిని అధికారాన్ని మన బుద్ధిని గుర్తింపును మన జీవిత వైఖిరిని వ్యక్తిత్వాన్ని సూచిస్తాయి. మన బాహ్యవస్త్రాల కన్నా అంతరంగములో ధరించునవేమి? (ప్రకట : 3:14) నీవు దిగంబరవైయున్నావు. తెల్లని వస్త్రములను నా యొద్దకు తేవాలి. నులివెచ్చని స్థితి నేను ఉమ్మివేస్తాను. అహరోను కుమారులకు నార వస్త్రాలు ధరింపజేయాలి. (నిర్గ : 28:41,43) అభిషేకము చేసి ప్రతిష్టించి పరిశుద్ధ పరచవలెను. యాజకులు పవిత్రత దేవుడు కోరాడు. ఎలిషాకు అభిషేకము చేయాలన్నారు. దుప్పటి అతనిపై ఉంచగా అన్నీ వదలి వెంబడించాడు. పని చేసేవారినే వాడుకొనే దేవుడు పేతురు యోహాను, ఆమోసు వీరంతా పనులు చేస్తుండగా దేవుని పిలుపు అందుకున్నారు. ఎలిషా దుప్పటి అందుకొని తన ప్రవర్తన మార్చుకొని తల్లిదండ్రులనుండి విడ్కోలు ఎడ్లను మరలా తిరిగి వాడదలంచక వెనుకకు మరలనని వాటిని దహించాడు అగ్నిరథాలలో ఏలియాను చూస్తు రెట్టింపు అభిషేకాన్ని కోరాడు. యేసుపైకి వెళ్ళారు. పరిశుద్ధాత్మ క్రిందికి దిగివచ్చింది. చీకటి పోగొట్టేది. అభిషేకమేలో కాళ్ళపై పరుండుట కాళ్ళపై నిలిచు అనుభవం విశ్రాంతిని ఆరాధనను సూచిస్తుంది. మరియ పాదాలను ఆరాధించింది మన సామర్థ్యాలను సమయాన్ని తలాంతులు సొమ్ము నిచ్చి ఆరాధించాలి. అబ్రహాము పనివారితో ఇస్సాకు బలికై వెళ్తూ గాడదను ఆపాడు ఆకాశం వైపుకన్నులెత్తి



ప్రార్థించి ఆరాధించాడు. ఆరాధన వేదిక సిద్ధపర్చాడు. ఎక్కువ ప్రేమించేది దేవునికి ఇవ్వాలని కోరుతుంది. ప్రతి విశ్వాసికీ అనుభవం కావాలి. ఈ మంచి ప్రసంగాల ప్రభావం ఫోర్టుగారి సేవను ఉజ్జీవంతో ఆత్మాభిషేకంలో ఎందరో క్రీస్తు ప్రేమలో ఆనందించు అవకాశమిస్తున్నాడు. దేవుడు వాడుకొను ఆత్మపూర్ణడైన ఫోర్టుగారు భూదిగంతాలలో గొప్ప సాక్షిగా నిలవాలని న్యూజెర్సీ అమెరికా తెలుగువారు మనసారా అభినందించి ప్రార్థించారు. తమిళనాడు గుజరాత్, జైగాన్, భూటాన్ ప్రాంతాల్లో ఉజ్జీవాన్ని కల్గించు ప్రసంగాలు ప్రభువు పేర చేస్తున్నారు. నడక, మాట, సువాసన విశ్వాసికి అవసరమంటారు. త్రాగుబోతువాడి నడకలో, మాటలో, అతని దగ్గర వాసనలో గుర్తించగలము దైవభక్తుడు కూడా ఆత్మాభిషేకంతో నింపబడితే పరిశుద్ధాత్మ చెప్పినట్లే చేస్తాడు. నడుస్తాడు అయితే అతని వద్ద క్రీస్తును గూర్చిన సువాసన గుభాళిస్తుంది. (కొరింథి : 3:14,16) మాద్వారా ప్రతి స్థలమందును క్రీస్తు గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచు ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము ఫోర్డుగారివంటి మంచి విశ్వాసులను మన కందించిన దేవునికి స్తుతి చెల్లిద్దాం. ఫోర్టు జీవితం దేవునికే అంకితం అంకిత భావంలో సేవ చేయు సేవకులు తేవాలి. రావాలి సువాసనల్ని క్రీస్తు కొరకు వెదజల్లాలి. నిందదూషణ ఇరుకులలో నన్ను సుగంధముగా క్రీస్తుమార్చారు. ప్రతిచోట నీసాక్షిగా నుండునట్లు ఆత్మాభిషేకము నిమ్ము ఆత్మీయరూపుండా ప్రభూ వరుడిగా త్వరగా రమ్ము ఆమెన్.



## 5. అభి, అభీష్టాన్ని అద్భుత రీతిగా మలిచిన ఆశ్చర్యకరుడు యేసు

- అభిమన్యు

(కీర్తనలు : 46:1) దేవుడు మనకు ఆశ్రయమును దర్గమునైయున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు. దేవుడేప్పుడూ చాలా విలువైన పాఠాలను ఆపదల ద్వారా నేర్పిస్తాడు. అవి మనలను జ్ఞానవంతుల్ని చేయడానికి ఉపయోగపడతాయి. నా పేరు అభిమన్యురెడ్డి వెంటెడ్డం. నా బాల్యం విగ్రహారాధన కుటుంబంలో బంధు బలగంతో వింత కలల లోకంలో చాలా హాయిగా గడిపాను. సరిగ్గా నాకు 4సంవత్సరాల వయస్సులో ఇళ్ళు కాలినప్పుడు ఫైర్ఇంజన్ మనుష్యుల సేవల్ని చూస్తూ సరిగ్గా అట్టిపని చేయాలని కలలుగన్నాను. వేసవి రోజుల్లో బంధువుల ఇంట్లో ఇష్టమైన వంటలు తింటూ చేపలు పట్టు స్థలాలు దర్శిస్తు రాళ్ళు నీటిలో వేస్తూ ఆలోచించేవాడ్ని. కొంత కాలం పోస్టుమాన్‌గా పనిచేస్తే ఇతరుల కవర్లు చిరగితే వారి కథలు ఉత్తరాలు ద్వారా చదవాలనిపించేది.

బండిడు భవిష్యత్తు ఆలోచనలలో నుండే రోజుల్లో మా అమ్మ స్నేహితురాలు వాళ్ళ పిల్లలతో వారి గ్రమానికి తీసుకొనివెళ్ళింది. చాలా వింత అనుభవాల నెన్నడూ మర్చిపోలేదు. అది 1989 సంవత్సరము వేసవి కాలము ఒక నెల రోజులు స్నేహితులతో నా పెద్ద నోటితో గమ్మత్తు కథలన్నీ ఊరించి చెప్తూ ఉండేవాడిని. వాటిలో ఒకటేమనగా ఇదిగో చూడండి మా తాత చాలా గొప్ప వ్యక్తి. ఇంగ్లీషు మిషనరీలతో స్నేహం చేసేవాడు. అతని పేరు కూడా మార్చుకున్నారు. మెడలో తనవారంతా గొలుసులలో శిలువను వేసికోవాలని నిర్బంధించేవారట. ఈ మాటలు వింటూ క్రైస్తవ పేర్లు నాకు పెడ్తు ఎగతాళి చేసేవారు. వారందరి అయిష్టాన్ని గుర్తించి క్రైస్తవ మతంపై ద్వేషాన్ని పెంచుకున్నాను. అందరి మంచి తనం కోసం రాజీపడి వారి హేళనను అసహ్యించలేక వ్యతిరేఖభావాలతో జూసెఫ్ స్కూలు మీటింగు సమయాల్లోరాళ్ళు విసిరి అల్లరి చేయడం సర్దాగా ఉండేది. అందరివలెనే స్కూలు, కాలేజీలో ప్రవేశాలు జరిగాయి. శని, ఆది వారాల్లో ఆటల్లో మునిగిపోయేవాడ్ని. బాస్కెట్ బాల్, స్నేహితులతో ఆటలు, బంధువులు స్నేహితుల ఇళ్ళల్లో డిన్నర్లు ఇవన్నీ జీవితం ఎంతో ఉత్సాహంగా ఆహ్లాదంతో లోటులేకుండా, భయం లేకుండా ఆనందంతో గడిపాను. ఎప్పుడూ అల్లరి చేయురీతిగా ఒక రోజు ఆబిడ్స్ హైదరాబాదు సుజాతా హైస్కూలురోడ్డు చేరాను. ఆ చర్చి ఆవరణము ముందు నిలిచిచూచాను అది మెధడిస్టుచర్చి మిరుమిట్లు గొల్పు కాంతతో ఏదో మంచికి పునాదిగా తోచింది. నాతో ముగ్గురు స్నేహితులున్నారు. వారిలో ఇద్దరు సిగరెట్లు వెలి గించి నిర్లక్షభావంతో తిలకిస్తున్నారు. నాజీవితంలో ప్రప్రథమంగా క్రైస్తవ దేవాలయంలో అడుగు పెట్టిన ఘడియ అదే తెల్లని పొడుగైన గౌనులతో ప్రీస్టులుంటారని తలిచిన నాకు ఆశ్చర్యాన్ని కల్గించిందేమనగా అందమైన దుస్తులతో యువతీయువకులు క్రీస్తును ఆరాధించుట అది యూత్ ప్రేయరు ఫెలోషిప్ అమ్మాయిలు బాగున్నారని తేరి చూస్తుం డగా వారిలో ఒకమ్మాయి నా అడ్రస్ తీసికొని న్యూస్ ఉత్తరము పంపుతానంది. అందరూ నూతనంగా చేరిన మమ్ములను కరచాలనం చేస్తూ ఆప్యాయంగా ఆహ్వానించారు. వారు దేవుని పాటలలో ఆరాధించురీతి నన్ను బాగా ఆకర్షించింది. యవ్వన కాలంలో దేవుని కోసం సమయాన్ని వెచ్చించేయీ గుంపు ఆదర్శం నన్ను ఆహ్లాద పరిచి వారితో మరలా కలసి కొనే ఆశను పెంచింది. నాకేదో క్రొత్త ప్రపంచంలోకి అడుగుపెడ్తున్న భావం కల్గింది. నేను కూడా వారివలె ఆధ్యాత్మకతకల్గి ఉండాలనే వాంఛ ఆరంభమ యింది. నాకు చాలా ధైవభక్తి ఉంది. హిందూ దేవాలయాలేకాక ముస్లిమ్ మసీదులు గురుద్వార్ ఈ రీతిగా అన్ని దేవుళ్ళగూర్చి తెలిసుకోవవాలనే ఆరాటం కూడా ఆరంభం కాసాగింది. ఎందుకో క్రైస్తవ దేవాలయంలో నున్న ప్రశాంతత పాటలు స్నేహితులలో పరిచయం



కావాలని ఆశతో క్రమంగా కార్యక్రమాలకు వెళ్ళేవాడిని బాస్కెట్ టీమ్‌గా ఏర్పడ్డాము. కొందరు మంచి స్నేహితులయ్యారు. ఒక మంచి స్నేహితుడు బైబిలు బహు కరించాడు. అందరి ముందు దాన్ని పట్టుకొని చదువుటకు ఆరంభించాను. ఒక సందర్భంలో విగ్రహారాధన పాపమని ఉంది. ఆమాటకాస్త భయాన్ని కల్గించింది. అందరి దేవుళ్ళూ సమానమే కాని వరుసగా బొమ్మలు పెట్టె పూజించుట పరిపాటి మరి ఈ దేవుడు విభిన్నంగా ఉన్నాడేమి? చాలా ఆసక్తి నాలో పెరిగింది. మానవులంతా ఒకటే దేవుళ్ళందరూ ఒకటే అనేనినాదం ఉండగా ఈమాట అర్థమేమి? నేను తప్ప వేరే దేవుడు మీ కుండరాదు. నా మనస్సులో సత్యాన్వేషణ ఆరంభమైంది. మీరు సత్యము తెలిసి కుంటారు. అది మమ్ములను స్వతంత్రులను చేస్తుంది. ఈ మాట గొప్ప సత్యమని గ్రహించాను. వర్షం నుండి తప్పించు కుందామని చెట్టును ఆశ్రయిస్తే ఆ వెదుకుతున్న పండు ఆకొమ్మల్లోనే కన్పించవచ్చు. దేవుని రెక్కల క్రిందికి ఆశ్రయం కోసం పరుగెత్తితే ఇంతకు ముందెన్నడూ దేవునిలో కనిపించని తెలియని దీవెనలు కన్పిస్తాయి. నేను అన్వేషించిన మతగ్రంథాలన్నీ సామాన్యమైన పుస్తకాలేననిపించింది. అన్నింటికి ఆధారమైన ఒకే దేవుడే ఉండాలి. ఎక్కడున్నాడు? ఏమతానికి చెంది వుంటాడు? అతనికి పేరుందా? నా చెవుల్లో ఈ అన్వేషణ భావాలు రింగునమ్రోగేవి. ఎందుకో సైతాను నన్ను యూత్ సహవాసానుండి ఆపివేసాడు. పేరు తెలియని దేవునికి ప్రార్థన ఆరంభించాను. ఓ దేవా నీకంటూ ఒక పేరు ఉండి ఉంటుంది. నీ పేరులో పిలవాలని ఉంది. నీ పేరు తెల్పితే నేను పిలుస్తాను అన్నాడు. నేనే మార్గన్ని సత్యాన్ని చివరకు నా జీవము అయివ్న నేనే దేవుడను ఉన్నవాడను అనువాడయినవాడేనా దేవుడని గ్రహించాను. సువార్తను ఉన్నది ఉన్నట్లుగా చెప్పిన వారు ఎవరూలేరు. కానీ 1998లో ఒకమ్మాయి నీవాలకం చూస్తే విగ్రహారాధనలో ప్రసాదాన్ని నీవు స్వీకరించుటలేదని నేను నమ్ముతున్నాను నిజమేకదూ? ఎందుకో ఆరోజు మీటింగులో తెల్పిన సందేశం నన్ను క్రొత్తమలుపుకు తిప్పింది. నేను నిన్ను ఏర్పాటు చేసికున్నాను క్రీస్తు. (యోహాను : 15:16) మనము క్రీస్తులో జీవించుటకై ఎన్నుకున్నారు. ఎవరైనా క్రీస్తులో ఉంటే నూతన మగును. (1పేరురు : 2:21) క్రీస్తువలె జీవించాలి మీరు క్రీస్తు అడుగుజాడలలో నడుచుకొనునట్లు మీకు మాదిరిగా మరిపోయేను. (హెబ్రీ : 12:29) క్రీస్తు కొరకై జీవించాలి. కృపకల్గి వినయం భయభక్తులతో క్రీస్తు కొరకు ప్రీతి కరమైన సేవ చేయుదము క్రీస్తుతో జీవించాలి. (1థెస్స : 4:17) సదాకాలము ప్రభువుతో వుందుము క్రీస్తులో క్రీస్తువలె క్రీస్తుకొరకు క్రీస్తుతో జీవించాలనే మంచి సందేశం ఉజ్జీవపరిచి క్రీస్తు అనుచరుడనవ్వాలనే గొప్ప నిర్ణయం కల్గింది. మీటింగు పూర్తయిన వెంటనే పలుకరించిన అమ్మాయితో సూటిగా

జవాబిచ్చాను. నేనిక ఎన్నటికి విగ్రహాలకు పెట్టిన ప్రసాదాన్ని తీసుకోను అను నా క్రొత్త అనుభవం, నేను ప్రభువు విశ్వాసిగా మారిన అనుభవం, నాలో క్రొత్త ఉత్సాహానందం, ఉత్సాహం కల్గించగా నావాళ్ళు నా సంతోషానికి అవరోధాలు కల్గించలేదు. నా పాపాలు క్షమించి క్రీస్తు తన రక్తంలో కడిగి పవిత్రపర్చినం దున నాకీ ఆనందమని నాకు తెలిసిన నిజం నావాళ్ళకెవ్వరికీ తెలియదనే విషయం ఆలోచించసాగాను. వారితో చెప్పిన నా అనుభవాలేమీ వాళ్ళకు అర్ధంకాలేదు. నా స్టైలులో సాక్షము చెప్పుచూ నాకు తెలిసిన సువార్త ధైర్యంగా చెప్పుట ఆరంభించాను. ఓర్పుగా విన్నట్లు నటించి వాగ్వాదంతో అంతమయ్యే సంభాషణలు నన్ను బాధించేవి. భక్తి పిచ్చివాడన్నారు. మావారంతా నా మాటల్ని లక్ష్యపెట్టలేదు. ఆత్మీయంగా నేనంతగా ఎదగలేక పోయాను. కాని నా విశ్వాసాన్ని కాపాడుకున్నాను. దేవుని అద్భుత హస్తం నన్ను తాకింది. నా చదువులో గణనీయమైన ప్రగతి కన్పించింది. తరగతిలో ప్రధముడిగా నిలిచాను. బంగారు పధకాలు పొందాను. ఎన్.సి.సి. లో 1998లో ప్రధమ పౌరునిగా ఊహించని అత్యున్నత శిఖరాలు చేరాను. యూకె, నేపాలు ప్రయాణించే అవకాశాలు వై.ఇ.పి. ప్రతినిధిగా నిలిపాయి. కాలేజీలో డజనుపైగా బహుమతులు నేను నేపాలులో నుండగా మా తల్లిదండ్రులు అందుకొని ఆనందించారు. మంచి ఉస్మానియా కాలేజీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రవేశం కల్గింది. దేవుని దయలో ఎన్నో ఉన్నతస్థాన అనుభవాలు పొందిననూ లోకాశాలు పూర్తిగా నన్ను విడిపోలేదు. నా జీవితంలో ఒక మంచి విశ్వాసిత్రిష పరిచయం నాకొక గొప్ప ఆలంబనగా క్రీస్తుతో మరింత పరిపక్వత నొందు అవకాశాన్నిచ్చింది. ఇద్దరము ఒకే స్థాయినుండి వచ్చాము. ఆమెకు బైబిలు స్టడీ ప్రార్ధన ఉపవాసాలు ఇవంటే పిచ్చిప్రేమ అప్పట్లో ఇవంతా నాకు అలవాటుకాలేదు. కొన్ని మైళ్ళ దూరానవున్న మేము దేవుని విషయాలు చర్చించుకొనేవారం మేము ప్రేమించి ఆరాధించేది ఒకే సజీవమైన దేవుడన్న భావం మమ్ముల్ని ఏకం చేసింది. నన్ను భక్తిగల జీవంగల ఒక సంఘానికి పరిచయం చేసింది. అతి పరిశుద్ధంగా చైతన్యవంతంగా సాగుపోవు భక్తిగల విశ్వాసుల గుంపులో నేను ప్రవేశించి వారంతా అతి పారవశ్యంతో చేతులెత్తి ఏక కంఠంతో చేయు ఆరాధన నన్ను కదిలించింది. ఆరోజుల్లో చలికాలంలో జరిగే ఉజ్జీవ క్యాంపు మీటింగులకు త్రిష నన్ను ఆహ్వానించింది. నాలో ఉజ్జీవ జ్వాల ప్రబలి ప్రకాశవంతంగా కాంతినిచ్చుట ఆరంభించింది. పరిశుద్ధాత్మాభిషేకం అవధులు లేని రీతిగా నన్ను తాకి నన్ను ఉజ్జీవంలో ఉత్తేజితుడ్ని చేసింది. ప్రభువు ప్రేమనన్ను బల వంతం చేయగా అనేక కరపత్రాలు అనేక ప్రాంతాల్లో వీధుల్లో అన్ని షాపుల్లో అనాధలకు బిచ్చగాళ్ళకు, రోగులకు, గొప్ప, పేద వారందరికీ పంచేవాడ్ని. సంపూర్ణ సువార్త చేయాలన్న ఆశ నాలో ఉందికానీ ప్రభువు



నన్ను కనిపెట్టమని బోధించారు. నేను ఉద్యోగం చేసే స్థలమునా సువార్త పరిచర్యకు వేదికగా నిలిచింది. నాతోటి వారికి ప్రభువును గూర్చి చెప్పు నా వ్యాసాలలో ప్రభువుని గూర్చి వ్రాయుట గమనించి, నా అధికారి నవ్వుకొనే వాడు. అర్ధవంతమైన జీవితాన్ని జీవిస్తున్నానని అదే క్రీస్తులో నా ప్రయాణంగా నమ్మాను. దైవ వాక్యం గూర్చిన తపన నాలో రేకెత్తింది. త్రిష నా జీవితానికి మార్గదర్శి. ఆదర్శమూర్తి మంచి స్నేహితురాలిగా నా ప్రగతికి తోడ్పడింది. వివాహం దైవసంకల్పం నాకు త్రిష తగిన భార్యగా భావించాను. అంతలోనే ఆమె భక్తిలో నా కన్నాపైగా ఉంది. సాధ్యమా? అని ఆలోచించి తన గూర్చి శాంతి నాలోకివస్తే అది నిజం కావాలని దేవుని అడగదలి చాను. అద్భుతంగా వింత ప్రశాంతత ఆవరించింది. ఆలస్యం చేయక ఆమెతో నా అభిప్రాయాన్ని తెల్పాను. ఆమె చాలా ఉన్నతాశయాలు గల పరిపూర్ణ విశ్వాసి గనుక వెంటనే జవాబు ఔను అనలేదుగానీ అభి ఇది దేవుని సంపూర్ణ చిత్తములో జరగాలి. ఎంతో ప్రార్ధన అవసరము సరియైన దైవ చిత్తాన్వేషణలో కొన్ని గుర్తులు స్పష్టంగా తెలియాలి. వాక్యాను సారమైన గుర్తింపు కావాలి. అది దేవుడు నాకు తెలియ జేస్తేనే నేను నీకు జవాబివ్వగలను ఎంతో సూటిగా ధైర్యంగా తెల్పింది. గొప్ప విశ్వాసులుగా కనిపెట్టి దేవుడుచే నిర్ణయించబడిన దాంపత్య జీవితం జయికరమైనది. త్రిష నీకు 10వాక్యాలు దైవ చిత్తం తెలిసికోవడానికి సరిపోతాయా? అని నవ్వుతూ అడిగాను. అద్భుతంగా 12 వాక్యాల ద్వారా ప్రభువు తన చిత్తాన్ని ఔననితెల్పాను. దేవుని గొప్పగా స్తుతించాము. అది నా 23వ పుట్టిన రోజు సమయము కనుక నా మనస్సు ఆకాశంలో విహరించింది. త్రిష 6నెలలు మద్రాసులో దేవుని శిష్యులుగా నుండుకోర్సులో చేరింది ఆతర్వాత నా చెల్లి పెండ్లికై కనిపెట్టి ఆమె పెండ్లి జరిగిన తర్వాత 2005 జూన్ 20లో మా వివాహం అద్భుతాల నిలయంగా నిలిచింది. అతి ఆహ్లాదకరమైన వివాహయాత్ర ఆరంభించాము. మా వివాహ నిర్ణయము మా జీవితంలో ప్రముఖ అద్భుతమని నమ్మాము. ఆర్ధిక అద్భుతం మేము వివాహం చేసికొవాలని ఆశించి డబ్బులేక లోనుకై ప్రయత్నించాను. పెండ్లి ఖర్చులు త్రిష వాళ్ళ తల్లి సగం పెట్టుకోదలచారు. 12రోజులు పెండ్లి రోజున్నదనగా చేతిలో చిల్ల గవ్వలేదు ఏదో రీతిగా అద్భుతంగా డబ్బు దొరుకుతుందని దేవుని నుండి జవాబు పొందాను. ఆత్మీయంగా సహాయపడే సన్నిహితుడివల్ల భోజనానికి అడ్వాన్సు సొమ్ము నేను చెల్లిస్తానన్నాడు. పెండ్లికి ధరించే సూటు కూడా కొనుక్కోలేని వానిగా నిలిచాను. తోడిపెండ్లి కొడుకుగా నిల్చిన స్నేహితుడే సూటుకొని పెట్టాడు. మరొక స్నేహితుడు భోజనం ఖర్చుభరించాడు. ఆ అమృత ఘడియ వివాహదినం రానేవచ్చింది. ఆ సుందరమైన అమూల్య తరుణంలో రాజకుమార్ రామచంద్రన్ గారు మంచి

వాక్యసందేశం ఆనందపరిచింది. వివాహం భోజనాలన్నీ జయకరంగా ముగిసాయి. మానాన్నగారు చాలా గొప్పగా భోజనాల గూర్చి మెచ్చుకున్నారు. ఆయనకు పరలోకపు తండ్రి ప్రణాళిక గూర్చి తెలియదు. చేతిలో బెంగుళూరు ప్రయాణానికి టికెట్లు తప్ప ఒక్క రూపాయి లేదు. హనీమూను యాత్రకై ఊటీ ప్రయాణం నిర్ణయించారు. దేవుని సంకల్పం గొప్పది. ఒకగొప్ప బైబిలు స్టడీ చేయు ఉపాధ్యాయిని కవరులో కొంత సొమ్ము బహుమతిగా ఆఖరి నిమిషంలో అందించగా దేవుడే ఆమె ద్వారా అందించిన గొప్ప ఆశీర్వాదమని దేవుని స్తుతించి 5రెట్లు ఖర్చులకుపైగా సొమ్ము అందింది. అద్భుత యాత్రగా దేవుడు దీవించారు. (ఆది : 22) అబ్రహాము జీవితంలో యిస్సాకుబలి నిచ్చు సమయాన యెహోవా చూచుకొనును అనట్లు గొర్రె పిల్లను సిద్ధ పరిచి బలి పూర్తి చేయగల్గిన అబ్రహాము అనుభవాన్ని మాకు స్పష్టంగా నేర్పారు. 12సార్లు బ్యాంకు వారు నిరాకరించిన అనుభవాన్ని బట్టి మా అవసరాలు క్రొత్త కాపురం ఏరీతిగా ఆరంభించాలో తెలియక ఇద్దరమూ దేవుని సన్నిధిలో ప్రార్థించే వారం. తిరిగ్గా మాకు వివాహానికి వచ్చిన బహుమతులు విప్పాము. దేవుని హస్తం ఎంత పెద్దదో ఆయన ప్రేమ ఎంత ఉన్నతమైనదో మా సన్నిహితులను ప్రేరేపించి మాకందించిన బహుమతుల్లో సాక్షము పెద్ద పడక మంచము, గెస్టులకు మరొక మంచము డయనింగు సెట్టు, బల్ల, ఫ్రిడ్జ్, గ్యాసుపొయ్యి డి.వి.డి. ప్లేయరు, టెలివిజన్ గోడపై అమర్చు అలంకరణ పువ్వులు ఈ రీతిగా మా ఆరంభ కుటుంబానికన్నీ వివరాలతో ప్రభువు అందించిన రీతి ఆశ్చర్యపడి స్తుతించాము. చిక్కుముడులు పడిన జీవితము చీకటి బ్రతుకును వెలుగులోకి తెచ్చి పరిష్కరించే అద్భుత దేవుడు ఆరాధనకు యోగ్యుడు. ఎన్నోసార్లు విశ్వాసంనుండి జారి పోవు సమయాల్లో ఆయన అద్భుత హస్తం ఆదుకొని మా ఇద్దరి జీవితాన్ని ఆనందయాత్రగా స్వయంగా చేయిపట్టి నేడు నడిపిస్తున్నారు. నాస్వకీయులంతా దేవుని ఎరుగువారిగా క్రీస్తును అనుసరించునట్లు చదువరులంతా ప్రార్థించమనవి. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడగు తండ్రి నా అభీష్టాల్ని తీర్చు దేవుడు నారక్షకుడు. హల్లెలూయా, ఆమెన్.



## 6. గొప్ప విద్యాభ్యాసం మించినదే రక్షకుని సేవ ధన్యమని నేర్పారు. - పి. సురేష్

నేను చిత్తూరు జిల్లాలోని తిరుమల (తిరుపతి) దేవస్థానములో పౌరోహితుల కుటుంబములో జన్మించాను. మా తాతగారు మరియు తండ్రిగారు పౌరోహితులు. చిన్న వయస్సులో వారి వద్ద వేదవిద్యలు నేర్చుకునేవాడిని. కాలగమనాన మా తల్లి గారిచే ఇంజనీరింగ్ విద్యనభ్యసించడానికి ప్రోత్సహించబడ్డాను.



ఉన్నత విద్యనభ్యసించుట కొరకు మద్రాసు చేరిన నేను అక్కడే ఓ మంచి ఉద్యోగము లోను, అనతికాలములోనే వ్యాపారం ఆరంభించడం జరిగింది. అంతే కాదు కొద్దికాలములోనే వ్యాపారము అభివృద్ధిచెంది నెలసరి ఆదాయం లక్షలోలనికి పెరిగింది. అదే రోజులలో నాకున్న ఏకైక సహోదరి భర్త మరణించడంతో వారి కుటుంబ పోషణ బాధ్యతలునేను స్వీకరించాను. ఆకుటుంబముకొరకు మరింత కష్టపడి చేకూర్చాలని బావగారి ముగ్గరుకుమార్తెలు ఒక కుమారుని చదువు పెళ్ళిళ్ల విషయమై మరింత ధనము చేకూర్చవలసి ఉందని మరేదైన వ్యాపారం చేస్తే కాస్త త్వరగా సంపాదించవచ్చన్న ఆలోచనలలోవున్న రోజులలో మరో ఇద్దరితో కలసి రియల్ ఎస్టేట్ బిజినెస్ ఆరంభించాను. ఆరునెలల వ్యవధిలో 2కోట్లు సంపాదించగలిగాను. ప్రణాళిక కాని వంచన, ద్రోహములకు గురికావడం చేత,  సంపాదించడం అటుంచి, నేను 10 సంవత్సరములుగా సంపాదించి. దాచుకున్నవి నాకున్నవి సమస్తమును పోగొట్టుకొని ఇంకను లక్షల రూపాయల అప్పుల్లో మునిగిపోయాను. అప్పటి వరకు కూడవున్న బంధువులు, స్నేహితులు చేయివిడచారు. ఎవ్వరూలేని దిక్కులేని స్థితి. ఆరోజుల్లోనే మాకొక కుమార్తె పుట్టినది. జీవితంలో ఎన్నడూ లేని భయం అసన్నమైంది. ఈ అప్పులు తీర్చి కుటుంబమును నడిపించగలనన్న నమ్మకం పోయినది. అదివరకు చేస్తూవున్న వ్యాపారం నా నిర్లక్ష్యము మూలముగా మూతబడినది. చివరకు జీవించడం కష్టమని 'ఆత్మహత్య' వుత్తమమని తలంచి, చివరిగా "నా అనుకున్న వారిని" తిరుపతిలో చూసి తిరిగి మద్రాసు వస్తుండగా రైలు ప్రయాణంలో ఓ సహోదరుని మూలంగా 'యేసు' నన్ను కలిసాడు. 'యేసు' ప్రేమ పూరితమైన మాటలు ఆసహోదరుని మూలముగా వినడం ఆతర్వాత అతను నన్ను ఒక క్రైస్తవ దేవాలయమునకు తీసుకుని వెళ్లడం. అక్కడ ప్రార్థించినప్పుడు దేవుని ఆత్మ నా పరిస్థితిని వివరించడం నేనెంతో ఆశ్చర్యపడుచుండగా ఆ సహోదరుడు మా ఇంటికి వచ్చి అనేకరోజులు పాటు మిమ్మల్ని వుత్సాహపరచి, దేవుని సువార్తను చెప్పి ప్రార్థించేవాడు. అలా గడుపుచున్న ఆరోజుల్లో ఓ రోజు 60 రోజుల వయస్సున్న నాకుమార్తెకు తలస్నానం చేయించుచుండగా షాంపూ మిళితమైన నీరు పాప త్రాగి వేయడం చేత ఊపిరిరాడక మరణించింది. చనిపోయి శరీరం నీలిరంగులోనికి మారపోయి, నిశ్చలనముగా ఉన్న నా కుమార్తెను చూచి నా భార్య ఎంతో దుఃఖితురాలైంది. ఎంతగానో విలపిస్తూ దుఃఖములో తనకే తెలియకుండా తన తలను గోడకేసి కొట్టుకుంటూ ఏడుస్తూ ఉన్న సమయంలో తనకే తెలియకుండా తననోట యేసు నాకుమార్తె అని కేకవేయగా మరణించిన నాకుమార్తెకు యేసు పునర్జన్మను ప్రసాదించాడు. గత 10 సంవత్సరాలుగా దేవుడు ఎంతగానో దీవిస్తూ

వచ్చాడు. ఆ తర్వాతిరోజులలో, యేసు దేవుడు మా పాపములను క్షమించాడన్న నిశ్చయం కలిగినవారమై మేము బాప్తిస్మము తీసుకున్నాం. వెంటనే అప్పులన్నీ తీరిపోయాయా అంటే లేదుకాని నా దేవుడు తీర్చగలడన్న నమ్మకం దేవుని వాక్యముల ద్వారా కలిగింది. ఈ తర్వాత కొద్ది మాసములలోనే మరలా వ్యాపారం ఆరంభించుటకకు దేవుడు సహాయం చేసాడు. అప్పుల్లో నుండి విడిపించాడు. వ్యాపారరీత్యా మమ్మల్ని విజయవాడకు తీసుకొచ్చాడు. "వేలాది రూపాయలు సంపాదించడంకన్నా నీవలె నశించి పోతున్న ఆత్మలు సంపాదించడం మిన్న అని దేవుడు నాతో మాట్లాడి తనకు సేవచేసే భాగ్యాన్ని దేవుడు మాకు అనుగ్రహించాడు. ఒకసారి సముద్రపు అలల తాకిడికి అనేక వేల నక్షత్రచేపలు (స్టార్‌ఫిష్) ఒడ్డుకు చేరి ప్రాణాపాయ స్థితిలో పడివున్నాయి. ఈ సముద్ర తీరములో నడుస్తూవున్న ఒక్క వ్యక్తికి ఓ బాలుడు, ఒడ్డున పడి ప్రాణాపాయ స్థితిలో వున్న నక్షత్రచేపలను గుప్పిళ్లతో తీసుకొని మరలా సముద్రంలో విసిరి వేయడం చూపాడు. అప్పుడ వ్యక్తి డాలుని చూచి, నీవెంత ప్రయాసపడితే మాత్రం వేల చేపలను కాపాడగలవని ప్రశ్నించగా అందుకా బాలుడు ఒడ్డున పడివున్న వేల చేపలను నేను కాపాడలేకపోవచ్చు కాని నాకున్న అవకాశంలో కొన్నింటినైనా కాపాడగలిగానన్న సంతృప్తి కొరకు చేస్తున్నానని జవాబిచ్చాడు. ఈ సంభవం నన్నెంతగానో ప్రభావితుడిని చేసింది. మనదేశంలో మన రాష్ట్రంలో కటిక దరిద్రముతో లేక తల్లిదండ్రులు లేని చదువుకోలేని స్థితిలో ఉన్న వారు లక్షలమంది. వారిలో కొందరి కైనను సహాయపడి వారిని ఉన్నత భావాలు కలిగి క్రమశిక్షణలో ఉన్నత విద్యనభ్యసింపజేసి దేశానికి దేవునికి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఉన్నత ఆశయాలతో రూపుదాల్చినదే. దేవుడే విజయవాడ పట్టణంలో కేవలం 6సంవత్సరాలలో ఆత్మీయంగా గొప్ప గుర్తింపును వాక్యపరిచర్యతో సంఘానికి మహిమను దేవుడందిస్తున్నారు. సొంత స్థలము కొరకు సంఘ అభివృద్ధి కొరకు చిన్నపిల్లల శరణాలయం అభివృద్ధికొరకు క్రొత్త విశ్వాసులను క్రీస్తు అతి వేగంగా సంఘంలో చేర్చి గొప్పకార్యాల చేస్తు ఆయన మహిమ పర్చుకుంటున్నారు. నా సెల్ : 98669 16288 దేవునికే స్తుతిమహిమ. హల్లెలూయా ఆమెన్.



## 7. ఎన్నికలేని నాకు క్రీస్తు రక్తం ద్వారా రక్షణ భాగ్యాన్నిచ్చారు - దోనేపాటి రవీంద్రబాబు, ముంబాయి

(ఎఫెసీ 2:4,5) "దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము మన అపరాధముల చేత చచ్చినవారమైయుండినపుడు సైతం మన యెడల చూపిన తన మహాప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను. కృపచేత



మీరు రక్షింపబడియున్నారు."

**బాల్యము :** నా పేరు రవీంద్ర. మంచి సద్భక్తితో, క్రమశిక్షణ గల వాతావరణములో పెంచబడ్డాను. పుట్టుకతో క్రైస్తవుడనే. క్రీస్తు యొక్క ఔన్నత్యము, నమ్మకత్వము గురించి, వినయ ప్రేమల గూర్చి తెలుసుకోగల్గాను. మా నాన్నగారు భక్తి గలవారైనందున మా ప్రతి అవసరతకు దేవునిపై ఆధారపడునట్లు నేర్పించారు. క్రీస్తు అద్భుతములు చేయు దైవమని నమ్మాను. అంతవరకు నాకు తెలుసు.

బాల్యము నుండి సంఘారాధనలో ఆదివార క్రమము పాటిస్తూ సండేస్కూలు క్లాసుల పట్ల శ్రద్ధగా ఉంటూ అనేక బహుమతులను సంపాదించేవాడిని. ఎన్నో హెచ్చరి కలు, బోధలు వినిననూ నా జీవితం సరిగ్గా లేదు. పాప జీవితం నాలో నిలిచింది. బాహ్య ప్రవర్తనలో చాలా సౌమ్యంగా, వినయంగా, ప్రేమ గల మంచి వ్యక్తిగా నటించే వాడిని. అబాద్ధాలాడుట పరిపాటి. మోసకరమైన ప్రవర్తన ఉండేది. మంచి క్రమంలో పెరిగిన కుమారుడైనందున మంచివాడిగా జీవించాలని తలంచేవాడిని. క్రమంగా ఈ ద్వంద్వ మనస్సుతోనే కాలం గడిపేవాడిని.

**వెంట్రుకవాసిలో మరణం నుండి తప్పించబడుట.**

నాకు 13 సంవత్సరాల వయస్సు వచ్చునాటికి ఒక రకమైన జబ్బు వచ్చినది. తలలో ఒకవైపు నరములు బలహీనమైనవి. నా మాట తడబడేది. ఆహారము మింగుటపడని స్థితి కలిగినది. ద్రావకాలు కూడా త్రాగలేనివాడిగా బాధపడేవాడిని. నా ఉమ్మి కూడా మింగ్రలేని అసహాయునిగా మరణాన్ని సమీపించాను. చాలామంది డాక్టర్లు నా రోగ నిర్ధారణ చేయలేకపోయారు. మా తల్లిదండ్రులు మూడు రోజులు రాత్రి, పగలు ఉపవాసముండి ప్రార్థించారు. దయగల దేవుడు వారి ప్రార్థనలనాలకించాడు. క్రమంగా డాక్టర్లకు అర్థమయిన వ్యాధి కాగా చికిత్స ద్వారా గొంతు రావడం, ద్వారా కూడా స్వస్థత పొందాను. అది ఒక అద్భుతమే. నా దుష్ట స్వభావానికి మార్పు లేదు. మంచి స్వరాన్ని నా పేరు ప్రఖ్యాతులకై వినియోగించాను. నా హృదయం కఠినంగా మారింది. నా చూపులు, తలంపులు అపవిత్రమైనవిగా ఉండేవి. మా అమ్మ చెప్పిన సలహా మాత్రం పాటించేవాడిని. "బాబూ, ఏ స్థలంలో నున్నను ఆదివారాలు చర్చికి వెళ్ళుట మానవద్దు." కానీ చర్చికి వెళ్లిననూ చివరి సమయంలో ఆశీర్వాదం సమయాన్ని అందుకొనేవాడిని. నేను సినిమా పాటలు పాడే గాయకుడిని కావాలని ఆశించేవాడిని. అన్ని పాటలు నా నోటికి వచ్చేవి. కాని ఒకసారి మా సంఘకాపరి గారు క్రైస్తవ పాట పాడమని అడిగారు. అది క్రొత్త సంవత్సరం వేడుక. నేనెంతో సిగ్గుపడ్డాను. ఎందుకనగా నాకు ఒక్క క్రైస్తవ భక్తిగీతం కూడా రాదు. నా పాపపు ప్రవర్తనను బట్టి అందరూ ద్వేషిస్తున్నారనియు, ప్రొఫెసర్లు కూడా నా జీవితాన్ని గుర్తించారని గ్రహించాను. ఒక క్రిస్మస్ రోజు దేవాల

యానికి వెళ్ళుసరికి ఆ స్థలాన్ని వేరేచోటుకు మార్చగా నేను చాలా దుఃఖించాను. నా కంటిలో నీరులేదు గానీ నేను మాత్రం గ్రహించిన సత్యమేమనగా దేవుని సన్నిధి నన్ను ఎడబాసింది అని దేవుడు నన్ను కరుణించని అనాథగా భావించాను.

రోమా 5:20

పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను.

ఈ వాక్యాన్ని నేను స్వతంత్రించుకోలేదు. ఒకరోజు నాకు అతి సన్నిహితుడైన స్నేహితుడు స్టూడియో వద్దకు పనిమీద వెళ్ళాను. అతని ప్రముఖ అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్. కాని అతడు ప్రభువు నమ్మిన మంచి విశ్వాసి. అతని దగ్గరకు ప్రయాణించు వేళలో వచ్చీరాని మాటలతో ప్రార్థించాను.

"ప్రభువా, నీవు నా ప్రవర్తనను బట్టి నాకు దూరమయ్యావు. నా తల్లిదండ్రులను, తమ్ముడు, సోదరిని వారి కుటుంబాన్ని దీవించండి. ఆ తర్వాత నా స్నేహితులలో ప్రార్థన చేయుటకు ప్రారంభించగా, అవిరామముగా దుఃఖము ఆవరించింది. ఎందుకీ కన్నీరు? నాకే సరిగ్గా అర్థంకాలేదు. నాకేమి జరుగుతుందో గ్రహించేసరికి మెల్లని స్వరం విన్పించింది "నా కుమారుడా, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నా ప్రియమైన కుమారుడా నేనింకనూ నిన్ను ప్రేమిస్తూనే ఉన్నాను. ఆ క్షణంలో నేను తిరిగి ప్రార్థించసాగాను.

అప్రయత్నంలో ప్రార్థనలో నేచెప్పినదేమనగా "ప్రభువా, నీవే నాకు కావాలి. నీవు నాకు చాలా అవసరము. నీ కొరకు ఏదైనా వదిలివేయుటకు సంసిద్ధంగా ఉన్నాను." ఆ దినాన ఆ ప్రార్థన చేసిన తర్వాత దేవుని కృప నాలో పనిచేయుట కారంభించింది.

ఒక ఉదయాన్నే లేచిన వెంటనే ప్రార్థించాలనిపించింది. పడక మీద నుండి లేవలేని సమయములో పరిశుద్ధాత్మ ఉనికి నన్ను సంధించగా ఆపలేని దుఃఖభారం నన్ను ఆవరించింది. ప్రభువును ప్రార్థించసాగాను. "ప్రభూ, నా నుండి మీరేమి కోరుచున్నారు? నాలో ఈ భావాలన్నీ ఎందుకు వస్తున్నాయి. బిగ్గరగా ఏడ్వాలనిపించింది ఆ సమయంలో.

యిర్మీయా 15:19

"నీవు నా తట్టు తిరిగినయెడల నీవు నా సన్నిధిని నిలుచునట్లు నేను నిన్ను తిరిగి రప్పింతును. ఏవి నీచములో, ఏవి ఘనములో నీవు గుర్తు పట్టినయెడల నీవు నా నోటివలె నుందువు. వారు నీ తట్టునకు తిరుగవలెను. గాని నీవు వారి తట్టుకతిరగకూడదు." విలువైన, సూటైన సందేశము ప్రభువు నాకందించారు. "నాకు పశ్చాత్తాపపడు విధము తెలియదు ప్రభువా, నాకు ఎట్లు పశ్చాత్తాపపడాలో తెలుపండి అని దేవున్ని అడిగాను. ఆ తర్వాత నా గత జీవితాన్ని గూర్చి సింహావలోకనం చేయగా చాలా దుఃఖము కలిగింది. నా పాపాలన్నీ జ్ఞాపకం రాగా గొప్ప పాపినని గ్రహించాను. నా పాపాలను క్షమించమని ప్రాధేయపడ్డాను. ఈ రీతిగా దుఃఖిస్తూ, ప్రార్థిస్తూ ఉండగా



దేవుని వాక్యం ద్వారా ప్రభువు నాతో మాట్లాడారు.

పాపాత్మురాలైన స్త్రీ అత్తరుబుడ్డి పగులగొట్టి పాదాలను తలవెంట్రుకలతో తుడుచు సందర్భము వివరణ ఉంది. అది మారుమనస్సు వలన కలిగిన స్థిరత, నిశ్చయత గాన, గొప్ప శాంతి లభించింది. గొప్ప మార్పు నా జీవితంలో ఆరంభమయింది. ఆ క్షణమే నాలో గొప్ప ఆనందం పెల్లుబికింది. ప్రతి దినమూ నాలో నా ప్రవర్తనలో గణనీయమైన మార్పు కనిపించింది.

నేనీరీతిగా ప్రార్థించునప్పటికి సరిగ్గా 3 గంటలు పట్టింది. నా జీవితంలో అంత సమయము ప్రార్థనకై వెచ్చించుట ప్రప్రథమమే. నాలో దేవుని వాక్యం చదువుట అలవాటు లేని నాకు రక్షణానందం తర్వాత ఆ వాక్యము పట్ల తపన ఏర్పడి బైబిలు చదువుటకారంభించాను. దేవుని గూర్చిన జిజ్ఞాస నాలో పెంపొందింది. నా హృదయములో ఆధ్యాత్మిక జ్వాలలు రగిలాయి. మరెంతో క్రీస్తును గూర్చి తెలిసికోవాలని ఆశించాను.

గతంలో చర్చికి వెళ్ళిన ప్రసంగాలు ఏమీ నాకు అర్థమయ్యేవి కావు. కాని ప్రస్తుతం ఆ వాక్యాలన్నీ బాగా అర్థమగుటకు కారణమేమనగా నా హృదయములో వాక్యాన్ని నేర్చుకొని గ్రహించాలనే తపన రాసాగింది. ఉజ్జీవాన్ని కల్గించే సంఘంలో ప్రవేశంకై ప్రయత్నించాను. ఆ ప్రభుని దయవల్ల దేవుని కొరకు సేవచేయు సంఘంలో సభ్యత్వము సంపాదించుకోగల్గాను. మన కోరిక సరియైతే ఆత్మీయాభివృద్ధికై తగిన సంఘాన్ని సిద్ధపర్చగలరు. దేవుని సన్నిధి నుండి ఎన్నో రంగాల్లో ఆత్మీయ మెలకువలన్నీ బోధిస్తూ నన్ను సరియైన స్థలంలో సరియైన పద్ధతిలో నడిపిస్తారు.

**వివాహం :** ప్రతి వ్యక్తి జీవితంలో ప్రాముఖ్యమైన ఘట్టము వివాహమే. నా తల్లిదండ్రులు, నా సంఘస్తులు నాకు వివాహమునకై మంచి అమ్మాయిని వెదకుటనారంభించారు. నాకయితే దేవుని సంపూర్ణ చిత్తంలో నున్న అమ్మాయి కోసం కోరుకున్నాను. ఈ విషయంలో చాలా మొండిగానే ఉన్నాను.

ఎవరో ఒక విశ్వాసి సలహామేరకు ఏమేమి ప్రత్యేకతలు అమ్మాయికుండాలో వాటి గూర్చి ప్రార్థించి పొందవచ్చునన్న సలహా మేరకు నేను ప్రత్యేకంగా ఆ అంశము కొరకై ప్రార్థన ఆరంభించాను. దేవుని చిత్తంలో ఆయన రాజ్యాన్ని, నీతిని వెదకితే సమస్తము పొందగలమని నమ్మాను. మరలా ప్రార్థించగా యిదే వాక్యం నాకు సందేశంగా తెల్పింది. ఆ తర్వాత నేను పశ్చాత్తాపపడి, దేవుడు నా పట్ల నిత్య జీవాన్ని గూర్చిన విషయము పట్ల ఆసక్తిగా నుండుట గ్రహించాను. నేనూహించినదానికంటే అత్యధికముగా అనుగ్ర హించ సమర్థుడని నమ్మాను. దేవుని చిత్తంలో వివాహ వ్యవస్థ చాలా ప్రాముఖ్యమైనది. ఈ భూలోక జంట ద్వారా దైవ రాజ్యాన్ని స్థిరపర్చాలని ఆ దేవుని దృఢ సంకల్పంలో గ్రహించాను. మలాకీ 2:15

"మిమ్మును మీరే జాగ్రత్త చేసికొని యౌవనమున పెండ్లి చేసికొనిన మీ భార్య విషయములో విశ్వాసఘాతకులుగా ఉండకుడి. మీ మనస్సులను కాచుకొనుడి."

చాలామంది ఈ ధర్మాన్ని గ్రహించలేనివారుగా ఉన్నారు. అందుకే అనేక కుటుంబాలు దేవుని చిత్తాన్ని నెరవేర్చి దేవునిచే వాడుకోబడు ప్రజలుగా లేకున్నారు. సంపూర్ణ సమర్పణ చేసికొన్న నాకు దేవుడే చివరకు సంపూర్ణ చిత్తంలో అనుకూలమైన గుణవతియైన భక్తిగల యువతిని నాకు భార్యగా ప్రసాదించారు. మేము యిరువురము పరస్పరము చూచుకొని యుండలేదు. సరిగా 2 లేదా 3 రోజులు వివాహము దినము నకు ముందుగా బంధువుల అభిరుచి మేరకు కలిసికోగల్గాము. నేను దేవుని చిత్తాన్ని నెరవేర్చదలచినపుడు ఎన్నో చిక్కుల నుండి వ్యతిరేకత ఎదుర్కున్నాను గానీ, దేవుని కృపవల్ల సమస్తము అనుకూలముగా జరిగింది. చాలామంది నేను చేస్తున్న రీతి అర్థము చేసికోలేకపోయారు. ఎందుకనగా దేవుని వాక్యం ఇలా చెబుతుంది, "నా తలంపులు మీ తలంపులవంటివి కావు. నా మార్గాలు మీ మార్గాల వంటివి కావు. అదే దేవుని నిర్ణయము. దేవుని సంపూర్ణ చిత్తము గ్రహించాలంటే దేవుని పరిశుద్ధాత్మ సహాయం అత్యవసరమైయున్నది. దేవుని మహా కృపలో నా జీవితాన్ని దేవుడు సంపూర్ణంగా రూపాంతర అనుభవంలోకి మార్చగా నేను ఆయన సేవ చేయుటలో, వాక్యపరిచర్య, యువతకు కౌన్సిలింగ్ చేయుటలో నిలుచుటకే ఆయన నేడు నిలబెట్టిన స్థితికై అనర్హుడ నని తలస్తూ ఆయన కృపాశీర్వాదాలను బట్టి అధికంగా దేవుని స్తుతిస్తున్నాను. దేవుని సన్నిధి ఎంతో వాస్తవమైనదని తెలుసుకోగల్గాను. ఆయన కార్యాలు ఆశ్చర్యములు, ఆయన ప్రేమ ఎంతో మధురమైనదని రుచి చూచి ఎరిగియున్నాను.

నావంటి అయోగ్యునికే ఇంతటి ఆధిక్యతనిచ్చిన ప్రభువు, చదువరీ, నిన్ను కూడా దీవించి ఆయన చిత్తంలో వాడుకొనుటకు సమర్థుడు. నా ఆత్మీయ జీవితంలో అభివృద్ధికై నా కొరకు ప్రార్థించండి. నా కుటుంబము మా జీవితాంతము నమ్మకస్తులమై యుండు నట్లు విజ్ఞాపనా ప్రార్థనలో గుర్తుంచుకొన మనవి చేస్తున్నాను. నా జీవితంలో మరొక అద్భుతం ప్రభువు ఒక బాబుకు తల్లిదండ్రులుగా డిశంబర్ 2009లో మమ్ములను నిలి పారు. దేవునికే స్తుతి, దేవునికే మహిమ.

చివరిగా అతి గౌరవపాత్రులు భక్తిగల నా తల్లిదండ్రులనిచ్చిన పరలోకపు తండ్రికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా జీవితోద్ధరణకై అహర్నిశలూ కనిపెట్టి ప్రార్థించి, నా బలహీనతలు, బలాలు ఎరిగినవారిగా నన్ను వెన్నంటి బలపర్చి, కన్నీటితో ప్రార్థించిన నా తల్లిదండ్రుల ప్రార్థనలకు జవాబు దేవుడిచ్చి నన్ను నిలబెట్టారు. గతంలో నా బలహీనతలు బట్టి నేను మంచిగా భావించాను గానీ అవన్నీ దేవుని చిత్తంలో ప్రత్యేక ప్రణాళికా బాగమని నమ్ముతున్నాను. తప్పిపోయిన కుమారుడు తండ్రి విజ్ఞాపన ప్రార్థనల ద్వారా



తిరిగి ఆయన బాహుబంధాలు చేరిన రీతిగా, తప్పిపోయిన త్రోవ తప్పిన గొర్రెగానున్న నన్ను దేవుడు కరుణించాడు.

సమస్త మహిమ, ఘనత, శక్తి, స్తుతి దేవునికే చెల్లుగాక. ఆమెన్.

ఎందుకో నన్నింతగా నీవూ. . . . .
ప్రేమించితివో దేవా . . .
అందుకో నీ దీనస్తుతి పాత్రా. . .
హల్లెలూయా యేసయ్య
హల్లెలూయా యేసయ్య



## 8. అయోగ్యుడను, హానికరుడనైన నన్ను యేసయ్య రక్షించారు - డేవిడ్‌రాజు

జెకర్యా 9:10

"నీరాజు సమాధానకర్త అన్యజనులకు తెలియజేయుడి"

ప్రభువు నామములో మీకు నా శుభములు. నా పేరు వెంకటే శ్వర్లు. రాయలసీమలో కర్నూలు జిల్లా అదోని గ్రామమునకు చెందినవాడిని. విగ్రహారాధి కులము. మా ఇలవేల్పులు వెంకటేశ్వరుడు, ఆంజనేయులు మా దేవతలు. మంజుల తిప్పన్న, సరసమ్మగార్లు మా తల్లిదండ్రులుపూజలతో పెంచారు. నా బాల్యం నుండి చాలా చెడ్డ అలవాట్లు ఉండడం వల్ల నిలకడగా ఉండక ఇంటినుంచి బొంబాయి పారిపోయి, అక్కడ రోడ్డు కాంట్రాక్టరు ముతావారిలో కలిసి రోడ్డు పని చేయించేవాడిని. మా నాన్నకు చాలామంది భార్యలుండేవారు. ఎవరితోనూ సరిగ్గా కాపురము చేసేవారు కాదు. ఆయన దురభ్యాసా లకు బానిసగా త్రాగుడు, పేకాట వల్ల ఊరురూ తిరుగుతూ, చివరకు మా అమ్మను పెండ్లాడారు. బొంబాయిలో రోడ్డు పనిచేస్తూ స్థిరపడ్డారు. నేను బొంబాయిలోనే పుట్టాను. మాకున్న ఆస్తి, బంగారం అంతయూ పేకాట, త్రాగుడువల్ల పోగొట్టుకున్నాము.

అమ్మ విగ్రహాలను ఎంతో ఆసక్తితో పూజించేది. ఏ దేవతలూ మా కష్టాల నుండి మమ్ములను తప్పించలేదు. రోడ్డు పనులు చేయించుటలో శబ్దాల దాటికి మా నాన్నకు చెవులు వినబడేవికాదు. దరిద్రము ఆవరించి కూలిపనులు చేసికోసాగాము. మా నాన్నకు ఒక అన్నయ్య అదోనిలో ఉండేవాడు. మేము ఊర్లన్నీ తిరుగుతూ చివరకు సిరిగప్పలో నాకు లక్ష్మి అనే చెల్లి పుట్టినది. మా పెద్దనాన్నను ఆశ్రయించాము గాని దయలేనివాడై మమ్ములను తరిమివేశారు. మేము దారిద్ర్యము వల్ల చాలా చింతతో విసిగిపోయాము. మా నాన్నకు చెడు అలవాట్ల ప్రభావంవల్ల తరచుగా కాళ్లు నిలువక పడిపోయేవాడు.

ముఖంలో నల్లటి కప్పు ఏర్పడి వ్యాధిగ్రస్తుడయ్యాడు. మా నాన్న కుటుంబంలో రెండవ అన్నకు అతిభయంకరమైన వ్యాధైన కుష్టువ్యాధి సంక్రమించింది.అదే వ్యాధి మా నాన్నకు వచ్చిందని మా అమ్మ పుట్టింటివారు అమ్మను,చెల్లిని పుట్టింటికి తీసికొనివెళ్ళారు. నేను ఎన్నో అవమానాలు, అసహ్యత, నిందలు అనుభవిస్తూ మా నాన్నతోనే ఉండిపోయాను. చివరకు మా పెదనాన్న వచ్చి మా నాన్నను, నన్ను 1977లో బాపట్లలో ఉన్న కుష్టువ్యాధి నివారణ చేయు ఆసుపత్రికి తరలించాడు. మా రాక మా పెద్దమ్మకి ఇష్టంలేక పోయింది. ఆ కాలనీలో జీవించుట దుర్గంధాలతో నిద్రపట్టేది కాదు. సగం క్షీణించిన అవయవాలతో అతి భయంకరమైన ఆకృతిలో కుష్టువ్యాధి బాధితులను చూస్తూ చాలా కలవరంగా ఉండేది. అన్నం సహించేది కాదు. వారిని చూస్తూ విపరీతంగా భయం కలిగేది. నా వయస్సు అపుడు కేవలము 8 సంవత్సరాలుమాత్రమే. మా అమ్మను పుట్టింటి వారు తరిమివేశారు. తిరిగి నన్ను, నాన్నను చేరింది. అద్భుతంగా మా నాన్నకు కుష్టువ్యాధి కాదని, రక్తంలో మార్పు కల్గిందని డాక్టర్లు నిర్ధారణ చేశారు. మేము తిరిగి మంచి ఆరోగ్యం గలవారితో నివసించుటకు యోగ్యులముగా వారు ఎంచలేరని భయంతో స్థానికంగా ఉన్న కుష్టువారితోబాటు అడుక్కొని బ్రతుకుట ఆరంభించాము.

అతి హీనమైన భిక్షాటనానుభవం వర్ణనాతీతమైనది. ఊరూరూ తిరుగుచుండిన మా నాన్న కలకత్తాలో నుండగా జైలుపాలయ్యారు. అప్పటికి నేను, మా చెల్లి, మరొక తమ్ముడితోపాటు అమ్మ కూడా ఒంటరివారమయ్యాము. చివరకు బాపట్లలో కుష్టురోగుల కాలనీ బేతనీ కాలనీలో రెండు సెంట్లు స్థలములో చిన్న గుడిసె నివాసులంగా బ్రతుకుటకారంభించాము. భిక్షాటనవల్ల బ్రతుకుట మాకు తప్పలేదు.

## నూతన క్రైస్తవ విశ్వాసం :

బేతనీ కాలనీలో ఉన్న ఒక క్రైస్తవ సోదరి ఒంటరిగా దిగాలుగా బాధలో ఉన్న మమ్ములను చేరిఆదరించి క్రీస్తు సువార్త తెల్పింది. ఈ కష్టాలన్నిటికీ జవాబు క్రీస్తే. యేసు క్రీస్తును నమ్మినపుడు ఆయనే గొప్ప కార్యాలు చేస్తారు. యెషయా 49:15 - "స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండా తన చంటిపిల్లను మరచునా? వారైనా మరచుదురు గాని నేను నిన్ను మరువను."

ఎన్నో గొప్ప వాగ్దానాలు చేసిన దేవుడు మమ్ములను, మా శ్రమలను గుర్తించగలరు. నమ్మి చూడండి అని చెప్పిన విశ్వాసి ప్రార్థించివెళ్ళింది. క్రీస్తు సుబోధలు, మరణ బాధలు, పునరుత్థానము గూర్చి వినుట వలన మా అమ్మలో విశ్వాసము కలిగినది. ఆమె ఉపవాసంలో మూడు రోజులు ప్రార్థించుట గమనించి నేను భయపడ్డాను. సరిగ్గా తెల్లవారివేళ అమ్మతో క్రీస్తు స్వరంతో మాట్లాడారు. "సువార్తమ్మా" అని పిలిచారు. నీ భర్తను శుక్రవారము నేను తీసికొని వస్తున్నాను." ఆ మాటలు విన్న తర్వాత అమ్మలో ఆనందాన్ని చూశాను. స్వరంతో చెప్పిన మాట ప్రకారము మా నాన్న ఇల్లు చేరాడు. ఎన్ని శ్రమలు



వచ్చినా నాన్న త్రాగుడు మానలేదు. అమ్మ విశ్వాసాన్ని అంగీకరించలేదు. క్రీస్తును నమ్ముటకు ఇష్టపడక ఎదురుతిరిగాడు. ఆ రోజులలో 1979లో కుష్టురోగులమధ్య సేవ చేయుటకు పౌలుగారనే మిషనరీ వచ్చారు. మా నాన్న ఆరోగ్యస్థితి చూచి పని ఇప్పించారు. అమ్మ మాత్రము రహస్య క్రైస్తవురాలిగా క్రీస్తును ప్రార్థించసాగింది. నాకు, మా చెల్లి తమ్ముడికి స్కూలులో ప్రవేశం ఇచ్చారు.

నాకయితే బడికి వేసుకోవడానికి సరియైన బట్టలుండేవి కావు. చిరిగిపోయి మాసిన బట్టలు చూచుకొని చాలా దుఃఖపడేవాణ్ణి. మా అమ్మ క్రీస్తును వెంబడించుట తగ్గించగానే మా తమ్ముడు అనారోగ్యం పాలయ్యాడు. మానసిక వికలాంగుడివలె మారి మూగవాడయ్యాడు. ప్రార్థన లోపంగా అమ్మ గ్రహించి ఆసక్తిగా ప్రార్థించుట ఆరంభించింది. కాలక్రమాన్న మా అమ్మ క్రీస్తు విశ్వాసిగా మారి, నా తమ్ముళ్ళ పేర్లు పూర్తిగా మార్చింది. పెద్ద తమ్ముడి పేరు ఎలియాజరు, చిన్న తమ్ముడి పేరు అబ్రహాము. నేను 7వ తరగతి చదివే రోజుల్లో మా నాన్న నాకు త్రాగుడు నేర్పాడు. బాగా చదువుకునే రోజుల్లో నా తోటివారు నా చిరిగిపోయిన బట్టలు చూసి అసహ్యించుకొని దగ్గరకు రానిచ్చేవారు కాదు. లావుగా ఉండేవాణ్ణి కానీ చదువులో చాలా తెలివిగా ఉండడంవల్ల ఆడపిల్లలు నా యెడల ఇష్టత కలిగి ఉండేవారు. నా స్నేహితులు ఆ వయస్సులోనే బీడీలు త్రాగేవారు. నేను పెద్దవాళ్లకు చెబుతానని నాతో తాగించేవాళ్ళు. సినిమాలు, టిక్కెట్టు లేని రైలు ప్రయాణాలు అలవాటు చేశారు. నన్ను కొట్టి బాధించేవారు. నేను చేసేదిలేక నేను పగ, ద్వేషం పెంచుకొని మరింత దుర్మార్గంగా మారాను. ఎదురు తిరిగి రక్తాలు కారేలా కొట్టేవాడ్ని. చివరకు 10వ తరగతి తప్పాను. నాటకాల్లో హీరో వేషాలు వేసేవాడ్ని. నేను నేరాలు చేసినట్టుగా నమ్మి 300 మంది కాలనీవారు రక్తం కారేటట్టు కొట్టారు. స్పృహ కోల్పోయాను. ఆస్పత్రిపాలయ్యాను. లెక్కలు నేర్పించిన స్థలంలో తల్లిలేని అమ్మాయి పరిచయమయింది. మాది అక్రమ సంబంధంగా నింద వేశారు. మేము బాధపడ్డాము. క్రీస్తు విశ్వాసి అయిన ఆ అమ్మాయి యేసు కుమారి మనము పారిపోయి పెండ్లి చేసుకోవాలని సలహా ఇచ్చింది. మేము మా స్వగ్రామము అదోనికి వెళ్ళి బంధువుల సహాయం అర్థించగా వారంతా నిరాకరించారు.

మేమిద్దరం గుళ్ళో పెండ్లి చేసికొని తెనాలిలో కొల్లిపరలో పొలం పనులు చేస్తూ జీవించాము. నాకు కుమార్తె కలిగింది. రాధా ప్రశాంతి అని పేరు పెట్టాము. నా బ్రతుకులో మార్పు లేదు. నేను నా భార్యను అనుమానించుట, కొట్టి బాధించుటవల్ల ఆమె ఆత్మహత్య ప్రయత్నం చేసింది. నాలో మార్పు లేనందున నా భార్య స్నేహితులు క్రీస్తును నమ్మి ప్రార్థిస్తే నేను మారగలనని ఆశించి ప్రార్థించుటవల్ల క్రొత్త మలుపు మా జీవితాల్లో కలిగింది. నా త్రాగిన మత్తులో పడిన సమయంలో నా కాళ్ల వద్ద మోకరించి కన్నీటితో

నా భార్య ప్రార్థించుట చూశాను. నాకు క్రీస్తును నమ్ముట నచ్చక కొట్టి బాధించాను. ఆ రోజుల్లో నాకు కొత్త ఉద్యోగం లభించింది. 1999 సంవత్సరంలో ఆస్ట్రేలియా మిషనరీ అయిన గ్రెహాం గారి బిడ్డలు ఫిలిప్స్, తిమోతి గార్లను కాల్చి చంపిన వార్త చదివి చాలా దుఃఖపడ్డాను. అన్యాయంగా క్రీస్తు ప్రేమను చూసిన అమాయకుల మరణం నా రాతి గుండెను కదిలించింది. 1999 సంవత్సరము మార్చి 28వ తేదీ ఉదయము 10.30 సమయంలో దేవుని సేవకులు కొంతమంది హెలికాప్టర్లలోను విమానములలోను వచ్చి మైకు ద్వారా గంభీరమైన స్వరంతో "ప్రభుని రాకడ సమీపిస్తుంది. మారుమనస్సు పొందండి" అని కేకలు వేయసాగారు. అకస్మాత్తుగా ఆకాశము తెరువబడింది. యేసుక్రీస్తు ప్రకాశవంతమైన ఆకృతిలో భూమిపై పాదాలు నిలుపుట, ఆ పాదాల క్రింద అనేకులు నలిగిపోవుట చూశాను. ఆయన కాలి గోటి దగ్గర నేను నిలిచి ఉన్నట్టు దర్శనములో కనిపించింది. నేను క్రీస్తు గోరు తగిలితే ప్రక్కనున్న పెద్ద లోయ, ఆ లోయలో మంటల జ్వాలలు తీవ్రత చూడగానే నాకు మెళకువ వచ్చి లేచి కూర్చున్నాను.

**నా మారుమనస్సు ఆరంభం :**

నాకు తెలియని రీతిగా భయము, దుఃఖము కలిగి ఏడ్చుట ఆరంభించాను. సమీపములో నున్న సమూయేలుగారనే దైవజనునితో నా కల వివరాలు తెలియజేశాను. 'బాబూ, నీ ప్రవర్తన మారాలని నీ తల్లి, నీ భార్య ప్రార్థన చేసిన ఫలితమే. మేము కూడా నీ మార్పు కొరకు క్రీస్తును వేడుకొంటున్నామయ్యా' అన్నారు. అదే రోజుల్లో మా ప్రాంతంలో జెస్సి, వీణ జో, మధు గార్లు ఉజ్జీవ సభలను నిర్వహించారు. నాలో మార్పు లేనందున నా భార్యను చాలా హింసించి కొట్టాను. కానీ నా ఆత్మీయ రక్షణకై కన్నీటితో నన్ను ఆ మీటింగులకు రావలసినదిగా కోరింది. నేను ఆమెను సైకిల్ మీద ఎక్కించుకొని మీటింగు వద్ద వదిలి, 'నువ్వే ఏదో రీతిగా తిరిగి రావాలని' చెప్పి వెనుతిరిగాను. మీటింగులో ప్రసంగీకురాలి స్వరం మైకులో వినిపిస్తుంది. సహోదరుడా, ఎక్కడికి వెళ్తున్నావు? నీవు వెళ్ళు మార్గము సరియైనదేనా? నిన్ను బట్టి నీ కుటుంబము సంతోషిస్తుందా? దుఃఖిస్తుందా?' ఈ మాటలు నాలో బలంగా పనిచేశాయి. ఉన్నచోటనే దుఃఖంతో కూలబడి నేలపై మోకరిల్లి పశ్చాత్తాపంతో దొర్లిదొర్లి ఏడుస్తూ ఉండిపోయాను. దాదాపు 5 వేలమంది జనులున్నారు. జెస్సీ వీణగారు ప్రవచనాత్మ గలవారై నన్ను పేరుపెట్టి పిలుస్తూ, "వెంకట్రావ్, దేవుడు నిన్ను దర్శిస్తున్నాడు. సుబ్బారావు, నిన్ను దేవుడు వెంటాడి రక్షింపదలడారు. వెంకట్రావ్ నీకు స్పష్టంగా నరకం చూపించి దర్శనం ఇచ్చాను. నీలో తగిన మార్పు లేదు. నీ కుటుంబానికి నీవెందుకు ఇబ్బందికరంగా ఉంటున్నావు? అని సూటిగా మాట్లాడగా నా పశ్చాత్తాపం గమనించి నా భార్య దైవజనుడైన మధు గారితో ప్రార్థన చేయించింది. ఆ తర్వాత అనేకమంది విశ్వాసుల సహవాసం లభించింది.

ఒంగోలులో డి. కృపారావుగారు రిట్రీటు ఏర్పాటుచేశారు. పి.ఎ.స్వామి గారి ఆధ్యాత్మిక ప్రసంగాలు నాలో కొత్త విశ్వాసాన్ని కలిగించాయి. నేను ఉపవాసం ఉండి ప్రార్థించాను. "నా కుమారుడా, నీ పాపాలు క్షమించబడియున్నవి. నీవు నేను ఏర్పరచుకొన్న సాధనమైయున్నావు. దేవుని స్పష్టమైన స్వరం వినే భాగ్యము అర్హుడను కాని నాకు కృపతో ఇచ్చారు. వెనువెంటనే నాలో దురభ్యాసాల గూర్చిన మమత దూరమయింది. శుద్ధ హృదయములో శరీరంలో మానసికంగా ప్రతి పాపం నుండి విడుదల పొందాను. హల్లెలూయ.

1999 నవంబరు 23వ తేదీ మరలా దేవుని స్వరం వినిపించింది. నేను ప్రార్థించుచుండగా "నీవు తడవు చేయక పాప క్షమాపణకు గుర్తుగా బాప్తీస్మము అనుభవాన్ని పొందాలి" అని వినిపించింది. దేవుని స్వరానికి విధేయత చూపుతూ నేను, నా భార్య యేసు నామంలో బాప్తీస్మము తీసికొని దేవునితో సహవాసం చేయుటకు తపన కలిగి రోజుకు 8 గంటలైనా ఏకాంత ప్రార్థన చేయుట ఆరంభించాను. స్థానిక పాస్టర్లకు సహకరిస్తూ సువార్త ప్రకటనలో ముందంజ వేస్తున్నాను. ప్రార్థనా టీముగా ఏర్పడ్డాము. ఎందరికో సువార్త చెప్పట, స్వస్థత ప్రార్థనలు చేయుటలో ఆ సంవత్సరమంతా ఉజ్జీవంలో సాగిపోయాను.

**మొదటి అద్భుతము :** నా మూగ తమ్ముడికి కడుపులో గాలితిత్తి ఏర్పడిన బాధలో ఆపరేషన్‌చేయాలని డాక్టర్లు తెలిపారు. చాలా ఖర్చుతో కూడిన పని. అద్భుతంగా ప్రార్థన ద్వారా ఆరోగ్యం పొందాడు. నోరు సడలి మాట్లాడుట ఆరంభించాడు. క్రీస్తు చెప్పినట్లు నా కంటే గొప్ప కార్యాలు చేస్తారన్న మాటకు అదే నెరవేర్పు (యోహాను 14:12).

**రెండవ స్వస్థత :** షోలాపూర్‌లో నా చెల్లికి చేతబడి ప్రభావము వల్ల అనారోగ్యం కలిగి లేవలేని స్థితి కలిగింది. ఆమె విగ్రహారాధన చేస్తుంది. భూతవైద్యుల మాటలనుబట్టి చేతబడి ప్రభావం వల్ల 6 రోజులలో మరణము తప్పదు అన్నారు. అంతేకాదు, దయ్యాలు కూడా క్రీస్తును గుర్తించగలవు. మీ అన్నయ్య కొలిచే యేసును ప్రార్థించగా విడుదల రావచ్చు అని కూడా చెప్పారట. వెంటనే నా చెల్లెలుని ఇంటికి తెచ్చి ఆసుపత్రిలో చూపించాము. 16 ఎక్స్‌రేలు తీయించారు. లోపల ఎముకలన్నీ తినివేసాయన్నారు. ఈ పరిస్థితుల్లో చెల్లి భర్త వ్యసనాలకు బానిసయై మరణించిన వార్త అందింది. నేను నమ్మిన క్రీస్తు దయ్యములపై అధికారము గల గొప్ప దేవుడని తెలిసికోగలిగాను గనుక ఉపవాసంతో ప్రార్థించాను. నా చెల్లికి చేతబడి చేసిన ప్రత్యేక స్త్రీని స్పష్టంగా దర్శనంలో చూపించారు. ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని తెలిసింది. ఆ దుష్టశక్తులు గల స్త్రీ చేయు పూజలు కూడా చూపించారు. 'నేను నా చెల్లికి సువార్త చెప్పి, క్రీస్తును నమ్మితేనే నీవు బ్రతుకుతావని స్పష్టంగా హెచ్చరించాను. ఇక 10 రోజుల ఉపవాస దీక్షలో నేనుం

డగా 8వ రోజు పసుపు చీర నల్ల అంచులో కనిపించింది. అది కత్తిరించి ఉంది. నాకు అర్థం కాలేదు. ప్రభువా ఈ దర్శన భావమేమి? అని అడిగాను. అదే చీరద్వారా చేతబడి జరిగింది అన్నారు. నేను ఏమి చెయ్యాలి ప్రభువా? అని అడుగగా, కాల్చివేయుమని తెలిపారు. ఆ చీరెను మా చెల్లి ఊరి నుండి తెప్పించి రైలు కట్ట దగ్గర పూర్తిగా కాల్చివేసాను. అద్భుతంగా వెంటనే చచ్చుబడిన నా చెల్లి కాళ్లలో చలనము ఆరంభమైంది. బిగ్గరగా నా చెల్లి కేకవేస్తూ నా కాళ్ళు వణుకుతున్నాయి, చమట పడుతుందని అరిచింది. "నేను వారి ప్రవర్తనను చూచితిని. వారిని స్వస్థపరచుదును. వారిని నడిపింతును. వారిలో దుఃఖించువారిని ఓదార్చుదును" (యెషయా 57:18). ఇవే మాటలు నేను ప్రార్థన చేస్తుండగా స్వరం ద్వారా విన్నాను. వెంటనే బైబిలు తెరచి చూడగా వాక్యంలో ఉన్న మాటలను బట్టి చాలా ఆశ్చర్యపడ్డాను. వెంటనే చెల్లిని చెయ్యిపట్టి లేపాను.

"అమ్మా, ప్రభువైన యేసు సజీవుడు. మాట్లాడే దేవుడు. విగ్రహము కాదు, నీవు నడవాలి" అన్నాను. "అన్నా, నీకు పిచ్చిపట్టిందా? 2 నెలలుగా చచ్చుబడిన కాళ్లతో మంచంపట్టాను గదా" అంది. "అమ్మా, నా దేవుడు అద్భుతాలు చేయు దేవుడు. ఆయనకు అసాధ్యమైనదేదీ లేదమ్మా" అంటూ నడిపించగా నేడు సామాన్య వ్యక్తికి గల కాళ్లవలె నడుస్తుంది. కాస్త కుంటిగా ఉంచిన దేవుడు యాకోబు పెనుగులాడి బేతేలు వద్ద తొడ ఎముకను బట్టి ఇశ్రాయేలు కుంటివాడయిన గుర్తు కలిగి ఉంది. మా చెల్లి వెంటనే క్రీస్తును నమ్మి బాప్తిస్మం తీసుకుంది. 2003 లో ప్రభువు మరలా స్వరంలో మాట్లాడి సంపూర్ణ సేవ చేయాలని ఉద్యోగం వదిలిపెట్టాలని మాట్లాడారు. 2003 నవంబరు 6 నుండి దేవుని సేవకు అంకితమయ్యాను.

**నూతన సేవ ఆరంభం :**

కపట సహోదరుల వలన బాధలు అంటే ఏమిటో, సేవకులలో నాపై అసూయ చెలరేగి నన్ను ప్రజలు గౌరవించుట సహించక బాధలు, నిందలు ఎదుర్కొన్నాను. నేను బృందంలో కట్టిన 20 సంఘాలను వారికే అప్పగించి దేవుని సన్నిధిలో ప్రార్థించాను. ప్రభువు మరలా నాతో స్పష్టంగా మాట్లాడి ఆదరించారు. ద్వితీ 32:10-11 - పక్షిరాజు తన పిల్లలకు ఎగురుట నేర్పుటకు గూడు చెదరగొట్టును. ప్రభువు నాకు బాపట్లకు 20 కి.మీ. దూరంలో హిందువుల మధ్య ఒక గ్రామంలో సేవ ఇచ్చారు. నా భార్యకు బేతనీ ఆసుపత్రిలో ట్రయినింగు ఇచ్చి ఉద్యోగం చూపించారు. మా తమ్ముడు 10వ తరగతి పాస్ అయ్యాడు. వ్యసనాలకు బానిసగా మారాడు గానీ మా ప్రార్థనలు హెచ్చరికల వల్ల అద్భుతంగా ఇంటరు, ఇంజనీరింగు చదువుటకు ఆర్థికంగా దేవుడే సహాయం చేశారు. యాజలి అనే ప్రాంతంలో మందిర నిర్మాణ ప్లాను దేవుడు నాకు చూపించారు. దేవి



నూతల ప్రాంతంలో విశ్వాసులకు సువార్త చెప్పేవాడిని. వారితో కలసి ఉపవాసం ద్వారా 43 రోజులు ప్రార్థించాను. 1 దిన 28:10 "పరిశుద్ధ స్థలముగా నుండుటకు ఒక మందిరమును కట్టించుటకై యెహోవా నిన్ను కోరుకొనిన సంగతి మనస్సునకు తెచ్చుకొని ధైర్యము వహించి పని జరిగింపుము."

అదే రోజుల్లో లూథరన్ సంఘంవారు ఆ ప్రాంతంలో సేవ చేయువారి గూర్చి వివరాలు అడిగారు. వారు దేవుని ప్రేరణలో పైకప్పుకై 12 రేకులు కొని ఇచ్చారు. నేలకై నా స్నేహితులు డబ్బు ఇచ్చారు. రెడ్లు, గౌడ వారి మధ్య సేవ జరుగుతుంది.

యోహాను 8:29 "నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు. ఆయన కిష్టమైన కార్యాలు నేనెప్పడును చేయుదును. గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదు." నేను నా భార్య కలసి దైవసేవను కొనసాగిస్తున్నాము. యెహోషువా వలె నేను, నా కుటుంబము దేవుని సేవిస్తున్నాము. నా బిడ్డలు కూడా మారుమనస్సు ద్వారా బాప్తిస్మం పొందారు. నా తండ్రి రక్షణ పొంది చివరి దినాల్లో పశ్చాత్తాపంతో ప్రభునియందు నిద్రించారు. నావారంతా దేవుని సన్నిధిలో ఆత్మీయ బలాన్ని పొందుచూ బిడ్డలంతా విద్యలో వర్ధిల్లు చున్నారు. నా పాత రోత జీవితాన్ని నా తల్లి, భార్యల ప్రార్థనలు "ఓ స్త్రీ నీ భర్తను రక్షించు కుందువేమో!" అనే మాట సార్థకమై నన్ను ప్రభువు స్వరం ద్వారా పిలిచి స్వకీయులనిగా తీర్చిదిద్ది నావంటి వ్యసనాల్లో ఉన్నవారికి విడుదలనిచ్చుటకు, దుఃఖమును ఓదార్చుటకు, కారుచీకట్లోనివారికి కాంతిరేఖను, నింద దూషణ ఇరుకులో నున్నవారికి సుగంధంగా నన్ను, నా కుటుంబాన్ని వాడుకుంటున్న నా ప్రభువునకే సమస్త స్తుతి, ఘనత చెల్లిస్తాను.

నా సేవకై ప్రార్థించ మనవి. చదువరీ, నా దిక్కులేని భిక్షకునిగా, అనామకునిగా కఠిన దరిద్రతలోనున్న నన్ను వెదకి రక్షించి అనేకుల రక్షణకు సిద్ధపరచిన మన ప్రభువు నిన్ను నన్ను అనేకులకు రక్షణ మార్గాన్ని చూపుటకై స్వరంలో పిలిచి నడిపిస్తారని నా యీ సాక్ష్యం ఆశీర్వదించి దీవించాలని నా దీన ప్రార్థన.

కన్నీటి లోయలో కష్టాల నిశిలో కీర్తించి పాడెదను ప్రభూ, ఆమెన్

సెల్ : 9849341177; 9963959759

# 9. అడిగినవన్నీ పొందనున్న క్రీస్తు విశ్వాసిగా నన్ను నిలిపారు

**- హవీలా, అమెరికా**

(కీర్తనలు : 20:1) ఆపత్కాలమందు యెహోవా నీకుత్తరమిచ్చును యాకోబు దేవుని నామము నిన్ను ఉద్ధరించును గాక నాబాల్యం నుండి మాపూర్వీకుల విశ్వాసంలో

క్రైస్తవులము నాపేరు హవీల నాన్న పేరు సూర్యప్రకాశరావు చౌదరిగారు అమ్మ ఓలేటి జయకుమారిగారు మాది తూర్పుగోదావరి జిల్లాలో ఒక చిన్న గ్రామము చిన్న కొండేపూడి వ్యవసాయం వల్ల ఆదాయంలో తృప్తిగా జీవించేవారం మా కుటుంబీకులంతా మా నానమ్మగారి ద్వారా క్రీస్తును హిందూమతం నుండి మరల క్రీస్తును వెంబడించారు. అది గొప్ప భాగ్యముగా తలంచి అమ్మ నేను చాలా స్తుతిస్తాము. మా అమ్మ తన మేన మామను వివాహమాడుట వల్ల నానమ్మ మాకు చాలా సన్నిహితంగా భక్తిని నేర్పింది. ఆ రోజుల్లో, 60 సంవత్సరాల క్రితం ప్రత్యేక గది ప్రార్థన కేర్పరిచి సన్నిధి పాటించి తనకన్న చిన్న వారందరికీ బైబిలు కథలు సువార్త నేర్పించి భక్తి భావాలలో క్రీస్తును ఆరాధించి గౌరవించుట నేర్పించింది. ఆమె క్రీస్తును విశ్వసించిన గొప్ప సాక్షము ఆ ఊరి వారంద రికి తెలిసి ఆశ్చర్యంగా కథలుగా చెప్పుకుంటారు. హిందూ దేవతల పూజలలో నిత్యము జీవిస్తూ దుష్టశక్తుల ప్రభావము ఇంటిలో నుండుటచే ఊరివారంతా పేరంటానికి పిలువడానికి జంకేవారు మిమ్ములను నాశనం చేస్తానన్న దయ్యము బెదిరింపులకు భయపడురోజుల్లో క్రీస్తును నమ్మిన బోధకుల సువార్త ద్వారా నానమ్మ ఓలేటి సీతాయమ్మ తోబుట్టువులు ముందుగా ప్రభువుని నమ్మారు. సీతాయమ్మ భయాలు గమనించి ప్రేమతో హెచ్చరించి క్రీస్తును నమ్ముకో అని సలహాయిచ్చారు. ఏపుట్టలో ఏపాముందో? ఈ దేవుడిని నమ్మటానికి ప్రయత్నిస్తానంటూ క్రీస్తు అనుచరులతో క్రైస్తవ సహవాసమున్న దేవాలయాలు గుంటూరు దేవదాసయ్యగారితో ప్రార్థన చేయించుకొనుటకు వెళ్ళారు. వారి ప్రార్థనా ప్రభావం సింహగర్జనగా దర్శనంలో వినిపించగా పంది ఆకారములో నున్న దుష్టశక్తి పారిపోవుట నానమ్మ చూచి ఆశ్చర్యంలో క్రీస్తును నమ్మింది క్రీస్తు గూర్చి తెలిసికొని మారుమనస్సు పొంది నీటి బాప్తిస్మం పొంది, గొప్ప పరిశుద్ధాత్మాభిషేకం పొందింది. దేవుడిచ్చిన వివేచనావరం, స్వస్థతావరం, ప్రవచన వరం ద్వారా అనేకులను క్రీస్తు అనుచరులుగా మార్చింది. ఆమె భక్తికి ప్రభావితమైన అమ్మనాన్న పెదనాన్న ఇంకా అనేక పెద్దలంతా క్రీస్తును వెంబడిస్తూ హిందుమతాచారాలన్నీ వదిలివేసాము. “నీ పనిలోనే నుండాలంటే నాపనిలో నీవుండాలి” ఈమాట మా నానమ్మ అనేవారుట మా పెదనాన్న గారు గొప్పవిశ్వాసి బ్యాంకు మేనేజరుగానున్నారు. ఎంతో భక్తి భావంతో నన్ను మా తల్లి దండ్రులు పెంచారు. నా విద్యాభాసము మా ఊరిలో నున్న చిన్న స్కూల్లో 7వ తరగతి వరకుచదివాను ఎ.పి.రెసిడెన్షియల్ చదువుకై పరీక్షలు వ్రాసిమంచి మార్కులతో పాస్ అయ్యానని 8,9,10 తరగతులన్నీ కాకినాడలో చదివాను హాస్టలు జీవితంలో భక్తిగా క్రీస్తును ప్రేమిస్తూ క్రీస్తుగూర్చి సాక్షమిస్తూ నానమ్మ దగ్గర అనుభవాల్ని అందరిలో పంచు కుంటూ అవసరంలో తోటివారికై ప్రార్థిస్తూ గడిపేదాన్ని మారుమనస్సు బాప్తీస్మము అదే



క్రమంలో జరిగిపోయాయి. సైన్సు లెక్కలు గ్రూప్‌లో బి.యస్సీ లేనందున వేరే దూరప్రాంతం పంపుటకిష్టం లేక ఆడపిల్లకు ఎక్కువ చదువెందుకు ఊర్లో ఉన్న చిన్న బి.ఎ డిగ్రీలో సరిపుచ్చాలని నాన్న బలవంత పెట్టారు. ఏదో గొప్ప చదువులు చదవాలనే తపనా దీక్ష నాలో ఎన్నడూ నిలిచి ఉండేది చాలా కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణురాల్నిగా దేవుడు దీవించుటవల్ల గొప్ప స్థితిలో నన్నుంచి ఘనపర్చుకుంటారని తలంచాను. మానానమ్మ దగ్గరకు వెళ్ళి “నానమ్మా నాకు పెద్దచదువులు సైన్సు గ్రూపుతో చదవాలని ఉంది. ప్రార్థన చేయ్యి నీతోనున్న విశ్వాసులకు చెప్పిప్రార్థించవా అని అడిగాను.” అమ్మా హవీలా మనకు సన్నిధి గదిఉంది. నీ పరలోకపు తండ్రితో కన్నీరు విడిచి ప్రార్థిస్తే దేవుడే నీకు కావలసినది ఇస్తారు ఈ మాటలే నాజీవితానికి పునాదిగా నిలిచాయి. అద్భుతంగా కాకినాడ ఆడపిల్లల కాలేజీలో మెరిట్ స్కాలర్‌షిప్ ద్వారా బి.యస్సీలో సీటు లభించింది. దేవుని స్తుతించాను. అడిగినవన్నీ అందించి అనుక్షణము అప్యాయతతో నామనవుల్ని ఆలకించిన ఆశ్చర్యకరుడు ఆలోచనకర్తయను ప్రభువు చేయి నాకందించారు. ఆది అంతంలేని ఆపదల్లో ఆదుకొన్న ప్రభువు క్రీస్తు నా రక్షకుడుగా అనుక్షణం తోడుగానున్నారు. క్రీస్తు అనుచరులకు కొలబద్ద పరిశుద్ధాత్మనింపుదల అని స్పష్టంగా గ్రహించాను నీ జీవితంలో పరిశుద్ధాత్మ నిండిందా నీ హృదయంలో సంపూర్ణంగా నిండిందా ఆయన నీమీదికిదిగి వచ్చాడా నీరక్షకుని వెలుగు నీలో కనిపించేలా నీలో రాజ్యమేలుచున్నాడా అనుదినం నీలో కలిసి ఉన్నాడా నీ బ్రతుకులో మాధుర్యాన్ని నింపుతున్నాడా నీ ప్రార్థనలకి జవాబిచ్చి నడిపిస్తాడా? ఆయనలో నడవడం నీకు హయిగా ఉందా? ఈ మాటలు ఒకసారి చదివి ప్రశ్నించుకుంటే నిజంగానే క్రీస్తుతో విశ్వాస జీవితం గడపడం ఎంతో ఆనందాన్ని హాయినిస్తుందని స్పష్టంగా చెప్పగలను. నా విశ్వాసం బలపడడానికన్నట్లు ఆకాలేజీ హాస్టలులో ఒక లెక్చరరు స్వర్ణకుమారిగారు క్రైస్తవ విశ్వాసి దేవునినమ్ముకున్న వారిని చేరదీసి 25 మందిని పిలిపించి ప్రార్థన వాక్యపఠనం ద్వారా విశ్వాసంతో పెంచారు ప్రతి ఆదివారం ఎంతో ఆహ్లాదంగా క్రీస్తును ఆరాధించేవారం. నా వ్యక్తిగత ప్రార్థనా జీవితాన్ని చూస్తూ అనేకమంది తోటివారంతా అవసరాల కోసం ప్రార్థన చేయించుకొనేవారు. నాకు తెలియకుండానే చిన్న చిన్న ఆశ్చర్యకార్యాలు సూచిక క్రియలు జరుగుటను బట్టి దేవుని స్తుతించేవాన్ని. ప్రతి చిన్న విషయాలకు ప్రార్థించుట అలవాట యింది. ఒకసారి హాస్టలు గదిలో లైటు వెలుగుటలేదని గ్రహించి ప్రభువుని ప్రార్థించి స్విచ్ వేయగానే లైటు వెలిగింది. హల్లెలూయా! పసిపిల్లల వంటి విశ్వాసం అవసనం బి.యస్సీ మంచి మార్కులతో ఉత్తీర్ణురాలనగుట ఆ ప్రభుని దయగనుక కృతజ్ఞత చెల్లిం చాను. ప్రతి సోమవారం గుంటూరులో ఎమ్.సి.ఎ. లో సీటు వచ్చి చదివేరోజుల్లో దేవ

దాసయ్యగారి ప్రార్థనా మందిరానికి వెళ్లి ఆరాధించేదాన్ని ఎమ్.సి.ఎ.లో విజయాన్ని పొందాను హైదరాబాదులో ఉద్యోగప్రయత్నాలు చేయగా ప్రభువే నాకు మంచి ఉద్యోగాన్ని ప్రసాదించారు. ఎంతో ఆదర్శమైన ఆలోచనలతో నన్ను ప్రభువు ఆదరించి క్రొత్త ఆశయాలు నాలో ఉంచి అమెరికాలో ఉద్యోగం చేస్తే బాగుంటుంది. ఎమ్.సి.ఎ. వాళ్లకు అవకాశాలుంటాయని భావించాను. దేవుడునా ఉన్నత స్థితి ద్వారా నన్ను బలమైన సాక్షిగా నిరూపించుటకై నాలో ఆ కోర్కెలు కల్గించి సిద్ధింపజేసి ఆయనను ఘనపర్చు అవకాశాన్నిచ్చారు. హైదరాబాదులో నా ఆత్మీయ జీవితానికి పదునుపెట్టి నన్ను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపించినా భాగ్యలతగారు ఆమె నన్ను ఆరాధనకు మంచి సహవాసం దొరికే మందిరానికి నడిపించారు. విజయ కుమార్, సజినీ ఆంటీలు మంచి దైవజనులు వారి ప్రార్థనలు ఉపవాసదీక్షలో ఏకీభవించేదాన్ని ప్రభువు నన్ను ఉన్నత జీవితానికై సిద్ధపర్చారు. అమెరికా ప్రవేశము అనే కోరిక నా మనస్సులో అమెరికాలో ఒంటరిగా వెళ్లి ధైర్యంగా ఉద్యోగం చేసుకోవాలనే బలమైన కోర్కెతో వ్యవసాయం చేసుకొని గుట్టుగా పల్లెటూరిలో బ్రతికే తల్లిదండ్రులతో ధైర్యంగా సంప్రదించగా ఆశ్చర్యంగా వారు నన్ను నిరుత్సాహపరచలేదుగానీ ఎంతో భారంతో ప్రార్థించి ఆర్థికావ సరతలకై ఎన్నో ప్రయత్నాలు చేస్తూ నన్ను అమెరికా వెళ్ళుటకు ప్రయ త్నాలు చేసికోవాలని ఒప్పుకున్నారు. వారికి ఏమీ తెలియని వారైనను నన్ను నా కోరికను ఒప్పుకొనుటలో దేవుడేజోక్యం చేసుకున్నారు. మా అమ్మ మా ఊరిలో ఏడుమంది తోటి స్త్రీల సహవాసంలో ఎడతెగక ప్రార్థిస్తూ కనిపెడ్తూ ఎన్నో ఆత్మీయ దీవెనలతో దర్శనాలను దేవుని స్వరాలను పొందుకున్నారు. దేవుడు కలలద్వారా జవాబులెన్నో తెలియజేసేవారు. స్త్రీలంతా నా వీసాపేపర్లకై ఓర్పుతో కనిపెట్టు వేళలో దేవుడు స్పష్టంగా దర్శనమిచ్చారు. ఎక్కడో పడివున్న అడుగు కాగితాలన్నీ పైకితీసి పట్టుకున్నట్లు చూపించారు. మరొక అద్భుత మేమనగా ఆపల్లెటూరు స్త్రీకి ఎ,బి,సిడీలు తెలియదు. ఇంగ్లీషు ముక్కలు తెలియని అమాయకురాలు ఆవీసా కాగితం మీద ఇంగ్లీషు మాటలన్నీ బంగారురంగుతో వున్నవి ఉన్నట్లుగా ఒక కాగితము మీద వ్రాసి చూపించింది. ఆమెకు కన్పించిన అక్షరాలన్నీ చూడగానే యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని వ్రాసిందట ఎంతో అద్భుత వరమే కద! హల్లెలూయా దేవుని ప్రత్యేకత చాలా గొప్పది అది మనుష్యుల హృదయానికి గోచరంకాదు. అమెరికా వెళ్తుంది అని పాస్టరుగారు కుర్చీలో కూర్చొని చెప్పుట దర్శనంద్వారా అమ్మ గ్రహించారు. మోషె నమ్మకమైనవాడు. ఇశ్రాయేలీయులు క్షేమంగా కానాను చేరారు అని స్వరం వినిపించిన అమ్మ మాటలకు ఆమెకే వివేచన వరం ద్వారా పరిస్థితి గ్రహించింది. నా కుమార్తె హలీలా మోషె అంతటి నమ్మకమైన యువతి. ఇశ్రాయేలీయులంటే దేవుని వెంబడించువారు. కనాను చేరుట అంటే నాబిడ్డ



అమెరికా చేరుతుంది. హల్లెలూయ దేవుని మహా కృపలో అమెరికాలో ఫ్లోరిడా చేరాను. 2 నెలలు ఉద్యోగం చేశాను. అమెరికా ప్రయాణానికి ముందు నాలో భయం ఆవరించింది ఒంటరిదాన్ని తోడులేరు పరాయిదేశంలో ఏమీ అనుభవాలు దాగి ఉన్నాయోనని ప్రార్థించాను. దేవుని హస్తంలో నాహస్తముపెట్టగా భక్తులు దర్శనాలు ప్రవచనాలు నన్ను ధైర్యపర్చాయి. దేవుడు నన్ను విడువడు ఎడబాయడు మొండి విశ్వాసంలో బయలుదేరాను. టాక్సెస్‌లోనున్న స్నేహితురాలి వద్ద ఉద్యోగం ఉందని ధైర్యంగా వెళ్ళాను. కానీ అట్లాంటాలో గొప్ప పెన్నిథి ప్రభువు జగత్తు పునాది వేయక ముందే దాచారని తర్వాత గ్రహించాను. నాజీవిత భాగస్వామిని సిద్ధపర్చురీతి అద్భుతము ఇస్సాకునకు భార్య రిబ్కా విషయంలో ఎలియాజరు ప్రార్థించి ఒంటెలను మోకరింప జేసిప్రార్థించి గుర్తులను అడిగిపొందితగిన భార్యగా అబ్రహాము శారాలు చూడకనె నిర్ణయింపబడు రీతిగా నా వివాహాన్ని ఆత్మీయ ఘనతకై నిర్ణయించుట ఆశ్చర్యకరము. అట్లాంటాలో నాకెవరూ తెలియదు. అబ్రహాము నూతన ప్రాంతము దేవుడు పంపినట్లు వెళ్ళాను ప్రార్థిస్తూ కనిపెట్టాను. మళయాళీ చెరియన్ స్నేహితురాలు సహాయంతో తెలుగు సహవాసమునకు పరిచయం కల్గింది. అది ఎ.టి.సి.ఎస్. అట్లాంటా తెలుగు క్రైస్తవ సమావేశము ప్రస్తుతం పల్లి క్రిష్టోఫర్‌గారు పాస్టరుగా నున్నారు. ప్రతి శుక్రవారం బైబిలు స్టడీ ఒక్కొక్కరి గృహంలో జరుగుటను బట్టి అందరితో అన్యోన్యత ఏర్పడింది. మాతృభూమిని మరిపించే ఆప్యాయతగల తెలుగువారి ప్రేమ భక్తిగల సమావేశాలు నన్నెంతో సంతోషపర్చాయి. చాలా చురుగ్గా ఆశక్తిగా వాక్యపఠనములో పాల్గొని అనేక క్రైస్తవ వ్యక్తులను మంచి హిందూ మతం నుండి క్రీస్తును నమ్మిన నాలో గొప్ప బైబిలు జ్ఞాన మునుగుర్తించి ముచ్చటపడేవారు. మానానమ్మగారు తన సన్నిధి గదిలో బైబిలు వాక్యాలను, కథలను పదేపదే వివరించుటవల్ల ఆమెతో ఎక్కువ కాలాన్ని గడిపుట వల్ల నాలో బైబిలు గూర్చిన వివరాలెన్నో బాల్యదశలో హృదయంలో ముద్రించ బడుట ప్రభువు కృప నాలో ఆప్రభువుంచిన భక్తి జీవితమే నన్ను అంచలంచలుగా శారీరకంగా ఆత్మీ యంగా ఉన్నతశిఖరాలు అధిరోహించు ధన్యతనిచ్చి ఎక్కలేని కొండల ప్రాంతాన్ని నన్ను చేర్చింది. హల్లెలూయా నాకు కారులో తోడుగా నిలిచి అన్ని ప్రార్థనా కూటాలకు హాజరగు నట్లు సహకరించిన సుమతిగారు వారి కుమార్తె అల్లుడుగారు చాలా ఆప్యాయత గలవారు.

## అద్భుత వివాహము నిర్ణయం

డాక్టరు మంజులక్క నన్ను దయతో చూచి నా జీవితం పట్ల ఆసక్తి చూపించింది. అమ్మా, హవీలా, నీకు ప్రార్థనాంశాలున్నాయా మన మంతా ప్రార్థించుట మంచిది అని చెప్పగా నిర్మోహమాటంగా, సూటిగా నా హృదయ వాంఛనుగూర్చి వివరించాను అక్కా

ఉద్యోగం ఉంది ఒంటరిగా ధైర్యంగా పల్లెటూరి పిల్లగా అమెరికా చేరాను అమ్మనాన్న గార్లకు నా వివాహం ఒకగొప్ప బాధ్యత సమస్యగా ఉంది. నాకయితే క్రీస్తు నమ్మిన ఏజాతి వ్యక్తిని అయినా చేసుకొనుటకు అభ్యంతరం లేదుగానీ మా తల్లిదండ్రుల అభీష్టత మేరకు మా చౌదరీలలో క్రీస్తును నమ్మిన మా వాళ్ళందరికీ ఆశ ఉంది. దానికై ప్రార్థిం చండి. అని సూటిగా తెల్పాను. మంజులక్క ఆక్షణం నుండి కారులో వెళ్ళునప్పుడు కూడా నా కోరికకోరకు ప్రార్థించుట ఆరంభించింది. నేను ప్రార్థించుట ఎలాగో క్రమంలో ఉంది అని నిబ్బరంగా ఉన్నాను. కొన్ని వారాలు గడిచాయి. ప్రతి శుక్రవారం ప్రార్థన తదనంతరము పార్టీలో తినుబండారాలు తెచ్చేవారు చాలా ఆనందంగా గడిచేది టివి కార్యక్రమాల్లో మాట్లాడే మరనాత విశ్వాస సమాజం హైదరాబాదు, విజయవాడ సంస్థ లలో గొప్ప సేవ చేస్తున్న మోజెస్ చౌదరిగారు ఎన్నో స్కూళ్ళు హాస్టల్లలో ప్రతిభగల విద్యార్థులను చదివించుట పరిపాటి మొదటి విధ్యార్థిగా చాలా తెలివైన ప్రభాకర్‌గార్కి డాక్టరు విద్య వరకు ప్రోత్సహించి శారీరకంగా ఆత్మీయంగా అండగా ఉండేవారు. ప్రభాకర్ గారు నార్వే నుండి అట్లాంటాలో మోజస్ చౌదరిగారి రెండవ అమ్మాయి జ్యోతక్క నివాసమున్న ప్రాంతం విజటరుగా విచ్చేసారని నాకు సరియైన జతగా దేవుడు నిర్ణయిస్తే ప్రయత్నంచాలని జ్యోతక్క, మంజులక్క మంచి స్నేహితులు ఎలియాజరు రిబ్కా కొరకు ప్రయాస పడినట్లు శ్రద్ధవహించి నాకు వివరాలన్నీ తెల్పారు. ఒక మీటింగు సమయమే ప్రభాకర్‌గారు నేను కలిసుకొనునట్లు నిర్ణయించారు. ఇద్దరము విశ్వాసులమే కనుక చాలా ప్రార్థనలో సిద్ధపడి ఒక శుక్రవారం మీటింగు తర్వాత అల్పాహార సమ యంలో పరిచయం చేసుకొని ఆత్మీయవిషయాలు అభిరుచులు తల్లిదండ్రుల వివరాలన్నీ ముచ్చ టించుకున్నాము. ప్రభూవు కృపను బట్టి తల్లిదండ్రులు కలిసి మోజిస్ చౌదరిగారితో వివరాలు సంప్రదించునట్లు ఏర్పాటు ఆరంభమంటుంది. నాకైతే అమెరికాలో డాక్టరుగా ఉంటూ తన భార్య చాలా అందమైనది. కట్నం చాలా కోరుకొనేవారిగా ఉంటారు నేను నాపరిస్థితి వారికి తగునా? నా తల్లిదండ్రులు కట్నం ఇచ్చేస్థితిలో లేరు నా అమెరికా ప్రయాణానికై ఉన్నదంతావెచ్చించారు. నేను నల్లని దానను అందగత్తెనేమీ కాదు హృదయ సౌందర్యము అందమైనదని అందరూ మెచ్చుకొనుట తెలుసుగానీ లోకం చూచేవి పైమెరుగులనే కథ! అయిన దేవుని కసాధ్యమైనదేమైన కలదా? ప్రభువునాతో సూటిగా మంచి వాక్యం ద్వారా మాట్లాడారు (పరమగీ : 1:5) నల్లని దాననైనను నేను సౌందర్య వంతురాలను నామనస్సు శంకించలేదు ఆయన సంపూర్ణచిత్తం కోసం కనిపెట్టాను. అద్భుతంగా నా వివాహ నిర్ణయం పెద్దల ద్వారా కుదిరింది. 2002 మే 25వ తేది శనివారం అట్లాంటాలో దైవసన్నిధిలో విశ్వాసుల సమక్షంలో స్నేహితుల ముందు కానాను



వివాహంవలె వైభవంగా జరిగింది. మా ఇరువురి తల్లిదండ్రులు దగ్గరగా లేకున్నను మోజిస్ చౌదరిగారు మాకు తల్లిదండ్రులుగా నిలిచి దీవించారు.

**సంసారయాత్ర :** మా జీవితాలు దేవుడే నిర్ణయించినందున పాలు తేనె వలె కలసి ప్రార్థన సహవాసంలో ఎడతెగక ఆనందించేవారం అమెరికాలో నార్త్‌కారలీ నా ప్రాంతంలో క్రొత్త కాపురము పెట్టాము ప్రభాకరగారు డాక్టరుకోర్సు పరీక్షలు వ్రాయాలి. రెసిడెన్సీ కోర్సుపరీక్షలు వ్రాయాలి. అప్పుడు ఉద్యోగంలో స్థిరపడాలి. కొన్ని సంవత్సరాల సుదీర్ఘ కాలం ఓర్పుగా కనిపెట్ట వలసి వచ్చింది. నేను ఉద్యోగం చేస్తూ ఉన్నరోజులో ప్రార్థన ద్వారా అద్భుతంగా నాభర్త పరీక్షలలో విజయం పొందుటలో అడిగిన అంశాలన్నీ టికీ జయం పొందాము. ఆతర్వాత చాక్‌హిల్ పెన్సిన్ వేలియా అమెరికాకు చేరాము రెసిడెన్సీలో ప్రవేశము దొరుకుటకు పరీక్షల తదనంతరం ఇంటర్వూలు చాలా అవసరము కంప్యూటర్లు సహాయంతో వివరాలు సేకరించగా 95పైగా మార్కులు వచ్చిన వారికి ఇంటర్వ్యూలు లభించుట చాలా క్లిష్టంగా ఉండే పరిస్థితుల్లో ప్రార్థన ద్వారా ఉపవాస దీక్షద్వారా అడినట్లుగా దేవుడు 26 ఇంటర్వ్యూలు ఇపిప్పించారు. దూర ప్రాంతాలు ఇంటర్వ్యూలకు వెళ్ళుట చాలా కష్టంగా తోచినప్పుడు మరలా ప్రార్థనలో అడిగాను. “ప్రభువా కారులో ప్రయాణం దూర ప్రాంతాలు చేయుట కష్టం. సమీపప్రాంతాల్లో మాకు ఇంటర్వ్యూలు ఇప్పించాలి. అంతేకాదు పర్మిట్ కావాలి. ప్రీమేచ్ అనగా మార్చిలో రిజల్టు బోర్డు పెట్టకముందే నీవు మాకునచ్చావు. మా ఆస్పత్రిలో చేరిపో అని ఎవరైనా ఆహ్వా నించుట మరలా 40 రోజుల ఉపవాసం చేసి ప్రార్థించగా 16వరోజు దగ్గరగా అదే ప్రాంతంలో ప్రీమేచ్ లభించింది. అంతేకాదు గ్రీన్‌కార్డ్ లభించు స్థలము కావాలని కోరాము. ప్రభువు ఇచ్చారు. (మత్తయి: 7:7) అడుగుడి మీకిస్తానని వాగ్దాన మిచ్చారు. అడిగినదల్లా పొందామని నమ్మాలని కూడా ప్రభువు తెల్పారు. అదే వాగ్దానం నేను నమ్మాను అద్భుత రీతిగా అమెరికాలో ఒక హాస్పటల్‌లో రెసిడెన్సీ వచ్చేసింది. హల్లెలూయా నేను నమ్మిన నా ప్రభువు నా కోర్కెలన్ని సిద్ధంపజేయు ఆశ్చర్యకరుడు. నేను ఇంట్లో ఉంటూ వెబ్ మీద ఆర్థికంగా సహాయపడు పనులు చేయుటలో సమర్థతనిచ్చి ఆ దేవుడే కాపాడారు. అప్పటికి మా వివాహము జరిగి నాలుగు పూర్తి సంవత్సరాలయింది. 3వ సంవత్సరాలు రెసిడెన్సీ పూర్తికాగానే ఉద్యోగప్రయత్నంలో దేవుడు సహాయిపడ్డారు. నా తల్లిదండ్రులను విడిచి చాలకాలమైంది. నా భర్తను వారు చూడలేదు. నన్ను నాభర్త తల్లిదండ్రులు చూడలేదు. మేము ఇండియా 2006లో మొదటిసారిగా కలిసి మామా గ్రామాలను చేరాము. నా భర్తను చూచి నా తల్లిదండ్రులు గ్రామములో షెభాష్ అన్నట్లు నీ కుమార్తెకు అందమైన భర్తనిస్తానని నాతల్లికి వాగ్దానం చేసినట్లు దేవుడు

సమకూర్చినందున దేవుని స్తుతించారు. నన్ను కూడా నా ఆత్మీయుస్థితిని బట్టి అంతః సౌందర్యాన్ని చూచి నాభర్త తల్లిదండ్రులు బంధువులు నన్ను నా సాక్షాన్ని ప్రేమించారు. అది దేవునిదయ గొప్ప వేడుక జరుపగా మా సాక్షాలు చెప్పాము. అద్భుత దేవుడు అడిగింది నెరవేర్చుటను బట్టి దేవుని మహిమపర్చారు. గతంలో 2004 జూన్ 24లో ఉద్యోగములో ప్రవేశించారు ఇండియా వెళ్ళుటకు ముందుగా మరొక చిన్న అద్భుతం దేవుడు చేసారు. వీసా స్టాంపుకై కెనడా వెళ్ళాము. "ప్రభువా మాకు సమయంలేదు నా భర్తకై ఒక అద్భుతం చేయాలి" అని అడిగాను. అదే రోజు వీసాస్టాంపు జరుగుట ఎవరికీ లేని అద్భుతం ప్రతివ్యక్తి ఒకటి లేదా రెండు రోజులు కనిపెట్టవలసి వచ్చేది. అది అడిగిన వెంటనే పొందిన దీవెనగా భావించి మరలా స్తుతించాము. ఏది తలచినా ఎన్ని అడిగినా ఏది జరిగినా జరిగేది నీ చిత్తమే ప్రభూ అని పాడుకొనేదాన్ని వీసా స్టాంపింగు నుండి ప్రయాణంలో నాభర్త ప్రభాకర్‌గారి సీనియరు ఉస్మానియా హైదరాబాదు నందు సుపరిచితులైన డాక్టరు బ్యూలా అక్కగృహం దర్శించగా వారి అమ్మ గ్రేస్ ఆంటీ, నా పుట్టిన రోజునాడు జూలై 8వ తారీఖు ఏమని ప్రార్థించాలి అని అడిగారు. ఒక బాబు కావాలంటి అన్నాను. వచ్చే పుట్టిన రోజు నాటికి "ప్రభూవా హనీలా చాలా గొప్పవిశ్వాసి అడిగినట్లే ఇవ్వండి" అని ప్రార్థించారు. ఆమె ఆతర్వాత చాలా సంతోషించి దేవుని స్తుతించి నాసాక్షం ప్రచురించడానికి అడిగారు. అది దేవుని చిత్తమే. సంతానం కొరకై ఉపవాసం ఇండియా నుండి తిరిగి వచ్చిన తర్వాత సంతానం కొరకు తపనతో ప్రార్థన ఆరంభించాను. ఎవరికైనా పెంచుకుంటారా? పరీక్షలయినా చేసికొండి అంటూ చాలా మంది ఉచిత సలహాలనిచ్చారు. ఫోనుచేయాలని ప్రయత్నించి కూడా చాల ఆలోచిస్తూ ఆప్రయాత్నాలేవీ సఫలముకానట్లు నాకు నడిపింపు రాలేదు. మరలా దేవుడినే అడిగాను. "ప్రభువా 16 సంవత్సరముల తర్వాత నాపిన్నికి బిడ్డలనిచ్చావు. నాకు తెలిసిన వారి కెందరికో ఆలస్యంగా ఇచ్చిననూ గర్భఫలాన్ని పొందగల్గారు. నేను ఉపవాసంలో కనిపెట్టి విశ్వాసముంచాను. నా ప్రార్థన దేవుడు ఆలకించారు. ఉదయం 6గం॥ల నుండి సాయంత్రం 6గం॥లవరకు ఉద్యోగము చేస్తూ ప్రార్థనలో పట్టుదలగా ఉండేదాన్ని గురి కల్గిన ఏలియా గిరికొండ కర్మేలు ఎక్కాడు గిరిఎక్కి ప్రార్థనకు పులికొల్పాడు. పులికొల్పిన ప్రార్థన పరమునకు వెళ్ళెను. పరమునకు వెళ్ళిన ప్రార్థన శిరి(వర్షము) తెచ్చింది. శిరివల్ల సమస్తము సరిఅయింది. కరువు తీరింది. సమస్య తీరింది. 40 రోజుల్లో పిన్ని వలె ఉప వాసంద్వారా గర్భవతిని కావాలని కోరాను. దేవుడు సరిగ్గా 35వ రోజు గర్భవతినయ్యాను. హల్లెలూయా ఆ 9 నెలలు ప్రార్థనలలో బలపడ్డాను. ఫోను ద్వారా అనేక విశ్వాసం సహ వాసం ఆనందాన్నిచింది. స్థానికంగా ఉండే బేతనీ సహవాసంలో డాక్టరు మధు ఆంటీ



సక్కుఆంటీ ప్రసవ సమయంలో నన్ను ఆదుకున్నారు. ఎందరో తెలుగువారి ఆప్యాయతే నన్ను ధైర్యపరచింది. అమ్మగానీ, అత్తగారు గానీ రాలేని పరిస్థితి ఎదుర్కొన్నాను. నన్ను అధింకగా బలపర్చిన వాక్యాలు (కీర్తన : 20:1) ఆపత్కాలములో యెహోవా నీకు ఉత్తర మిచ్చును గాక యాకోబు దేవుని నామం నిన్ను ఉద్ధరించునుగాక (కీర్తన : 91:15) అతడు నాకు మొఱపెట్టగానే ఉత్తర మిచ్చెదను. శ్రమలో నేనతనికి తోడైయుండెదను. (కీర్తనలు:33:1) నా అమ్మ నాకు తోడుగా ప్రసవ సమయంలో లేనందుకు దుః ఖపడినప్పుడు దేవుడే ఆదరించారు. యెహోవాను బట్టి ఆనంద గానం చేయుడి. నన్నుబట్టి ధైర్యంగా ఉండి సంతోషించుము అన్నారు. బాబు మొదటి పుట్టినరోజు చాలా ఘనంగా అనేక విశ్వాసుల మధ్య జరిగింది. నా అత్తమామలు ప్రపథమంగా అమెరికావచ్చి మమ్ములను బాబును దీవించు ధన్యత పొందాము. మంచి గృహాన్ని దేవుడిచ్చారు. ప్రతి అవసరానికి ప్రార్థించి పొందుట నేర్చుకున్నాను. కృపానిధి సంఘం విజయవాడ ప్రధమసాక్షి విజయలక్ష్మి ఆంటీ ప్రార్థించి అన్నింటిలో యోగ్యురాలిగా ఉంచి నీవు చేయు ప్రార్థన అంగీకరిస్తాను అనే దేవుని సందేశాన్నిచ్చారు. అనామకురా లిగా పల్లెటూరి జీవితంలో నానమ్మ విశ్వాసంలో అమ్మ భక్తిలో పెంచబడిన నన్ను అంచలంచెలుగా ఆశీర్వాదాల శిఖరాలనందుకొను భాగ్యము నాప్రభువు నాకిచ్చారు. ఎందరో విశ్వాసులతో అనుబందాలిచ్చిన ప్రభువునకు సదా స్తుతిచెల్లిస్తాను. "ఇంత ప్రేమకు కారణము తెలియనైతిని నా ప్రభువా ఎంచతరమా నీ ప్రేమ సన్నుతించుచు సాగెదను. నా ప్రాణప్రియుడా నాకైప్రాణమిచ్చితివి నేను నీదానను ప్రభూ ఆమెన్.



## 10. మట్టి విగ్రహాల నుండి విడిపించిన క్రీస్తు నా ప్రభువు - లిల్లీ డానియేల్

(యోషయా : 43:1) నేను నిన్ను విమోచించియున్నాను. భయపడకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాము. నీవు నాసొత్తు నా పేరు లిల్లీడానియల్ దేవుని సంపూర్ణ సేవలో సాగిపోతున్న భాగ్యం ప్రభువు నాకిచ్చారు. నన్ను పేరు పెట్టి సూటిగా పిలిచి వాక్యాన్ని నేర్పించి ప్రవచనాత్మ స్వస్థతపరంతో సేవలో సహకారిగా నడిపిస్తున్నారు. దేవునికి స్తుతి ఆరాధన చెల్లిస్తున్నాను. స్థానికంగా హైదరా బాద్‌లో నివసిస్తున్నాము. ప్రపంచానికి నేడుకావలసినది ఏమిటంటే విన్నవారు క్రీస్తును నమ్మిన వారు మాత్రమే ఏకాంత ప్రార్థనలో ధ్యానంలో ఒలీవకొండ అనుభవం గలవారు. నా బాల్యంలో విగ్రహాల మధ్య మూఢనమ్మకాలు పాటించే అమ్మ వివాహము ఒక గొప్పధనికునితో జరిగింది. ఏకైక పుత్రుడైనందున మా అమ్మ అత్తగారు ఏడు రోజులు

ఏడుకులాల వారికి భోజనాలు పెడ్తూ ఘనంగా వివాహం చేసారు గాని మానాన్నగారికి చెడువ్యసనాలుండేవని తర్వాత తెలిసింది. ఈ అలవాట్లు మాన్పించాలని మా తాతగారు హైదరాబాదులో హక్కం పేటలో ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం చూడగా నా బాల్యం క్వార్టర్లలో గడిచింది. నేను మా చెల్లి పుట్టిన తర్వాత మానాన్నగారి జీవితం అక్రమ సంబంధాలకు బానిసగా మారింది. నేను మా చెల్లి నాన్నగారు అమ్మను హీనంగా చూస్తూ అష్టకష్టాల పాలు చేయుట భయంతో చూచేవారం ఒక రోజు నాన్న కొట్టిన దెబ్బలకు రక్తాలుకారగా ఇంటి ప్రక్కవారు మాఅమ్మగారి పుట్టింటికి ఉత్తరము వ్రాసారు. మాతాతగారు వచ్చి మానాన్నగారిని హెచ్చరించారు నీకు నీకూతురు కావాలంటే నాకూతురిని సరిగ్గాచూడు. నాఇంట్లో పెంచుకోగలను పంచాయితీలో మానాన్న తప్పుఒప్పుకున్నారుగానీ మార్పులేని జీవితం మమల్ని బాధించేది అప్పట్లో నేను 7వతరగతి చదువుచుండగా మాతాతగారితో గుంటూరు చేరాము. అమ్మ యధావిధిగా పూజలు, ఉపవాసాలు చేస్తూ మంగళవారాలు కృష్ణుడి పూజ గురువారం సాయిబాబా, శుక్రవారం లక్ష్మిపూజ శనివారాలు వెంకటేశ్వర స్వామికి నిత్యమూ పూజలు చేస్తూ మానాన్న మార్పుకై కనిపెట్ట సాగింది. ఎప్పుడూ దుఃఖంతో ఏడుస్తూ ఉండేది. ఒకరోజు మా ఇంట్లో వీధుల్లో పాటలు పాడుచూ వెళ్తున్న స్త్రీని మా అమ్మ చూచింది. ఆపాట శ్రావ్యంగా ఆనందంగా వుందని ఆ పాటచే ఆకర్షించ బడిన మా అమ్మకు సంగీతంలో ప్రావీణ్యత ఉంది. దేశభక్తి గీతాలు హిందు దేవతలపై పద్యాలు పాటలు పాడుకొనేది వరుసగా మూడురోజులు పాటలు పాడించుకొని క్రీస్తు బోధలువినుట చూచిన మాఅమ్మమ్మ కోపంతో ఆమెను బయటకునెట్టివేసి మా మతం మాకుంది నీమతం గూర్చి చెప్పవద్దంది. ఆమె వెంటనే తనవద్దనున్న క్రొత్త నిబంధన గ్రంధాన్నిచ్చి నీవే సువార్త తెలిసుకో చదువుకోమ్మ అని చెప్పి వెళ్ళిపోయింది. నీవాక్యము నా పాదములకు దీపము నాత్రోవకు వెలుగు అన్నట్లుగా మాకు చీకటి బ్రతుకులకు కారుచీకట్లో కాంతిరేఖగా దారి చూపింది. హల్లెలూయ అమ్మ ఎంతో ఆశ తపనతో చదువుట ఆరంభించగా అర్ధవంతమైన వాక్యభాగాలు ఆమెలో క్రొత్త శాంతి కొత్త శక్తితో ఆదరించాయి. (మత్తయి :7:7) అడుగుడి మీకివ్వబడుతుంది. వెదకుడి మీకు దొరకు తుంది తట్టుడి మీకు తీయబడుతుంది. అడుగు ప్రతివాడు పొందుతాడనే మాట సూటిగా అమ్మను స్పర్శించింది. ప్రతివాడు పొందగల్గితే నేను నాభర్త ప్రేమను పొందగలనని భావించి ఆలోచించసాగింది. అనుకోని రీతిగా ప్రక్కవీధిలో మరలా మరియమ్మగారి పాటలు విన్పించగా మాతల్లి పరుగెత్తుకొని వెళ్ళి ఆమెను కలిసింది. “అమ్మా నా సమస్యలు తీరితే నేను ఈ దేవుడ్ని నమ్ముకుంటాను. నీవిచ్చిన పుస్తకం చదువుతుంటే తెలియని మనశ్శాంతి లభిస్తుంది. గతంలో నామత గ్రంధాలలో లేని క్రొత్త అనుభవాలు గ్రహిస్తు



న్నాను.” అని తెల్పింది “ప్రార్ధన చేయుట నేర్చుకోమ్మా” సన్నిధి చేయి అని చెప్పిన మరి యమ్మగారి మాటలు వింతగా తోచాయి. ఎలా చేయాలండి అనడిగింది. ఒక గదిలో ప్రత్యేక స్థలాన్ని కేటాయించి మోకరించి తల్లిని బిడ్డ అడిగినట్లు అడగాలి. హృదయభారాన్ని మనస్సువిప్పి చెప్పుకోవాలి. ఆమె మాట పాటిస్తూ ఒకగదిలో బైబిలు నుంచి స్వంతంగా పాటల్ని కవిత చేసి పాడుకోనేది. వాక్యాన్ని శ్రద్ధగా చదువుట ద్వారా సత్యాన్ని గ్రహించింది. (మార్కు : 16:15) నమ్మి బాప్తీస్మము పొందినచో రక్షింపబడతారనే మాట ద్వారా బాప్తీస్మం అనుభవం కోసం ఆశించింది. ఈ విషయం అమ్మమ్మకు తెలిసింది. “నీ మనశ్శాంతికై ప్రార్ధించుకో అంతే బొట్టు తీసివేయవలసివస్తే హిందువుల పద్ధతిలో భర్త చనిపోతేనే బొట్టుతీస్తారు. నాఇంట్లో ఇట్లుచేయుట తగదు నీభర్త దగ్గర నీఇష్టం చేసికో అంది అమ్మ కోపంతో అన్నం మాని 3 రోజులు మంచమెక్కారు ఆరోజుల్లో లాకోర్సు చదివే మామయ్య ఇంటిలో పరిస్థితి గ్రహించారు. మా అమ్మమ్మను కోపడ్డారు “అక్కయ్య తప్పుపని చేయుటలేదు తన మనశ్శాంతికై మతం తీసుకోవాలని ఆశిస్తుంది. నేనే స్వయంగా ఆమెకు సహాయపడతాను అంటూ మా అమ్మను కన్నవారితోట గుంటూరు బైబీలు మిషన్ చర్చివద్ద దింపారు. ఆసమయంలో చర్చిలో ఆరాధన జరుగుతుంది. ఆ సంఘ పాస్టరుగారిని అమ్మ కలిసి మాట్లాడింది. “అయ్యా నేను క్రీస్తును నమ్ముకున్నాను. బాప్తీస్మమివ్వండి” అని అడిగింది “అమ్మా మిమ్ములను మొదటిసారిగా చూస్తున్నాను. బాప్తీస్మం కొరకు కొంతకాలము కనిపెట్టాలి. హిందువులనుండి క్రైస్తవులగుట సామాన్య మేమికాదు స్థిరపడి సిద్ధపడాలి అన్నారు. అంతేకాదు మీబంధువులెవరైనా బలవంతంగా మేము మతంలో చేర్చామని అక్షేపించి ఎదురుతిరగవచ్చు. ఎవరినైనా సాక్షము తెచ్చు కొండి అన్నారు. ఐదు మంది పాస్టర్లతో 4 మంది ధైర్యం చేయకపోగా ఒక మంచి మనస్సు గల ప్రభు ప్రేరణ పొందిన పాస్టరుగారు “అమ్మా, నేను సిద్ధమే నేను ఏదైనా కష్టమునెదుర్కొగలను ఈమె విశ్వాసము గొప్పది. నేను బాప్తీస్మము యేసునామంలో ఇవ్వడానికి సిద్ధమేనని అదేరోజు మాతల్లికి బాప్తీస్మమిచ్చారు. నెల కొకసారి ప్రభురాత్రి భోజన బల్ల సమయంలో నాతల్లి గుంటూరు సంఘానికి రావడానికి అమ్మమ్మ అనుమతినిచ్చారు. ఆమరుసటిరోజు మమ్ములను తన గదికి మాఅమ్మగారు నన్ను నా చెల్లిని తీసుకెళ్ళారు. మా ఇద్దరికీ మంచి దుస్తులు వేసి సిద్ధపర్చారు. అమ్మ చాలా దుఃఖంలో నిండి ఉంది. కన్నీరు విడిచి ప్రార్ధించారు అర్ధగంట ప్రార్ధించేసరికి గొప్పకాంతితో ఆగది ప్రకాశమానంగా వెలుగుట చూచాను. ఆగది చాలా చీకటిగా ఉండేది. తక్షణం నేను కళ్ళు తెరచి చూచాను అది దివ్య దేవుని కాంతిలో నేను గాలిలో ఎగురుచున్నట్లు భావించాను. అప్రయత్నంగా

నానోటిలో వింత మాటలు వెలువడ్డాయి. ప్రవచనాత్మకంగా నా తల్లితో ప్రభువు సూటిగా చెప్పే దేవుని మాటగా గ్రహించాము. నీ చేతిలో ఎండ్రిన్ తీసివేసేయి నీవు దుఃఖ పడవద్దు. నీభర్త నీకోసం తిరిగి వచ్చి నిన్ను బిడ్డలను తీసుకొని వెళ్తాడు. ఈ మాటలు మా అమ్మను ఆశ్చర్యపర్చాయి. ఆతర్వాత ఇతరుల సమస్యలుగూర్చి కూడా నాద్వారా ప్రభువు బయలు పర్చిన విషయాలన్నీ విన్న తర్వాత మతిభ్రమించింద న్నారు. అనుకోనిరీతిగా రోడ్డుమీద పాటలుపాడి బైబిలిచ్చిన మరియమ్మగారు కలిసి "అమ్మా ప్రభువు ఆత్మాభిషేకం వల్ల ప్రవచాత్మకంగా మంచి విషయాలు ప్రభువుమీ పాపద్వారా బయలుపర్చుట గొప్పవరం మిమ్ములను అద్భుతంగా మరణం నుండి మిమ్ము లను తప్పించారు" అన్నారు. మా అమ్మకు ఇంకా నిర్ధారణ కావాలని తలంచి బాప్తీస్మము తీసుకున్న గుంటూరు కన్నవారి తోటలోనున్న బైబీలు మిషన్ చర్చికి వెళ్ళాము. బాప్తీస్మమి చ్చిన పాస్టరుగారు కూడా వున్నారు. అమ్మా నెలకొకసారి వచ్చేవారు చాలా త్వరలోనే వచ్చారు. ఏదైనా గొడవ జరిగిందండి? అని ప్రశ్నించారు మా పాపతో ఏదో ఉద్రేకతతో మాటలు చెప్తుంది. మీరు కూడా గమనించి ఈ పరిస్థితికి వివరము తెల్పగలరని వచ్చామన్నారు. సరేనని నన్ను టెర్రస్ పైకి ఏకాంతంగాతీసుకెళ్లి పరీక్షించదలచారు. అమ్మా ప్రార్థనలో నీకెదైనా కన్పిస్తే తెల్పు లేకపోతే కూడా తెల్పు అని ప్రార్థించారు. (మత్తయి:11:28)

"ప్రయాసపడి భారము మోసుకొని వారలారా రండి. మీకు విశ్రాంతి కల్గిస్తాను". ఈ మాటలు బంగారు అక్షరాలలో ఆకాశంలో నాకు సృష్టంగా కన్పించగా పాస్టరుగారు "అమ్మా బైబిలు మిషను స్థాపించిన దేవదాసు అయ్యగార్కి ఈ సంఘము స్థాపించమని ఈరీతిగా తెల్పారు. గొప్పగా వాడుకున్న దేవుడు నిన్ను కూడా సేవకై వాడు కుంటారమ్మ" ఈ పరిశుద్ధాత్మాను భవాన్ని పొందుటకన్నా దానికి కాపాడుట చాల ప్రాముఖ్యమైనది అన్నారు. (నిర్గమ : 33:11) మోషితో దేవుడు ముఖాముఖిగా మాట్లాడారు. నా సన్నిధి అనుభవం కావాలన్నారు సన్నిధి అనగా దేవునితో సహవాసం చేయుట. సాయంత్ర కాలంలో 6.30 కాలంలో లేదా అనుకూల సమయంలో తండ్రి కుమార పరిశుద్ధాత్మ పేర మూడు పాటలు మనస్సారా పాడుకోవాలి. దేవుడే సమస్తము బోధిస్తారని తెల్పారు. (గలతి : 1:11,12) "నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదు. నాకెవడూ బోధింపలేదుగాని యేసు క్రీస్తు బయలు పరచుట వలననే నాకు లభించింది." నా పరిస్థితి కూడా అదే రీతిలో ఎన్నడూ ఆవాక్యం ఉన్న బైబీలు పరిచయం కల్గిన తర్వాత ఎన్నో విషయాలు స్వయంగా క్రీస్తు స్వరంలో నాకు బోధించేవారు నేను ఇతరుల జీవితాల్లో జరిగిన అనుభవాలు జరగబోవు విషయాలు ఆగ్రామము,



జిల్లా, దేశంలో విషయాలు ప్రవచనాత్మకంగా తెలియుట వలన నా గూర్చి విన్న వారంతా గుంపులు గుంపులుగా మా ఇల్లు చేరి నా ద్వారా దేవుని మాటల్ని విని ఆశ్చర్యపడేవారు. (యిర్మియా : 1:4-10) యిర్మియాలో దేవుని మాటలు బాలుడనని చెప్పవద్దు నిన్ను గర్భంలో నున్నపుడే ఏర్పరచుకున్నానన్న మాట ప్రభువు చేప్పారు. అప్పట్లో మా దగ్గర పెద్ద బైబీలు లేదు మరియమ్మగారిని అడిగి తీసుకొని చదివి అర్థం చేసుకోగల్గాము. ప్రభువు సూటిగా మాట్లాడారు "యిర్మియాను ఏర్పరిచిన రీతిగా నీ జీవితము జరుగబోతుంది. నా ప్రవచనము ప్రకారము జరుగుతుంది." "అది ఎట్లుంటుంది ప్రభువా" అని అడిగాను "నీదగ్గరున్న కోడిపిల్లపై చేయిపెట్టి ప్రార్థన చేయి" అన్నారు. అది జబ్బుకోడిగా నాకు తెలుసు నేను ప్రభువు చెప్పినట్లుగా దానిపై చేయిపెట్టి ప్రార్థించగా అది స్వస్థత పొందగా ప్రభువు నేర్పినట్లు ఏవ్యక్తి పై చేతులుంచిననూ ఆవ్యాధి బాగుపడునని గ్రహించాను. ఎందరో రోగులు వచ్చి ప్రార్థనలు కోరేవారు. ప్రతి శుక్రవారాలు స్కూలు మానివేసి ప్రత్యేక ప్రార్థనలు చేయవలసినదని ప్రభువు చెప్పిన రీతిగా నేను అనేకుల కొరకు క్రీస్తు నామంతో ప్రార్థించగా ఆయన పొందిన గాయములచే స్వస్థత లభించునన్న మాటప్రకారము బోదకాలు, కుష్టు, కేన్సరు వంటి గడ్డు వ్యాధుల నుండి ఎందరో విడు దల పొందారు. కొన్నిసార్లు ఎడ్లబండి పై వ్యాధి గ్రస్తులను తెచ్చి ప్రార్థన కోరేవారు. స్వస్థత పొందిన వారు క్రీస్తును విశ్వసించుటను బట్టి అమ్మనేను చాలా సంతోషంతో దేవుని స్తుతించి ఘన పర్చేవారం. చిన్న పిల్లగా దేవుని ప్రత్యేక్షతలను తెల్పుతున్నానని నన్ను తాకి సంతోషపడేవారు. నాకు చాలా వింతగా ఉండేదిగానీ అమ్మ నేను ప్రార్థనలో గడిపేవారం ఈపరిస్థితి ఇష్టపడని మా అమ్మమ్మ మమ్ములను బాధించేది. అమ్మ మాత్రము నాకు పెండ్లి అయిన తర్వాత ఈవరం ద్వారా వాడుకోమని దేవుని ప్రార్థించేది. నా తరగతిలో తోటిపిల్లల అవసారాలకొరకు పరిక్షా ఫలితాలకొరకు నా రిబ్బన్లు పోయినప్పుడు ప్రతి చిన్న విషయాల్ని కూడా ప్రభువు స్పష్టంగా చూపించి జవాబిచ్చుట నాకు చాల ఆహ్లోదాన్నిచ్చేది. 5 జాతులవారు 6మాసాలలో 70 మంది ప్రభువును అంగీకరించారు. ప్రభువు చెప్పినట్లు నా 13 సంవత్సరాల వయస్సులో మానాన్న మమ్ము లను చేర్చుకున్నారు. 8వ తరగతి నుండి నా విద్యాభ్యాసము హైదరాబాదులోనే ఆరంభిం చింది. ఆస్థలంలో కూడా నాసేవ ప్రతి శుక్రవారం కొనసాగించాలని ప్రభువు తెల్పారు. రోగులను ప్రభువే తెస్తానని వాగ్దానమిచ్చారు. మొదటి వ్యాధి గ్రస్తురాలు మా ఇల్లుగలామె భారతిగారు ప్రార్థనద్వారా ఆమె స్వస్థత పొందింది. అనేకమంది ఆమెద్వారా నా ప్రార్థనా జీవితం ప్రవచనాల గూర్చి తెలిసుకొని వారి అవసరాలకోసం వచ్చేవారు బదిలీల వివ రాలు ఉద్యోగంలో కష్టనష్టాలు, వివాహాలు నిర్ణయాలు, గొడవలలో శాంతి, ఈ రీతిగా

ప్రతి సమస్యకు ప్రభువే నా ద్వారా జవాబు తెల్పుట వింతగా ఆశ్చర్యంగా భావిస్తూ చిన్న పిల్లనైన నాతో ప్రభువు ప్రభావం బయలుపర్చుచున్నాను. క్రీస్తు ప్రేమకు ఆకర్షితులయ్యే వారు దేవదాసయ్యగారి పాట పాడుకొనే “ఎక్కడ నీవున్నా ప్రభు జనాలు  ఎగిరిఎగిరి వస్తారు. ప్రభువుని మాటలు వింటారు. యేహోవా సంఘము ఘనకార్యములు చేయు కాలము వచ్చును తెలుసునా అడ్డములు పడగొట్టెదవు తెలుసునా గుంపులుగా జనాలు రావడము దేవుని పరిచర్యలో నుండుటను బట్టి ఆ తర్వాత నేను వివాహమాడిన నా అత్తగారు మామగారు మమ్ములను దర్శించి నన్ను కోడలిగా చేసుకోవాలని ఆశించారు మాతల్లి అమ్మమ్మ మా కులస్తులలోనే వివాహం చేయుటకు నిర్ణయించామన్నారు. మామగారు కాకినాడ వాస్తవ్యులు పెమ్మిడానియేలుగారు మంచి పాటలు రచించారు బూరలతో వీధి ప్రసంగాలు చేయు గొప్ప విశ్వాసులు ఇదియే సమయంబు రండి రక్షణ పొందండి. ఇక సమయము లేదండి మరొక పాట క్రైస్తవ కర్షకాకదలి రావయ్యా కన్నులు తెరిచి చూడవేమయ్య కోతకాలము గతించి పోయే గ్రీష్మకాలము కూడా జరిగిపోయేను మీరు కొన్ని ప్రాముఖ్యత సంతరించుకున్న గీతాలు ఉజ్జీవ జ్వాలన్ని రేపాయి. మానాన్న కన్నా మా బాధ్యత అమ్మ అమ్మమ్మ తీసుకోగా 10వ తరగతి వెంటనే 16 సంవత్సరాల వయస్సులోనే ఉద్యోగము ఆరంభించి తల్లిని, చెల్లిని పోషించేదాన్ని నాన్న పూర్తిగా మారలేదు ఎందుకో పరిస్థితి మాకు అని ఏడ్చేదాన్ని ముందుగా నన్ను కోడలిగా చేసుకొనుటకు నిరాకరింపబడిన అత్తమ్మ మామయ్యగార్లు 11 నెలల తర్వాత మరలా వచ్చి వివాహం చేసుకోవలసిందిగా కోరగా ప్రార్ధన చేసి కనిపెట్టి స్వప్నాలు వాక్యాలు ప్రవచనం ద్వారా ప్రభువు పూర్తి సమ్మతితో 1979వ సంవత్సరంలో వివాహమాడాను. నవంబరు 22 తేదీ 7 మంది మంచి బిడ్డలను ప్రభువిచ్చారు. 12 సంవత్సరాలుగా స్థానికంగా ఒక సంఘంలో పరిచర్యకు సహకరించాము. మా శక్తిని సమయాన్ని ప్రభువు సేవలో వాడుచున్న రోజుల్లో మాబిడ్డలను ఊటీలో మంచి స్కూల్లో చదివించు రోజుల్లో ప్రయాణ సమయంలో ప్రభువు నాతో తిరిగి మాట్లాడారు. “అమ్మా నీ సేవ ఇదేనా? మంచి ఆఫీసరుగారిని భర్తగా నిచ్చాను. కొంచెం సేవతో సంతృప్తి పడవద్దు గతంలో శుక్రవారాలు ఎంత బలమైన రీతిగా సేవలో నిన్ను నడిపించానో అట్టి సేవను మరలా ఆరంభించానో అట్టి అనేక ఆత్మలను అప్పగిస్తానన్నారు. నాభర్తగార్కి బ్రేక్ ఇన్స్పెక్టరుగా చాలా హోదాగల మంచి జీతంగల ఉద్యోగమైన నందున మన సొమ్ములోనే సేవ చేద్దాం అన్నారు. కాని శుక్రవార పరిచర్యకై నాకు భారమున్నందున 1992లో ప్రత్యేక పరిచర్య ఆరంభించాము. నేడు సేవకై ప్రత్యేక మందిరాన్ని నిర్మించుకున్నాము కుంటిగ్రుడ్డివారు. చెవిటివారు, ఎయిడ్స్, కేన్సరు వంటిరోగాలు స్వస్థత సైతాను



శక్తులనుండి విడుదల పొందుచూ కుటుంబ సమస్యలకు జవాబు ప్రభువు నామములో ప్రార్ధించి అనేకులు మేలు పొందుట నేను నమ్మిన ఆప్రభువు మహోకృపయే ఒంటరిగా పిలిచి సేవకై నడిపించుకున్న క్రీస్తు గొప్పరక్షకుడు. మందిర నిర్మాణం తర్వాత సేవ జయకరంగా జరుగుట గుర్తించి నాకు నాభర్తకు రెవరెండుగా ప్రతిష్టాపన చేసారు. ఫిబ్రవరి 18 1995లో అవార్డులు పొందాము. ఆతర్వాత ప్రభువు నామములో జరిగిన స్వస్థతా సాక్షలను బట్టి వి.ఎ.ఎస్ ఆఫీసరుగారి ద్వారా డాక్టరేటు గౌరవ ప్రరస్కారాన్ని వై.ఎమ్.సి.ఎ ద్వారా అందుకొనుట ప్రభువు మోసినందుకు క్రీస్తు వాహనానికి దుప్పట్లు పరిచిన ఘనతగా భావించి స్తుతించాను. నా డాక్టరేటు డిగ్రీ ప్రభువిచ్చిన సందర్భంలో గతంలో ప్రభువుని మాటలు నన్ను ఆలోచింపజేసాయి. నేను 10వ తరగతిలో చాలా తెలివిగా ఉండేదాన్ని కాని ఉత్తీర్ణురాల్ని కాలేదు. రెండవ సారి, మూడవసారి, ఆ తర్వాత 5వ సారి పాస్ అయ్యాను. ఈ డాక్టరేటుకు 5వ సంవత్సరాలు కృషి చేయాలి. కానీ 5 సార్లు తప్పిన నన్ను ఆ తర్వాత ప్రవేటుగా బి.ఎ, బి.టి.హెచ్, బి.డి కోర్సులను చదివాను ఉత్తమ మహిళారత్నగా బిరుదు పొందాను. 12 సార్లు సన్మానాలందుకున్నాను. ఒరిస్సా, కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో సేవతో పాటు స్త్రీల పరిచర్యకై ఆహ్వానం అందుకొని పలుచోట ప్రశంసించు ధన్యత ఈ మధ్య టి.వి. శుభవార్తలో వారమునకు ఒకసారి ప్రసంగించు అవకాశాన్ని ప్రభువిచ్చారు. 2009 జూలై, ఆగష్టు నెలలలో అమెరికాలో న్యూయార్కు, న్యూజర్సీ, ఫిలడల్ఫియా, ఒహాయి, చికాకో ప్రాంతంలో ప్రసం గించు ధన్యత ప్రభువిచ్చారు. నా సాక్షాన్ని www.vecf.net వెబ్ సైట్లో నుంచి అనేకులు వినగల్గు కృపపొందాను. మా మమగారు చేసిన గొప్ప ఉజ్జీవ సేవ మేము చేపట్టి క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షులుగా సాగిపోవునట్లు మా కొరకు ప్రార్ధించండి. ఎన్నికలేని నన్ను గొప్పపిలుపు ద్వారా ఘనపర్చిన క్రీస్తుకు సవినయంలో సేవ చేయాలని నా జీవితం ప్రభుపాదాల వద్ద నిలిపి ప్రార్ధిస్తున్నాను. ఓస్వరం నా చెవిలో పలికింది కుమారీ నీకు దొరికిన ఈ ఓదార్పుతో నేర్పుతో వెళ్ళిఇతరుల్ని ఓదార్చు నాతో ధన్యకరమైన సహవాసాన్ని రుచి చూస్తావు. నాపగిలిన హృదయము ప్రపంచాన్ని బాగు చేసిందికదా! నా సెల్ నెం. 99496 19817. దేవునికై స్తుతిమహిమ ఆమెన్ మరనాత.



## 11. అయోగ్యుడనైన నన్ను అన్ని వ్యసనాల నుండి విడిపించి కీస్తు నన్ను రక్షించాడు.

**- రమణ**

ప్రభువైన యేసుక్రీస్తు నమములో మీకు శభములు నా పేరు

రమణ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం బొద్దము జిల్లాలోని మారుమూలగ్రామము బొద్దములో నివసించుచున్నాము. ఉద్యోగరిత్యా విశాఖపట్నంలో రాంనగర్ ప్రాంతంలో 1977లో స్థిరపడ్డాను. నా బాల్యమంతా కాథలక్కు జపాలతో నామకార్థ జీవితంలో క్రైస్తవుడిగానే పెరిగాను. క్రీస్తుని స్వీయరక్షకునిగా అంగీకరించి పరిశుద్ధాత్మను పొందాలనే బోధలే నాడూ వినలేదు పట్టించుకోలేదు. నాకు అన్న, అక్క, చెల్లి ఉన్నారు. నేను మూడవవాడ్ని ఆదివారం ఒక్క గంట అలవాటుగా అందరితోపాటు చర్చికివెళ్ళి ప్రసాదం తీసుకొని వచ్చేసేవాడిని నాకు అన్ని దురభ్యాసాలు స్నేహితుల సాహచర్యంలో అలవడ్డాయి. వీధి గొడవలలో సర్దాగా జోక్యం చేసుకొనుట అల్లరిగా తిరిగాడు. ఆటోడ్రైవరుగా నా పోషణ జరిగేది. అదే నాకు భుక్తి యవ్వన కాలంలో ఒక అమ్మాయిని పెద్దలను ఒప్పించి 1987వ సంవత్సరంలో వివాహం చేసుకున్నాను. నామకార్థ క్రైస్తవులమే భార్య చివరకు కొందరి బంధువుల ప్రేమ, ప్రోత్సాహంలో హిందూ దేవతలను ఆరాధించాము. క్రైస్తవులమే కనుక విగ్రహారాధన దేవుని కిష్టములేదనియు నేను తప్ప వేరొక దేవుడు ఉండరాదనే ఆజ్ఞ నాకు తెలియదు. దానికంత విలువ నివ్వలేదు ఈ రీతిగా 8 సంవత్సరాలు అందరమూ వ్యర్థజీవితాలనే గడిపేసాము. నా కిద్దరు పిల్లలు కలిగారు బయట ఇంట్లో గొడవలు జీవితంలో ఒక భాగంగా ఉంటూ దేవుని దీవెనలకు దూరమయ్యాము క్రీస్తు ఇంటికి అధిపతిగా ఉంటే శాంతి, సంతృప్తి, బాధలన్నీ తీరి అప్పుల నుండి దూరమై జీవించగలమని అనుభవాల ద్వారా శ్రమలు ఆర్థిక ఇబ్బందుల ద్వారా తెలుసుకోగల్గాము. మా సంపాదన అంతా చిల్లుసంచివలె ఖర్చులకే చాలేదికాదు. డాక్టర్ల ఫీజులకు అప్పులు వడ్డీలకు వ్యర్థంగా వ్యయంచేస్తూ బాధల పాలయ్యాము. నా జీవితంలో మలుపు ఏదనగా నన్ను మామూలు వ్యక్తిగా చేసినది ఒక దైవజనుని సలహా మాత్రమే సువార్తను ప్రకటించు వారి పాదాలు సుందరములు సువార్తకునిగా శ్రమపడాలి. నలిగిన వారిని లేవనెత్తాలి. దుఃఖితులను ఓదార్చాలి. మంచి మాటతో ఊరట కల్గించే ఓదార్పులో బాధల్లో కన్నీరుతుడవాలి. విజ్ఞాప ప్రార్థనలు చేయాలి. ఈ పనులన్నీ క్రీస్తు రక్తంలో కడుగబడిన విశ్వాసుల దినచర్యయని నా స్నేహితుడైన రాజు నాయుడు నాకు వివరంగా తెల్పాడు. అప్పటికే 1996లో చాలా పెద్ద గొడవలలో ఒకరిని తీవ్రంగా గాయపర్చాను. శిక్షపడి బాధల్లో ఇరుక్కుపోతాననే భయంతో నేను స్వపరీక్ష చేసుకోసాగాను. “ఇక నుండి ఇతరుల గొడవలలో జోక్యం చేసుకోను. మంచి జీవితం జీవిస్తాను. ఈ గొడవలలో నాకు మరణం రావచ్చు నా భార్య నా చిన్నపిల్లల గతి ఏమి? వారి భవిష్యత్తు ఎట్లుంటుంది. నన్ను నాన్నగా చెప్పుకో గలరా? ఈ ఆలోచనలలో కృంగిన సమయంలో మంచిని వారు అనుసరించగలరు? నాది చెడుమార్గమే శ్మశన వైరాగ్యం అన్నట్లు నా



ఆలోచనలలో కృంగిన సమయంలో మంచి స్నేహితుడైనరాజు మంచి దైవ సేవకులు విద్యావంతుడైన డాక్టరు అజర్యా శశికళ గారి కుటుంబానికి నన్ను పరిచయం చేసి నా కోసం ప్రార్థించమని విజ్ఞాపన చేసాడు. వారి మంచి మనస్సు వారి వివేకంతో మాట్లాడే తీరు దేవుని సువార్తగాయపడిన నా హృదయానికి సేద తీర్చింది. నాకు వారిపై క్రీస్తు బోధలపై ఆకర్షణ ప్రేమ ఏర్పడ్డాయి. మా యింటిలోనే ప్రతి శుక్రవారం గృహకూడికలనేర్పాటు చేసారు. దేవుని వాక్యము రెండంచుల ఖడ్గమే. విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము దేవుని యుద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను కదా ఆపదలో చిక్కుకొని సొమ్మసిల్లినప్పుడు దేవుడు తన మహిమను చూపటానికి మార్గం సరళం అవుతుందనియు, విశ్వాసము అవసరమ నియు స్పష్టంగా గ్రహించాను. శుక్రవారం కూడికల సమయంలో త్రాగుడు పూర్తిగా మానలేక త్రాగిన సమయాల్లో ప్రార్థనకు దూరంగా ఉంటూ త్రాగని వేళలో వాక్యము శ్రద్దగావినేవాడిని నా వ్యసనాలపై అకస్మాత్తుగా జయము రాలేదు. నాభార్య మాత్రం చాలా ఆసక్తిగా వాక్యం వింటూ చుట్టుప్రక్కల వారిని ఆహ్వానించగా అందరూ కలసి మంచి పాటలు ఆరాధన ఆత్మపూర్ణుడైన అజరయ్యగారి మంచి వాక్యపరిచర్య వల్ల జయకరమైన సేవ జరిగేది. అకస్మాత్తుగా ఒకొక్కసారి గృహాలను దర్శించి ప్రార్థించి హెచ్చరించడానికి పాస్టరుగారు వచ్చినప్పుడు జోరుగా పేకలులో ఉండినప్పుడు చాలా సిగ్గుపడేవాడిని. ఆదివారాలు పూర్తి ఏకాగ్రతతో ఆరాధనలో పాల్గొన లేకపోయేవాడిని. కనుక పాపం చేస్తున్నానన్న భావం నన్ను బాధించేది ఎప్పుడు ప్రార్థన ముగిస్తే అప్పుడే వెళ్ళిపోదామన్న ఆతృత ఉండేది. ఎన్నటికి విడువను ఎడబాయను శాశ్వతమైన ప్రేమతో ప్రేమస్తానన్న దేవుని మాట అక్షరాలు పాటిస్తూ మా కుటుంబంలో రక్షణానుభవం మాలో ఒకరైన పొందాలని విడవక పట్టుదలగా మానక మాఇంటిని దర్శించారు. మంచి విశ్వాసులు ఆత్మఫలాలు ఫలిస్తారన్న సత్యం పాస్టరుగారి కుటుంబం ద్వారా నమ్మాము. ప్రేమ సంతోషము సమాధానము నాహృదయానికి సేదతీర్చింది. సరళము అవుతుంద నియు దీర్ఘశాంతం వారిలో నిండుగా ఉండేది. వారి జీవిత విధానము వారి ఓర్పు నన్ను తాకాయి ముందుగా 1997లో నాభార్య ప్రభువు దగ్గర తన నిర్లక్షణ జీవితానికి పశ్చాత్తాపపడి మారు మనస్సు పొందింది. నాలో దేవుని క్రియ జరుగుట ఆరంభమైంది. దేవుని చిత్తములో ఒక ప్రేమ ఒక వేదన ఒకబాధ ద్వారా దేవుడు తన వైపునకు తిరగా లని ప్రణాళిక కల్గియున్నారని గ్రహించాను. 1997 సంవత్సరములో మూడవ కుమారుడు జాన్ జన్మించాడు. అతనికి 1-1/2 సంవత్సరముల వయస్సులో భయంకరమైన వ్యాధి

కల్గింది. జ్వరంతో పాటు కామెర్లు సోకింది. ఉబ్బు కామెర్లుగా మారి శరీరమంతా లావయిపోయి ప్రమాద స్థితికి చేరాడు. ఇంగ్లీషు మందులు నాటు వైద్యాలు వాడాము. ఇద్దరము కలిసి గదిలో ప్రభు సన్నిధిలో మోకరించి మా జీవితాల్లో చేసిన పాపాలన్నీ దేవుని పాదాల వద్ద క్షమాపనకై కన్నీటిలో వేడుకొని క్షమాపణకోరాము. ప్రతి వ్యక్తి క్రీస్తు సిలువలోని కార్చిన యేసురక్తము అద్భుతాలు చేయునది, సంధిచేయునది, శాంతినిచ్చు నది, ఆదరణ ఇచ్చునది అని గ్రహించాము. ముందుగా రక్షణ భాగాన్నిచ్చి నిత్యలోకావార సుల్ని చేసింది. అక్షణమేనన్ను క్రీస్తు క్షమించారనుటకు గుర్తుగా నాబాబుతో అద్భుతమైన స్వస్థతగా యూరిన్ బంద్ అయి అపస్మారక స్థితినుండి కోల్కొని పెద్దపడ్డుతో మామూలు ఆరోగ్యంతో నిలిచాడు. హల్లెలూయా యెహోషాపాతు "మాకు నీవే దిక్కు మాకు ఏమీ తోచదు" అని మొరపెట్టగా జవాబు పొందినట్లుగా నా రక్షణ బాబు స్వస్థత పొందాము. మా శ్రమలలో దేవునితోపాటుగా పాస్టరుగారి కుటుంబము మాతో ఉండి ఓదార్చి ధైర్యం చెప్పి ప్రార్థనలో ఏకీభవించి విజ్ఞాపన ద్వారా మాకు క్రీస్తుతో సంధిచేసారు. దేవునికి కృతజ్ఞత కల్గి ఉంటున్నాను. నేడు నా కుమారుని వయస్సు 13 సంవత్సరములు మా ప్రార్థనలో దేవునికి తెల్పిన రీతిగా నా బాబు బ్రతికితే ఆయన సేవకై సమర్పణ చేస్తానని ఒప్పందము దేవుని యొద్ద చేసుకొన్నాము. అప్పటి నుండి పూర్తి విశ్వాసంతో మేమంతా దేవుని నమ్మకంగా సేవిస్తున్నాము. పేకాట, త్రాగుడు, సినిమాలు పూర్తిగా మానివేసాను లోకాశలనుండి సంపూర్ణ జయమును దేవుడే ఇచ్చారు. ఆత్మీయంగా బలపడుచున్నాము నేను నిరంతరము యేసు సేవలో లీనమై ఆయనకు సాక్షులుగా ఘనత కొరకు మాజీవితాలు కొనసాగునట్లు ప్రార్థించమనవి. అన్ని బాధల నుండి విడిపించే శక్తి మంతుడు మన దేవుడు. దేవునిపై విశ్వాసం ప్రతి క్షణమూ విజయమునిస్తుంది. భయం, బాధ, పాపము, దుఃఖము అన్నీ ఓడిపోతాయి. దేవునితో అన్నింటినీ గెలచే మన విశ్వాసము గొప్పది. నేడు నల్ల మబ్బులు కమ్మినా విశ్వాసం ప్రదర్శిస్తే సూర్యుడు వెలుగుతాడు. నీ, నా బాటల్ని సిద్ధం చేసాడు. దేవుడే ఇప్పుడూ, ఎప్పుడూ. విశ్వాసం ఉంచండి. నా ఈ బలహీనతతో దేవుడు జయమిచ్చి క్రీస్తు రక్తంలో రక్షించి క్రీస్తును ప్రేమించే సాక్షిగా నిలిపారు. ఆ దేవునికే స్తుతి మహిమ ఆమెన్. నిన్నే కీర్తింతునూ. నిన్నే ఆరాధించి నీ నామములో సాగిపోతాను. నే వెనుతిరుగన్...



## 12. అసాధారణ శక్తి గల దేవునితో ఒక సామాన్యుని నడక

- అజర్యా

భయపడకుము. పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా



సొత్తు నాపేరు అజర్యా నేను 1961వ సంవత్సరమున కీ.శే. బి.ఎస్. దేవరాజుగారు మరియు హన్నా సుశీలమ్మ గారు అను క్రైస్తవ దంపతులకు జన్మించాను. వీరు మంచి క్రైస్తవ సాంప్రదాయము కలిగిన కుటుంబము నుండి వచ్చినవారికి వివాహ మైన 4సంవత్సరాల వరకు సంతానము లేదట. అప్పుడు హన్నా అను నా తల్లి బైబిలులోని హన్నా వలె ఒక కుమారుని కొరకై మరియు ఆకుమారుని దైవ సేవకై సమర్పిస్తానని మ్రొక్కుకుని ప్రార్థన చేశారట. ఆ దినాల్లో సాధు యేసేపయ్య అను దైవ సేవకుడు వారున్న ప్రాంతాలకు వచ్చారు. ఆయన అద్భుతమైన పరిశుద్ధాత్మవరములచే సేవ చేయుచు అనేక ప్రాంతాలలో క్రీస్తు సువార్తను ప్రకటించారు. ఆయన మా తల్లిదండ్రులకు సంతానం కొరకై విశ్వాస ప్రార్థన చేశారు. ఆ తర్వాత 1961 సంవత్సరంలో వారికి నేను జన్మించితిని. నా తల్లిదండ్రులు నన్ను మంచి క్రైస్తవ క్రమశిక్షణలో పెంచారు. వారు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగ గుర్తింపు పొందిన వారు. నన్ను మంచి విద్యనిచ్చి పెంచారు. ఇంకా హైస్కూల్‌లో కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడ నయ్యాను ఇక కళాశాల చదువు కొరకు తల్లిదండ్రులకు దూరంగా అనంతపురంలో చేరాను అక్కడ స్వేచ్ఛలభించుట వల్ల పాపపు తనంపులే కాక నెమ్మదిగా పాపపు క్రియలలో పాత తలంపులు పొందుచూ హృదయ మందు అశాంతి, ఒంటరి తనము కలిగిన వాడనై సమాధానం లేక జీవించుచుంటిని ఇంటర్‌మీడియేటు పరీక్షల సమయంలో అనేక భయాలు, సందేహాలు విపరీతంగా నన్ను చుట్టు ముట్టాయి. సైతానుడు నాజీవితాన్ని నాశనం చేయాలని బహుగ ప్రయత్నించాడు. ఆత్మహత్య చేసుకొనుటకు చాలాసార్లు ప్రయత్నించాను. ఇంటికి దూరంగా వెళ్ళిపోయాను. అయితే మన దేవుడు తన అపూర్వమైన ఉద్దేశ్యం ప్రకారం నన్ను చావు నుండి తప్పించి సాతాను కోరల నుండి విడిపించారు. అటు తర్వాత మళ్ళీ అనంత పురంలో బి.ఎ. చదవడం కొరకు వెళ్ళాను. ఆయన నన్ను చావునుండి తప్పించినప్పటికి ఆయనను వ్యక్తిగతంగా అంగీకరించిన అనుభవంలేదు. బి.ఎ. మూడవ సంవత్సరంలో ఉన్నప్పుడు నేను వెళ్ళుచున్న చర్చిలో ఉజ్జీవ కూటములు జరిగాయి. దైవజనులైన పాస్టరు గారు ఎమ్.ఎ. పాల్‌గారు ప్రసంగించారు. 1981వ సంవత్సరమున జనవరి నెలలో జరిగాయి. అప్పుడొక రాత్రి కూటములో ఆయన బహుబలంగ అధికారంతో చెప్పటం వాక్యము ఆరంభించారు. నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములు కలవు గాని మనుష్యకుమారునికి తల వాల్చుకొనుటకైనను స్థలములేదని అతనితో చెప్పెనను మత్తయి 8:20లో ఉన్న పై వాక్యంపై ప్రసంగించడం ప్రారంభించారు. మనుషుల హృద యాలను సైతాను వారి తలంపులతో నింపి ఆలయాలుగా చేసుకొన్నాడని ప్రభువైన క్రీస్తుకుస్థానం లేని పరిస్థితి

ఏర్పడిందని చెప్పారు. అంతేకాదు అట్టి జీవితం జీవిస్తే నరకపాత్రులవుతారని ప్రభువైన క్రీస్తు సిలువ శిక్షభరించి తన రక్తం ద్వారా పాపపు జీవితాన్నుండి విడిపించటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో నాలో శక్తివంతమైన కదలిక ప్రారంభమైయింది. దైవ సేవకుడు నోటినుండి వచ్చే మాటలు బాణాల్లాగా వచ్చి నన్ను గ్రుచ్చటం నా కన్నులకు కనబడింది. వెంటనే నేను పాపినని హృదయంలో ఒప్పించబడ్డాను అయితే నరకానికి వెళ్ళే స్థితిలో ఉన్నానని కూడా ఒప్పించబడ్డాను. ఆ రాత్రి నా గదికి వెళ్ళాను ప్రకటన గ్రంధమంతా చదివితే నాకేమైనా విషయాలు తెలిసి పరిష్కారమవుతా యని ప్రేరేపించబడ్డాను. వెంటనే బైబీలు తీసుకొని చాలా వేగంగా మరయు ఆత్మశక్తితో అర్థంతంగా ప్రకటన గ్రంధమంతా చదివాను. అందులో వ్రాయబడిన అంత్యకాల సంఘటనలు చాలా వాస్తవికంగ కనబడుటయే కాదు నన్ను మరింత కదలించి వేశాయి. ప్రభువును ప్రాధేయపడి ఎట్లైనా నానరక స్థితి నుండి తప్పించుకోవాలనే ఆలోచనతో కన్నీటితో భయంతో ప్రార్ధించటం ప్రారంభించాను ప్రభువా నేను పాపంలో ఉన్నాను. చనిపోతే నరకానికే వెళ్తాను. కాబట్టి నా పాపముల నుండి విడుదలచేయండి. నరకాన్నుండి తప్పించమని బహుమిక్కుటమైన దు:ఖంతో రోదిస్తూ కన్నీటితో ప్రాధేయపడుచూ చాలా సేపు ప్రార్ధించాను. అలసి ఇక శరీరం వాల్చుదమనే సమయంలో అకస్మాత్తుగ దిక్కులు పక్కటిల్లేంత శబ్ధంవినబడింది. పెద్ద తుఫాను సునామి లాంటిది నా గదిని కొట్టినట్లు శబ్ధం వినబడింది. నాకళ్ళు మూసుకొనియున్నాను. అప్పుడు నా చుట్టు వెలుగునుచూచాను. నాలో నుండి యొకనీడ నిన్నువిడిచి పోవుచున్నట్లు చూశాను. ఇంతలో ఆశబ్ధం నన్నుతాకి నాలో సెలయేర్లు ప్రవహించినం తగా తల నుండి అరికాలి వరకు దేవుని ప్రభావం పరిశుద్ధాత్ముడు ప్రవహించటం అనుభవిస్తున్నాను. దేవా! ఇంకా కావాలి అని అడుగుచుండగ తీవ్రత భరించలేనంతగ అనుభవించాను. ఇక నేను అచేతనంగ నిలిచి తర్వాత కొంతసేపటికి సద్దుమణిగింది. నాకు విషయం అర్ధంకాలేదు. మళ్ళీ పశ్చాత్తాపంతో క్షమించమని ప్రాదేయపడుచూ కొంతసేపు గడిపాను. ఇక శరీరం వాల్చుచుండగా నా ఆత్మీయ నేత్రాలు తెరవబడ్డాయి. అదొక గొప్పవిందు రక్తవర్ణ వస్త్రములు ధరించినవారున్నారు పెళ్ళికుమారుడు రక్షణ దర్శనము కూడా రక్తవర్ణ వస్త్రములు ధరించారు. కాని ఆయనను వెనుక నుండి చూశాను. ఇంతలో వాయిధ్యాలు మ్రోగాయి. అట్లు వినుచుండగ ఆశబ్ధం తీవ్రతరమై అంతరకు ముందు వినినబలమైన గాలి వంటి ధ్వని మళ్ళీ నన్ను తాకింది. అప్పుడు మళ్ళీ నా శరీరమంతా ఆయన ఆత్మ ప్రవహించటం వల్ల భరించ లేనంతగ తీవ్రతగా ప్రవహించటం అనుభవించాను. తర్వాత మళ్ళీ అచేతనంగా శరీరం వాల్చియున్నాను. ఇదంత నేను మెళకువగ ఉన్నప్పుడే జరిగింది. కలకాదు.



మళ్ళీ ఆ రాత్రి కూటమునకు వెళ్ళాను ఈ సంగతులు అన్నీ దైవసేవకునితో వివరించగా నాకు ప్రత్యేక సమయమిచ్చి నాతో మాట్లాడారు. మరియొక దైవజనులు డాసన్‌గారు నాకు అపొ॥కా 2:1,3 వచనాలు చూపించి అవేసంగతులు నాకు ఆరాత్రి జరిగినట్లు చెప్పారు. చాలా ఆశ్చర్యమైంది. బలమైన గాలి వీచు వంటి ధ్వని అని చక్కగా నాకు జరిగిన అనుభవం ఆ భావం వ్రాయబడింది. పాపాలు ఒప్పుకొన్నప్పుడు క్షమించబడ్డాయి అని నమ్మాలి. అని బోధించారు. అప్పుడు నాచిన్న ప్రాయం నుండి జ్ఞాపకమున్న పాపాలను ఒప్పుకున్నాను. నా ప్రభువును విశ్వాసించాను. గొప్ప సమాధానం చెప్పనశక్యమైన ఆనందం నాలో ఉబికాయి. ఎంతో తేలికగ నాహృదయం మారింది. దైవజనులు పాల్ గారు నాకు ఒక నదిలో ముంచుట బాప్తిస్మము ఇచ్చారు. ఆయన నన్ను ఆర్.ఎలీషాగారు అను దైవజనునికి అప్పగించారు. ఆదినం నుండి పరిశుద్ధాత్మ తీవ్రతతో సువార్తపని చేయునట్లు నాలో ఆత్మయ జ్వాలలు లేపారు స్నేహితులకు కాలేజీ యువతకు క్రీస్తును పరిచయం చేశాను. ఆర్.ఎలీషాగారి నాయకత్వంలో అనంతపూర్ వీధుల్లో చుట్టు ప్రక్కగ్రామాలలో సువార్త ప్రకటించానూ అంతకముందు ఒకసారి హైదరాబాద్‌లో భక్తి సింగ్ గారిని కలిసి ప్రార్ధించమని అడిగాను ఆయన తన శరీరం బలహీనంగ ఉన్నందున ఇద్దరు వ్యక్తులు తీసుకొని వచ్చారు. దేవా! ఈ వ్యక్తిని అనేకవేల మందిలో వాడుకొని గొప్పసేవకు నిగ చేయమని ప్రార్ధించారు. నేను గ్రామాలకు సువార్త నిమిత్తం వెల్లినప్పుడు అక్కడ దేవుడు అద్భుతాలు చేశారు. అనేక మంది దురాత్మలు పట్టిన వారిని తీసుకువచ్చే వారు. ప్రార్ధన చేసినప్పుడు వెంటనే విడుదల పొందారు. అనేకులు పొందారు అద్భుత స్వస్థత ననుభవించారు. ఇట్లు దేవుడు నన్ను వాడుకుంటు ముందుకు తీసుకెళ్ళుచుం డగా నా బి.ఎ. కోర్సుముగించుకొని అనంతపురం యూనివర్సిటిలో ఇంగ్లీష్ డిపార్ట్‌మెం ట్‌లో ఎమ్.ఎ. కోర్సుచేరాను. అక్కడ కూడా విద్యార్థుల మధ్య బలంగా వాడుకున్నారు. ప్రొఫెసర్లకే కాకుండా వైస్‌చాన్స్‌లర్‌గారికి కూడా నేను క్రీస్తు సాక్షిగా తెలియబడ్డాను. ఆతర్వాత ఎమ్. ఫిల్. ముగించుకున్నాను. పిహెచ్.డి. లో చేరాను మరొక వైపు ఎ.పి.ఆర్.టి.సి. లో లెక్చరర్‌గా పనిచేస్తూ ఎయిర్‌ఫోర్స్‌లో ఎడ్యూకేషన్ డిపార్ట్‌మెంట్‌లో సెలెక్ట్ అయ్యాను ట్రైనింగ్‌లో నున్నప్పుడే నాకు సమాధానం లేక డిస్‌చార్జ్ కొరకు ప్రయత్నించి బయటికి వచ్చాను. ఎ.పి. పబ్లిక్ సర్వీసు కమీషన్ పరీక్షలో జూనియర్ మరియు సీనియర్ లెక్చరర్‌గా ఉత్తీర్ణత సంపాదించాను. అయితే ప్రభువు సేవపిలుపు గలిగిన నాకు ఎందులోను నిలకడగ ఉండలేదు. చివరకు 1989వ సంవత్సరము అక్టోబరు 25న అన్నీవదిలి పిహెచ్.డి. డిగ్రీని డిస్కంటిన్యూ చేసి సంపూర్ణసేవకు సమర్పిం చుకొన్నాను. ఆయన స్పష్టమైన పిలుపును అందుకున్న నాకు

అంతవరకు భవిష్యత్‌గూర్చి ఉన్న భయంధోళనలు సంపూర్ణంగా పోయాయి. గొప్ప ఆనందం నాహృదయంలోకి ప్రవాహంలాగ ప్రవహించింది. నేను మరియు నా ప్రభువు అతి సమీపంగ ఉన్నట్లు గమనించాను. నాకే అవసరం వచ్చిననూ మిమ్ములనే అడుగుతాను అని చెప్పాను. నాకైతే లోకాన్నంత జయించిన క్రీస్తు విశ్వాసం సంక్రమించింది. కొన్ని రోజులు ప్రభువు సన్నిధిలో ఉపవాస ప్రార్థనలో సిద్ధపడ్డాను. ఎలా సేవ చేయాలి? ఎక్కడ చేయాలి? అని అడుగుచూవచ్చాను. అనంత పురం చుట్టూఉన్న కొన్ని గ్రామాలలో సువార్త ప్రకటించాను. ఆదినం నుండి నా జీవితంలో విశ్వాసం ద్వారా గొప్ప అద్భుతాలు చేసి పోషిం చటం ప్రారంభించారు. ఆశ్చర్యకరమైన సహాయం సరియైన సమయంలో అద్భుతంగ దేవుడు పంపటం నా జీవితంలో అనేక సార్లు చూసి దేవుని మహిమ పరచాను. దేవుడు ప్రారంభంలో చేసిన ఒక అద్భుతాన్ని చెప్తాను. అనంతపురంలో యవ్వనస్థుల కూటమి ఏర్పాటు చేయాలనే తలంపు దేవుడిచ్చారు. దైవసేవకులు ఆర్.ఎలీషాగారు కూడా ఈ ఆలోచనను ప్రార్థనలో పెట్టి ప్రోత్సహించారు. అనేకమంది యవ్వనస్థులను కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో కలిసి కూటమునకు ఆహ్వానిం చాను. అయితే కూటము యొక్క తేదీ దగ్గర అవుచున్న సమయంలో మా ఊరైన బనగన పల్లెలో ఉన్న నావద్ద చార్జీకి డబ్బులు లేవు. అనంత పురంలో కూటములు కొరకు తల్లిదండ్రులను అడుగ కూడదనే తీర్మానానికి వచ్చాను. దేవునితో ఇలా చెప్పాను. దేవా! రేపటిలోగా డబ్బు రాకపోతే నాకు ఫిలిప్పు ఏలీయాలకు ఇచ్చిన శక్తినే ఇమ్మని అడిగాను. అట్లు నిశ్చయం చేసికొన్నాను. కాని ఆరోజు మధ్యాహ్నం పోస్ట్‌మెన్ ఇంటికి వచ్చాడు. మనియార్డర్ అని చెప్పాడు. కొన్ని వందల రూపాయలు నాకు వచ్చాయి. నేను జాబ్ విరమించిన తర్వాత మిగిలిన అరియర్స్ సంబంధించిన అరియర్స్ సొమ్ము వచ్చింది. ఎంత ఆశ్చర్యం ఒక్కరోజు ఆలస్యమైనా నేను కాలినడకన బయలుదేరియుండేవాడ్ని. దాదాపు 120కిలో మీటర్ల దూరం వెళ్ళాను. దేవుడు తన బలమైన హస్తంతో మొదటి విశ్వాస యాత్రలో అనేక అద్భుతములు చేయుచూ నడి పించుచున్నారు. అయితే నేను ఉద్యోగం వదలిపెట్టి సడన్‌గా దేవుని సేవ అనేసరికి మా తల్లిదండ్రులు బహు దుఃఖమునకు లోనయ్యారు. వారి ఉన్నతమైన తలంపులకు విఘాతం కలిగింది. అవును నిజమే ఏతల్లిదండ్రులకైనా ఇది భరించటం కష్టమే పైగా నేను బైబీలు సంచి పట్టుకొని వీధి బోధకుడిగ బయలు దేరాను. ఒకవేళ నేను ఉద్రేకంతో చేస్తున్నానని వారు బాధపడియుండవచ్చు. ఏమి చెప్పగలను? నా దేవుడు నడిపించిన విధంగా చేయడం ప్రారంభించాను. స్థానికంగ అంటే బనగన పల్లెలో సేవ చేద్దామనుకు న్నాను. ఆదికాండము. 12:1-3 ద్వారా బహుస్పష్టంగా మాట్లాడి అబ్రహాము ఎట్లు



ఇంటిని, ఊరిని విడిచి దూరంగా వెళ్ళాడో అట్లు వెళ్ళాలని దేవుడు అదేశించారు. అయినప్పటికి ఇంకా స్పష్టంగా తెలిసుకోవాలని ముఖ్యంగా నా ఇంటి యొద్దనే ఉండి సేవ చేయమంటే బాగుండేదని ఇంకా వేచియు న్నాను. బైబిలు ద్వారా అనేక విధాలుగా దేవుడు ఏదేదో మాట్లాడటం ప్రారంభించారు. మొదటిగా నా అనుదిన వాక్యధ్యానంలో అదే వాక్యం ద్వారా మాట్లాడారు. అదే రోజు క్యాలెండరు వాక్యం చూశాను. అది కూడా ఆది. కా. 12:1-3 ఇల్లువిడిచుట ఇష్టం లేని నాకు ఇంకా ఆధారాల కొరకు వెదకుచున్నాను. అదే వారంలో తట్టుట అనే మాసపత్రిక వచ్చింది. ఆశతో తెరిచాను ఆ పత్రిక మొత్తం కూడా అబ్రహాము గురించిన వర్తమానాలు వ్రాయబడ్డాయి. ఇంకా మరికొన్ని మాగ్జిన్స్ వచ్చాయి. అవి కూడా అబ్రహాము జీవితం పైన వర్తమానాలు కలిగినవిగా ఉన్నాయి. యేసు పిలుచుచునాడు మాగ్జిన్ వచ్చింది. అందులో మొదటి వర్తమానం అబ్రహాము పిలుపు మీద ఇవ్వబడినది. ఇట్లు ఎటు చూచినా అబ్రహాము పిలుపు ద్వారా నాతో అనేక విధాలుగా మాట్లాడారు. ఏవైనా పాత పుస్తకంగాని చూద్దామని షల్ఫ్ దగ్గరకు వెళ్ళి తీసాను ఆశ్చర్యం ప్రధాని వర్తమానం యొక్క టైటిల్ ఇల్లు విడిచి వెళ్ళుము అని ఉంది నేను బహుగ అదిరిపడ్డాను. ఇక ఇల్లు విడిచి వెళ్ళటం మాత్రమే దేవుని చిత్తమని రూఢియైనది ఇంకా వెదకటం మానలేదు. మరియొక రోజు మళ్ళీ ఏదైనా పుస్తకం దేవుడు చూపిస్తాడని సొరుగులో చెయిపెట్టాను. నేను పట్టుకున్న పుస్తకం పేరు అబ్రహాము జీవితం భక్తిసింగ్‌గారు వ్రాసినది అబ్రహాము దేవునికిలోబడి ఇల్లు వదిలి వెళ్ళిన కారణాన ఎన్ని ఆశీర్వాదాలు పొందారో వివరించారు. ఇన్ని విధాలుగ దేవుడు మాట్లాడటమే కాకుండ నేను ఇంకా ఇల్లువిడిచి పెట్టకపోవడం నా హృదయంలో సమాధానం లేకుండా చేశారు. ఆ సమయంలో విశాఖపట్నంలో జరిగిన పాస్టర్స్ సెమినార్‌కు ఆహ్వానం వచ్చింది. అక్కడికి వెళ్ళవలయునని ప్రభువు చెప్పారు. మా తల్లిదండ్రులు బహు దుఃఖమునకు లోనయ్యారు. ఇల్లు వదిలి వెళ్తే ఎట్లాంటి బాధలను అనుభవిస్తానో అని వ్యధ చెందారు. ఇట్లు దేవుడు నాతో అనేక రీతులుగ స్పష్టంగ మాట్లాడారు. బనగనపల్లె ఉంటున్న కొలది తీవ్రమైన అశాంతి ఆక్రమించింది. ఒకనొక దినం తల్లిదండ్రుల కన్నీటి మధ్యలో ప్రయాణమై విశాఖట్నం వెళ్ళాను. అక్కడ ఎచట నివసించాలో ఎలా జీవించాలో తెలియకనే కేవలం దేవుని పిలుపు అందుకొని బయలుదేరి వెళ్ళాను. నా అవసరతలు ఎవరికీ చెప్పను ప్రభువా! మీరే నాకు ప్రొవైడర్‌గా ఉండి నడిపంచమని ప్రభువుతో చెప్పాను. నా ఆస్తి ఒక బ్రీఫ్‌కేస్ అందులో కొన్ని జతల బట్టలు మరియు బైబులు సంచి నాచుట్టూ అనేక మంది గమనిస్తున్నా నవ్వుచున్నా నేను మాత్రం ప్రభువుతో కలిసి ఉండేవాణ్ని నాది ప్రభువుతో మరో ప్రపంచంలా ఉండేది. చాలా సార్లు కేవలం అల్పాహారం తీసుకొని

గడిపేవాడ్ని పరిశుద్ధాత్ముడు బలంగా నా మదికి వచ్చి నన్ను ఆదరించేవారు. చాలాసార్లు కన్నీరు విడిచేవాడ్ని. ఆయన ప్రేమ ఆదరణలకు ఉల్లసించి ఆనంద భాష్పాలు రాల్చేవాణ్ణి ఏమీలేకపోయినా మీరుంటే చాలు ప్రభువా అని స్తుతించేవాణ్ణి కీర్తన 13:25 చాలా సార్లు జ్ఞాపకం చేసుకొని దేవునిలో చెప్పేవాడిని డి.జి.ఎస్.దివాకరన్‌గారు పాడిన పాటలు సోలిపోవలదని ఆధారం నీవేనయా సర్వం నీవేనయ్యా మనసా చింతించబోకు అను పాటలు పదేపదే పాడుకొని ఆదరణ పొందేవాడిని పరిశుద్ధాత్ముడు. బహు శక్తివంతంగా నన్ను తాకి ఆదరించేవారు. వాగ్దానా లను చూపించి ధైర్యపరచేవారు. ఆ దినాల్లో నాకు అనేక అవమానములు, అపనిందలు, ఎగతాళి మధ్యలో మరియు ఎటువెళ్ళాలో ఏ అడుగు వేయాలో తెలియనిస్థితిలో తల వంచుకొని ఆయన చిత్తానికి లోబడి నడుస్తుండేవాడిని. ఒక ఎతైన బిల్డింగ్‌పైకి వెళ్ళి దుఖంతో రోదిస్తూ నా బాధలన్నీటికి కుమ్మరించినప్పుడు వెంటనే ఆ ప్రభువు నా ఆత్మీయ నేత్రాలను తెరచి ఒక దర్శనం చూపించి ఇదిగో నిన్నిలా వాడుకుంటాను అని చెప్పి ఆదరించారు. వెంటనే నా దుః ఖం ఆగిపోయింది. నా వివాహ విషయంలో మొదట్లో ఆయన చిత్తం అర్థం చేసుకోలేకపోయాను. ఒకసారి అరకువాలీలోని ఒక పాస్టరుగారి ఇంటికి వెళ్ళి ఉపవాసంలో గడిపాను. వివాహం చేసుకొనుట అసలు మీచిత్తమా? మీ చిత్తమైతే ఎవరు? బయలుపరచమని  ప్రార్థించాను. అంతవరకు ఉపవాసంలో ఉండు టకు తీర్మానం చేసుకొన్నాను. కాని ప్రభువు కొద్ది రోజులలోనే నాలో స్పష్టంగా మాట్లాడటం ప్రారంభించారు. నాతో స్వయంగా శశికళ విషయమై మాట్లాడారు. దర్శన రీతిగా కూడా బయలు పరచారు. వాక్యంద్వారా స్థిరపరచారు. శశికళ హైందవ విశ్వాసంనుండి ఆశ్చర్యమైన రీతిలో తాను ఎమ్.ఎ. చేస్తున్నప్పుడు ఒక విశ్వాసియైన సహవిద్యార్థిని ద్వారా ప్రభువును అంగీకరించి ఆసంఘంలో వాడబడుచూ ఉన్నారు. ఈ విషయంలో ముందు కెళ్ళడానికి దేవుని మీదే భారముంచాను. నేను ఈ విషయాలు ఎవరికి చెప్పకుండానే సంఘపెద్దలు, కొంతమంది పాస్టర్లు శశికళ విషయమై నాకు చెప్పటం ప్రారంభించారు ఈ విషయమైన ఆమెకు పెద్దలు చెప్పినప్పుడు ప్రార్థిస్తానని చెప్పింది. దేవుడు ఆమెతో యెష 43:19 వచనం ద్వారా ఇదిగో నేనొక నూతన క్రియను చేయుచున్నాను. అని మాట్లాడారు ఆమె కూడా అట్లు అంగీకరించుటతో 1990వ సం॥లో మే నెల 30వతేదిన వివాహం జయకరంగ జరిగింది. నా ఈ విశ్వాస యాత్రలో నాకు జతగా ఆమెకూడా చేరింది. ఆమె తన ఉద్యోగం వదిలిపెట్టి సంపూర్ణసేవకు సమర్పించుకొన్న తర్వాత వివాహ మైంది వివాహానికి  ముందే విశ్వాసంతో ఒక ఇంటిని అద్దెకు ఏర్పాటు చేయడం జరి గింది. మాకున్న వస్తువులు ఒక చాప, పరుపు, ఒక పెట్టి, కొద్దిపాటి వంట సామానులు మాత్రమే మా ప్రతి అవసరాలు దేవునికి చెప్పాం. ఆయన అద్భుతాల ద్వారా మా ప్రతి



అవసరాన్ని తీర్చేవారు. మచ్చుకు ఒక అద్భుతాన్ని వివరిస్తాను. ఆ దినం వంటనూనె అయిపోయింది. నా దగ్గర డబ్బులు లేవు. ఎలా చేయాలో పాలుపోక విచారంతో ఆలో చిస్తూ ఉన్నాను. ఇంతలో ఒక సహోదరి మా ఇంటికి ప్రార్థనకొరకై వచ్చింది. అటు ఆమె రావటం మొదటిసారి ఆమెకు ఉద్యోగం వేరే పట్టణానికి ట్రాన్స్‌ఫర్ అయ్యిందట తాను ఇక్కడి ఇల్లు ఖాళీ చేసి సామాన్లు లారీలో లేదా ట్రక్‌లో సర్దుచున్నారు. ఈ లోపల ఆమె ఇక్కడికి వచ్చారు. ప్రార్థన తర్వాత మా వంటగదిలోకి వెళ్ళితిరిగి తన ఇంటికి వెళ్ళారు. కొన్ని నిమిషాల్లోనే తిరిగి వచ్చారు. వంట గదిలోకి వెళ్ళి రెండు పెద్ద బాటిల్స్ అక్కడ ఉంచారు. అవి నూనె బాటిల్స్ రెండు కె.జి బాటిల్స్ అవి ఆశ్చర్యపోయాం. వంటనూనె ఎందుకు ఇవ్వాలనిపించింది. అని ఆమెను ఆసక్తితో అడిగాము. లారీలో వస్తువులని సర్దారు కాని నూనె సీసాలు గాజువి తీసుకువెళ్ళడం అసాధ్యం. అంత నూనె ఏమి చేయాలి అని ఆలోచించగా మీరు జ్ఞాపకం వచ్చారు. అని బదులు చెప్పారు. అప్పుడు ఆశ్చర్యపోయాము చూశారా? దేవుని క్రియలు ఎంత ఆశ్చర్యమైనవో ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేశారు. మమ్ములను పోషించాడు. అవన్నీ వ్రాయాలంటే ఒక పుస్తకం వ్రాయవలసి వస్తుంది. మాకు అక్షరాలా దేవుడు తప్ప వేరే మార్గం లేదు. 100% ఆయన డైరెక్ట్‌గా ఇవ్వాల్సిందే కాబట్టి దాదాపు 20సం॥ సేవా జీవితంలో మా ప్రతి రోజు అవసరాలు ఆయనే తీర్చారు. అంటే ఎన్ని అద్భుతాలు చేసియుంటారో ఊహించుకొనవచ్చును. ఒక రాత్రి నా భవిష్యత్తుగూర్చి ఆలోచిస్తూ పడుకున్నాను. కాని తెల్లవారుజామున ఎవరో నన్ను తట్టుచున్నట్లు అనిపించింది. మెళకువ వచ్చింది కాని లేవలేదు. అప్పుడు ఒక స్వరం బైబిలులోని వాక్యాలను చదవటం చాలా సేపువిన్నాను. ముగింపులో ఆస్వరం ఇలా చెప్పింది. యెషవా 43:1-21 వరకు చదువు అని చెప్పి ఆగిపోయింది. వెంటనే దిగ్గునలేచాను దేవుని స్వరమని గ్రహించి ఆయనను స్తుతించాను. లేవలేకపోవటాన్ని బట్టి పశ్చాత్తాప పడ్డాను. ఆ వాక్యభాగాన్ని చదివాను నిద్రలో ఆయన చదివిన వాక్యం ఇది అని అర్థం అయ్యింది. వాగ్దానాలుగ తీసుకున్నాము. సంవత్సరం పైగా గడిచింది. సంతాన సూచనలు లేవు ప్రార్థించటం ప్రత్యేకంగా మొదలుపెట్టాము. ఒక రోజు ఉదయం దేవుని ఆత్మనానోటిలో కొన్ని మాటలు ఉంచి నా భార్యతో పలుకమన్నాడు సహోదరీ వచ్చే సంవత్సరం ఈ సమయానికి నీ చేతిలో ఒక శిశువు ఉంటాడు. అని చెప్పాను ఆమాటలు చెప్పేవరకు నాహృదయం మండుచూ ఉండెను. అట్లు అనతికాలంలోనే ఆమె గర్భవతియైనది. డెలివరీ సమయంలో తొందరగా వచ్చినప్పటికి డెలివరి దినము నకు 10రోజుల ముందు వరకు ఏ ఆస్పత్రికి తీసుకువెళ్ళాలో తెలియదు. కారణం నాదగ్గర అంత ధనములేదు నా పరిస్థితి ఎవ్వరికి అనగా నా స్వంతవారికి కూడా చెప్పలేదు. నన్ను పిలిచిన దేవునికే చెప్పాను. ఆయనపై బలమైన విశ్వాసం ఉంది. అడిగిన వారంద

రికీ విశ్వాసంతో మంచి ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నాను. అని చెప్పాను. ధైర్యంగా ఆయన వైపే చూస్తున్నాను. ఇంతలో ఒక రోజు ఒక సహోదరి మా ఇంటికి వచ్చి ఎంతో ప్రేమతో మాతో మాట్లాడుచూ ఆమె పనిచేస్తున్న సంస్థకు చెందిన ఆసుపత్రిలో మాకిష్టమున్న డాక్టరుతో ఎటువంటి ఖర్చుతో కూడిన డెలివరీ అయినా సరే ఉచితంగ చేసేట్లుగా అధికారులతో మాట్లాడి వారి అనుమతి తీసుకున్నానని చెప్పారు. దేవుని చిత్తము కొరకై చూస్తున్న మేము ఇది దేవుని నుండే వచ్చిన ఏర్పాటేనా అని తెలుసుకోవటానికి రెండు రోజులు ప్రార్థించాము. అప్పుడు ఆయన చిత్తమును గ్రహించి ఒప్పుకున్నాము. 1992 సం॥ ఆగష్టు 7వ తేదిన నాభార్యకు నార్మల్ డెలివరీ అయినది. ప్రవచించినట్లు కుమారుడు కలిగాడు. దేవునితో నడిచినయెడల ఎంత ధైర్యం వస్తుంది. ప్రియులారా ఆఖరు వరకు భయం అనిపించలేదు. ఆశ్చర్యకరమైన సహాయం దేవుడే పంపించారు. 1994 సం॥ దేవుని ప్రేరేపణను బట్టి కొద్ది రోజులు ఉపవాస ప్రార్థన చేసినప్పుడు ఆశ్చర్యంగా ఆయన మాట్లాడి ఒక మినిస్టరీ ప్రారంభించాలని చెప్పారు. యెషయా 43:5 గల వాక్యం ద్వారా మాట్లాడారు. మేముంటున్న గదిలో ప్రారంభించాం. పెద్ద ఇంటి మీద చిన్న గది ఉంది. అందులో మేముంటున్నాం దాని ముందు ఆ ఇంటి పైభాగం చాలా విశాలమైనది మాతో కలసి దాదాపు 8మందితో ప్రారంభించాము. ఉదయకాలి స్తుతి ప్రార్థనలతో ఉపవాస ప్రార్థనతో ముందుకెళ్ళాం. నెమ్మదిగా కొన్ని హిందూ గృహములు తెరువబడ్డాయి. చాలా నెలలు గడిచినవి. కొందరు వస్తున్నారు. మరి కొందరు ఆటంక పరచబడ్డారు. ఉపవాస ప్రార్థనలో గడపమని ప్రభువు చెప్పినప్పుడు చాలా రోజులు ప్రార్థనలో ఉన్నాను. అప్పుడు ప్రభువు సేవ ఆయనదని నేను ఆయన పని చేసే దాసుడను అని చెప్పారు. అప్పుడు ఎంతో ఆనందం వచ్చింది. ఆయనే చూచుకుంటాడని విశ్వసించటం ప్రారంభించాను. నిశ్చయముగ నేను నిన్ను ఆశీర్వదింతును. నిశ్చయముగా నిన్ను విస్తరింపచేతును. (హెబ్రి : 6:14) అని దేవుడు అబ్రహాముతో మాట్లాడిన మాటలను నాతో మాట్లాడి నన్ను ధైర్యపరచారు. ఈ మాటలు నాకు పాటవలె పదేపదే నా చెవుల్లో అనేక దినములు వినిపించాయి. ఆయన వాగ్ధానం చేసినట్లే నెమ్మదిగా ఆత్మలను విడుదల చేసి పంపడం ప్రారంభించారు. విశాఖపట్నంలో అనేక ప్రాంతాలలో ద్వారాలు తెరవబడ్డాయి. దేవుడు వారిని రక్షించుకున్నారు. కొందరి జీవితాల్లో అద్భుతాలు జరిగాయి. వారిలో చాలా మంది హైందవ కుటుంబమునకు చెందిన వారు కొంతమంది దురాత్మల బంధకముల నుండి విడిపించబడ్డారు. నిజమైన దేవున్ని తెలుసుకోగలిగారు. మా చిన్న గది ముందున్న విశాలమైన డాబామీద గుడారం నైపుణ్యత దేవుడిచ్చారు. మా బ్లాంకెట్స్‌తో డేరావేసి ప్రతీ ఆదివారం ఆరాధన చేసుకొనే వాళ్ళం. అద్భుతం! ఆ దినాల్లో దాదాపు ఆరాధన సమయంలో వర్షం పడలేదు. హౌస్‌విజిటింగ్, కౌన్సిలింగ్,



ప్రార్థన ఇట్లు సమయమనక, అసమయమనక చేస్తూ ముందుకు వెళ్లాం. మేము సిటీ బస్‌లలో ప్రయాణాలు చేసేవాళ్లాం. అప్పుడప్పుడు ఆటోలలో వెళ్లాం. నా భార్య గర్భవతిగా ఉన్నప్పుడు చిన్నపిల్లలను ఎత్తుకొని కూడా సిటిబస్‌లలో ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఎంతో కష్టంగా ఉన్నా మాకు అదే ప్రయాణ విధానం. తర్వాత చాలా కాలానికి స్కూటర్ వచ్చింది. అట్లు మాకు శక్తి మేరకు ఆయన పని చేయుచూ వచ్చాం. చిన్న వయస్సులో ఉన్న పిల్లలతో చాలా రాత్రి వేళఅయింతర్వాత ఇల్లు చేరవలసివచ్చేది. 1995 సంవత్సరంలో మరియొక కుమారుడు ఫిన్నీ జన్మించాడు. ఇట్లుండగ మరొక ప్రాంతంలో (స్లమ్ లాంటి ఏరియా) సాయంకాలపు ఆరాధన ప్రారంభించాం. ఇంతలో నాకు గొంతులో నొప్పి వచ్చింది. డాక్టర్లు బైయాప్సి పరీక్ష జరిపి అల్సర్ తీవ్రంగా ఉందని ప్రత్యేక వ్యాధిగా గుర్తించారు. మాటలు బాగా తగ్గించి డైట్ తీసుకుంటూ మందులు వేసుకొంటే దాదాపు 5 సంవత్సరాలలో తగ్గుతుందని చెప్పారు. మా తల్లి, భార్య, బహుగ  బాధకు లోనయ్యారు. కానీ సేవలో ఉన్న నాకు మాటలు తగ్గించటం వీలవలేదు. ఇంకా ఎక్కువే అయ్యింది. గొంతులో విపరీతమైన నొప్పివచ్చేది. ఒక సాయంకాలపు ఆరాధనలో వాక్యం చెప్పటానికి ఇక నా స్వరం రాలేదు. ఏం చేయాలో తెలియదు. నిస్సహాయంగా వేదనతో ఆకాశం వైపు చూశాను. అప్పుడు అకస్మాత్తుగా శక్తివంతమైన కరెంటు వలె నా తలలో నుండి ఒక ప్రవాహము బయలుదేరి నాగొంతు వద్ద కేంద్రీకృతమైంది. పరీక్షించుకున్నాను నొప్పిలేదు పెద్ద స్వరంతో వాక్యం చెప్పాను. నొప్పిలేదు. ఇప్పటికీ రాలేదు. 6నెలల తర్వాత మళ్ళీ బైయాప్సి పరీక్ష చేశారు. ఎలాంటి అల్సర్ లేదని చెప్పారు. ఎంత ఆశ్చర్యం ఆయన స్వస్థతపరచు యెహోవా ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. అను వాక్యము నాలో నేరవేరాయి మరొకవైపు ఆత్మలను దేవుడు పంపుచూ మమ్ములను ధైర్యపరచారు. ప్రోత్సహించారు దేవుని నడిపింపు ప్రకారం రెండు స్థలాల్లోని ఆరాధనను ఒకటిగా మార్చాం. ఇట్లు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రావటం ప్రారంభించారు. పల్లెటూళ్లకు సువార్తను తీసుకెళ్లటం ప్రారంభించాం. అక్కడ కూడా దేవుడు ఆశ్చర్యకరమైన విధానంలో ఆత్మలను ఆకర్షించారు. వారు దేవునికి హృదయమిచ్చారు. విశాఖపట్నంలో విలియమ్ కేరీ క్రిష్టయన్ కాలేజి ద్వారా ఎమ్.డి. ముగించుకున్నాను. దాని డైరెక్టర్ డి.ఆర్. ఒ.ఎమ్. రావ్ గారు నన్ను ఇంకా ఉన్నత విద్య చేయాలని ప్రోత్సహించారు. కాని దాదాపు 2 సంవత్సరాలు ప్రార్థన చేశాను. ఈ లోగా సంఘంలోని కొన్ని కుటుంబాలను తర్ఫీదు చేసి పెద్దలుగా నిర్ణియించాను. 1999లో నన్ను చికాగో యు.ఎస్.ఎలోని కొన్ని తెలుగు సంఘములు కలిసి వారి కన్వెన్షన్ ప్రసంగీకులుగా ఆహ్వానించారు. దేవుని చిత్తమును బట్టి అంగీకరించాను. పాస్టరు జాన్‌బాబ్ గారి అధ్వర్యంలో జరిగాయి. పరిశుద్ధాత్ముడు బహుబలంగ వాడుకున్నారు. 2001వ సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లోని

సెమినార్‌లో టిహెచ్.ఎమ్ చేరాను. ఇక్కడ కూడా నాజీవితం విశ్వాస యాత్రగ ప్రారంభమైంది. నాభార్య పిల్లలు ఇంకా ఇండియాలో ఉన్నారు. వారి కొరకు దేవుడు ఆశ్చర్యకరంగా అన్ని పత్రాలు సిద్ధము చేయబడి 2002 సంవత్సరమున అమెరికా వచ్చారు. 2003లో అందరం కలిసి చికాగో వచ్చాము. ట్రినిటీ ఇంటర్‌నేషనల్ యునివర్సిటీలో జాయిన్ అయ్యాను. 2004లో ఇండియా వెళ్లాం. సంఘం మమ్ములను బహుగ ఆదరించింది. కొంత పరిణతి చెందిన పెద్దలకు మేమున్న 4నెలల కాలంలో శిక్షణ ఇచ్చాను. వారి కొరకు ప్రార్థించి ప్రభువు చేతుల్లో పెట్టి సంఘమును అప్పగించి తిరిగి చికాగో వచ్చాం. ఇక్కడ కూడా ఆయా సంఘాల్లో దేవుడు వాడుకున్నాడు. 2006లో మళ్లీ నేను ఇండియా వెళ్లి సంఘమును వచ్చాను. 2000లో నా భార్యయైన సహోదరి శశికళ ఇండియా వచ్చారు. ఇక్కడి నుండి ఫోన్ ద్వారా మరియు వెబ్ కామ్ ద్వారా సంఘముతోను, పెద్దలతోను సంబంధం కలిగి మీటింగ్ ఉంటుంది. అప్పుడు సంఘసమస్యలు కార్యక్రమాల గూర్చి మాట్లాడుకొని వాక్యం బోధించి విజ్ఞాపన ప్రార్థనలు చేస్తాము. స్త్రీల కూటములో నా సతీమణి వాక్యం చెప్పి బలపరుస్తారు. 2008వ సంవత్సరం సెప్టెంబరు నెలలో శుభవార్త చానల్‌లో స్వరం అను మా టి.వి కార్యక్రమం విడుదలచేశాం. ఇది ప్రతి గురువారం ఉదయం 6.00గం॥లకు వస్తుంది. దీని ద్వారా అనేకులు తాకబడుచున్నారు. ప్రభువును తెలుసుకొంటున్నారు. వాక్యం నేర్చుకొంటున్నారు. అంతేకాదు వారి సమస్యల నుండి కూడా విడుదల పొందుచున్నట్లు తెలుపుచున్నారు. ఈ టి.వి. కార్యక్రమానికి ఎంతో ధనం అవసరం. మా దగ్గర ఉన్న కొద్దిపాటి సొమ్ముతో ప్రారంభించాం. ప్రతి నెల ఒక అద్భుతం ఆర్థికంగా చేస్తూ నడిపిస్తున్నారు. పోయిన నెలకూడా నెలంతటికి కట్టలేకపోయాం. కన్నీటితో ప్రార్థించాము. నాకు హెబ్రీ 10:23 వ్రాయబడిన కార్డు దొరికింది. ఆ వాగ్దానం నిశ్చలంగా పట్టుకొనుమని వ్రాసిఉంది విశ్వాసంతో ప్రార్థించాం. ఆయన కృప, నమ్మకత్వం, సామర్థ్యం ఇంకా ఎన్నోకార్యాలు ప్రభువుచేశారు. అన్నీ చెప్పటానికి స్థలంలేదు ఆయన మాటవిని మనం ముందుకు విశ్వాసంతో అడుగు వేస్తే ఆయన చేయిపట్టి విజయ వంతంగ నడిపిస్తారు. విశ్వసించండి దేవుడు దీవించుగాక! మమ్మల్ని సంప్రదించుటకు... విశాఖ : ఫోన్ : 0891-6452912, e-mail : azariahbs@yahoo.com

e-mail : azariahbs@gmail.com



## 13. మన బలమైన దేవుని గానము చేయుట ఎంతో ఎంతో మంచిది అని నేర్పిన ప్రభువు నా రక్షణ కర్త

**- హైమావతి**



(కీర్తనలు : 150-అధ్యాయము) దేవుని స్తుతియించుడి. ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి. ప్రభువైన యేసు క్రీస్తు నామములో అందరికీ వందనములు నాపేరు హైమావతి మాది విశాఖ జిల్లాలో చిన్న గ్రామము. హిందువులు అధికముగా ఉన్న శుక్లవాని అక్షిపురం అనే గ్రామంలో నా బాల్యాన్ని విగ్రహారాధన ద్వారా పూజలు చేస్తూ గడిపేను. ప్రతి శుక్రవారము ఉపవాసముండి ఎంతో నిష్టతో దేవతలందరికి ప్రతి పేరున పూజలు చేస్తూ కార్తీక మాసాలు పౌర్ణమి అమావాస్యదినాలు గుర్తింపుతో గడిపేదాన్ని హిందూ చట్ట ప్రకారం వివాహమైంది. ఆ తర్వాత విశాఖపట్నంలో స్థిరపడ్డాము. విగ్రహాలతో జీవించినను క్రైస్తవులు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా, ఉజ్జీవంగా వాయిద్యాలతో పాడే పాటలు వినబడేవి వాటిని విని ఎంతోసంబరపడేదాన్ని ఆపాటల అనామకురాలి జీవితాన్ని లక్ష్య పెట్టు దేవుడు నా ఆత్మీయ రక్షణను దృష్టిలో నుంచి కొని మా ఇంటిప్రక్క నివసించుటకు ఒక క్రైస్తవ కుటుంబాన్ని సిద్ధపరిచారు. నాకు ఎంతో ఆసక్తికరంగా నుండేవారి పాటలు వినడానికి వారింట్లో జరిగే ప్రార్థనా సమావేశాలకు వెళ్ళుట ప్రభువు ప్రత్యేక చిత్తమేనని తర్వాత గ్రహించాను. ఆరోజు వారు పాడిన పాటల్లో నేను మెచ్చిన, నచ్చిన పాట నాకు ఎంతో ఇష్టంగా ఉండి నేర్చుకొని పాడుకొనే దాన్ని.

1. ఎందుకు స్తుతించాలి?
   ఆయన బలమును బట్టి, పరాక్రమకార్యాలను బట్టి స్తుతించాలి.
2. ఎక్కడ స్తుతించాలి?
   ఆయన పరిశుద్ధ ఆలయమందు స్తుతించాలి.
3. ఏరీతిగా స్తుతించాలి?
   బూరతో, స్వరమండలముతో, సితారతో, తంబురతో, నాణ్యముతో, తంతివాద్యములతో పిల్లన గ్రోవితో మ్రోగుతాళములో గంభీర ధ్వని గల తాళముతో వీటిలో స్తుతించాలి.
4. ఎవరు స్తుతించాలి?
   సకల ప్రాణులు స్తుతించాలి.
5. ఎన్ని సార్లు స్తుతించాలి?
   ఎల్లప్పుడు స్తుతించుట మంచిది. ఎంత గొప్ప కీర్తన!

దైవజనుని వివరణకు బట్టి చాలా ఆనందపడ్డాను. దేవుని యందు ప్రేమ భయము, భక్తి ఆరంభమయ్యాయి. ఆరోజుల్లో నా కుమార్తెకు ఒక సంవత్సరము వయస్సులో పొంగు వ్యాధి సోకింది. చాల ఎక్కువగా పూత పూసినట్లు దద్దుర్లు వచ్చాయి. మా ఇంటి ప్రక్క క్రైస్తవులను దర్శించుటకు వచ్చిన పాస్టరు అజర్యాగారు భార్య శశికళగారు ఆమె విజ్ఞాపనను బట్టి మా పాపకొరకై ప్రార్థించుటకు మా ఇంటికి వచ్చారు. ఎంతో ప్రేమ విశ్వా

సము, భారంతో పాపాకోసంప్రార్థించారు. వాళ్ళు నాకు క్రీస్తును గూర్చిన సువార్త సత్యాలెన్నో వివరించారు. వారి బోధ వారి ఆప్యాయతతో నిండిన విలువైన పలుకులు నాకెంతో నచ్చాయి. నేను వారికి మేలు చేయుట మానకుండునట్లు నిత్యమైన నిబంధనను వారితో చేయుచున్నాను. వారునన్ను విడువకుండునట్లు వారి హృదయ ములలో నా యెడల భయ, భక్తులు పుట్టించెదను. వారికి మేలు చేయుటకు వారి యందు ఆనందించుచున్నాను. ఈ వాక్యాలన్నీ నా కోసమేనని గ్రహించాను. ఆయన ఎట్టి వాడై యున్నాడో మనము అట్టి వారంగా ఉండాలి. అని హెచ్చరికగా తెలిసింది. క్రమంగా క్రైస్తవసహవాసంలో ప్రార్థనలో ఏకీభవించసాగాను. ఒకరోజు రక్షణానుభవం పొందినవారు అనగా నమ్మి బాప్తీస్మము పొందాలి. క్రీస్తు అనుభవములో ఆయన నామంలో బాప్తీస్మం పొంది పరిశుద్ధాత్మను పొందారు. కనుక మీరంతా పేర్లివ్వండి అని అడిగారు. అసంకల్పిత చర్యగా నాచేయి పైకి లేచింది. నాపేరు వెంటనే ఇచ్చేసాను. అదేక్షణము నా నమ్మకము బట్టి దేవుడి అనుగ్రహం నాపై ఉంచారు. అదే సమయంలో అదే చర్చిలో గొప్పదర్శనాన్ని చూచాను. సిలువలో నాకైవ్రేలుడు క్రీస్తును చూచాను. అది నా జీవితంలో అద్భుత అపురూప ఘడియ ఆ రోజంతా ఉత్సాహంలో ఆనందంగా ఉన్నాను. దేవునితో సన్నిహితంగా ఉండు పద్ధతి ప్రార్థనయే కదా! ఒంటరిగా ప్రార్థించుకొనే తరుణంలో (యేషయ : 44:21,22) యాకోబు, ఇశ్రాయేలూ, వీటిని జ్ఞాపకము చేసుకొనుము. నీవు నాసేవకుడవై యున్నావు. నేను నిన్ను మంచిపోజాలను నేను నిన్ను విమోచించి యున్నాను. మబ్బువిడిపోవునట్లుగా అతిక్రమముగా తుడిచివేస్తాను. నాకీ వాగ్దానంద్వారా నాపాపములు క్రీస్తు సిలువ రక్తంలో క్షమించారనే నిరీక్షణ కల్గింది. ఆ తర్వాత బాప్తీస్మము తీసుకున్నాను. నేను చదువుకోలేదు బైబిలు చదువుట అద్భుతముగా దేవుడే నాకు నేర్పించారు. అది పరిశుద్ధాత్మ సహయము వలననేనని నేను నమ్మి దేవుని స్తుతిస్తున్నాను మొదటి పాప పుట్టిన తర్వాత నాకు సంతానము కలుగలేదు. దేవునిలో జీవిస్తూ ఆత్మీయ లోతుల్లో క్రీస్తు ప్రేమను మరింత ఆపేక్షతో గ్రహించి దైవవాక్యాన్ని ధ్యానిస్తూ ఎక్కువ క్రీస్తును తెలిసుకున్న తర్వాత ఒక బాబును నాకు దేవుడిచ్చారు. దేవుని స్తుతించి ఘనపర్చాను. ఆతర్వాత మరొక శోధన ఎదుర్కున్నాను. నా భర్త చేసే వ్యాపారంలో నష్టం వచ్చింది. తిరిగి మా స్వంత గ్రామము చేరాము. ఆదినాల్లో పాస్టరు గారు పాస్టరమ్మగారు మమ్ములను చాలా ఆదరించారు. ప్రార్థన చివరకు ఆర్థికంగా కూడా మాకు సహాయపడి ఆదుకున్నారు. పిల్లల చదువుల కొరకై భారంలో ప్రార్థించాము. ప్రార్థన వల్ల నా బిడ్డలకు విద్యను ఉచితంగా పొందు గొప్ప కృప ఎ.యం.జి సంస్థ ద్వారా ఉచిత విద్యను అందుకోగల్గారు. మేము తిరిగి విశాఖపట్నంలో స్థిర పడడానికి దేవుడు సహాయం చేసాడు. ఆర్థికంగా ప్రతి విషయంలో దేవునివైపు చూస్తూ బతుకుట



నేర్పించారు. ఆరోజుల్లో మీకు వచ్చిన రాబడిలో పదవ వంతు బదులుగా ఇరవైయవ వంతు ఇవ్వవలసినదిగా దేవుడు మా ద్వారా కోరుకుంటున్నట్లు గ్రహించి సేవకొరకు మా ధనాన్ని ఇష్టపూర్తిగా ప్రభువున కర్పించాము. నా భర్త కారుడ్రైవరుగా పనిచేసేవారు. ఇబ్బందులలోనే 100 రూపాయలలో, 20 రూపాయిలు దేవునివేనని ప్రక్కగా తీసి సేవకు సహకారాన్ని అందించగ గొప్ప శాంతి ఆనందం కల్గేది. దేవుని కృపలో అనేక ప్రమాదాలలో ప్రభువు కాపాడి రక్షించారు. 2001లో నా భర్తకు కారు యాక్సిడెంట్‌లో రెండు కాళ్ళు పోవలసిన పిరిస్థితి కల్గి మరణము సమీపించింది. కారు బ్రేకులు పూర్తిగా పోయాయి. ఈ అద్భుతము మేము నా కొంత ఆదాయంలో దేవునికిచ్చి ఆయనను ఘన పర్చిసేవించుటవల్ల రక్షింపబడ్డాము. మరొకసారి నేను నాపిల్లలు ప్రయాణం చేయు నప్పుడు మరొక ప్రమాదాన్ని ఎదుర్కున్నాము. ఆ సందర్భంలో కూడా దేవుని దూతలు మమ్ములు రక్షించారు. (కీర్తన : 91:10, 11) నీకు అపాయమేమియు రాదు. ఏ తెగు లును నీ గుడారమును సమీపించదు. నీమార్గములన్నింటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును ఈ వాగ్దానము నాపట్ల నెరవేరింది. మరొక ప్రమాదకరమైన వ్యాధి నా కుమారుని సోకింది. క్షయవ్యాధి చాలా అంటువ్యాధి ఊపిరితిత్తులలో కల్మషముంది. పెద్ద ఆపరేషన్ చేయాలి అన్నారు. కఫము చేరి ఊపిరి అందకపోవుటవల్ల చనిపోవచ్చు అని కూడా స్పష్టంగా వైద్యులు తెల్పారు. ఆపరేషను చేయిస్తే 60వేలు ఖర్చుకాగలదన్నారు. మా వద్ద ఏమాత్రం సొమ్ములేదు. అవసరాలు గడుపుకోగల్గిన సంపాదనలోనే ఉన్నాము. దీనంగా దేవుని పాదాలు చేరాము. దేవా నాకుమారుడిని బ్రతికించి  నీకొరకు సాక్షిగా ఉంచండి. లేదా నీనిత్య రాజ్యవారసునిగ నీతో ఉంచుకోండి. అంటూ సమర్పణ ప్రార్థన చేసుకున్నాను. మేము బాబు వ్యాధితో సతమతమగు దినాల్లో పాస్టరుగారు ఉజ్జీవ సభలు, ఆత్మీయ మేల్కొలుపు, పశ్చాత్తాపం కొరకు ప్రత్యేక ప్రార్థనా సమావేశాలు 2008, డిసెంబరు 28 నుండి 30 వరకు జరుగుటవల్ల మేము వెళ్ళి ప్రార్థించుకున్నాము. క్రొత్త సంవత్సరము 2001 ఎదుర్కొను టకు ప్రార్థనలో నుండి వాగ్దానము తీయగా దానిలో నీ బహు మానము అధికముగును ఈ మాటలు మాట్లాడారు. అదే సంవత్సరము 2009జనవరిలో నా కుమారునికి వైద్య రిపోర్టుల ఆధారంగా సోమవారం ఆపరేషన్ చేస్తామన్నారు. మేము వెంటనే ప్రార్థించి కనిపెట్టాము. డబ్బులేదు దేవుడే దిక్కు అని నమ్మాము ఆ తర్వాత డాక్టర్లు మరలా రక్త పరిక్ష మిగిలిన పరీక్షలు తిరిగి చేసారు. అద్భుతముగా “ఏ ఆపరేషనూ అవసరము లేదమ్మా” అన్నారు. ఇది ప్రభువు స్వస్థత నిచ్చిన అద్భుత ఘడియ. (నిర్గమా : 15:26) స్వస్థపర్చు యేహోవాను నేనే ఏ తెగులు నీ గుడారమును సమీపించదని వాగ్దానం గతంలో పొందాను. (యెషయ: 53) అధ్యాయంలో ఆయన పొందిన దెబ్బలచే నా

బిడ్డకు స్వస్థత లభించింది. మరొక స్వస్థత బహుమానంగా ఇచ్చారు. నా భర్తకు వచ్చిన రక్తపోటు ప్రభావం వల్ల ఒక కన్ను పక్షవాతం వలెలాగుట ఆరంభించగా ప్రార్ధన ద్వారా పూర్తి స్వస్థత పొందారు. ఆర్ధికంగా ఇబ్బందులున్నాయి గానీ ఎంతో ఖర్చుతో కూడిన విద్యాభ్యాసము బి.ఎస్.సి నర్సింగ్ కోర్సునకై నా కుమార్తె ప్రవేశం కోసం ప్రార్ధించాము. అద్భుతరీతిగా సీటుపొంది చదువులో కొనసాగుట కేవలం దేవుని మహాకృపగా ఎంచి దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాము. ఈ రీతిగా మా కుటుంబంలో మమ్మలను క్రీస్తు విలువైన రక్తధారలచే రక్షణనిచ్చి విమోచించి అవసరాలు తీర్చి ఆరోగ్యమిచ్చి ఆపదల్లో కాపాడిన నా ప్రభువుకు నేనేమి ఇవ్వగలను? మా కుటుంబమంతా ఆయన పాదాలపై సాగిలపడి కృతజ్ఞతతో ఆరాధించుచున్నాము. మేము అంతమువరకు క్రీస్తు సాక్షు లుగా నిలుచునట్లు మా కోసం ప్రార్ధించ మనివి. శోధనలు మనలచుట్టివచ్చిన సైతాను అంబులెన్ని తగిలినా భయంలేదు మనకికి ప్రభువు చెంతనుందుమూ యేసుతో తీవిగా పోదామా హల్లెలూయా ఆమెన్.



## 14. దుష్టశక్తులపై అధికారమున్న క్రీస్తు నా ఆదరణ కర్త

### "దేనిని గూర్చి చింత పడకుడి" - మేరీ

ప్రభువు నామంతో మీకు శుభములు నా పేరు మేరీ అరుకు మండలంలో బెంజిపూర్ అనే గ్రామంలో నివసించేవారము. మాది క్రైస్తవ సాంప్రదాయాల్లో నున్న కుటుంబము నామకార్ధ క్రైస్తవులుగా కాక భక్తి గల వారిమైనను శక్తిని ఆశ్రయించని నిర్లక్ష భావంతో జీవించే క్రైస్తవులుగా లేముగానీ విశ్వాసంతో అనుదినము కుటుంబ ఆరాధన లతో ప్రార్ధనా సమావేశాలు జరుపుతూ మానాన్నగారు చురుగ్గా భక్తి కార్యక్రమాల్లో పాల్గొనే వారు. నాకైతే ఆభక్తి అంటలేదు. ఆచారంగా నామకార్ధంగా అందరితో పాటలు పాడుట ఆదివారం చర్చికి వెళ్ళుటలో క్రమము పాటించేదాన్ని. నా స్నేహితులంతా దేవునికి నా జీవితంపై ప్రత్యేక శ్రద్ధఉంది. నన్ను ఏరీతిగా మంచి ప్రణాళిక కల్గినందున నా విద్యా భ్యాసము అరుకులో జరిగింది. హాస్టలులో చేరాను. మంచి విశ్వాసులున్న ఆసంస్థలో స్థానమిచ్చి అక్కడ వార్డెన్‌గారి ద్వారా దేవుని వాగ్ధానాలు క్రీస్తు ప్రేమను చవిచూచాను. ప్రార్ధనలో నావిన్నపాలు దేవుడు అంగీకరించాలంటే తగ్గించుకొని వినయంతో ప్రార్ధిం చాలి. శ్రద్ధగా ఆయన సన్నిధి వెదకాలి చెడు మార్గములు విడిచిపెట్టాలి. పాతనిబంధనలో యేబ్బేజు చేసిన ప్రార్ధన



చేసుకోవాలి. హిజ్కయా ప్రార్ధన యెహోషాపాతు చేసిన ప్రార్ధన నేర్చుకోవాలి. (దినవృ:4:10) "నిశ్చయముగా దీవించాలి సరిహద్దు విశాలం చేయాలి. కీడు రాకుండా తప్పించాలి. నీ చేయి నాకుతోడుగా నుండాలి". యబ్బేజు ప్రార్ధన దేవుని చేరింది. నేను నేర్చుకున్న ప్రార్ధనలన్నీ దేవుని చేరాయి. 1979లో నా విద్యాభ్యాసం 10వ తరగతి పూర్తయింది. నేనున్న ప్రాంతానికి 30కి.మీ దూరంలో నున్న మారుమూల ప్రాంతంలో అంగన్‌వాడి టీచరుగా 2సంవత్సరాలు ఉద్యోగం చేసాను. పూర్తిగా భక్తి జీవితం ఆరంభంకాలేదు. 1983లో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమా రుడు కల్గారు. ఇక విశాఖపట్నంలో స్థిరపడ్డాము. 1989 నుండి క్రొత్త ఇల్లు ఎమ్.వి.పి. కాలనీలో కొనుక్కొని స్థిరపడ్డాము. నామకార్ధ క్రైస్తవ జీవితం నులివెచ్చని క్రైస్తవ జీవితం దేవునికయిష్టమే. శ్రమల ద్వారా క్రీస్తు నన్ను అతి సన్నిహితంగా ఆయన చిత్తం తెలుసు కొని కృపనిచ్చారు. ఆయనకే స్తుతి మహిమ సదా చెల్లిస్తాను. గతంలో ఒక రోజు నా పెద్ద కుమార్తెలో సైతాను ప్రభావం కన్పించింది. అది నెల రోజులు తీవ్రంగా బాధించింది. అన్నం తినేది కాదు, నిద్రపోయేది కాదు. ఎన్నో తాయిత్తులు కట్టాము ఎన్నో ప్రయత్నాలు చేసినను దెయ్యము శక్తి వదిలించుటకు మాలో ఆత్మీయ శక్తి గల ప్రార్ధన జీవితం లేదని గ్రహించాము. మా దుఃఖ పరిస్థితి చూచినవారు స్నేహితులు దైవజనుడైన పాస్టరు అజరయ్యగారు శశికళగారు వీరు చాలా శక్తిగల ప్రార్ధనల ద్వారా సైతాను శక్తులపై విజయం పొందునట్లు ఉపవాస ప్రార్ధన చేయు సమర్ధులని దేవుని సేవలో చాలా ఓర్పు ప్రేమ కనపర్చు క్రైస్తవులు అని తెలిసుకొని వారిని ఆహ్వానించాము. వారు దేవుని వాక్యాన్ని వివరించి చాలాసేపు మాతో గడిపి ప్రార్ధించారు. తాయిత్తుల త్రాళ్ళన్నీ కత్తిరించి వేసాను. (మార్కు:7:25) అపవిత్రాత్మ పట్టిన చిన్న కుమార్తె క్రీస్తును గూర్చి విని పాదముల మీద పడెను విశ్వాసంతో గోజాడి మాటిమాటికి ప్రాధేయపడి చేసిన ప్రార్ధనవల్ల ఆపాప రక్షింపబడిన రీతి చెవుడు, నత్తి వాన్ని బాగుచేయుట క్రీస్తు అద్భుతాలన్నీ ఆధారమని నమ్మాము. దేవుని మహిమార్ధం సైతాను నా పాప నుండి వదిలిపోయి పాపకు సంపూర్ణ స్వస్థత లభించింది. దేవునికే మహిమ ఘనత చెల్లుగాక ఆరోజు మొదలుకొని ఆ సహవా సానికి రక్షణ స్వరం వాక్యపరిచర్యలో పాల్గొని ఆత్మీయ మేలు పొందాము. అంతే కాదు రక్షణానుభవం గూర్చి మమ్ములను హెచ్చరించి పశ్చాత్తాపంలో క్రీస్తు రక్తంలో ఉండే శక్తిని ఆశ్రయించి క్రీస్తు అందించే గొప్ప రక్షణానుభవం ద్వారా మారుమనస్సు పొందాము. కీర్తనలు 1:1 లో ద్యానాలన్నీ నాకు దేవుడే వాక్యాలను గూర్చి నేర్పించారు. దుష్టుల ఆలోచన వ్యర్ధము పాపుల మార్గానికి దూరంగా ఉండాలి. ధర్మశాస్త్రం ధ్యానించాలి. అప్పుడే ఫలమిచ్చు చెట్లు వలె అనేకులకు నీడనిస్తూ పన్నెండు కాపులుకాయడం ఆత్మఫలాల్ని

ఫలిస్తాము. చేసేదంతా సఫలమవుతుంది. ఎంతో విలువైన వాక్యాలు నాలో పని చేయ సాగాయి. కుటుంబమంతా దేవుని వెంబడిస్తూ సాగిపోతున్న రోజుల్లో నాభర్త బండి మీద ప్రయాణము చేస్తూ ఇంటి డాక్యుమెంట్స్ 4000రూ. సొమ్మున్న సంచిని పోగొట్టుకున్నారు. ఇద్దరము చాలా ప్రార్థించాము. నా భర్త తన మనస్సులో ప్రార్థించచాడు. “ప్రభు నేను పోగొట్టుకొన్న సంచి తిరిగి పొందగల్గితే దేవునికి నా జీవితాన్ని సమర్పించుకుంటాను. ఇక నుండి నమ్మకంగా జీవిస్తాను అని ప్రార్థించారు. దేవుడు అద్భుతాలు చేయు దేవుడు. నిజాయితీతో చేయు ప్రార్థనకు తప్పక జవాబుంటుంది. అనుకోని రీతిగా సంచిని పొందుకున్నాడు. నా భర్త ఆయన చేసిన ఒప్పందమును బట్టి నమ్మకమైన క్రీస్తు సాక్షిగా నిలిచారు. నా భర్త అప్పటివరకు త్రాగుడు వ్యసనాన్ని జయించలేనివానిగానున్నారు. ఈ మేలుద్వారా సంపూర్ణంగా వ్యసనాల్ని వదిలి దేవుని వెంబడించుటకు నిశ్చయించుకున్నారు. రెండవ అమ్మాయి కూడా చాలా సార్లు ప్రమాదవశాత్తూ మరణపు అంచుల్ని చేరింది. ప్రభువును ఆశ్రయించగా దేవుని కృపలో స్వస్థత పొందింది. ప్రస్తుతము మా కుటంబమంతా దేవుని సేవిస్తున్నందువల్ల వారికి దైవదీవెనలు సంప్రాప్తించగా చాలా సవ్యంగా విద్య భ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. దేవుని పిల్లలెన్నడూ విధేయత అనే శిక్షణపొంది శ్రమల ద్వారా మహిమలోకి ప్రవేశిస్తారు. నిన్ను ఆవరించిన ప్రతి కారుమబ్బులో దాగిన పవిత్ర పాఠాలు గమనించాలి. ఈ మేఘాలు నీ ఆత్మకు క్షేమాలు అవి నీకు మేలే చేస్తాయి. అది నీవు నేను గుర్తించాలి. ఈ మాటలన్నీ ఒక పుస్తకంలో చదివిచాలా ఆదరణ పొందాను. (రోమా : 8:18) “మన యెడల ప్రత్యేక్షము కోబోవు మహిమ మొదట ఇప్పటి కాలపు శ్రమలు ఆయన సేవలో మమ్ములను నడిపిస్తూ ఆయనను నిత్యం సేవిస్తూ సాగిపోవు కృపనిచ్చిన క్రీస్తుకే మా స్తుతి ఆరాధన “ప్రభూ నీకే మాకృతజ్ఞత” అమెన్. నాప్రాణమా యేహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకు.



## 15. ఆత్మతో పాడగలను క్రీస్తుతో సాగిపోగలను

**- బ్రియాన్**

ఇదిగో దేవుని నివాసము మనుషులతో కూడా నున్నది. ఆయన వారితో కాపురము చేయును. వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారికి దేవుడై యుండి వారికి తోడైయుండును. బ్రియాన్ అమెరికా నివాసి. యవ్వనుడు. గొప్ప సువార్తకుడు రచయిత కుటుంబీకులతో కలసి అద్భుతాలు చేయు దేవుడు వరాలను ప్రయోగిస్తూ టీవిలో ఆయాప్రాంతాలలో దేవునికి



గొప్పసాక్షిగా ఉన్నారు. ఎస్తేరు పరిచర్యలు అనే పేర అనేక పేదలకు సేవ చేస్తున్నారు. ఎస్తేరు అనాథ వినయముగల విశ్వాసి. ఆమెకు హెగే నిర్ణయించిన (ఎస్తేరు :2:15) అలంకారములు మాత్రమే స్వీకరించి సంపూర్ణంగా ఒక సంవత్సర కాలము సిద్ధపడి రాజునొద్ద ఒక్క క్షణం ఎదుర్కోనుటకై ప్రయాసపడింది. ప్రతి విశ్వాసి తమ జీవితకాలం సిద్ధపర్చుకొని రాజునేదుర్కునుటకు సంసిద్ధపడాలని బ్రియాన్ సందేశం. క్రైస్తవ్యం మతం కాదు మార్గము. మార్గం తప్పిన వారికి నరకము తప్పదు. పుట్టిన వ్యక్తి గిట్టుట తప్పదు. నరకం తప్పించుకోవాలంటే ప్రాణమున్న ప్రతి వ్యక్తి ప్రయాసపడాలి. పరలోకం ఎట్లుంటుందో స్పష్టంగా తెలియాలి. ఎందరో భక్తులకు క్రీస్తు స్వయంగాదర్శనాలనిచ్చి చూపించిన గొప్ప అనుభవాలనుండి జీవిత మెలుకువలేన్నో నేర్చుకోవాలి. బ్రియాన్ జీవితంలో క్రీస్తు చెప్పిన పాఠాలలో ఒకటేదనగా క్రీస్తు సూటిగా ప్రశ్నించారు. బ్రియాన్ నీకు కొన్ని సత్యాలు నేర్వాలి. ప్రభూ నా నుండి నీవేమి కోరుకుంటు న్నావు? నీ సువార్తను ప్రకటించాలా? ఏ స్థలము దర్శించాలి? ఏ పని చేయాలి? “బ్రియాన్ నాకు నీ హృదయంకావాలి. నీవు ప్రకటించవలసినది సువార్త ప్రకటనకాదు. వారందరి హృదయాలు నాకు సంపూర్ణంగా సమర్పించాలి. చాలా మంది నా చేతుల్ని చూస్తున్నారు. నా ముఖాన్ని చూడాలి. నా హృదయ ప్రేమను గుర్తించాలి. నా సన్నిధి వెదకాలి. క్రీస్తును ప్రేమిస్తు ఆయన్ని సంతోషపెట్టాలనే నిస్వార్ధ కోరిక గల ఎస్తిరు వలె ఉండాలి. ఆయన సన్నిధి కోరుకోవాలి. శాంతాక్లాజ్ వలె బహుమతులు కోరిన వ్యక్తులు వలె కాక (ఎస్తెరు : 2:8) నిజాయితీగా దేవుని వెదకాలి. ఎస్తిరు తన స్వంత ఇంటిని మరిచింది. తన దేశాన్ని గూర్చి దాచింది. తన జీవిత శైలి మార్చుకుంది. అలవాట్లు మార్చుకుంది. సిద్ధపాటులో కాలం గడిపింది. ముళ్ల పొదలలో నుండి సుగంధ ద్రవ్యాల్ని సేకరిస్తారు. మరణ సమయంలో శవాల్ని భద్రపరుస్తారు. స్వచిత్తనికి మరణించి త్యాగాలు చేస్తూ సవాళ్ళు ఎదురుకుంటూ దేవుని సన్నిధిని కనబడుటకు సిద్ధపడాలి. నిజమైన ఆరాధన అనే సువాసన మనలో నిలవాలి. ఆంతర్యంలో సౌందర్యగలది. కనుక రాజు రాణికివ్వదగినవి ఆయన ఉనికి, నివసించే భవనం, అతని హృదయంలో స్థానము. ఆమెతో గడిపే అమూల్య సమయం విలువైంది ఒకసారి బ్రియాన్ ఆఫీసులో పనిచేస్తుం డగా దేవుడు ప్రసన్నత ఆ గదంతా ఆవరించింది. ఆత్మలో చూడగల్గుచున్నాడు. దేవుని ఉనికి గ్రహించాడు. క్రీస్తు తెల్లని వస్త్రాలలో గొప్ప వెలుగులో కన్పించాడు. ఏమి మాట్లాడ లేదు మానవ హృదయంలో గదులన్నీచూపించారు. రెండవసారి దర్శనంలో ఒక పెద్ద ప్రాచీన భవనం దర్శించాడు. ప్రక్కగా తలుపులున్నాయి. ఒక గది చీకటిగా మట్టి రంగుతో పచ్చగా నుంది. చాలా పాతదిగా వాసనగా ఉంది. క్రీస్తు స్వయంగా తలుపులు తీయడం ఆరంభించారు.

విభిన్న వస్తువులతో నిండివుంది. ఒక గది పార్టీ జరిగిన వాతావరణముంది. మరొక గది ఆటల స్థలముగా ఉంది మరొక గదిలో టెలివిజన్ సెట్ ఉంది. మరొక గదిలో విగ్రహాలున్నాయి. ఒక వ్యక్తి ఆ విగ్రహాలన్నీ శుభ్రంగా తోముట చూచాడు. ఒక్కసారి క్రీస్తు వారి ప్రక్కగా నడచుట చూచిననూ పట్టించుకోలేదు. చీకటిలో జరుగు ప్రతి అనుభవాన్ని క్రీస్తు చూడగల్లు చున్నారు. యేహోవా దేశమును విసర్జించెనని అనుకొని ఇశ్రాయేలీయులు పెద్దలు చీకటిలో తమ విగ్రహపు గదులలో ప్రతి వాడు చేయు దానిని నీవు చూచుచున్నావు కద. సరిగ్గా అలానే క్రీస్తు చూచాడు. మన హృదయంలో గల లోతైన భావాలను దానిని తలంపులన్నీ చూస్తారని బ్రియాన్ గ్రహించాడు (హెబ్రీ : 4:12) "దేవని వాక్యము సజీవమూ బలము కలదై రెండంచుల ఎటువంటి ఖడ్గము కంటె వాడిగా నుండి ప్రాణాత్మలను కీళ్ళను. మూలుగను విభజించునంత కనిపించగలదు." దేవుని ఉద్ధేశ్యములో మన హృదయ గదులు పవిత్రీకరించబడాలి. ఆ గదిలో టోబియో సామాగ్రి (నెహెమ్యా : 13:8) అంతయు అవతల పారవేసి గదిలన్నియు శుభ్రముచేయుడని ఆజ్ఞాపించగా వారట్లు చేసిరి. బ్రియాన్ చూశావా ఈ గుదులన్నీ నిండి పోయాయి. నాకుస్థలము ఉందా? క్రీస్తు కాస్త దిగువగా నున్న ప్రాంతాలకు తీసుకొని వెళ్ళారు. జైలు సెల్‌వలె ఉన్నప్రాంతంలో గదుల్లో తలుపులు ముసుకోని ఉన్నారు. వారంతా సైతాను మాటల్ని అబద్ధాల్ని వింటూ లోబడుతున్నారు. ఆజైలు యజమాని సైతానుగా నుండి వారికి ఆహారమందిస్తున్నాడు. అక్కడ ఎక్కువ స్త్రీలే ఉన్నారు. వారిలో ముచ్చటించు మాటల్ని వారంతా వింటున్నారు. నీవేమాత్రం అర్హురాలివి కాదు. నీవీ గది నుండి బయటకు రాలేవు సుమా! నీ జీవితాన్ని నాశనం చేసిన వ్యక్తిని క్షమించగలవా? ఎన్నో ప్రశ్నలతో సైతాను వేధించగా చీకటిగదిలో చాలా విచారంగా దిగాలుగా కృంగిన వారితో కలసి బాధపడేవారిని క్రీస్తు చూపించారు. చాలా విచారంగా నిరాశతో కృంగినవారిని చూస్తుంటే మరొక దర్శనాన్నిచ్చారు. క్రీస్తు తీసుకు వెళ్ళిన గది చాలా అందంగా ఉంది. క్రీస్తు సన్నిధి సమృద్ధిగా ఉంది. గది గోడలన్నీ పారదర్శకంగా స్పష్టంగా కన్పిస్తుంది. ఆగదులన్నీ ప్రేమతో, శక్తితో, శాంతితో నిండియుంది. "తెలివిచేత దాని గదులు విలువగల రమ్యమైన సర్వసంపదలతో నింప బడును". (సామెతలు :24:4) ప్రభువా ఇంత రమ్యంగా కన్పిస్తున్న గదులు గూర్చి మీ అభిప్రాయమేమి? అని అడిగాడు. ఈ వెలుగు చీకటిని పూర్తిగా ఛేదించగలదు కాంతిని ఛేదించగల శక్తితో వస్తువులన్నీ చూడగలమనే (కీర్తనలు : 119:130) అనుభవం బాగుటుంది. "నీ వాక్యం వెల్లడియగుట తోడనే వెలుగు కల్గును". ప్రభూ అందరూ చాలా చూరుగ్గా బిజీగా ఉన్నారేంటి? నా సన్నిధిలో నున్న ఐశ్వర్యం ప్రతి హృదయంలో వారికున్న జీవితాశ



యాన్ని నెరవేరుటకు గొప్ప సామర్ధతగలది. ఆతర్వాత ప్రభువు ఒక కిటికీ ఉన్న గదికి తీసుకువెళ్ళారు. యూదులు వాడు శోపా స్వరంలో అతిరమణీయ రంగులలో మహిమ నిండిన గదికి తీసుకొని వెళ్ళారు. అది చాలా విశాలంగానున్న ప్రాంతం ఆ కిటికీ కూడా చూచాడు. ఒక గొప్ప అద్భుత భవనాలు కాంతితో మిరిమిట్లు గొల్పుచూ ఇంద్రధనస్సు రంగులలో వెలుగొందుట చూపించాడు. మనకందుబాటులో ఆరమణీయ పరలోక పట్టణం కన్పిస్తుందని చూపించారు. (మార్కు : 1:15) కాలము పరిపూర్ణమైంది. దేవుని రాజ్యం సమీపంగా ఉంది. పశ్చాత్తాపపడాలి. సువార్తను నమ్మాలి. ఈ రీతిగా కొన్ని వింతలు చూపించాలి అని ప్రభువు తెల్పారు. ఎంతో ఎత్తునుండి ప్రవహించే నీటి ప్రవాహ దర్శనాన్ని చూపారు. సహజ శక్తి సంపదలో ప్రవహించే జల పాతాలు నాలుగు దిక్కులలో నీటి ప్రవాహం వేగంగా ప్రవహించుట చూచాడు. అదే జీవ జల నదిఊటలవే ఎంత గొప్పగా ప్రార్ధిస్తే అంత వేగంతో సమృద్ధితో ప్రత్యక్షతలలో శక్తితో బలంతో ప్రవాహం చూడగలము. సర్వజనులపైకి నా ఆత్మను సమృద్ధిగా కుమ్మరి స్తానన్న వాగ్దాన మీదే అని బ్రియాన్‌కి క్రీస్తు తెల్పారు. (అపోస్తు:2:17) ఇందు అద్భుతాలు, స్వస్థతలు, సూచన క్రియలు  మహత్కార్యాలు లభిస్తున్నాయి. ఆయన ఎన్నుకున్న వారితో గొప్ప కార్యాలు చేయించుటకు సిద్ధంగా నున్నారు. ఎంత ప్రభువు ప్రభావం ప్రబలమవుతుందో సైతాను కూడా బరితెగించుట అధికమవుతుంది. లోతైన సన్నిహితమైన సస్సంబంధాలు క్రీస్తు విశ్వాసికి క్రీస్తుతో కావాల్సిన దినాలివి. తృప్తి అన్యోన్యత ప్రతి విశ్వాసికి కావాలి."హృదయాన్ని తాకుతున్నట్లు భ్రమపడతారు గాని నాకొరకు సరియైన బాధ్యతల్ని తీసుకోలేరు. బ్రియాన్ నీవట్టే బాధ్యత తీసుకోగలవా?" బ్రియాన్ తన భార్యతో లోతైన సరియైన సస్సంబంధాలు నెలకొల్పాలంటే ఆమెలో ఎంతో సమయాన్ని గడపాలి. ఆమె ఏం చెప్తుందో వినాలి. ఆమె ఇష్టాలు గమనించాలి. తన కిష్టమైన బహుమతులిచ్చి సహకరించాలి. ఇదేరీతిగా రాజుల రాజుపట్ల ప్రవర్తించగలమా? ఆయన ముఖాన్ని చూడాలని ఆశిస్తున్నామా? క్రీస్తు వుస్తువులు ఇచ్చే దాతగా చేతులవైపు చూస్తున్నామా? క్రీస్తుతో తగిన సమయాన్ని నడపాలి అంటూ బ్రియాన్ భావించాడు. (కీర్తనలు :27:4) ఒక వరమడిగితిని యేహోవ ప్రసన్నతను చూచుటకును, ఆయన ఆలయములో ధ్యానించుటకును యెహోవా మందిరములో జీవితములో నివసింపగోరుచున్నాను. క్రీస్తుతో నిజాయితీతో గడపాలి. మహోన్నతుని చాటున నివశించువాడే సర్వశక్తుల నీడను విశ్రమించును. "క్రీస్తుతో నడచుటకు (కీర్తనలు:19:1) బదులుగా ఆట పాటలు టివి ప్రోగ్రాములు ముసలమ్మ ముచ్చట్లతో కాలయాపన చేస్తున్నట్లు స్పష్టంగా క్రీస్తు చూపిన గదులు తెలిపాయి. చాలా మంది క్రైస్తువులు గజిబిజిగా నున్న కలతలునిండిన గుండెలు కల్గి ఖాళీ లేనివారిగానుంటు

న్నారు. అందుకే స్వస్థత, అద్భుతాలు, సమృద్ధి, ఆనందం, శాంతి, ప్రేమ అనే ఫలాలు పండించలేని వారుగా నున్నారు. ఎవరైతే పరిశుద్ధాత్మ నడిపింపులో నుంటారో వారు మాత్రమే ఆత్మవరాలు పండించగలరు ఎవరికీ లోకాశలు, తాపత్రయాలు, ఆంధోళనలలో నిండిన హృదయాలుంటాయో భయమున్న తావులో ప్రేమనుంచాలి. (యోహోవా:4:18) ప్రేమ భయాన్ని పారద్రోలుతుంది. దేవుని ప్రేమ నమ్మకం క్రీస్తును దగ్గర చేస్తుంది. రెండవదిగా సైతాను క్రీస్తుతో మంచి సమయాన్ని గడపనీయకుండా నిరోధిస్తుంది. "దొంగ మనశాంతిని ఆనందాన్ని దొంగిలిస్తూ మనసాక్షిని చంపుచూ మన మంచిపేరు నాశనం చేస్తూవుంటాడు. (యోహోను : 10:10) మన హృదయాలు దేవుని నిలయాలుగా దేవాలయాలుగా ఉంచలేక పోతున్నాము. చెడు సహవాసాలు, టీవీలో అసభ్యకరమైన దృశ్యాలు, కుటుంబకలహాలు, మరణంగూర్చిన ఆంధోళనలు ప్రపంచ తాపత్రయాలన్నీ గదుల్ని చిత్త చెదారంతో నింపి పెడ్తున్నాయి. దేవుని రాజ్యాన్ని ముందుగా వెదకితే అవసరాలన్నీ అందించే దేవుడు మనకున్నాడు. ఇదిగో నేను తలుపు నొద్దనుండి (ప్రకటన:3:20) తట్టుచున్నాను. ఎవడైనను నాస్వరంవిని తలుపు తీసినయెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేను నాతో కూడా అతనును భోజనము చేయును చల్లగానైనా వెచ్చగానైనా ఉండవచ్చుగాని నులువెచ్చని స్థితి అసహ్యించుకునే దేవుని భావం బ్రియాన్‌కు వివరించారు.

**వాగ్దాన చల్లనిస్థితి** : దేవుని కట్టడాలు ఆజ్ఞలను నిర్లక్షం చేస్తూ మాట ద్వారా గానీ క్రియల ద్వారాగానీ క్రీస్తును సేవించిన క్రైస్తవులు చల్లటివారే వారికి విగ్రహాలేవనగా డబ్బు ఉద్యోగాలు, విలాసాలకు బానిసలు లోకాశలతో వ్యవహారాలలో సమయాన్ని బిజిగాగడిపే వారు. నామకార్థ క్రైస్తవులుగా శ్రద్ధగా మందిరానికి వెళ్ళుట అలవాటుగా వాక్యాన్ని చదివి ప్రార్థించుట క్లుప్తంగా చెప్పాలంటే భక్తిగలవారిగా నటిస్తూ శక్తిలేనివారు.

**వెచ్చనివారు** : దేవుని సంతోషపెట్టు సదుద్దేశాలలో తమ హృదయాల్లో ఆరని మంట, జ్వాలగా తపనతో దహించబడుచూ ఉంటారు. దేవుని వాక్యాన్ని విధేయతలో అవలంభిస్తారు. ప్రేమతో ప్రవర్తిస్తారు. పరిశుద్ధత కోరుకుంటారు మనష్యులకు సంతోషపెట్టుచూ దేవుని ఆనంద పర్చుటకు తాపత్రయపడతారు. తమ్ముతాము ఉపిక్షించుకోని సిలువ మోస్తారు. లోకానికి చచ్చినవారై యుంటారు. ఉపవాసంతో ప్రార్థనలలో గడిపేస్తారు. పరిశుద్ధాత్మ ఉనికితో వెచ్చగా నిలుస్తారు. (ప్రకటన :3:15)

**నులివెచ్చనివారు :** ఊసరివెల్లి వలె రంగులు మార్చు రీతిగా పరిస్థితులకనుగుణంగా జీవిస్తారు దంద్వ మనస్థత్వం కల్గియుంటారు. తినే ఆహారపదార్థములు సరిగ్గా ఉడకక



పోతే వాటిని నోటిలో నుండి ఉమ్మివేస్తారు. నోటికి రుచించదు, అరగదు, నోటికి మ్రింగలేని స్థితి. ఆదివారాలు చర్చిలో చేతులెత్తి హల్లేలూయ అంటూ అరుస్తు భక్తినటిస్తూ ఇంట్లో సినిమాలు, గొడవలూ, లోకాశలు ఇవన్నీ విభిన్నంగా ఉంటాయి. ఈ ద్వంద మనస్సుగల జీవితాలు దేవునికి ఇష్టం లేదని బ్రియాన్ గ్రహించాడు. బ్రియాన్ క్రీస్తు హృదయాన్ని గ్రహించి దగ్గరయ్యాడు. పేతురు దృష్టిలో క్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని గుర్తించినట్లుగా గ్రహించాడు. మోషేవలె ముఖాముఖిగా దేవుని దర్శించాలనే తపనగలవాడు ఈయనే నాప్రియ కుమారుడు మాటను బట్టి ఈ ప్రేమ మనలో రావాలి. ఆయన అందాన్ని చిత్తాన్ని గ్రహించి దేవుని చేతుల్లోకి ఒదిగిపోవాలి. రూపాంతర అనుభవంలో ఆయన రాజ్యామహిమ ఆయనను వెంబడించాలి. ముగ్గురు శిష్యులు పేరులు యాకోబు యేహోను సన్నిహితంగా (లూకా : 9:35) పొందిన రూపాంతర అనుభవం మన ఒక్కొక్కరికి కావాలి. చివరిగా దేవుని సంపూర్ణ చిత్తము మన పట్ల ఏముందో గ్రహించాలి. (యిర్మియా:29:11) "నేను మిమ్ములను గురించి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును రాబోవు కాలమందు మీకు నిరిక్షణ కల్గునట్లుగా సమాధానకరమైన ఉద్దేశములే హానికరమైనవికావు". ప్రియచదువరీ, క్రీస్తు కోరిన అనుభవంలోనికి రావడానికి సంసిద్ధమేనా? నీ సన్నిధిలో మోకరించి వినయముతో సాగెదను. నిన్నే ప్రేమింతును. సేవింతును. ఆమెన్.



## 16. ఈ నాటిదినము నీ దానము దేవా

**- శెల్టీస్కాట్**

సహాయము చేయుటకు నీ కన్నా ఎవరూ లేరు. కష్టాల కడలిలో శోధనా తరంగాలు విషవేదన ఓపలేని బాధ మనస్సు నీ ఆత్మనీ మదనపెట్టి ముంచెత్తితే ఆ కెరటాల పరవళ్ళు దేవునిదే. తీరం చేర్చే పరిస్థితులన్నీ దేవునివే నాపేరు శెల్టీ నా జీవితం ఎంతో ఆహ్లాదకరంగా ఉత్సాహంగా సాగింది. నా కలల్లో రాజకుమారుడైనా స్కాట్‌తో పరిచయం ఒక మధురా నుభూతి. మాది ప్రేమ వివాహం మా ఇద్దరి అభిరుచులు ఒక్కటే మంచుతో జారడం పర్వతారోహణ నృత్యాలు చేయడం పండువెన్నెల్లో కబుర్లూ ఇవన్నీ దేవుడందించిన ఆనందాలుగా దేవుని స్తుతించేదాన్ని ఆరిజోనా ఆమెరికా ప్రాంతమంత సుందరంగా మాయవ్వన జీవితం భవిష్యత్తు ఉంటుందని భ్రమపడ్డాను. గత 5 సంవత్సరాలుగా మందులషాపుకు సేల్స్ ఆఫీసరుగా పని చేసేదాన్ని. నడచుటనాకిష్టం. ఒక రోజు నా కాలి మడిమ భాగం నొప్పిగానుంటే నేను వాడిన ఎత్తు మడిమ చెప్పులు కారణమని తలంచాను. ఆ నొప్పి సన్నగా కాళ్ళలోకి పాకింది. ఆయింటిమెంట్లు వాడి చూచాను. ఏమాత్రము నొప్పి నివారణ

లేదు. నా మోకాళ్ళు వాచాయి. విపరీతమైన భరించరాని బాధతో శ్రమపడ్డాను. నేను పనులు ఎక్కుగా చేస్తున్నానన్న భావం కల్గిన నాభర్త స్కాట్ జిమ్‌గారు వ్యాయామముకై వెళ్ళుట మానమన్నారు. సాయంత్రమయ్యేసరికి విపరీతమైన నీరసంతో కూలబడిపోవుటచే నేను వృద్ధురాల్నిగా అయిపోయానేంటి? అని కృంగి పోయాను. కాని నాకు కేవలం 30సంవత్సరములు వయస్సు మాత్రమే. ఒక రాత్రి నాకు నొప్పిచే మెలకువ వచ్చి ఏడ్చుట ఆరంభించాను. ఒళ్ళంతా తిమ్మిరిగా ఉండి కదలలేకపోయాను. వళ్ళంతా బిగిసిపోయింది. నా భర్త ఖంగారుతో డాక్టరును సంప్రదించాలని తలంచి మా స్నేహితులలో డాక్టరును పిలిచి మాట్లాడాము. ఇది విపరీతమైన కీళ్ళవాతం. కీళ్ళ వాతము చికిత్సచేయు డాక్టరును వెంటనే సంప్రదించాలని సలహా ఇచ్చాడు. డాక్టర్లు పరీక్షించి జబ్బును నిరారణచేసారు. నేనెలా మామూలు వ్యక్తినికాగలను? అని ప్రశ్నించాను. డాక్టరుగారు జవాబుగా అమ్మా ఈ వ్యాదికి పూర్తిగా మందులేదు. నొప్పి నివారణ మందులు ఆశ్రయించాల్సిందే. అంతేకాదు విచారకరమైన విషయమేమనగా నీకు సంతానయోగం కష్టమవుతుంది. భవిషత్తులో నీవు నడవలేని స్థితిలో జారుడు కుర్చీ ఆశ్రయించుట తప్పదు. కనీసం 10సంవత్సరాలలోపు ఈ స్థితి తప్పదు అన్నారు. ఇక నా భవిష్యత్తు అంగవైకల్యంగా మిగిలిపోవుటేనా? నా జీవితమంతా శూన్యంగా మిగలాలా? నా భర్త తనచేతుల్లోకి నన్ను తీసుకొని అంతా సవ్యంగా జరుగుతుంది. మనము నమ్మిన దేవుడు మనకు మేలు చేస్తాడు. ధైర్యంగా ఉందాము అని ఓ డాక్టర్లు సలహా మేరకు ఉద్యోగము మానివేయాలి. పనికిరానని సర్టిఫికేటు తీసుకొవచ్చునన్నారు. మందుల ప్రభావం వల్ల కాస్త కోలుకోగలిగాను. పని లేకుండా ఇంట్లో గడపడం కాస్త నెమ్మదిగా ఉంది. సరిగ్గ నడుస్తున్నాను నా భర్తతో ఎక్కువ సమయాన్ని వినయోగించుట ఆనందంగా ఉండేది. బాధకల్గినప్పుడు నాభర్త ఆదరించేవాడు ఇలా ఎంతకాలం ఎదుర్కోవాలి వ్యాధి బాధలు డాక్టరుగారి సలహా మేరకు చికిత్స కేంద్రము కీళ్ళ వాతంతో బాధ పడువారికి ప్రత్యేక వసతులలో ఏర్పాటు చేయబడింది. ఆ ప్రాంతం వెళ్ళాలని నిర్ణయించారు. ఒక్కవారం ఉంటే చాలన్నారు. నేను పొగొట్టు కొనేదేమీ లేదు కదా! అని తలంచాను. ఎంతో భారంతో విశ్వాసంలో ప్రార్థించాను. ప్రభువా నాకీ క్రొత్త స్థలంలో నిజమైన శాంతిని ప్రసాదించండి. విశ్వాసం వలననే పైకి తేలాలిగాని దిగులుతో మునిగిపోతున్నాను. మీరే నాకు ఆదరణివ్వాలి. పనిచేసే శక్తి ఉడికిపోయి చాలా రోజులు మూలన పడ్డవాళ్ళు ధన్యులు శ్రమలకు కారణం తెలియకపోయినా ఆదివ్య హస్తాలతో నీ జీవితాన్ని పెట్టు ఈ మాటలు నన్ను ధైర్యపర్చాయి. ఒక వారం గడపడానికి చేరిన హోటలు చాలా విలాసవంతంగా ఉంది. డాక్టర్లున్నారు థెరఫీ ప్రోగ్రాములున్నాయి



తినడానికి సమృద్ధిగా ఆహారం ఉంది. అప్పటికి నావలె వ్యాధితో బాధలో ఉన్నవారున్నారని వారిని కలిసుకోవాలని ఆశించగా చాలామంది వృద్ధులేవున్నారు. ఒక్కసారిగా కేరింతలతో నవ్వులతో ఒక జారెడు కుర్చీలో బల్ల దగ్గర కుర్చుని స్కూలు పిల్లవలె ఆనందంగా కన్పించిన అమ్మాయిని చూస్తూ ఆశ్చర్యపడ్డాను. దాదాపు నా వయస్సున్న వనిత. ఆమెను చూస్తుంటే నా వాళ్ళంతా వణికింది. వింతగావిస్మయంతో నోరుతెరిచాను. మెడ ప్రక్కకు త్రిప్పుకోలేని స్థితిలో చేతులు కాళ్ళు ఊహించనంతగా మెలికలు తిరిగి ఉన్నాయి. మెల్లగా ఆమెను చేరి పరిచయం చేసుకోగల్గాను. ఎంతో ఆహ్లాదంగా ఆనందంగా కరచాలనం చేయాలని ఆశించిన ఆమె చెయ్యి సరిలేనందున ఆ వంకర చేతితో నన్ను ఆప్యాయంగా తాకింది ఆమె కళ్ళలో కాంతి మెరుస్తుంది. నా పేరు లిండా. నీపేరు తెలుసు. నీవేనా రూములో నాతో ఉండే అమ్మాయిగా లిస్టులో చూచాను. నాకు ఆనందంగా ఉంది. నాకానందం కల్గి లిండాతో నివసించుటకు ఒకవారం గడపాలని ఆశించాను చాలా కష్టపడి తను బండిలో తన గది చేరుటకు చాలా వ్యవధిపట్టింది. నాకీ శ్రమ జీవితం అలవాటయింది. లెండి అని తేలిగ్గ నవ్వేస్తూ లిండా చిరునవ్వుతో చెప్పడం ఆశ్చర్యం కల్గించింది. ఎప్పడి నుండీ ప్రాంతంలో ఉంటున్నారండీ లిండా? అని ప్రశ్నించాను నా చిన్న వయస్సులో 3సంవత్సరాల నుండి స్థితిలో ఉన్నాను అని చెప్పింది. పడకచేరే సమయంలో ఎంతో చక్కగా తల దువ్వుకోవడం మరొకసారి వింతగా లిండాను చూచాను. మెలికలు తిరిగిన చేతితో తలదువ్వుట సాధ్యమే ఒక మిషన్ చేయి సహాయపడింది. కల్పితమైన పరికరాల సహాయంలో చేతులు కదలించుట ఎంతో అలవాటైన రీతిగా నెమ్మదిగా అన్ని సనుల్ని చేయగల్గిన లిండా జీవితం నాకు చాల క్రొత్త భావాలను రేపింది. ఎంతో సంతోషంతో మామూలుగా ఆహ్లాదంగా తన క్లిష్టమైన పనులు చేసుకోసాగిన లిండా జీవితం నాకు జీవితానికి అర్థం నేర్పింది. డాక్టర్ల థెరఫీ ఆరంభమైయింది. రాత్రి వేళ దీపాలు ఆర్పేసి కబుర్లు చెప్పుకొనే సమయాన్ని నేను ఇష్టపడేదాన్ని. మామూలు ఆరోగ్యంగానున్న లిండా వలె నాకు కన్పించగా హాయిగా మా అనుభవాల్ని దేవుని పట్ల విశ్వాస ప్రేమలు గూర్చి ముచ్చటించేవారం. (కీర్తనలు:37:18) "నిర్దోషుల చర్యలను యేహోవా గుర్తించుచున్నాడు." వారి స్వాస్థ్యము సదాకాలం నిలుచును అబ్రహాము శారాయి విషయములో అబద్ధమాడి చెల్లి అని రక్షించుకోదలచినప్పుడు అబ్రహాముకు దేవుడు అతని ఆమాయికత్వాన్ని గుర్తించి శ్రమ తప్పించి దీవించాడు. ఆయనే కలుగచేసుకొని ఆదరించాడు. మనము యదార్థంగా ప్రభువుని ప్రేమిస్తున్నాము కదా! దేవుడే కలుగజేసికొని మనపై దయ చూపాలి అని ప్రార్థించుకున్నారు. నేను కోర్సుపూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్ళేరోజు నాకు అతి

స్నేహితంగా ఉండే లిండా జీవితానందానికి కీలక రహస్యమేమని అడిగాను రహస్యమేమీ లేదు. దేవుని మాట ఇది యేహోవా ఏర్పాటు చేసిన దినము దీని యందు మనము ఉత్సహించి సంతోషించెదము. ప్రతి దినము దేవుడిచ్చిన ఆశీర్వాదమే నా శరీరం ఏ బాధలో నలిగినను. నాకు రోజూ ఒక క్రొత్త దినాన్ని దేవుడు దానంగా ఇస్తున్నారు. జీవించాలనే ఆనందంగా గడపాలని దేవుడు కోరుకుంటున్నాడు. అదే నేను చేస్తున్నాను. లిండా జవాబు నన్ను క్రొత్త కోరికలతో క్రొత్త నిరీక్షణను నింపింది. “నీవు చాలా తేలిగ్గా చెప్పగల్గుచున్నాను” లిండా అని అన్నాను. నేనీ నమ్మకంలోనికి రావడానికి ఈ పాఠం నేర్చుకొనుటకు చాలా కాలం పట్టింది సుమా! అవును దేవుడే సమయాన్ని అనుకూల పర్చారు దేవుని ప్రేమించువారికి ఆయన సంకల్పముచొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము. దేవుని చిత్తంలో నాకు లిండా పరిచయం ఆమె దీనస్థితి ఆమె శ్రమలో ఆనందం జీవితం పట్ల ముఖ్యంగా ఒక్కదినాన్ని ఎలా ఆహ్లాదంగా గడపాలీ అనే గొప్ప సత్యాన్ని బోధించు లిండా సందేశం నా జీవితాశయమైంది. నేను చేసిన దీన ప్రార్థన శాంతిని ప్రసాదించండి అని ఒక్కవారం కోసం అడిగాను గానీ జీవితానికి శాంతిని దేవుడిచ్చినందున మనసారా స్తుతించాను. నాలుగు నెలలు గడిచాయి ఎంతో విలువైన మందులు నన్ను మనిషిని చేసాయి అద్భుత స్వస్థత అభించింది. నాలో దేవుని గూర్చిన ఆశావాదం వల్లనె నేను గొంతెత్తి పాడగలను. “నీ వాక్యమే నన్ను బ్రతికించెను బాధలలో నెమ్మదినిచ్చెను. కృపాసత్య సంపూర్ణుడా నీకే వందనమయ్యా” నా ఉద్యోగంలో నేను చేరాను. బిడ్డలు పుట్టక సాధ్యము కాదని డాక్టర్లు ఆశ్చర్యపడునంతగా సాధ్యముచేస్తు దేవుడొక అందమైన పాపను సంతానంగా బహుకరించాడు. అది కేవలం దేవుని అద్భుతకృప నలిగిన రాత్రులు బంధించిన పంజరాలు నాటుకున్న ముళ్ళు ఇవే మనకు దీవెనలు. హల్లెలూయా ఆమెన్



## 17. రెక్కలు లేని దూతలు - పరిచర్య

**- దెబోరా**

“ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరిచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను” దేవుని దూతలు భద్రతనిస్తాయి, కాపాడ తాయి, సందేశాలు ఇస్తాయి. ఆత్మీయ పోరాటంలో సహకరిస్తాయి. దైవవాక్యములో ఎన్నో సందర్భాలలో దూతల వివరాలున్నాయి. “రాజా దూతలు దేవునిచే పంపబడినవి సింహాలనోరులు మూయించాయని” (దానియేలు:6:2) దానియేలు తెలిపాడు. దూతలు పరిచర్యల గూర్చి ఎన్నో అనుభవాలు చెప్పుకోవచ్చు. ఒక ప్రత్యేక ప్రాంతం ముస్సోరిస్ట్రింగ్ ఫీల్డ్‌లో దెబోరా అనే స్త్రీ చాలా



బిజీగా పనులుచేస్తూ ఉండేది. ఒకరోజు కారులో ప్రయాణం చేస్తూఉండగా ఒక మెల్లని స్వరం వినిపించింది. “దెబోరా నీ కారు సీటు బెల్టు ఎట్టుకో” నిజంగానే బెల్టు పెట్టుకోలేదు కాస్త నిర్లక్ష్యం చేస్తూ మరిచిపోయింది. 2నిమిషాల తరువాత మరల వినిపించింది. “సీటుబెల్టు పెట్టుకోవచ్చు” సరేనని వెంటనే బెల్టుపెట్టుకుంది. ఈ స్వరం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చినట్లు? ఆక్షణంలో పెద్ద శబ్దం వినిపించింది. దెబోరా కారు ఎదురుగానున్న స్థంబం తగిలి పక్కకి ఒరిగిపోయింది. ఏదో గొప్ప ప్రమాదం. కళ్ళుమూసుకున్నాను. ఒక్కసారిగా ఉలిక్కిపడి కళ్ళు తెరచిచూసేసరికి భయంకర ప్రమాదస్థితిలో చూస్తున్న కారులో గాయాలేమి లేకుండా తను బ్రతికి ఉండడం ఆశ్చర్యం కల్గించింది. కేవలము తను పెట్టుకున్న బెల్టువలనని గ్రహించి వినిపించి సంరక్షించిన స్వరం రక్షించిందని దెబోరా గ్రహించింది.అది కేవలం దేవదూతలపనే (కీర్తనలు : 91:11) “నీమార్గమన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును దేవుని దూత యేసేబుకు కన్పించి మరియను చేర్చుకో అని చెప్పుటకు దేవునితో పంపబడిన దూతయే ఈ అనుభవాలకు సూత్రధారుడు దేవుడే నిత్యం అందరూ చేసే ప్రార్థన ఇదే ప్రభువా దూతలను పంపిమమ్ము రక్షించండి సమస్త కీడుల నుండి తప్పించండి అనుకోని రీతిగా దెబోరాకు అంతు తెలియని ప్రమాదం ఎదుర్కుంది. ఆమె కారప్రమాదంలో కోమాకి చేరుతరుణం సమీ పించింది. ఆరోజుల్లో ఒక దర్శనాన్ని చూచింది. గొప్పవెలుగు కన్పించింది. ఆవెలుగు ఒక మానవాకారంగా మారింది. ఒక స్వరం మరల వినిపించింది. “ఆక్షణంలో ఆమెలో చలనం కల్గింది. రెండు చేతుల్ని పైకి చాచింది ప్రార్థస్తున్నట్లు నోరు కదిపింది గతం జ్ఞాపకం వచ్చింది. ఆమె ఒక ఉపాధ్యాయిని రోజూ వెళ్ళే దారి సుపరిచితమైనదే తన వెనుకగా వచ్చే కారు డ్రైవరు త్రాగి ఉన్నాడు. కంట్రోలు తప్పాడు మరొక ట్రయిలరు టక్కుకూడా ఢీకొనగా పెట్రోలు ద్వారా కాల్పులు ఆరంభమయ్యాయి ఒకసారి కారు దొర్లుతూ రోడ్డప్రక్కగా పడిపోయింది. గొప్ప మంటలతో కార్లు కాలాయి పోలీసులు చేరారు. దెబోరాను చూస్తూ ఆశ్చర్యపడ్డారు. ఎలా గాయపడకుండా బయటపడ్డారు? ట్రక్కుడ్రైవరు కూడా బయటపడ్డాడు. అమ్మ దూతలు నీతో ప్రయాణం చేస్తారా? దేవుడే నిన్ను కాపాడాడమ్మ అని చెప్పారు. మగతలో ఉన్న దెబోరా దూత దర్శనంలో క్రమంలో మామూలు వ్యక్తిగా నిలిచిదేవునికి సాక్షిగా జీవించింది.

## 18. అడ్రస్ లేని వ్యక్తి సహాయం చేసాడు

**- రసెల్**

అమెరికాలో కొలొరాడో ప్రాంతంలో రసెల్ అనే వ్యక్తి ఉండేవారు. ఒకరోజు కాలిఫోర్నియా నుండి ఆరిజోనా గుండా ప్రయాణమై వస్తూవుండగా కారు వేడెక్కింది. అంతా నిద్రలోనున్నారు. మెకానిక్ కావాలని వెదుకుచుండగా దగ్గర సర్వీస్ స్టేషన్ ఏమీలేదు. దగ్గర స్టోరులో ఒక అపరిచితుడు కన్పించాడు. "ఏదైనా సహాయం కావాలండి" అన్నాడు. వెంటనే రసెల్ జవాబిచ్చాడు. నేను దూరం ప్రయాణం చేయాలి. కారు వెడెక్కింది. ప్రమాదం ఎదుర్కోవచ్చునని తలస్తున్నాను. మీకు తోచిన రీతిగా సహాయపడగలరా? "సరే మా ఇంటికి రండి కాస్త సహాయమిస్తాను. దగ్గరగా కొన్ని ఇళ్ళు దాటాకా మా ఇల్లు కన్పిస్తుంది. ఈ కొద్ది దూరం మీ కారు ప్రయాణం చేయగలదు రండీ" రసెల్ ప్రశాంతంగా చేరే సరికి అపరిచితుడు ఏవో కొన్ని మెకానిక్ పరికరాలన్నీ తెచ్చి కారు సరిచేసాడు. కారు చల్లబడింది. ఇంత స్వల్పవ్యవధిలో బాగయిన కారు చూస్తూ రసెల్ ఆశ్చర్యపడ్డాడు. బహుమతిగా కొంత సొమ్ము అందించగా నిరాకరించాడు. రసెల్ చాటుగా అతని ఇంటి నంబరు అడ్రస్ అన్నీ వ్రాసుకొన్నాడు. ఇల్లు చేరిన తర్వాత కృతజ్ఞత కార్డువ్రాసి అడ్రసు పూర్తిచేసి పోస్టుచేసాడు. అనుకోని రీతిగా అది చేరలేదు రసెల్‌కు తిరిగి వచ్చేసింది. ఆపేరు గల వ్యక్తి లేరని తెల్పారు ఆ తర్వాత కొన్ని నెలలలో అదే దారిలో అదే షాపు దాటి వెళ్తూ రసెల్ ఆగి తను వ్రాసికున్న ఇంటి అడ్రస్ ఆధారంగా వెదికాడు గతంలో చూచిన ఇల్లు లేదు. చాలా ఆశ్చర్యపడుట రసెల్ ఆలోచనకు దారితీసింది. పరిచారము చేయటకు పంపబడిన సేవకులైన ఆత్మలుకారా? అంతం నిజసంఘటన అది (హెబ్రీ :1:14) వేసవి కాలము మార్విన్‌గారు అనే పాస్టరుగానున్నారు. ఒకరోజు 15సంవత్సరాల కుర్రాడు పరుగున వచ్చి "పాస్టరుగారు రెండు గుంపుల వారు గొడవపడి ప్రమాద స్థితికి చేరుకుం టున్నారు 30 లేదా 40 మంది ఉన్నారు. వారందరి చేతుల్లో మారణాయుధాలున్నాయి. కత్తులు, గన్, పైపులులాంటివి ఉన్నాయి. మీరే తగిన వ్యక్తిగా వచ్చి ఆగొడవంతా ఆపాలి లేకపోతే డేంజరు పాస్టరుగారు మౌనంగా ప్రార్థించి వ్యాను ఎక్కారు గొడవ జరిగే ప్రాంతంచేరారు. అద్భుతంగా అల్లరంతా క్షణంలో సద్దుమణిగింది. పాస్టరుగారిని చూడ సాగారు. సాస్టరుగారు మాట్లాడే మాటల్ని శ్రద్దగా వినుట ఆరంభించారు. ఇతరుల్ని ప్రేమించడంలోనే ఔన్నత్యం దాగిఉంది. రాక్షసత్వంగా గాయపర్చుకుంటే మిగిలేదేమి? రక్తం గాయాలు బాధలు మీతల్లిదండ్రులు కష్టాన్ని, జీవితాన్ని, ఆశయాల్ని ఎంత వ్యర్థపర్చేదీ మీకేమైనా గ్రహింపు ఉందా? ఈ కోపావేశాలు అనర్థాలకే దారితీస్తాయని తెలిసి చేయుట ధర్మమా? వినే వారందరి చేతుల్లో ఆయుధాలన్నీ అలాగే ఉన్నాయి. ఇరుపక్షాల లీడర్లు మెల్లగా పాస్టరును సమీపించారు. స్పష్టంగా చర్చలు జరిపారు వారు ఒక్కసారిగా పాస్టరుగారిని ప్రశ్నించారు. "అయ్యా



మీవెనుక నిలబడిన పెద్ద వ్యక్తి ఎవరు? కాంతితో వెలుగుతూ కన్పించారు" అన్నారు. ఎలిషా ప్రార్థించగా అగ్ని రథాలు కన్పించాయని శిష్యుడు తెల్పాడు. పాస్టరుగారి వెనుకనున్న దేవదూతలు దేవుని పరిచారకులే ఆపత్కాల ములో సహాయపడుటకు పంపిన దూత "బిలాము సందర్భంలో గాడిద మానవ భాషలో మాట్లాడుట దూతకర్త దూసియుండుట చూచుట అద్భుతమే సందర్భంలో గాడిద మానవ భాషలో మాట్లాడుట దూతకత్తి దూసియుండుట చూచుట అద్భుతమే (సంఖ్యా : 22:21) హాగరుశారా నుండి పారిపోయిన సందర్భంలో శ్రమలో ప్రార్థించగా దేవదూత కన్పించి అభయమిచ్చి "భయపడకు ఆబిడ్డ యేడ్పు దేవుడు చూచాడు గొప్ప జనంగా చేస్తానని" దేవుడు దూతద్వారా తెల్పారు. ప్రధాన దూత మిఖాయేలు అపవాదితో వాదిం చుచు మోషేగూర్చి తర్కించింది. (ఆది : 21:15) మంచి వారికి సహాయపడు టకు దూతలు వాదిస్తారు. "అతిధ్యము చేయమరువకుడి" దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు అతిధ్యము చేసిరి దానియేలు నిరక్షించిన వ్యక్తి ఎవరు? దేవదూతల ఉనికి నమ్మదగినది. అట్టి రీతిలో దేవుని ప్రేమ రెక్కలులేని దూతలనే వ్యక్తుల ద్వారా మనకు అందించు దేవునికే స్తుతి మహిమ సర్వదాకల్గుగాక ఆమెన్. దేవుడు పంపిన వ్యక్తి దూతను పోలియున్నాడు. పేరు చెప్పలేదని ఉంది సమాధికి కాపలా కాసిన వారు రాయిదొర్లించిన దూతల్ని చూచారు. లూకాలో గొల్లలకు శుభవార్త తెల్పింది. దూతలే లోతును సొదొమ నుండి తప్పించింది. దేవదూతలే యెహోవా యందు భయభక్తులగల వారి చుట్టూ దూత కావలియుండి రక్షిస్తుంది. దేవతల ఉనికి కాంతికంటే వేగమైనది. మానవుల పెద్ద చిన్న అవసరాలు గమనించగలవు. దేవుని కృపతో దూతలు అదృశ్య రూపంలో సహాయము చేసినంత మాత్రాన మన విశ్వాసం దూతలపై కాదు. దూతలను పాలిచే మన గొప్ప దేవుని నమ్మాలి. మనం దాటలేమన్నా నదులున్నాయా? తొలచలేమని వదిలేసిన పర్వతాలున్నాయా? అసాధ్యమనుకున్న పనుల్ని మనం చేపట్టగలము చేయలేమన్నవాటినే మనం చేయగలము ఏరీతిగానైనను రెక్కలు లేని దూతలవలె దేవుని ప్రేరేపణలో అనేక రూపాలలో స్నేహితులు బంధువులు దూతలవలె ప్రేమిస్తారని గుర్తించగలమా? అట్టిరీతిగా రెక్కలు లేని దూతలద్వారా దేవుడందించే ప్రేమకై స్తుతులు ఆమెన్.



## 19. కేన్సర్ వ్యాధి కరుణతో నిండిన కార్యాలకు కారణమయింది - కే.వారెన్

ప్రపంచమంతా ఈ కేన్సరువ్యాధి బాధితులను గూర్చి వినుట గానీ చూచుటగాని అనుభవం కలిగియుంటారు. దీనికి

గొప్ప, పేద, కుల, మత తారతమ్యాలు తెలియని వ్యాధి దీనికి ఆహుతియై క్షీణించి బాధతో అలమటించినవారిని సన్నిహితంగా చూచేవారికి గుండెపగిలేలా రోదించడం తప్పదు. ప్రపంచ ఖ్యాతి గడించిన గొప్ప రచయిత రిక్ వారెన్‌గారు. ఎన్నో సంఘాలలో బైబీలు స్టడీగా జీవిత పరమార్థాన్ని గ్రహించే అమూల్య భావాలను రచించిన ప్రఖ్యాత రచయిత. సతీమణి అనభవాల్లో "నేను ఒక పేరున్న పాస్టరుగారి భార్యను. ప్రార్థన ఊపిరిగా జీవిస్తూ భర్తసేవలో సహకరిస్తూ నాకంటూ ఒక ప్రత్యేక పరిచర్య కావాలని ఆశించి ఆఫ్రికాలో ఎయిడ్స్ వ్యాధి బాధితుల మరణాంతం ఏకాంతంగా ఆదరణలేక శ్రమలో నున్న బాలబాలికల నుద్ధరించాలని ప్రత్యేక కార్యక్రమానికి ఒక ఆఫీసు ఒక అసిస్టెంటుతో సేవను ఆరంభించాను. అమెరికాలో కాలిఫోర్నియాలో నివసిస్తూ తనిఖీ పరిక్షలకై ఆస్పత్రికి వెళ్ళిన రోజున జీవితాన్ని తల్లక్రిందులు చేసినరోజు నేటి ప్రఖ్యాత సేవాకార్యక్రమంలో నేడు అనేక అనాథలకు ఆశ్రయాన్నిస్తున్న నాకు మరువలేని మరపురాని చీకటిలో నిండిన చేదు అనుభవంగల రోజు అది ఆస్పత్రిలో ఒక గదిలో పరుండి చికిత్స పరిక్షల ఫలితాలకే వేచియున్న సమయము చుట్టూ చల్లని వాతావరణముంది. మెల్లని అడుగుల చప్పుడు వినిలేచి కనిపెట్టసాగాను. రేడియాలజీటెస్ట్ చేసిన వ్యక్తి సన్నగా గొణుగుచూ అయ్యో ఎలా చెప్పాలి? ఏమని చెప్పాలి? భయంకర వ్యాధి ఈ మంచి వ్యక్తికి తప్ప లేదని ఎలా చెప్పగలము? తప్పక రొమ్ముభాగం కేన్సరుగా కన్పిస్తుంది. అతనిమాటలు అస్పష్టంగా నాకువినిపించాయి. నాచేతులతో శక్తి లేనట్లు వ్రేలాడుతున్నాయి. ఏదో ఆలంబన కావాలి. దేనినైన పట్టుకోవాలి సన్నని వెలుతురిచ్చే దీపకాంతిలో నా లోపలిభాగాలు చూపించు స్క్రీన్ ఉంది. అంతా నిశ్శబ్ధంగా ఉంది నాగుండె చప్పుడు మాత్రమే సన్నగా వినిపిస్తుంది. నెమ్మదిగా ప్రవేశించిన డాక్టరు వాఖ్యానం నా వ్యాధి కేన్సరుగా నిర్ధారణ చేయుట విన్పించగానే భయం పూర్తిగా ఆవరించి సన్నగా కంపించాను చలికి వణుకు ఆరంభమయింది. గట్టిగా అరవాలనిపించింది. చేతులు ఝాడిస్తూ బయటకు ఒక్కసారిగా పారిపోవాలనిపించింది. ఒక్కసారిగా నా మనస్సులోకి జీవగ్రంథంలో జీవంగల మాటలు ఎగిరి నా ఒడికి చేరాయి. చక్కని భావం కల్గింది. బాధలో వారందరికి ప్రియ బాంధవుడు యేబు గారి మాటలు అక్షరసత్యంగా గుండెల్లో దాచుకోగల పెన్నిది. ఒక్కసారిగా కాళ్ళు కదిలాయి పడకనుండి మెల్లగా లేచాను. చేతులను రుద్దుకున్నాను. తలుపు తెరచి హాలులోనికి చూచాను. ఆస్పత్రి సిబ్బంది నర్సులు చురుగ్గా తిరుగుట చూచాను. నా ఆఫీసులో అసిస్టెంటు నాకోసం కనిపెట్టుట చూచాను. హాల్లో "కే" ఎలా ఉన్నారు అని అడిగింది. హిజ్కియా వ్యాధిగ్రస్తుడై గోడపై అనుకోని ఏడ్చినట్లు, గోడపట్టుకొని గుండె అలిసేలాగా



ఏడ్చుట ఆరంభించాను. ప్రియమైన వారి సన్నిధిలో మొదటిసారిగా ఈ వ్యాధి నాకున్నది అని చెప్పుటకు బాధలో మెలిదిలిగిపోయాను. చూడమ్మా నాకు బ్రెస్ట్ కేన్సరు అని డాక్టరు తెల్పారు. నా ప్రోగ్రాం ప్రయాణ ప్రయాత్నాలన్నీ తక్షణం ఆపు అన్నాను. ఇద్దరము కారు ఎక్కాము దారిలో మా అమ్మ నాన్నగార్లతో మాట్లాడాను. నిజానికి వారిని చూడడానికి ఆరిజోనా వెళ్ళాలనే ప్రయత్నంలోనే ఉన్నాను. ప్రతి సంవత్సరమున కొకసారి రొమ్ముపరిక్ష అమెరికాలో చేయించుట పరిపాటి ఆవ్యాధి లక్షణాల ప్రభావం ఇంకా నాపైకి రాలేదు అకస్మాత్తుగా విన్నమాట నేను కేన్సరు రోగినా? కొన్ని గంటలలో ప్రయాణమగుటకు ముందుగా జరిగిన రొమ్ముపరిక్షలో ఫలితాన్ని నిజాన్ని జీర్ణించుకొనుట కష్టంగా తోచింది. నా భర్త ప్రముఖ పాస్టరు రిక్‌వారెన్ ఆయనతో 6వారాలకొకసారి మాత్రం కలుస్తాను. ఆయన 26 సం॥ల నుండి సేవలోని ఉన్నారు. నాభర్త పనిచేయు సంఘానికి నేను పని చేయుస్థలం నుండి వెళ్ళాలని నిర్ణయించుకున్నాను. మేమిద్దరము నూతనంగా ఆరంభించిన స్వచ్ఛంద సేవాకార్యక్రమము విదేశాలలో ఎయిడ్స్ బాధితులకు సహాయ పడుట. అప్పటికి నాకు 2003వ సం॥ నాటికి 49 సం॥రాల వయస్సు నేడు 55సం॥ల వయస్సులో సంపూర్ణ ఆరోగ్యంతో ఈ ప్రత్యేక సేవలో సమర్ధతతో సాగిపోవు కృప నా దేవుడిచ్చారు. నాబిడ్డలు పెరిగి పెద్దవారయ్యారు వివాహితులగా వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారు. నా భర్త సేవలో అనేక పాస్టర్లను ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధి నివారణకై అవగాహన కల్గించు సేవలో తర్ఫీదునిస్తున్నాము. విభిన్న పత్రికలాధారంగా 12 మిలియన్ల బాలలు అనాథలుగా ఆఫ్రికాలో ఎయిడ్స్ వ్యాధితో తల్లిదండ్రులు మరణించినవారున్నారు. నా ఖాళీ సమయాల్లో వారికై సేవ చేయాలని నా భర్త నాకు ప్రోత్సాహాన్నిచ్చారు. ఒక ఆఫీసు నెలకొల్పాను. మేమున్న నివాస స్థలము ఎత్తు పల్లాలుగల రోడ్డుగలది. నా వ్యాధి గూర్చి గ్రహించిన నాకు భూకంపం కల్గినట్లు రోడ్డుపై వాహనం గమ్యం తప్పి దొర్లి పోతుందా! అనే భావం కల్గింది. నా వ్యాధి గూర్చి తెలిపిన వెంటనే నా భర్త నన్ను చేరారు. కళ్ళ నిండా నీటితో, ఆర్థతతో, ఆప్యాయంగా తన బలమైన బాహువుల్లో నన్ను బంధించి మౌనంగా రోదించుట గమనించాను. దేవుడు ప్రేమించి ఇచ్చిన దైవభక్తిగల భర్త ఆప్యాయత తోడు నేనెన్నడూ అనుభవించని మమతానురాగాల్ని గొప్ప ఓదార్పునిచ్చిన ఆ వెచ్చనిమైన "నా ప్రియమైన "కే" అంతా మంచి జరుగుతుంది. దేవుడు మన వినికిడిలో నున్నారు. యోబు వాక్యన్ని జ్ఞాపకం చేసికో" నాభర్త మాట్లాడారు. సరిగ్గా అదేమాట ఆస్పత్రిలో పరిశుద్ధాత్మ దేవుడు నాకు జ్ఞాపకాలు చేసారు. అదే వాక్యం నా భర్త నోటిలో నుండి వినుట దేవుని చిత్తములో ఈ శ్రమ మంచి అనుభవం నేర్పుటకేనని మనస్సులో గ్రహించాను దుఃఖపడవద్దంటూ నా కన్నీరు తుడుస్తూ నన్ను ఓదార్చారు. కొన్ని నిమి

షాలు మౌనంగా నిలచాము. నా తల్లిదండ్రులకి వార్త ఎలా చెప్పాలి? అని ఆలోచించాను వృద్ధులు గనుక కృంగిపోగలరు. అద్భుత రీతిగా కేన్సరు స్టేజీ అంత ప్రమాదకరమైంది కాదనియు ప్రథమ స్టేజీలోనే ఉంది కనుక కీమోథెరఫీ ఆపరేషను కూడా ఆరంభించాలని డాక్టర్లు తెలిపారు. అంతేకాదు చిరకాలము నిలిచే ఆపరేషన్ మచ్చలు, రొమ్ములు కోల్పోవుట, తలలో వెంట్రుకలు పూర్తిగా ఊడిపోవుట, నోటిలో ఆహారం రుచించకపోవుట ఇవన్నీ కేన్సరు వ్యాధి(కీమోథెరాఫీ)లో ఎదుర్కొనే బాధలుగా తెలుసు గనుక మెల్లగా ధైర్యం తెచ్చుకొనుట ఆరంభించాను. వ్యాధిని ఎదుర్కొనుట ఆరంభించగా బలహీన స్థితిలో నా బట్టలన్నీ వదులైపోయాయి. నేను పనిచేస్తున్న ఆఫీసు పని ఆగిపోయింది. ఇప్పుడు నా అసిస్టెంటు పని డాక్టర దగ్గరకు వెళ్ళు తేదీలు కనుగొనుటలో పని కల్గి ఉంటుంది. దేవునిలో వాదించుటకు ఆరంభించాను “ప్రభువా నేను వెళ్ళుదారి చాలా బాధకరమైనది నాకు ఇష్టం లేనిది గత 5 సం॥రాల్లో నాజీవితం నాకు కావాలి. నేను ఎయిడ్స్ బాధితులకు సహాయము చేయుటకు సిద్ధంగా నున్నరోజుల్లో నాకీ శ్రమ భారంగా ఉంది. నాకు అట్టి సేవలో ఆనందముంది ఈ బాధ ఎందుకు? ఇప్పుడే నాకీ శ్రమ రావాలా? జీవిత మంతా ఆస్పత్రిపాలయ్యాను. ఆపరేషన్లు బాగుపడుట కీమోథెరఫీ ఒంట్లో నీర్సం, తినలేని దుస్థితి, వాంతులు అలసటలో అలసిపోయాను. దయచూపు అని ప్రార్థించాను. నా బిడ్డలు నాతో ఉండే వారు డాక్టర్ల పరీక్షసమయంలో రిక్ నాకు అండగా ఉండేవారు. అంతబాధలోనూ నాభర్త బిడ్డల ప్రేమ అప్యాయతకు ఈ బాధకు అర్థముందని ఈ ప్రేమ నిచ్చిన దేవుని మౌనంగా స్తుతించాను. తన తల పూర్తిగా గుండయిపోయి వెంట్రుకలు ఊడిపోయాయి. నా కిష్టమైన ఆహారాన్ని నాభర్త నాకు సిద్ధపర్చేవారు. తల డ్రెస్ చేయడానికి ఒక వ్యక్తి ఇంటికి వచ్చేది. అద్దంలో నాఖాళీ తల చూస్తే నాకు భయంకల్గేది నా భయంకరమైన తెల్లని గుండెను నాభర్తకు చూపించి యేడ్చాను. నాభర్త తన కౌగిలిలోనన్ను పెదవిపట్టుకొని నీవెలావున్నా నాకు నీవు ఎప్పుడూ అందమైన భార్యవే దిగులు పడవద్దు అన్నారు. నాకామాటలు ఎంతో ఊరట కల్గించాయి. భక్తి గల భర్త తను పెండ్లిరోజు చేసిన ప్రయాణాలను పాటించగలడు కలిమిలో లేమిలో వ్యాధిలో బాధలో నీకు మంచి భర్తగా ఉంటూ నిన్నువదలి వేరొక స్త్రీని చేరను. ఎంత గొప్ప నిబంధన వాగ్దానం నెరవేర్చు భర్తలు కొందరే ఉంటారు. రిక్ చాలా మంచి భర్త కనుక నా అంత అదృష్టవంతురాలు లేరని దేవునికి కృతజ్ఞతతెల్పాను. దేవుడు మా అందరి ప్రార్థనలు ఆలకించి నన్ను కీమోథెరఫీ ఆఖరు చికిత్సలో నన్ను స్వస్థ పరిచారు నా ఎయిడ్స్ సేవా రంగంలో నాస్నేహితురాలైన నాభాష విదేశాల్లో తర్జుమా చేసేవారు. వారి అండ నుండగ కంబోడియా వెళ్లాను ఒక మారుమూల ప్రాంతంలో ఎయిడ్స్



వ్యాధిలో అసహాయస్థితిలో నున్న ఒకస్త్రీని చూచాను. నేను బాత్‌రూమ్ అద్దంలో చూచిన భయంకర రూపంలో ఆమెకూడా ఉంది. ఆమెకు భర్తలేడు చాలా మురికి నేలపై ఒంటరిగా పడిఉంది. గతంలో నా వ్యాధి బాధ జ్ఞాపకమొచ్చాయి. ఆవంకరదారి ఆస్పత్రి బాధలో ప్రభువు మరొక వ్యక్తిని అనుభవంలో ఆదరించడానికే చూపించారని గ్రహించాను. స్థానిక ఎయిడ్స్ పరిచర్య వారికి మా సేవగూర్చి అనుమానాలు వచ్చాయి. బిల్ అనే వ్యక్తి మా గూర్చి వివరాలు అడిగాడు. బాల్ గారు నాకు కేన్సర్ వ్యాధి బాధ అనుభవం కల్గిందని ఒంటరిగా వికారమైన బలహీన శరీరంతో అసహాయస్థితిలో ఇతరుల ప్రేమ ప్రార్థన మంచి మాటలు నాకెంతో ఊరటనిచ్చాయి. మరణించడానికి సైతం ధైర్యాన్నిచ్చాయి అని వివరించాను. బిల్ మౌనంగా నాచేతిని స్పర్శిస్తూ అమ్మా నాకు కూడా మరణము గూర్చి ఆలోచన ఉంది. ఒంటరిగా మరణిస్తానన్న భయముంది. మనమంతా కలసి పనిచేద్దాం ఆ నిర్ణయంతర్వాత చిన్న గుంపులుఏర్పడి వారికి తగిన పరిచర్య చేయసాగారు వారిని ఆస్పత్రికి తీసుకొని వెళ్లడము డిన్నర్లకు ఆహ్వానించడం అమెరికా నుండి చాలా మంది సంఘస్తులు ఆఫ్రికా విచ్చేసారు. నాలింజరంగు బృందం ఎయిడ్స్ కోసం రోడ్డపై నడక ఏర్పాటయింది. 3300 మంది అప్పటికే ఎయిడ్స్ రోగులు



చనిపోయారు. నా కెందుకు కేన్సర్ వ్యాధి వచ్చిందీ సరిగ్గా అర్థమయింది. నన్ను పూర్తిగా దేవుని చిత్తం గ్రహించడానికేనని సరియైన గొప్ప విలువలు దేవుడే బోధించారు. మీరు ఒకరినొకరి ప్రేమించాలని క్రీస్తు శిష్యులకు ఆజ్ఞనిచ్చారు. నిజమే ఈ ఆజ్ఞనుపాటిస్తూ దైవ హృదయాలు తెరవాలి అందుబాటులో ఉండాలి. సహాయసహకారాలు అందించి బాధల్లో నున్న వారికందించాలి. నేను అది స్వయంగా నాబాధ గనుక నేను బాధల్లో నున్న వారికి చేయూత ఇవ్వాలి. దేవునికే స్తుతి యెహోవా ఆమెన్.

## 20. కేరోలీనా కలలు క్రీస్తు కరుణతో రాణించాయి

**- కెరోలిన్**

కేరోలినారియా గొప్ప విజేతగా అమెరికా న్యూయార్కులో ప్రతిభ సంపాదించింది. ఆమెకు సుపరిచితుడైన స్నేహితుడు ఆర్థర్ సీనియర్ మినిస్టరుగా మార్బల్ కొతజియేట్ చర్చిలో పనిచేస్తున్న ప్రార్థనా పరుని దృక్పథములో “నాకు తెలిసిన వ్యక్తులలో లోతైన భావాలుగల వనిత. హాస్య భావాలు గలది. తను భవిష్యత్తు గురించి చింత కల్గినవేళల్లో దైవసేవార్థము దానధర్మాలు చేయుట పరిపాటి సర్వదా దేవునికి కృతజ్ఞత కల్గియుండుట నేను ఆమె నుండి నేర్చు కున్నాను అని తెల్పారు. టివిలో మెజిషియన్ అనగా గారడీ

మాటలు చెప్పి నవ్వించుట ఈమె బాధ్యత అది అన్ని వేళల్లో సులభమేమి కాదు. అది ఆమెకు నవ్వు దేవుని బహుమతిగా గ్రహించింది. ఆమె అనుభవాలన్నీ పుస్తకరూపంలో సాక్షాన్ని తెల్పింది. నాపేరు కేరోలినారియా మాదికెనడా 1989 సంవత్సరంలో న్యూయార్కుచేరాను నాకొక కల ఉండేది అమెరికాలో పేరు పొంది నవ్వించిన వ్యక్తిగా నిలవాలని ఆశ అది క్లిష్టమైన స్థితియని నాకు తెలుసు. నా చేతిలో 300 డాలర్లతో న్యూయార్కు వచ్చి 220 డాలర్లలో చెవి రింగులుకొన్నాను. డబ్బు వాడుట తెలిసేదికాదు. ఏడుస్తూ వీధిల్లో తిరిగే దాన్ని స్నానాలగదిలో చేరి ఏడ్చుకొనేదాన్ని నాసోదరితో కలిసి అపార్టుమెంటులో ఉండేదాన్ని నా షో కొరకు ప్రేక్షకులను ఆమె ప్రోత్సహించి రప్పించేది. చిన్న ఉద్యోగం చేస్తూ ఉండగా నావలె ప్రయాసపడే యాక్టర్లను కలిసాను ఒకసారి కెనడా ప్రతినిధి కార్యాలయంవద్ద ఒక పాస్టరు కలిసారు. ఆయన నడిపింపులో నూయార్కులో ఆత్మీయంగా స్థిరపడ్డాను. న్యూయార్కులో గొప్ప వ్యక్తి నార్మన్ విన్‌సెంట్ పీల్‌గారి పుస్తకాంటే ప్రాణం ఆశావాదంతో జీవించడం నేర్పించు విలువైన ఆశాభావాల సంపదగా భావించేదాన్ని ఆపాస్టరు గారు చాలా గొప్ప విశ్వాసి. గత 17 సంవత్సరాలుగా వారి బోధలు ప్రార్ధన నన్ను దేవుని ప్రేమలో స్థిర పరిచాయి నేను హాస్యం ద్వారా మనుష్యులను అలరించుటకు వేదికపైకి వెళ్ళుకు ముందు ఎప్పుడూ ప్రార్థించు కొనేదాన్ని లోపల చాలా భయపడేదాన్ని కానీ చూచినవారు చాలా నవ్వు తెప్పించానని చెప్పేవారు మనలో ఒక తలాంతు ఉందని గ్రహిస్తే ఆనమ్మకాన్ని బాగా అభ్యాసంగా నిలుపుకోవాలి. ఆతలాంతును బట్టి దానిని పోగొట్టుకోకుండా జాగ్రత్త పడాలి. అట్లునిల బెట్టుకోలేని స్థితి బాధ్యతా రహిత్యంగాను. కృతజ్ఞతలేని వారంగా ఉండినట్లే నాకున్న నవ్వించే తలాంతను ఇతరులతో పంచు కొనినప్పుడు వారిని ఆనందపర్చగల్గితే అది నాకు రెట్టింపు ఆనందం కల్గిస్తుంది. దేవుడు మనలో మెల్లగా మాట్లాడే స్వరాన్ని వినగల్గుట నేర్చుకోవాలి. నేను స్టేజి మీద నవ్వించిన తర్వాత నావలె మాట్లాడాలని ప్రయత్నించి విఫలులగుట చాలామంది చెప్పేవారు. చాలా మందిలో భయం ఉంటుంది. కలలు కనాలి. అవి నెరవేరుటకు కృషి చేయుటకు చేయు ప్రయత్న సమయమెంత విలువైనదో గమ్యం చేరుట కూడా విలువైనదే అంతరాత్మ లోపలి నుండి వచ్చు స్వరము కేవలము దేవుడే మనలో మాట్లా డుచున్నారని గ్రహించాలి. తిరిగి మనము దేవునితో మాట్లాడేది ప్రార్ధన ప్రతి వ్యక్తికి దేవుడు ఏదో ఒక తలాంతును బహూకరించగలరని నా నమ్మకము. చాలసార్లు టాక్సీ డ్రైవర్లతో విమానంలో ప్రక్క ప్రయాణీకులలో బరువు ఎక్కువైన వారు తగ్గించుకొన ప్రయత్నించేవారిలో రోడ్డు మీద ఆపిమాట్లాడే అభిమానులతో నేను పేదవారికి చందాలిస్తున్న సంస్థవారిలో వీరందరితో 10 నిమిషాలు మాట్లాడినప్పటికీ



ప్రతి ఇద్దరిలో ఏదో ఒకటి పోలికలుండుట ప్రత్యేకతలుండుట గమనించవచ్చు. అసలు అపరిచితులలో మాట్లాడినప్పుడు కొన్ని పాఠాలు నేర్చుకోవచ్చు మనముకొన్ని పాఠాలు అందించవచ్చు. నా ఉద్దేశ్యములో మనము ఇతరులతో మాట్లాడుతూ ఉండాలి. జాగ్రత్తగా వింటూ ఉండాలి. కొందరి ద్వారా మనము ఏమీ గ్రహించాలో తెలుసుకోగలము. నీవేమైన యున్నావో మరొకరు చెప్పనవసరలేదని గ్రహించాలి. మా అమ్మగారు ఈ విషయం తరచుగా బోధించేది. నా బాల్యంలో 8వ ఏటనుండి హాస్యం చెప్పాలని ఆశించచేదాన్ని Bwrnette Johny Corson వంటి అనేక భక్తులవలె ప్రముఖంగా నిలవాలని ఆశించేదాన్ని. నా స్వకీయులంత ప్రోత్సహాన్నిచ్చేవారు. స్టేజిమీద నేనున్నప్పుడు అత్యానందభరితురాలినై సంపూ ర్ణంగా నాధ్యేయాన్ని నెరవేర్చనన్న తృప్తి నాకుండేది మొదట్లో ఈ పనికై వెనుకంజ వేసానుగాని అది నాపిలుపుగా గ్రహించాను. నేడు విశ్వాసమే ఊపిరిగా జీవిస్తున్నాను. ఈ భూమిపై జీవించే మనమంతా ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతో సృజింపబడ్డామని గ్రహిం చాలి. నేనీ సత్యాన్ని గ్రహించిన తర్వాత మంచి పేరు దేవుడే ఇచ్చారు. ఎప్పుడైనా నీ ఉత్సాహంకల్గితే నాకన్న అదృష్టహీనుల్ని పేదవారిని అవసరములో నున్న వారికి దేవుని ప్రేమతో దేవుని పట్ల కృతజ్ఞతతో సహాయపడేదాన్ని.



దేవుడు ఎక్కడ నన్ను పనిచేయుటకు ఆశిస్తే, పిలిస్తే అదే చోట నిలిచి సేవ చేయుటకిష్టపడాలి. ఎక్కడ నాటిన మొక్క అక్కడే పుష్పించి సంతోషాన్నివ్వాలి. ఒక రోజు చిన్న కాగితంపై మంచి మాటవ్రాసి ఉంది. "Blossom where you land" నీవు నిలిచిన చోటననే నీవు వికసించు గెత్సెమనె వద్ద క్రీస్తు చేసిన ప్రార్ధన ప్రతివ్యక్తికి ఆదర్శం కావాలి. "నీ చిత్తమే ప్రభూ ఈ ప్రార్ధన అమ్మ నేర్పింది. గొప్ప ప్రతిభతో పాటు క్రీస్తు పట్ల భక్తి కృతజ్ఞత దానగుణం నిలిచి ఉంటే అది వారిని ప్రముఖుల్ని చేస్తుంది. "నా జీవితాన్ని నీసేవకై సమర్పిస్తున్నాను. నా ప్రేమతో నిన్ను నవ్వించాలని ఆశ ఉంది. నన్నుదీవించు ఆమెన్.

## 21. క్రీస్తు కృపలో క్రొత్త జీవితం

**- స్యామ్, కెనడా**

"నాకృప నీకు చాలును" అది 1979వ సంవత్సరము, జనవరి. 19వ సంవత్సరాల సేమ్ జీవితం స్థంభించిన రోజు యవ్వనం వుర కలు వేస్తూ ఆశయాలెన్నో ఆకాశంలో విహరిస్తున్న వేళల్లో స్నేహితునిలో పర్వతాలపై స్కే చేస్తున్న సమయం ఆకాశంలో విన్యాసాలు చేయాలని ట్రిక్ చేద్దామని సర్దాగా ఆలోచించిన సేమ్ ఎతైన స్థలం నుండి

స్నేహితుని దాటుకుంటూ క్రిందకు జారి పడిపోయాడు. అతని ఎముకలు విరిగిన శబ్దం విన్పించింది. అతని శరీరం క్రింద వింత భారం కల్గింది. అని అమాంతంగా పడిన వేళ పొట్టభాగం ముందునేలను తాకింది. తల ప్రక్కగా ఒరిగింది. చేతులు కాళ్ళు స్వాధీనంలో లేవు. అకస్మాత్తుగా తనస్థితిని గ్రహించాడు. తన శరీరం తన వశంలో లేదు. ప్రతి విష యంలో గణనీయమైన అసాధారణ మార్పు ఎదుర్కోంటున్నాడన్న బాధకల్గింది. మాట్లా డగల్గుచున్న సేమ్ తన స్నేహితునితో తెల్పినమాట “నా మెడ విరిగింది” గతంలో గాలిలో విరిగే అనుభవాలు కొన్ని సంవత్సరాలుగా అలవాటే చిన్న చిన్న దెబ్బలు కూడా తనను బాధించలేదు ఈ రీతిగా “స్కై” చేయుట వల్ల కాలో, చెయ్యో విరిగిపోతుందేమోనన్న అనుమానం తరచుగా మనస్సులో మెదిలేది. అతని అనుభవాలు వివరించాడు. “నా బాల్యము కెనడాలో చిన్న తనం నుండి బయట ప్రపంచంలో సాహసాలు చేయాలనే తపనతో ఉండేవాడ్ని ప్రతి సంవత్సరము తల్లిదండ్రులు, తోబుట్టువులతో కలిసి అడవీ ప్రాంతాల్లో క్యాంపులకు తిరిగి సర్ధాగా చర్చి కార్యాక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. గడిపేవాడ్ని మాది భక్తి గల కుటుంబము. క్రీస్తు ప్రేమ కృపలపై ఆధారపడినవారము. పియోనా వాయించుటలో ఆసక్తి ఉండేది. నాకంటూ స్వంతవ్యాపారం నిర్వహించాలనే ఆశ ఉండేది. విశాల ప్రపంచంలో ఏదో అనుభవించాలనే ఆపేక్ష ఉండేది. చదువు చున్న కాలేజీ నుండి కొంత విరామము తీసికోని ఉద్యోగం చేస్తూ సొమ్ము సంపాదించి ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాలు దర్శించాలని నిర్ణయించుకున్నాను. జీవిత మెంతో ఆహ్లాదకరంగా ఉండేది. అదే ఆరంభజీవితంగా ఉత్సాహభరితంగా సాగిపోయాను. సమీప పర్వతాల శ్రేణులలో స్కై చేయుట మంచుపై జారు ప్రక్రియ 19 జనవరిలో పడిన స్థలంలో కదలలేని స్థితిలో ఊపిరి అందని ఘడియలలో ఎందుకో నేను భయంగా భావించలేదు నాశరీరం నుండి వేరైపోయానని గ్రహించాను. నాస్నేహితుడు ఖంగారుగా నన్ను చేరాడు అప్పుడు నేను నమ్మిన నాక్రీస్తుతో సంభాషిస్తున్నాను. “ప్రభువా నాకు సహాయం చెయ్యండి. ఈ శ్రమనుండి విడిపించండి ఏం జరిగిందో నాకు అర్థం కావడంలేదు. మీరే బాధ్యత వహించి కనికరించండి. ఆమెన్. ఒక చెక్కపైనా శరీరం నుండి మంచుపై జారునట్లు నన్ను ఈడ్చుకొని క్షేమకరమైన స్థలము నుండి ఆస్పత్రికి తరలించాడు. నా జీవితంలో నేను రెండు కాళ్ళతో నడిచే భాగ్యం ఉండదని డాక్టరుల సూటిగా తెల్పారు. నాకైతే ఆచేదు నిజం జీర్ణించుకొనుటకు మనస్సురాలేదు గానీ నేను సరియైపోతాను. నా స్థితి మారుతుంది. దేవుడు నాకు స్వస్థతయిస్తారు అనే ఆశా వాదంతో ఉన్నాను. ప్రమాదం జరిగిన కొన్ని రోజుల్లో నా చేతి మడిమ కాస్త కదిలించగల్గాను. హమ్మయ్య నేను తిరిగి మామూలు జీవితాన్ని గడుపగలను తిరిగి



పర్వతాలపై పయనించగలను అని నమ్మాను. నాచేతుల్ని కదిలించగల్గాను కానీ కాళ్ళు మాత్రం నడవని స్థితిలో నుండగా పునరావాస సహకారంతో కొన్ని సంవత్సరాలుగా అసహాయస్థితిలో మగ్గిపోయాను. నన్ను చూడడానికి వచ్చిన స్నేహితులు నా పరిస్థితి చూచి నిశ్చేష్టులయ్యేవారు. చిన్న తరగతి నుండి నాతో స్నేహంగా ఉన్న ఒక అమ్మాయి నాతో జీవించి సహాయపడాలి అని ముందుకు వచ్చింది. నేను కోరిన ప్రాంతాలన్నీ ఆమె దర్శించింది. నేను నాతల్లిదండ్రులతో మిగిలిపోయాను నేను దాచుకున్న సొమ్ములో ఒక మంచి వ్యానుకొన్నాను. దానిలో జారెడు కుర్చీతో పాటు కదలలేని నాకు అనుకూలంగా అమర్చిన యంత్రాలు గల వ్యానువల్ల నేను నాకిష్టమైన స్థలాలకు నా చేతులను ప్రయోగించి సమర్ధతతో నిలిచాను. నేను బాల్యంలో హెబ్రీ గ్రీకులో బైబీలు చదువుట కిష్టపడేవాడిని. నా మనస్సు చురుగ్గ ఉంచుకోవడం కోసం ఆ బైబీలును పరించుటలో ఆనందం శాంతి పొందాను. నాప్రస్తుత పరిస్థితికి దేవుని నిందించలేను దేవుడు నిజంగా నాకు సహాయం చేసి ఆరోగ్యంగా నడిచేస్థితి ఇస్తాడని నమ్మలేక పోయాను. నాకు చదువులేదు, ఉద్యోగం లేదు. 7 సంవత్సరాలుగా ఒంటరి జీవితంలో అంగవైకల్యం బాధతో నుండగా డాక్టర్లు థెరఫీ వ్యక్తులు ఎవరూ నా స్థితిని, గతిని మార్చలేక పోయారు. నాజీవితం ఇంతేనా! ఒక రోజు సాయంత్రం ఏకాంతంగా ఆలోచిస్తూ ఈ గది గోడలవలె ఒంటరిగా స్థిరంగా ఉండి పోవుటేనా? 3 సంవత్సరాలు గడిచేకొలది ఈ ఖాళీ జీవితం సాగుట ఎలా? ఒక క్షణం పిస్టల్ చేతులో ఉంచుకోని ఆ చల్లని ఇనుప వస్తువుతో కాల్చుకుంటే రక్తపు మరకులు గోడపై అలుము కోగా నిర్జీవంగా పడిన నన్ను నేను మనస్సులో చూచుకున్నాను. ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాను. మెదడు సరిగ్గా పనిచేస్తుంది. మాట్లాడగలను, తినగలను. అన్నింటికన్నా మిన్నగా నవ్వగలను. నాలో జీవముంది జీవించగల అవకాశాలు దేవుడిచ్చాడు. దేవుని కృపవల్ల నాలో ప్రాణముంది. సరిగ్గా ప్రమాదము జరిగినప్పుడు నామెడవిరుగుట స్పష్టంగా గ్రహించాను. ఒక్కసారిగా జీవముగల స్థితినుండి నిర్జీవ స్థితికి చేరిన తరుణం ఆ గతి దాటేందుకు వీలులేని నిర్ణయం నేను జీవించి సాధించవలసినదెంతో ఉందని గ్రహిం చాను. ఈ జీవమేపాటిది? ఈ జీవిత ఆధారమేమి? ఈ జీవిత గమ్యమేదీ ఆలోచిం చాను. ఒక్కసారి చుట్టూ ప్రాంతాన్ని తిలకించాను. విశాలభవనాలు, జనాలు, హడావిడిగా వారి జీవన స్రవంతిలో బిజీ జీవితగమనంలో మౌనంగా కుర్చీలో నుండి జారెడు వేలాది తలంపులో మిగిలాను ఒక్కసారి నామనస్సులో పేరుకున్న నిరాశ ఆత్మన్యూనత ఆసహాయభావాలను అణిచిపెట్టేసాను. ఇక నేను పాతసేమ్‌ను కాను నాలో ప్రాణము ఇంకా మిగిలిఉంది. దేవుని పాదాలు పట్టాను పగిలియున్న పాత్రననీ పారవేయకుము పొంగిపొరలు పాత్రగా

నన్ను నింపుము సువార్తలోని పాత్రగా సరిచేసివాడుము. పరమకుమ్మరి జిగటమనైన నావంక చల్లగా చూడు. నాలో నీఉండు కొత్త సేమ్‌గా నాలో లేచి నిలబడు. మృదువైన గొర్రెగాకాదు వడిగా పరిగెత్తు యుద్ధగుర్రమువలె మార్చు క్రొత్త అనుభవాలకై వేచియున్నాను. నీ కృపతో నన్ను చేయిపట్టుతో నీవు శిల్పివి. నేను శిలను నన్ను చెక్కుకో ప్రభూ నాలో కొత్త ఉత్సాహం ఉప్పొంగుతుంది. ఆ తర్వాత ఉదయాన్నే ఒకలిస్టు తయారు చేసాను. నాలో పాతసేమ్‌లో నున్న సంగీతాభిలాష బయట ప్రపంచంలో ఎగిరే పక్షిలా జీవించే ఆశ మిగిలేఉంది. కళ్ళు మూసికొని ప్రార్థించి కళ్ళు తెరిచిన వెంటనె నేను నిజంగా క్రొత్త చైతన్య జీవితాన్ని ఆరంభించగలనా? అని తలం చాను మరొక మలుపు నా జీవితంలో ప్రవేశించింది. ఒకే ఒక్క ఆత్మీయతతో ఎండిన పిలుపు ఆప్యాయత నిండిన చల్లని స్పర్శ "అంకుల్ సేమ్"! అని పిలిచింది. మా అక్కయ్య గారి పాప మూడు సంవత్సరాలు ముద్దు బిడ్డ సమీపించింది. తాజా గులాబి రంగు గౌనులో చిన్న దేవదూతవలె నన్ను సమీపించింది. చాచిన చేతులతో నన్ను చుట్టుకొని ముద్దు పెట్టింది. వెనువెంటనె వారి తల్లిదండ్రులు ప్రవేశించారు. ఆనంద ప్రవాహం నన్ను ముంచేసింది. అది ఒక అందమైన అనుభూతి అనుభవం ఆ అపురూప స్వర్గానుభూతితో నేను నా జీవితంలో ఏదైన సాధిస్తాను. అనే నిశ్చయత కల్గింది. దేవుడిచ్చిన నాది అపురూప జీవితమే! అది గ్రహించాలి. ఈ గొప్ప ప్రాణమున్న జీవిని ఏ శక్తి ఆటంక పర్చలేదని నమ్మాను. గతంలో ఆపర్వతచరియల్లో జారిన తరుణంలో దేవుడు నన్ను చూస్తునే ఉన్నాడు. నేను ఆపసిపాపను ఆలింగము చేసుకోగల్గినప్పుడు ఆమె ద్వారా ఎన్నో ఆప్యాయతలు ఈ జీవితంలో పొందుతాము. దేవుని సెలవు లేనిదే ఆప్రేమ ఉద్భవించదని తలంచాను. ఇక పనుల్లో చురుకుదనం కనపర్చాను కాలేజీలో ప్రవేశించి డిగ్రీ పూర్తిచేసాను. మళ్ళీ అల్ట్రాలైట్ విమానంలో ఆకాశంలో ఎగరాలని పించింది. లైబ్రరీకి వెళ్ళి పుస్తకాలు తిరగవేసాను. స్వచ్ఛంద సేవ చేసే అంగవైకల్యముగలవారి సంస్థలగూర్చి వివరాలు సేకరించాను. ఫోనుద్వారా సంప్రదించాను. 20 మంది పైగా నావలె కాళ్ళు లేనివారికి ప్రత్యే సదుపాయాలతో ఉచితంగా ప్రయాణించి అవకాశాలు కల్గించి తర్ఫీదునిచ్చు తరుణాలిప్పించాను. అనేక అధికారులలో సంప్రదించి అంగవైకల్యం గలవారికి కావలసిన సదుపాయాలకై సలహా సంఘం ఏర్పరచాను. చివరకు నేనే ఒక సలహాసంఘాన్ని ఏర్పరచగల స్థాయికి ఎదిగాను. 1993లో ఈ స్వచ్ఛంద కార్య క్రమాల్లో గుర్తింపు పొందగా రాజకీయాల్లో ప్రవేశంకల్గింది. చివరకు 2005లో మేయ రుగా నిలిచాను. హల్లెలూయ దేవుని కృపలో సర్వముసాధ్యమే ఒక రోజు నాకిష్టమైన బోటులో ప్రయాణం చేస్తుండగా దేవుని అద్భుత సృష్టి హిమములో కప్పడడిన పర్వత



అందాలు నేను సజీవంగా దేవుని కీర్తించగల కృపనుబట్టి ఆశ్చర్యంతో స్తుతి గీతాలు పాడాను. దేవునికే మహిమ. ఆమెన్.

## 22. "నిన్ను విడువను ఎడబాయను శాశ్వత ప్రేమతో ప్రేమించు దేవుడను" ఈ వాగ్దా నంతో నన్ను నడిపించుక్రీస్తు నా ప్రభువు.

**- ఆర్జాలు గోపీనాథ్ అమెరికా**

(కీర్తనలు : 119:67) "శ్రమకలుగకమునుపు నీత్రోవవిడిచితిని ఇప్పుడు నీవాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను. నేను హిందూ సాంప్రదాయములో నున్న కుటుంబీకురాలిని నాపేరు అర్జాలు పోతర్లంక. ఆంధ్రప్రదేశ్‌లో బందరుప్రాంతంలో బాల్యాన్ని గడిపాను పూజలతో ఆచారాలతోనె నా బాల్యం గడిచింది. క్రీస్తు బోధలను గూర్చి



విశ్వాసులను గూర్చి వివరంగా తెలియదు. వారు పాటలు పాడువారు బైబిలు చదువు తారు వారి ఇష్టదేవుని విగ్రహాలు లేకుండా ప్రార్థిస్తారు. చర్చికివెళ్తారు అనే వివరాలు బాగాతెలుసు నా చిన్నప్పుడు 10వ ఏటలో నాతండ్రి అనారోగ్య కారణాన ఆస్పత్రిలో చేర్పించాము. అమ్మ ఇంటిపనులు చూచుకొని తిరిగ్గావస్తాను మీరు ముందు ఆస్పత్రిలో నున్న నాన్నగార్కి మజ్జిగ అందించండి అని ఆజ్ఞాపించింది. నేను మా ఇద్దరి తమ్ముళ్ళతో కలిసి ఆస్పత్రికి నడిచి వెళ్తున్నాము. చక్కని ప్రశాంతవాతావరణంలో పచ్చని గడ్డి ప్రాంతంలో చాలా సుందరంగా నిర్మించ బడిన చర్చిని చూచాము. చాలా అందంగా కన్పిస్తుంది లోపల ఎలా ఉంటుందో అని ఆలోచిస్తూ నాన్నకు మజ్జిక ఇచ్చేసి ఇల్లు చేరుకున్నాము. ఇంటికి వచ్చిన తర్వాత ఆచర్చిగూర్చి వివరిస్తూ అమ్మా ఆచర్చికి వెళ్ళి చూద్దామా? అని అడుగగా ఆతర్వాత అందరము ఆమె అనుమతితో చర్చిలోకి ప్రవేశించాము. వేదిక గంభీరంగా నిలిచి ముందగా పెద్దసిలువ మధ్యలో చాలా నిటారుగానిలిచి వింత శోభనిచ్చింది. తదేకంగా ఆసిలువను చూస్తూ ఎంతో ప్రశాంతతాభావం కల్గినందున ఆనందంగా ఆసిలువను చూస్తూ ఎంతో ఆనందంగా ఇల్లు చేరాము. ఒకసారి స్కూలుకు వచ్చిన గిడియన్ బృందము వారు నూతన నిబంధన అనే చిన్న పుస్తకము అదే బైబిలును ప్రతి విద్యార్థికి ఉచితముగా పంచిపెట్టారు. అది ఎలా ఉపయోగించాలో దాని స్పష్టంగా తెలిపారు చాలా ఆశక్తిగా శ్రద్దగా చదువుట ఆరంభించాను. మత్తయి సువార్త 5వ అధ్యాయంలో కొండమీద ప్రసంగవాక్కులు

నాకెంతో నచ్చాయి. హృదయం ఉంటే దేవుని చూస్తాము అని నమ్మాను. మత్తయి 6వ అధ్యాయములో శిష్యులు క్రీస్తును ప్రార్థన గూర్చి అడిగినప్పుడు పరలోక మందున్న మా తండ్రి నీనామము పరిశుద్ధ పరచబడునుగాక ఈరీతిగా ప్రార్థన వివరాలను నేనే స్వయంగా గ్రహించాను. గిడియన్ బృందము వారు బైబిలునిచ్చి ప్రార్థన చేయుట అర్థము లీలగా ప్రార్థన ఎలా చేయాలో అర్థము చేసుకొని ప్రార్థన చేయుట తెలియకపోయిన వచ్చీరాని మాటలతో ప్రార్థించుటకు అలవాటుచేసుకున్నాను. ఆ చర్చిలో సిలువ ఎదుట ప్రార్థన చేయుటకు ఏదో క్రొత్త లోకంలో ఏదో నూతనానందంతో శాంతిలో నామనస్సు నిండిపోయేది. (మత్తయి : 7:7) మీరు అడగుడి ఇవ్వబడుతుంది. అనే మాటను బట్టి ప్రార్థనలో మనకేమికావాలో అడగాలిగనుక ప్రార్థన అవసరము అని గ్రహించాను. విగ్రహారాధన చేయడం చిన్నప్పటి నుండి అంతగా ఇష్టత లేదుకనుక ఈ దేవుని నమ్ముట చాలా తేలికగా జరిగింది అంతలో నా వివాహము 1985లో జరిగింది. నన్ను దేవుడు. చాలా గొప్పగా దీవించి నన్ను అతిప్రేమలో ఆప్యాయతలో కనిపెట్టి చూచుకొనే గోపీనాథ్‌గారు భర్తగా లభించుట దేవుని బహుమానమే ఆ చర్చిలో నాప్రార్థనలు దేవుడు మన్నించారు. సిలువ ఈ నా కోరికలు ఆశయాలు మన్నించేవారు. నా భర్త తల్లిదండ్రులు కూడా పూజలు చేయమని నన్నెన్నడూ తొందరపెట్టలేదు వారినుండి నాకు ఏస్త్రీకూడా పొందలేని అనురాగం అప్యాయతలు పొందుచున్నాను. మేము 1987లో అమెరికా నూజిర్సీఉడ్‌బ్రిడ్జ్‌లో నివాసం ఏర్పడగా ఇద్దరి మగపిల్లలతో సుఖజీవనం జీవిస్తున్నాము.నేను 10వ ఏటనుండి క్రీస్తునే వెంబడిస్తూ గతంలో నేను చూచిన చర్చికి వెళ్ళేదాన్ని ఆతర్వాత అమెరికాలో చర్చికి వెళ్ళి క్రీస్తునే ఆరాధించుటకిష్టపడుచుండగా నా భర్త కూడా నాతోపాటు చర్చికివచ్చి సహక రించేవారు. 1999 వరకు నాలోనేను దేవునిపై చాలా భక్తిని చూపిస్తూ వాక్య ధ్యానంలో గడిపేదాన్ని (కీర్తనలు:119:50,56) నీవాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదేనాకు నెమ్మది కలిగించుచున్నది. నీ ఉపదేశము ననుసరించి నడుచు కొనుచున్నది. ఇదేనాకు వరముగా దయిచేయబడి యున్నది. నాకు ఏసంఘంలోగానీ, సంఘస్తులలో గానీ పరిచయాలేమీ లేవుగానీ నాలో నేను దేవుని నమ్ముట వదిలిపెట్టలేదు. మా అమ్మగారు ఇండియాలో ఈ క్రీస్తును నమ్మి బాప్తీస్మంకై కనిపెట్టుచున్నారు. రక్షణాను భవముగల గొప్ప విశ్వాసిగా తన జీవితంలో ఆనందంగా కొనసాగుచు నన్ను ప్రేమతో హెచ్చరిస్తూ ఉంటుంది. మమ్ములను క్రీస్తుబిడ్డలుగా ఎన్నుకున్న ఆదేవుని ఎప్పుడూ స్తుతిస్తూ ప్రార్థిస్తూ వాక్యం నేర్చుకుంటూ ఆనందంగా సాగిపోతున్న రోజుల్లో అమెరికాలో నా భర్త ఉద్యోగంలో చాలా శోధనలు ఎదుర్కున్నారు. అమ్మతో పాటు తమ్ముడు కూడా క్రీస్తునే



నమ్ముకున్నారు. 2000వ సంవత్సరములో పూర్తిగా ఉద్యోగము పోయింది. స్టాక్ మార్కెట్‌లో పూర్తినష్టాలు సంభవించాయి. ఎన్నో ఇబ్బందుల పాలయ్యాము. ఉపవాస ముండి కన్నీటితో ప్రార్థన చేసికొనేదాన్ని. 2002వరకు కన్నీటిలోయలో కష్టాల చీకటిలో జిగటగల ఊబిలో కూరుకుపోయామనే దుఃఖము యోబువలె సంభవించిన శోధనలో యోబు జయించాడు. నాకాశక్తి లేకపోయింది. దేవునిపై అలిగినట్లుగా ప్రభూ పసితనం నుండి నిన్నే నమ్మాను మంచి జీవితమిచ్చావు. ఇప్పుడున్నీ భయంకరమైన కష్టానష్టాలు వచ్చాయి అన్నాను. దేవునికి ప్రార్థన చేయాలనిపించలేదు. పూర్తిగా దేవునికి దూరంగా జీవించాను 2003లో తిరిగి ఇండియా వెళ్ళాను. అక్కడ మాకు తెలిసిన కుటుంబ స్నేహితులు నాకు అన్యదేవతలు పుస్తకాలు ఇచ్చారు. అప్పటిలో మా తమ్ముడికి అనారోగ్యం కల్గింది. ఏదో చదవాలని ఆరంభించగా తాత్కాలికంగా శాంతికల్గిన ఆపుస్తకమును చదివి సాయిబాబా పూజలు ఆరంభించాను. క్రొత్తపూజా విధానం నాకు మార్పు తెస్తుందని ఆశించాను ఈరీతిగా 6 సంవత్సరాలు హిందూ దేవతలను పూజించాను. (కీర్తనలు : 106:65,36) వారు అన్యజనులతో సహవాసముచేసి వారి క్రియలు నేర్చు కొనిరి. వారి విగ్రహములకు పూజచేసిరి. అవి వారికి ఉరి ఆమెన్. (106:19) హోరేబులో వారు దూడను చేయించుకొనిరి పోతపోసిన విగ్రహమునకు నమస్కారము చేసిరి నా జీవితంలో ఈ అనుభవం పూర్తిగా వీరిని పోలివుంది. ఇశ్రాయేలీయు అంటే దేవుని వెంబడించి ఎన్నో మేళ్ళు పొందిననూ బలహీనులై విగ్రహం చేసుకొని పూజించి దేవుని ఉగ్రతపాలయ్యారు. అయినను ఆయన సేవకులద్వారా వారిని విమోచించి సరిచేసి తనవైపు చేర్చుకున్నారు. ఆ తర్వాత అమెరికాలోనే 2008వ సంవత్సరంలో నా భర్తతో ప్రయాణిస్తూ న్యూడోవరు మెథడిస్టు చర్చిలో ఏదోవేడుక జరుగుచుండగా గమనించి ఇది ఎట్టి ఆరాధనయో అర్థము కాలేదు. తిరిగి మరలా అదేదారిలో వస్తుండగా దేవుని వాక్యం వివరిస్తునట్లు గమనించాను. ఆభాష తెలుగో ఇంగ్లీషులో ఉందో తెలియలేదు. నేను తిరిగి వెళ్ళాలంటే నాకాలు బిగిసిపోయి వెళ్ళలేని స్థితి ఏర్పడింది. ఏదో శక్తి తిరిగి నన్ను బలవంతంగా ఆవాక్యం వినుటకు సంసిద్ధపరిచినట్లు గ్రహించాను. లోనికి వెళ్ళి చూడాలని వాక్యం వినాలని ఏదో తపన ఆరంభమయింది. నా భర్తతో సంప్రదించి ఒక్కసారి వెళ్ళి వినాలని ఉందండి. అని అడుగగానే సరేనన్నారు. చర్చి తలుపులు తీసి లోనికి ప్రవేశించాము పాస్టరుగారు ప్రేమతో ఆహ్వానించి కూర్చోమన్నారు. దేవుని వాక్యము బహు శక్తిగలది. (కీర్తన : 119:2,5) ఆయన శాసనములను గైకొనుచు పూర్ణహృదయముతో ఆయనను వెదకు వారు ధన్యులు అహా, నీకట్టడాలను గైకొనునట్లు నా ప్రవర్తన స్థిరపడి యుండిన ఎంతమేలు! వాక్య ఉపదేశములు మంచి పాటల

ద్వారా నాప్రవర్తల స్థిరపర్చుకొనుట మేలని గ్రహించాను. ఎన్నో పాటలు గొంతెత్తి పాడుకొనేవారము ప్రార్థన వినిడి పావనుడా ప్రార్థన మాకు నేర్పుమయా, యెహోవాను గానము చేసెదనూ ఏకముగా మనకు రక్షకుడాయెనే ఆయన మహిమ పాడెదము ఆయనను వర్ణించెదము. ఆయనే దేవుడు మనకు నిజమే ఆయనే దేవుడు అంటూ అతి వినయంలో తిరిగి ఆయన పాదాలుచేరి పశ్చాత్తాపంలో క్రీస్తు రక్తము అమూల్యమైన రక్తము పాపిని క్రీస్తుతో సంధి చేయురక్తము సమాధాన శాంతి నిచ్చురక్తము కనుక క్రీస్తు అందించిన రక్షణానుభవాన్ని పొందుకొని నిజవిశ్వాసిగా ఆయన ప్రేమలో సాగిపోతున్నాను. ఇక ఎన్నటికీ వెనుతిరుగనని నిర్ణయించుకున్నాను. (జకర్యా : 4:6) శక్తిచే కాదు, బలముచే కాదు నా ఆత్మతో జరుగుతుందనే వాక్యం నన్ను బలపరుస్తుంది. అది అంతమైన సర్వశక్తుని ఆశ్రయించగా మరలా మాకు నూతన ఆశలు చిగురించాయి క్రొత్త నిరీక్షణ కొత్త ఆనందము మా కుటుంబంలో వెల్లివిరిసాయి. రావే సంఘంలో పరిచయస్తులైన మైఖిల్‌గారు, భార్య రూపామైఖిల్‌గారు మావలె హిందూ సాంప్రదాయాల నుండి క్రీస్తును అంగీకరించిన వారైనందున వారి అనుభవాలు, సాక్షము మాకు స్ఫూర్తినిచ్చాయి. వారు పరిచయం చేసిన తర్వాత సెల్‌ఫోను ద్వారా ప్రార్థనలలో ప్రతిరాత్రి సోమవారం నుండి శుక్రవారం వరకు రాత్రి 9.00గం॥ నుండి 10.30ని॥ల వరకు కొంత సమయము గొప్పదైవజనుల బోధలు నన్ను ఆత్మీయంగా చాలా గణనీయమైన ఆత్మీయ శక్తితో నింపుచున్నాయి. మనము గొర్రెలవలె కాదు యుద్ధగుఱ్ఱములవలె ధైర్యంతో సాక్షులుగా నిలవాలి. మన యుద్ధోపకరణాలు వాక్యము ప్రార్థన కన్నీరు పరిశుద్ధాత్మ అని నేర్చుకున్నాను. మనలో ఉన్నవాడు లోకంలో ఉన్న వానికంటే గొప్పవాడని గ్రహించాను. ఆయన చిత్తాన్ని గ్రహించాలి. ఆయన స్వరాన్ని వినాలి ఇరుకుల్లో విశాలత కావాలి. (కీర్తన : 1:1) దివారాత్రం ఆయన వాక్యాన్ని ధ్యానిస్తూ ఆకువాడక ఫలించే చెట్టు వలె ఎంతో మందికి నీడనివ్వాలి ప్రతినెల ఆత్మఫలాలనే పండ్లు ఫలాలనివ్వాలి. నీవు ఆయనను నమ్ముకొనుము నమ్మిక విశ్వాసానికి ఊపిరి వంటివి ఎంత తరుచుగా ప్రార్థన చేస్తే అంతబాగా మనికి ప్రార్థించడం వస్తుంది. అలవాటుగా ప్రార్థన చేయుటలో ప్రయోజనకరము శక్తివంతమైన ప్రార్థన నేర్చుకోలేడు ప్రార్థన ద్వారా దేవుని శక్తి అందుబాటులో ఉంటుంది. అబ్రహాము విజ్ఞాపన చేసి లోతును రక్షించుకోగల్గాడు. పెనూయేలు దగ్గర రాత్రంతా యాకోబు దేవునితో పోరాడాడు. ఇశ్రాయేలుగా మారాడు క్రీస్తు పెందలకాడ లేచి ఒంటరిగా ప్రార్థించేవాడు. ప్రార్థన కోసం ప్రార్థించాలి మన ప్రార్థనలు కొనసాగుట కోసం ప్రార్థించాలి. న్యూజెర్సీ రావేసంఘ సభ్యులు ప్రభువు కృపలో Jbcts ఆధ్వర్యంలో గొప్పవిశ్వాసులు వాక్య బోధలు రోజూ వినుట నేను కూడా ప్రార్థించే



సదవకాశాన్ని ఉపయోగించుకొనుచు. సహోవిశ్వాసులు 30లేదా35 మందిలో రోజూ దేవుని సహవాసాలలో పాల్గొని క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. గతంలో నిర్లక్షం చేసినను ఆయన స్వరం నన్ను తిరిగి విశ్వాసిగా నిలబెట్టినందుకు నేను దేవుని స్తుతిస్తూ ఘనపరుస్తూ ఈ చిన్ని సాక్షాన్ని మీతో పంచుకోగల్గుచున్నాను. నా కోసం నాభర్త బిడ్డల దక్షణ కొరకు ప్రార్థించమనవి. ప్రియ చదువరీ నేను నానిండు మనస్సులో మీకు తెలియజేయు సత్యమేమనగా దేవుడిగా మనము వదిలి నిర్లక్షం చేసినా నిన్ను విడువను ఎడబాయనని ప్రేమించే గొప్పదేవుడు సజీవుడు యేసు క్రీస్తుని నేను దృఢంగా నమ్ముకున్నాను. ఎన్ని శోధనలు శ్రమలు ఎదురైనా సైతాను శక్తిని ప్రార్థనతో జయించాలి. మనలో నున్న క్రీస్తు లోకంలో ఉన్న వానికంటే శక్తివంతుడు సైతాను చేతికిచిక్క రాదు. అవివేకంతో దేవునికెన్నడూ దూరం కారాదు. ప్రభూ నీ పాదాలేశరణం నా సర్వస్వం నీవే ఈ చిన్ని సాక్షం దేవుడు దీవించాలని ప్రార్థిస్తూ (2కొరింథి : 2:14) “ఆయనయందు మనలనందరినీ ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము ప్రభువుకే సదా స్తుతిస్తోత్రము కల్గుగాక ఆమెన్.



## 23. అన్యదేవతల పూజలన్నీ వ్యర్థమని నేర్పిన సజీవరక్షకుడు క్రీస్తు

**- వరలక్ష్మి, విశాఖ**

(కీర్తనలు: 106:35,36) “అన్య జనులతో సహవాసం చేసివారి క్రియలు నేర్చుకొనిరి. వారి విగ్రహములకు పూజచేసి అవి వారికి ఉరి ఆమెన్” దేవుని నామమునకు వేలాది వందనములు స్తుతిస్తోత్రములు నాపేరు వరలక్ష్మి మా తల్లిదండ్రులు విగ్రహారాదికులే నా బాల్యమంతా కఠినపూజలు, వ్రతాలు చేసేదాన్ని నాకుచాలా ఇష్టత ఉండేది. నాకు అన్నయ్య చెల్లి, తమ్ముడు ఉన్నారు. చాల దేవతలున్నారు. కనుక ఒక్కొక్క రోజుఒక్కొక్క ప్రత్యేక ఇష్టదేవతలకు పూజకై ప్రతి గుడిని దూరమైన భారమైనా దర్శిస్తూ చుట్టూ ప్రద క్షణలు చేస్తూ నోములు, ఉపవాసాలు, కార్తీకమాసాలు దీపారాధనలు, రోజుకొక బ్రాహ్మ ణునికి చొప్పున దానం నెలంతా చేస్తూ గడిపేదాన్ని. ఈ దినచర్య వల్ల ఆ శ్లోకాలు మంత్రాలు నోటికి కంఠతా వచ్చే రీతిగా వల్లించేదాన్ని చదువుకునే విద్యార్థి దశలోనె ఒక ప్రక్కచదువుచూ, మరొకప్రక్క పురాణాలు హరికథలు అంటూ దేవాలయాల చుట్టూ ప్రదర్శనలతో కాలక్షేపం చేసేదాన్ని. వివాహ సమయం వచ్చినప్పుడు నాకొక కోర్కె ఉండేది. నా దేవతల పూజ ఇష్టపడి నాకంటే నిష్టతో చేసే భర్త నాకు లభించాలనే ఆశించాను. ధనము, ఉద్యోగం మంచి దేవతల పూజకై ప్రాధాన్యతనిచ్చాను. కానీ నాపట్ల

నన్ను సృజించిన సర్వశక్తివంతుడైన దేవుని ప్రణాళిక ప్రత్యేకంగా ఉంది. (యెషయా : 55:8,9) "నాతలంపులు మీతలంపుల వంటివి కావు. నాత్రోవలు మీ త్రోవల వంటివికావు. ఆకాశములు భూమికి పైగా ఎంత ఎత్తుగా నున్నవో మీ మార్గముల కంటే నామార్గములు అంత ఎత్తుగానున్నవి. అందువలననే హిందూమతము నుండి రోమనుకాథలిక్కు క్రైస్తవుడైన వ్యక్తి మాకు దూరపు బంధువగుట వలన అతనితో నా వివాహము జరిగింది. నాకు ఇద్దరు ఆడపిల్లలు కల్గారు. నా వివాహము తర్వాత మూడు సంవత్సరముల వరకు ఎటువంటి అన్యవిగ్రహాల పూజలేమీ చేయలేదు. కనీసం భర్తతో ఆయన నమ్మిన క్రీస్తు సంఘమునకు కూడా వెళ్లలేదు. చాలా నిర్లక్షంగా, శూన్యంగా నా హృదయంలో ఏ దేవునికీ స్థానమివ్వక చాలా దేవుని పట్ల నిర్లక్ష భావాలతో గడిపాను. ఒక రోజు ఇంటి ముందు కొందరు క్రైస్తవ భక్తిగల వారు చర్చికి బైబిలు పుచ్చుకొని వెళ్ళుచుండగా గమనించాను. ఆబైబీలులో నుండి కాంతి నాహృదయాన్ని తాకిందా! అని భావంతో ఏదో తెలియని భయం ఆవరించింది. నా ఈపాపపు జీవితం అంతం అయితే నాకు స్థానమెక్కడ? ఈ ప్రశ్న ద్వారా పోనీ నా భర్త నమ్మిన దారిలో నేను ప్రయాణిస్తే ఒక హిందూ స్త్రీగా నాకు పుణ్యం లభిస్తుందని నా భర్తను అనుసరిస్తూ చర్చికి వెళ్ళుట ఆరంభించాను. దాదాపు 5 సంవత్సరాలుగా కాథలిక్కు ఆరాధనలలో పాల్గొంటూ వచ్చాను. హిందూ దేవతల ఆరాధన పూజలలో ఎంత నిష్ఠ, శ్రద్ధ కలిగి ఉన్నానో అదేరీతిగా కాథలిక్కు మతంలో కూడా అదే పద్ధతిలో భక్తిని ఆచరించేదాన్ని. జపమాల ద్వారా ప్రార్థన చేస్తూ వచ్చాను. నాలోపలి జీవితంలో కొంచెము కూడా మార్పురాలేదు. శాంతిలేదు లోకాశలచే ఉప్పొంగుచు మార్గము నేతప్పితిన్ మనషేచ్ఛలన్నీయు స్థిరమనుచు నేను మనస్సాక్షి కోల్పోయాను. సినిమాలు నవలాపఠనము, వ్యర్థగా చెప్పుకబుర్లు, అబద్దాలు, కపట జీవితం నాకు తప్పుగా తోచలేదు. వాటిమీద జయం పొందాలని ఒక్కొక్క సారి ఆలోచన వచ్చేది. జయించే శక్తి ఉండేది కాదు. ఏదో వెల్తి, శూన్యము, అశాంతి నాలో ఎల్లప్పుడూ నిలిచి యుండేవి నాచెల్లి ఎమ్.ఎ. కొరకు విశాఖపట్నం యూనివర్శిటీలో చదువుచుండంగా తనలో చదువుకునే క్రైస్తవ రూముమేటు సహకారము, సలహా మేరకు క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ప్రపథమంగా ఈ అనుభవానికి చిరాకు పడ్డాముగానీ ఆమె సహనము, ప్రేమ, గొప్ప మార్పుగల ఆమె జీవిత సరళినాలో ఆలోచన రేకెత్తించింది. నాకన్నా చిన్నది ఎంతో ఆనందంగా ఉంటుంది. అంటూ ఆమె మారు మనస్సుగల నిజక్రైస్తవ జీవిత విశ్వాసము దీపస్థంభం మీద పెట్టిన దీపంవలె కాంతితో వెలుగుట వల్ల నాలో ఆవరించసాగింది. ఆమె ఆత్మీయమేలు పొందుచున్న సహవాసానికి నేను కూడా పాల్గొని ఆరాధనలో ఏకీభవించాను. అది 1985వ సంవత్సరము ఆసంఘూరాధనకు అతిథి



స్వీకరుగా ఒక గొప్ప దైవజనుడు విచ్చేసారు. వారి ప్రసంగ సారాంశం నన్ను ఆకర్శించింది. ఇశ్రాయేలీయులు జీవిత విధానం వివరించారు. ఇంతకుముందు పొందుకున్న మేలుల కంటే అధికమైన మేలు పొందగలము. దేవుని ఆశీర్వాదము శరతులతో కూడినది. నిశ్చయముగా మన జీవితాలను వర్ధిల్లచేయగలరు. ప్రతి మేలుకై కృతజ్ఞత భావాల్ని కల్గియుండాలి. ప్రతి మేలుకై స్తుతించి గానము చేసినను వారు నమ్మలేని సంఘటనలున్నాయి. (కీర్తన : 106:10,12) "అప్పుడు వారు ఆయన మాటలు నమ్మిరి ఆయన కీర్తి గానముచేసిరి అయినను దారు ఆయన కార్యములను వెంటనే మరచిపోయిరి ఏడారిలో దేవుని శోధించారు. మరొకసారి దాహం గొన్నప్పుడు నీరు చేదుగా లభించగా సదురుకున్నారు. ఆనీటిని మధురంగా మార్చారు. (నిర్గ : 17:3) వారు రెఫీదీము ప్రాంతము రాగా దప్పిగోన్నారు. హోరేబులో బండమీద కొట్టగా నీరు లభించింది. యెహోవా ఉన్నాడో లేదో శోధించుటను బట్టి మెరీబా అనగా వాదము అన్నారు. (నిర్గ : 20:24) నేను నానామము జ్ఞాపకార్థముగా నుంచు ప్రతి స్థలములును నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెను. (యెషయా : 29:13) "ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చుచున్నారు. పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు. వారి హృదయమును నాకు దూరము చేసికొని యున్నారు. ఈ మాటలన్నీ నాకొరకై దేవుడు తెలియజేస్తున్నాడని నాపాత జీవితం పట్ల పశ్చాత్తాపంలో కన్నీరు కార్చిక్షమాపణ కోరాను ఇశ్రాయేలీయుల వలె కృతజ్ఞత లేనివారిగాకాక భక్తితో సేవించదలచాను. చివరగా వాక్యము నన్ను ఆదరించింది. (మార్కు : 9:23) "అందుకు యేసు నమ్ముట నీ వల్లనైతే నమ్ము. వానికి సమస్తము సాధ్యమే" నిజంగా నేను క్రీస్తును నమ్ముట నావలన జరిగేపని. అప్పుడు నాజీవితంలో ప్రతి పనీ సాధ్యము చేయుశక్తిగల దేవుడు నా హృదయమనే బండ నుండి మధుర జలాలు రప్పించగలరని పూర్తిగా నమ్మాను. నాలో నున్న మార్పు భక్తిని గమనించి నా భర్త రక్షణ పొందగా నేను నాభర్త నాచెల్లి ముగ్గురము నీటి బాప్తిస్మము పొందాము నాపేరు వరలక్ష్మి నుండి రూతుగా మారింది. దేవుడు మనల్ని అగాధజలాల లోతుల్ని చేసిందాయనే ఆజలాలలోతుల్లో మన సామర్థ్యాలను మన ఆశయాలను దాచి ఉంచాడు. విమోచనా లోతుల్లో క్రీస్తు విలువైన రక్తము ఆత్మప్రకాశంలో మన శరీరానికి ఆత్మకు ఆహారంగా ఔషధంగా మారేదాకా లోతుకు వెళ్ళాలని ప్రభురాత్రి భోజనం అర్థవంతంగా తీసుకొని ఆత్మీయంగా ఎదుగుట ఆరంభించాము ఆదినాల్లో నా భర్తకు కడుపులో కణిత ఉండేది. ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలిపారు ఈ శ్రమను తప్పించమని నాలో నాభర్త ప్రార్థించుట ఆరంభించారు అద్భుత స్వస్థత ద్వారా నాభర్తలో విశ్వాసం అధికమైంది. (యెషయా:53:5) ఆయన

పొందిన దెబ్బలచే స్వస్థత అనే సత్యము గ్రహించాము. హల్లెలూయా మరొక శోధన ద్వారా సైతాను మా ఆత్మీయజీవితాన్ని నీరసింపచేయదలచి నాలో అనారోగ్యం రప్పించాడు. జ్వరం వచ్చి కీళ్ల వాతము వల్ల భయంకరంగా శరీరమంతా విపరీతమైన నొప్పి ఎముకలన్నీ బిగుసుకొని పోవుట వల్ల శరీరం సరిగ్గా పని చేయలేదు. డాక్టర్లు తెల్పారు. ఇక ప్రమాద స్థితిలో నున్న నన్ను ఆస్పత్రిలో చేర్పించి పరీక్షలు చేయగా తీవ్రమైన కీళ్లవాత ప్రభావమనియు చేసేదేమీ లేదని బాధలు భరించాల్సిందేనని. ఈ వ్యాధి బాగవుటఅనేది కష్టపరిస్థితి మంచము పట్టడమే ముగింపు అన్నారు. లోతైన లోయ ప్రక్కన ఎత్తయిన కొండ ఉంటుందని బాధలేకుండా ప్రసవం జరగదు కదా విచారము నీకోసం దేవుని సందేశము ఈభావాలన్నీ ఉంచుకొని దీనంగా దుఃఖంలో ప్రార్ధించాను. ప్రభువా నీపాదాలే శరణం జీవించినా మరణించినా బాధలు కల్గినా, చావు కల్గినా ప్రభువు కోసమే "దేవా నీకసాధ్యమైన దేదీలేదు. నీ చిత్తమైతే నాకు స్వస్థత నిచ్చి నీకొరకు నన్ను సాక్షిగా వాడుకో లేదా నిన్ను అంగీకరించాను కాబట్టి నీ సన్నిదానానికి నన్ను తీసికొని నిత్యజీవాన్నీవ్వండి. ఆమెన్. అంతే ప్రార్థన వినెడి పావనుడునా ప్రార్థన ఆలకించాడు నాకు గొప్పవాగ్దాన మిచ్చాడు. 21రోజులు కనిపెట్టాను. (కీర్త : 91:7) "నీ ప్రక్క వేయి మంది పడినను "నీకుడి ప్రక్క 10వేల మంది కూలినను ఏ అపాయము నీయొద్దకు రాదు" ప్రభువు సూటిగా నన్ను పలుకరించి అభయమిచ్చి స్వస్థపర్చిన రీతిని అనేకులతో సాక్షిని పంచుకున్నాను. దేవుని మహిమపర్చాను. మూడవసారి సైతాను మరలానాపై దాడిచేసింది. 1997వ సంవత్సరంలో విపరీతమైన లంగ్స్ ఇన్ఫెక్షన్ అన్నారు. 2 సుదీర్ఘసంవత్సరాలు బాధపడ్డాను. దేవుని కృపవల్ల నేను బ్రతికాను నేటికి భయంకరమైన మౌనంగా మనిషి ప్రాణాలు తీసే షుగరు వ్యాధితో 20 సంవత్సరాలుగా పీడించబడుచున్నాను. చాలసార్లు షుగరు కౌంటు 500 వరకు చేరి ప్రమాదాల్ని ఎదుర్కొన్నాను. కోమాలోకి వెళ్ళే పరిస్థితులు వచ్చాయి. మరలా గత వాక్యం నాకు బలమిచ్చింది. మరలా వాగ్దానం మాట్లాడి నన్ను బ్రతికంచారు షుగరు వ్యాధిలో సహానాకు రక్తపోటు వ్యాధి 5 సంవత్సరాలుగా పీడించింది. అయితే 2009 జనవరిలో మరలా రక్తపోటు తీవ్రత వల్ల ఆస్పత్రి పాలయ్యాను. అప్పుడు మరణము ఎదుర్కొని స్థితి సైతాకు కల్గించాడని గ్రహించాను దేవుని వాగ్దానాలు ఎప్పుడూ నమ్మదగినవే (యిర్మియా : 39:18) "నీవు నమ్ముకుంటివి కనుక నిశ్చయము నేను నిన్ను తప్పించెదను నీవు నాఖడ్గం చేత పడవు నీ ప్రాణం దక్కించుకుంటావు" (యోబు : 5:18) "ఆయన గాయపరచి గాయము కట్టును, ఆయన గాయము చేయును. ఆయన చేతులే స్వస్థపరచును" ప్రభువు మాట "కుమారీ, ప్రతి దానిలోనూ నీకు క్షేమకరమైనదే మంటే నన్ను ప్రేమించడం స్తుతించడం నాపై నమ్మక ముంచడం" దేవుని మాటలు నాకు అమృత వాక్కులా హృదయంలో



నిలుస్తాయి స్తుతి స్తుతి స్తుతి స్తుతికి పాత్రుడా ప్రతి క్షణం దివిని దూతగణంతోడనూ శుద్ధుడు పరిశుద్ధుడంచు పొగడుచుండగా నేను కూడా చేరి నేను స్తుతించెదనేను ప్రభూ.... ఇదే యేహువా వాక్కు అనేమాట నాకు అభయమిచ్చింది. నాకు దీర్ఘాయువునిచ్చి తన వాగ్దానాన్ని నెరవేర్చారు. ఆయనకై సేవా మహిమ ఘనత కల్గుతుంది. ఇప్పటినా నాలో అనేక రోగాలు రాజ్య మేలుచున్నాయి. నాకృప నీకు చాలునని నన్ను ప్రేమలో సంరక్షించి నడిపిస్తున్నారు. మా అందరిపై అగ్ని వంటి శ్రమలు, శోధనలు గుండా వెళ్లిననూ ఉచితమైన ఆయన కృప ద్వారా మమ్మునిల బెట్టుకుంటున్నారు. ఉన్నత శిఖరాల్లో మంచు కురిసేచోట్ల మిరుమిట్లు గొలిపే పూలుపూస్తాయి. కంసాలి చేతుల్లో ఎక్కువ దెబ్బతిన్నదే ఎక్కువ విలువ గల వజ్రం శిల్పాలు ఎంత అందంగా తయారవ్వాలంటే శిల్ప చేతిలో అన్ని ఎక్కువ ఉలిదెబ్బలు తినాలి. ఆయన నన్ను శోధించిన తర్వాత సువర్ణంవలె విలువైన పాత్రగా మలుస్తారనే నిరీక్షణ నాకుంది. నాకుమార్తెలిద్దరూ విధ్యాభ్యాసం ముగించారు. నేను వారు స్త్రీల మధ్య సాక్షిగా నిలిచి అంతము వరకు నమ్మకంగా దేవుని ఘనపర్చాలని మాధ్యేయం. మా కుటుంబం కొరకు ప్రార్థించమనవి చేస్తున్నాను. దేవుడు మిమ్ము దీవించుగాక ఆమెన్.



## 24. అద్భుతమహాత్యముగల క్రీస్తు నారక్షకుడు

**- శశికళ, అమెరికా, చికాగో**

స్తుతికి పాత్రుడైన దేవునికి నా నిండు కృతజ్ఞత చెల్లిస్తున్నాను. నిత్యనరకానికి యోగ్య రాలనైన నన్ను అద్భుతంగా రక్షించి క్రీస్తు సేవలో సాగిపోవు ధన్యతను ప్రభువైన క్రీస్తు కల్గించారు. నా పేరు శశికళ సనాతన హిందూ ఆచారవ్యవహారాలలో నిరంతరము నిష్టతో పూజలు ఆరాధనలు జరిపే హిందూ కుటుంబంలో జన్మించాను. మా తల్లిదండ్రులు వారి ఇష్టదేవలన విగ్రహాలను చిత్రపటాలను ఇంటినిండా అలంకరించేవారు. గతంలో రోజుకొక విగ్రహానికి పూజలు చేసేదాన్ని. మాతల్లి నిష్టగా క్రమంతప్పకుండా ప్రతి ఉదయం అల్పాహారానికి ముందు పూజలు ఖచ్చితంగా చేయించేది. బాల్యంలో నా నామకరణం చేయుటం మాతల్లిదండ్రులు సేవించే దేవతలందరి పేర్లు సంబంధం కల్గిఉండునట్లు శశికళ అనే పేరు పెట్టారు. గృహదేవతలలో ప్రముఖులు గణేష్, గంగాధర్, శివశంఖర్, విశాలక్ష్మి ఒక దేవత మాతల్లిగార్కి కలలో కన్పించి నేను ఒక హిందూ పునీతగా నిలుస్తానని ఆదేవతలు వాగ్దానమిచ్చారని మా అమ్మ తెల్పింది. బాల్యం నుండి సృష్టిపై అపారమైన ఆప్యాయత, ఆరాధన కల్గియుండేదాన్ని విశ్వాన్ని సృష్టించిన సృష్టికర్త మహి మాన్నితుడని గ్రహించి సదా అన్వేషించేదాన్ని నా ప్రశ్నలకు జవాబు లేదు. నేనెవర్ని? ఎక్కడ నుండి

వచ్చాను? ఎటు వెళ్తున్నాను? ఈ నామనస్సులో ప్రశ్నల కెవ్వరూ జవాబివ్వలేదు. నామానవ జన్మను పవిత్రంగా మలుచుకోవాలనే ఆకాంక్ష ఉండేది. అసూయకాని నాలో అహం కారం, అసూయ గుండెల్లో నిలిచి ఉండేది. ఎన్నో పూజలు చేస్తున్న మా తల్లిదండ్రులు హృదయాల్లో శాంతిలేదు ఆర్థికాభివృద్ధి లేకపోగా ఎన్నో విభేధాలు, కలతలలో నిండి వుండేవారు. వీటి నుండి దూరమయ్యే దారి లేకపోయింది. క్యాథలిక్ విశ్వాసంలో నా బాల్యంలో క్రైస్తవ సంస్థలో ఎలా స్కూల్లో చదివినప్పుడు క్రీస్తు గూర్చి స్వల్పంగా తెలిసుకు న్నాను. ఆతర్వాత మా అక్కకు క్యాథలిక్కు వ్యక్తితో వివాహం జరిగింది. అక్క బావగారు మాత్రం క్రీస్తు అందరి దేవుళ్లలో ఒకరు అని హిందూ పూజలతో పాటు క్రీస్తును పూజించే వారు. రోజులు గడిచేకొలది నిజదేవుని కనుగొనాలనే తప్పన నాలో ఎక్కువైంది. ఒక రోజు హిందూ పూజారి దేవాలయానికి వచ్చి మహత్తుగల మంత్రాలు బోధించాడు. అవి చెప్పి పదేపదే వల్లించాలని వక్కాణించాడు. ఇది పెద్దస్థాయిలో గొప్ప పూజాకార్య క్రమంగా తెల్పాడు. ఆ పూజారి రుద్రాక్షమాల వంటి పూసలదండనిచ్చి 108 పర్యాయాలు రోజూ జపము చెప్పాలని ఆదేశించాడు. గొప్ప భక్తిశ్రద్ధలతో నేను పాటించాను. అదే రోజుల్లో నాకు విశ్వవిధ్యాలయంల పోస్టుగ్రాడ్యుయేషన్‌కై సీటు రావడం వల్ల హాస్టల్లో ఉండవలసి వచ్చింది. ఆ రోజుల్లో తల్లిదండ్రులకు దూరంగా జీవించే రోజుల్లో 3 సార్లు జపం చేయడం జాప్యం చేయలేదు. ఎన్ని జపాలు చేసినా మనస్సులో శాంతిలేదు. ఏమార్పులేదు నన్ను గర్భంలో పిండంగానున్నప్పుడే నన్నుచూచిన దేవుడు (రోమా:8:28) ఆయన సంకల్పం చొప్పున నన్ను నడిపించారు. ఒకరోజు నా సహ విద్యార్థిని క్రీస్తును కల్గినందున నన్ను సమీపించి సోదరీ క్రీస్తు నిన్ను ప్రేమిస్తున్నారు అని ఆప్యాయంగా పలుకరించింది. అంతేకాదు రక్షణ సువార్త తెల్పింది. నేనైతే చాలా నిర్ల క్షంగా జవాబిచ్చాను. నా మతం నాకు అన్నింటిలో గొప్పది ఎందరో దేవతలున్నారు. క్రీస్తును నమ్మే అవరసరము నాకు లేదు అన్నాను. క్రీస్తును గూర్చి చిన్నప్పుడు విన్నాను. అయితే చాలా ఆసక్తితో కూడిన చరిత్రగా తెలుసునండి అని తాత్కాలికంగా తప్పించుకు న్నాను. క్రీస్తుప్రేమ నన్ను బలవంతం చేస్తుంది అని పాలుచెప్పినట్లు క్రీస్తు సువార్తనందించే పాదాలు సుందరమైనవే. ఆ విశ్వాసి నన్ను వెంబడిస్తు చర్చికి రావలసినదిగా ఆహ్వానిం చింది. ఆమెపోరు పడలేక ఏదో వంకలు చెప్పి క్రైస్తవనమ్మకాలను బోధలను విమర్శించా లనే కారణంతో చర్చికి వెళ్లాను. దేవుని సన్నిధి శాంతికి నిలయమని ప్రప్రధమంగా ఆ దేవాలయ ప్రాంగణంలో అసాధారణ సమాధానాన్ని వింతైన శక్తి ప్రసన్నత అను దివ్య అనుభవం కల్గింది. ఆ ప్రసంగీకుని వాక్కులు సూటిగా నన్ను తాకాయి. ఆద్యాత్మికతతో కూడిన వింత భయం ఆవరించింది. తీర్పులోకి వస్తామనే మాట నాగుండెను తాకింది. మా



హిందూ ఆచారాల్లో నాకు తెలిసిన సత్యమేమనగా పూజలు చేయుట చేత మంచి క్రియలు దానధర్మాలు చేయాలని వీటిలో పాపవిముక్తి కల్గుతుందనేవారు బైబిలు బోధలు వీటిని భిన్నంగా సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోవాలి. ఏమయినా చేసికోగానీ తీర్పులోనికి వస్తావు సుమా! అనే మెల్లని స్వరంలో హెచ్చరిక నన్ను భీతికి గురిచేసింది తర్వాత ఆదివారం క్రైస్తవ సోదరి ఆహ్వానించగానే చర్చికి వెళ్లాను. నా మనస్సులో ప్రశ్నలకు జవాబు పొందాలనే ఆకాంక్షతో నుండగా ప్రసంగీకుని బైబీలు పాఠ్యభాగం (కీర్తన:115:4-8) నన్ను అతిగా ఆకర్షించింది. హిందూ దేవతలన్నీ వ్యర్థమైనవనియు, కోతి, ఏనుగు దేవతలు (ఆంజనేయుడు, గజేంద్రుడు) కానేరని సూటిగా తెల్పారు. అంతేకాదు క్రీస్తు సజీవుడైన నిజదేవుడు (యోహాను : 3:16) లోకాన్ని ఎంతో ప్రేమించి తన రక్తంకార్చి మనకై శిలువపై మరణించారనియు ఆరక్తధారలచే పాపికి విమోచన కల్గుతుంది. క్రీస్తు స్వీకీయులుగా పరలోక వారసులవుతారని బోధించారు. మనకు పునర్జన్మ లేదుగానీ క్రీస్తు రెండవ రాకతో క్రీస్తుతో కూడా చనిపోతే మారుమనస్సు ద్వారా బాప్తిస్మం అనుభవం పొందితే పరలోకావారసులుగా చేస్తారు. ఈ వివరాన్ని విన్నవెంటనే నా ప్రశ్నలకు జవాబు దొరికిందని సంబరపడ్డాను. నాకు కల్గిన నమ్మకానికి కారకులు ప్రసంగీకుడు కాదుగానీ దేవుని స్వరమే ఆయన ద్వారా పలికిందని నమ్మినాను. క్రీస్తు వాక్యం రెండంచులుగల ఖడ్గంగా నాగుండెల్లోకి దూసుకు పోయింది. నా పాతరోత జీవితాన్ని గ్రహించి పశ్చాత్తాపంతో క్రీస్తు సిలువను ఆశ్రయించాను. పాపాలన్నీ ఒప్పుకున్నాను. రక్షణ స్థిరత కల్గింది. చెప్పనశక్యంగాని సంతోషసమాధానంలో నా హృదయం ఉప్పొంగింది. (అపో:1:8) నమ్మి బాప్తీస్మం పొందువాడు రక్షింపబడుననియు నమ్మి నీటి బాప్తీస్మం పొందాను. ఈ రీతిగా సంఘంలో ప్రార్థన, వాక్యం, సహవాసం, రొట్టె విరుచుటలో ఎడతెగక ఉంటూ ఆత్మీయంగా ఎదుగుట ఆరంభించాను. తేనె ధారలకంటే మధురమైన వాక్యం నాకు వెలుగై మార్గం చూపింది. ఎన్నో జవాబులను నడిపింపును వాక్యాధారంగా గ్రహించు వివేకాన్ని ప్రభువిచ్చారు. బుద్ధివాక్యం జ్ఞానవాక్యం నాలో నిలిచింది. నా విశ్వాసాన్ని క్రీస్తు మన్నించగా నాకు విద్యలో అగ్రస్థానాన్ని ఎమ్.ఎ. డిగ్రీలో మూడవ ర్యాంకు పొందాను. (ద్వితి : 28:13) నా ఆజ్ఞలు పాటిస్తే తలగా ఉంటావు అనే మాట నెరవేర్చారు దేవునికి నాజీవితంలో ప్రధమస్థానానిస్తూ పదవ వంతు సొమ్ము దేవునిదనే ఆజ్ఞపాటించేదాన్ని మీరు సత్యం తెలిసుకుంటారు. అది వెద కుండి దొరుకుతుంది అన్నట్లు నాకు సత్యమైన దేవుడే ఆర్థికంగా స్కాలర్‌షిప్‌నిచ్చి సంతోష పెట్టారు. (లూకా : 1:79) చీకటిలోను మరణ ఛాయలోను కూర్చుండు వారికి వెలుగిచ్చు

టకై ఆ మహా వాత్సల్యమును బట్టి ఆయన మనకు అరుణోదయ దర్శనమను గ్రహించెను. (లూకా : 2:32) అన్య జనులకు క్రీస్తును బయలుపర్చుటకు వెలుగునిచ్చారు అని వాక్య ముంది నా అనుభవం అదే క్రీస్తు దేవుడనే వెలుగు చూపించారు. నా రక్షణ సాక్షము నాకు నిజ సంతోషం నిరిక్షణ అర్ధవంతమైన జీవితాన్ని ఆప్రభువే ఇచ్చారు. నేనెవర్నో నాగమ్మమేమిటో నాకు అవగాహన కల్గింది. నేను క్రీస్తులో సదానివసిస్తానన్న నిరీక్షణ ఉంది. ఇక ఈ ఆత్మీయానుభవాలలో నా చదువు ముగించి ఇల్లు చేరాను. నాలో వింత మార్పును గమనించిన క్రీస్తు పట్ల నా స్వకీయలంతా నావిశ్వాసాన్ని గుర్తించారు ఇక నాకు శ్రమకాలము ఆరంభమైంది. నా స్నేహితులు బంధువులు ఇరుగుపొరుగు నా మార్పు గూర్చి చిలవలు పలవలు చెప్పుకుంటూ అపార్ధాలు పెడార్థాలు తీయసాగారు. చర్చికి వెళ్ళుటకు ఆటంకపర్చేవారు. ఈ రీతిగా ప్రార్ధించడానికి ఆటంకాలు పెట్టేవారు నా తల్లి. ఇంటికి అవమానము సమస్యలు అగౌరవం తెచ్చానని, తన జాతంతా అపవాదుల పాలయ్యామని వాపోయింది. నా స్వభావంలో వింతైన మార్పు ఏదనగా నాలో సహనము వినయం ప్రేమ స్వభావము చూస్తూ నిశ్చేష్టులయ్యారు. ఆపైన ముచ్చటపడ్డారు. నా అంచల చల విశ్వాసం భక్తి శ్రద్ధలతో చేస్తున్న ప్రార్ధనా శక్తి వల్ల నా తోబుట్టువులలో మార్పు క్రమంగా రాసాగింది. ముందుగా నా అక్కబావగార్లు నా సోదరులిద్దరూ నా ప్రవర్తనలో క్రీస్తు ప్రేమకన్పించి ప్రభువు విశ్వాసించారు. అనుకోని రీతిగా ప్రభువు చిత్తంలో ఉపాధ్యాయిగా ఉద్యోగం లభించింది. ఈ కారణాన చర్చికి వెళ్ళుటకు సంఘారాధనలు వాక్యం ప్రచురించే మీటింగులకు వెళ్ళు అవకాశం కల్గింది. ఇంట్లో అనుమతికై వేచి యుండే అవకాశం బదులు స్వేచ్ఛగా దేవుని ఆరాధించే అవకాశం దేవుడిచ్చి ఆదరించారు.

**వివాహం, సేవ :-** నా వివాహం మా ఇంట్లో ఒక సమస్యగా మారింది. ఆందోళన పడేవారు నాకైతే క్రీస్తును ప్రకటించటంలో క్రీస్తును గూర్చిన చర్చలలో పాల్గొనుటలో తగిన జవాబులు వాక్యాధారంగా వివరించుట బిజీగా ఉండుటవల్ల ఆత్మీయజీవితం సాఫీగా సాగిపోయేది క్రమంగా నా జీవితంలో సంపూర్ణ సువార్త సేవకై క్రీస్తు పిలుపు వాక్యాధారంగా స్పష్టంగా గ్రహించాను అయితే అంగీకరించడానికి వెనుకాడను.

**వ్యాధి, సేవకై పిలుపు :-** 1989 సంవత్సరాలలో అకస్మాత్తుగా నాకు మెదడువాచి జ్వరం వల్ల ప్రమాదం ఎదుర్కున్నాను. దేవుడే సూటిగా ప్రశ్నించారు. నీవు జబ్బులతో చనిపోతే నేమి చేస్తావు? వెంటనే నా జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించుకున్నాను. అప్పటికై విద్యావంతుడై లెక్చరరుగా ఉంటూ ఇంగ్లీషులో ఎమ్.ఎ., ఎమ్. ఫిల్ చేసిన అజరయ్యగారు సమర్పణలో పాస్టరుగా నున్న దైవజనుని దేవుడే నాభర్తగా నిర్ణయించారు క్రైస్తవ వివాహ



జీవితం ప్రభువు ఉచిత కృపగా స్తుతించాము. మాస్టర్స్ థియాలజీలో నేడు అమెరికాలో థియాలజీలో డాక్టరేటు చేస్తున్న నా భర్తతో దేవుని సేవ చేయు భాగ్యాన్నిచ్చారు. మా ఇద్దరి సేవలో అనేకులు భగ్న హృదయాలకు ఊరట, గాయపడిన హృదయం గలవారికి, నిరాశ నిస్పృహలోని వారికి నిరీక్షణ (యెషయా : 63:1) సడలికి మోకాళ్ళు బాగుపర్చుట కృంగిన వారిని లేవనెత్తి పరిచర్య నిచ్చారు. వాక్యముద్వారా టివి శుభవార్త ప్రచారాల ద్వారా ఇటీవల సేవనిచ్చారు. విశాఖాలో రెండు సంఘాలు, సమీపంగా గ్రామ సేవ, వీరిలో అధిక సంఖ్యాకుల హిందూ విశ్వాసం నుండి క్రైస్తవులైనవారే స్వేచ్ఛగా సంఘాలకు వెళ్ళలేని వారు ఇమ్మెయిల్ ఫోను ద్వారా హెచ్చరికలతో ఆదరణనిస్తున్నాము. సంవత్సరాలకు ఒకసారి ఇద్దరిలో ఒక్క ఇండియాల సంఘాన్ని దర్శిస్తున్నము. ఉత్తరాలు బైబిలు స్టడీ వెబ్ కెమెరాలు వాడి ఈరీతిగా ప్రభువు నా భర్తను నన్ను ఆయన సేవలో వాడు కొనుట మా భాగ్యం దావీదు ఈతరం వారికి సేవచేసారు మా సేవకై ప్రార్థించ మనవి. మా రక్షణ స్వరం బుధవారం ఉదయం 6 గంటలకు శుభవార్తలో ప్రసారమగును. దేవునికే స్తుతి, ఆమెన్.



## 25. ఆధునిక యుగంలో అద్భుత స్వస్థత

**- బెన్**

(యోహాను : 14:12) యేసు చెప్పిన మాట "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడు చేయును. వాటికంటే మరిగొప్పవియు అతను చేయును. క్రీస్తు అద్భుత హస్తము పసివాడైన బెన్ కారు ప్రమాదంలో విరిగిన కాలిని తాకింది. ఆస్పర్శ అతని జీవితాన్ని తాకి గొప్ప భక్తుడై స్వస్థతావరంలో యేసు నామమున సేవచేయు ధన్యత ప్రసాదించింది బెన్ బాల్యములో 8 సంవత్సరాల వయస్సులో కారు ప్రమాదములో 3అంగుళాల ఎముక ఎగిరి పడిపోయింది. కుంటువాడిగా మిగులుతాడని డాక్టరు నిర్ధారణ చేసారు దేవుని పిలుపు స్పష్టమయింది. తన 13వ యేట ఎముక ఎదిగి కాలు సరియగుట సాధారణ వ్యక్తిగా నడచుట అనేకులను ఆశ్చర్యపరిచింది. 13వ ఏట వేదిక నెక్కి సాక్షమిచ్చి ప్రథమ ప్రసంగాన్ని చేసాడు. క్రమ శిక్షణతో కూడిన భక్తి జీవితం వినయవిధేయతలు దేవుని సేవ పట్ల అంకిత భావాలు సంగీతంలో ప్రావీణ్యము అతన్ని ప్రముఖునిగా రూపొందించింది. బాల్యంలో బెన్ పాస్టరుగారు సండేస్కూలు బెర్తా ఉపాధ్యాయిని అభిప్రాయంలో బెన్ గత జీవిత వివరాలు బెన్ పసిబాలునిగా నుండగా వారి తల్లిదండ్రులు ప్రతిష్టించునప్పుడు కాంతిగల బెన్ ముఖాన్ని చూచింది ప్రార్థించి దీవించింది. కాలు విరిగిన సమయంలో దేవుని చిత్తంలో బెన్‌కి దేవుని పిలుపు సేవకై వుండని తల్లిదండ్రులు

బెర్తాగారు గ్రహించారు. 1957వ సంవత్సరంలో ఆమె భక్తిగల ప్రవక్తినిగా ప్రజలు గుర్తించారు ఆమె ఇంట్లోనే నిర్వహించే ప్రార్థన కూడికలు ఎడతెగని సహవాసం వాక్యం (అపో : 2:42) పరిచర్య ఎందరినో విశ్వాసవీరులుగా తర్ఫీదు నిచ్చాయి. (యాకోబు : 5:14) గలవైయుండును అనే వాగ్దానమునకు లోబడ్డారు. 30 నిండు సంవత్సరాలు వారానికి రెండుసార్లు గురువారం ఉదయము శుక్రవారము రాత్రి సమయలలో హౌస్ ఆఫ్ హోప్ నిరీక్షణా గృహంలో బూమ్ టు బ్లెస్ ఆశీర్వాదానికి అర్హులు అనేస్భజనాత్మక భావాలు గల పధ్యాలు బెర్తా రచించారు. ఆమె సుబోధలు ప్రార్థనా ప్రభావము సేవాదృక్పథము బెన్ జీవితంలో గొప్ప ప్రభావాన్ని కల్గించాయి. మెత్తని మాగాణి వంటి సారవంతమైన నేలలో విత్తనము నాటి ఫలించిన రీతిగా బెన్ ఆత్మీ యంగా ఫలించాడు. పని వయస్సులో బెన్‌లో ఆధ్యాత్మిక పరిణత ధృఢవిశ్వాసం బెర్తా గుర్తించింది. తన ఇంట్లో సంఘసహవాస కూడికలలో ప్రసంగం చేయుటకు బెన్‌ను వేదికపై నిలిపింది. అది అతని 13వ సంవత్సరమే ప్రతి ఆదివారాలు సాయంత్రం ప్రసంగాలపై అవకాశమిచ్చి 4 పూర్తి సంవత్సరాలు తర్ఫీదు నిచ్చింది. తగిన హెచ్చరికలు సవరింపులతో ప్రార్థనాత్మతో వెన్నంటి వెంబడిస్తూ చివరకు స్కూలు గ్యాడ్యుయేషన్ సమయంలో పద్యాలు వ్రాసి సంతోషపర్చింది. 92వ ఏట పూర్తి వృద్ధాప్యంలో 1990వ సంవత్సరం మార్చి 1వ తేది ప్రభువుని చేరింది. ప్రతి జీవితంలో ఆత్మీయంగా మోషెను నిలబట్టు అహరోను హూరులు ఉంటారు. బెన్ బాల్యము సేవ వారి నిరంతర విజ్ఞాపన ఫలం గొప్పది బెన్ బాల్యాన్ని ఫ్లోరిడా ప్రాంతం అమెరికాలో గడిపాడు. సందడిగా నుండే ఆకర్షణీయ ప్రాంతం టాంపాలో నివాసం టాంపా కెరోల్‌వుడ్ ఇటుకలతో నిర్మించిన ఇల్లు, నాలుగు గదులు, ఆరు ఎకరాల విశాల ప్రాంతం చిన్నతోట, సరస్సు రమణీయంగా ఉండేది. ఇండియా వలె వేడిప్రాంతం గనుక బత్తాయి 4 చెట్లు 100పైగా ఉండేవి. అదే వ్యాపారం చేసేవారు అంతేకాదు పేదలకు ఆస్పత్రిలో వారికి బంధువులు స్నేహితులకు పండ్లు ఉచితముగా పంచేవారు వాళ్ళ నాన్నగార్కి 60 మంది పనివారు, 15 ట్రక్కులు ఉండేవి. అమ్మ ఇంటి పనులు చూచుకొనేది వారు నలుగురు అన్నదమ్ములు పెద్ద అమ్మాయి చిన్నమ్మాయి మధ్యనున్నారని బోయ్స్‌సేండ్‌విచ్ అని ముద్దుగా పిలుచుకొని అల్లారు ముద్దుగా సద్భావాలతో, క్రమశిక్షణతో అల్లారు ముద్దుగా ఆహ్లాద జీవితాన్ని గడిపేవారు. ప్రేమకు ప్రతిరూపంగానున్న కుటుంబ వ్యవస్థలో కష్టసుఖాలు నిబ్బరంగా ఆనందంగా సంతృప్తితో జీవించేవారు. విరామసమయాల్లో చేపలు పట్టుట, ఆటపాటలతో ఈతకొట్టుట ఇష్టపడుతూ మంచి జ్ఞాపకాలలో గడిపేవారు. బెన్ తన ఆరవయేటనే క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. వాళ్ళనాన్నగారు కుటుంబప్రార్థనలో వాక్యం ధ్యానించుట తప్పనిసరిగా



ఉండేది. పాపములకై పశ్చాత్తాపంతో పసి హృదయంలో క్రీస్తుపై ప్రేమను బట్టి తల్లిదండ్రులు ఆనందించారు. సమీపంలోగల నీటి సరస్సులో వెంటనే బెన్ వాళ్ళ నాన్న బాప్తీస్మమిచ్చారు.

**బాల్యానుభవాలు:-** ఒక రోజు బెన్ అన్నయ్య పొరపాటున గ్యాసలీన్ త్రాగాడు. నీలిరంగుగా మారి ఉపరిసల పనివాడుగా నిలిచాడు. తల్లిదండ్రులు కన్నీటితో ప్రార్థించారు. దేవుడే బ్రతికించారు. మరొక సోదరుడు జోయల్ తలుపు సందుల్లో ఇరుక్కుపోయాడు. వెంటనే తలుపుపని చేయు సమర్థులను పిలిచి రక్షించుకున్నారు. ఆ సమయంలో ప్రార్థన ద్వారా సహాయము లభించింది. బెన్ చిన్న చెల్లెలు నాకు కుందేలు పిల్ల కావాలని తల్లిదండ్రులను అడిగింది. వారితల్లి ఆమెతో కలిసి మోకరించి ప్రార్థించింది. ఆ తర్వాత వాళ్ళ నాన్నగారు తోటలో పనిచేస్తూ ఉండగా పాదవద్ద చిన్న తెల్లని కుందేలు పిల్ల దొరికింది. పిల్లలంతా తల్లి ప్రార్థన ఫలితాన్ని అల్పవిషయాల్లో దేవుడు జోక్యం కల్గించుకొని సహాయపడుట విశ్వాసపు బీజాలు పసిహృదయాల్లో బలంగా నాటుకున్నాయి. ఒక సారి పెంపుడు కుక్కకు పాముకరిచింది. రక్తము కారసాగింది కుక్కపై చేయి పెట్టి ప్రార్థించారు. ముక్కుపై వాపు కూడారాలేదు. క్రిస్మస్ కాలాలు చాలా ఉత్సహంగా ఆనందంగా గడిపేవారు. క్రిస్మస్ చెట్టు క్రింద అందంగా అమర్చిన బహుమతులన్నీ వాళ్ళమ్మ చూడకుండా ఆత్రంగా విప్పి చూచిన బెన్ పట్లకోపం లేకుండా రాత్రింతా కష్టపడి తల్లి మరలా సరిచేయుట బాగా గుర్తుండేది. ఆటలంటే కుటంబానికి చాలాప్రీతి చెడు సహవాసాలు మంచినడవడిని తప్పక చెరుపుతు అవకాశాలుంటాయి. బెన్ అన్నయ్య సిగరెట్లు, మారిజోనా, బీర్ మొదలగు వస్తువులకు బానిసగా మారాడు. బెన్ చిన్నప్పుడు అన్నయ్య కాల్చి పడవేసిన పీకలు త్రాగి తమాషాగా ఆనందించేవాడు. ఆతర్వాత స్నానాలగదిలో నోరు శుభ్రంగా కడిక్కునేవాడు. వాళ్ళనాన్న అన్నయ్య సిగరెట్టు త్రాగుట తెలిసుకొని నేను సిగరెట్టు త్రాగాను అని 100సార్లు వ్రాయించుకొనేవారు. తల్లిదండ్రుల అవధులులేని ప్రేమకు బంధీలైనందున తప్పుచేయుటకు భయపడేవారు. తల్లిదండ్రుల గద్దింపుకు లోబడిపిల్లల భవిష్యత్తు తప్పక ప్రగతి పథంలో పయనిస్తుంది. భయభక్తులు కల్గియుండుట జ్ఞానంనకు మూలమని వారికి తెలుసు బెన్ ప్రమాదము ఎదుర్కొనుట అది 1977 జూలై 16వ తేది శనివారం రోజు బెన్ వారి అన్నయ్యలతో ఇంటిముందు గడ్డికోయుటలో సహాయపడు సమయంలో ఆనందంగా సరస్సు సమీపంగా నున్నందున స్నానాలు చేస్తూ చిన్నవాడైన బెన్‌పై పెత్తనం చేసారు. ఒరేమ్ నీవు మాకు సిగరెట్లుకొని తెచ్చిపెట్టాలిరా అన్నారు. వారి తల్లిదండ్రులు బెన్ దగ్గర సిగరెట్లుంటాయని నమ్మలేరుకదా! బెన్ మెల్లగా వెనుక గుమ్మం నుండి ముందుగది చేరగా అమ్మ నాన్నల గొంతు విన్పించింది. చాటుగా గదిలోనికి వెళ్ళి స్నానం చేసిన తడి బట్టలు విడిచి డబ్బులు చేతిలో

కుక్కుకొని పరుగెత్తాడు అన్నయ్య సైకిలు బెన్ చిన్నవాడు కనుక త్రొక్కుటకు చేతకాలేదు. ఖంగారులో చేస్తున్న తప్పుపనిగనుక శిక్షఅనుభవించాలన్న బాధలో రోడ్డు మీద కుడిప్రక్కగా తిరిగాడు షాపు సమీపించి సిగరెట్లుకొని తిరిగి అన్నయ్యలను చేరుటకు వస్తూకారు వేగంగా వచ్చేది గమనించలేదు. కారు హార్న్ మ్రోగుతూనే ఉంది. కారు ఒక్కసారిగా సైకిల్‌ను తాకింది. కారు క్రింది భాగంలో సైకిలు తుక్కుతుక్కుగా మారిగా కారు ఆగింది. బెన్ పేవ్ మెంటు మీద పడిపోయాడు ఆ త్వరితగతిని జరిగిన సంఘటన వల్ల వెంటనే బెన్‌కు నొప్పి తెలియలేదు. గాయపడిన స్థలము తెలియలేదు. కుడికాలు కాస్తబాగుంది. కొంచెము కదిలాడు ఎడమకాలు పూర్తిగా మెలిదిరిగి పోయింది. ఆవాక్కయి పోయాడు. ఎడమకాలి ఎముక మూడు అంగుళాల ముక్క విడిగా రోడ్డుపై పడి ఉంది. రెండు బలమైన ఎముకలు విరిగాయి ఎడమకాలు గాయంలో 6 అంగుళాల ఖాళీగల గాయము మిగిలింది. మరొక ఎముక కూడా విరిగి బయటకు పొడుచుకొని వచ్చాయి. రక్తం విపరీతంగా ప్రవాహంగా పారింది. జీన్ ప్యాంటులో గాయం రక్తంతో నిండింది. అంతలో దారిన పోయేవారంతా ఒక్కసారిగా చుట్టుమూగారు. అట్లా నేలమీద పడి ఉండాలని హెచ్చరించారు. కొందరైతే బిగ్గరగా అరుచుట ఆరంభించారు. అందరూ తోచిన రీతిగా ప్రశ్నించసాగారు. బాబూ నీ అడ్రస్ ఏమీ? ఫోను నంబరు తెలుసా? మీ తల్లిదండ్రులు ఏమి చేస్తారు? బెన్ పూర్తి స్పృహలో నుండుట వల్ల పూర్తి వివరాలన్నీ అందించాడు. దేవుని సంకల్పంలో అదే దారిన వెళ్ళుచున్న డాక్టరు ఒకరు బెన్‌ను చేరి ప్రథమచికిత్స చేయగల్గుట దేవుని ప్రత్యేక ప్రణాళిక బెన్ పసితనంలో ఎదుర్కొన్న ఈ ప్రమాదము సంపూర్ణంగా దేవుని చిత్తంలో జరిగిందని. పూర్తిగా విశ్వాసించాడు. హృదయము మైనము వంటిది వేడిచేస్తే కరుగుతుంది. మరలా వేడికి దూరం చేస్తే గట్టిపడుతుంది. క్రీస్తు సన్నిధి అనే వేడి కావాలి. బెన్ అన్నయ్యల చెడు ప్రవర్తన ప్రభావం వల్ల ఎదుర్కున్న ఆపద వల్ల దేవుని ప్రేమగల వెచ్చని కౌగిలినుండి దూరమయ్యానని పూర్తిగా గ్రహించి ఎంత భక్తిగల తల్లిదండ్రుల హెచ్చరికలున్ననూ సైతాను అనుచరుడు కాగల ప్రమాదమున్నదని పిన్న వయస్సులో గ్రహించాడు. ప్రతి వ్యక్తికి తమ జీవితం పట్ల స్వాతంత్ర్యముంటుంది. అదే పసి హృదయంలో దేవుని చిత్తము వైపు కనులెత్తి చూచు ధన్యత లభించింది. (మత్తయి : 5:29-30) అన్ని అవయవాలు కల్గి నరకము చేరుట కంటే అంగవైకల్యముతో పరలోకం చేరు ధన్యత గొప్పది. కొన్ని సార్లు ప్రమాదాలు విశ్వాసికి తప్పవు కోరిన రీతిగా దేవుని కష్టమైన పాత్రగా మలిచే దేవుని చేతిలో ఇమిడినప్పుడు మన జీవితం సార్థకమవుతుంది. ఆస్పత్రిలో చికిత్సాకాలము రోడ్డుపై పడిన బెన్‌ను వ్యాను చేరింది. బెన్ ప్యాంటు కత్తిరించి గాయం చూచాడు.



ప్రథమ చికిత్స చేసారు. తల్లిదండ్రులకు కబురు పంపారు. వారు ఎలుగెత్తి మొఱపెట్టారు. బెన్ క్రొత్త ప్రాంతంలో అన్నయ్య సైకిలు వాడుట పడిపోవుట ఆశ్చర్యాన్ని కల్గించింది. విరిగిన సైకిలు వ్యానులో ఉంచారు. బెన్ గుండెపైగా కారువెళ్ళి వుంటే ఆ క్షణంలో మరణించి ఉండేవాడు. సజీవంగా బెన్‌ను రక్షించిన ఆశాభావంతో క్రీస్తును కీర్తించారు. వ్యానులో దారిలో డ్రైవరు మరొక ప్రమాదం ఎదుర్కొన్నారు. తల్లి బెల్టుపెట్టుకొనుట వల్ల రక్షింపబడింది. సైతాను బెన్‌ను చంపాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని బెన్ గ్రహించాడు (మత్తయి : 2:16-18) క్రీస్తు 2 సంవత్సరాలలోపు బాలుడుగా నుండగా చంపుటకు హేరోను నిర్ణయించాడు. సేవకై సిద్ధపడు సమయంలో సైతాను శోధించాడు. మోషెపట్ల కూడా దేవుని చిత్తంలో రక్షింపబడి గొప్పనాయకుడైనట్లు బెన్ తన శేష జీవితంలో అద్భుతాలకు నిలయంగా దేవుడే సిద్ధపర్చాడు. బెన్‌కు తెలిసిన ఒక స్త్రీ అనుభవ జ్ఞాపకం చేసుకున్నాడు. ఒక స్త్రీ కారుప్రయాణంలో అకస్మాత్తుగా లైట్లు ఆరిపోయినప్పుడు రోడ్డుపై తెలియని వ్యక్తులు దూసుకొని వచ్చి తుపాకీ గురిపెట్టి మేముచెప్పినట్లు కారు పోనియ్ అని బెదిరించారు. మౌనంగా ఆస్త్రీ ప్రభువుని ప్రార్థించింది. (కీర్తన : 99:4) నీ వాక్యమే నన్ను బ్రతికించెను బాధలలో నెమ్మదినిచ్చెను. ఆవాక్యం పాస్టరుగారు ప్రసంగ భాగములోనిది జ్ఞాపకం చేసుకోగల్గింది. యేసు నామంలో లెక్కల క్రిందదాచే దేవుడు ఆయన లెక్కలు ఆశ్రయం పదేపదే ధ్యానించ సాగింది. (సామె : 18:10) దేవుని నామము బలమైన దుర్గం నీతి మంతులు పరుగెత్తి దాగుకొందురు వెంటనే ఆగంతకుని గుండెలో అలజడి ఆరంభమైనది నీవు ఒక వింత వ్యక్తివే అంటూ క్రిందికి దూకి పారిపోయాడు. సైతాను నెదిరించాలి. వాడు పారిపోతాడు బెన్ ఆస్పత్రిలో విరిగిన ఎముకను గాజు జాడీలో ఉంచినారు. రెండు ఇనుప చువ్వలను మోకాలు క్రిందుగా కాలిమడమ పైగా అమర్చి బేండేజి కట్టారు. రిచర్డ్‌మిల్లరుగారు డాక్టరుగా చికిత్స చేస్తూ పెద్దఆపరేషన్ చేయాలి. కాలు తీసివేయు ప్రమాదముంది. కాళ్ళు పొడవులో తేడా వల్ల ఎన్నిటికీ కుంటే వాడిగా మిగిలిపోతాడు అన్నారు. 1977 జూలై 22 తారీఖున మూడవ సారి ఆస్పత్రిలో ఆపరేషన్ చేసారు. ప్రార్థించుటకు వచ్చిన దైవజనుటకు స్థానిక పాస్టరుకు దర్శనంలో బెన్ స్వస్థతను ప్రభువు చూపించారు. చివరకు ఇల్లు చేరిన బెన్ తన కాలలో ప్రతి పని చేయుటకు ఇతరులపై ఆధారపడుట బాధగా తోచేది. ప్రార్థించుకొనేవాడు సెప్టెంబరులో స్కూలులో ప్రవేశించు సమయం వచ్చింది. మూడవ తరగతిలో ప్రత్యేక కుర్చీ సహాయంతో బడిలో కాలం గడిపాడు. అందరూ ప్రేమతో చూచేవారు కట్టు వాసనవల్ల ప్రక్కవారు అసహ్యించుకొనేవారు బాధలో ఓర్చుకొనేవాడు. దేవుని భక్తిలేని డాక్టర్ల నిరాశావాదం వల్ల తల్లి దుఃఖపడి దేవుని శక్తి నెరిగిన డాక్టర్లను

వెదకి వారిని వెంబడించారు. 1978లో జొరెడు కుర్చీకి పరిమితమయ్యాడు. షేర్‌శ్రీవ్ అనే గొప్పభక్తుడు బహిరంగ సంభవాలు నిర్వచించు సమయంలో బెన్ ఆప్రాంతం చేరి వినయంతో పరిశుద్ధాత్మను కోరి ప్రార్థించగా అద్భుత శక్తి తాకింది. అన్యభాషలలో మాట్లాడు గొప్ప ధన్యత లభించగా ఆ బోధకుని వలె గొప్పభక్తుడు కావాలని ఎంతో వాంఛతో ప్రార్థించాడు. ఒక ఆదివారం ప్రార్థనలో నుండగా బెన్ తల్లికి దర్శనములో బెన్ ఎక్స్‌రే చూస్తూ వుండగా 3 అంగుళాల ఎముక అమరి యున్నట్లుగా చూస్తూ దేవుని స్తుతించుట గమనించి నిరీక్షణతో కనిపెట్టింది. దారం వంటి పాలరంగు తెల్లని పదార్థము ఆ కాలి ఎముకలో ఖాళీని పూరించుట చూచింది. కానీ 1977 అక్టోబరు 17నాటికి ఊచకర్రలలో బెన్ స్కూలులో ప్రవేశిస్తూ బాధపడేవాడు ఒక రోజు బెర్తా సండేస్కూలు ఆరాధన నడిపే భక్తిగల పాస్టరమ్మగారి ప్రార్థనా గదిలో నుండగా క్రీస్తు గొప్ప ప్రసన్నత ఆవరించుట గమనించారు క్రీస్తు స్వయంగా లేచి  ప్రతి వ్యక్తిని తాకుట బెర్తాకు 1957లో క్రీస్తు దర్శనము మరలా లభించింది. ఆమె మోకాళ్లపై ప్రాకుచూ బెన్ స్థలాన్ని చేరి కన్నీటితో ప్రార్థించుట ఆరంభిం చింది. సన్నగా వణికే చేతులలో బెన్ కాలిని తాకింది అణుబాంబును మించిన శక్తితో ఆ క్లుప్తప్రార్థన శక్తిని రేపింది. ప్రతి వ్యక్తికి క్రీస్తు బెన్ పట్ల అద్భుతం చేసారనే నమ్మకం కల్గి స్తుతించారు. కానీ ఎక్సరే చూపించాలని ఆస్పత్రికి వెళ్లగా ఆలస్యంగా వచ్చి నందున డాక్టరు కోపంతో ఎగిరిపడ్డాడు. లోనికి వెళ్లి ఎక్సరే చూచి అద్భుతమైన రీతిగా 3 అంగళాల ఖాళీ నింపబడిన క్రొత్త ఎముకను చూచి ఆవాక్కయి గట్టిగా అరిచాడు. “చాలా వింతగా ఉందండి. అమ్మగారూ అని ఆశ్చర్యపడి యేసుని ప్రార్థనలు విశ్వాసాన్ని గుర్తించారు. ఆయన చేసిన అద్భుతమునకు సాక్షమిదేనండి అన్నారు. బెన్ రెండు కాళ్లు ఒకే పొడవు కల్గి కుంటితనము పోయింది. 1983వ సంవత్సరములో 13వ తేది తనకు ఆత్మాభిషేకాన్నిఇచ్చి దేవుడు ప్రసాదించిన ప్రాంతంలో శీవ్ బ్రదరిగారి వద్ద విశ్వాస యాత్రలో దేవుని గూర్చిన విలువైన ఆధ్యాత్మక పాఠాలు నేర్చుకొనుటకు సిద్ధమయ్యాడు. బెన్ 13వ ఏట ప్రసంగము చేయుటకు మొదటిగా వేదిక చేరుట గొప్పఅనుభవం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆసేవకు వెంబడిస్తూ అమెరికాలో పలుప్రాంతాలలో సేవను కొనసాగించాడు. బెర్తాగారి సంఘంలో 50 మంది సంఘస్తుల వాద్య గంభీరమైన సేవను ఆరంభించి అనేక సంవత్సరాలు ఆసేవ కొనసాగించి ధైర్యంగా వేరు ప్రాంతాల్లో గొప్ప ప్రసంగీకునిగా నిలచాడు. అతని ఆత్మీయాభివృద్ధికి తల్లిదండ్రులు భక్తిగల ప్రోత్సాహము టీచర్లు, పాస్టర్లు ఆలంబన ఆదరణ నిచ్చినందున కృతజ్ఞత కల్గియుండేవాడు. 1990 సెప్టెంబరులో తన స్వంత సేవను ఆరంభించాడు. క్రీస్తు అందించే ఆశీర్వాదానికి శరతులుంటాయి క్రీస్తు ఔన్నత్యాన్ని



గుర్తించాలి. (మత్తయి : 32:17-19) ఆలంకాలను అధికమించాలి (మార్కొ :5:25-31) అంచును ముట్టిన చాలునన్న స్త్రీ విశ్వాసం విశ్వాసాన్ని పోషించాలి. సందేహాలన్నీ అణిచి వేయాలి. పట్టుదలతో ప్రార్థించాలి. దాటలేని నదులున్నాయా? ఎక్కలేని పర్వతాలున్నాయా? దేవుడు సర్వశక్తి సంపన్నుడు. సమర్థుడు దేవుని అద్భుత హస్తము సమస్యను సాధ్యము చేయగలదు. ఒకడు క్రైస్తవుడయినంత మాత్రాన శ్రమలు తప్పించుకోలేడు. దేవుని పరిపూర్ణ చిత్తంలో శ్రమలు విషాద ఘట్టాలు క్రీస్తు తప్పించారు. క్రైస్తవులు టీ సంచుల వంటివారు బయట పెట్టినచో పనికిరారుగానీ వేడి నీటిలో ముంచినచో కరిగిపోతారు. క్రీస్తు స్వరూపంలోకి వెచ్చని ఆయన కౌగిలిలో కరిగి రూపం మార్చుకోగలరు. (కీర్తన : 34:19) నీతిమంతులకు కల్గు ఆపదలు అనేకములు వాటన్నిటి నుండి ఆయనే తప్పిస్తారు. నీ జీవితాన్ని కుదురుగా కుదించి మంచి నిర్ణయాలు తీసుకొనుటకు సాహసించాలి. ఆటంకాలు సరిచేసికోవాలి. బెన్ జీవితము అద్భుతాల నిలయంగా దేవుడు నేడు అనేక ప్రాంతాలలో సేవ కొనసాగిస్తున్నారు. దేవుడు ప్రతి వ్యక్తి జీవితంలో ఏమి చేయగలడో తెలుసుకొనుట రహస్యంకాదు. దేవుని కొరకు క్రొత్త కార్యాలు తల పెట్టాలి కనిపెట్టాలి. అసాధారణ పరిస్థితుల్లో దేవుడే జోక్యం చేసుకోగల సమర్థుడు గొప్ప భక్తుల అనుభవాల్లో క్రీస్తులో రక్షణ ఒక శ్రావ్యమైన గానం ఎందరో జీవితాలను రక్షణానుభవంలో ప్రభావితం చేసి సమర్థులుగా అసాధరణ అద్భుత కార్యాలు చేయు దేవుడే నిన్ను నన్ను ఆయన అదేరక్తంలో రక్షించుటకు పూర్తిగా సమర్థుడు ఇతరులకు చేసిందే మనకు చేయగలరు. దేవుని చేతులు విశాలమైనవి. ఆయన క్షమగొప్పది ఆయన చేయుపనులలో దాపరికం ఉండదు. దేవుడు అందరికీ మహోపకారుడు. ఆయన కనికరమాయన పనులపై నున్నవి. అందరినీ ఉద్ధరించువాడు. కృంగిన వారిని లేవనెత్తువాడు సడలిన మోకాళ్ల బలపర్చువాడు (నిర్గమ : 15:25) నీకు స్వస్థత నిచ్చు యెహోవాను నేనే అని వాగ్దానమిచ్చిన దేవుడు మన శారీరక మానసిక రోగాలు స్వస్థపర్చి ఎక్కలేని కొండ ఎక్కించి ఘనపర్చు ప్రభువు యెహోవాయే అందరికీ ఉపకారి హల్లెలూయా.



## 26. అంగవైల్యము దేవునిసేవకు ఆటంకము కాదుగాని క్రీస్తు మహిమ కొరకేనని గ్రహించాను.

**- థామస్ రెడ్డి**

(యెషయా : 6:1,2) ప్రభువగు యేహోవా ఆత్మ నామీదికి వచ్చియున్నది. నలిగిన హృదయము గల వారిని దృఢపరచుటకు దుఃఖక్రాంతులను ఓదార్చుటకు భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త మును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. అనామకార్ధ క్రైస్తవ జీవితము నా బాల్యమంతా హిందూ సాంప్రదాయాలనుండి క్రీస్తును నమ్మిన నామకార్ధ విగ్రహాలు నమ్మే కుటుంబంలో నుండి విడిపించబడి ఆచారాలు పాటించే క్రైస్తవునిగా పెరిగాను. నా పేరు థామస్‌రెడ్డి కె.ఎన్., నా భార్యపేరు కృపావతి. క్రీస్తును వెంబడించువారి విశ్వా సము నిరీక్షణ ప్రేమను గూర్చి గుర్తించలేదు గానీ క్రైస్తవులకు హిందువులకు జీవిత విధానములో గుర్తించే తేడాలేమీ లేవని తలంచాను. అందరూ లోకాశలు గొడవలు వ్యసనాలు కల్గియుండుటచే మతముపట్ల ఏమాత్రము ఆసక్తి చూపలేదు. 1968వ సంవత్సరములో నాకు సేల్స్ ఇంజనీరుగా మంచి ఉద్యోగము ఉండేది. ప్రముఖ పేరున్న ఎలక్ట్రిక్ డిపార్టుమెంటులో మంచి జీతముగల ఉద్యోగిగా స్థిరపడ్డాను. నాకు చాలా డబ్బు సంపాదించి చాలా గొప్పవాడిని కావాలనే తపన ఉండేది. ధనాశ సమస్త కీడులకు మూలమని గ్రహించలేని అవివేకిగా జీవించాను. నా జీవితంలో తృప్తిలేక ప్రవేటుగా వ్యాపారం చేస్తూ మరెంతో డబ్బు సంపాదించాలని వెఱ్ఱివాడివలె తలంచాను. అంతర్జా తీయ విమాన యంత్రాల వ్యాపారం చేయదలచాను. నాతలంపులు మీతలంపులవంటివి కావని దేవుని మాట నెరవేరింది. నా జీవితం పట్ల దేవునికి ప్రత్యేక ప్రణాళిక ఉందని తెలిసింది. చెక్కని పాలరాతిలో దాక్కున్న సౌందర్యము కనబడాలంటే శిల్పిరావాలి. పరమశిల్పి అయిన దేవుని చేతిలో సుత్తి దెబ్బలు ఉలిచే చెక్క ఆబాధలన్నీ మనలో సౌందర్యాన్ని వెలికితీయడానికేనని గ్రహించాలి. ప్రమాదంలో ప్రయోజనము ఉంది నా జీవితంలో గొప్ప మలుపు ఎదుర్కొన సెప్టెంబరు 4వ తేదినీ మర్చిపోలేను. ఆరోజు స్కూటరుపై వెళ్ళుచుండగా నా వంటిలో నరాలన్నీ బిగుసుకోని పోయాయి. హఠాత్తుగా రోడ్డుపై పడిపోయాను. నాతో పాటు మరొక స్నేహితుడు స్కూటరులో నాతోపాటే ఉన్నాడు. నా పరిస్థితి చూచి వెంటనే నన్ను ఆస్పత్రిలో చేయించాడు. అది కింగ్ జార్జి ఆస్పత్రి కనుక ప్రముఖ డాక్టర్లు పరీక్షలు చేసి నా రెండు చెవులలో ఇన్‌ఫెక్షన్ ఉందని గ్రహించారు. ఏదో భయంకర ధ్వనులు ఆరంభమయ్యాయి. ఆ ప్రతి ధ్వనులహోరు సరిగ్గా 6 నెలలు సాగింది. ఆతర్వాత పూర్తిగా చెవిటివాడనయ్యాను. ఆతర్వాత పంచేంద్రియాలు పని చేయుట సన్నగిల్లింది. ప్రముఖనరాల నిపుణులు చెవి, ముక్కు, గొంతు పరీక్షించే డాక్టర్లు చికిత్స ఆరంభమయింది. 10 రోజులు డాక్టర్ల చికిత్స తదనంతరము హైదరాబాదు చేరాను. చాలా ఖరీదుగల మందులు వాడిననూ ఫలితము



శూన్యము. నా పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. నా చెవులలో శబ్ధాల స్థితి అధికమై సహించ లేనంత సహించలేనంతగా నన్ను బాధించసాగింది. విపరీతమైన శ్రమకు గురైపోయాను. మనస్సుకు శాంతిలేదు. అకస్మక బాధవల్ల ఆత్మహత్య చేసికోవాలనే నిరాశ ఆవరించింది. కాని సైతాను తంత్రాలన్నీ గమనించి సంరక్షించే క్రీస్తు అన్ని బాధలనుండి తప్పించి ఆయన ప్రణాళిలలతో నన్ను తనుకోరిన పరిచర్యకై సిద్ధపరుచుచున్నారని తీరిగ్గ గ్రహించాను. ఆ శ్రమలో క్రీస్తు పాదాలను ఆశ్రయించాను. "ప్రభూ నీవే నాకు దిక్కు ఏ ఆధారమూ నాకులేదు. నిన్నే ఆశ్రయించాను. కనికరించండి "అంటూ విన యంతో దేవుని సన్నిధి చేరాను. నన్ను ఆదేవుడు రక్షిస్తే ఆయననే సేవిస్తాను లేదా ఆయ నకు దూరంగా బ్రతుకుతాను. ఆధృఢ నిశ్చయతతో 1968 డిసెంబరు 18 ఈరీతిగా ప్రార్ధించి దేవుని చిత్తమే జరిగించవలసినదిగా కోరాను "ప్రభూ మానాన్న నమ్మిన క్రీస్తును నేను ఆచారంగానే నమ్మాను. క్రైస్తవుడనే కానీ నాకానాడు ఏ శ్రమలూలేవు. నీ బైబిలులో సత్యదేవుడవని నమ్ముతారు. నన్ను నీవు స్వస్థతపరిస్తే ఔను అని తెల్పాలి లేదా నో అని తెల్పాలి. నీ చిత్తము స్పష్టంగా నీవు తెలియపర్చాలి. లేనిచో నీవు కూడా అన్యులు ఆరాధించే మూగవి గ్రహాలతో సమానంగా భావిస్తాను. నాకు నీవు ఆశాభావా న్నిచ్చి ఔనని జవాబు నీ నుండి పొందగల్గితే నా జీవితమంతా నీ సేవ చేస్తాను. నాకు నీ సత్యం తెలుసుకోవలని ఆశిస్తూ నిరాశలో గడిపే ఓర్పులేదు. ఈ మానశిక ఒత్తిడితో జీవించుట నాకు చాలా కష్టంగా ఉంది. మరణమే నాకు శరణము ఈ పార్ధనా భావా లతో నాలుగు గంటలు వేచియున్నాను. సజీవుడైన మార్గం సత్యమైన క్రీస్తు నా చెంత చేరారు. ఆయన గొప్ప సన్నిధి నేను గ్రహించగల్గాను. ఆ అద్భుత ఉనికి వల్లనా పాపజీవిత బాంధము బ్రద్ధలైంది. ఒక్కొక్క పాపాన్ని బాల్యం నుండి క్రీస్తుకు వ్యతిరేఖముగా జీవించిన పరిస్థితులన్నీ దేవుని ముందు వినయంతో ఒప్పుకున్నాను. నా హృదయంలో నున్న అపవిత్రత క్రీస్తు రక్త ప్రవాహంలో శుభ్రపరచబడినది అనే నిశ్చయతకల్గు వరకూ కన్నీటితో ప్రార్ధించాను గొప్ప శాంతినాలో చేరింది. ప్రభువుతో మాట్లాడాను ప్రభువా ఇప్పుడు నేనేమి చేయాలి? నన్ను నమ్ముకో నీవు స్వస్థత సేవ రక్షింపబడి స్వస్థత పొందగలవు తక్షణమునా రక్షకునిగా స్వస్థపరచు (యెషయా : 53:5) దేవుడినా ఆశ్చర్యకరుడు ఆలోచనకర్తగా అంగీకరిస్తూ ఆయన దెబ్బలచే స్వస్థత అందుకున్నాను. నా భయంకర వ్యాధి శ్రమ నుండి మెల్లగా చూపు పొందుట చెవిలో శబ్దాల ఉనికి నుండి కోల్పుకున్నాను. నా చెవులు వినబడుట అనే అంగవైకల్యం అట్లే నిలిచి ఉంది. ఎందుకీ బాధలు నాలో మిగిలి ఉంచారు? సర్వజ్ఞుడు సృష్టికర్తను ఎట్లు ప్రశ్నించ గలను? ఆయన జ్ఞానం అనంతమైనది. ఆయన తెలివైన నిర్ణయము నా హృదయానికి గోచరంగా లేదు కానీ

నీనొక గొప్ప సాక్షిగా నేడు అనేక వేలమంది అసహాయములకు అండగా నిలుపి అమూల్యమైన సేవలద్వారా ప్రపంచంలో అనేక ప్రాంతాలు చూడలేని వారికి గొప్ప విమోచనకై నా జీవితాన్ని అద్భుతంగా సిద్ధపరిచారు హల్లెలూయ రక్షణ స్థిరత పొందాక నా చెవులు సరిలేకపోయినా నా జ్ఞానము నా ఆరోగ్యము తిరిగి పొందుకున్నాను. నా మంచి పి. డబ్ల్యూడి లో గవర్నమెంటు ఉద్యోగాన్ని తిరిగి చేయుటకు సంతోషించాను ఉద్యోగము చేయుచునె దేవుని పనిని కొనసాగగించాను. దేవుడు మహాత్మము గల వాడని కీర్తించి సాక్షమిచ్చేవాడిని. నన్ను సంపూర్ణ సేవ చేయాలని నన్ను సేవకై స్పష్టంగా పిలిచారు. ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి సందేశాలు పంపుటకు క్లిష్టమయిన పరిస్థితుల్లో నేర్పు, ఓర్పుతో సృజనాత్మక శక్తితో క్రొత్త పద్ధతులని అన్వేషించి భాషకు లిపిని కల్పించి గ్రుడ్డివారికి ప్రత్యేక బొడిపల ద్వారా అక్షర మాలను సులభపద్ధతిలో నేర్పించుటకు తర్ఫీదు పొందాను. ఈ పరిస్థితుల్లో నూతన పద్ధతులను నేర్చుకోదలచి గ్రాడ్యుయేటు కోర్సులకై అమెరికాలో ప్రవేశము కొరకు ఉపవాసంతో ప్రార్థించి కనిపెట్టాను. అమెరికాలో తర్ఫీదు సేవ అద్భుతముగా నాకు అవకాశము కల్గింది. అమెరికా పద్ధతిలో సంజ్ఞలలో భాష నేర్పు విధానాలన్నీ క్షుణ్ణంగా నేర్చుకొని పట్టుభద్రుడనయ్యాను. 1979వ సంవత్సరము టెంపిల్ డెఫ్ కాలేజీ కాన్సాస్ సిటీలో ముస్సోరి రాష్ట్రంలో చదువు దిగ్విజయంగా సంపూర్తి చేసికోగల్గాను. నేను నీ నోటికి తోడైయుండి నీవు ఏమి పలుకవలసినది నేను బోధించెదను. ఈ మాటలు నాలో చాలా మార్పుకల్గించాయి. దేవుని సృష్టిమైన నడిపింపు నాకు ప్రోత్సాహాన్ని ఆనందాన్నిచ్చింది. "ప్రభూ నీకృపనాకు చాలు బధిరుడనై భక్తితో భయంతో నీ చిత్తము నెరవేర్చుటకు సిద్ధంగా ఉన్నాను. నీవేనా చేయిపట్టుకొని నడిపించండి ఆరీతిగా 1974 జూన్‌లో నా ఉద్యోగ బాధ్యతలన్నీ విరమించుకొని దేవుని సేవార్థము సంపూర్ణ పరిచర్యకు తలపడ్డాను. నా చెవి పరిస్థితిని అలక్ష్యము చేసాను. బధిరిడనైనను మోషెవలె నాకు తోడుండు దేవుడు నన్ను అద్భుతములు చేయించునని నిరీక్షించాను. నా నమ్మకాన్ని ప్రేమించి గౌరవించి అనేక వేల మిలియన్ల అసహాయులకు బధిరులకు మోషెవలె నాకు తోడుండు దేవుడు నన్ను అద్భుతములు చేయించునని నిరీక్షంచాను. నా నమ్మకాన్ని ప్రేమించి గౌరవించి అనేక వేల మిలయన్ల అసహాయులకు బధిరులకు గ్రుడ్డి వారికి సహాయము చేయు ధన్యతనిచ్చారు. పుస్తకాలు కరపత్రాలు 18 విభిన్న భాషలలో అందుబాటులో నుండు నట్లు దేవుడే నాకు సమర్థత నిచ్చి నడిపించారు. నాకున్న రెండు చెవులు వినబడని అంగవైకల్యము బట్టి కన్నీటితో అంగలార్చాను. ప్రభువా నేనెట్లు నీసేవ చేయగలను? నా మనవి నీవు అంగీకరించలేదు. నా సాకులన్నీ అలక్షము చేసావు నా ఉద్యోగం



ఎలా మానుకోగలను? అని పార్థించాను దేవుడు చాలస్పష్టంగా వాక్యరూపంలో మాట్లాడారు. (నిర్గ : 3:11) మోషెవలె నీవు కూడా అంగవైకల్యం గలవాడవైన అతను నత్తివాడయితే నీవు చెవిటివాడవు నీవలె అతను కూడా పనికి రానివాడనన్నాడు. అది అసాధ్యమైన పనియైనను నేను తోడుగా ఉండి నడిపించాను. నిన్ను కూడా నడిపిస్తాను. మోషె మాటలు గమనించు. (నిర్గ : 4: 10) "నేను మాటల నేర్పరిని కాదు నేను నోటి మంధ్యము నాలుక మందము గలవాడను అని చెప్పగా దేవుడే జవాబిచ్చాడు. యెహోవా మానవునకు నోరిచ్చిన వాడు ఎవడు? 18 విభిన్న భాషలలో అక్షరమాల సృజనాత్మక శక్తితో కనుగొనుట నేర్పుతో ప్రతిభనిచ్చి నడిపించిన నాదేవుడు మహిమకు స్తుతికి యోగ్యుడు. అమెరికాలో సుఖాలన్నీ వదలుకొని ప్రజాసేవార్థము ఇండియా తిరిగివచ్చి 1983లో రామానంతపూరులో రెసిడెన్షియల్ స్కూలు చెవిటి వారికి స్థాపించుటకై ప్రయాసపడ్డాను. దేవుని హస్తము ఉన్నవాడను అనువాడగు దేవుని అభయము నాకుంది ఊరకుండి నేనిచ్చు రక్షణను చూడమన్న దేవుని పిలుపును పాటించాను. క్రొత్త పథకాలు ద్వారా సమగ్రంగా సమర్థంగా దేవుని సేవలో సాగిపోతున్నాను. అమెరికా, కెనడా దేశాలను 4 సార్లు దర్శించి నేను తలపెట్టిన సేవా సంస్థలన్నీ ఆటంకాలేమీ లేకుండా జయకరంగా దేవుడే నాతో నుండి చేయించుచున్నారు. నిశ్చలంగా ఉంటే మన అంతరంగంలో శాంతి నిండుతుంది. మనం ముందుకు సాగాలంటే శ్రమలు వత్తిడులు అవసరము. దేవుని మాటనుబట్ట నన్ననుసరించు నిన్ను సరిచేస్తాను. నామాటలు పరికిస్తాను. కరుణకు పాత్రుడిగా చేస్తాను. ఈ మాటలు నాకు ఆదర్శం నాకొరకు ప్రార్థించండి. దేవునికే మహిమ ఆమెన్.



## 27. ఎన్నికలేని నన్ను ఎతైన స్థలములో నిలిపి ఆశీర్వదించిన ప్రభువునకు కృతజ్ఞత కల్గియుంటాను

**- రామ్ దాస్ విశాల్ కుమార్ అమెరికా**

(కీర్తనలు : 116:13) నేను అడిగిన ప్రతి ప్రార్థనను ఆలకించి జవాబిచ్చి ప్రేమించిన నారక్షకునికి ఏమి చెల్లించగలను? "రక్షణ పాత్రను చేత పుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చేసెదను" ప్రభువు నామములో మీకు శుభములు నా పేరు విశాల కుమార్ మాది అసలు ప్రాంతము హైదరాబాద్. నేడు అమెరికాలో జీవిస్తున్నాను. నా జీవితంలో దేవుడు చాలా మేలులు చేసారు. అనామక వ్యక్తిగా జీవించిన నన్ను క్రీస్తు ప్రేమించి నన్ను గొప్పగా స్థిరపరిచినందుకై ఆయన చేసిన ఉపకారములన్నీ ఇతరులతో

పంచుకొని క్రీస్తుకై సాక్షిగా ఉండాలని ఎప్పుడూ ఆలోచించేవాడిని. ఈ సాక్షం రూపమున ప్రభువు నాకోరిక నెరవేర్చినందుకు సదా దేవుని స్తుతిస్తున్నాను. నేను ఎన్నో సార్లు దారి తప్పితిరిగిననూ క్రీస్తు చల్లని దయగల హస్తము చాచి నన్ను రక్షించి బండపై నా అడుగులను స్థిరపరిచారు. చాలాసార్లు నా బాల్య జ్ఞాపకాలు నాకు చాల ఇష్టము. మా నాన్నగారి భక్తి ప్రభావము ఆయన ఆశయాలు నాకు చాలా ప్రభావం కల్గించాయి. మానాన్న కన్నడ ప్రాంతమైన భీదర్ హైదరాబాదులో స్థిరపడ్డారు. అమ్మ సువర్ణమాల తెలుగు స్త్రీ అయినను వారి అన్యోన్య ప్రేమ ఫలితంగా ఆరు మంది సంతానంతో ఎంతో భక్తిగల జీవితం నిత్యము దైవధ్యానము కుటుంబ ప్రార్ధనలు, ప్రార్థనా సమావేశాల్లో ప్రసంగించుట చుట్టు ప్రక్క పల్లె ప్రజలకు సువార్త సేవ చేయుట ఒక సంఘము నిర్మించుట ద్వారా ప్రముఖ విశ్వాసిగా నాన్నకు మంచి పేరుండేది. మాకు అమ్మప్రేమ చాలా కొన్ని సంవత్సరములు మాత్రమే దొరికింది. నా వయస్సు 8 సంవత్సరాలు ఆఖరి నా తమ్ముడి వయస్సు 5 సంవత్సరాలు సమయంలో క్షయ వ్యాధితో అమ్మ మరణించింది. అమ్మ పని చేసికోలేని సమయంలో మానాన్న తోబుట్టువుల సలహామేరకు మేమంతా మెథడిస్టు స్కూలు హాస్టలులో చేరాము అమ్మ అకస్మాత్తుగా డిసెంబరు 18వతేది ప్రభువు సన్నిధి చేరగా భుస్తాపనకై అందరము హాస్టలు నుండి ఇల్లు చేరాము. అమ్మలేని లోటు నాన్న తీర్చేవారు. ఆహారము సిద్ధపర్చుటలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ హాస్టలు నుండి వచ్చిన మాకు రోజూ రుచిగల జొన్న రొట్టెలు 10పైగా చేసి మంచి కూరలతో పెట్టిన జ్ఞాపకాలు మరువలేను. 1959లో పిల్లల సంరక్షణకై మరలా రూత్ అనే స్త్రీని పెండ్లి చేసుకున్నారు. ఆమె మంచి విశ్వాసి కుటుంబ ప్రార్ధనలు ఏనాడూ మరువలేదు. అతి ప్రేమ ఆప్యాయతతో మమ్ము ఆదరించింది. వారికొక పాపపుట్టింది. మొత్తము ఏడుగురు తోబుట్టువులతో బాల్యం ఆనందంగా గడిచింది. నాన్న చాలా మంచి సలహాలిచ్చేవారు. పిల్లలారా దేవుని సేవకుడిగా ఈవూరి ప్రజల మధ్య విమర్శలు లేకుండా దైవభక్తిని కాపాడుకున్నాను. "నీ పెంపకంలో లోపముంది నీ పిల్లలు చెడు ప్రవర్తన కల్గిఉన్నారనే మాట నేను వినరాదు. దేవుడు సర్వశక్తి వంతుడు ప్రతి అవసరము తీర్చగలడని నమ్మి ఆయనను ఆశ్రయించి ప్రార్థించాలి. ప్రతి దినము బైబీలు చదివి ప్రార్థన క్రమంగా చేసికోవాలి. నా మాటను మర్చి పోరాదు. నా బాల్యముతో సండే స్కూలులో సేవ చేసేవాడిని మా నాన్న ఒక కన్నడ సంఘం స్థాపించారు. ఆరాధన తర్వాత చిన్న పిల్లలకు మాఇంట్లో సండే స్కూలు నిర్వహించునప్పుడు నేను ఇంటి వద్ద చుట్టు ప్రక్కల నివసించు వారిని చేరదీసి టీమ్‌తో కలిసి మంచి పాటలు బైబీలు కథలు చెప్పేవాడిని. దేవుడు నన్ను వాడుకున్నారని గుర్తుగా చాలా సంవత్సరాల తర్వాత 2005లో ఇండియాలో



ఒక ఉజ్జీవ సభలో ప్రసంగీకుడు హెన్రీ కన్పించాడు. నేను మొదటి వరుసలో కూర్చోని శ్రద్దగా ఆయన ప్రసంగం విని ముచ్చట పడ్డాను. ఆతర్వాత నన్ను కలిసినప్పుడు "హెన్రీ నీవు మంచి బోధచేయు భక్తుడిగా అద్యంత ప్రతిభ గల ప్రసంగీకునిగా దేవుని సేవించుట చూచి చాలా సంతోషిస్తున్నాను. "అన్నా విశాల్ ఇది నీవు నేర్పిన విద్యయే బాల్యములో మీ ఇంటిలో నేర్పిన బైబీలు కథలు ఆత్మీయసత్యాలు విన్న రోజుల్లో దేవుని పై ప్రేమ అంకురించి ఫలించి పెద్ద వృక్షంగా ఎదిగి ఫలించింది. అంతే అన్నాడు నేను చాలా సంతోషించి దేవుని స్తుతించాను దేవుని వాక్యము రెండంచుల ఖడ్గము అది ప్రసంగించు వారికన్నా వినువారిపై దాని అనుగ్రహం ప్రభావము అధికంగా ఉంటుందని నమ్మాను కక్షచేతగాని మిష చేతగాని వాక్యం ప్రచురించవచ్చుగానీ స్వీయ జీవితంలో లోపాలు ఉండవచ్చు. పెద్దవాడినయ్యాక లోకాశలు నన్ను చాలా ఆకర్షించాయి. మానాన్న అమ్మల వద్ద భక్తిని పాటిస్తూ బయట తిరిగే రోజుల్లో అల్లరితో కూడిన అటపాటలు, సినిమాపిచ్చి, స్నేహితులు, అమ్మాయిలతో సర్దాగా కబుర్లు చెప్పుఅలవాటుండేది. త్రాగుడు చెడ్డ అలవాట్లు రాకుండా దేవుడే కాపాడాడు. చదువు నిమిత్తము మానాన్న గోర్డెన్ దంపతులు నిర్వహించిన మంచి క్రైస్తవ సంస్థతో ప్రవేశము కల్గించిన అనుభవం నన్ను పూర్తిగా మార్చింది. వారి భక్తి జీవితము ప్రేమ వారు నేర్పిన సువార్త నన్ను ఆకర్షించింది. అవి జైరాబాదు స్కూలులో తరచుగా ఉజ్జీవ సభలను నిర్వహించేవారు. వారి పాటలు వాక్యబోధన ద్వారా నాలో ద్వంద్వ జీవితము క్రీస్తుకు వ్యతిరేఖముగా నున్న జీవితం గూర్చి పశ్చాత్తాపంలో క్రీస్తు సిలువను ఆశ్రయించి పాపవిమోచన రక్షణానుభవాన్ని పొందాను ఆనాటి నుండి శరీరేచ్ఛలపై సంపూర్ణ జయాన్ని పొంది దేవుని చిత్తమునకు లోబడుటకు ఆరంభించాను. ప్రముఖ విశ్వాసులు ఆరాధించే హెబ్రోను సహవాసంతో నీటి బాప్తీస్మ అనుభవాన్ని పొందాను. ఆసక్తితో విశ్వాసయాత్ర ఆరంభించాను. మరలా సైతాను నాలో క్రియ చేసాడు. మెల్లగా లోకంలోనికి సాగింది. నా హృదయంలో పునాది లేని భక్తి వల్ల రాతి నేలను పడిన విత్తనము వలె మన్ను కొంచెమె ఉన్నందున వేరు లేక ఎండిపోయినట్లు యవ్వన కోరికలతో అమ్మాయిల వేటకై సమయాన్ని వెచ్చించసాగారు. అప్పుడు నేను ఇంటరు పాసయ్యాను. పైచదువులు చదివించే ఆర్థికస్తోమత లేదు. వాటర్‌వర్క్ డిపార్టుమెంటులో ఫిల్టరుగా చెరాను. కొద్దిగా డబ్బులు చేతికందుతున్నాయి. నేనే స్థితిలో నున్న మా దేవుని కన్నులు సంవత్సరాది మొదలు అంతము వరకు గమనిస్తునే ఉంటాయని గ్రహించలేదు. ఎన్ని పొరపాటులు చేసిననూ దేవుని సన్నిధిలో పశ్చాత్తాపపడు హృదయముండేది. మానాన్నగారి సలహా మేరకు మేమంతా ఎవ్వరము లోతైన పాపాలజోలికి పోలేదు. పవిత్రత కాపాడుకోగల్గాము

మత్తు పానీయాలు, సిగరెట్లు అనగా మాకు తెలియదు. దేవుడే మా అమ్మనాన్న ప్రార్ధనలు అనే కంచెమా అందరి చుట్టూ ఉన్నాయి. అవే మమ్ములను సంరక్షించాయి. దానికై ఎల్లప్పుడూ కృతజ్ఞతకల్గి ఉంటాను. 1974లో మంచి ఉద్యోగం పొందాక మంచి భార్య కావాలని. ప్రార్ధించుకోనేవాడిని చాలా మంది యవ్వనములో నున్న స్త్రీల పరిచయాలు చర్చిలో స్నేహితులద్వారా కల్గుటవల్ల సినిమాల పిచ్చి ఆరంభమయింది. అయితే ఎవరినీ పూర్తిగా ఇష్టపడేవాడిని కాదు. 1994 సంవత్సరములో నా స్నేహితుడు అన్నయ్య డేవిడ్, మణి అనే అమ్మాయి అందమైనది అమాయకురాలు చిన్న తరగతి చదువుచుండగా పరిచయమైంది.

**వివాహము దైవభక్తి :-** ఒక రోజు మణి అనే అమ్మాయి ఇంటికి వెళ్ళి సినిమాకు రమ్మని ఆహ్వానించాను. ఆ అమ్మాయి ఇష్టపడలేదు. కానీ వారి కుటుంబం అంతా నేను ఆమె బంధువుల స్నేహితుడనని చాలా ప్రేమగా గౌరవంగా చూచుటవల్ల ఆమె కాదనలేక పోయింది. చాలా అణకువగల అమ్మాయి. చివరకు సినిమా అయిపోయి బయట నిలిచి నేను సైకిల్‌లో మా ఇంటికి ఆమె బస్సులో ఆమె ఇంటికి వెళ్ళాలి. జనాలలో కలిసి ఆమెకు దారి తెలియక ఆమె బస్‌స్టాపులో నాకు కన్పించలేదు ఆమెను ఇంటికి క్షేమంగా చేర్చుబాధ్యత నాదేగనుక చాలా దుఃఖపడ్డాను. నా ఖంగారు చూచి అందరూ ఆశ్చర్యపడి పోలీసురిపోర్టు ఇవ్వాలన్నారు. ఆ సమయంలో నా పరిస్థిలిని బట్టి నాతండ్రి నాకు నేర్పిన ప్రార్ధన చేసి ప్రభువా నేను అల్లరితో కూడిన సినిమాలు చూచుట తప్ప నీకు వ్యతి రేఖంగా పాపం చేస్తున్నానని క్షమాపణ నేడు వేడుకుంటున్నాను. పరాయి అమ్మాయితో సినిమాకు వచ్చుట తప్ప ఆ అమ్మాయి దొరికితే నేను చిన్నమ్మాయి అయినా ఆమెను నేను పెండ్లిచేసుకొని మంచిగా జీవిస్తాను. నాకీశోధన తప్పించండి అని ప్రార్ధించాను. నా ప్రార్ధన ఆలకించి నా కండ్లు తెరచి చూచు సరికి మణి నవ్వుతూ ఎదురయింది. దేవుడు నాకై నిర్ణయించిన భార్య తప్పక మణి అని నమ్మాను. అయితే మా అన్న పెండ్లి ఇంకా కాలేదు. సాంప్రదాయంగా భక్తిగల అమ్మాయి కోడలు కావాలనే మానాన్నను ఒప్పించాలి. మణి గతం చాలా పేదస్థితి తండ్రి దగ్గర లేని పెంపకము తగిన చదువు లేదు. భక్తి జీవితం గూర్చి సరిగ్గా తెలియదు. ఈ పరిస్థితులలో నా మనస్సులో మాట సూటిగా మణితో చెప్పాను. మణి దేవుని ప్రార్ధించిన రీతిగా నిన్ను పెండ్లి చేసికోవాలని నిర్ణయించుకున్నాను. మారుమనస్సు అనుభవము మా ఇంట్లో ముఖ్య అర్హత నీవు తప్పక హెబ్రోను యూత్ క్యాంపులో దేవుని గూర్చి తెలిసికొని ప్రార్ధనలో కనిపెట్టు ప్రభువే మార్గం చూపించగలరని నా విశ్వాసమును బట్టి మంచి సలహాఇచ్చాను. నా మాటలన్నీ మన్నించి నేను కోరినట్లే హెబ్రోను మీటింగులో



మారుమనస్సు పొందింది. ప్రభువు దర్శనము పొంది ఆమె తల్లితో పాటు నీటి బాప్తిస్మము పొందింది. ఆరోజుల్లో మా పెద్దయ్య పెండ్లి మాటలు జరుగుచుండగా ఏస్థలంలో వివాహము చేయాలో జరుగు నిర్ణయాలలో విభేదాలు కల్గాయి. మానాన్న కోపంలో పెద్ద వానిపెండ్లి ఆపి, నాపెండ్లిని నిర్ణయించిన తేదీ 10 రోజుల్లో పిల్లను వెదికి వెంటనే చేసేస్తాను అని అరచాడు. నాతో విశాల్ నీ దృష్టిలో ఎవరైనా అమ్మాయి ఉంటే చెప్పు అన్నాడు. ఇది దేవుడే మాఇద్దరి వివాహానికి సిద్ధపాటుకల్గించారని నామనస్సులో శాంతి కల్గింది. మణి వివరాలు చెప్పగానే మా బంధువులతో ఆమె ఇంటికి వెళ్ళాము. అకస్మిక రాక వల్ల మణి తల్లి ఖంగారుపడింది. డబ్బు వద్దు, మాకు అమ్మాయి చాలు. కట్టుబట్టలతో మీరు వచ్చి పెండ్లికి ఒప్పుకుంటే చాలు అన్నారు. ఆరీతిగా దేవుడు మా వివాహము చేసారు. కానీ వివాహంలో దీవించినట్లు దీవించారు. 1976 సంవత్సరంలో ఈ గొప్ప అనుభవం తర్వాత 6నెలలలో అన్నయ్య కోరిన అమ్మాయితో వివాహమయింది.

**సంతానము పొందుట అద్భుతాలు :-** ఒక రోజు పెండ్లిఅయిన 6నెలలలో చాలా ఆలస్యంగా ఇల్లు చేరాను. నా భార్య నిలదీసి కారణము కోరింది. చనిపోయిన అమ్మ జ్ఞాపకం వచ్చి ఆమె సమాధి వద్ద ప్రార్ధించిన వచ్చానని తెల్పాను. నేను ప్రార్ధించి మాటలు కూడా చెప్పాను. సమాధిపైనున్న పేరు సువర్ణమాల అది మాఅమ్మ పేరు నా ఎనిమిదోవ ఏట నేను అమ్మను కోల్పోయాను. ప్రభువా నాకు నీవు ఆడపిల్లను ప్రసాదిస్తే నేను మొదటిగా మా అమ్మ పేరు పెట్టుకుంటాను. వెంటనే మాభార్య చెప్పిన విషయం నన్ను ఆశ్చర్యపర్చింది. మీకు శుభవార్త నేను గర్భవతినని ఈ రోజే తెలిసింది మీరు ప్రార్ధించినట్లు మీ అమ్మ గారి పేరేపెడదామండీ అంది. నేను మౌనంగా స్తుతించాను మొదటి అద్భుతము సినిమా హాలువద్ద ప్రార్ధన ద్వారా భార్యను మణిని పొందుట రెండోవది ప్రార్ధన ద్వారా ప్రధమ పత్రికను అమ్మ పేరుతో పొందాను ఈరీతిగా సాగిన మా జీవితంలో నా స్నేహితులు ఒకసారి విశాల్ నీవు అమ్మాయిల వెంట పడి అల్లరి చేసే వాడివి. నీకు ఆడపిల్లలే పుడతారులె అన్నారు. ఎందుకో ఆవిషయంలో మరలా ప్రార్ధించాను. ప్రభువా ఈ నింద పోవాలంటే నాకు బాబుపుట్టాలి. అదేరీతిగా మరుసటి సంవత్సరంలో ప్రార్ధించిన రోజు నా భార్య మరలా అదొక అద్భుతమే, నేను మరలా గర్భము ధరించాను. కడుపులో బిడ్డ గతంవలెకాక రివర్సులో తిరుగుచున్నట్లుంది. మగపిల్లవాడని నమ్ముతున్నానండి అంది. అదే రీతిగా జన్మించగా జాన్‌బన్యన్ అని మానాన్న పేరు పెట్టాము. ఇది మూడవ అద్భుతము. ఆతర్వాత రెండు సంవత్సరముల తర్వాత నాల్గవ అద్భుతముగా 1980లో జాషువా జన్మించాడు. నాల్గవ అద్భుతము చేరుటకు ముందుగా ఎన్నో కఠిన పరిక్షలు ఉద్యోగంలో ఎదుర్కున్నాను. దేవునికి చాలా సన్నిహితంగా జీవించాలని ఆశించాను.

అదే రోజు నాభార్య మరలా మూడవ సారి గర్భం ధరించానని తెల్పగా ఆశ్చర్యపడ్డాను. మగపిల్లవాడే కల్గాడు. యేహోషువా (జాషువా) అని పేరు పెట్టాము. ఆతర్వాత అదే మాట నెరవేరుస్తూ థియాలజీ చదివించాము. 1974లో మణిని శ్రద్ధగా పెంచిన అక్కయ్య అమెరికాలో నర్సుగా స్థిరపడి మాకు ఇమిగ్రష్న్ ద్వారా మా కుటుంబాన్ని ఆహ్వానించింది. ముందుగా విజటరుగా నా భార్య మణి చిన్నబాబు 2 సంవత్సరాల వయస్సులో ఎడబాటుతో ఇద్దరి పిల్లల పెంపకంలో నేను దేవునిపై ఆధారపడి జీవించాను. విరామకాలములో దేవుని సేవ చేసే వాడిని పాప పెద్దదవుతుందని భార్య 1992లో నా భార్యతో పాటు ఇండియా చేరింది. ఆతర్వాత కుటుంబమంతా అమెరికాకు ప్రయాణమయ్యాము. నా తండ్రి మంచి  సందేశమిచ్చారు. నేను కన్నడ ప్రాంతంనుండి ఇక్కడ స్థిరపడి దేవుడినే ప్రేమించి స్థిరపడ్డాను. నీవు అమెరికాలో కుటుంబ ప్రార్థన నిర్లక్షం చేయకు బిడ్డలను భక్తిలో పెంచు అమెరికా ప్రవేశము విశ్వాసయాత్ర అమెరికా ప్రవేశం గొప్ప సాహసయాత్ర అబ్రహామును పిలిచిన పిలుపు గుర్తుకు వచ్చింది. ఏమీ తెలియని ప్రాంతంలో క్రొత్త వ్యక్తులతో జీవనం ఆరంభం అయింది ఇక దేవుడే మాకు తోడుగా ఉన్నారు. మా వదినగారు భర్త డేవిడ్‌గారు మమ్ములను కారులో విమానాశ్రయం నుండి తీసుకొని వారింటిలో కొంతకాలముంచారు. మార్గంలో చాలా అందమైన ప్రకృతి దృశ్యాలు చూస్తూ సుందరమైన చర్చిని చూచాను. అహా! దేవుని ఆలయం ఎంత బాగుంది నాకు ఒక ఇల్లు దీని సమీపంగా ఉంటే ఎంత బాగుంటుంది. ప్రభువా నాకోరిక నెరవేర్చగలరా? అనిచిన్నగా ప్రార్థించుకున్నాను. డేవిడ్‌గారు నా పరిస్థితి చూస్తూ మీ భార్య మణికి కూడా ఇదే చర్చి చాలా ఇష్టము. రాజన్‌గారు భార్య గ్రేస్ ఈ సంఘసభ్యులే. చాలా మంచి విశ్వాసులు అన్నారు. ఆతర్వాత ఒక ఆదివారం ప్రప్రథమంగా ఆచర్చి దర్శించగా, రాజన్ మాత్యుగారే ఆరోజు ప్రసంగం చేసి ఆతర్వాత మమ్ములను ఆప్యాయంగా పలుకరించారు మా పిల్లలు కూడా ఈ క్రొత్త సంఘాన్ని సభ్యులను ఇష్టపడ్డారు. 4 బెడ్డులు, 2 బాత్‌రూముగల ఇల్లు 61 నంబరుగలది గమనించి మరలా మనస్సులో ప్రార్థించగా అదేఇల్లు 3నెలల తర్వాత దేవుడు మాకిప్పించారు. 1994వ సంవత్సరములో అతి ప్రేమతో నన్ను పెంచిన నాన్న గార్కి నా ప్రేమ కనుపరచుటకు అమెరికా తెప్పించాలని ఆశించాను. అదే రోజుల్లో బ్రెయిన్ హేమరేజ్ వల్ల ప్రమాదస్థితికి చేరినట్లు వార్త అందింది. దానికి 10రోజుల ముందు మాట్లాడిన సందర్భములో 2వ తేది బయలు దేరి 4వ తేది మిమ్ములను చేరగలను నాన్నా అన్నాను అదే సమయంలో ఇండియాచేరాను. వెళ్ళే ముందు పిల్లలందరినీ భార్యను మోకరింపజేసి దీనంగా ప్రార్థించాను. ప్రభువా యాకోబు సంతతి వలె దీవించావు. కోరింది ఇచ్చావు నాన్నను



సజీవంగా చూచే భాగ్యమియ్యండి. అది చాలు అన్నాను నన్ను అందరూ పటేల్ అని ముద్దుగా పిలుస్తారు అరె పటేలు వచ్చాడు 2వ తారీఖు బయలు దేరి 4వ తేది సరిగ్గా వచ్చాడని ఆశ్చర్యపడ్డారు. నాన్న కోమాలో ఉండి చేతి వ్రేళ్ళతో రెండు నాలుగు చూపించుట డాక్టర్లు గమనించి నేను చెప్పినట్లు నాకోసం కనిపెట్టుచున్నారని గ్రహించి ఆశ్చర్యపడ్డారు. నేను వచ్చాను నాన్న అని పలుకరించ గల్గాను. ఆతర్వాత ప్రశాంతంగా ప్రభుసన్నిధి చేరారు నేను చేసిన ప్రార్థన ప్రభువు ఆలకించారు. ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్ష చేసుకొనవలెను. అలాగు చేసి ఆరొట్టెను తిని ఆపాత్రలోనిది త్రాగవలెను యోగ్యముగా తీసుకొనిపోవుట వలన అనేకులు రోగులై బలహీనులై ప్రభువు నందు నిద్రించుచున్నారు. నా హృదయంలో నా బలహీనతలన్నీ ఎందు వలన రోగానికి దారి తీసాయో గ్రహించి తప్పులన్నీ ఒప్పుకొని ప్రార్థన చేసుకున్నాను. అప్పుడు కనువిప్పు కల్గింది. ఆతర్వాత భక్తి సింగనారు నాకు ఎందుకు కన్పించారో ఆలోచించాను. హైదరాబాదులో ఆయన బల్లారాధనకు ముందు 1గంట ప్రసంగించు విధంగ నాకు జ్ఞాపకం వచ్చింది. ఆతర్వాత రోజు అమ్మతో నా అనుభవాల్ని పంచుకున్నాను. నాకు కల్గిన స్వస్థత గూర్చి తెల్పాను. ఆమె ఆశ్చర్యపడింది. బాబూ విశాల్ భక్తసింగ్‌గారు చనిపోయి ఒక వారమయింది. మృతదేహం హెబ్రోనులోనే ఉంది. అనేకులు వచ్చి చూస్తున్నారు. ఆయన చేయు సేవలు ప్రభువునకు స్పష్టంగా చూపించారని నేను గ్రహిస్తున్నాను. ఇచ్చి క్రొత్త విధముగా దీవించదలచారు. ప్రార్థించుకో అని చెప్పి ఆనందించారు. సుఖంగా జీవించే రోజుల్లో శ్రమను దేవుడే కల్గించి నాదృక్పదాన్ని మెరుగుపర్చి భక్తితో క్రొత్త ఉద్యోగాన్ని చూపించారు. నేను నీకట్టడాలను నేర్చుకొనునట్లు శ్రమనొందుట మేలాయేను. 2000 సంవత్సరము సెప్టెంబరులో నా చెవిలో బ్యాలెన్సు తప్పి క్రొత్త బాధతో లేవలేని స్థితి కల్గింది. 3నెలలు బాధపడ్డాను. నేను క్యాంటీనులో కాషియరుగా పనిచేస్తుండగా నా పని తీసివేయు ప్రయత్నం గూర్చి తెలిసి కన్నీటితో వినయంతో ప్రార్థించాను. దైవదర్శనములో దైవజనుని చూచుట ఒక రోజు ఉదయాన్నే 4గంటల సమయంలో భక్తి సింగ్‌గారు తెల్లని వస్త్రాలతో నాముందు నిలిచారు. నాకు ఎంతో ఆనందం కల్గింది. మోకరించాను. ఆయన చేతిలో బైబిలు ఉంది. ప్రభువు బల్ల సంస్కారారాధనలో నాకు నా భార్యకు రొట్టి, ద్రాక్షరసం స్వయంగా అందించారు. ఆక్షణంలో నా తలలో భారమంతా తొలగింది. తలంతా తేలికగా స్వస్థత పొందాను. వెంటనే నేను గతంలో హైదరాబాదులో నుండగా భక్తసింగుగారు చేసిన ప్రసంగం 1గంట చేసిన అమృతవాక్కులన్నీ జ్ఞాపకమొచ్చాయి. (కొరింథి : 11: 28-31) ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షచేసికొనవలెను. అలాగుచేసి ఆరొట్టెను తిని ఆపాత్రలోనిది త్రాగవలెను. యోగ్యముగా తీసుకొనక పోవుట వల్ల అనేకుల రోగులై

బలహీనులై ప్రభువు నందు నిద్రించుచున్నారు. అనుభవం 4గంటలు సమయంలో స్వస్థత తర్వాత స్నానం చేసి ఉదయకాల ధ్యానం సమయంలో ఈ మీటలు ధ్యానం చేయగానే భయం కల్గింది. యోగ్యముగా ప్రభుబల్ల స్వీకరించకపోవుట వల్ల అనారోగ్యం కల్గిందని ప్రభుథి సూటిగా నాకు వాక్యం ద్వారా భోధించగానే ఆనాటి నుండి నేటి వరకు బహువినయంతో సిద్ధపడుచున్నాము. ఆతర్వాత నాకు జయ జీవితాన్నిచ్చారు. 50 సంవత్సరములు పుట్టిన రోజు 2000 సంవత్సరంలో జరిపుటకు నా బిడ్డలు గొప్ప వేడుక చేసారు. 100 మందిపైగా అతిధులలో గొప్ప విందు చేయగా అనర్హుడనైన నన్ను అమెరికాలో నా కుటుంబం దీవించిన దేవుని కీర్తించాను. ప్రత్యేక సేవకై పిలుపు "ప్రభువా నన్ను ఎంతో దీవించావు. ప్రేమలో నన్ను నా కుటుంబాన్ని ఆశీర్వదించావు నేను ప్రతిగా ఏమి చెయ్యాలి? నిన్నేట్లు సంతోషపర్చాలి? "అంటూ ప్రార్ధించి కనిపెట్టాను. నాకు వృద్దులను స్పష్టంగా చూపించారు. కానీ నాకు సరియైన సేవ ఎలా చేయాలో తోచక 3నెలలు గడిపేసాను. ఆరోజు ప్రసంగంలో పాస్టరుగారు ప్రభువు మీకు బోధించి నట్లు చేయుటకు త్వరపడండి. నిర్లక్షం చేయరాదు. మీ సత్క్రియలు బట్టి పరలోక మందు దేవుని మహిమపర్చునట్లు మీనడుములు కట్లుకొని మీ దీపాలు వెలుగుచుండ నీయాలి స్వఛ్ఛంద సేవకై సాగిపో లెమ్ము తేజరిల్లుము అని తెల్పారు. ఏదో వింత శక్తి ఆవరించింది యేసుతో తీవిగా సాగిపోవాలి. సైతాను శోధిల్ని జయించాలి అని ఆలోచిస్తూ ఉండగా నేను పని చేయు స్థలంలో నోటీసుబోర్డుపై హోమ్ కేర్ ఇంటికి వెళ్ళి సంరక్షణ చేయు పరిచర్య చూపించారు. దీనిని చూచిన వెంటనే ఉద్యోగంకై ధరఖాస్తు పెట్టాను. "విశాల్ మీకీ ఉద్యోగము ఎందుకు కోరుచున్నారు?" అని ప్రశ్నించారు. ప్రభువేనా పని చూపించారండీ దేవుని కొరకీ పని చేయాలని ఆశిస్తున్నాను అన్నాను. పరీక్షవ్రాయాలన్నారు. నేను రెండు రోజులు వ్యవధి కావాలన్నాను. కానీ సిద్ధపాటుకై నాదగ్గర ఏపుస్తకాలు లేవు సిద్దపడే అవకాశం దొరక లేదు ప్రభూ ఇది మీ చిత్తమే గనుక మీరే సహాయం చేయండి అని ప్రార్ధించి పరీక్షవ్రాసాను. విశాల్ మీకు 96% మార్కులు వచ్చాయి మీకీఉద్యోగ మిస్తున్నాము అన్నారు. దేవుడే నాకు ఈ పరిచర్య చేయు ఉద్యోగము బహుమతిగా ఇచ్చారని గ్రహించి అతి వినయంలో శ్రద్ధతో చేయు పనిని గుర్తించి బెస్ట్ ఎంప్లాయి ఆఫ్ ది ఇయర్ అనే మంచి ఘనతనిచ్చి సన్మానించారు. ఇది దేవుడే నాకిచ్చిన ప్రోత్సాహంగా గ్రహించి దేవుని స్తుతించాను. మనము అడిగినవన్నీ జరుగునని నమ్మాలని క్రీస్తు తెల్పారు. సేవవివరాలు నాకు ఉద్యోగము చేయువేళల్లో మానసిక మాంద్యము గలవారు పక్షవాత రోగులు అతి వృద్ధులు, కేన్సరు రోగులు పరి చర్య చేయు బాధ్యతలో వారికి స్నానం చేయించుట ఆహార మందించుట అవసరాలు



తీర్చుట షికారుకు తీసుకొనివెళ్ళుట, జారెడు కుర్చీలలో నున్నవారికి సదుపాయాలందిం చుట ఈ పనులు చేయునప్పుడు క్రీస్తు మంచి సమరయుని ఉపమానమని ఉపమా నంలో అతని పరిచర్య ప్రభువే నాకిచ్చారని సంతోషిస్తున్నాను. ప్రభువు నాసేవ గుర్తించ గలరని ఎల్లప్పుడూ ఆనందిస్తాను. నా సోదరుడు బిషప్ గారైనందున వారు నాపనిని మెచ్చి తమ్ముడూ విశాల్ నేను వేదికనెక్కి ప్రసంగం చేయుటకంటే క్రీస్తు కోరిన ఈ దీన పరిచర్య ఎంతో ఉత్తమమైనది అంటూ అభినందించాడు. నేను దేవుని సమయంలో రోగులతో ప్రార్ధించుట నాకిష్టంగా ఉంటుంది. వారికి చూపు ప్రేమను బట్టి ఒక గ్రీకు వ్యక్తి విశాల్ నీది విశాలహృదయమే ఈ పనులన్నీ ఎంతో ప్రేమతో ఎలా చేయగలవు? అన్నారు. అయ్యా మీ అందరిలో మా నాన్నను చూస్తాను. దేవుని చూస్తాను. అదే నాకు తృప్తి కొన్నిసార్లు రోగులు నా ప్రేమ గుర్తించి ఎంతో గొప్ప సొమ్ము అందించేవారు. ప్రభువు నాకు ఉద్యోగము జీతం ఇస్తున్నారు. అది చాలు. మీరు నాపై చేయి ఉంచి ప్రార్ధించండి. అది చాలు నిజంగా ఆసేవలో నాకు అత్యానందం కల్గుంతుంది. ఒకసారి సారి వృద్ధుడైన రోగికి స్నానం చేయిస్తూఉండగా భార్య బిగ్గరగా ఏడుస్తూ అరుస్తూఉంది. ప్రభువా ఎందుకీ శిక్ష? నేను నీకు ఎంతో చందాలిచ్చాను. సండేస్కూలు తీసాను సేవా కార్యక్రమాల్లో పాల్గోన్నాను. నీకు న్యాయమేనా? అంటూ కేకలు వేయగా నేను వెంటనే అమ్మా దేవునిపై సణగవద్దు దయ్యమే నీచే ఆరీతిగా అతిశయంగా మాట్లాడి స్తుంది. నీవు వినయంతో ప్రార్ధించాలి అని సలహాఇచ్చాను. వెంటనే ఆమె పశ్చాత్తాప పడింది. దేవుని దూతవు నీవే విశాల్. నీ మాటలు నాలో మేల్కొలుపు నిచ్చాయి అని కృతజ్ఞత తెల్పింది. అతని భర్తకు రెండవసారి స్ట్రోకువల్ల ఎడమచేయి వంకరపోగా యేసునామంలో ప్రార్ధించగా భార్యక్షమాపణ ప్రార్దన నా ప్రార్ధన ఫలితంగా స్వస్థత దొరికింది. అందరం స్తుతించాము ఈ రీతిగా సేవ చేస్తూ 10వ వంతు సంపాదన దేవునికి చెల్లిస్తూ పరదేశులకు అప్పుడప్పుడు నాఇంటిలో ఆశ్రయమిస్తు ఆనందంగా ప్రభు ప్రేమలో సేవలో సాగిపోతున్నాను.

**కుమార్తె వివాహం** :- నా కుమార్తె చాలా దైవభక్తికల్గి యువతకు సందేశాలిస్తూ కార్యక్రమాల్లో క్రమంగా పాల్గోను వ్యక్తి. ఆమెకు ఇద్దరు హిందూ స్నేహితులుండేవారు ముగ్గురి కోసం నేను వివాహాలు కావాలని ప్రార్ధించాను. వారు కూడ నాప్రార్ధన కోరేవారు. నాకుమార్తె వివాహానికి ముందుగా వారి వివాహాలు దేవుడే సహాయపడగా జరిగాయి. ఒక రోజు మా అమ్మాయితో "పాపా నీకు ఈ తలుపు నుండి ప్రవేశిస్తూ పెండ్లికొడుకు త్వరలో వస్తాడు, చూడు" అంటూ సరదాగా అన్నాను. అట్లే కొద్దిరోజులలో ఆశిష్ అనే దైవ సేవ చేయు అబ్బాయి మాకు అల్లుడిగా వచ్చాడు. గ్లోబల్ సంస్థల అధినేత అమెరికా తెలుగు

వారికి దైవసేవలందించు సంస్థ అధినేతలు డాక్టరు డేవిడ్ చిగురుపాటిగారు పాటూరు జూసెఫ్‌గారి పరిచితుడు ఒహాయి థియాలజీ కాలేజీలో ప్రొఫిసరుగా నున్న మంచి వ్యక్తి ఆశిష్‌ను పరిచయం చేసారు. ఒక రోజు న్యూజెర్సీలో బెంజమిన్ గారింటికి విచ్చేసి పెండ్లి చూపులకై ఆతర్వాత రోజు మాయింటికి రావలసి యుండగా నేను నా కాబోవు అల్లుడిని పరీక్షించి పరిచయం చేసుకోవాలని ప్రార్థించి వెళ్ళాను. గిద్యోను వలె గుర్తు అడిగాను. ఈక్షణం నాతో కాఫీకి రాగలరా అని అడిగితే బద్దకం లేకుండా సరేనంటే అదే నాకు గుర్తు అనితలంచాను అట్లే జవాబిచ్చి ఆతర్వాత అల్లుడయ్యాడు. దైవభక్తి సేవభావం సేవ భారం గల ఆశిష్ హృదయ సౌందర్యానికి ప్రాధాన్యత నిస్తానన్నాడు. శభాష్ అని స్తుతించాను. చిన్నబ్బాయి జాషువా దేవుని సేవకై సమర్పించాను. మాట నిలబెట్టుకున్నాను. పాటూరుగారి థియాలజీ కాలేజీలో సీటు పొంది చదువుచున్న కాలంలో మరొక విశ్వాసి తెలుగు విద్యార్థిని ఇష్టపడిన వివాహం జరిపించాము. మాపాప భర్తతో ఇండియా వెళ్ళిన రోజుల్లో నాన్న సమాధి చేరి ప్రార్థించాము. నాన్న ప్రేమ మరువలేను. ఆయన పేరు పెట్టాలని నా కుమార్తెను అడిగి అమ్మా నీకు మగ పిల్లవాడు పుట్టాలి. అతనికి మానాన్న పేరు పెట్టాలి, అనగానే ఆమె, తన భర్త సమ్మ తించారు. అదే వారంలో ఏదో అనారోగ్యం పరీక్షలకు వెళ్ళిన నాభార్య నా కుమార్తెకు శుభవార్త తెల్పిన డాక్టరు సందేశం ఆశ్చర్యం కల్గించింది. నాకు మనమడు పుట్టియున్నాడు గ్రహించి దేవుని స్తుతించాము. నా బిడ్డల జన్మం గూర్చిన అద్భుతమే నా కుమార్తె కూడా మగ బిడ్డ పుట్టక మునుపే మగపిల్లల ఆట వస్తువులు కొనేసి ఆశతో ఎదురుచూచి క్రీస్తుదాస్ మానాన్న పేరు పెట్టుకుంది. రామదాస్ నుండి క్రీస్తుదాస్‌గా బాప్తీస్మం తర్వాత పేరు మార్చుకున్నారు. నా జీవితంలో తల్లి లేనివానిగా ఆర్థిక ఇబ్బందులతో పెద్ద చదువు లేనప్పటికీ నాకు దేవుడు అమెరికాలో గొప్ప సేవా జీవితమిచ్చి దీవించారు. నిరీక్షణ విశ్వాసం ప్రేమ వీటిలో ప్రేమ గొప్పదని చూపించారు. ఇటీవల 2009లో నా జీవితంలో మరొక గొప్ప బాధ, శ్రమ ఎదురైంది నా రక్తపరీక్షల ఫలితంగా నాకు ప్రోస్టేయిట్ కేన్సరు అని డాక్టర్లు నిర్ణయించారు. ఇల్లంగా దుఃఖసాగరంలో మునిగి పోయాము. ఆరోజుల్లో సంఘప్రార్థన ఆశించి పాస్టరుగారి ప్రార్థనలు ఆశించి పాస్టరుగారి ప్రార్థనలు కోరాను. ప్రభువుని వినయంగా ప్రార్థించాను. ప్రభూ నేను ఎన్నో దీవెనలు నీ నుండి పొందాను. నేను నీ నిత్య జీవాన్ని చేరుటకు సిద్ధమే. నేను నిన్ను సంతోషపెట్టాలంటే నేను ఇంకనూ ఏమి చేయాలని నీకోరిక? ఏ సేవ చేయాలి? ఎట్లు చేయాలి? మరలా ప్రార్థించి కనిపెట్టాను. ప్రభువు ప్రశాంతతనిచ్చారు. రేడియేషన్ చేయాలన్న రోజుల్లో ఆదివారం ప్రార్థనా సమయంలో 6మంది పాస్టర్ల చేతులెత్తి ప్రార్థిస్తూ విశాల్ నీవు నిజముగా నీతిమంతుడవైన విశ్వాసివి. తప్పక దేవుడు స్వస్థతనిస్తారు అన్నారు. (యాకోబు



: 5:15) ఆక్షణంలో వింత శాంతిలో స్వస్థత పొందాననే సంతోషం కల్గిమనస్సులో స్తుతించాను. స్వల్ప చికిత్సతో నేడు సంపూర్ణ ఆరోగ్యంతో నాకు దేవుడిచ్చిన ఉద్యోగం చేస్తూ నాకిచ్చిన భక్తిగల కుటుంబంలో దేవునితో అమెరికాలో ప్రశాంత జీవితం జీవించు కృపనారక్షకుడు నాకిచ్చారు. ఎన్నిక లేనినన్ను ఎత్తైన స్థానంలో నిలిపాడు. (ఎఫెస్సి : 1:3) పరలోక సంబంధమైన ప్రతి ఆశీర్వాదాన్ని దేవుడు మనకనుగ్రహించెను. ప్రియ చదువరీ దేవుడు ప్రేమామయుడు పశ్చాత్తాపంలో ఆయనను చేరి ప్రార్థిస్తే దీవిస్తారు. ఆయనను సంతోషపెట్టు భక్తిలో మీరంతా జీవించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.



## 28. భయపడరాదు క్రీస్తు విశ్వాసి అని అభయమిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు

**- శ్రీమతి జయకుమారి**

(2దినవృత్త : 20:15,17) "మీరు భయపడకుడి జడియకుడి ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును. యెహోవా మీతో కూడా ఉండును". నా పేరు ఓలేటి జయకుమారి మాది ఆంధ్రప్రదేశ్‌లోని ఈస్టు గోదావరిజిల్లాలో చిన్న కొండేపూడి అనే చిన్న గ్రామములో జీవిస్తున్నాము. నాభర్త సూర్యప్రకాశరావుగారు స్వయంగా నామేనమామ వ్యవసాయంచేసుకొనే కుటుంబంలో పాడిపంటలు సమృ ద్ధితో తృప్తిగా జీవిస్తున్న చిన్న కుటుంబంలో మాకు అమ్మాయి, అబ్బాయి కల్గారు. క్రీస్తు అనే గొప్ప దేవుడు మాకుటుంబాలకు ప్రభువుగా గత 60సంవత్సరాల నాటి చరిత్ర ఉంది. నా అమ్మమ్మ నా అత్తగారు శ్రీమతి ఓలేటి సీతాయమ్మ జీవితం ఆదర్శముగలదై గొప్ప జ్యోతిగా వెలిగి అనేక జీవితాలను వెలిగించింది. విశ్వాసమున్న వాళ్ళు విశ్రమిం చారు. బాధలలో ఆదుకునే దేవుడేనా ఆశ్రయము. దేవుడే నాఇల్లు నా శోధనలలు ఎదురించేది నేను కాదు దేవుడే బాధలలో ఆదుకుని ఆదరించువాడు కేవలము నా క్రీస్తు. ఇదే నా అనుభవం. కొన్ని పక్షులు పంజరంలో నున్నప్పుడే తియ్యగా పాటలు పాడినట్లు మా అమమ్మ జీవితం, నాజీవితం నాలుగు గోడల మధ్య ఇంటిలోనుంటూ ఆత్మీయంగా సన్నిధి అనుభవం ద్వారా సహవిశ్వాసుల ప్రార్థనా సహవాసం ద్వారా పరలోక దర్శనాలు కలలు ద్వారా దైవవాక్యంలో ఆణిముత్యాల వంటి వాగ్దానాలు ద్వారా ప్రభువు మమ్మలను ఎన్నుకొని వెదకి రక్షించి బలపర్చారు. మా ఇంటిలో పొందిన గొప్ప ఆత్మీయ అనుభవాలు ఆగోడల్ని దాటి ఎన్నెన్నో నలిగిన హృదయాలకు సేదదీర్చింది. ఏకాంత ప్రదేశాల్లో నుండి వస్తున్న ఆదరణ చాలా అద్భుతమే. మా అమ్మ చిన్న వయస్సులో మరణించుట వల్ల

ఆత్మీయంగా శారీరకంగా అమమ్మ పెంపకంలో పెరిగాను. మామ య్యతో వివాహం మా బంధాన్ని బలపర్చింది. నేను పుట్టినప్పుడే క్రీస్తును నమ్మిన అమ్మమ్మ భక్తి వల్ల క్రీస్తు తప్ప నాకు నాకుమార్తెకు అన్యదేవతలను పూజించే దౌర్భాగ్యము కలుగనందుకు నేను ఎంతో ఆనందిస్తూ ఆసర్వ శక్తిమంతుడు సజీవుడైన అద్భుత దేవుని సేవించుట భాగ్యమని భావిస్తాను. అర్ధశతాబ్దంపైగా అనగా 60 సంవత్సరాల క్రితం మాఅత్తగారు అమ్మమ్మ ఒకరైన శ్రీమతి ఓలేటి సీతాయమ్మగారు భయంకర పూజలు చేస్తూ ఆచారాలను పాటిస్తూ పట్టుదలతో ఉపవాస దీక్షలు చేస్తూ గడిపేదట ఆపూజల ప్రభావంతో దుష్టశక్తి ఆవరించి ఆశక్తి ప్రభావం ఆ ఊరివార్ని భయక్రాంతుల్ని చేసేదట వేడుకలకు ఉండమ్మా బొట్టు పెడతా అని ఇంటిగుమ్మము తాకుటకు భయపడేవారట. ఆ ఊరిలో ఇటుకలు ఇండ్లు కట్టాలంటే మట్టితో ఇటుకలు చేసి కాల్చుట పరిపాటి కాలేఇటుకలు బట్టీ వర్షంతో తడిచి నష్టాలనిచ్చేదట కొన్ని సార్లు దయ్యాలు స్వరంతో పలికి నీ యజమానిని తీసుకుంటాను అని బెదిరించేదట అనేక వ్యాధుల్ని కల్గించేదట. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలలో చివరి వాడిగా పుట్టిన వ్యక్తి నాకు భర్తగా లభించగా ఆ ఇంట్లో నిత్య పూజలు జరిగేవి. ఎప్పుడు ఆలోచించే అంశాలు కలలోకి వస్తాయంటారు. ఆమె పూజించే నలుగురు దేవతలు కలలో కన్పించగా ఈ దుష్ట వ్యక్తులనుండి తప్పించండి అని బ్రతిమిలాడిందట. ఆ దేవతలు తెల్లగుఱ్ఱాలపై వచ్చారట శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు ఆమె నమ్మిన దేవతలు కన్పించి నను వారు ఈ దుష్టశక్తులను దూరం చేయలేకపోయారని దుఃఖించేది. ఆ రోజుల్లో దేవుని ప్రేమకు ప్రభావితమైన క్రైస్తవ బోధకురాళ్ళు వీధిలో పాటలు పాడుతూ కనబడిన వారికి పిలిచి “రండీరండీ యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు. ప్రయాసపడి భారము మోయువారు ప్రభువుని చెంతకు పరుగిడి వేగమే రండి రండీ”. సాక్షమిచ్చెదా మన స్వామి యేసు దేవుడంచు సాక్షమిచ్చెదా అంటూ వారిచ్చిన అద్భుత సాక్షాలు, సువార్తను బట్టి సీతాయమ్మగారి తోబుట్టువులు ప్రభువును రక్షకునిగా స్వీకరించగా వారు వారి అక్క బాధల్ని చూస్తూ అక్కా నీదుష్టశక్తుల బాధలు పోవాలంటే క్రీస్తును నమ్ముకోరాదా! అని సలహాలిచ్చారు. ఈ సైతాను శక్తులను వదిలించుకోదలచి క్రీస్తును వెంబడించుటకు ఆశపడింది. బోధకుల సహాయంతో దేవుని నమ్మిన క్రైస్తవ సంఘం దర్శించి దైవసేవకుల సందేశాలు ప్రార్థనలు బలమైనవని గుంటూరు దేవదాసయ్యగారి సంఘానికి తీసుకోని వెళ్ళారట. మరొక సారి గోపవరంలో జరిగే మీటింగులకు వెళ్ళినప్పుడు వర్షం వచ్చే సూచనలు కన్పించాయట ప్రార్థనలో దైవజనుడు మీ ఊరివైపు మబ్బులు తీవ్రంగా ఉన్నాయి. వర్షం పడవచ్చునని చెప్పారట. మా అమమ్మ చాలా భయపడిందట. ఇటుక బట్టీలు తడుస్తాయి. ఇల్లుకట్టుట ఆగిపోతుం



దని భయపడి ప్రార్థన చేయించారట. కన్నీటి ప్రార్థన జయమిస్తుందని నమ్మారు. ఆ రోజు భోషాణం తాళం ఇచ్చి ఇల్లు పూర్తిగా కట్టుకుంటారు అనే స్వరం చాలా స్పష్టంగా వినిపించగా చాలా ఆనందపడ్డారు. ఆతర్వాత నిజంగానే వర్షంఆగింది. పనులు నిర్విఘ్నంగా సాగుటనుబట్టి క్రీస్తు అనుచరుల ప్రార్థనలు శక్తి గలవాడేనని నమ్మకము కుదిరింది. చెప్పినట్లు భోషాణం, తాళం అనగా ఆర్థికమైన సహాయం లభించింది. ఒక రోజు దేవదాసయ్యగారు బైబిలు మిషన్ స్థాపించిన భక్తుని దర్శించగా ఆయన ప్రార్థించారు. మోకరించి ప్రార్థించాను. అయ్యగారు భంగిమ చేతులు నేలపై చాచి మోకరిల్లగా సింహము కూర్చున్నట్లుగాను ఆ అరుపు సింహఘర్జనగా మారగా అది విని పంది రూపంలో ఉన్న దుష్టశక్తి పారిపోవుట దర్శనాన్ని చూచారు. ఆక్షణం నుండి ఆఇంటిలో బాధించిన శక్తి దూరమయింది. ఆదినాల్లో మా అమ్మమ్మ ధృఢవిశ్వాసంతో క్రీస్తును ప్రేమిస్తూ రాత్రులు వాక్యాన్ని ధ్యానిస్తూ ఎన్నో దర్శనాలు కలలు భవిష్యత్తులో జరుగబోవు విషయాలు తెలిసికోగల్గిన ఆత్మవరాలు వివేచనా వరం ప్రవచన వరాలు లభించగా క్రీస్తుకై సాక్షిగా నిలిచి ఎందరో జీవితాల్ని ప్రభావితం చేసింది. “నా పనిలో నీవుంటే నీపనిలో నేనుంటా” నేను స్వరాన్ని వింటూ దేవుని పనిలోకొనసాగింది. ఎవరైన ప్రయాణంలో సామాను పొగొట్టుకొని ప్రార్థించుకొనుటకు వచ్చినప్పుడు ప్రార్థనలో ప్రభువు స్థలాన్ని చూపించేవారట. నాకోసం ప్రార్థన చేయండి అని అడిగినప్పుడు సన్నిధిగదిలో క్రీస్తును సూటిగా అడగండి. ప్రభువు మీకు నేరుగా జవాబిస్తారని తెల్పేవారు అమమ్మ రూతుకథ, ఎస్తేరుకథ, నెహెమ్యా, ఎజ్రా ఉపవాస ప్రార్థనలు దగ్గరుండి పిల్లలందరితో పదేపదే పూర్తిగా చదివించి ఆ పరిస్థితుల్లో వారికి కల్గిన భక్తి భావాలు పిల్లలల్లో వచ్చుటకు చాలా ప్రయాసపడేవారు. దైవజనులు ఇంటికి వచ్చిపోవుటవల్ల నాలో కూడా ఆత్మీయ అభివృద్ధి కలిగేది. మధ్య తరగతి కుటుంబమైనను సమర్థతతో ఇల్లు చక్కబెట్టుకొనే నేర్పునిచ్చారు. రేపటి గూర్చిన చింతలేదు. బాల్యంలోనే క్రీస్తును రక్ష కునిగా అంగీకరించాను. నీటి బాప్తిస్మము ద్వారా సంఘంలో కుటుంబీకులందరమూ చేరాము. కలలు దర్శనాల ద్వారా ప్రభువు తరచుగా నాతో మాట్లాడే అనుభవంలోను క్రీస్తు ప్రేమలోనూ సాగిపోతున్నాను. నా కుమార్తె విద్యాభ్యాసంలో ఎంతో అద్భుతంగా డిగ్రీ చదివి ఎమ్.సి.ఎ. చదువులో దేవుడే తోడుగానున్నారు. నా కుమార్తె తెలివైనదై చురుకుగా చదువుకొని హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ అమెరికాలో తన చదువుకు గుర్తింపు కలదని గ్రహించి తల్లిదండ్రులగు మాకు తన కోరిక తెల్పింది. తన ఉత్సాహాన్ని చూచికాదన లేక ఆర్థిక ఇబ్బందులున్ననూ ఏదోరీతిగా డబ్బు సమకూర్చి ప్రార్థనలు ఉపవాసాలు దర్శనాలు కలలద్వారా గొప్పఅనుభవాలు పొందాము. ఒకసారి కన్నీటితో

ప్రార్థించినప్పుడు కలలో మోషేఇల్లంటేలో నమ్మకమైనవాడు. ఇశ్రాయేలీయులకు చేయు దునని సెలవిచ్చిన మేలు చేయకమానను అనుస్వరం విన్నాను. ప్రభువు నాకిచ్చిన మేలు కలల భావమేమనగా నా కుమార్తె హావీలా భయభక్తులుగల అమ్మాయి. నమ్మకస్తు రాలు మోషె వంటి నమ్మకం ఉంది. దేవుని వెంబడించు ప్రతి వ్యక్తియు ఇశ్రాయేలీయు లగు వారికి కానాను ఇస్తానన్న వాగ్దానమున్నట్లుగా నా బిడ్డకు మంచి దేశమైన అమెరికా ప్రవేశము దేవుడే ఇస్తారన్న జవాబు పొందాను. మరొకసారి ప్రార్ధనలో మా అమ్మాయి అమెరికా వెళ్ళుటకు ఆర్ధిక సహాయం అవసరత కొరకు ప్రార్థించు చుండగా మరొకసారి స్వరం విన్పించింది. (ఆది : 45:21-23) యేసేబు బెన్యామీనుకిచ్చినట్లు యాకోబుకు మారులకు రెండేసి దుస్తుల నిచ్చేను బెన్యామినుకు మూడుతులముల వెండియు, ఐదు దుస్తుల బట్టలు ఇచ్చెను యేసేబు తన తమ్మునికి అందరికంటే అధికముగా నిచ్చుట దేవుడు మా పరిస్థితులలో యేసేబు ద్వారా అధికమైన సంపద అవసరాలు దేవుడు తీర్చగలడని నమ్మాము అదేరీతిగా అడిగినవారు లేదనకుండా డబ్బులు సర్దారు. అవసరం తీరింది. దేవునికే స్తుతి హల్లెలూయ. వీసా అమెరికా నుండి అంగీకారం తెల్పుటకు ఆలస్యమైనందున మరొక విశ్వాసి హిందూ మతం నుండి క్రీస్తును వెంబడించు కాశీగారి ఇంటికి వెళ్ళి ప్రార్థించాను. వాగ్దానము గొప్పది కనుక ధైర్యంతో నుండి ఆనందంలో దుఃఖం వచ్చింది. దర్శనంలో గది హాలుకు 4 గుమ్మాలుంటాయి. వీధి తలుపు వద్ద కుర్చీలో పాస్టరుగారు కన్పించారు. బొమ్మన వాళ్ళు అమెరికా వెళ్ళగా మీ కెందుకు జరుగదు? అనుటవిన్నాను. అన్యులు వ్యాపారస్తులు అమెరికా వెళ్ళుచున్నారు. మీ అమ్మాయికి అసాధ్యమగునా? అని దానికి అర్థంగా తోచి స్తుతించాను. దైవ జనుల వాక్యాలు గతంలో అమ్మమ్మ దగ్గర నేర్చుకున్న వాక్యధ్యానాలు నన్ను చాలా ధైర్యపర్చుచూ నడిపిస్తున్నాయి. 2 దిన వృత్తాంతములు 20 అధ్యాయములో యేహోషాపాతు అనుభవాలు అనుదినమూ ధైర్యం కల్గించేవి. మన జీవితాల్లో నిత్యము ఎదుర్కొను సమస్యలు వివరంగా ఉన్నాయి. (2దినవు : 20:8,12,16) కీడైనను యుద్ధమైనను తీర్పయినను తెగులైనను కరవైనను మామీదికి వచ్చినప్పుడు మేము ఈ మందిరము ఎదుటను నీ ఎదుటను నిలువబడి మాశ్రమలో నీకు మొఱ్ఱపెట్టిన యెడల నీవు ఆలకించి మమ్మును రక్షించుదువు నా జీవితంలో ఈ ప్రార్ధన ప్రధాన స్థానము చేరింది. నీవే మాకు దిక్కు ఈ మాట మాకు నెమ్మదినిచ్చింది. భయపడకుడి జడియకుడి ఈ యుద్ధము మాది కాదు దేవుడే జరిపించును. మేము ఎదుర్కొన్న సమస్యలన్నీ ఈ యుద్దాలు దేవుడు జోక్యం చేసుకొని సరి చేయగలరని పూర్తిగా నమ్మాను. దర్శనాల్లో వివరాలు చూచాము. ప్రార్ధనలో వీసాకాగితాలు పైకి లాగుట చూచాము వీసా



వచ్చినందుకు స్తుతించి ఒంటరిగా క్రొత్త ప్రాంతంలో బ్రతుకుట ఎట్లు? అని చాలా భారంతో ప్రార్థించగా ఫ్లారిడా వెళ్ళి ఆతర్వాత అట్లాంటా తెలుగు వారిమధ్య ప్రేమగల బంధంలో తోబుట్టువువలె ఆదరించు వారి మధ్య ప్రతివారం ప్రార్ధన సహవాసం ద్వారా ఒకగొప్ప విశ్వాసి ప్రభాకర్ అనే డాక్టరు సంబంధం రావడం దేవుని ప్రత్యేక సంకల్పముగా గ్రహించి దేవుని స్తుతించి ఘనపర్చాము. అమ్మాయి పెండ్లి కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేయగా “ఒంటరి బిడ్డకు జత ఏర్పాటు చేయండి. ఎన్నో అద్భుతాలు చేసావు నా బిడ్డపట్ల దయ చూపండి.” అన్న ప్రార్ధనకు జవాబుగా పౌర్ణమినాడు చంద్రుడు ఎంత పరిపూర్ణుడుగా నుండునో అటు వంటి భర్తనిస్తాను. చుట్టాలు, బంధువులు స్నేహితులు గ్రామంలో శభాష్ అనేటట్లుగా చేస్తానన్నారు. ఒంటరిగా నున్నప్పుడు మంచి పుస్తకాలు మంచి స్నేహితులని భావిస్తూ స్తుతితో శక్తి, దైవచిత్తన్వేషణ, ఉపవాసదీక్ష ఎందరో భక్తుల జీవిత చరిత్రలన్నీ ఆసక్తితో చదివేదాన్ని నన్ను ఆత్మీయంగా చాలా బలాన్నిచ్చాయి. విశ్వాసికి మరొక విశ్వాసితోనే వివాహము జరగాలనే విషయము దైవచిత్తాన్వేషణ అనేపుస్తకం ద్వారా చదివాను. ఎలుకకు కప్పతో జతపర్చరాదు నా కుమార్తె హాలీలాకు మంచి విశ్వాసితోనే వివాహము సిద్ధపర్చమని ప్రార్థించేదాన్ని అసలు వివాహం మేము చేయగలమా? తగిన వరుడ్ని తేగలమా? కట్నం ఇవ్వగలమా? ఈ మారుమూల పల్లెటూరిలో కాళ్ళు కడిగి కన్యాధానంచేయు ధన్యత మా కుంటుందా? ఈ రీతిగా ఆలోచిస్తూ భారంతో ప్రార్థించగా ప్రభువు సేవ చేస్తున్న దైవజనులు పాస్టరు మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యాన ఘనమైన వివాహం కానాలో జరిగినట్లు అట్లాంటాలో తెలుగు వారి సహకారంతో ప్రభువే నిలబడి జరిపించారు. మాజీవితాల్లో దేవుడు దాచిన గొప్ప మేలులకై ఏరీతిగా కృతజ్ఞత తెల్పగలము? (కీర్తనలు : 116:12,13) యేహోవా నాకు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును? మా రక్షణ పాత్రను చేబూని కృతజ్ఞతతో ఆయన పాదసేవ చేస్తూ నిరంతరము ఆయన కృపలు తలపోస్తూ నమ్మికంగా సాక్షు లుగా జీవించుట మాకు ధన్యము మన జీవితాల్లో శత్రువులను రేపి కొన్ని సార్లు శ్రమలు కల్గిస్తారు. అనుభవం వల్ల దేవుడే మన పక్షంగా పని చేస్తూ ఆయన మహిమ కనపరు స్తారు. ఏరీతిగా శ్రమలో తప్పిస్తారో అద్భుతంగా చేయగల్గేది. దేవుడే ఆ దేవుడే మన పక్షంగా మన యుద్ధాలన్నీ మనకొరకు చేయగలరు. నా కుమార్తె హావీలా ఒంటరిగా అమెరికా చేరి ధైర్యంగా దేవుని సహాయంతో అద్భుతాలు అనుభవిస్తూ అందగాడైన సమర్థుడు, దైవ భక్తిగల విశ్వాసి ఆమెకు భర్తగా మా అల్లుడుగా పొందు భాగ్యం మేము పొందాము. మా బంధువులు, ఊరివారు శభాష్ అన్నారు. అది దేవుని కృప మొదటి కాన్పు అబ్బాయే కావాలని ప్రార్థించి పొందింది. మేము రాలేక పోయాము

కాని రెండవ కాన్పు అమ్మాయి కోసం ప్రార్థించి అమ్మాయి పొందింది. ప్రభువు కృపవల్ల 2009 ఆగష్టులో మారుమూల గ్రామంలో నివసించే మేము విమానంలో టివీ ప్రసంగీకులైన జోసెఫ్ కిషోర్‌గారు సతీమణిగారు తోడుతో అమెరికా చేరాము. చిన్నప్పుడు మా అత్తగారు దేవదాసు అయ్యగారి జీవితానుభవాలు వారి సందేశాలు జ్ఞాపకం వచ్చేవి. జంతు జాలము మానవ జాలమునకు ఎంత లొక్కొ లేదా లోకువగునో అట్లే మానవ జాలము దేవునికి లొక్కొ అనగా ఆధీనం మనమంతా ఆయన చిత్తంలో ఉన్నామని అర్థము. ఈ మాటలన్నీ అత్తమ్మ చెప్పిగా సంతోషించేవారం ఆకాశమంత ఎత్తైనను పాతాళమంత లోతైనను భయపడవద్దు సిరిగానీ స్త్రీని గాని ముట్టని పవిత్ర బ్రహ్మచారి ఒకసారి దేవదాసయ్యగారి పనివాడు వంట చేయుటకు సరకులు లేవు డబ్బు లేదని చెప్పాడట అరె పుంతలో డబ్బులు గంతులు వేస్తున్నాయి. వెళ్ళి చూడరా అన్నారట నింజంగా చూస్తే తుప్పల్లో 10రూపాయిల నోటు ఎగురుతూ కన్పించిందట సీతాయమ్మ ఒక కూర వండితీసుకొని వచ్చేదారిలో క్రింద పెట్టి మరలా పైన పెట్టి ప్రయాణం చేసి ఆయన కిచ్చిందట అమ్మా ఈ కూర క్రింద పెట్టి మరలా పైకి పట్టుకున్నావు కదా! అన్నారట ఆయన ఆత్మ సంచారం చేయు బోధలు మాదిరి కరంగా గ్రహించాము. అమెరికాలో బేతేల్ ప్రార్థనా మందిరములో తెలుగు వారంతా మమ్ములను చాలా ప్రేమించు రీతి మాకెంతో ఆదరణనిచ్చింది. మీ అమ్మాయి హవీలా అల్లుడు ప్రభాకర్ చాలా యోగ్యమైన భక్తిగల విశ్వాసులు ఎంతో వివేకము భక్తితో నీకుమారైను పెంచవమ్మా నీ జీవితం ధన్యము అన్నారు. సామెతలు 31 అధ్యాయంలో నున్న ఆశీర్వాదాలన్నీ దేవుడు నాకిస్తున్నారని తలంచి దేవుని స్తుతించాను. నాకున్న ఈ చిన్న జీవితంలో దేవుడు గొప్ప అద్భుతాలను చేసిన రీతిని బట్టి నమ్మకమైన సాక్షిగా జీవించాలని నా ఆశ అందుకే నిత్యము ఆయన పాదాలు మ్రొక్కెదన్ నిత్యము ఆయను సేవిస్తాను. నా ప్రేమ పొంగుచున్నది హల్లెలూయా చదువరీ ఏమారుమూల జీవించినా ప్రభుని ప్రేమిస్తూ ఆయన చేతికి మన జీవితాన్ని అప్పగిస్తే అద్భుతంగా నడిపిస్తారు. నన్ను నాబిడ్డను ఊహించని స్థానంలో నిలిపించింది. ఆయన అద్భుత ప్రేమయే మీరంతా దేవుని నమ్మకంతో ప్రేమిస్తూ వెంబడించుటలో గొప్ప దీవెన పొందగలరని అట్టి దీవెన మీరుపొంది రాకడ సమయం సమీపించింది కనుక మెళకువగా నుండి మనమంతా సాక్షులుగా సేవించాలని నిత్యజీవానికి వారసులం కావాలని ప్రార్థన ఆమెన్.

## 28. కష్టాలు చీకటి కన్నీటి లోయలలో నన్ను గుర్తించి ఉన్నత స్థితినిచ్చిన ప్రభువు నా ప్రియరక్షకుడు





**- మణివిశాల్, అమెరికా**

(కీర్తనలు : 46:10) ఊరకుండిడి నేనే దేవుడనని తెలిసికొనుడి.

నాబాల్యము నా బాల్యము జహీరాబాద్, ఆంధ్రాలో అతిచిన్న గ్రామంలో వ్యవసాయం చేసే తల్లిదండ్రి వద్ద గడిపాను. నా పేరు మణి. నాకిద్దరు అక్కయ్యలు పెద్దక్క చిన్న వయస్సులో పెండ్లి చేసుకొని అదే ఊరిలో స్థిరపడింది. చిన్నక్క నేను అమ్మతో చాలా శ్రమలు బాధలు కన్నీరు పేదరికము ఎదుర్కొన్నాము. ఇశ్రాయేలీయుల మూల్గులు విని దేవుడే మమ్ము ఆదుకున్నాడు. నా తల్లి ఎంతో దుఃఖంతో ఉండేది. దేవుడిని తలంచు కొన్న జ్ఞాపకాలు లేవు. నాన్న వేరే పరస్త్రీ సంబధం వల్ల అమ్మను నిరాదరణగా చూచేవారు. చిన్నక్కను హాస్టలులో వుంచి అమ్మ చదివించింది. నేను అమ్మతో ఉండి శ్రమలన్నీ అనుభవించాను. నాన్న సహాయం ఏమీ లేనందున అమ్మ కష్టించి పొలము పని చేసి నన్ను ప్రేమతో కాపాడి అక్కకు ఫీజు అవసరాలు తీర్చింది. అమ్మ మాత్రం తండ్రి ప్రవర్తనకు విసిగి చనిపోవాలా పారిపోవాలా అని ఆలోచించింది. అమ్మ బావిలో పడి చనిపోవాలని ఏడ్చుకొని మౌనంగా ప్రార్థించుచుండగా అదేదారిలో వస్తున్న ఆ ఊరిస్త్రీవచ్చి అమ్మను రక్షించి తన ఇంటికి తీసుకొనివెళ్ళి ఆతర్వాత అమ్మ చెల్లి ఇంటికి చేర్చింది. నేను మా నాన్న దగ్గర ఉండిపోయాను. నాన్న వాళ్ళ అన్నయ్య పిల్లలతో నన్ను ఉంచగా ఎన్నో బాధలు నిరాదరణతో బాధపడ్డాను. మా అమ్మ చిన్న పిల్లనువదిలి వెళ్ళిపోయిందనియు నాజీవితం వారికి భారమైనదనియు ఆమె ముక్కు చెవులు కోసి బాధించాలని కుట్రతో నున్నారని అమ్మకెవరో చెప్పారు. మాపిన్ని వెంటనే నన్ను అమ్మ దగ్గరకు చేర్చగా ఇద్దరము కలిసి కట్టుబట్టలతో తెలియని దేశాన్ని చేరుటకై ప్రయాణమయ్యాము. మాపిన్ని "నీ భర్త నిన్ను బ్రతకనీయడు చనిపోవు ప్రయత్నం చేయకు నీపిల్లల కోసం నీవు బ్రతకాలి ఏదో దేశం పారిపో" అని సలహా ఇచ్చింది. అంతేకాదు టికెట్టుకొని రైలు ఎక్కించింది. మాకు హైదరాబాదు తెలియదు. రైలుదిగి దారిలో నడుస్తూ తెల్లని వస్త్రములతో దయగలవాడిగా కన్పించిన లక్షయ్యగారిని ఆశ్రయించి అయ్యా దిక్కులేనివారం బ్రతుకుతెరువు చూపండి. అమ్మ దీనంగా బ్రతిమిలాడగా దేవుని ప్రేమ ఆయనలో చూచాము. అమ్మా, "నాకు ఆవులున్నవి దాని పాలనచూస్తూ అవుట్‌హౌస్‌లో ఉండండి!" అన్నాడు. ఏదేను వనం వంటి అన్నిరకాల పూలు పండ్లు గల గొప్పతోటలో చిన్నిఇంట్లో అతి పేదరికంలో పని పాటులు చేస్తూ కష్టించి అమ్మనన్ను పోషించి చదివించింది. చిన్నక్క హాస్టలులో ఉండేది. అది మంచి క్రైస్తవ సంస్థ. అక్కడ సంఘ పాస్టరుగారైన జాన్‌పీటర్ రత్నమ్మ ఆయన భార్య ఇద్దరు అతి ప్రేమతో అక్కను చూచి అవసరాలు తీర్చేవారు. వారు పల్లె

టూరి పరిచర్యకై అక్కను పంపించేవారు. నాకు మా అక్క పెద్దగురువు. పాస్టరు. తండ్రి వలె పోషించింది. మా ఊరిలోనే మా ఇంటికి వెళ్ళి అక్కడ చెట్టు దగ్గర ఊరి పిల్లలతో, రాళ్ళతో అరుగు కట్టి వేదికగా నుంచి అక్క నేర్చుకున్న ఎన్నో బైబిలు కథలు, దేవుని సువార్త ఎంతో ఆనందంగా పాటలుపాడి నేర్పిస్తూ, ఆటలు ఆడిస్తూ ఉత్సాహంలో మంచి పరిచర్యచేసేది. (మత్తయి : 5:3,12) కొండమీద ప్రసంగం అందరూ అప్పజెప్పే వారం. ప్రేమ గూర్చిన 1 కొరింథి 13వ అధ్యాయము మంచి కాపరియైన దేవునిగూర్చి 23వ కీర్తనలో గాడాంధకాలములో సంచరించినను ఏ ఉపాయమునకు భయపడను అనే మాట రోజూనాలో నేను చెప్పుకొనే దానిని చెడు సహవాసంకు దూరంగా ఉండాలని కీర్తన మొదటి అధ్యాయము సామెతలలో జ్ఞానవాక్యాలు యెషయాలో వాగ్దానాలు నన్ను ధైర్యపరిచాయి పురుగువంటి యాకోబూ నీవు నాసొత్తు గర్భంలోనే నిన్ను ఏర్పరచుకున్నాను. ఈ మాటలన్నీ నాకోసమే నని నమ్మాను. అమ్మ పనులు కష్టంగా ఉన్నను నాకొరకు ఆనందంగా చేసేది. పండ్లు వ్యాపారం కూడా చేసేది. మాఇల్లు అతిచిన్న పంచలో ఒక భాగం మెకానిక్ షెడ్డు ఉండేది. బయట ప్రపంచం చూడాలంటే భయంతో నా చిన్న గదిలోనే ఉండేదాన్ని. నా స్నేహితురాలు హోటల్ ఆప్రాంతంలో ఉన్న అమ్మాయి అల్లరిగా తిరిగి చివరకు రామా రావుని వివాహం చేసుకున్న యజమానికి రెండవ భార్యగా మిగిలింది నేనయితే దేవుని చేతిలో పవిత్ర పాత్రగా చెడు అంటనీయక దేవుడు తన చేతిలో ఉంచుకొని బురదలో పద్మం వలె భద్రపరిచారని ఎప్పుడూ స్తుతిస్తూ ఉంటాను. నేను ఉచిత భోజనం బట్టలు ఇస్తున్నారని ఆర్య సమాజం స్కూల్లో చేరగా వారి శ్లోకాలన్నీ చదవ వలసివచ్చినప్పుడు మా చిన్నక్క ఇచ్చిన పెద్ద తెల్ల బైబిలు చదువుకొని ప్రార్థించేదాన్ని. ఒక స్నేహితురాలు నన్ను ఎగతాళి చేయగా రోషంతో ఒక దెబ్బకొట్టాను. నా దేవుడు ఆరీతిగా బాల్యంలో దేవుని స్మరించేదాన్ని. అనుకోని రీతిగా ఇద్దరు క్రైస్తవులైన పేద అమ్మాయిలు చేరగా మేమంతా బైబీలు చదివి సహవాసంగా ప్రార్థనలో ఉండి ఆనందంగా గడిపేవారం (యెషయా : 60:22) వారిలో ఒంటరియైన వాడు వేలమందిఅగును. ఎన్నికలేనివాడు బలమైన జనమగును. యెహోవానను నేను తగినకాలమున ఈ కార్యము త్వర పెట్టుదును. ఈ వాగ్దానము అమ్మ, చిన్నక్క, నాకు ముగ్గురి పట్ల నెరవేరగా అమెరికాలో గొప్ప సమృద్ధిలో నేడు మేమంతా దేవునిని ఘన పర్చురీతిగా నిలిపిన దేవుడు కీర్తనీయుడే. మట్టినుండి మాణిక్యం మణిగా నన్ను మార్చారు. (కీర్తన : 40:1-3) నానోట దావీదు కీర్తన పాడు కుంటూ ఓర్పుగా భవిష్యత్తు ఎదుర్కొన్నాను. యేహోవా కొరకు సహసముతో కనిపెట్టగా నామొఱ్ఱ ఆలకించారు. నాశనకరమైన పాత జీవితము నుండి ఉంచి నన్ను పైకెత్తారు. నా పాదములు అమెరికా



అనే గొప్ప దేశంలో బండమీద నిలబెట్టిన రీతిగా నిలిపి స్తుతి నానోటిలో ఉంచారు. నా భర్త బిడ్డలతో ఉత్తమ జీవితాన్నిచ్చినందుకు కుటుంబంగా సేవిస్తూన్న రీతినిబట్టి అనేకులు భయభక్తులు కల్గి నమ్మికయుంచు ధన్యతనిస్తున్నారు. (కీర్తన : 61:2) నేను ఎక్కలేనంత ఎతైన కొండపైకి ఎక్కించారు. ఆశయాలు భక్తిగల వ్యకి విశాల్‌గారి పరిచ యం దేవుడు నాకిచ్చిన  గొప్ప భాగ్యమని తలంచి స్తుతిస్తాను. హైస్కూలు జీవితము, వివాహము ఆర్య సమాజం స్కూలు మూసివేయుటను బట్టి పబ్లిక్ స్కూలులో 10వతరగతి చేరిన రోజుల్లో మా చిన్నక్క వారి సంస్థ దయతో, కొంత సొమ్ము దాచి నాకు పుస్తకాలు బట్టలుకొనేది. ఆమె కష్టపడి చదివి అమ్మకన్నీరు తుడిచి నన్ను ప్రేమతో పైకి చదివించాలని చేసే నమ్మకమైన పరిచర్యకు ముగ్దురాలైన ఒకమిషనెరీ స్త్రీ అమెరికా ప్రవేశమునకు ఆధారమైంది. ఆరోజుల్లో అక్కకు డేవిడ్ గారితో పెండ్లి జరిగింది. ఆయన తమ్ముడి స్నేహితుడే విశాల్‌గారు. నన్ను హాస్టలుకు వచ్చి పరి చయం చేసుకున్నారు. వారు మంచి మనస్సు ఆప్యాయతగల వారైనందున అమ్మ, అక్క వారి పరిచయంకు అభ్యంతరం చెప్పలేదు. నన్ను త్వరపెట్టి ఒక సినిమాకు తీసుకొని వెళ్ళారు. జనంలో నేను కనబడలేదు. అప్పుడు రోడ్డు తెలియక కంగారుపడ్డాను. ఆరోజే దేవుని దగ్గర క్షమాపణకోరి సినిమా చూచుట తప్పని గ్రహించి నన్ను పెండ్లి చేసికోమని అడిగారు. నేను చిన్నదాన్ని మంచిచెడూ ఏమీ తెలియదు. విశాల్‌గారు చూపిన ప్రేమతో పాటు గొప్పదైవభక్తి, మంచితనం నాకునచ్చాయి. దైవబోధలు చేసే తండ్రికి కుమారునిగా నాకుకూడా దేవుని మాటలు చెప్పేవారు నాభక్తిని గూర్చి ఆయనకు నమ్మకం లేదు. నేనయితే నావ్యక్తిగత జీవితంలో ఆర్యసమాజ హిందూ ఆచారంలో ఉన్నట్లు తలస్నానం చేసి తెల్ల బట్టలు వేసుకొని తలుపులు మూసి ఉంచి గంటల తరబడి బైబిలు వాక్యం చదువుకొని తృప్తి పడ్డాక ప్రార్థనలు చేసికొని ఆ తర్వాత పనులు చూచుట ఇష్టం. మా అమ్మ, అక్కతో ఆచిన్న పేదవసతి గృహంమార్చి అద్దెకు ఒక గది తీసుకొని జీవించసాగాము. మా ఇంటి పేదరికం చూస్తూ నా భర్త విశాల్‌గారి తండ్రిగారు నన్ను విశాల్‌గారి భార్యగా అంగీకరించారని నన్ను 10వతరగతి తర్వాత నా సర్టిఫికెట్టు తెచ్చుటలో సమస్యలన్నీ తనే జోక్యం చేసుకొని సహాయపడుట మాత్రమేకాదు. హెబ్రోనులో యవ్వనస్తుల మీటింగులకు వెళ్ళునట్లు ప్రోత్సహించారు. నా ఆత్మీయ రక్షణకై విశాల్‌గారి అండదండలే ఆధారము. నేను మాత్రం నాకు భక్తిగల భర్త మంచి కుటుంబముకావాలని అమ్మవంటి కష్టాలు రానీయకూడదని వినయంతో కన్నీటితో ప్రార్థించుకొనేదాన్ని. ఎన్నో అవమానాలు ఒంటరితనం పేదరికము అమ్మ దుఃఖ జీవితం తర్వాత విశాల్‌గారి నన్ను భార్యగా స్వీక రించుట దేవుని కృప విశాల్‌గారి భక్తి నాభక్తి కలిపి గొప్ప భక్తిగల కుటుంబం కోసం

కలలుకనే దానిని నాకు కలలలో చాలాసార్లు పాములు సైతాను ప్రతినిధులుగా వేధించినప్పుడు నా బైబిలు దగ్గర పెట్టుకొని ఎదిరించి ప్రార్థించగా అవి పారిపోయేయి ఉదయాన్న ఎంతో సంతోషంగా ఉండేది. బాప్తీస్మమునకు వారంముందు ప్రభువే నాకు కలద్వారా చూపించారు నేను అమ్మ చెరువులో దూకినట్లు అడుగునకు చేరి తిరిగి పైకి రాగానే నా చేతిలో బైబిలులో బయటకు వచ్చానని చూపించారు. అదే వారం హెబ్రోను మీటింగులలో రక్షణానుభవం ద్వారా అమ్మ నేను ఇద్దరమూ ఒకేసారి నీటి బాప్తీస్మం తీసుకొనుట దేవుని చిత్తము. విశాల్‌గారి అన్నయ్య పెండ్లి మాటలతో ఆరంభించి ఆగిపోయింది. నా పెండ్లి సరిగ్గా 10రోజులలో విశాల్ నాన్నగారు నిర్ణయించి సిద్ధపాటు లేని అమ్మను ఒప్పించగా మా విశాల్‌గారి కోరికను దేవుడే నెరవేర్చి మా వివాహం జరుగుట దేవుని చిత్తము. ఆతర్వాత అక్కయ్య అమెరికా వెళ్ళి నాకు విజిటరుగా ఆహ్వానించింది. అప్పటికే నాకు పిల్లలు కలిగారు. చివర బాబుకు రెండు సంవత్సరాల వయస్సులో అమెరికా చేరాను. అమెరికా జీవనం నాభర్త భక్తి జీవితాన్ని బట్టి బిడ్డలకు ఏ పేరు పెట్టాలో కూడా దేవుడే నిర్ణయించి నా ముగ్గురు బిడ్డలు పొందుటలో అద్భుతంగా నెరవేర్చిన రీతిని బట్టి ఆశ్చర్యపడ్డాను. నేను అమెరికా ఇద్దరి పిల్లలను భర్తను వదిలివెళ్ళుట చాలా దుఃఖం కల్గించింది. 7 సుదీర్ఘ సంవత్సరాలు అక్క దగ్గర ఉండి నర్స్‌కోర్స్ చిన్న పనులు చేయుట ప్రార్థించుటలో గడిపేసాను. నా భర్తను మా అత్తగారు సంరక్షించారు. మొదటి పాపకు పెద్ద వయస్సు వస్తుందని నేను తిరిగి ఇండియా చేరాను. ఆతర్వాత 2సంవత్సరములకు గతంలో అక్క ఇమిగ్రేషన్ పంపిన ఆహ్వానము సఫలమై కుటుంబమంతా కలసి అమెరికా చేరాము. అదిగొప్ప మలుపు. దేవుని దీవెన. నేను నర్సుగా తర్బీదు పొందిన తర్వాత మా అక్క సహకారంలో జాన్సస్ అండ్ జాన్సస్ కంపెనీ యజమానుల వద్ద వారిని కనిపెట్టుకొని సంరక్షణ చేయు ఉద్యోగములో దేవుడు యాకోబును దీవించినట్లు అధిక సంపదలో దీవించగా మేము నాభర్తకు ప్రార్థించిపొందిన 4 బెడ్‌రూములుగల ఇల్లు న్యూజెర్సీలో కొనగల్గు భాగ్యం ప్రభువిచ్చారు. నా భర్తకు ఉద్యోగము దేవుడు స్పష్టంగా చూపించి ఇచ్చారు. నాబిడ్డలు పోస్టు గ్యాడ్యుయేట్ విద్యను అభ్యసించారు. నా ఏకైక కుమార్తెకు ఒక విశ్వాసితో దైవపరిచర్య చేయు వానిని ప్రభువేతన భక్తుల ద్వారా వివాహం జరిపించారు. థియాలజీ చదివే చిన్నబ్బాయి అదే కోర్సులో నున్న విశ్వాసిగా నున్న అమ్మాయితో దేవుడే వివాహం నిర్ణయించారు. నేను నా కుటుంబము యేహోషువా వలె దేవుని సేవిస్తున్నాము. మా అమ్మ నాగమ్మ మాటల్లో "నా ఇద్దరు అమ్మాయిలు దేవుడు దీవించగా అమెరికాలో స్థిరపడ్డారు. పెద్దమ్మాయి విధవరాలుగా పల్లెటూరిలోనే ఉంది. ఆమె కూడా స్థిరపడితే దేవుడి దీవెనతో



పిల్లలతో ఆనందంగా ఉండాలనికోరేది. అమ్మకోరిక దీవించి అక్కకు దేవుని దీవెన లభించి ఒక పెద్ద ఇల్లు లభించింది. బిడ్డలకు పెండ్లయింది. మనమరాళ్ళు మనుమలు వారిబిడ్డలు మొత్తము 20మందికి ఆర్థిక సహాయం లభించిపైకి వచ్చారు. స్థలాలు సంపాదించారు. మంచి విద్యావంతు లయ్యారు మేమంతా దేవుని దయవల్లనే దీవించబడ్డాము వినయంతో ఎప్పుడూ కన్నీటిలో ముగ్గురము మోకరించి స్తుతించు ధన్యతనిచ్చారు. దేవుడు నాకు చేసిన మేళ్ళకై నానోట క్రొత్త పాట నాదేవుడిచ్చాడు. నీవు చేసిన ఉపకారములకు నేనేమిచెల్లింతును? వేలాది దూడలనా, వేలాది నదులంతా విస్తార తైలము నీకిచ్చినా చాలునా? గర్భఫలమైన నా జేష్టపుత్రికను నీకిచ్చినా చాలునా ఆపాట నిరంతరము ధ్యానము చేసేదాన్ని అద్భుతంగా నా బిడ్డను భక్తిగల భర్తతో సేవ చేయనా అని తలంచేదాన్ని ఒక సంవత్సరము మేము అందరమూ డిల్లీలో మాఅల్లుడు చేస్తున్న సేవను చూచి స్తుతించాము. కుమార్తె సేవ 2007 సంవత్సరములో నాభర్త నా కుమార్తె కుటుంబము నేను నా గ్రామాన్ని దర్శించునప్పుడు అతి వృద్ధురాలైన నాతల్లిని జారెడు కుర్చీలో ఇండియాకు తీసుకొనిపోయి మా ఊరు దర్శించాము. మా ఊరంతే చూస్తుండగా ఊరేగింపుతో అమ్మను మమ్ములను సన్మానించారు. ఉరందరికీ భోజనాలు కొంతరికి బహుమతులిచ్చాము. క్రీస్తును మోసిన గాడిదవలె తలవంచి దేవుని స్తుతించాము. అవమానాలు అతి పేదరికము నిరాదరణ దుఃఖము పొందిన అమ్మ మేము బూడిదకు ప్రతిగా పూదండ భారభరిత హృదయాలకు స్తుతి వస్త్రాల్ని దేవుడే మాకిచ్చారు. ప్రప్రథమంగా మా చిన్నక్క మాకుటుంబాన్ని భక్తితో ఆర్థిక సహాయంలో మమ్ములను శారీరకంగా ఆత్మీయంగా నిలబెట్టి క్రీస్తు సాక్షులుగా సాగిపోవు కృపనిచ్చింది. మా అక్క అమ్మ నేను నేడు అద్భుత సుఖాల మధ్య అమెరికాలో గతంలో అనుభవించిన కష్టాల పరంపరలన్నీ ఏఒక్క సంఘటనను మరువక జ్ఞాపకం చేసికోని దేవుడెట్లు తప్పించారో తలంచి స్తుతిస్తాము. అమెరికాలో మేము ప్రతి సందర్భములో మా జీవితాన్ని వేదిక పైసాక్షమిచ్చుటకు సిద్ధంగా వున్నాము. ముఖ్యంగా మా అక్క చాలాసార్లు క్రీస్తు మాపట్ల చూపిన కృపలను వెల్లడించుటకు ఉత్సాహపడుతూ ఉంటుంది. ప్రభువు ఎల్లపుడూ మేలు చేస్తారని నమ్మాము. ఈ సంతోష అనుభవాల్లో నాభర్తకు ప్రొస్టేయిట్ కేన్సరు 2009లో వచ్చింది. ఎంతో కృంగిపోయాము. నా భర్త ఎందరో అభాగ్యులను ఆదరించి పరిచర్యచేసే కేర్‌గివ్వర్ అనే ఉద్యోగం చేస్తు ఎంతో గొప్ప ఘనతగా బెస్ట్ ఎంప్లై ఆఫ్ ది ఇయర్ పొందారు. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించు అనే అనుభవం పాటించు. అక్షరాలా మంచి సమరయుని పరిచర్యమే దేవుడే కనికరించి నేడు ఆరోగ్యముగా ఉంచారు. హల్లెలూయ. నా భర్త విశాల్‌గారు నేను పేదస్థితి నుండి పైకి

వచ్చిన వారమే ఇద్దరమూ క్రీస్తు రక్తంలో కడుగబడిన విశ్వాసులమే. ఇద్దరమూ వినయ విధేయతలలో క్రీస్తును సేవించి కుటుంబప్రార్థనలు క్రమంగా నిర్వహిస్తూ ప్రార్థన వాక్యము ద్వారా నా ఇంటిలో పిల్లలలో భక్తిని పెంచి క్రీస్తే నా ఇంటికి అధిపతి అని హృదయమనే బోర్డుపై వ్రాసుకున్నాము. దేవుని శక్తితో ఇతరులను ప్రేమించుట, దేవసేవకులను గౌరవించుట, 10వ వంతు దేవునికి అర్పించుటలో క్రమము పాటించుటవల్ల మా కుటుంబంలో నిత్యము సుఖశాంతులలో దేవుని ఆశీర్వాదం సమృద్ధిగా పొందుచున్నాము. నాగత జీవితానుభవాలన్నీ అందరితో పంచుకొని నా ఈ జీవితం గొప్ప అద్భుతముగా చెత్తకుప్ప నుండి నన్ను భవనానికి చేర్చిన జీవితాన్ని సాక్షిరూపంగా పుస్తకములో ఇమిడ్చిన అవకాశం ప్రభువే ఇచ్చారు. క్రీస్తును నమ్మినవారు దీవించబడతారు. ఈ రీతిగా క్రీస్తుసాక్షిగా ఈ పుస్తకములో అందరి సాక్షులలో నన్ను చేర్చినందుకు ఈ రీతిగా దేవుని ఘనపర్చు అవకాశమిచ్చిన సుందరరావు గారు గ్రేస్ విజయ దంపతులకు నాకృతజ్ఞతలు.

**ప్రార్థన :** ప్రేమ, నమ్మకము గల దేవా బాల్యంలోనే నా కన్నీరు శ్రమను నీవు చూచావు. ఎందరో నా చేయి అందుకొని నన్ను పైకి తెచ్చి ప్రేమించే కృపనిచ్చావు. వారందరినీ దీవించండి. మంచి తల్లిని, అక్కలను మరి ఎక్కువగా ప్రేమించే భర్త మంచి కుటుంబాన్ని నేను నిన్ను అడిగినట్లే ఇచ్చి దీవించావు. ఇంత ప్రేమ చూపుటకు కారణము ఎరుగనైతిని దేవా ఎన్నతరమా నీ ప్రేమా సన్నుతించుచు కన్నీటిలో కృతజ్ఞతతో సాగిపోతాను. నా ప్రాణప్రియుడా నాకై ప్రాణమిచ్చావు. నాకున్న సమస్తము నీ దానము ప్రభు నీ రాజ్యంలో అందరినీ నిత్యము కీర్తించు ధన్యతనివ్వండి. నీ అమూల్య ప్రేమకై స్తుతించి ఆరాధిస్తున్నాను. నా సాక్ష్యాన్ని చదివే చదవరులందరినీ ఆశీర్వాదాలతో నింపమని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.



## 29. లిలియన్ డూయర్కెసెన్

ప్రపంచ క్రైస్తవ మహిళగా నలభై సంవత్సరాలు విదేశంలో తన అమూల్య సేవలం దించి అభాగ్యులకు ఆదరణనిచ్చి తన ఆప్యాయతతో అనేకులను ఆదర్శమహిళలుగా తీర్చిదిద్దిన అసాధారణ ప్రజ్ఞగల మహిళ ఆమె స్వస్థలము కెనడా బియోలా విశ్వవిద్యాలయంలో పట్టభద్రురా లైంది. ప్రభువు సేవార్థం ఆయన ప్రేమచే ప్రభావితం కాగా మధ్య భాగంగా ఇండియాలో పండిత రామాబాయి ముక్తి మిషన్ సేవలో కొనసాగుచున్నారు. తన పెంపుడు బిడ్డలుగా 27 మంది వివిధరంగాలలో క్రైస్తవ విలువలలో అలరారుచున్నారు.



తల్లిదండ్రులులేని అభాగ్యులకు ఉన్నతవిద్యాలయాన్ని స్థాపించింది.ఫోటోగ్రఫి జర్నలిజంలో ప్రత్యేక ఆసక్తి గలవారు. అభాగ్యురాలైన నళినిని ఆదుకున్న అనంత ప్రేమ గలస్త్రీ (యెషయా : 54:17) యెహోవా యొక్క సేవకుల నీతి నావలన కలుగుచున్నది. ఇది వారి స్వాస్థము ఇదే యెహోవా వాక్కు నీకు విరోధము రూపింపబడినయే ఆయుధము వర్ధిల్లదు. పసిపిల్లగా నున్న నళిని ఒక అంధబాలిక పెంచుటకు పేదవారైన తల్లి దండ్రులు అనాధ శరణాల యంలో వదిలేసారు.

ప్రేమగల భక్తిపరులైన ముక్తి ఆశ్రమములో ఆశ్రయం, ఆదరణ, ఐక్యత, ఆనందం ఆమెకు లభించాయి. ప్రీతాబాయి అనే అంధురాలు ఆమె ఉపాధ్యాయిని నళిని చాలా చురుకైన బాలిక అవగాహనా జ్ఞానం ఎక్కువ పరిస్థితులు స్పర్శనుబట్టి గ్రహించగల సమర్థురాలు సర్దాగా అందరి హాస్యోక్తులతో తుంటరిగా నవ్విస్తూ ఆహ్లాదాన్ని పంచగల సమర్థురాలు అందరితో ప్రేమతో దయతో మెలిగేది.



## 30. మిస్. ఎల్సి

అది 1948వ సంవత్సరము మారు మనస్సు పొందిన ఎల్సి ఉన్నతవసతులున్న అమెరికా దేశాన్ని వదిలి అవసరతగల ఇండియా పేద అనాధ బాలబాలికలకు సహాయపడా లని దేవుని దర్శనానికి లోబడింది. ముక్తి అనాధాశ్రమము పూనా చేరింది. 6-8 సంవత్సరాల వయస్సుగల చిన్నారుల సంరక్షణ చేపట్టింది. మరాఠీభాషను నేర్చుకొన్నది. లిల్లీ కుటుంబానికి తల్లిగా నిలిచింది. ప్రప్రథమంగా 31వ సంవత్సరాలు సుపా అనే స్థలంలో పనిచేసింది. సువర్ణబాయి అనే స్నేహితురాలితోకలిసి చుట్టూ ప్రక్క గ్రామాలు తిరిగి సువార్త చాటింది. మున్నీర్ అనే 10సంవత్సరాలు బాలుడు క్రీస్తును అంగీకరించాడు. తన కుటుంబం ఉపవాసులో హిందూ పండితులకై దూర ప్రాంతాలకు వెళ్ళగా ఒక్కడే క్రీస్తు కొరకు నిలిచి ఆమెను ఆశ్రయించాడు. 1988 సంవత్సరంలో 40 సంవత్సరాల తర్వాత పదవీ విరమణ తర్వాత అమెరికా తిరిగి చేరింది ముక్తి అమెరికా బోర్డ్‌లో పనిచేసారు. ఇండియా సేవపై అపేక్ష ఎక్కువ. 23 జనవరి 2009లో 86వ సంవత్సరంలో ప్రభువును చేరారు. అన్నింటికన్నా మిన్నగా బైబిలు బోధనలలో దిట్ట. ముక్తి ఆశ్రమ సేవలకు పదవీ విరమణ చేసిన తర్వాత వినలేని చెవిటి వారికి సేవలు చేపట్టారు. 75 సంవత్సరా లుపై బడిన వృద్ధాప్యంలో ప్రపంచమంతా పర్యటించుచు అనేక మంది స్నేహితులలో ప్రార్థనా యోధుల సహకారంలో నేటికి దేవుని సేవలో కొనసాగుట ఆమె ప్రత్యేకత క్రీస్తు కొరకు సేవ చేయు తపన అభిలాష ప్రశంసనీయాలు ఎల్లప్పుడు ఉత్సాహంగా

ఉల్లాసంగా అందరికీ తనదైన పద్ధతిలో ప్రేమ సేవ చేయుటద్వారా అందరి హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచింది. ఆమె రచించిన పుస్తకాలు అనేక యువతీయువకుల్లో సవాళ్ళు కల్గించగలవు. తను పెంచిన బిడ్డల జీవిత గాధలు వివరంగా వ్రాయుటలో ఆమెకు వారిలో శ్రద్దాసక్తులు అభినందనీయాలు వీరిలో కొందరి జీవితాలు పఠించుటకు యోగ్యాలు. నళిని ఒక విద్యార్థి ఆమెకు కళ్ళు లేవు. తన తోటివారందరి కంటె ముందుగా పాఠాలు చదివేసేది. ఆ తర్వాత అందరిలో ఉల్లాసంగా గడిపేది తను చదివే ప్రాంతంలో హైస్కూలులో చదువుకునే అవకాశంలేదు. ఆమెకు చదువుకోవాలనే అభిలాష ఎక్కువ భక్తితో దేవుని ప్రార్ధించేది. ప్రియమైన దేవా నీ అనుగ్రహంతో హైస్కూలు చదువుకొనే భాగ్యాన్నివ్వండి. నేను ఏపనయినా కష్టించి చేస్తాను ఏదోరీతిగా చదువుకోవాలనుంది. కాలేజీ కూడా చదవాలి. దయతో సహాయం చేయండి. ఆమెన్. గృడ్డిగా నుండి కనిపెట్టు కొనుట ప్రార్ధించుట నేర్చుకున్నది. అనుమాన బీజాలు అకస్మాత్తుగా ఆవరించేవి. దేవుడనే వాడున్నాడా? నిజముగా శ్రద్ధవహించగలడా? ఉన్నత విద్యకై కొంచెమైనా ఆశాభావం లేదెందువల్ల? బుట్టలల్లుట నేర్చుకున్నందున అవి అల్లుకుంటూ ఓర్పుతో ప్రార్ధిస్తూ మూడు సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి. చివరకు ముక్తి ఆశ్రమంలో గృడ్డి తనంలేని వారితో కలిసి చదువుకొనే అవకాశాన్ని దేవుడిచ్చారు. టీచర్లు చేప్పేప్రతి మాటను విని మనస్సులో ఉంచుకోని పరిక్షలలో అందరి కంటే మంచి మార్కులు పొందగల్గేది. సైన్సు అంటే ఇష్టపడేదిగానీ చూపులేనందున ప్రయోగాలు చేయుటకు వీలులేనందున వేరే పాఠ్యపుస్త కాలు చదివేది స్నేహితుల సహాయంలో పాఠలు వినేది. వ్రాయుటకు కూడా వారే సహాయ పడేవారు. ఈ సమయోచిత సహాయానికి దేవుని స్తుతించేది. స్నేహితులకు కృతజ్ఞతెల్పింది దేవుడామె ప్రార్ధన ఆలకించాడు. కాలేజీ చదువులకు అవకాశమిచ్చారు. అవి ఉల్లాసభరి తంగా ఉండేవి. దేవుని ప్రేమ ఎంతో గొప్పదని తనతోటి వారికి సాక్ష్యమిస్తూ ఉండేది. ఒకసారి ఒక స్నేహితురాలు ప్రేమతో బంగారు గొలుసు మెడలో వేసింది. దానిచూచి ఆనందించేందుకు కళ్ళు లేవు. చేతితో తడిమి చూచారు ఆనందించేది. ఆమె నడస్తూ ఇల్లుచేరే వేళలు అది పోయింది. చాలా ఖరీదైన వస్తువు గనుక వారి స్నేహితురాల్ని తల్లిదండ్రులు పోలీసుకు పట్టిస్తారని బెదిరించారు. ఈ శోధన బట్టి తను నమ్మిన క్రీస్తుకు వినయంతో ప్రార్దించింది ప్రభువా దుఃఖంలో నీదరిచేరాను నాకు కన్పించక పోయిన నీవు చూడగలవు. పర్వతంవంటి ఈ శోధన నానుండి తొల గించు ఉపవా సంలో వాక్యం ద్వారా ఆదరణ లభించింది. నీకు విరోధంగా రూపింప బడిన ఏ ఆయుధము వర్ధిల్లదు సరిగ్గా ఆ వాక్యాధారంతా ధ్యానించగా శాంతి ఆవరించి ధైర్య



పడింది. ఆస్నేహితురాలి తండ్రి నళినిని సమీపించి అమ్మా నీ వంటి దైవభక్తిగల అమాయి కురాల్ని కోర్టుకీడ్చి బాధిస్తే మాకు శిక్షపడేదే నీబాధ్యత లేదు నీకు దుఃఖాన్ని కల్గించాము క్షమించు ఆ గొలుసు గూర్చి మర్చిపో తల్లి అని తెల్పాడు. తన శ్రమలో దేవుడు కాపాడిన రీతిని బట్టి దేవుని స్తుతించింది. గ్రుడ్డి వారితో బి.ఎ. చదివిన ప్రప్రధమ మహిళ నళిని బట్టి దేవుని ఘనపర్చారు. గ్రుడ్డిదైన నళిని దైవ భక్తితో ప్రగతి సాధించింది. ఆమె అనేకులకు స్పూర్తినిచ్చింది. నళినిని నడిపించి వాగ్దానాలు ప్రతి విశ్వానికి ఆదర్శాలు దేవుడు నళినికి ఇచ్చిన వరం జ్ఞాపకశక్తి వల్ల దేవుడు అందరిలో మిన్నగా నిలిపి మహిమ పొందాడు. నర్సుగా అనేకులకు సహాయపడాలని ఫిజయోథెరఫీ కోర్సు నేర్చుకొంది. ప్రతిపనిలో నిపుణలు గల వ్యక్తిగా నిలిచింది. విశ్వవిధ్యాలయంలో టీచరు ట్రయినింగ్ కోర్సులో చేరి ప్రధమ శ్రేణిలో ఉత్తర్ణురాలైంది. దేవుని చిత్తంలో ముక్తి మిషన్ గ్రుడ్డివారి విభాగానికి అధిపతిగా నియమించ బడింది. తనవలె గ్రుడ్డితనంలో ఒంటరి తనంలో నున్న అభాగ్యులకు ఆలంబనగా నిలిచింది. దేవుడు వాస్తవమైన దేవుడు. ఆశ్రయము కోరిన వారి చేయిపట్టుకొని హృదయవాంచలు తీర్చుచూ అనేకులు ఆశ్చర్యపడు ఉన్నత శిఖరాలకు నిడిపించగలడని నమ్మింది. నమ్మకముంచుట విధేయుంచుట సన్నిహిత సహవాసంతో సంపూర్ణ సమర్పణగా సజీవ యాగముగా ప్రతి జీవితాన్ని ప్రభువు పాదాలకు సమర్పించగల్గితే ఆయనే కోరిన గొప్ప స్థితికి చేర్చి ఆనందాన్నిస్తారన్న నళిని నమ్మకమైన మంచి దాసురాలు దేవునికై స్తుతి మహిమ హల్లెలూయా.



## 31. దీనులకు అండదేవుడు

**- కుముదిని**

దేవుని ప్రేమకు నిలయమైన ముక్తి అనాధల ఆశ్రమములో వింతగా విచ్చేసిన చిన్నారిని అందరూ చూచి ముసిముసిగా నవ్వుట గమనించి చిన్నారి. కుముదిని సిగ్గుపడింది. ప్యాంటు, చోక్కా తొడిగి క్రాఫ్‌తో అచ్చంగా అబ్బాయివలె నున్న పాప పేరు కుముదినిగా విన్నవారు ఆశ్చర్యపడుటలో తప్పులేదు. ఆమె బాల్యమొక విషాదగాధ. పసిపాపగా నున్నప్పుడే తల్లి చనిపోయింది. తండ్రి బలహీనుడు. పెంచుట కష్టతరమైంది. ఆడపిల్లను బంధువులు చేర్చుకొనుట భారమని భావించారు. ఒక రోజు తండ్రి బాలుడి చొక్కాలు కుట్టించి, క్రాపువేయించి అబ్బాయివలె పెంచసాగాడు. టోపీ కూడా కొన్నాడు. కానీ కొంతకాలం తర్వాత మరణిం చాడు. ముద్దుగా అబ్బాయిగా ముచ్చటగా నున్నందున ఒక అంకులు ప్రేమతో చేరదీసాడు. తల్లిదండ్రులులేని ఒక పాపను పెంచాలంటే జీవితమంతి ఆమె సంరక్షణ స్వీకరించుటకు

చేతకాలేదు గానీ ఎవరైనా ఆదుకుంటారనే చేసిన ప్రయత్నంలో దీనులకు అండగానున్న ముక్తి ఆశ్రయము గూర్చి స్నేహితుల ద్వారా తెలిసికొని దయగల క్రీస్తు అనుచరులు క్రీస్తు ప్రేమలో పెంచుచున్న చిన్నారులలో ఒకరిగా కుముదినిని చేర్పించారు. క్రొత్త చెల్లి చేరింది ముద్దుగా ఉందని అందరూ ముచ్చటతో ప్రేమగా చూచుకొనేవారు. ఒక్కొక్కసారి ఒంటరి తనంలో మంచం క్రిందచేరి దాక్కొనేది. ఆమె దిగులు గమనించి తగిన ఆదరణప్రోత్సహాన్ని ఇవ్వగా ఆమె చాలా తెలివిగలది. చురుకైనది లీడరుగా నుండు తలాంతులు గలదిగా దేవుడే తీర్చిదిద్దారు. పాటలు శ్రావ్యంగా పాడేది ఎన్నో పోటీలలో పాల్గోనేది. ఎన్నో గొప్ప బహుమతులు పోందింది. ఆ స్కూలు హాస్టలులో జరుగు క్రైస్తవ ప్రార్ధనలు పాడే మంచి పాటలు ఆమెను ఆకర్షించాయి. క్రీస్తు లోకాన్ని ఎంతో ప్రేమిచారని తనవలె తల్లిదండ్రులు లేని వారికి ప్రేమ చూపి ఆదరించగలరని హృదయంలో స్వంతరక్షకునిగా అంగీకరించాలని బోధలు విని క్రీస్తు ప్రేమను గ్రహించి మారు మనస్సు పొందింది. దైవ వాక్యాన్ని పఠనం చేయుట ద్వారా లోతైన మర్మాలు గ్రహించి దేవుని సేవ చేయాలనే తీరని తపన కల్గి ఉండేది. తన కంటే చిన్న వారికి దేవుని వాక్యం బోధించు భారము కల్గిన కుముదిని వాక్యం మరింత శ్రద్ధగా చదివి పిల్లలు గ్రహించు రీతిగా సమర్ధవంతంగా బోధించే రోజుల్లో వివిధ భక్తుల జీవిత గాధలు క్రీస్తును ప్రేమించి వారి జీవితాన్ని త్యాగం చేసిన రీతిని తెలుసుకొని చాలా ఆశ్చర్యపడింది. కుముదిని బోధించు పాఠలలో ఒకగొప్ప భక్తుడైన డేవిడ్ బ్రైయినార్ట్ జీవితాన్ని చాలా వివరంగా పఠనము చేసింది. ఆయన జీవితంలో క్రీస్తు కొరకు 9 సంవత్సరాలు మాత్రమే చేసిన గొప్పసేవ చిరస్మరణీయమైనంత ప్రభావితం చేసిన వైనం అత్యంత ఆశ్చర్యచకితురాల్ని చేసింది. ఆమె పాఠం కొరకు తీసికున్న జీవిత చరిత్ర అమెరికా ఇండియన్లు కొరకు సేవ చేసిన గొప్ప మిషనరీ డేవిడ్ బ్రయినార్డ్ అతనికి 19 సంవత్సరాల వయస్సులో యేల్ విశ్వవిద్యాలయంలో విద్యాబ్యాసం పూర్తిచేసి అతను దేశాలలో దెడ్ ఇండియన్ల కోసం ప్రత్యేక శ్రద్ద వహించాడు. వారిపట్ల అపారమైన ప్రేమ కల్గిఉండేవాడు. ఎవరూ వారిని ప్రేమించిన వారు లేరని గ్రహించి దేవుని ప్రేమ చాటాలని ఆశించాడు క్రీస్తు తనను రక్షించిన రీతి సాక్షమివ్వాలని చాలా ఆశించాడు. డేవిడ్ బ్రెయినార్డ్ సేవ వలె తను కూడా ఇతరులకు దేవని సేవ చేయాలని ఎన్నో రోజులు ఉపవాస ప్రార్ధనలో పాల్గొంది. దేవుని ప్రేమను ఆయన శక్తిని కనుగొనాలని ఇతరులకు క్రీస్తు ప్రేమతో ప్రభావితులను చేయు ప్రత్యేక దైవ శక్తికై కనిపెట్టింది. ప్రభూ డేవిడ్ బ్రెయినార్డ్ 19వ సంవత్సరం వయస్సులో చాలా చిన్నవాడుగా దైవసేవ ఆరంభించాడు. అతని జీవితం చాలా స్వల్పకాలమే గొప్ప కార్యాలు సాధించాడు. 29వ సంవత్సరంలో మరణించాడు.



తను 9 సంవత్సరాలు సువార్తను ట్రాయిబల్ వారికి సువార్త ద్వారా సంఘాలు స్కూళ్ళు స్థాపించులకు తన జీవితాన్ని వెచ్చించాడు. వివాహానికి ప్రధానం చేసుకొనే దినాలు సమీపించాయి కానీ తన ఇష్టాన్ని త్యాగం చేసాడు. క్షయ వ్యాధితో మరణించాడు. 29వ సంవత్సరం యవ్వన వయస్సులో క్రీస్తు కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప భక్తుడు. ఒకసారి కుముదుని చపాతీ చేస్తూ ఉండగా కళ్ళల్లో నీరు ధారగా ప్రవహించసాగింది. అది పొయ్యి పొగకాదు. ఎంతో బాధతో, అనారోగ్యంతో బాధపడుతూ డేవిడ్ బ్రయినార్డ్ ఎంతగా దేవుని సేవ కొరకు ప్రయాసపడిన రీతి కుముదినికి ఆగని దుఃఖం కల్గించింది. ప్రభూ నేను కూడా ఆ మిషన్‌రీ వలె గొప్ప ప్రేమతో దేవుని సేవ చేయు కృపనీయండి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీ చిత్తాన్ని ఇష్టంగా చేయుటకు సంసిద్ధంగా ఉన్నాను. బ్రతుకుట కీస్తే చావైతే లాభము ఇక్కడే ఉండి సేవ చేయాలని నీవు కోరితే అంత సులభ మేమీ కాదు గానీ నీవు నాకు ఇష్టం నీకొరకు నాజీవితాన్ని సమర్పిస్తాను. దేవుడు ఆమె ప్రార్ధన ఆలకించాడు. కన్నీటి ప్రార్ధనకు ఫలముంటుంది. నేను నిన్ను విడువను ఎడబాయిను ఎన్నడూ నీతో ఉంటానని అభయమిచ్చారు. ఆమెపై గల ప్రేమను దేవుడు నిరూపించుకున్నారు. ఎట్లనగా ఆమె బైబిలు కోర్సు చదువుటలో తోడ్పడ్డారు. కాలేజీ చదువులో ఎమ్.ఎ. చదువులో సమర్ధవంతంగా ప్రధమ శ్రేణిలో ముగించు కృపనిచ్చారు. ఆది ముక్తి స్కూల్లో ఉద్యోగం చేయాలని ఆశించింది. ఆమె ముక్తి సేవల గూర్చి ప్రతినిధిగా క్రైస్తవ బాలికల క్లబ్‌కై వివిధ ప్రాంతాలకు వెళ్ళేది. ఆమె వేరే ప్రాంతంలో విధ్యార్ధులలో క్యాంపులోనుండగా ఆ సంస్థ అధికారి కుముదిని మంచి నడవడికను సాక్షాన్ని గమనించి ఆమె స్నేహితురాలి పరిచయం చేసి ఆమె సోదరుడు మంచి విశ్వాసితో వివాహానికి ప్రోత్సహించింది. ఆతర్వాత టీచరు ట్రైనింగ్‌కై బొంబాయి వెళ్ళి హాస్టలులోనుండగా స్థానిక చర్చి సమావేశాల్లో ఉల్హాస్ అనే వ్యక్తితో పరిచయం దేవుడు భక్తులద్వారా నిర్ణయించారు. అతను చాలా భక్తిగల యువకుడు క్రైస్తవ పత్రిక ముద్రణలో పనిచేసేవాడు. ఎంతోమంది విశ్వాసులు సరి వివాహంకొరకు సేవకై ప్రార్ధించారు. దేవుని చిత్తంలో వారి వివాహం జయకరంగా జరిగింది. ఒకప్పుడు దిక్కులేని బాలికగా మగ పిల్లల డ్రస్సు వేసికొని ఆశ్చర్యపర్చిన అనాధ దేవుని చిత్తలో గొప్ప ఉన్నత విద్యావతిగా మంచి భర్తను పొందు అనుగ్రహమిచ్చిన రీతిని బట్టి ముక్తి ఆశ్రమవాసులంతా బంధువులుగా నిలిచి చేయి ఎత్తి ప్రార్ధించి ఆశీర్వాదించారు. నేడు ఉల్హాస్ ఒక సంఘ పాస్టరుగానున్నాడు. కుముదిని క్రైస్తవ సంస్థలో ఉపాధ్యాయునిగా పని చేస్తుంది. ఉల్హాస్ బొంబాయి ఒక పెద్ద సంఘాన్ని స్థాపించాడు. ఎన్నో లక్షల మందికి క్రీస్తు రక్షకుడిగా నమ్ముట ఆవశ్యకత ఉంది. వారికి ఇద్దరమ్మాఇలు ఒక అబ్బాయి 1720లో

సేచేసిన డేవిడ్ బ్రెయినార్డ్ వంటి శ్రమలు ఎదుర్కొలేదు గానీ ఎంతో శ్రద్ధతో శ్రమంగా అనేకులకు క్రీస్తు సవార్తనందించుటలో క్రీస్తుకు సాక్షులుగా క్రీస్తు సేవలో ఆనందిస్తున్నారు. ప్రేమ కొరకు అన్వేషణలో ఫలితము డాక్టరు ప్రేమాన్వేషణలో ఫలించిన డాక్టరు శీలా ప్రేమాన్వేషణలో ఫలించిన డాక్టరు శీలా బాల్యంలో తల్లిని కోల్పోయిన అభాగ్యురాలు శీలా తన ఒంటరితనంలో దేవుడు కావాలని ఆప్యాయత మంచి సహవాసం కొరకు వాస్తవంగా ఖాళీగా నున్న గుండెనింపు ప్రేమకై తపించేది. గొప్ప విద్యావంతుడైన తండ్రి డాక్టరుగారైనను తల్లి ప్రేమనివ్వలేని స్థితిలో దానిని మరపించుటకు ఖరీదైన ఆటవస్తువులు ఇచ్చేవాడు. వివిధ ప్రాంతాలలో వింతలు చూపేవాడు. చాలా ఖర్చుపెట్టి గొప్ప స్కూలు ఎన్నికచేసి చదివించారు. అప్పుడామె వయస్సు 10సంవత్సరాలు దేవుని సన్నిధిలో శాంతి లభిస్తుందని అమ్మలేని లోటు తీరుతుందనే ఆశలో ఆ ప్రాంతంలో ఒక కొండపైనున్న శివాలయం ఎక్కివెళ్ళింది. అది ఆమె జన్మదినము అగ్రకులంలో శపించగలరని నమ్మింది. యాత్రకులంతా కొండచరియల్లో విగ్రహాలున్న శివునికి పూజలు చేయడానికి వెళ్ళుచుండగా తండ్రి అనుమతిలో వెళ్ళిన శీలాకు నిరాశ ఎదురైంది. ఎంతోమంది జనాల త్రొక్కిసలాటలో ఎట్టకేలకు దైవదర్శనంకాగా ఆదేవత రాతి విగ్రహాన్ని భయంతో చేరింది. పూజారి ప్రసాదాన్ని తీసుకొని ప్రయాణంలో దుఃఖంతో నిరాశతో నిలిచింది. కోరిన ఆత్మీయత నెమ్మది శాంతి లభించలేదు. తను కోరిన శాంతినిస్తాడేమోనని ఆయనను దర్శించింది. వేషధారణతో నిండిన రాతి విగ్రహపూజలతో అలసిపోయిన శీలా కాలేజీ చదువులో ప్రవేశించింది. నిద్రపోవు దేవుని విగ్రహాన్ని దర్శించగా ఆమె ఆలోచనలలో చురుకుదనం కల్గింది. దేవుళ్ళు నిద్రపోతే భక్తులను ఆదరించుటెట్లు? తన హృదయంలో దైవాన్వేషణకై తపించసాగింది. అది 1954 సంవత్సరం శీలా వైద్యవృత్తి చేయుటకు ప్రముఖ క్రైస్తవ సంస్థ అయిన సి.యం.సి వెల్లూరు హాస్పటలులో ఉద్యోగం చేయనెంచింది. ఆమెకు ఇచ్చిన వసతి గృహంలో ఒక ఆస్ట్రేలియా వనిత తోడయింది. అప్పటికై విలాస జీవితానికి అలవాటు పడిన శీలా సినిమాలు చూచుట అసభ్యకరమైన సెక్సిపుస్తకాలు చదువుటలో కాలము గడిపేది. ఇతరులలో చాలా కఠినంగా వ్యవహరించేది. ప్రేమగల భక్తిగల పెంపకము లేని స్థితిగా నున్న శీలాను చూచి ఆమిషనెరీ వనిత ప్రేమలో ఆప్యాయత కనపర్చేది. క్రీస్తు ప్రేమ ఆమెను బలవంత పర్చగా శీలా ఆత్మరక్షణకై కన్నీటితో ప్రార్థించుట ఆరంభించింది. క్రీస్తు చెప్పిన సువార్త ఇదే భూదిగంతాలలో నాకు సాక్షులుగా ఉండాలి. అనేకులను నాకు శిష్యులుగా అనుచరులుగా నాస్వరూపంలో మార్చబడునట్లు విశ్వాసులుండాలని కోరారు. అట్టి నమ్మకమైన విశ్వాసిగా ఆడ్రియానీ క్రీస్తు వినయంలో హృదయాన్ని మెల్లగా (ప్రకటన : 30:20) తట్టి లోనికి చేర్చుకొనుటకు అనుమతికోరు



మంచి వ్యక్తిగా పదేపదే మాట్లాడుట వల్ల చిరాకుపడినను ఒకసారి దర్శనములో క్రీస్తు సిలువలు చూచిన శీలా ఆసక్తిలో ఆలోచించుట ఆరంభించింది. ప్రతి రాత్రి పగలు అదే దృశ్యము ఆమెను కలవరపర్చగా గతంలో ఎవరో బహుకరించిన బైబీలు తెరిచి చదువుట ఆరంభించింది. అది యోహాను 19వ అధ్యాయములో క్రీస్తు శిలువ శ్రమల ధ్యానము వివరాలున్నాయి 21 సరిగ్గా ఆరోజు శీలా జీవితంలో మరువలేని దినము. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఎవరో బిగ్గరగా తలుపు తట్టిన శబ్దం విన్నది. ఎవరో రోగులకై పిలిచారని తలంచింది. బిల్లులు షోదించి సిద్ధపడి బయట చూస్తే మనుష్యులెవ్వరూ కన్పించలేదు. తన స్నేహితురాలు చెప్పిన క్రీస్తు తలుపు దగ్గర నిలిచి కళ్ళల్లో ఆప్యాయత ప్రేమ నిండిన రీతిలో దయిలో పిలిచిన పిలుపుగా పూర్తిగా గ్రహించింది గానీ పూర్తిగా క్రీస్తు హృదయంలో చేర్చుకోవాలంటే అప్పటికే హిందూ దేవుడు కృష్ణుడు ఆమె హృదయంలో ఉన్నాడు నికాస్తజాప్యం చేసింది. అయిననూ 1955 ఏప్రిల్ 4వ తేది తన స్నేహితురాలితో పాస్టరు ఆదివారం చర్చికి వెళ్ళింది. ఆ సంఘస్తులు ఏకకంఠంతో పాడిన పాట మెల్లగ కఠిన హృదయాన్ని తాకి సుతిమెత్తని హృదయంగా మార్చింది. వేడి కన్నీరు ధారాపాతంగా ప్రవహించగా ఆలోచనలో క్రీస్తు సిలువ ధ్యానం గొప్ప ప్రశాంతన శాంతినిచ్చింది. తన గర్వం అహంకార భావాలన్నీటికి పశ్చాత్తాప పడింది. మహాత్ముడైన నాప్రభువా విచిత్ర సిల్వచూడగా నా ఆస్తిని నష్టంబుగా నెంచగా, గర్వమంతా కరిగిపోయింది. అయితే మహిమగల రాజు క్రీస్తేనా భయంకర సిలువ బాధల్ని నాకొరకు భరించాడా? కేవలం నాగర్వ హృదయాన్ని క్షమించదలచాడా ఇలా ఆలోచిస్తూ తన స్నేహితురాలితో కలిసి ఆలోచిస్తూ తన స్నేహితురాలితో కలసి ఆస్పత్రి ప్రాంతమంతి తిరుగుచూ నున్న సమయంలో నీలి ఆకాశంలో చుక్కలు చంద్రుని అందాల్ని చూచేవేళల్లో స్నేహితురాలి వాక్యాలు జ్ఞాపకం రాగానే వేలకొలది సిలువలు కొండపై నిలిచిన దృశ్యం దర్శనంగా కన్పించింది. ఆ దృశ్యము తుఫాను వంటి ఆందోళన అలజడి రేపింది. అతి స్పష్టంగా కల్గింది. క్రీస్తు వేలకొలది సిలువలలు ప్రతి వ్యక్తి కోసమేనా? అది నాకోసమేనా అని తలంచి తన హృదయం క్రీస్తుకు సంపూర్ణంగా సమర్పణ చేసింది. రక్షణానందంలో వింతైన చెప్పన శక్యమైన సంతోషం ఉప్పొంగింది. శాంతి సంతోషము ప్రేమతో తన తనువునిండింది. అది అనుభవిస్తేనే తెలుస్తుంది. రక్షణ అది దేవుడిచ్చు భాగ్యం. అభాగ్యాన్ని వివరించుటకు ఏకలము గానీ చాలదు. మాటలలో వర్ణించగలవి కానిది అది పొందిన వారికి స్వర్గానందమే దేవుని ప్రేమను రుచిచూచి ఎరిగిన విశ్వాసులకే అది తెలిస్తుంది. అదే సమయంలో భక్తుడైన భక్తసింగుగారు ఆప్రాంతంలో ఉజ్జీవ సభలు ఏర్పాటు చేసారు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని నీటి బాప్తీస్మము

పొందింది. అది 1958 ఏప్రిల్ 27 డాక్టరు శీలా మరొక కొత్త పర్వతానుభవం ఏదనగా రాతికి మ్రొక్కిన వ్యక్తిగా నేడు సజీవుడైన క్రీస్తు ద్వారా శాంతి ప్రేమ ఆనందాన్ని వెదకిన దేవుడైన క్రీస్తునుండి పొందింది. ఆ క్షణంనుండి తనవంటి అభాగ్యులకు ఒంటరితనంలో క్రీస్తు లేనివారికి తన సాక్షము ద్వారా క్రీస్తు ప్రేమను ప్రకటించసాగింది. ఆమె చాలా పల్లెటూరిలోని అభాగ్యులకు సేవ చేయాలని ఆశించి తన స్నేహితురాలికి తెల్పగా ఆమె కూడా అదే తలంపులతో నున్నందన క్రీస్తు సేవకు అంకితం చేసుకొన్న ఇద్దరు ముక్తి మిషన్‌లో సేవచేయుటకు ఆశించారు. నేను మీ ముందు తెరచిన ద్వారంనుంచాను అన్న వాగ్దానం నమ్మారు. ఆ ఆశ్రమ ప్రాంతంలో చిన్న పరలోకంలో ఉన్నట్లు ప్రతిచోట ప్రేమ జల్లులు కురిసిన అనుభవంగా డాక్టరు శీల ఆత్మానంద భరితురాలైంది. ప్రభువా అందరూ నాలో నిన్నే చూడాలి. నాకు ఘనత వద్దు నీవే ప్రార్థించింది. ఆమె కోరినట్లు ఆస్పత్రిలో చికిత్సకై వచ్చిన వారు ఆమె సేవలలో క్రీస్తునే చూచేవారు. క్రీస్తు పరమ వైద్యుడై ఆమె సేవలను దీవించారు. ప్రభూ నీవెంత గొప్ప దేవుడవు నీ ప్రభావమెంత గొప్పది. ఆకాశములు నీ మహిమను కీర్తిస్తాయి. వివరిస్తాయి నీ చేతి పనులు ఎంత ఆశ్చర్యకరములు నేను నిశ్శేషురాల్నిగా నీ గొప్పతనాన్ని నోరు తెరచి స్తుతిస్తూ ఘనపర్చుట ఎంత భాగ్యము. శీలా సేవలలో రాళ్ళకు మ్రొక్కు వారిని చూచి చాలా దుఃఖపడేది వారికై ప్రార్థించేది. కన్నీటితో దేవుని ప్రార్థించు ఆరాధించు వేళలో ప్రభువు మెల్లని స్వరాన్ని ప్రత్యేక్షంగా విన్నది. నా ప్రియ కుమారీ నేను విగ్రహారాధన నుండి ప్రత్యేక ఉద్దేశ్యములో విడిపించాను. నాకు నీవు కావాలి. నేను నీకు సంపూర్ణంగా కావాలి. నాకు నీవు కావాలి. నీ ఆనందం, నీ పాట, నీ నిరీక్షణ, నీ సంతోషము, నీజీవితం అంతా నాదేకావాలి. నీ సమస్తము గాయపడిన క్రీస్తు చేతులు ఆమెను మెల్లగా సమీపించుట చూచింది. కన్నీటితో మౌనంగా నిల్చింది. ప్రభూ నీవేమి చేసినను నీ చిత్తమే నా జీవితాన్ని ఈక్షణం నీ ఆల్టరు ముందుంచుచున్నాను. నీవు నాకు సమృద్ధిగా ఉంటే చాలు ఈ అనుభవం తర్వాత ఆత్మీయ పరిపక్వతలో క్రీస్తు అందించి ఆత్మీయ సత్యాలను గ్రహిస్తూ ఆత్మీయ లోతుల్లో క్రీస్తు ప్రేమను చవిచూస్తూ సేవలో సాగిపోతుంది. ఆమె పాట ఇదే నీకై నాయావజ్జీవాన్ని అంకితమిస్తున్నాను. అందుకో ప్రభూ ప్రతిచోట నీ సాక్షిగా నేనుండునట్లు ఆత్మాభిషేకమిమ్ము ఆత్మరూపుడా.

## 32. దేవుడు నిర్ణయించిన వివాహం ఘనమైనది

**- సరోజ**

దేవుని చిత్తనుసారముగా జీవించిన జీవితం సుఖమయం, ఆనందం. నిరీక్షణ



ప్రేమమయం. సరోజ అనే అమ్మాయి, ఆమె చెల్లి అనాధలు. బాల్యంలోనే తల్లిదండ్రులు మరణించగా మద్రాసులో వారి అంకుల్ దగ్గర కొంతకాలం గడిపారు అంకుల్ కుటుంబము పెద్దది. పిల్లలను చూచుకొను భారము అధికముకాగ ఏదో ఒక ఆశ్రయములో పెట్టుటకు చేయు ప్రయత్నాలలో ముక్తి గురించి విని క్రైస్తవ ప్రేమగల ఈ ఆశ్రమము చేరారు. దాహంలో ఆకలిలో నున్న సరోజ వారి చెల్లికి ఆప్యాయతతో మంచినీరు నందించి పలుకరించిన ఆంటీ కారల్ లోటస్ ఫవ్వు బృందానికి సంరక్షకురాలు సమీపంగా నున్న అందమైన గులాబీపూలు చూచి సరోజ వాళ్ళ చెల్లి చటలున కొన్నిపూలు కోసారు. అది చూస్తున్న ఆంటీని చూచి వారు భయపడ్డారు కానీ ఆమె ఆపూలు వారికే ఇచ్చి చిరునవ్వుతో వారిని లోనికి ఆహ్వానించుటతో పాటు తినుటకు ఆహారమిచ్చింది. అది చూస్తున్న వారి అంకుల్ ఆనందించారు. వారికి కావలసిన మంచి ప్రేమ వీరివ్వగలరు అని నమ్మాడు. ఆక్షణం మొదలు ఆక్రైస్తవ సంస్థలో విధ్యాభ్యాసం ఆరంభించారు. అక్కడి వారంతా విభిన్న భాషల్లో మాట్లాడుట వింతగా తోచింది. సరోజకు ఒకసారి జ్వరం వచ్చింది. ధర్మామీటరు నోటిలో పెట్టనీయక చాలా గొడవ చేసి నిరాకరించింది. ఎందుకనగా అది ధర్మామీటరని తెలియదు కానీ నేడు సరోజ నర్సుగా వైద్యరంగంలో గణనీయమైన సేవలు చేస్తూ ధర్మామీటరు ఎందరో నోటిలో పెట్టి చూస్తుంది. సరోజా నీవు నర్స్‌వృత్తి ఎందుకు చేసట్టావు? నేను హైస్కూలు చదివే రోజుల్లో ఆంటీ కారల్ మా అందరినీ ప్రశ్నించిన గొప్పప్రశ్న ఏదరగా దేవుడు మిమ్మలను ఏరీతిగా వాడకోవాలని ఆశిస్తున్నారో చెప్పగలరా? ఈ ప్రశ్న ప్రతి వ్యక్తి తమకేనని ఆలోచించాలి. సరోజ, చెల్లి చెప్పిన ప్రశ్నకు జవాబు ఏదనగా మీవలె ఒక ఉపాధ్యాయునిగా ఉంటాను. అదే రీతిగా ఆమె కిండర్‌గార్డెన్ టీచరుగా పని చేస్తు దేవుని సేవలో ఉంది. సరోజ మాత్రం దేవుని చిత్తం కొరకు చాలా శ్రద్ధతో ప్రతి మెట్టు నడిపింపుకై ఉపవాసంతో ప్రార్థించి కనిపెట్టింది. ఎక్కువ అవసరతలో బాధలలో నున్న వారికి క్రీస్తు ప్రేమను తాకి చూపించే ప్రేమ ఒక్క నర్సులకు, డాక్టర్లుకుంటుందని గమనించింది. నర్సు కోర్సులో చేరి సమాజానికి క్రీస్తు ప్రేమ కనపర్చాలని దేవుడు తన మనస్సులో స్పష్టంగా ఈనిర్ణయాన్ని నిలిపారు. ప్రతి వ్యక్తి పట్ల దేవుడు కోరేది కనిపెట్టి, ఆయన చిత్తం గ్రహించుటయే దేవుని చిత్తంలో నున్న వారికి జీవితంలో ప్రతి అనుభ వంలో క్రీస్తు జవాబుగా నిలుస్తారని దృఢవిశ్వాసంలో నున్న సరోజ తన జీవితంలో వివాహ నిర్ణయము దేవునికే ఇచ్చింది. దేవునికి భయపడుట వలన కల్గుఐశ్వర్యంగూర్చి ఆదివారం పాస్టరు బోధలో గ్రహించింది. (యేహోవా : 33:6) యేహోవా భయం వారికి ఐశ్వర్యము అంతేకాదు ఆయన పాదాల

చెంత కనిపెట్టు వారికి క్రీస్తు నందు మహిమలో ప్రతి అవసరత తీర్చు సమర్ధుడు (ఫిలిప్పీ : 4:19) క్రీస్తును గూర్చిన సాక్షము సరోజలో నున్నందున ప్రతి జ్ఞానములో ఐశ్వర్యవంతు రాలైంది. అందుచే కృపచే అందించు వరాల అందుకోగలదు. అబ్రహాము జీవితంలో ఒంటరిగా పిలువ బడ్డాడు దిక్కులేని సరోజ కూడా దేవుని పిలుపు అందుకుంది. అబ్రహాము జీవితంలో నీవు దేనికి భయపడువాడవు అని పిలిపించుకున్నాడు. ఆది సంఘం దేవుని భయము చేత సంఘం క్షమాభివృద్ధి పొందుచూ విస్తరించింది. దేవుని భయం సరోజ నేర్చుకున్న సత్యం (కీర్తన : 19:9) యెహోవా యందలి భయము పవిత్రమైనది. భయం కలవారు దైవ సేవకు మాటకు విధేయత చూపగలరు. సరోజ అధికారుల మాటలకు లోబడి యుండేది. మీలో యెహోవా నాకు భయపడి ఆయన సేవకుని మాట వినువాడెవడు? ఎవడు దీనుడై నలిగిన హృదయం కలవాడై నామాటవిని వణుకు చుండునో వానినే నేను దృష్టించుచున్నాను. సరోజ జీవితం చాలా దైవ భక్తితో నున్నందున తన జీవిత భాగస్వామిని దేవుడే నిర్ణయించాడు. అది ఒక అద్భుత సంఘటన సరోజ పెండ్లి చేసుకొనదలచిన వ్యక్తి క్రీస్తు ప్రేమలో మారుమనస్సు అనుభవంతో గొప్ప విశ్వాసిగా దైవ సేవలోనే ఉండాలి. అట్టి వ్యక్తి మాత్రం దేవుడు నిర్ణయించాలి. అని సరోజ కనిపెట్టి ప్రార్థించింది. ప్రతి యువతీ యువకుల అట్టి విశ్వాసంలతో నిర్ణయంలో కనిపెట్టి చేసుకున్న వివాహం ఘనమైనదిగా దేవుడు దీవిస్తారు. సరోజ స్నేహితురాల అన్నయ్య సురేష్ మంచి భక్తిగల సంపన్న కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు మిషనరీ కోర్సుకై అమెరికాలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. వారితండ్రి తన కుమారుని వివాహం చూడాలని ఆశించాడు అనా రోగ్యం పాలై కుమారుని రాకకై కనిపెట్టగా సురేష్ అమె రికా నుండి రాగానే ఎందరో విద్యావంతులు అందమైన యువకులు ధనవంతులు వివాహం చేసుకొనుటకు ముందుకు వచ్చారు. కానీ భక్తి గల సురేష్ తనకు కావలసిన భార్యకు దైవ భయం కావాలి. సేవాదృక్పథముతో సమాజ సేవకు అంకితం కావాలని కోరాడు. తన చెల్లిలి స్నేహితురాల్ని చూస్తూ దేవుడు తనకై నిర్ణయించిన స్త్రీ సరోజ అని ఆత్మ ప్రబోధాన్ని నమ్మి ఆమెను భార్యగా స్వీకరించాడు. అది ఆనంద కరమైన గొప్ప ఆదర్శవివాహం వారు అమెరికాలో కొంత కాలముండి ఇద్దరు బిడ్డలతో స్వంత ప్రాంతానికి ఇండియాకు వచ్చేసి క్రీస్తు కొరకు నమ్మకమైన సేవ కొన సాగిస్తున్నారు. క్రొత్త సంఘాలు స్థాపించి కొత్త విశ్వాసులను బలపరిస్తూ దైవ సేవలో ఆనందిస్తున్నారు. తల్లిదండ్రులు లేని అనాధ అయిన సరోజ జీవితాన్ని చూస్తున్న దేవుని కృప ఆమెకు విద్యనిచ్చి జీవితాన్నిచ్చి కాపాడు కృపనిచ్చింది. ఆమె జీవిత సాక్షం అనేక యువతకు అనాధలకు క్రొత్త జీవాన్ని స్ఫూర్తినిచ్చి



క్రీస్తు సేవలో సాగిపోతూ ఆయన రాజ్య వ్యాప్తికై విశ్వాసంతో సాగిపోవాలి. ఆమెన్.



## 33. ముత్యము కంటే అమూల్యమైనదేమి?

**- సుహాసిని**

గుణవతియైన భార్య దొరకుట అరుదు. అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది చబ్బీ (సుహాసిని) అనే అమ్మాయి. జీవితం చాలా విషాదంతో నిండినదైనను క్రీస్తు ప్రభువు ప్రేమ తాకింద ఆమె గొప్ప విశ్వాసిగా మారింది. బాల్యంలో గొప్ప ఇంటిలో దర్జాగా పెరిగిన చబ్బీ తండ్రి నగల వ్యాపారి పెద్ద షాపులో షోకేసులో వివిధ విలువగల ఆభరణాలన్నీ అందంగా అమర్చి ప్రేక్షకులను పరవశింపచేసేది ఆషాపు ప్రక్కనే చాలపెద్ద హిందూ దేవాలయముండేది. దేవాలయ సందర్శకులంతా షాపులో విలువైన ఆభరణాలు చూస్తూ వారికిష్టమైన వస్తువులు కొనుగోలు చేసేవారు. వారి సంపదలో తల్లి ప్రేమలో తండ్రి ఆదాయం కోరిన నగల నివ్వగా గర్వంగా ఆనందంగా చబ్బీ దర్జాగల జీవితం సాగిపోయింది. లోకాను సారమైన ఎంత సౌభాగ్యాలున్నాను క్రీస్తు లేని జీవితం సున్న క్రీస్తు కల్గిన కుటుంబం స్థిర శాంతికి నిలయమే చబ్బీ తండ్రికి డబ్బుతో పాటు అన్ని వ్యస నాలు చేరాయి. ఇంట్లో రోజూ గొడవలే తల్లి తండ్రిపై అలిగి ఎక్కడికో పారిపోయి తన బాధ్యతలన్నీ తప్పించుకుంది. అభాగ్యులకు చేయూతనిచ్చే క్రైస్తవ విశ్వాసులే కరువయ్యారు. అందుకే కోత విస్తారము పనివారు కొద్ది మందియే ఉన్నారు. నలిగిన వారికి దృఢపర్చు టకు దుఃఖాక్రాంతులను ఓదార్చుటకే క్రీస్తు ఈలోకంలో జన్మించి మంచి సుబోధలుచేసి మరణించి ప్రతి వ్యక్తికి రక్షణనిచ్చి పునరుద్ధానికై నిలిచారు. క్రీస్తు చబ్బీ వంటి వారికి ఒంటరిగా మిగిలిన చబ్బీని ఆదరించుటకై వెదకి రక్షించదలచారు. బాల్యంలో చబ్బీ కలలు కంటూ పాటలు పాడుకొనేది ఒంటినిండా నగలతో అమ్మా చేతుల్ని పట్టుకొని గెంతుతూ దేవాలయాల్లో దేవుడి దర్శనం చేసికొనడం ఆనందంగా తోచేది. అట్టి మధుర స్వప్నం కరిగిపోయింది. తండ్రి తప్పత్రాగి రోడ్డుపైపడి చనిపోయాడు. చబ్బీకి తండ్రిని రోడ్డుపై చూచి బ్రతికాడనుకొని లేపి ఏడుస్తూంటే అందరూ ఓదార్చి అంత్యక్రియలు చేసారు. చబ్బీకి అన్నం పెట్టేవారు లేరు తెలిసిన వ్యక్తులకు అడుక్కొని ఆహారం కోసం అలమటిస్తూ బక్కచిక్కి అసహాయంగా రోడ్డు ప్రక్క పడివుండగా క్రైస్తవ మిషనరీ వ్యానులో నుండి విశ్వాసుల బృందం చబ్బీ దీనస్థితి చూచారు. ఆమెను చేరదీసి సంర క్షించి శుభ్రపరిచి ఆహారమిచ్చి ఆస్పత్రిలో చేర్పించారు. ముక్తి ఆస్పత్రి దయకు నిలయము తార, నళిని అనే విశ్వాసులు సహరోగులుగా ఉన్నారు. మంచి విశ్వాసుల సంరక్షణలో కాస్త కోలుకుంది. చబ్బీ ఆస్పత్రిలో

చేరునప్పుడు కేవలము ఏడు సంవత్సరముల వయస్సు గలదిగా ఉంది. కడుపంతా ఉబ్బిపోయి రక్తం లేక వాచిపోయిన పాదాలతో చాలా నీర్సమైన స్థితిలో ఉంది. ఉయ్యాల ఊగుతూ పడి దెబ్బల వల్ల ఆస్పత్రిలో చేరిన తారా మంచి స్నేహితురాలయింది. నళిని తారా మంచి భక్తితో క్రీస్తుకు ప్రార్ధనలు చేయుట మంచి పాటలు పాడుట చబ్బీ గమనించింది. ఆపాటలు మాటలు ఆమెకు నచ్చాయి. తను కూడా క్రీస్తు కావాలని పార్ధన చేర్చుకోవాలని కోరింది. ఆక్రైస్తవ ఆస్పత్రిలో రోగులను దర్శించుటకై విచ్చేసిన డాక్టరు ఈ ముగ్గురి పసిపిల్లల స్వస్థతకై బిగ్గరగా ప్రార్ధించుట ఆప్యాయత చూపుట చూచిన చబ్బీ చాలా ఆశ్చర్యపడింది. ఇది సాధ్యమా? తన రోడ్డు మీద పడి తిండిలేక అరుస్తున్నప్పుడెవరూ ఇంత దయగా లేరేమి? అని తలంచింది. క్రమంగా వీరంతా కోలుకొని ఆహ్లాదంగా ఆటపాటలలో గడిపిన తర్వాత వీరిని ముక్తి ఆశ్రయములో చదువు సంరక్షణకై పంపారు. ఇంకా 15మంది మంచి అక్కయ్యలున్నారు. వారు మరింత ప్రేమ చూపగలరని చబ్బీకి తెల్పారు. తీరా మిషనెరీ సహాయంతో ముక్తి ఆశ్రయములో 600మంది అనాధలున్నారు. చూచి వారంతా ఆప్యాయంగా ప్రేమలో జీవించు రీతి క్రీస్తు అనే దేవుని ప్రార్ధించుట ప్రధమంగా చూచి గతంలో పూజచేసిన చబ్బీ ఇప్పుడు సజీవ దేవుని మాటలలో ప్రార్ధించుట చాలా శాంతిని ఆనందాన్ని నిరీక్షణను కల్గించాయి. చబ్బీకి తన పేరు సుహాసినిగా మార్చారు. మంచి చిరునవ్వు అనే అర్ధం వచ్చునట్లు ఎల్లప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉండేది చబ్బీ ఒక సాస్టరుగా నున్న యువకుడు కొంత కాలానికి చబ్బీ భక్తికి ఆకర్షించబడి వివాహమాడాడు ఆమెకిప్పుడు మంచి విశ్వాసితో బిడ్డలతో నిండైన ప్రేమ నిండిన కుటుంబ జీవితంఉంది. చిన్నప్పుడు నాన్న షాపులో ఆభరణాల విలువలు మించిన ముత్యంకన్నా విలువైనది ఏమనగా దుఃఖితులకు క్రీస్తులో ఓదార్పు ఉంది. ప్రయాసపడి భారం మోయు వారలార రండి. మీకు విశ్రాంతినిస్తాను. క్రీస్తు ఆదరణ మాటలు ప్రపంచమంతి మారుమ్రోగుతూనే ఉన్నాయి.

**గోధీ కథ :** అది ఒక చిన్నగ్రామము హిందూ దేవతలలో గణపతి పూజలు ఒక నెలలో 10రోజులు ఘనంగా చేస్తారు. చివరకు చివరి రోజు ఆమట్టి విగ్రహాన్ని ఊరేగించిన తర్వాత నీటిలో మునిగునట్లు పడవేస్తారు. రాజారామ్ అనే వ్యక్తి ఒక పల్లెటూరిలో ఈ వింతను ప్రతి సంవత్సరం చూస్తూ ఉండేవాడు. పిల్లలు ఉత్సాహంగా డప్పులువాయిద్యాల మధ్య నృత్యం చేస్తూ కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేస్తారు. ఆసంవత్సరం రాజారామ్ జీవితంలో ఆనందంలేదు. ఎందు వలననగా తన భార్య ప్రసవవేదనలో మరణించి ఆడపిల్లను తనకు వదిలి వెళ్ళింది. ఆడపిల్ల పుట్టిలి లక్ష్మిదేవిగా వెలసి వారి ఆర్ధిక ఇబ్బందులు తొలగాలని గత సంవత్సరం గణపతి వేడుకలన్నీ అత్యంత వైభవంగా



జరిపిన వారికి నిరాశమిగిలింది. కాస్త బాధపర్చిపోగల్గావ? ఈ పండుగలో నీ బాధలతో పాటు ఆ విగ్రహంతో పాటు నిమర్జనం చేయక పోయావా? అని తోటి గ్రామస్తులు పలుకరించారు రాజారామ్ కోపంలో చిరాగ్గ ఇల్లు చేరాడు. పసిపాప ఏడ్పు విన్పించింది. నా జీవితానికిక ఆనందమేమి మిగిలింది? అన్నాడు. ఆనంద్ అనే స్నేహితుడు రాజారామ్ ఆవేదననూ దుఃఖాన్ని చూచాడు ఓదార్పుగా మాట్లాడుచూ చూడయ్యా నీవు నెమ్మది పొందగల మంచి మాటలుగల మంచి పుస్తకముంది. అదే బైబిలు క్రీస్తు అనే గొప్ప దేవుడు మంచి మాటలు చెప్పారు. ఆయన జీవితం మరణం తిరిగి లేచుట ఆశ్చర్యంగా ఉన్నాయి. స్థానిక లైబ్రరీలో ఒక వ్యక్తి రోజూ ఆపుస్తకాన్ని చదివి వివరిస్తున్నారు. నాతో పాటు వచ్చివిను ఈ పుస్తక సందేశాలు అన్న పుస్తకాలు మన మత గ్రంధాలకు విభిన్నంగా ఉన్నాయి. నాకిక ఏదేవుడు మీద నమ్మకం లేదన్నాడు. అంతేకాక నా పొలం అమ్మ నాభార్య రోగానికి డాక్టర్లకు ఖర్చు పెట్టాను. గొప్ప దేవాలయంలో దేవతకు మ్రొక్కుకున్నాను. నాభార్య చనిపోయి విచారాన్ని మిగిల్చింది. అన్నాడు. సరే ఈ దేవుడేమీ అర్పణలు కోరాడు. ఆయన మాటలు జీవంగలవి ప్రేమలో ఆప్యాయతతో నిండి శాంతి ఆదరణ నిస్తాయి. నీవే స్వయంగా వచ్చి చదువుట నేర్చుకో ఆనంద సలహా పాటించి క్రీస్తును గూర్చి తెలిసుకోవాలని ఆశించాడు ఈ దేవుడు తన పాపకు సంరక్షణనిస్తే నమ్ములేనని వాగ్దానం చేసాడు. అనుకోని రీతిగా దేవుని సంకల్పం చూపిన రాజారామ్‌లో దేవుని గూర్చి తపన ఆరంభమైంది. గొప్ప శాంతి ప్రశాంతన గుండెల్లో నిలిచింది. అదే రోజు ముక్తి మిషనులో అనాధ పిల్లల ఆరశమము గూర్చి వివరాలన్నీ విన్నారు. ఎందరో చక్కగా విద్యావంతులై దేవుని సేవ చేస్తున్నారని తెల్పారు. సరే పాపను చేర్పించాలని తీసుకొని వెళ్ళుటకు నిర్ణయమయింది. తాత కాస్త దుఃఖపడ్డాడు. ఎలా బ్రతికిస్తారో దిక్కులేని అనాధగా మిగిలింది అన్నాడు. స్నేహితుని ఆనంద్ తోడుగా తాత తండ్రి పాప చివరకు పూనాలో కెడ్‌గాన్ చేరారు. సరిగ్గా ఒక్క వారం క్రితం పాపతల్లి చనిపోయింది. ఆడ దిక్కులేదు ఏడ్పుఆపదు మీరు దయతో చూడగలరా? అని తెల్పారు. ఒక నర్సు ఆప్యాయంగా పాపను కౌగిలిలోకి తీసుకొని ఏడ్పు ఆపునట్లు ప్రయత్నించింది. క్రియలు లేని విశ్వాసం లేదు క్రీస్తు దగ్గరకు వ్యక్తులను ఆకర్షించుటకు కర్తీలేని నిస్వార్ధ ప్రేమగల క్రియలు సూటిగా హృదయాన్ని దోచుకోగలవు. ముక్తి ఆశ్రమవాసులు మార్చి వారి అందుకున్న ప్రేమను తమవలె దిక్కులేని వారినెందరినో ప్రభావితంచేస్తుంది. క్రీస్తు ప్రేమ గల దేవుడు మీకు క్రీస్తు ఎవరో తెలుసా? అని అధికారి ప్రశ్నించగా లైబ్రరీలో పుస్తకం బైబిలుద్వారా విన్నామండీ అన్నారు. ప్రయాస పడి భారంలో వున్నవారికి విశ్రాంతి ఆదరణ అప్యాయత నిచ్చువాడే మన దేవుడు ఆ ప్రేమ వల్లనే మేమీ బాధ్యతలన్నీ ప్రేమలో

సంతోషంతో స్వీకరించాము. అందరము ఆయనను ప్రేమించి శిష్యులు కావాలని దేవుని కోరిక అన్నారు. ఆ అనాధ పాప తండ్రి తాతని క్రీస్తు ప్రేమను గూర్చి అర్థం చేసుకొని ఇదే నిజమైన ప్రేమ అది క్రీస్తు ప్రేమ మా దేవుడే మంచి వాడు మేము నమ్ముట ఆశిస్తున్నామండీ అన్నారు. ఆపాపపేరు గోధి అదే స్కూలులో విద్యాభ్యాసం ముగించింది. చాలా శ్రద్ధగా చదివేది పాటలు సాడుట డ్రామాలో ఏక్షన్ చేయుటలో నేర్పరిగా నిలిచింది. క్రీస్తును గూర్చి పాటలు పాడి క్రీస్తు ప్రేమను ధైర్యంగా సాక్షమిచ్చుటకు ఇష్టపడేది. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే మాట ఈ గోధి జీవితంలో నెరవేరింది. ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించి వోదేవా అందుకో నాప్రేమ స్తుతిపాత్ర హల్లెలూయా యేసయ్యా.



## 34. సందేష్ ఇచ్చిన సందేశము

దేవుని దయతో పేద స్థితినుండి ప్రతిభతో నిలిచిన సందేష్ ఆ జిల్లాలో సంగీత పోటీలో ప్రథమంగా నిలిచిన విజేతగా అందరికీ సందేశ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు. అనారోగ్య కారణంగా తండ్రి పనిచేసి డబ్బు సంపాదించలేకపోయాడు. చదువులేదు త్రాగుడు వ్యసనం పీడించేది తల్లి పాచిపనులు చేసి తెచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించేది ఈ పరిస్థితుల్లో సందేశ్‌కు చదువుకొనే అవకాశాలివ్వలేదు. తిండి కడుపు నిండా తినే యోగ్యత లేదు ఇంట్లో ఆలనాపాలనా లేని వడై ఎందుకీ అమ్మనాన్న పరిస్థితులు ఈ రీతిగాఉన్నాయి. అని ఏడ్చేవాడు. వారి కుటుంబానికి శ్రమా భిలాషి ఒకరు ఈ అనాథి ఆశ్రమము గూర్చి చెప్పారు. బాలుర హాస్టల్‌లో చేర్పించడానికి తల్లి దండ్రులను ఒప్పించారు. క్రీస్తు ప్రేమను క్రీస్తులో నిరీక్షణను గూర్చి హాస్టల్లో తల్లిదండ్రుల ప్రేమతో ప్రేమించే వార్డనుగార్ల సందేశ్ హృదయానిన శాంతితో నింపారు క్రీస్తు గూర్చి మరింత నేర్చుకొని బైబీలు చదివి ప్రార్థించుటలో శ్రద్ధవహించి మంచి విశ్వాసిగా మారాడు. మంచిగా క్రీస్తునుగూర్చి పాటలు పాడగలడు. తను కష్టించి పనిచేస్తే తప్పక మంచి భవిష్యత్తుఉంటుందని ఆశతో కనిపెట్టుచున్నాడు. సందేశ్ అనగా సాక్షము నేడు 5వ తరగతి చదువుచున్నాడు. తనను ప్రేమతో చూచేవారు కృతజ్ఞత కల్గి ఉంటాడు. తన దీన స్థితిలోనుండి పైకి లేవనెత్తిన దేవుని కీర్తిస్తాడు దేవుని కొరకై జీవించాలని ఆశిస్తున్నాడు తన పాట సాక్షమిచ్చెదా! పల్లెటూరి జనుల రక్షణభారము నాపైన గలదు ఎల్లవారలకు క్రీస్తే నారక్షకుడనియు సాక్షమిచ్చెదా దేవునికే స్తుతి హల్లెలూయ.

## 35. కన్నీటి లోయలో కమనీయగానం



**- కిరణ్**



కిరణ్ అనే పాప తల్లిదండ్రులిద్దరూ ఎయిడ్స్ వ్యాధితో మరణించారు. తనకున్న పిన్ని ఆమెను ప్రేమతో చూచేది. క్రమంగా ధైర్యంగా బ్రతికే రోజుల్లో పిన్నికి కూడా ఒక భక్తిగల డాక్టరు కావున వీరందరికీ వైద్య సేవలందిస్తూ చిన్నారి కిరణ్ పట్ల వాత్సల్యాన్ని చూపేది. వారు సన్నిహితంగా ఉన్న రోజుల్లో పిన్ని కూడా మరణించింది. డాక్టరు శీలా చిన్నారి కరణ్ దిక్కు లేనిదయ్యిందని దుఃఖపడింది. ఆమె నెక్కడయినా మంచి ప్రేమలో సంరక్షించు ఆశ్రమముకై ఆలోచించగా జీవన్ సహారా కేంద్రమునకు చెందిన డాక్టరు శీలాకు ముక్తి ఆశ్రమంలో పరిచయం ఉంది. ఒక రాత్రి దేశ ఆశ్రమానికి ఫోను చేసి ఒక అనాధను చేర్చుకోవలసినదని సిఫారస్సు చేసింది. ఆశ్రమంలో ప్రదేశించక పూర్వము కిరణ్ తన తలను గీరుకోవడం ఆరంభించింది. కాస్త దగ్గరగా గమనించేసరికి తలనిండా పచ్చిపుండ్లు రసికారుట చూచింది. తలంతా కత్తిరించి శుభ్రంచేసి మంచు రాసి ఆదరించింది. ఇదే కల్వరి ప్రేమ గత జూలై 2008లో ఆశ్రమములో చేరగా మ్రేట్రిన్‌గారి ప్రేమ తోబుట్టువుల ప్రేమతో ఆదరించిన తోటి స్నేహితుల ఆప్యాయత తన గత చేదు బాధగాయాలు మర్చి పోవునట్లు చేసాయి. ప్రప్రథమంగా క్రిస్మస్ వేడుకలలో పాల్గొంది. గతంలో రాతి విగ్రహాలకు మ్రొక్కిన కిరణ్ నేడు క్రీస్తును ప్రార్థించి మంచి స్నేహితునిగా సజీవునిగా సన్నిహితంగా నిలిచి మంచి క్రైస్తవ బిడ్డగా మారింది. దేవుని ప్రేమ ఎన్నో రీతులుగా ప్రదర్శించ బడుట మితప్రేమను గమనించింది. క్రీస్తు ప్రేమ గొప్పదని అందరికీ తన సాక్షానిన చెప్ప సాగింది. చదువులో శ్రద్ధవహించి మంచి మార్కులతో ఆదేవుని కుటుంబం పట్ల డాక్టరు శీలా పట్ల అపారమైన ప్రేమ కృతజ్ఞతలే కల్గి యుండి వారి క్షమముకై సదా ప్రార్థిస్తుంది. గతంలో తన చేదు అనుభవాన్ని బట్టి డాక్టరు శీలావలె డాక్టరుగా ప్రగతి సాధించి అనేకులు అమ్మనాన్న వలె మరణించ కుండా దేవుని సేవ చేయాలని ఆశిస్తుంది. ఆచిన్నారి ఆశయాలన్నీ సఫలము కావాలని అందరి ప్రార్ధనలు కోరుతుంది. ప్రభుయేసుని శిష్యుడనై ప్రభు సేవలో పాదుకొని ప్రకటిం తును. లోకములో ప్రభుక్రీస్తుని ప్రేమ కదా ప్రభూ నీ పాదాలకు స్తోత్రాలు ఆమెన్.


Sapna and baby Esther

## 36. కలలు నిజము చేసిన క్రీస్తు స్తుతిపాత్రుడు కల నిజమాయెను.

**- స్వప్న**

క్రైస్తవ సంస్థలలో క్రీస్తు విశ్వాసుల చూపు ప్రేమ విద్యాసంస్థలలో వారు బోధించే బాధల ప్రభావం వల్ల అనేక అన్యులు క్రీస్తును పరిచ

యంచేయగా క్రీస్తు సాక్షులగుట నేడు పరిపాటి అట్టి స్థితిలో అభాగ్యురాలైన ఒక ఒంటరి స్త్రీ ఎవరూ లేని అనాధ బొంబాయి వీధులలో రోడ్డుతుడుచుట చెత్త కాగితాలు ఏరి మంటపెట్టి బాత్‌రూములు చూచుట వల్ల సంపాదించిన స్వల్ప సొమ్ముతో అశుభ్ర వాతావరణంలో తిండితింటూ అసభ్యకరమైన అలవాట్లతో జీవించేది. మరొక శుభ్రమైన ప్రపంచాలని కలలు కనేదిగానీ పరిస్థితులు అనుకూలించలేదు. ఆమెను పరిచయమైన యువకుడు ఆమె పని చేసే స్థలంలో ఒక షాపు నడిపించుకొనేవాడు. ఆమెను పెండ్లి చేసుకుంటానని వాగ్దానాలు చేసినమ్మించి ఒక పాపకు తల్లిని చేసాడు. వివాహం అనే మాట రానీయలేదు. ఆమెను వదలి దూరంగా పారిపోయాడు. చేసేది లేక కుములిపోతూ స్నానం చేయుట శుభ్రముగా పాపను సంరక్షించుటకు నిర్లక్ష్యము చేయగా చిక్కిశల్యమై ఎముకల గూడుగా పిల్లను కౌగిలిలో హత్తుకొని అతి దీనస్థితిలో రోడ్డుపక్క పడిఉంది. మంచి సమరయులు క్రీస్తు ఉపమానములో నున్న రీతిగా ఒక సంఘ సేవకురాలు స్వప్ననుచూచింది. ఆమె పేరు స్వప్న అంటే కల కలలోనే జీవించింది. ఆ సంఘ సేవకురాలికి 6గంటలపైగా ప్రయాణం చేయుదూరంలో క్రైస్తవ సంస్థ ఉండని తెలుసు వెంటనే జాలిపడి పూట వారింటికి తీసుకొనివెళ్ళి సంరక్షించిన మంచి సమరయ్యానివలె సుదీర్ఘ ప్రయాణం చేసి ఆశ్రమానికి వెళ్ళి వారిని ప్రాధేయపడి చేర్పిం చింది. తన జీవితాన్ని చిరిగిన విస్తరివలె పారవేసిన యువకునిపై పగ, ద్వేషం సమా జంపై కోపంలో స్వప్న ఎవరితో సరిగా మాట్లాడుట చేతకాలేదు తనను హేళన చేస్తు న్నారనే ఆత్మన్యూనత భావాలతో ఇతరులను నిందిస్తూతన బిడ్డను దొంగిలిస్తారేమోనన్న భయంతో వింతగా ప్రవర్తించేది. ఫ్యానుక్రింద పండుకొనుటకు భయపడేది. మంచి ఆహారం తినుటకు ఖంగారుపడేది. అలవాటు లేని క్రొత్త వాతావరణ వసతులను చూస్తూ నమ్మలేకపోయేది. తన పాపకు ఏమి పేరు పెట్టావు స్వప్నా అని ప్రశ్నించగా ఏమో నాకేమీ తెలియదు పేరు పెట్టలేదండీ అంది ఆమె అగమ్యగోచరమైన గతాన్ని బట్టి ప్రేమలో ఆపసి పాపకు ఎస్తేరు అని పేరు పెట్టారు. ఒక ప్రకాశించే వజ్రమే ఆపసిపాప ఆపసిపాప కళ్ళల్లో మెరుపు కాంతిని చూస్తూ ఉంటే చెత్తబుట్టలలో పడియున్న పసిపాప ఈ పాపేనా?అని ఎంతో ఆశ్చర్యం కల్గుతుంది. అసాధ్య మైన అనుభవాలన్నీ సుసాధ్యంచేయగలదేవుడు. నాశనకరమగునుండు జిగటగల ఊబి నుండి నన్ను రక్షించాడు. నా పాదములను బండపై నిలిపి నా అడుగులను స్థిరపరచెను క్రొత్త గీతము నానోట ఉంచెను. క్రీస్తే దేవుడని నమ్ముతాను. ఆమెన్. హల్లెలూయా.





# 37. అభాగ్యులకు అమ్మ

**- పండిత రామాబాయమ్మ**

ముక్తి అనగా సంరక్షణ. ముక్తి ఆశ్రమము 1889లో పండిత రామాబాయిగారి ద్వారా స్థాపించబడింది. పూనేలో ఉంది వారి గృహాలు పూవుల పేర్లతో నిలిచాయి గ్రుడ్డి వారికి పిల్లలకు స్కూలు ఉంది. మంచి ఆట స్థలము ఉంది చర్చి బిల్డింగు సండే స్కూలు పిల్లల క్లబ్ ఉంది. కుట్టు పని నేర్చుకొనుట వంట అఫీసులల అలరారుతుంది. ఈ సంస్థ స్థాపించిన రామాబాయి చరిత్ర అది చాలాకాలం క్రితంలో మంగుళూరు దక్షిణఇండియాలో అడవి ప్రాంతంలో ఇద్దరు దంప తులుండేవారు. భార్య చిన్న వయస్సు 9 సంవత్సరాలు గలదే చిరుత పులుల అరుపులకు భయపడకుండా మంట పెట్టేవారు. భర్త భార్యకు అభిమానించే ప్రేమతో చూచేవాడు. అతని పేరు అనంతశాస్త్రీ ఆరోజుల్లో బాల్య వివాహాలు జరిగేవి శాస్త్రీ అనగా గొప్ప బోధకుడు నేపాలులో రాజులు వీరిని గొప్ప సొమ్ము చెల్లించి ఏనుగులు బహుమతిగా నిచ్చి పవిత్ర గంధాలను గూర్చి వివరాలు తెలిసికొనేవారు. ఆశాస్త్రాలన్నీ సంస్కృతంలో ఉండేవి. అయితే వారికి విగ్రహారాధన కనుక నిజదేవుని గూర్చి నిజం తెలియదు ఆరోజుల్లో పూనాలో నివసించే ఒక భవనంలో భార్య చిన్న వయస్సు గలది ఆమె చదువుకోవాలని భర్త కోరుకున్నాడు ఆడవారు చదువుట వ్రాయుట నిషిద్ధము అడవిలోనికి తీసుకొని వెళ్ళి చదువు నేర్పాలని నిర్ణయించాడు. నేడు ఎందరో స్త్రీలు విద్యావంతులయ్యారు గాని ఆ రోజుల్లో నేలపై లక్ష్మిబాయి అనే పేరు సంస్కృతంలో వ్రాయగల్గింది. వారో చిన్న ఇల్లు అడవిలో నిర్మించగా కొందరు శిష్యులు చేరారు. తెలివైన భర్తగారు విద్యనేర్పుట చూస్తూ ఆనందించేది. వారికి ముగ్గురు సంతానం ఆడపిల్ల శ్రీనివాస్ చివరి పాప పేరు రామా బాయి వారు మూట ముల్లు పట్టుకొని అడవిని వదిలిపెట్టి రైలు ప్రయాణం కాలిప్రయాణం చేసారు. తన శిష్యులు తలపై బుట్టలో రామాబాయిని మోస్తూ క్రొన్ని ప్రాంతాలు నడుస్తూ అనేక పుణ్యక్షేత్రాలు దర్శించేవారు. పాపాలన్నీ ప్రక్షాళన కల్గునని భావించారు. గంగానదిలో స్నానం చేస్తే చాలు సర్వపాపాలు నివారణకాగలవని మూఢనమ్మకంతో రామాబాయి నాన్నగారు గొంతెత్తి మంత్రాలు వేదగ్రంధాలు చదువగా అనేకులు భక్తితో విని పర వశించేవారు. ఆదేవాలయంలో నివసించే విధవలు విచారంగా కన్పించేవారు. వారిని చాలా హీనంగా చూచేవారు. ఆకుటుంబం దాదాపు 4000 మైళ్ళు నడుస్తూ వివిధ పవిత్రాలయాలు దర్శించారు ఒకరోజు రామాబాయి చిన్న అమ్మాయి తలపై వెంట్రుకలు గొరిగి వేయిబడి కన్పించింది

ఆమె రోడ్డుపై దొర్లుతుంది గానీ నడుచుట లేదు ఏడుస్తూ ఏదో గొణుగుతూ ఉండుట చూచి రామాబాయి తల్లిని ప్రశ్నించింది ఎందుకింత దుఃఖంతో ఉంది? విధవరాలు అంటే భర్త మరణించిన స్త్రీతో ఎవరూ భోజనం కలిసి చేయరు. ముట్టుకోరు రామాబాయి హృదయంలో గాఢంగా నొచ్చుకొని దుఃఖించింది. ఆమె తన జీవితం గూర్చి చాలా ఆనందంగా ఉండేది. తన 12వ యేట 20,000 పదాలు నేర్చుకొని వల్లించగల్గేది. ఆరోజుల్లో గొప్ప కరువు సంభవించింది. ఆ క్షామానికి తల్లి, తండ్రి, అక్క ముగ్గురుమరణించారు. తండ్రి చనిపోతూ అమ్మా నేను నిన్ను చాలా ప్రేమిస్తున్నాను. సత్యమైన దానిని అనుసరించు. దేవుని మార్గంలోనే నడవాలి. రామా బాయి సోదరుడు ఒంటరిగా దుఃఖిస్తూ దేవాలయాల్లో పూజలు స్నానాలు చేస్తూ పేదరి కంలో జీవించేవారు. దుప్పటిలేక వేడికై ఇసుకత్రవ్వి కప్పకొనేవారు. వేసుకున్న వస్త్రాలు ఉతికివాడేవారు. ఎంతో కష్టంగా కలకత్తా పట్టణం చేరారు. రామాబాయి సంస్కృతంలో ప్రసంగాలిచ్చుట శ్లోకాలు వల్లించుట విధవరాళ్లను ప్రేమించుట గమనించి ఆశ్చర్యపడ్డారు. ఆమెకు పండిత అనే నామకరణం చేసారు. గొప్ప బోధకురాలు అనే అర్థం తన తోబుట్టువు శ్రీనివాస కూడా మరణించాడు. అన్నయ్య స్నేహితుడైన బెంగాలీ యువకుని వివాహ మాడాడు. వారిక అమ్మాయి పుట్టింది. ఆమె పేరు మనోరమ హృదయానందం అనే అర్థం. ఆమె భర్త లైబ్రరీలో చిన్న పుస్తకం చదువుటకు ఆసక్తి చూపింది. అది లూకా సువార్త అనుకోని రీతిగా ఆమె భర్త కలరా వ్యాధితో మరణించాడు. ఒకసారి ఆమెకు పూనెనుండి పిలుపు వచ్చింది. నీ ప్రసంగాలు మాకు కావాలి అని కోరారు. ఒక మిషనెరీ స్త్రీ వద్ద ఇంగ్లీషుల భాష నేర్చుకుంది.ఆమె నేర్పిన పుస్తకమేమనగా బైబిలు లూకా సువార్త వివరంగా నేర్పించింది. మిషనరీ సహాయులలో ఓడలో ఇంగ్లాండు చేరింది. ఆప్రాంతంలో స్త్రీలందరూ చదువ గలరు వ్రాయగలరు. వారంతా క్రీస్తు అనుచరులు ప్రేమతో జీవించుట చూచి రామాబాయి క్రైస్తవ మతం స్వీకరించాలని ఆశించింది. అమెరికా నుండి పిలుపు ఆమె స్నేహితురాలి గ్రాడ్యుయేషన్ పండుగకై బోస్టను నుండి ఆహ్వానం అందు కుంది ఆమె స్నేహితురాలు ఆనందబాయి ఇండియాలో ప్రప్రథమ లేడీ డాక్టరు రామా బాయి మంచి పుస్తకములు వ్రాస్తూ మంచి ప్రసంగాలు చేసేది. విచారకరమైన స్త్రీ జీవితాలను గూర్చి బాధతో వ్రాసేది బొంబాయిలో విధవరాళ్లకు ఆశ్రమము స్థాపించింది దానికి శారదాసదన్ అని పేరు పెట్టింది. జ్ఞాననిలయమనే అర్థము ఆతర్వాత ఆ స్థానాన్ని పూనేకు మార్చింది. ఆమె బైబిలు పదేపదే చదివేది. ఒకసారి బైబిలు క్యాంపుకు వెళ్లింది. క్రీస్తు సంభోదలు చాలా నచ్చాయి. తన పాపాలన్నీ అజ్ఞానంలో చేసిన విగ్రహపూజల గూర్చి ఒప్పుకొని పశ్చాత్తాపంతో మారుమనస్సు పొందింది. నమ్మి బాప్తీస్మం పొంది రక్షింపబడాలని



బాప్తీస్మ అనుభవం పొందింది. ఆమెకు ఎన్నడూ లేని గొప్ప ఆనందం లభించింది. పూనెలో ఆశ్రమమకాలం ఎందరో విధవలు చాలా హీన స్థితిలో నున్నారు. అసహ్యించుకోబడిన వారిని ప్రేమలో ఆదరించి క్రీస్తు ప్రేమను చాటేది. అందమైన తోటలో రంగుల పుష్పాలమధ్య పుష్పాల పేరుతో చక్కని గృహాలలో అనేక బిడ్డలు చేరి గొప్ప ఆదరణ పొందుచున్నారు. క్రీస్తు ప్రేమను క్రియారూపంలో అనుభవిస్తూ ఆక్రీస్తును గూర్చి తెలుసుకోదలచి క్రీస్తు బోధలు విని క్రీస్తును నమ్మేవారు ఆరోజుల్లో కరువువచ్చింది. ఎందరో మరణించారు ఎందరో ఆకలితో అలమటించేవారిని ఆవరించి ఆశ్రమంలో చేర్చుకుంది. సహాయముకై దేవునికి ప్రార్థించగా అవసరాలన్నీ అద్భుతంగా అందుకున్నది. దానికి ముక్తి ఆక్రమమని పేరు పెట్టింది. ముక్తి అనగా రక్షణ కెడోగాన్ గ్రుడ్డివారు నిరాకరించబడిన వృద్ధులు తల్లి దండ్రిలేక పోషణ లేని చిన్నారులు భర్త లేని పెండ్లికాని తల్లులు వీరికి ఆశ్రయ స్థానమైన ముక్తి ఆశ్రమములో క్రీస్తు ప్రేమ సమృద్ధిగానిండి ఉండేది. ఆచట పరలోకానందం నిలిచింది. తిండి బల్లులు విద్య ఆనందం సవృద్ధిగా లభించేది. ఎందరో ఉన్నత ఉద్యోగం చేసి అదే సంస్థకు సహాయపడేవారు కూడా ఉన్నారు. 2000పైగా స్త్రీలు ఉన్నారు. వారిని అమ్మ అని పిలుస్తారు. పిల్లలను బడ్స్ అంటారు. అన్ని రకాల విద్యలు నేర్పుట క్రీస్తు ప్రేమ సువార్తను వివరిస్తారు. పెద్ద పిల్లలను బ్లోసమ్స్ వికసించిన పుష్పాలంటారు. ఆప్రాంతానికి వచ్చిన వారంతా క్రీస్తును ప్రేమించి ఆయనను వెండడించుటకు నిర్ణయించుకున్న వారే. 1922లో రామాబాయి తన జీవితాన్ని ముగించి తను ప్రేమించే ప్రభువు సన్నిధి చేరింది. అనేక ప్రాంతాలలో ఈ ఆశ్రమ విభాగాలుండి ఎంత ప్రభావ వంతంగా నిర్వహించబడుట క్రీస్తు కృపయే. 16పువ్వుల పేర్లుతో నిర్వహించుచున్న ఆశ్రమము ఎంతో వింత అందాలున్నాయి. లిల్లీ సన్‌ఫ్లవర్ రోస్ మొదలగున పేర్లు భోగన్‌విలియా గ్రుడ్డి వారికి ఆశ్రయముగా ఉంది. గ్రుడ్డివారికి చెప్పేవారు కూడా గ్రుడ్డివారే. వీరందరి జీవితాలు కొందరి జీవితాలు పూర్తిగా మిషనరీలియాన్ వ్రాసిన పుస్తకాలలోనివి.



# 38. మట్టిలో మాణిక్యాన్ని

**- జిమ్**

నా పేరు జిమ్మీ. తల్లిదండ్రులున్నను అనాధగా ఒంటరిగా బాధలో బాల్యాన్ని గడిపాను. ఒకరోజు ఆకలి బాధతీర్చుకొనుటకేమైనా పనిచేసుకోవాలని ఏ అడ్డమైన పనైనా దొరుకు తుందా! అనే ఆశతో ఎదురుచూడగా ఒక చెక్కషాపు కన్పించింది. అది వృద్ధదంపతులు నివసించే చిన్న ఇల్లు ఎన్నోసార్లు ఆ ప్రాంతాన్ని అవ్యక్తులను గమనిస్తూనే ఉన్నాను. నా కొరకు గతంలో ఎవరో ప్రార్థించి

యుంటారు. బాల్యంలో సండేస్కూల్లో టీచరు చూపిన ప్రేమ దేవుని గొప్పత్యాగం లీలగా గుర్తున్నాయి గానీ దిక్కులేని స్థితిలో ఏనాడూ చర్చికి వెళ్ళలేదు ప్రార్థించలేదు. ఉద్యోగంతో రోడ్డుపై చేసిన అల్లరికి ఒకరోజు జైలుపాలయ్యాను. తర్వాత విడుదలై రోడ్డుపైనడుస్తూ వెళ్ళాను. నాకొక మెల్లని స్వరం చెప్పినట్లుగా భావించి ఆగు నీవు వెళ్ళి వారితో మాట్లాడు అనే ప్రబోధానికి లోబడ్డాను మెల్లగా షాపులో వృద్ధుని సమీపించి అయ్యా నేను చేయగల పనిఏదైనా ఉందా? నన్ను ఎగాదిగా చూచాడు. మలిన వస్త్రాలతో కత్తిరింపులేని జుట్టుతో సరియైన ఇల్లులేని రోడ్డుపై తిరిగే రోమియోవలె కన్పించిన నన్ను చూచి అసహ్యించు కోలేదు. సరికద సరే ఆ బాస్ దగ్గరకు వెళ్ళి అడుగు అన్నాడు. ఆబాస్ ఎవరోకాదు అతని భార్య ఓహోనీ నీవు పని చేయాలంటే కొన్ని నియ మాలున్నాయి. అవి నీతో కుదు రదు అని తెల్పింది. అతని చేతి మీద పచ్చబొట్లు న్నాయి. నా ఆకారం చూచి ఖంగారు పడినట్లుందని తలంచి వెనుతిరిగి నిరాశతో నడుస్తూ ఉండగా ఆగుబాబు నీవు గడ్డి కోయగలవా? నేను ఏపనిఐనా చేయగలనండి అన్నాడు. సరే రేపు సరిగ్గా నాలుగు గంటలకు రాగలవా? అని ప్రేమతో పలుకరించింది. ఆతర్వాత సరిగ్గా నాలుగు గంటలకల్లా వచ్చి ఇంటి పక్కగా నున్న గడ్డంతా కోసేసాను. ఎదురుగా చూచేసరికి ఆపిల్ చెట్టు నీడలో ఫెన్సు దగ్గర ముసలి స్త్రీ బాస్ కన్పించింది. బాబూ చాలకష్టపడ్డావు చాలా ఆకలిగా నున్నావు అని చాలా ప్రేమతో కోకోకోలా సీసా డోనట్‌తో పాటు కొన్ని డాలర్లు చేతిలో పెట్టింది. గిన్నెడుచల్ల నీళ్ళు క్రీస్తు ప్రేమలో అందిస్తే దానికి దేవుడు ప్రతి ఫలమిస్తాడు. వీరి ప్రేమ నా జీవితంలో ఎడారిలో ఒయాసీస్సును పోలి దుఃఖంలో నలి గిన నాకు గొప్ప ఓదార్పునిచ్చి ఆదరించింది. అది వారితో మొదటి పరిచయం బాస్ భర్త పేరు రసీల్ ఆమె పేరు బీట్రియాట్రిక్స్ బీ అంటారు. రెండు వారములకొకసారి తోటలో గడ్డి కోయాలని ఆమె ఆజ్ఞాపించింది. ప్రతిసారి కోకోకోలా డోనట్ డాలరుతో ఆపిల్ చెట్టు నీడలో ప్రేమతో కనిపెట్టేది. వీరి ప్రేమను పొందిన నేను నాగతాన్ని గూర్చి ఆలోచించసాగాను. బాల్యంలో అమ్మ ప్రేమ సరిగ్గాలేదు. నాన్న ఇంటి పట్టున ఉండేవాడు కాదు అమ్మ మరొక వ్యక్తితో లేచిపోయింది. నా గతి ఒంటరితనమే అమ్మ నివసిస్తున్న మారుటి తండ్రితోనే బ్రతకాలని వారిని ఆశ్రయించాను. వారు మరింత నీచంగా ప్రవర్తించేవారు. ఇంట్లో నున్న ఆహార పదార్థాలన్నీ తీసుకొని బయట అమ్ముకొని మత్తుపానియాలు కొనుక్కునేవాడు. నేనయితే ఆకలితో ఉంటూ ఉచితంగా స్కూలులో పేద వారికిచ్చే భోజనం కోసం మధ్యాహ్నం కోసం ఆశతో ఎదురు చూచేవాడిని స్కూలు సమయం శని, ఆదివారం సెలవుగనుక శుక్రవారం మధ్యహ్నం నుండి సోమవారం మధ్యహ్నం వరకు ఖాళీ కడుపుతో దుఃఖంతో గడిపేవాడిని. నిలబడే ఓపిక కూడా



లేకపోయేది. బయట ప్రపంచం వారికి మాఇంట్లో పేదరికం గూర్చి తెలియదు ఎన్నడూ ఎవరికి శ్రమకల్గించలేదు కానీ కష్టపడి పని చేసేవాడిని. అవేమీ మారుట తండ్రికి పట్టేదికాదు. నాతో మాట్లాడేవారు లేని ఒంటరివాడ్ని ఒంటరితనం ఆకలి కలసిబాధిస్తూ మానసికంగా, శారీరకంగా కృంగిన వేళల్లో ఎవరూ నన్ను లక్ష్యపెట్టి ప్రేమనిచ్చేవారు గానీ నన్ను నమ్మిన వారుగానీ లేరు. వింతగా ప్రవర్తించగా ఆరోజుల్లో జైలు పాలయ్యాను. అదికొంతకాలమే నా మనస్సులో వేదనను మాటల్లో వ్రాయుట ఆరంభించాను. అది చాలా భావయుక్తమైన గేయాలుగా మారాయని తర్వాత గ్రహించాను. నా ఒంటరి తనంనకు సరియైన తోడు నేను వ్రాయగల భావాలే. పేదలను పెంచు ఆశ్రమములో కొంతకాల అనాధాశ్రము నుండి నా 15వ యేట నా పోలీసులు నాతల్లి దగ్గరకే చేర్చారు. 16వ యేట ఒక చిన్న చీటీపెట్టి నా కిక్కడ ప్రేమలేదు నేను మీతో జీవించదలచలేదు. అని వ్రాసి ఇల్లు వదలివేసాను. ఒక ఇంటి పైకప్పు చూరుక్రింద ఒక పెద్ద సంచికై తలవాల్చి పండుకొనే వాడ్ని ఏఇల్లూ లేదు. ఉదే నాఇల్లు బయట రోడ్డుపక్క పండుకొనుటన్న అదే మంచిగా లోచింది. విలువైన పాఠాల్ని నేర్పాయి. తర్వాత ఒక రోజు బాబూ జిమ్మా నీవు గడ్డికొసిన తర్వాత ఈ కోకోకోలా త్రాగు డోనట్టుతిని ఈ సొమ్ము తీసుకొని ఇంటికి వెళ్ళి నీకున్న సామాను తెచ్చుకో. మా ఇంట్లో చిన్న గది ఖాళీగా ఉంది. వచ్చి చేరిపోబాబూ ఈ ఆప్యాయతతో కూడిన ఆహ్వానం అనుకోనిరీతిగా అందింది. దిక్కులేని వారిని దేవుడు ప్రత్యేకంగా ప్రేమించాడు. అందుకై దైవవాక్యంలో చాలా స్పష్టంగా విశ్వాసి చేయు బాధ్యతలు పొందుపర్చారు. పేదలకు చేయు సహాయందేవునికి చేయుటయేనని స్ఫష్టంగా తెల్పారు. జీ, రస్సెల్‌గారు చేయు సహాయానికి దేవుడు తప్పక ప్రతిఫలం అందించ గలరని నమ్మాను ఇంటికి రమ్మనగానే సరేనని చెప్పుటకు సంశయించాను ఏమో! స్వంత తల్లి ప్రేమచూపలేదు. పెంపపు గృహాల్లో గుర్తింపులేదు. ఎవరూ తనను పట్టించు కోలేదు. ఈ ప్రేమను నమ్మగలనా? మరలా వీళ్ళు కూడా నిరాకరిస్తే ఇట్టి ఆలోచనలలో కాస్త జాప్యం చేసి చేసేది. తన సరేనమ్మా తప్పక వస్తానని చెప్పాను. చిన్న పాత సంచులలో నాసామానుతీసుకొని వృద్ధుల ఇల్లు చేసేసరికి యజమాని రస్సెల్ ఎదురయ్యాడు. ఆయన మిలటరీలో పని చేసిన వ్యక్తి కనుక మాట సూటిగా క్లుప్తంగా ఉండేది. ఇదిగో జిమ్ నీవు సరిగ్గా మాఇంట్లో నివసించదలిస్తే కొన్ని నియమాలు పాటించాలి. నీ చింపిరి జుట్టు చక్కగా కత్తిరించుకోవాలి. రెండవదిగా మేము క్రీస్తును ప్రేమించి ప్రతి ఆదివారం చర్చికి వెళ్తాము. మా ఇద్దరితో క్రమముతప్పకుండా చర్చికి రావాలి. సాధారణంగా నాకు ఇష్టంలేని పనులు బలవంతంగా చేయాలంటే కష్టముగా భావించి ఇల్లు వదిలిపోవాలని పించింది. కానికాస్త ఆలోచించంగా ఎందుకో వీరునన్ను ప్రేమించి నా మంచి కొరకే

ఈ రెండు నియమాలు చెప్పారని గ్రహించాను. వృద్ధ దంపతుల ప్రేమ ఆప్యాయతలలో నా మనస్సు కాస్త నెమ్మది పొందగా ఎప్పటివలె గీతాలు వ్రాయుట కొనసాగించాను. ప్రార్థన చేయుట ఆరంభించాను. దైవభక్తితో క్రీస్తును ప్రేమించుట ఆరంభించాను. పోనీ ప్రభువా నీ పైనా నారచనలను అంగీకరిస్తావా? అవి బాగున్నాయా? అని ప్రార్థించాను. దేవుని ప్రేమ నన్నుతాకింది. "బీ" నాకు క్రొత్త సేహితుల ఇంట్లో గడ్డి కోయు పనులు చేయించేది స్వయంగా ఇతరుల ఇంట్లో దించుట అక్కడ నుండి ఇంటికి చేర్చుటతోపాటు నాకు కోకోకోలా, డోనట్టు, డబ్బు ప్రతీసారి అందునట్లు ఏర్పాటు చేసింది. అది గొప్ప సహాయమే వృద్ధులిద్దరి నుండి తల్లిదండ్రి ప్రేమ ఎట్టిదో చవిచూచాను. క్రీస్తు ప్రేమ వీరికన్నా గొప్పదిగా ఆదివారం సంఘక్రమంలో నేర్పించే నాకొక స్నేహితుడు, ఆదరణ, ఆత్మీయతనిచ్చువాడు. నా ఆత్మనురక్షించి సంరక్షించు ప్రభువని నమ్మాను. నా చిన్న వయస్సులో కష్టించి ఒంటరిగా పని చేయు దుస్థితి గ్రహించి వృద్ధదంపతులు తిరిగి స్కూలులో చదువుకోమని ప్రోత్సహించి దానికి తగిన ఖర్చు మొత్తము భరించారు. దేవుని మహాకృపను బట్టినా అడుగులు బండపై నిలిచి స్థిరంగా నిలిచాయి. అనుకోని రీతిగా కాన్సరు వ్యాధితో రస్సెల్ చనిపోయారు. "బీ" వంటరి స్త్రీగా మిగిలింది. నన్ను వెళ్ళి పోమంటుందేమోనని భయపడ్డాను. జిమ్మీ నీవు మమ్ములను చేరుట దేవునికి ప్రత్యేక కారణముంది. నన్ను వదలి ఎక్కడకు వెళ్ళకు అంది. ఒక రోజు నేను 12వ తరగతి చదువు కాలంలో గతంలో జైలులో పరిచయమైన స్నేహితుడు గిటారు వాయిస్తూ తన బాధల్ని మర్చిపోవు సంగీతం గూర్చి వివరంగా తెల్పారు. చాలా ఆనందంతో నా స్నేహితుడు అతని పాటలు గూర్చి "బీ" తో తెల్పారు. బీ నా ఆసక్తి గ్రహించి ఒక గిటారు కొనిపెట్టింది. మెల్లగా వాయించుట నేర్చుకొని నేను వ్రాసిన పాటల్ని పాడుతూ ఆనందించేవాడిని బీ నా పాటలన్నీ వినాలని ఆశించింది. నీవు వ్రాసిన పాటలు గిటారుపై వాయించి పాడి వినిపించగలవా? నాకు చాలా భయమేసింది. కానీ బాగా నేర్చుకొని ఆమెకు వినిపించాను. నేను ఎవరూ లేని ఒంటరివాడ్ని. ఆకలితో అలమటించి నలిగిపోయిన వాడ్ని. ప్రేమ అంటే తెలియనివాడ్ని. దు:ఖితులకు చిరునవ్వుగా కారుచీకటిలో కాంతి రేఖగా కృంగిన వారిని లేవనెత్తు ప్రేమ ఉంటుందని నాకు తెలిసింది. క్రీస్తు ప్రేమ వ్యక్తులలో నింపబడుట వారు హస్తాలు చాపి వారి మధుర స్పర్శతో హృదయ తంత్రులను మీటి రాగాలు పలికి స్తారని తెలిసింది. తల్లిదండ్రుల ప్రేమ నీడలా తరిగిపోతుంది. కన్న బిడ్డల ప్రేమ కలలాగా మిగులును భార్య భర్తల ప్రేమ వాడిపోయి రాలిపోతుంది. బంధుమిత్రుల ప్రేమ వెలిగే ప్రేమదీపమే నూనె లేకపోతే ఆరిపోతుంది. ఎన్నడెన్నటికీ మారనిది, నిత్యమైనది క్రీస్తు కల్వరి ప్రేమ ఎన్నటికీ మనల్ని వీడనిదే ఆదివ్య ప్రేమ అది నేను ఒక తల్లిలో చూచాను.



అనే భావాలు గల పాటల్ని వింటూ పరవశంతో ఆర్తితో చాచిన చేతులలో జిమ్మీని పొదివి పట్టుకొని అవిరామంగా కన్నీటి ప్రవాహంలో మైమరిచిన బీని చూస్తూ జిమ్మీ పరమానందభరితుడయ్యాడు. "బాబూ, జిమ్మీ నీవు ఈ సంగీతాన్ని ఎన్నడూ వదలకు. "ఎవరూ నీకు ఆటంకాలు కలుగజేయనీయకు, నెమ్మదిగా బీ పరిచయంలో కొన్ని పబ్లిక్ ప్రాంతాల్లో గాన కచేరీ చేయుట ఆరంభించాడు. స్కూలు చదువు పూర్తికాగానే మంచి ఉద్యోగం సంపాదించి బీ ఇంటిని వదలి నాదంటూ ఒక చిన్న స్థావరాన్ని ఏర్ప రుచుకోని బ్రతుకుచున్నాను. నేను మంచి గాయకునిగా పట్టణంలో పేరు పొందుట నా ప్రోగ్రాము గూర్చి పేపర్లలో చదివిన బీ, ఫోను చేసి జిమ్మీ నేను నీ పాటలు వినుటకు రావాలని ఉంది. నన్ను నీ కారులో తీసుకొనివెళ్ళగలవా? అని అడిగింది. వెంటనే నేను వెళ్ళి ఆమెను తెచ్చి వేదికకు ముందున్న ప్రత్యేక స్థానంలో కూర్చోబెట్టాను. అది పిల్లలకొరకై ప్రత్యేక కార్యక్రమంలో మంచి పాటలు పాడి విన్పించగా అందరూ కేరింతలు చప్పట్లు. నాకు అలవాటైనవే గాని ఆరోజునకు ప్రేత్యేకత ఉంది. నేను వెంటనే మైకు అందుకున్నాను. నా జీవితాన్ని ప్రభావితం చేసిన ప్రత్యేక స్త్రీని మీకు పరిచయం చేయాలి. ఆమెయే బీ బీట్రిక్ కోస్లర్ నా జీవిత సాక్షాన్ని మాటలలో వివరించాను. పాట ద్వారా కాదు. గతంలో నా జీవితమెంత అవ్వస్థంగా ఒంటరిగా చిందరవందరగా నుండేదో తెలిపాను వృద్ధులి ద్దరి ప్రేమను చవిచూచాక ప్రపంచంలో ప్రేమ అనగా ఏమిటో తెలిసుకోగల్గాను. వృద్ధు డైన రస్సెన్ చెప్పినట్లు బీ అందరికీ బాస్ ఈ అపురూప ప్రేమమయి బీ లేకపోతే నేనీస్థితిలో ఉండేవాడ్ని కాదు. ఈ జీవితం ఆమె అందించిన ప్రత్యేక వరం అంటూ ఆవేశంలో కన్నీ టితో పల్కి మాటలు వింటూ మరొకసారి చప్పట్ల మోతతో హాలంతా అదిరిపోయింది. బీని పుష్పమాలలతో గౌరవించగా గర్వంతో నిలిచింది. అమ్మ మరొకసారి నిన్ను మరొక గాన కచేరీకి ఆహ్వానిస్తాను. మెల్లగా గుడ్‌బై జిమ్మీ అంది కనుమరుగైనంత వరకు తేరి చూచింది. ఆతర్వాత ఉదయాన్ని ఫోను సందేశంలో బీ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు వార్త వచ్చింది. చివరిగా గుడ్‌బై మాట తర్వాత కోమా చేరి ఆతర్వాత ప్రభువు చెంతకు భర్త దగ్గరకు చేరింది. వృద్ద స్త్రీ తెల్పినట్లు ఒక ప్రత్యేక ఉద్యేశంలో దేవుడు ఆమె దగ్గరకు నన్ను చేర్చాడు. మొదటిసారి ఆదేవుని స్వరం నన్ను ఆమెతో మాట్లాడు అని నడిపించి గడ్డికోసే పని ఇప్పించి బ్రతికించింది. వృద్ధదంపతులు, చిన్నారి బిడ్డలు నన్ను నాపాటల్ని ఆదరిస్తు ప్రశంసిస్తున్న వీరి ప్రేమ, వీరికి గల శ్రద్ధ నన్ను నిజమైన పరిపూర్ణ వ్యక్తిత్వంగల విలువైన వ్యక్తిగా రూపొందించింది. క్రీస్తు ప్రేమలో చర్చికి ఆహ్వానించిన రస్సెల్ నియ మాలు నన్ను నిజమైన క్రీస్తు అనుచరునిగా క్రీస్తు సాక్షిగా నిలిపాయి. నా ప్రతి పాటలో బీ అందించిన ప్రేమ ఆమెఇచ్చిన కోకోకోలా,డోనట్లు, డాలర్లు దాగిఉన్నాయి ఏమిత్తునయా

ప్రభూ నీ ప్రేమకు సాటిగా నా రక్షణ పాత్రను చేబూని అర్పింతుకృతజ్ఞతలన్ ఆమెన్.



## 39. జీవితం ఎంతో విలువైనది

**- ఎవలిన్**

(కీర్తన : 119:72) నీకట్టడాలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయేను. నాపేరు ఎవలిన్. నామనస్సు ఎటో వెళ్ళిపోతుంది. నేను మేల్కొని చూస్తున్నానా? నిద్రిస్తు న్నానా? అది తెలిసుకోవడం కష్టంగా ఉంది. ఏదో ఘోరమైన అనుభవం ఎదుర్కున్నాను. ప్రస్తుతము ఆస్పత్రి పడకపైనున్నాను. నా భర్త ఫ్రాంకో నాప్రక్కనే ఉన్నాడు. నాముగ్గురు పిల్లలు ఒలీవల మొక్కల వలె నాపడక చుట్టూ నిలిచారు. నాకు నా కుటుంబం అంటే తగని ప్రేమ దేవుడు కుటుంబాన్ని సంతానాన్ని ప్రేమించారు. నా ఆనంద కుటుంబం నేడు కళతప్పి దుఃఖపూరితమైనదేమి? దేవునికి చింతలేదా? నిజమే తుఫానులో క్రీస్తులేచి సముద్రాన్ని గద్దించారు. అల్పవిశ్వాసీ అని ముద్దుగా హెచ్చరించి భయపడకు అన్నారు. నా జీవితంలో దేవుడు లేచాడు. జీవిత తుఫానులు చెదరకొట్టుటకు పిలస్తేపలుకుటకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటారు. మనము క్రీస్తును పిలిస్తే ఆయన మనమెదుర్కొను తుఫాను అనే సమస్యతో మాట్లాడి నెమ్మ దింపచేస్తారు భర్త ఆప్యాయంగా నాపడకపై ముఖంలో ముఖము పెడ్తూ నెమ్మదిగా పలికే మాటలు వినబడుతున్నాయి. హనీ నీకు తలలో పెద్ద గడ్డ వుందని తేల్చారు. 15 గంటలు సుదీర్ఘ ఆపరేషను చేసి దానిని తొలగించారు. అన్నాడు మన జీవితమంతా భవిష్యత్తుపై కలలు హ్యాస్యోక్తులు మమతలు మాతృత్వం భర్త ఆప్యాయత తోబుట్టువుల అండదండలు సంఘంలో సభ్యుల సహవాసం ఉద్యోగం కుటుంబంతో రోజూ ఆహ్లాదకర మైన దినచర్య అన్నీటికన్నా దేవునితో ఏకాంత సమయంలో ప్రార్ధన వాక్య ద్యానము కుటుంబప్రార్ధనలో శాంతి సౌఖ్యాలన్నీ కలబోసి జీవితం నా పడకపై ఒంటరిగా ఇవన్నీటికీ దూరముగా జీవించాలా? సన్నని మూల్గుతో ప్రార్ధించాను ప్రభువా గతంలో వలె నేను దయతో నాజీవితాన్ని నాకివ్వగలరా? గతంలో ఒక అక్టోబరు నెలలో కారులో వెళ్తున్న నాకు ట్రక్ ఎదురై ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. సీటు బెల్టు నన్ను రక్షించింది. అప్పుడు జ్ఞాపకము వచ్చింది. సర్వాంగ కవచంలో ధరించ వలసినఉన్నాయి. సత్యమను దట్టీ నడుముకుకావాలి. రక్షణ విరస్త్రాణం తలకుకావాలి. కాళ్ళకు సిద్దమనస్సు అనే జోడుకావాలి. విశ్వాసమనుడాలు వాక్యామనే ఆత్మఖడ్గము. నీతి అనేమైమరుపు ఇవన్నీ ఉదయాన్నే ధరించుకొనే ప్రార్ధనతో మనకార్యక్రమాలు ఆరంభించాలని నేర్చుకున్నాను. ప్రభువు కృపలో సజీవంగా ప్రమాదం నుండి కాపాడాలని స్తుతించాను. ఆతర్వాత జ్వర తీవ్రత బాధించింది. ఎందుకో మనస్సులో సన్నని బాధ ఆరంభమైంది. అనుకోని ప్రమాదం



జ్వరం ఇక తరువాత ఎదుర్కోబోవు శ్రమ ఏదైనా ఉందా? యేబు చెప్పినట్లు నేను తలచినదే నాకు సంభవించింది. అన్నట్లు ఒకరోజు రాత్రి పడక చేరే వేళ విపరీతమైన నీర్సంతో కాళ్ళు విరిగాయి. దేవదూత రెక్కల వంటి మెత్తని, సున్నితంగా నాశరీరం క్రిందికి వాలిపోతుంది. నేను గమనిస్తూనే నేలకొరిగి పోయాను. నేనేమీ భయపడలేదు. నా భర్త ఫ్రాంక్ అరుపువినిపించింది. ఎందుకీ అరువు? కోపంగా ఉన్నాడా? ఆవరించిందా అంటూ ఆలోచించాను ఎమర్జన్సీ వైధ్యసేవ లకు నన్ను వెంటనే తరలించారు. ఎం.ఆర్.ఐ లో తలలో ఉన్న పెద్ద కణితిని చూపించి మెదడులో కణితి ఉంది. ఆపరేషన్ అవసరం అని తేల్చారు. ఒక్కసారిగా నా ప్రాణం కృంగిపోగా నా భర్త చేతిని గట్టిగా పట్టుకున్నాను. వెంటనే నిద్రపోవడానికి మందిచ్చారు. నేను లేచే సరికి నాముగ్గురు సంతానము అబ్బాయి ఆత్రంగా నా ముఖం చూడడం గమనించాను. రెండవ కుమారుడు బెర్రీ అమ్మా గొప్ప నరాలడాక్టరు నీకు పరీక్షించడానికి సిద్దంగా ఉన్నారు. భయపడకు అన్నాడు. ఆతర్వాత నీ చిత్తమే నెరవేర్చండి. అంటూ మౌనంగా ప్రార్ధన చేసుకుని ఆయన చిత్తమునకు అప్పగించుకున్నాను. యేహోషా పాతు కష్టసమయంలో నీవే దిక్కు. మాకేదిక్కు లేదు అని పూర్తిగా సమర్పించుకొని స్తుతించగా జయంపొందిన అనుభవం హిజ్కియా కన్నీరు విడిచుచూ ప్రార్ధించగా ఆయన మనవి ఆలకించిన దేవుడు. నాకు కూడా సహాయకుడని నమ్మాను. ఆపరేషన్ జయకరంగా ముగిసింది. నా పెద్దబాబు టెడ్ అమ్మా నీవు చాలా బాగున్నావు అన్నాడు. చిన్నబ్బాయి మాత్రం అమ్మా ఆపరేషన్ ముందు నీవు చాలాచాలా మాట్లాడావు. మేమంతా శ్రద్దగా విన్నాము అన్నాడు. ఏదో నవ్వించాలని పలుకరించి ప్రేమచూపాలనీ అందరూ అందరూ ప్రయత్నించారు కానీ నీర్సంవల్ల సోలిపోయాను. నేను గతంలో ఎవలిన్ వలెనున్నానా? గతంలో కారు ప్రమాదం వల్ల మెదడులో గడ్డకు చలనం వచ్చింది. దాని ప్రభావం వల్ల నేను క్రింద పడ్డాను ఈ అనుభవాన్ని మరణాపాయ స్థితిలో వైద్యసహాయం లభించింది. ఆకణిత లోపల ఉందని తెలియకపోతే అది అవధులు లేని రీతిగా పెరిగి మరణం సంభవించేది. నేను సజీవంగానిలిచి దేవుని క్రియలు ప్రచురిం చుటకే బ్రతికానని సదా దేవుని స్తుతిస్తాను. నాభర్త నాకొరకు అందమైన పూలు ప్రేమతో తెచ్చేవారు. డాక్టర్లు పిల్లలు భర్త అంతా వెళ్ళిపోయినా తెరలమధ్య చాలా ఒంటరితనం, బాధ మిగిలాయి. నా జీవితమిదే రీతిగా గడిపుటేనా? నేను బందీగా నుంటానా? ప్రభువా నన్ను ఆదరించు అని కీర్తనలు ద్యానించసాగాను. ఇక చికిత్సానంతరము తిరికి ఇంటికి వెళ్ళిన రోజు నా జీవితంలో అద్భుతమైన మరపురాని రోజు నాగదిని చేరి గోడమీదనున్న అద్దంలో ముఖం చూచుకున్నాను. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. నాతలపై వెంట్రుకలు లేవు. బాండేజీలు

కట్టబడి ఉన్నాయి. రెండు చెవుల మధ్య పూర్తిశూన్యం వెనుక నుండి కోసి కణిత తీసారు. నేను చూచుకొన్న నా ప్రతిబింబం నాకే భయం కల్గించింది. అందుకేనేమో ఆస్పత్రిలో అద్దం ఉంచరని గ్రహించాను. నేనేనా అనుకు న్నాను. ఆతర్వాత ఒక నెలరోజులు మంచం మీదనే గడిపాను. థెరపీ చేయు ఆస్పత్రి నర్సులు వచ్చి నా కళ్ళు పరిక్షించి ఎడమకన్ను తెరిచి చూచుటకు ప్రయత్నించారు. ఈ రోజు నీవు లేచి నడుస్తావు అని నర్సులు అభయమిచ్చారు. సాధ్యమేనా అని అడిగాను. చిన్న ప్రయత్నం వల్ల నాకు విజయం కల్గింది. నేనయితే నా ముఖం, తల వికారంగా ఉందని తలంచి నా భర్త నన్ను చూస్తూ ఏమితలస్తున్నారో? అని ఆలోచించాను. అదే సమయంలో నా భర్త వెనుక నుండి వస్తూ ఆప్యాయంగా నా రెండు భుజాలపై చేతులుంచి ఈమే నా వనిత, నా ప్రాణమైన నా భార్యామణి అన్నాడు. హమ్మయ్య నేను గతంలో ఎవలిన్‌గా నాభర్త నన్ను అంగీకరించాడని సంతోషించి దేవుని స్తుతించాను. నా కుటుంబమంతా నా చుట్టూ చేరారు. దేవుని పరిశుద్ధ దూతల సమూహం నాచుట్టూ ఆవరించి నిలిచారని భావించాను. దేవుడు నాకిచ్చిన అద్భుత స్వస్థతను బట్టి మనసారా దేవుని ఘనపరిచి స్తుతించాను. వింత ఉల్లాసం నాలో వెల్లివిరిసింది. దేవుడు రెండవ సారి ఇచ్చిన క్రొత్త ఆరోగ్య జీవితము అద్భుతమైనది నాపై నిండైన ఆప్యాయత ఆత్మీయత చూపిన నా కుటుంబీకులు డాక్టర్లు నర్సులు సంఘస్తులు బంధువులందరినిబట్టి ఎంత గొప్ప ప్రేమనందించిన క్రీస్తు అపారప్రేమను గ్రహించి చేతులెత్తి వారందరినీ దీవించమని ప్రార్థించాను. వారి ప్రోత్సాహం నన్ను ధైర్యపరిచింది. గతంలో ఆలోచనలకు భిన్నంగా నా ఆలోచనా సరళి పూర్తిగా మారింది. నా వ్యాధి నన్ను క్రొత్త మనస్సుతో ప్రకృతిని, సృష్టిని, మనుష్యులను, మమతలను తాకి వింత అనుభవాన్ని పొందు ధన్యతనిచ్చింది. సాధారణ ఆరోగ్యముతోనుండగా దేవుని అపారప్రేమ మనకిచ్చిన భర్త, బిడ్డలు ఆయన కృపనుబట్టి అందించిన బహుమతిగా ఆనందించుటకు తెలియదు. ఈ వ్యాధి నుండి కోల్కొని నా కుటుంబంతో జీవించే అవకాశం ఎంత గొప్ప దీవెన! సూర్యోదయంతో బంగారు కాంతిని మెరిసిపోయే అందంలో తోటలోని రంగురంగుల పుష్పాల అద్భుత అందాలు, మంచుబిందువుల స్పర్శతో సన్నగా ఊగే పచ్చని ఆకులు, పక్షుల స్తుతిగానాలు ఇవన్నీ చూస్తూ ఆ గానంతో గొంతు కలిపి ఆకాశములు దేవుని మహిమను తెలియజేస్తూ ఆయన మహిమను ప్రచారము చేయుటకు నీకు నేను సాధనమే కదా అని ఆలోచించాను. సాధారణంగా చాలా శ్రద్ధతో నా ముఖానికి మేకప్ వేసుకొనే అలవాటున్న నాకు ఈ వింత భావాల సంపుటితో కల్గిన ఆనందం నా ముఖానికి మేకప్ లేకుండానే గొప్పకాంతి, శోభనిచ్చాయి. అవే నా అద్దంలో కన్పించింది. ఆ తర్వాత ఆస్పత్రిలో పరీక్షలకై



వెళ్తూ ఆరోగ్యంలో నా జీవిత గమనం దేవుని స్తుతిస్తూ గడిపేస్తున్నాను. డాక్టరుగారు నాభర్తనాలో గమనించిన గణనీయమైన మార్పు ఏదనగా నేను గతంలో ఎవలిన్ కంటె ఎక్కువ ఆనందంగా ఆకర్షణీయంగా ఆహ్లాదంగా గడపగల ప్రత్యేక వ్యక్తిగా నున్నానన్నారు. ఇది శ్రమ ద్వారా దేవుని నియమాలను నేర్చి గతంలో కంటె మరింత గొప్పగా క్రీస్తు ప్రేమకు సాక్షిగా నిలిపారు. ఆస్పత్రిలో ఒంటరిగా నున్న నావంటి రోగులకు ధైర్యం చెప్పుచూ దేవుని వాక్యాన్ని వివరించి ప్రార్థించి నిరీక్షణతో ఆయన అద్భుత స్వస్థతనిచ్చువాడని నేనే ఒక ప్రత్యేక సాక్షినని తలపై గాయం చూపించి చెప్పుటకు ఆనందిస్తున్నాను. దేవునికి స్తుతి కల్గుగాక ఆమెన్.



## 40. కిడ్నీ దానం దైవాదేశం

**- జిమ్మీ**

తన స్నేహితునికొరకు ప్రాణం పెట్టగలవారెవరు? క్రీస్తు ప్రేమలో ప్రభావితం చేయబడినవారే. జిమ్ వయస్సు 60సంవత్సరాలు. పాస్టరుగా 13 సంవత్సరాలుగా వైట్‌రివర్ అసెంబ్లీస్ ఆప్‌గాడ్ ఆరిజోనా అమెరికాలో దైవసేవ చేస్తున్నారు. ఆయన చేయు నమ్మకమైన సేవలో ఒక బాలుడు ప్రశ్న పాస్టరు గారిని ఆలోచింపచేసింది. పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేము లోను యూదయ సమరయి దేశముందంతట భూదిగంతముల వరకు సాక్షులై యుందురని వారితో చెప్పెను. జిమ్‌గారు పాస్టరు వాక్యం నేటి తరానికి సంఘాలకు స్థానిక అమెరికన్లకు అనగా ఆరిజోనా పర్వత చరియలలోని ప్రజలకు ఎట్లు వర్తిస్తుంది? ఇది యెరుషలేము నుండి యూదయ ప్రాంతాల వరకు సేవ ప్రచారం కావాలనే ఆశయము. 1995 లో యెరుషలేములో 3% క్రైస్తవులుండగా నేడు 53%కు వృద్ధి అయ్యారు. యూదయలో కూడా గణనీయమైన సేవ జరుగుతుంది. అందుకే మన సంఘంవారు మిషనరీలను మారుమూల ప్రాంతాలకు పంపిస్తున్నాము కదా! గ్రాండ్ కెన్యాన్ స్టేటు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు మనవారు వెళ్లి ఎవరూ చేరని ప్రాంతాలకు చేరి క్రీస్తు సువార్త చాటించుట దేవునికృప భూదిగంతాల వరకు అనగా అర్థమేమండీ? దానికి అర్థం చెప్పడానికి క్రియాత్మకమైన ఉదాహరణ పాస్టరుగారికి కిడ్నీ మార్పిడీ అనుభవమే ఆధారము పాస్టరు జిమ్‌గారు 30 సంవత్సరాలుగా మధుమేహవ్యాధి ద్వారా నీరసించి రెండు కిడ్నీలు కూడా పాడయ్యాయి. అది 2006వ సవత్సరం కాగా 2003లో గుండె జబ్బుతో బాధపడ్డారు. వారానికి 3సార్లు డయాలసిస్ ప్రతిసారి 3 1/2 గంటల ధైర్యం కావాలి. కిడ్నిలు దానంచేసే వారికోసం అప్లికేషను పెట్టుకున్నారు. బలహీనస్థితిలో కూడా

దైవసేవ చాలా శ్రద్దగా నమ్మకంగా చేసేవారు. 1996లో లాస్ ఎంజిల్స్‌లో యువత ఉజ్జీవానికై కృషి చేసారు. ఆరోజుల్లో 40 మందిలో నున్న పేదరికంలో నున్న సంఘాన్ని ఉద్దరించాలని కోరారు. పాడయిన కిడ్నీతో మారుమూలలనున్న సంఘశ్రేయస్సుకై అహర్నిశలో శ్రమించేవాడు. ఒక ప్రక్క కిడ్నీలు పాడయి నీర్సంతోనే కిడ్నీ దొరకునట్లు ప్రయత్నించ సాగాడు. 1000 పైగా ఇట్టి రోగులు కిడ్నీలకై కనిపెట్టి వారి కిడ్నీలు ఇవ్వడం సమంజసమే 7000కు పైగా ఈ దేశంలో కిడ్నీమార్పిడీ జరుగుతున్నాయి. 2,50,000 అమెరికన్లకు కిడ్నీలు కావలసి ఉంది. కిడ్నీ మార్పిడి మనిషిని బ్రతికించవచ్చు కానీ క్రమంగా రక్తం మార్చుట వల్ల దానిని శుభ్రపరచు పద్ధతి వల్ల కొన్ని అవాంతరాలు రావచ్చు. జిమ్ తన ప్రార్ధనతో పాటు సంఘస్తులు కూడా ఆయన సేవలు కావాలని భారంతో ప్రార్ధిస్తునే ఉన్నారు. వారి సంఘంలో అతిథి పాస్టర్లు మిషనెరీ సేవ గూర్చి చెప్పగా జిమ్ సంఘస్తులు అమెరికా దేశం మధ్య భాగానికి సేవకై వెళ్ళాలని ఆశించారు. జిమ్ ఆరోగ్య స్థితి ఆంధోళన ఉండగా విశ్వాసంతో కిడ్నీ డోనరు కోసం స్వయంగా ప్రయాణం చేస్తూ వెతుక్కోవాలని ఆశించాడు. విశ్వాస యాత్రగా అద్భుతమైన సహాయం దేవుడి నమ్మకంలో జిమ్ జాలైలో ప్రయాణానికి సిద్ధమయ్యాడు. దోనరు దొరకకపోయిన ఆపరేషన్ కోసం సిద్ధపడ్డాడు. అది విశ్వాసి విశ్వాసం ప్రపంచములో ప్రాముఖ్య సంఘాలన్నీ ఈ జిమ్ భక్తుని గూర్చి ప్రార్ధిస్తూనే ఉన్నారు. ఒక్కొక్కసారి నిరుత్సాహపడిన జిమ్‌కి దైవ వాగ్దానాలు ధైర్యమిచ్చేయి. అంతేకాదు మంచి గెట్ వెల్‌కార్డులో ధైర్యంచెప్పే విశ్వాస ప్రార్ధనలు ఆదరణనిచ్చేవి. చివరకు అందరినీ రక్షించిన రీతిగా ఫిబ్రవరి 1, 2001వ సంవత్సరంలో తొమ్మిది మంది కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చారు. వైద్య పరిక్షల్లో జిమ్ కిడ్నీకి వారందరి కిడ్నీలు సరిపడలేదు. దేవుడు జిమ్ ప్రార్ధనలో సూటిగా జవాబిచ్చి అభయమిచ్చిన ధైర్యంలో నిరీక్షణలోనే ఉన్నారు. నేను బాగుపడితే నా మరణము వరకు అనేకులను ప్రభువు దగ్గరకు లేవాలనే తపన కల్గి ఎన్ని శ్రమలైనా ఎదుర్కొడానికి సిద్దపడ్డాడు. పెదవులలో ప్రసంగించిన ప్రసంగంకంటే మన జీవితాల్లో అందుబాటులో లేని అసహాయములోనున్న వారికి క్రీస్తు ప్రేమను చూపుట ద్వారా మెరుగైన ప్రసంగాన్ని ప్రసంగించ గలమని జివ్ు నమ్మేవాడు. దేవుని వాక్యంలో నిలిచియుండి వాక్యానుసారంగా జీవించడానికి బైబీలు చదవాలని జిమ్ సంఘాన్ని ప్రోత్సహించేవాడు. క్రీస్తును ప్రేమిస్తూ క్రీస్తు గూర్చి మాట్లాడుట విశ్వాసి దినచర్య కదా! సరిగా ఫిబ్రవరి 2వ తేది హెబ్రీ హాస్పలురెఫీనిక్స్‌లో 11మంది డోనర్స్‌లో 10వ డోనరు సరిగా జిమ్ కిడ్నీ మార్పిడికి సరిగ్గా సూటయిందని తేల్చారు. డోనారు పేరు న్యూస్కా రాయల్ రేన్జర్స్ కమేండరుగా పని చేస్తున్నాడు. గతంలో జిమ్ సంఘంలో ఉజ్జీవము తెచ్చిన పాస్టరు



పేరు డోనరు ఇమెయిల్ ద్వారా గొప్ప దైవ సేవకుడని కిడ్నీ కోసం స్వయంగా దేశదేశాలు పర్యటించి వెదకుట గూర్చి తెలిసుకున్నారని గ్రహించి ఎంతో ప్రార్ధన ద్వారా మిలటరీలో సెక్షన్ కమాండరుగారి కిడ్నీ డొనరు గూర్చి వివరాలు సేకరించారు. డాక్టర్ల వివరాలను బట్టి యు.ఎస్.ఎ. ఆర్మీలో 29 సంవత్సరాల సేవ చేసి 2002లో రిటైర్ కిడ్నీ డొనరుగా ఇష్టపడితే కొన్ని షరతులు పాటించాలన్నారు. ఆట లాడుటలో జాగ్రత్త పడాలి. ఇవన్నీ పాటించగలరా అన్నారు. దేవుని చిత్తంలో ఈ షరతులన్నీ పాటిస్తూ దేవుని పేర ఎవరికైనా సహాయపడాలని కోరే గొప్ప విశ్వాసి డోనరు న్యూస్కా దేవుని కొరకు కిడ్ని దానం చేయుట సరియైనదని దేవుని చిత్తాన్ని గ్రహించానన్నారు. ఎందువలనగా 54 సంవత్సరాల వయస్సున్న న్యూస్కాగారు సెయింట్ పాట్రిక్‌డే రోజు గుండె ఆపరేషన్ జరిగింది. 2004లో జరిగిన అద్భుతం పట్ల దేవునికి కృతజ్ఞతతో దేవుడి కొరకేమైన చేయుటకు సంసిద్ధుడయ్యాడు. చిన్న పిల్లలగు 3,4,5 తరగతుల బాలబాలికలకు ఉచితంగా పాఠాలు నేర్పిస్తు కాలన్నీ గడుపుతున్నారు. దైవ భక్తిగల స్నేహితుని ద్వారా జిమ్ దైవసేవకుడనియు రెండు కిడ్నీలు పాడయి సేవ చేయలేక పోతున్నాడనియు కిడ్నీ దొరికి తను ఆరోగ్యవంతుడైతే మరి 20 సంవత్సరాలు అదనంగా దైవసేవ నిర్విఘ్నంగా కొనసాగి గొప్పఉజ్జీవం అమెరికాలో అనేక ప్రాంతాలలో ఉధృతంకాగలదని అనేకుల ప్రార్ధనా భారమని గ్రహించాడు. తన కిడ్నీ ఇట్టి దైవ సేవకునికివ్వడం సమకూడి జరిగినచో అది ప్రభుని కార్యమని సంతోషించాడు. దూర ప్రయాణమై విచ్చేసిన జిమ్ న్యూస్కా ఆస్పత్రి చేరారు. లాప్రోస్కోపు ఆపరేషను ద్వారా ఎడమవైపున్న న్యూస్కాగారి కిడ్నీను జిమ్‌గార్కి సవ్యంగా ఆపరేషన్ ద్వారా అమర్చారు. ఆపరేషన్ బల్లమీదనే కిడ్నీ పని చేయుట ఆరంభించింది. న్యూస్కా ఒక రోజు మాత్రమే ఆస్పత్రిలో గడిపారు. ఒకనెల రోజుల తర్వాత సెక్యూరిటీ ఆఫీసరుగా పనిలో నియమించబడ్డారు. దేవుని సేవకుని జీవితాన్ని పొడిగించడానికి నా జీవితం ఉపయోగపడింది. మంచి కార్యానికి దేవుడు నన్ను సిద్ధపర్చాడు. ఆయనకే మహిమ నాకు కిడ్నీ లేదన్న భావమేలేదు అన్నాడు. అనుకోని అవరోధాన్ని సైతాను చేయుటకెన్నడూ ప్రయత్నించేది. వాస్తవమే, జిమ్ ఆపరేషన్‌లో కుడి కాలు నరాలు మెలికలుపడ్డాయి. జిమ్ ఇంటికి 4గంటల ప్రయాణంలో ఆస్పత్రిఉంది. మరలా ఆస్పత్రిలో చేరి నాలుగు రోజులుండాలని సిద్దపడగా 6 వారాలు గడపవలసి వచ్చింది. నరాలు సరి చేసి వ్యాయామము చేయుటకు కాలము పట్టింది. ఒక్కసారి జిమ్ తన సంఘాన్ని గూర్చి ఆలోచించగా గతంలో ఎన్నో అప్పులనుండి తన సంఘాన్ని సంరక్షించుట సంఘ చందాలలో 41% దేవుని సేవకులకు మిషనరీ సేవకై పంపించుటకు సంతోషించుచున్నాడు. జిమ్ తనకు తెలిసిన పాస్టర్లు సంఘాలు వ్యక్తిగత ఆస్పత్రి

ఖర్చులకై డొనేషన్లు అభ్యర్థన ద్వారా 50వేల డాలర్లు పొందాడు. హవాయివంటి చిన్న ప్రాంతాలనుండి విశ్వాసులు ధనసహాయం చేసారు. అద్భుతంగా దేవుని బిడ్డగా సహాయం పొందాడు.



## 41. అతనొక్కడు దైవసేవకుడు

**- కెన్**

జాన్.ఇ.మరకల్ అనే గొప్ప వ్యక్తి అమెరికా సహవాసంతో పేరున్న అసెంబ్లీస్ ఆఫ్‌గాడ్ ఛీఫ్ ప్రెసిడెంట్ ఈ సంస్థ అమెరికాలో అతి పెద్ద సంస్థలలో రెండవది 191 సంఘాలు మూడు బైబిలు కాలేజీలు ఉన్నాయి. అమెరికా ఇండియన్లకు నార్వే, జపానీయుల విశ్వాసుల మధ్య చాలా తేడాలున్నాయి. అతని పెంపకం, సేవ, ఉజ్జీవం గూర్చి అతనొక్కడే ఎట్టి ప్రభావముందో వివరించాడు. నా అమ్మమ్మ దేవునికి ఆమె హృదయాన్ని సమర్పించింది. ఆమె సాక్షాన్ని బట్టి కెన్‌హర్న్ పాస్టరు గారి తల్లి, తండ్రి, అన్నయ్య, చెల్లెళ్ళు అంతా ప్రభుని నమ్మారు. కెన్‌గారి 5వ యేట అమమ్మ క్రీస్తు ప్రేమలోని కనిపించింది. కెన్ నాన్న గారు మిలట్రీ నుండి తిరిగిరాగానే జూసఫ్‌గారు క్రీస్తు గూర్చి మరింత గొప్పగా తెల్పి మంచి విశ్వాసిగా మలిచారు. మారకల్ పాస్టర్‌గారి అమ్మమ్మ ద్వారా అనేకులు క్రీస్తు అనుచరులయ్యారు. ఎన్నో సంస్కృతులలో నుండి విశ్వాసలు లేచారు. మారుమూలున్న విశ్వాసి వారి సేవ గొప్ప ప్రభావాన్ని కల్గించి విశ్వాసులను లేపుతుంది.

**అతనొక్కడు :** (రోమా : 8:28) జోవికా జీవితం కేవలము దేవుని ప్రత్యేక ప్రణాళిక ద్వారా నడిపించబడింది. జోవికా క్రీస్తు కొరకు గణనీయమైన సేవ చేస్తూ ఒంటరిగా క్రీస్తు సువార్త అందని ప్రాంతాలు సదుపాయాలు తన ప్రాంతాల్లో క్రీస్తు ప్రేమతో చేయుసేవ గొప్పది. తప్పక క్రీస్తు భళానమ్మకమైన మంచి దాసుడా అని పిలువగల అర్హతగలవాడు. జోవికా బాల్యం చాలా దుర్భరంగా, చేదు అనుభవాల సంపుటి తండ్రి సావిసాద్ సేర్‌బి యాకు 5మంది ఇద్దరు సంతానం ఒక చిన్న ఫ్యాక్టరీలో పనివాడు. కష్టజీవి తల్లి ఇంట్లోనే ఉంటూ పని చక్కపెట్టుకొనేది అమ్మమ్మ తోడుగా ఉంది. మొత్తము 5 మంది నివసిస్తు న్నారు. వారు నివసించే ఇల్లు అనుటకంటే ఒకే గదిలో జీవించేవారు. ఒక వంటగదిలో అతని అమ్మమ్మ నిద్రపోయేది. నాన్న, అమ్మ, చెల్లి జోవికా నలుగురు ఒకే మంచముపై సర్దుకొని పరుండే వారు. వీరి ఆహార పద్ధతులు పేదజీవితాన్ని చూస్తూ తోటివారు హేళనలో ఈ పేదరికం సహించలేక ఇతరుల హేళన తట్టుకోలేక కోపోద్రేకాలతో ఆత్మన్యూనతాభావంతో ఏదో రోజు తన భావంలో ఏదో రోజు ఏదో రంగంలో తన



ప్రతిభ చూపించాలని కలలు కనేవాడు అది మంచిదైన చెడు అయినా సరే పర్వాలేదనే భావంతో ఉండేవాడు. ఈ బాధలన్నీ మర్చిపోవాలంటే త్రాగుటకు బానిసగా 13వయేటనే మారిపోయాడు. మెటల్ సంగీతాలపై ఆసక్తి చెడు సహవాసాల ప్రభావం వల్ల ఆతర్వాత 10సంవత్సరాలలో మరింతహీన స్థితికి దిగజారిపోయాడు. ఇంటిలో ఒక తండ్రి అక్కల కష్టంతో చాలీచాలని సొమ్ముతో 5 సభ్యులను పోషించే స్థితిలో నుండగా దురలవాట్ల కొరకు ఖర్చులకై కావాలని జోవికా తండ్రిని కొట్టి బాధించేవాడు. కుమారునికి తల్లి అడ్డుపడితే ఆమెను కూడా కొట్టేవాడు. కుమారునికి చూస్తూ భయంతో దాక్కొనేవారు. డబ్బులివ్వకపోతే మూడవ అంతస్తు నుండి క్రిందికి త్రోసేస్తానని బెదిరించేవాడు. అప్పటికి అతని వయస్సు 23సంవత్సరాలు తనకు తగినపైకం తల్లిదండ్రి ఇవ్వలేరని గ్రహించి ఇంటికి దూరంగా పారిపోయాడు. తనవలె చెడు జీవితంలో నున్న స్నేహితులతో కలిసి వారున్న గదిలోనే జీవించసాగాడు. వారితో కలిసి రోడ్డుపై రౌడీగా తిరుగుట వారితోనే త్రాగుట స్వేచ్ఛా జీవితానికి అలవాటు పడిపాయాడు. ఒక రోజు స్నేహితులంతా గది విడిచి బయటకు వెళ్లరు గదిలో మంచము మీద ఒక్కడే పండుకని గతాన్ని గూర్చి ఆలోచించసాగారు. ప్రక్కనే ఉన్న షెల్ఫ్‌లో కొన్ని పుస్తకాలున్నాయి. మొదటిగా కామిక్ పుస్తకం తీసి పేజీలు తిరుగవేసాడు. తన స్నేహితుని షెల్ఫ్‌లో బైబిలుండుట గమనించాడు. తనగదిలో స్నేహితుడుకూడా ఏనాడూ చర్చి ముఖము చూడలేదు. తన స్నేహితుని తల్లి అతనికి బైబిలిచ్చింది. అది చదవాలని కోరింది. అయితే జావికా జీవితంలో బైబిలు నెన్నడూ చూడలేదు. మరియు చదవలేదు. అది పవిత్రగ్రంధమని బాగాతెలుసు ఎందరకో ఆబైబిలు ఉనికి ప్రభావం వల్ల తన రాతి గుండె మెల్లగా మెత్తబడసాగింది. అది చదవాలనే కాంక్షకు అంకురార్పణ జరిగింది. అట్టి తీవ్రత తపనలో ఆతృతతో ఏమివ్రాసి వుంటుందా? అనే ఆలోచనతో చదవదలిచాడు. ఒక వేళ అది తనను పూర్తిగా పవిత్రుడిగా మార్చితే మారిపోవడానికి నేను సిద్ధంగా ఉన్నానా అంటూ ఆలోచించాడు. పాతనిబంధ గ్రంధంతో ఆరంభించి చదువుచుండగా బైబిలు స్వంత దారుడైన స్నేహితుడులో పలికి వచ్చాడు. అరె అది నీకెన్నడూ అర్ధం కాదు క్రొత్తనిబంధనతో ఆరంభించు అన్నాడు. క్రీస్తు జీవితం సువార్త కధలు ఉపమానాలు ఇవన్నీ చదువు చుండగా చిన్న తనంలో యేసు కాపరిగానున్న పటాలు, శిష్యులతో పటాలన్నీ మనస్సులో మెదిలాయి. మూడు సిలువలు, మధ్య సిలువతో క్రీస్తు వ్రేలాడుట గూర్చి ఆలోచించాడు క్రీస్తు నిజంగా శక్తిలేని అసహాయుడే ఎంత దీనంగా వ్రేలాడు తున్నాడో పాపం అనుకు న్నాడు. సువార్తలో వివరాలను బట్టి క్రీస్తుమరణించి లేచి సజీవుడిగా నున్నాడని నమ్మాడు. అతనికి ఎక్కువగా ఆకర్షించిన మంచి వాక్యము తండ్రి వీరేమీ చేయుచున్నారో వీరిని

క్షమించు అని పలికిన క్రీస్తు మాటలు సూటిగా అతని హృదయాన్ని తాకాయి పరిశుద్ధాత్మ శక్తి పాపాల్ని ఒప్పింపజేస్తుంది అనే మాట నిజమైనదిగా గుర్తించాడు. విరిగి నలిగిన హృదయంలో కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు గతంలో తల్లిదండ్రులను దూషించి కొట్టునప్పుడు వారి దీన ముఖాలు కన్నీరుతో, భయంతో విలవిలలాడిన స్థితి జ్ఞాపకం వచ్చింది. వారిని ఘోరంగా గాయపర్చి ఇల్లు వదిలిన తీరు పశ్చాత్తాపం కల్గించగా క్రీస్తును సిలువ వేసినది నాపాపమేనని గ్రహించి పశ్చాత్తాపంలో క్షమాపణ అర్ధించాడు. ఏ స్నేహితుడు గానీ బోధకుడుగానీ అతనికి నేర్పించలేదు. ప్రభువే తనలో అలజడి గల్గించి సత్యాన్ని ఒప్పింపజేసారు. మారుమనస్సులో క్రీస్తు బిడ్డగా మారాడు. ఎంతగంత నిండింది క్రీస్తు ఈ భూలోకానికి వచ్చింది. ఆరోగ్యం గలవారికి కాదు గానీ పాపులను పిలువనంపించుటకై నీతి మంతుల కొరకు కాదు గతంలో అమ్మమ్మ క్రీస్తును ప్రేమించిన రీతి లీలగా గుర్తుకు వచ్చింది. పరలోకా ప్రార్థనలో మాటలు పదేపదే ఉచ్చరించసాగాడు. అతని హృదయం బ్రద్ధలైంది. పరలోకపు తండ్రి మమ్ములను క్షమించునట్లు మీరు ఇతరులను క్షమించాలి అనే మాట అర్ధమయింది. తల్లిదండ్రులకు వ్యతిరేకంగా చేసిన పాపాలు క్షమించమని అడగాలని ఎంచి తప్పిపోయిన కుమారుడు తన దుస్థితిని గ్రహించి తిరిగి తండ్రిని చేరిన రీతిగా వెంటనే తల్లిదండ్రుల ప్రాంతం చేరాడు. కన్నీటిలో వారి పాదాలపైపడి క్షమాపణకోరాడు. ఒక్కసారిగా ఈ మార్పును చూచిన జూవికా తల్లిదండ్రులు ఇది మరొక వేషము వేసి నటిస్తున్నాడని నమ్మలేక పోయారు చేసేది లేక తిరిగి తన పాత స్నేహితుడైన బాగా అనే వ్యక్తిని పెంతుకోస్తు సంఘా నికి నడిపించాడు. జోవికా క్రమంగా క్రీస్తు బోధల్ని వింటూ క్రీస్తు ప్రేమతో సాగిపోయాడు. అతనువెళ్ళిన చర్చి ఒక చిన్న గది మాత్రమే కొందరు క్రీస్తును చేరి గిటారు వాయిస్తూ పాటలు పాడుతూ క్రీస్తును ఆరాధించు స్థలము. జోవికా చాగా వీరి ఆసక్తిని గమనించిన సంఘ పాస్టరు పేరు అలగ్జాండర్ మెట్రోటిక్ గారు మరొక ప్రాంతంలో నున్న కుజ్మిక్ ఆద్వార్యాన బైబీలు కాలేజీలో పాస్టరు కోర్సు చదువుటకు ప్రోత్సహించారు. ఎవాంజలక్ థియాలజికల్ సెమనెరీ అనే ప్రాంతంలో పాస్టరుగా బైబీలు బోధించుటకు తర్ఫీదుపొందాడు. జీవికాకు తోటి భక్తుల సహచర్యంలో మంచి బోధినా పద్ధతులలో ఆత్మీయపరిపక్వతలో దైవ సేవాభిలాష కల్గింది. ఆత్మల కొరకైన భారంతో తపించాడు. మొదటిగా తనలో కల్గిన భావమేమనగా తను బాల్యంలో అతి పేదరికంలో తను హింసించిన తల్లిదండ్రులు నివసించిన ప్రాంతాలు తనను హీనపర్చిన వారి సముఖంలో క్రీస్తు అనుచరునిగా సేవచేయాలని సాక్షమవ్వాలని ఆశించి వెళ్ళాడు. అందుకే క్రీస్తు దేవుని రాజ్యాన్ని ఆవగింజతో పోల్చాడు. అవి చాలా చిన్నగింజయే ఆచిన్న గింజలో



జీవముంటుంది. అది భూమిలో పడి చచ్చి తిరిగి పైకి పెరిగి పెద్ద వృక్షం కాగలదు. అదే రీతిగా గొప్ప ఉజ్జీవాన్ని రేకెత్తించిన ప్రధాన సంస్థల అనుభవాల అభివృద్ధంతా అల్పస్థాయిలో ఆరంభించినవేకదా! ఒక విత్తనము మొలకకు ముందుగా నేలను సిద్ధపరుచునది దేవుడే ఆదేవుడే పనివారిని సంసిద్ధ పరుస్తారు. సువార్త అనే విత్తనాన్ని వేరై అనేక ఆత్మల రక్షణ అనే పంటను కోయుటకు సహకరిస్తారు. పౌలుయూదా జాతికి చెందినవాడై నను కొరింథీయులు రోమీయుల మధ్య సేవ చేసారు. జావికా సర్బ్ జాతికి చెందినవాడు. కానీ మంటెస్ గ్రోప్రాంతంలో సేవపై దేవుడు సిద్ధపర్చాడు. సమర్ధవంతమైన సేవకె జోవికాను. ఆయన జ్ఞానవివేకాలతో నింపిసిద్ధపర్చాడు. కొంతకాలా నికి మంచి విశ్వాసి సావికాలో వివాహం జరిగింది. దేవుడు చేయిపట్టి నడిపించే అడుగులు స్థిరమైనవి. బండపై నాఅడుగులు స్థిరపరిచెను అని దావీదు మాటలు జోవిక నమ్మాడు. అనేక దేశాలు చరిత్రాత్మకంగా సాంస్కృకంగా, సహజంగా విభిన్నంగా నిలిచిననూ అమెరికాలో పాటు ఇతర దేశస్తులలో ప్రతి 5000మందిలో ఒక్కరు కూడా క్రీస్తును సురక్షకునిగా స్వీకరించినవారు అరుదుగానున్నారునే గ్రహింపు లేని వారిగా ఉంటున్నాము. జోవికా సేవ చేసే ప్రాంతంలో విశ్వాసులు లేరు. సేవా భారంతో వెళ్ళి బోధించువారులేరు. జోవికా దుఃఖంతో కన్నీటితో ప్రార్థించసాగాడు ప్రభూ నశించి పోవుచున్న వేలాది ఆత్మలను ఉద్ధరించుటకు ఉజ్జీవముకై మిషనెరీలు మారుమూల ప్రాంతంలో వసతులు సరిలేని ఈదీన ప్రజల మధ్య సేవ చేయుటకు త్యాగం గల మిషనరీలను పంపండి అని ప్రార్ధించేవాడు. నీ ప్రేమ తెలియని ప్రజలు ఎందరోవున్నారు నీ పేరే తెలియని ప్రజలు కొందరువున్నారు. వెళ్ళేదవా క్రీస్తుని ప్రేమను గూర్చి తెలుపుదామా? చీకటి నిండిన ప్రాంతంలో క్రీస్తే వెలుగుగా సర్వ జనులకు చీకటిలో వారికి వెలుగునం దించు సువార్త సేవకులు తేవాలి. రావాలి. తన భార్య గర్భవతిగా నుండగా ప్రసవసమ యంలో తోడు కావాలని ఆశించింది. అనుకోని రీతిగా ప్రతి వారం సేవకై దూరంగా వెళ్ళి కొన్ని ఆత్మలను స్థిరపరచాలని ఆశించిన జోవికా భార్య ప్రసవసమయంలో లేక పోయాడు. దేవుడే ఆమెకు సుఖప్రసవాన్నిచ్చారు. దేవుని పనులకే ప్రాధాన్యతనిచ్చి సేవ చేస్తున్న జోవికా దర్శనం నెరవేరి అనేక ప్రజలు ప్రభువుని నమ్మునట్లు ప్రార్ధనా సహాయం కోరుచున్నాడు. ఇట్టి సేవకులెందరో మరుమూల గ్రామాల్లో క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా సుఖ జీవితాలకు దూరంగా స్థానిక ప్రజల విముఖత నెదుర్కొని సహనముతో సేవ చేయు క్రీస్తు మిషనీరీల కొరకై ప్రార్ధించగలమా? చదువరీ నీవంతు ప్రార్ధన ఏది? దేవుడు నిన్ను నన్ను ప్రార్ధన ఆత్మతోనింపుగాక ఆమెన్.



# 42. అవ్యవస్థమైన నా జీవితాన్ని సరిచేసిన నా క్రీస్తు ద్వారా గురిచూచి బ్రతికే ధన్యతనిచ్చారు

**- జంజనం రామమోహనరావు**

దేశమా భయపడక సంతోషించి గంతులు వేయుము. యేహోవా గొప్పకార్యములు చేసేను నాపేరు జంజనం రామమోహనరావు నా బాల్యమంతా పశ్చమ గోదావరి జిల్లా ఏలూరు దగ్గర ఒక పల్లెటూరిలో గడిపాను యవ్వన కాలమంతా కృష్ణాజిల్లాలో కైకలూరు విజయవాడ మచిలీపట్నంలో ఉద్యోగరిత్యా జీవనంగడిపేసాను. గమ్యంలేని రీతిలో యవ్వనేచ్చలూ లోకాశలతో అవ్యస్థంగా క్రమములేని రీతిగా నాయవ్వనాన్ని వ్యర్ధం చేసాను. పాప జీవితాన్ని మార్చుకోమనే మంచి హితబోధల్ని పాటించలేదు. ఏదో రీతిగా ఉన్నత స్థాయిలో జీవించాలనే తపన ఆరాటం నాలో నిత్యమూ ఉండేది. నా స్థాయికి నా సమర్థత శక్తికి మించిన పనులు తలపెట్టే వాడిని నేను కోరిన స్థానం చేరుకోలేక ఒక్కొక్కసారి పడుతూ లేస్తూ విజయాన్ని సాధించలేని అసహాయతతో 40 సుదీర్ఘ సంవత్సరాలన్నీ గడిపేసాను నాలో సున్నితమైన మనసాక్షి పనిచేసేది నాపరిసరాల్లోనున్న అసహాయులకు పేదవారికి చేయూత నివ్వాలనే ఆకాంక్షతో మాట సహాయముతో పాటు నాకున్న దానిలో ధనసహాయం కూడా చేస్తూ తృప్తిపడేవాడ్ని నేటి సమాజంలో నున్న కులవ్యవస్థ ధనిక పేద తారతమ్యం దుష్టుల దుర్మార్గవైఖరి, పెత్తందారీ పద్ధతులు నాకు చాలా అసహనాన్ని పెంచేవి. నేను నిత్యము సేవించే దేవతలు కూడా ధనవంతుల పక్షంగా సహాయపడి ఆశీర్వదాన్నిస్తున్నారని భ్రమపడేదాన్ని. నా విద్యాభ్యాస కాలంలో డిగ్రీ చదివే రోజుల్లో చదువుట నిర్లక్షము చేసి విద్యార్థి ఉద్యమాల్లో చేరి నక్సలైట్ల వైఖరిపై ఆసక్తి చూపుచు వారి కార్యకలాపాల్లో చురుగ్గాపాల్గొన్నాను. ఆ సంస్థలో కూడా నిజమైన శాంతి నెమ్మది కన్పించలేదు. విభిన్నతత్వాలు పోకడల వైఖరి నాకు నచ్చేలేదు డబ్బు, కులం ప్రాధాన్యత కన్పించింది. నామనసాక్షిని బట్టి అడ్డదారులలో డబ్బు సంపాదించుట నాకు ఇష్టతలేదు. నా తోటి వారంతా అక్రమ పద్ధతిలో గొప్ప వారగుట దర్జాగా జీవించు రీతిని గమనిస్తూ నాజీవితంలో నాపై కుట్రతో అసూయతో పైకి రానీయని వారు ప్రత్యేక్షంగా కానీ పరోక్షంగా గాని నా శ్రేయస్సు ఆశించనివారి కంటే నీతిగా బ్రతికి గొప్పధనవంతుడిని కావాలని ఆశించేవాడిని. నా ఉద్యోగంలో వచ్చు జీవితంతో తృప్తిపడక పార్టుటైము అదనంగా శ్రమించి పనులు చేస్తూ వ్యాపారాలు చేస్తూ అదనపు సొమ్ము సంపాదించాలని చాలా తాప్రత్రయపడ్డాను. కొన్నిసార్లు పనికి సెలవులు పెట్టేవాడిని.



మోసం చేసి డబ్బు సంపాదించే ఆశ నాకులేదు. ఎంత సంపాదించినా దేవుని అను గ్రహం కావాలని తెలియలేదు. ఏదోరీతిగా చిల్లి సంచివలె ఎప్పడూ సమృద్ధిలేక నష్టాలే ఎదుర్కొన్నాను. నాకున్నది పోగొట్టుకుంటూ అప్పులపాలయ్యాను. నేను నమ్మిన విగ్రహాల దేవతలు ఎందుకు సహాయపడుటలేదో అవగాహన లేదు. నేను పూజించే దేవతలకు ఇద్దరేసి భార్యలున్నారు. నేను ఇతర స్త్రీలతో సంబంధాలుంటే తప్పు ఏమిటి? అనే భావన కల్గేది. నిత్యమూ పూజలూ, వ్రతాలు అభిషేకాలు ప్రదక్షణలు చేస్తున్న నా హిందూ దేవతలు నాకు ఏమాత్రం ఆర్థిక సహాయంగానీ, మనస్సు నెమ్మదిగానీ ఇచ్చినట్లు లేదని వారిపై అనుమానము కల్గింది. ఎవరెవరో క్రీస్తు సుబోధలు తెల్పేవారు. 2000 సంవత్సరాల క్రితం పేదవాడిగా జన్మించి ఆధారం ఇల్లు వాకిలిలేక దేశదిమ్మరిగా తిరిగి మరణించి సిలువ అనే హీన స్థితి చేరిన క్రీస్తురక్షకుడా? అదెలా సాధ్యము? పోనీ క్రీస్తును నమ్మిన క్రైస్తవులు కొందరి జీవితాలు సవ్యంగా లేవే? అందరి వలె అబద్దాలు, వ్యర్థ జీవితాన్ని గాసిప్పు కబుర్లు, లంచాలు పాప జీవితాలు జీవించేవారిని గమనించి చాలా నిరుత్సాహం పొందేవాడిని. కొందరి మతగురువులు, క్రైస్తవ స్త్రీల దురుసు ప్రవర్తన బాధించేంది. ఈ కలత చెందిన మనస్సులో జీవితాన్ని గడిపేస్తున్న రోజుల్లో 2001 సంవత్సరములో నా సమస్తము రియల్ ఎస్టేటు వ్యాపారంలో పెట్టేసాను ఆతర్వాత చిక్కుల్లో పడ్డాను. కుటుంబపరంగా శాంతి లేని స్థితులెన్నో ఎదుర్కున్నాను. ఈ అనుభవాలన్నీ సరియైన మంచి జీవితంగా మారుస్థితి ఏది? ప్రశాంత జీవితానికి కిటుకులు తెలుసుకోవాలని ఆశించాను. నా బాల్యంలో క్రైస్తవ బోధకులు నాకు నా తల్లికి తెలియని సత్యసువార్త సారాంశం గూర్చి జ్ఞాపకమొచ్చింది. నా సన్నిహితులు క్రీస్తును గూర్చి చాలా గొప్పగా చెప్పుట విన్నాను. ఏదారి కానరానప్పుడు ఏ సమస్యకూ పరిష్కారం దొరకనప్పుడు ఈ అద్భుతాలు చేయు క్రీస్తును సన్‌స్టంట్ దేవుడంటారు అని విన్నాను. వినుట వలన విశ్వాసం కల్గుతుంది. అల్పవిశ్వాసిగా క్రీస్తు గద్దింపుమాటలు ఆయన పేర నూనెలో ప్రార్థించంగా నా భార్య విశ్వాసంతో నా 3సంవత్సరాల కుమార్తె స్వస్థత పొందుట ఇవన్నీ దేవుడే నాకు జ్ఞాపకాలనిచ్చి క్రీస్తు పాదాల చెంతకు చేరుధన్యతనిచ్చారు. విత్తు వాని ఉపమానం విత్తనము భూమిపై మొలికెత్తి భూసారాన్ని గ్రహించి అది భూమిలో చనిపోయి జీవంతో మొలకెత్తినట్లు ఇహలోక వాంచలన్నీ నశించిపోతేనే క్రొత్త చిగుర్లుగల విశ్వాసము అంకురించి ఫలిస్తుంది. అనే కరపత్రం చల్లపల్లిలో వీధి ప్రసంగంలో పంచిన సంధర్భంలో చదివిన జ్ఞాపకాలన్నీ నాలో క్రొత్త భావాలన్నీ రేపాయి నా అమ్మ భార్య ఈ క్రైస్తవుల ప్రార్థనలు విశ్వాసము స్వస్థతల గూర్చి అవగాహన గలవారే చల్లపల్లి బస్సు స్టాండులో దొరికిన బైబిలు పాఠమున్న కరపత్రం చదివిన తర్వాత క్రైస్తవులపై గల

దురభిప్రాయాలన్నీ తొలగిపోయాయి ఈ క్రీస్తు ఎవరు? ఎందుకీ క్రీస్తును చాలా మంది ప్రేమిసూ ప్రార్థిస్తూ ఆనందంగా శాంతిగా జీవించగల్గుచున్నారో నేను కూడా ప్రయత్నించ గలవా? అనే ఆలోచనలో పడ్డాను. ఈ సదాలోచన ప్రభువేనాలో కల్గించారని నేడు ఆక్రీస్తును స్తుతించి కీర్తిస్తాను. సువార్తను బోధించు వారి పాదాలు సుందరములు నాకు ఆరోజుల్లో నేను పని చేస్తున్న అవనిగడ్డ ఆఫీసులో పి.వి.ఎన్. గోపాలకృష్ణగారు హిందూ మతం నుండి క్రైస్తవమతం స్వీకరించి చర్చికి వెళ్ళుట నాకిష్టం అని తెల్పారు నేను ఆసక్తితో వారిని వెంబడించి నన్ను కూడా క్రీస్తు పేర జరిగే ప్రార్థనల స్థలముకు తీసికొనివెళ్ళవలసినదిగా కోరాను. ఒకరోజు నేను ప్రార్థనా మందిరము ఒక పెద్ద బిల్డింగు కాదు. ఒక చిన్న రేకుల షెడ్డువలె ఉంది. ఉషోదయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్‌గారు వారి సతీమణి కూడా ఆరాధనలో పాల్గోనుట చూచాను. వారి పేరు ఎస్. భాస్కరావుగారు వారి ఏకాగ్రత భక్తి పారవశ్యంతో మంచి అర్థవంతమయిన గీతాలు పాడారు. యేహోవా కాపరి నాకు లేమిలేదు. పచ్చిగా గలచోట మచ్చికతో నడుపున్ అనే పాట అర్థము నాకు నచ్చింది. కన్నీటి లోయలో కష్టాలనిషిలో కీర్తించి పాడిదనూ నష్టాల ఊబిలో నన్నాదుకున్న నామమను స్తుతియించెదన్ సర్వాదికారి, పరమోపకారి ప్రభువార్త చాటిదను జయజయనాదము శ్రీయేసుగానం స్వరమెత్తి పాడెదను. ఏ మంచి నాలోలేకున్న వేళా నన్నెంతో ప్రేమించెను ప్రేమించి నాకై మృతి పొంది యేసు సైతాన్ని ఓడించెను ఈపాట సందేశాలు సూటిగా నాహృదయాన్ని తాకియి. నాలో ఏమంచీ లేదు. ప్రతి వ్యక్తిని ప్రేమించే క్రీస్తు నాకు అవసరం ఎందరో భక్తులు నమ్మరు. అది చాలు నేను నమ్మడానికి అని తలంచాను భాస్కరరావుగారి విజ్ఞాపన ప్రార్థన వింతగా తోచింది. ఎందరో వ్యక్తులు పేర్లు వారి అవసరాలు ఆర్థిక అవసరాలు ఆత్మీయ అవసరత లన్నిటి గూర్చి ప్రభువును సహాయం కోరుట నన్ను ఆశ్చర్యపర్చింది. ఒక టీచరుగారు నన్ను ప్రోత్సహించి ఒక బైబిలు చేతికిచ్చి దీనిని చదవండి. క్రమంగా ప్రార్థనలు బోధలున్న సహవాస ఆరాధనలలో పాల్గొంటే మాకు మేలు జరిగి సమస్యలు తీరగలవని తెల్పారు. బైబిలు గ్రంధము అద్దము వంటిది. రెండంచుల ఖడ్గము, సుత్తి వంటిది. చాకలి సబ్బువంటిదని స్పష్టంగా గ్రహించాను. క్రీస్తు జీవితం వారి సందేశాలు నన్ను తాకాయి క్రీస్తు పరిశుద్ధుడు కన్యక ద్వారా పరిశుద్ధాత్మ శక్తితో జన్మించుట కొండ మీద ప్రసంగంలో వెలుగు ఉప్పుగా మనుష్యులు జీవించాలని కోరారు. పాపాన్ని సహించలేరు. పాపిని ప్రేమించగలరనీ జాతికుల విచక్షణలేనివాడు సమరయ్య స్త్రీని జక్కయ్యను మార్చాడు. కుష్టువారిని తాకాడు. ధనిక పేద అనే విచక్షణ లేనివాడు. ఎందరో వ్యక్తుల పాపాలు గూర్చి చదువుచుండగా నాలో పాపనైజము గూర్చి పశ్చాత్తాపపడి కన్నీటితో క్రీస్తు పాదాలు



ఆశ్రయించి పాపపశ్చాత్తాపము ద్వారా మారుమనస్సు అనుభవాన్ని పొందాను. చెప్పనశక్యమైన ఆనందం ఉప్పొంగింది. నా హృదయంవింత శాంతితో నిండింది. నా జీవితాన్ని భక్తి పరంగా ప్రభావితం చేసిన మరొక వ్యక్తి ప్రకాశరావుగారు. టెలిఫోన్ డిపార్టుమెంటు ఉద్యోగి చాలా విషయాల్లో నాకు సహాయపడ్డారు భాస్కరరావుగారి సహవాసంలో నీటి బాప్తీస్మం పొంది క్రీస్తును ప్రేమిస్తూ ఆత్మీయసహవాసంలో క్రీస్తు బోధలు పార్ధన వాక్యంలో ఎదుగసాగాను. ఈ పరిస్థితుల్లో గతంలో రియల్ ఎస్టేటు వ్యాపారంలో చేసినందునే 3సంవత్సరాలు ఒక్కపైసా ఆదాయం రాకపోగా 8లక్షలు సొమ్ము అప్పు చేయవలసి వచ్చింది. అప్పుల వారి పోర్సువల్ల అరెస్టులు, చెక్స్ తిరిగి వచ్చుట, నోటు పత్రాలు, అప్పుల వారి వేధింపులతో పోలీసులు, కోర్టులు, పెద్దమనుషులు సాక్షాలు ఇవన్నీ నన్ను గజిబిజి చేసాయి. నాకు సహాయం ఎక్కడనుండి వస్తుంది? కొండల తట్టు నాకన్నులెత్తాను. నా ఆపదలు కష్టాలలో ఒక రాత్రి యాకోబువలె ఒంటరిగా మొర పెట్టాను. నన్ను నేను సంపూర్ణంగా సమర్పణ చేసుకోగల్గాను. దేవుని చిత్తంలో ఆయన ఏమి బోధిస్తే అవే చేయుటకు నిర్ణయించుకోని స్వచిత్తాన్ని దూరం చేసాను. ప్రభుని దయా సంకల్పంలో నాకు నిబ్బరము నిశ్చయత కల్గి నేను కోల్పోయిన దంతా తిరిగి ఇస్తానని వాగ్దానం పొందాను. ఆత్మహత్య ద్వారా అప్పులు తీర్చాలేని అసహాస్థితిలో నుండగా నా రక్షకుడే రక్షించి అవసరాలన్నీ అద్భుతంగా తీర్చారు. మీదేవుడైన యేహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును, గొంగళిపురుగులను, పసరు పురుగులన, చీడపురుగులను అనునామహాసైన్యము తిని వేసినా పంటమీ కిత్తును. ప్రభువుని అత్యంత కృపాబాహుళ్యాన్ని బట్టి మరుసటిదినం నుండి అద్భుతాలు ఆరంభ మయ్యాయి. నేను ఒంటరిగా నా శత్రువును ఎదుర్కొని రూపాయికి పావలా చొప్పున సొమ్ము చెల్లించునట్లు రాజీపడ్డాను. మిగిలిన 6లక్షల అప్పు నా ప్రభువే తీర్చగలరని నమ్మాను. తిరిగి నా ఉద్యోగములో చేరాను. గత బకాయి ల సొమ్ము గతంలో స్కూటరు ప్రమాదంలో రావలసిన ఇన్సూరెన్స్ మొత్తం 28వేల రూపాయిలు ముట్టినవి బ్యాంకులో లోన్సు తీసుకొని అప్పులు తీర్చాను. ఇంటి ఖర్చులకు సర్దుకొని స్వల్ప వ్యయంలో గడుపుకొని పొదుపుగా బ్రతికాము. మామగారు స్నేహితులు కొంత సహాయం చేసారు. 2003 సంవత్సరము నాటికి అప్పులన్నీ తీరిపోయాయి. 2002 సంవత్సరములో నాభార్య ప్రభువుని నమ్మి మారుమనస్సు పొంది. నీటి బాప్తీస్మం తీసికొనగా మేము ప్రభువు ప్రేమలో సాగిపోవుచున్నాము. నా కుమారుడు, కుమార్తె కూడా విశ్వాసజీవితం జీవిస్తు బాప్తీస్మ అనుభవం పొందారు. బందరులో హైనీ అమ్మగారి సహవాసంలో ఎంతో ఆత్మీయమేలు పొందుచున్నారు. ఫుల్‌గాస్పెల్‌చర్చి సహవాసంలో సండేస్కూలు టీచరుగా దైవ

సేవకొనసాగిస్తున్నాను. దేవుని ప్రేమనన్ను బలవంతం చేయగా కాలేజీ విద్యార్థుల మధ్య సేవ కరపత్రాలందించుటలో నాభార్య సహకారముంది. హిందూమతంలో నున్న మాబంధువులు మాసాక్షం ద్వారా తోటిఅల్లుడి కుటుంబం మామగారు సోదరిరక్షణ పొందారు. నా తల్లిదండ్రులు మరికొందరు బంధువుల రక్షణకై మీరంతా ప్రార్థించండి. గురి చూపించి నా జీవితాన్ని సరిచేసి సరియైన మార్గాన్ని చూపిన నారక్షకునికి స్తుతిమహిమ. కల్గుగాక ఆమెన్.



## 43. పక్షిరాజు యవ్వనాన్నిచ్చు దేవుడే నా రక్షకుడు

- శ్రీమతి భారతి

నా ప్రభువు సదా స్తుతిపాత్రుడు. నా పేరు భారతి. భారతి దేశమంతటా సాక్ష్యము పంచాలని ప్రభువైన దేవుడే నాకీ పేరు పెట్టారా? అని నమ్ముతాను. హిందూ దేశపు వీధులలో నాథా నిన్నే చాటిదను తలుపులు తెరచి యుండగనే వినయ మనస్సుతో సాగెదవా? కాలమపాయముగా నుండే సమయం సద్వినియోగించు విశ్వాసిగా నాకు యిదేభావంలో క్రీస్తు సాక్షిగా యవ్వన శక్తిని పొందుకొని క్రీస్తు ప్రేమలో సాగిపోవుట దేవుడిచ్చిన భాగ్యం. నా బాల్యం క్రీస్తులో విశ్వాసం మాది నిష్టగల్గి అన్ని ఆచారాలు పాటించు సనాతనభక్తిగల హిందూ సాంప్రదాయ కుటుంబము ఏటేటా తిరుపతి దర్శించి వెంకటేశ్వరస్వామి వివాహం జరిపించుట శ్రీరామ కల్యాణాన్ని వైభవంగా మాగ్రామంలో జరిపించుట సరదాగా నా బాల్యం గడిచింది. నా బాల్య జీవితంలో అలవడినభక్తి ఉపవాస దీక్షలు క్రమమైన జీవితలక్ష్యాలు ఇవన్నీ క్రీస్తును నమ్మిన విశ్వాసిగా లోతైన భక్తిలో తపనలో నిజ దేవుడగు క్రీస్తును ప్రేమించే అనుగ్రహాన్నిచ్చింది. ఏఅనుభవమైనా క్రీస్తులో వ్యర్థంకాదు. మా నాన్న గారు పొలంపని చేసేవారు. మాకు పాడిగేదలుండేవి. ఒకరోజు పాలు పితుకు చుండగా క్రైస్తవ సహోదరుడు గొప్పవిశ్వాసి చాలాసార్లు క్రీస్తు సువార్త మాకం దించెవాడు. క్రీస్తు ప్రేమను జీవితాన్ని చేసిన అద్భుతాల్ని త్యాగాన్ని వివరించేవాడు. అప్పుడు మేమంతగా పట్టించుకోలేదు. పాలు రక్తముగా మారుట విని భక్తితో ప్రార్థించాడు. యెషయా 52:7 సువార్తను ప్రకటించుచూ సమాధానము చాటించుచు రక్షణ సమాచారము ప్రచురించువారి పాదములు పర్వతముల మీద ఏంతో సుందరములై ఉన్నవి. మా కుటుంబము ఆ గ్రామమంతా ఆశ్చర్యపడు రీతిగా అద్భుతము జరిగింది. ప్రార్థించిన వెంటనే పాలు ప్రవహించాయి. ఈ అనుభవం మా నాన్నగార్ని రక్షణానుభవానికి పురి కొల్పింది. ఆదేరోజు ప్రభువుని రక్షకునిగా అంగీకరిం చారు. యాకోబు 5:15 విశ్వాస



సహితమైన ప్రార్థన ఆరోగిని స్వస్థతపరుచును. ప్రభువు అతని లేపును అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణనొందును. మానాన్న పాపక్షమాపణ పొంది క్రీస్తు సేవకుడై సుందరపాదాలు కలవడైనందుకు నేనెంతో ధన్యు రాలను. మా నాన్నరక్షణ బాప్తిస్మము విశిష్టతను గూర్చి సిలోను పెంతుకోస్తువారిచే స్థిరపడిన విశ్వాసిగా 40 సంవత్సరాలు నమ్మకమైన ప్రభుసేవకు అంకితమయ్యారు. ప్రార్థనయే మందు అనేవారు. ఎప్పుడు వైద్యం కొరకు మందులు వాడలేదు. విశ్వాసమే గురిగా ఆదర్శసాక్షిగా ఇల్లు వదలి పల్లెటూర్లు పయనించి నెలలు తరబడి ఆహారపానీయా లనపై ఆపేక్షవదలి కరపత్రాలు పంచుతూ క్రీస్తే దేవుడని చాటిచెప్పురీతి బట్టి మేమెంతో ఆశ్చర్యపడేవారము. వారి ప్రార్థనలో భావాలు నాలో బాల్యములో చెరగని విశ్వాసాన్ని బలపర్చినది ప్రభూనీ సేవచేయాలని నీ ప్రేమ నన్ను బలవంతుము చేస్తున్నది. మరణమైనా, హింస అయినా ఏదైనా నన్ను వేరుచేయలేదు. నీవే నా మంచి కాపరివి. అంజూరపు చెట్లు పూసినా లేకపోయినా నీలోనే ఆనందిస్తాను. నావిమోచకుడవు సజీవుడవు. నీవే నాకు అండ. మట్టిపురుగునైన నన్ను బలపర్చువాడవు నీవే. నేనేమిచ్చి ఋణము తీర్చుకో గలను? నా రక్షణకు ఆధారభూతుడవు నీవే. నీ నామాన్ని గానంచేస్తాను. నిన్నే ఆరాధి స్తాను, నిన్నే సేవిస్తాను. నా తండ్రి గారి ప్రార్థనను అనుకరించాను. నేను బాల్యములో మా నాన్నగారిని గమనించినప్పటికీ సంఘారాధన అనుభవములేదు. ఉపవాసము చేసేవారము. నామకార్థంగానే ఉన్నాను. నా పదవయేట క్రీస్తుపై ఆసక్తి మాత్రము ఉన్నది. విగ్రహాలకు దూరముగవున్నాను. మా నాన్నగారి హెచ్చరిక ఫలితముగా రక్షణ గూర్చి వివరముగా తెలిసికొని క్రీస్తు సిలువపై విలువైన రక్తధారలలో ప్రక్షాళన చేసుకొనిన నా జీవితము ఆక్రీస్తుకు సంపూర్ణముగా నా యుక్తవయసులో సమర్పించుకొన్నాను. యేషయా 49:8 అనుకూల సమయమందు నేను నీమొఱాలకించి నీకు ఉత్తరమిచ్చి తిని. రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని. నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని. దైవధ్యానము వాక్యము ప్రార్ధన సహవాసము యెడల ప్రీతి ఉపవాస ప్రార్థనలో కనిపెట్టుట నిత్యకృత్యాలుగా మారాయి. ఆ విధంగా క్రీస్తును వెంబడించే రోజుల్లో నా వివాహము శ్రీ చంద్రమౌళిగారితో నిశ్చయమయినది. సహృదయుడు మితభాషి గౌరవనీయుడు కేంద్రప్రభుత్వ ఉద్యోగిని సర్వశక్తుడైన దేవుడే నాకు నిర్ణయించి నారు. మా వివాహము హిందూ విధానములో జరిగినది. కాని నా హృదయములో ప్రభుని ఘనపర్చలేదనే తపన మా నాన్నగారి ఇష్టమునకు వ్యతిరేక పద్దతిలో చేయవలసిన స్థితికై దుఃఖపడి నేను మాత్రం నాభర్తను క్రీస్తు నమ్మకములోనికి తెచ్చుకొవాలని దృఢముగా ఆశించాను. 1కొరింథీ 7:16 ఓ స్త్రీ నీ భర్తను రక్షించదనో, లేదో నీ కేమితెలియును? ఈ వాక్యము అక్షరాలా నెరవేరింది. ప్రభువు కృపతో నా భర్తను నా

విశ్వాసంలోనికి మళ్ళించు ధన్యతనిచ్చారు. బైబిలు వాక్యాలు, సత్యాలు మమ్ములను ఆనందింపజేసేవి. దైవ వాక్యాల్ని దివారాత్రులు ధ్యానిస్తూ మాజీవితాలను సజీవయాగాలుగా దేవునికి సమర్పించుకొని క్రీస్తు ఆశీర్వాదాలు పరంపరలను అనుభవిస్తున్న రోజులలో శోధన ఎదుర్కొన్నాము అకస్మాత్తుగా నాభర్తకు అనారోగ్యము వాటిల్లినది. వైజాగ్ నుండి విజయవాడ సిలోన్ పెంతేకోస్తు చర్చి పాస్టరుగారు శ్రీఅరుళ్ దాస్‌గారి వద్దకు వచ్చినాము. పరమవైద్యుడు అయిన క్రీస్తు పాదాలు పట్టుకొని ఉపవాసములో ఆరు రోజులు మొఱపెట్టాను. ప్రభువా నా భర్తను బ్రదికించలేకపోతే నన్ను తీసుకో అని ప్రాధేయ పడ్డాను. ప్రార్థన చేసిన తర్వాత నా హృదయములో కాస్తనిబ్బరం కలిగినది. దైవవాక్యములో వాగ్దానాలు మంచి బలమిచ్చాయి. యెహోవా నిన్ను ఆశ్రయించువారిని నీవు విడిచి పెట్టువాడవు కావు. కావున నీ నామమెరిగిన వారు నిన్ను నమ్ముకొందురు (కీర్తనలు యేహోవా 1:1,9 నిబ్బరముకలిగి ధైర్యముగా నుండుము. దిగులు పడకుము. జడియకుము నీ భారము దేవుని పై వేయాలి (1పేతురు 5:9) అని జవాబుగా వచ్చిన దేవుని వాక్యాలు. దేవుని ప్రేమ కలిగియున్న యెడల మరణమైన హింస అయినా ఏదీ దూరం చేదనియు విశ్వసించాను. మా నాన్నను రక్షించిన దేవుడే నా భర్తను తప్పక స్వస్థపరచగలడని నమ్మాను. నిండు మనస్సుతో చేసిన ప్రార్ధనకు ఫలితంగా నా భర్త స్వస్థతను దర్శనములో చూచి ఆనందించి దేవునిని స్తుతించాను. క్రమంగా ఆరోగ్యము పుంజుకున్నారు. సిలోన్ పెంతెకోస్తు సంఘమువారు. మమ్ములను మంచి ఆదరణతో ప్రేమతో చూచినారు. శ్రీఅరుళ్ దాస్‌గారు నాకు నా భర్తకు తండ్రి, కుమారా, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మము యిచ్చినారు. మంచి ఆత్మీయజీవితములోనికి నడిపించినారు. మా క్రైస్తవ విశ్వాసము ఉజ్జీవముగా ఉత్తేజముగా నేటివెలుగులో రేపటి నిరీక్షణలో క్రీస్తురక్తాన్ని, నామాన్ని, వాక్యాన్ని అనుసరిస్తూ మంచి సాక్షులుగా సాగుచున్నాము. 1985 సంవత్సరములో మా నాన్నగారు క్రీస్తులో నిద్రించారు. అప్పుడు ప్రభువు నన్ను సూటిగా హెచ్చరించారు. నీ తండ్రి మిగిల్చిన సేవను నీవు పూర్తి చేయాలి. నేను కొన్ని రోజులు ఉపవాస ప్రార్ధన చేసి జవాబు ద్వారా దైవచిత్తాన్ని గ్రహించదలిచాను. అప్పుడు నాకొక దర్శనమును చూపించారు. మరణసమయం జ్ఞాపకార్థం చేయు దినమున ఒక గిత్తను కొని ఇనుప చక్రము కాల్చి గిత్తపైన ముద్ర వేయగా దానిని యెవ్వరు నిర్బంధించక స్వేచ్ఛగా వదలివేయుదురు. నన్ను క్రీస్తు రక్తము ద్వారా తనసేవకై ముద్రించినారు. మట్టిపురుగులాంటి నన్ను సర్వోన్నతుడు ఒక మంచి వజ్రములాంటి విలువైన వ్యక్తిగా తీర్చిదిద్దినారు. యేషయా 40:31 యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజుల వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడచిపోవుదురు. సర్వశక్తుడైన దేవుడు నన్ను



ఒక దీపస్తంభముగా నిలబెట్టినారు. గ్లోరిగారు అనే ఆత్మీయ తల్లితో నాకు పరిచయము ఏర్పడినది. ఆమె ప్రార్ధన సహవాసములో నాకు మంచి ఆత్మీయానుభూతి కలిగినది. ఆమె ఆత్మీయ సందేశాలు నాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. ఆమె చాలా విషయాలు ప్రార్థన ద్వారా వాక్యము ద్వారా తెలియజేయుచు ప్రార్థన జీవితములో మమ్ములను నడిపించుతూ ఆత్మీయముగ యెంతో బలపరచినారు. దేవుని చిత్తములో నీవు నూతన భవన నిర్మాణము చేస్తావు అని ఆత్మీయతల్లి గారు తెలియజేసినారు. దేవుని మహా కృపతో భవననిర్మాణ కార్యక్రమము ప్రారంభించాము. దేవుడు సమృద్ధిగా జలము పడునట్లు బోరు వేయించారు. బ్యాంకు లోను శాంక్షన్ చేయించారు. డిపార్టుమెంట్ నుండి జి.పి.యఫ్ శాంక్షన్ చేయించారు. పొలము ద్వారా డబ్బు ఇప్పించుతానని ప్రభువు వాగ్దానముచేసారు. అలాగే ప్రభువు మా పొలము మంచి ధర యిచ్చి కొనేవాళ్లను ఏర్పాటు చేసారు. తద్వారా వచ్చిన ధనముతో భవన నిర్మాణము కొనసాగించాము. అమెరికాకు వీసావస్తుంది. దైవసేవకులను ఆదరించి వారి సేవను ప్రోత్సహించుము. నీవు అనేక ఆత్మలను సంపాదిస్తావు. అమెరికాలో నీవు ప్రభువైన యేసుక్రీస్తు నీకు జీవితములో చేసిన అనేకమైన మేళ్ళను గురించి సాక్ష్యము చెప్పి సర్వోన్నతునిని ఘనపరుస్తావు. అనేకమైన ఆత్మలను సంపాదించుదవు. మా ప్రియకుమార్తె ప్రేమ అల్లుడు విజయానంద్ గారి మంచి అందమైన పుత్రికను దేవుడు బహుమానముగా ఇచ్చి ఆశీర్వదించారు. విలువైన భక్తిగల మంచి వాతావరణమలో జీవించే తరుణాన్నిచ్చారు. అమెరికాలో ప్రవేశించు అర్హతనిచ్చిన దేవుడు కీర్తనీయుడు. సమృద్ధియైన వనరులుగల అందమైన దేశాన్ని దర్శించి నా స్వకీయులతో పాటు 50 మంది పైగా దక్షిణభారతీయుల భక్తిగల కుటుంబములను పరిచిత బంధాలు వీరి దైవప్రీతి ఆప్యాయతలు బైబిలుస్టడీలు గృహకూడికలు మమ్ములను పరవశింపజేసాయి. కొన్నినెలలు నివసించినప్పటికి కొన్నియుగాల బంధాలు ప్రభువును బట్టి పొందాము. ఈ తరంలో యేసుసాక్షులు రచయిత గ్రేస్ గారితో ఫోను పరిచయము పుస్తకములో సాక్షులు కొందరువారి సన్నిహితులైన గొప్ప విశ్వాసులతో ఫోను పరిచయం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చాయి. సర్వశక్తుడైన దేవుడు నాకిచ్చిన గృహము బేతనీవలె అనేకులు ఆదరణ పొందాలని, నేను దైవశక్తిలో దెబోరావలె ధైర్యసాహసాలుకల్గి రూతువలె వినయవిధేయతలలో ఎస్తేరువలె ఉపవాసములున్న చెలి కత్తెల సహకారంగా అనేక విశ్వాస వీరులను లేపాలని లూదియా వలె హ్రుదయాన్ని తెరచి భక్తులకు ఆశ్రయమివ్వాలని ఆప్రభువు పాదాలవద్ద సవినయముగా నాజీవితాన్ని నా కుటుంబాన్ని సమర్పించు కొంటున్నాను. నాకు మగబిడ్డ జన్మించిన సమయములో గొప్పవాగ్దానము పొందాము. దైవసేవకై అతనిని ప్రతిష్టించాను. సైతాను నన్ను నిరుత్సాహపరచుటకై నా కుమారుడు ప్రభువు పట్ల విముఖత

కల్గిన వాడిగా వేదాల్ని ఉపనిషత్తుల్ని బౌద్దసిద్ధాంతాల్ని ధ్యానిస్తూ క్రీస్తుకు దూరముగా నున్నాడు. హృదయవేదనలో క్రీస్తు పాదాలను ఆశ్రయించాను. నదీ ప్రవాహము వలె దివారాత్రం కన్నీరు పారనిమ్ము. నీవులేచి రేయి మొదటి జామున మొఱపెట్టుము. నీళ్ళు కుమ్మరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లలను ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము. (విలాపవాక్యములు 2:18,19) నాకు మొఱ్ఱపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. (యిర్మీయా 33:3) అని జవాబిచ్చి మా బాబుకు మంచి ఉద్యోగమిచ్చి మనస్సు మార్చి క్రీస్తును విశ్వసించు కృపనిచ్చారు. క్రీస్తే నిజదేవుడు. ఆశ్చర్యకరుడు. అద్భుతకరుడు పరమవైద్యుడు సర్వశక్తివంతుడు సంరక్షకుడు. క్రీస్తు సాక్ష్యము చెప్పాలని అమెరికాలో కొన్ని ప్రాంతములను సందర్శించు టకు ప్రభువైన దేవుడు మాకు మంచి ఒక అద్భుత అవకాశమిచ్చారు. వ్రాత పూర్వకముగా సాక్ష్యాన్ని వ్రాయాలని అమెరికాలో చదివిన పుస్తకాలు ప్రేరణనిచ్చాయి. సాక్ష్యము చెప్పుటలో మనుష్యజ్ఞానాన్ని ఆధారముచేసుకొనక దేవునికిని జ్ఞానాన్ని ఆధారము చేసుకోవాలని స్పష్టంగా గ్రహించాను. సాక్ష్యము వినేవారు చదివేవారు విశ్వాసాన్ని స్థిరపరచుకొని దైవసేవకు ప్రేరేపించబడాలని నా ఆకాంక్ష సువార్త అనగా యేసు మరణం సమాధి పునరుత్థానము గూర్చి తెలియ జేయాలి. ఆ దేవుడు నాకిచ్చిన వరాన్నిబట్టి చెప్పగల వాక్చాతుర్యము. భావ వ్యక్తీకరణ, సమయస్ఫూర్తి, మనుష్యులను ఆకట్టుకునే మంచి మాటలు ప్రభువే నాకిచ్చారు అని నమ్మి దేవునికై ఘనత, మహిమ చెల్లిస్తున్నాను. నేను నమ్మిన వాక్యమయిన దేవుడు అందరికీ ఉపకారి జాతి, కుల వివక్షతలేక హృదయాలను ఒడిసిపట్టుకోగల నేర్పు క్రీస్తునకే వున్నది. ఆక్రీస్తు నీ రక్షకుడేనా? సాక్ష్యమిచ్చు ధైర్యము తెచ్చుకో చదువరీ! అట్టి కృప ప్రభువు నాకు, నీకు ఇవ్వాలని ప్రార్ధన. ప్రభుయేసు శిష్యుడనై ప్రభుసేవలో పాదుకొని ప్రకటింతును. లోకములో పరమాత్ముని ప్రేమ కథ.



## 44. నా జీవితానికి క్రొత్త అర్థానిచ్చి రక్షణానందాన్ని అందించిన క్రీస్తును కీర్తిస్తాను - ప్రమీల

(కీర్తనలు : 61:2) "నేను ఎక్కలేని కొండ నన్ను ఎక్కించుము". నా పేరు ప్రమీల. విగ్రహాలపై అధిక భక్తితో తమిళనాడులో ఊటీలో కొండలకు రాణి అని పేరుగాంచిన దక్షిణ భారతదేశంలో నా బాల్యం గడిచింది. నాదృష్టిలో నేను గడిపిన ప్రాంతాన్ని చాలా పవిత్రంగా భావించే దాన్ని. చిన్నతనంలో వర్షపునీటిలో తడుస్తూ చెట్లు చేమల నడుమ చలితో కాళ్ళు చేతులు వంకరలు తిరిగే రోజుల్లో చలించక లీవిగా సర్దాగా పరుగెత్తే రోజులు నాకు మధుర



జ్ఞాపకాలు. జబ్బు చేస్తుందని మా అమ్మ నన్ను వెచ్చగా నుంచుటకు చేయు ప్రయత్నాల్లో అమ్మ ఆప్యాయత నాకు నచ్చేది. సంవత్సరంలో ఒక నెలయినా జబ్బుపడే దాన్ని ఈరీతిగా అలవాటయింది. చాటుగా తిన్న ఐస్క్రీముల వల్ల స్కూల్లో పంపుల్లో చల్లని నీటిని త్రాగడం వల్ల అనారోగ్యం కల్గుతుందని ఆమెకు తెలియదు జబ్బుపడడంలో మేలుందని తలంచేదాన్ని. అమ్మ ఎడతెగని ప్రత్యేక శ్రద్ధ ప్రేమ ఆప్యాయతలు నాకు అతి దగ్గరయ్యేవి. మా అమ్మకు అమ్మలేదు కనుక మమ్ములను గారాబంగా పెంచేది. చివరమ్మాయినని మరికొంత ప్రేమ ఎక్కువగా అందించేది ఉద్యోగరిత్యా మానాన్న గారితో విభిన్న ప్రాంతాలు తిరిగేవారం. నాన్న స్వస్థలము తిరుచునాపల్లి కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు తిరుగుటచే ఆయా భాషలలో మాట్లాడు నేర్పుకల్గింది. కొడుకు కావాలని ఆశించిన మా నన్నకు మూడవసారి కుమార్తె పుట్టిందని నర్సు ద్వారావిని తలబాదుకున్నారట అమ్మ అందర్నీ సమంగా ప్రేమించేది. మేము ముగ్గరము ఆడపిల్లలము. అన్యోన్యంగా మాకిచ్చిన క్వార్టర్స్లో ఆనందంగా గడిపేవారం అమ్మనాన్న ఇద్దరూ గవర్నమెంట్ ఉద్యోగాలు చేసే వారు. నాన్నగారంటే మాకు తగనిభయం. త్రాగుడు వ్యసనం అలవాటయిన మా నాన్న గారు క్రూరంగా ప్రవర్తించుట మమ్ములను బాధించింది గొప్ప వాడినవ్వాలన్న పేరాశ మా నాన్నలో జనించింది. అమ్మను డబ్బులకై బాధించుట ఆరంభించాక మాకు ప్రక్క వారంతా హీనంగా చూస్తున్నారనే భయంకల్గేది. ఏదో రీతిగా ప్రక్కవారు మా పరిస్థితి గ్రహించారని గ్రహించాక నామోషీగా బాధపడేవారం. మా అమ్మ ఈ అవమానాలు సహించలేక మరణం కోరేదికాని పసిపిల్లలము అన్యాయమై అనాధలగు తామన్న మమతలో ఆ ఆలోచనవిరమించేది. ఓర్పుతో మమ్ములను ఆదరించేది. ఆరోజుల్లో కష్టాలు నష్టాలు సంతోషాలు సముద్ర తరంగాలు వలె వస్తూ పోతూ ఉండేవి. మేము ప్రక్క ఇంటి వారివలె సనాతనాచారలలో నిష్టగల హిందూ ధర్మాలను పాటిస్తూ ఉండేవారం చదువుల్లో సోమరిగా ఉండేవారం కానీ పరీక్షలలో శ్రద్ధగా చదివేవారం తక్కువ మార్కులు వస్తే నాన్న కోపించగలరని భయపడేవారం ప్రతి శుక్రవారం మానాన్న ప్రత్యేక పూజలు చేసేవారు. ప్రతి పటాన్ని శుభ్రపరిచి చేసే మాటలలో వారి మంచితనం సంపాదించాలని పూజకు అన్ని అందిస్తూ సహకరించే వారం. మా నాన్న అయ్యప్ప భక్తుని గూర్చి స్నేహితుని ద్వారా తెలిసుకొని క్రొత్త దేవుడ్ని పూజించేవారు. డిసెంబరు కాలంలో శబరిమల ధర్మిస్తూ 40 రోజులు నల్లని వస్త్రాలతో ఉపవాస పూజలతో ప్రతి ఏడాది దర్శించేవారు. నాకు కూడా వెళ్ళాలని ఆశతో నా 3వ తరగతిలో పేచీ పెట్టి నల్లడ్రస్సు అమ్మ కుట్టించగా నాన్నతో దీక్షలో పాల్కొన్నాను. మన శ్యాంతికై గొప్పగొప్ప దేవాలయాలన్నీ దర్శించేవారము. భక్తి పరవశంలో స్వనీతితో స్వంత నిర్ణయాలతో

దిగులు మార్చిపోవుటకు శతవిధాల పూజలు చేస్తూ కనిపెట్టేవారం. రామకృష్ణ పరమ హంసగారి సూక్తులు, వివేకానంద సాహిత్యాలు కంఠత పెట్టుటలో రెండవ అక్క య్యతో సహకరించేవాన్ని. నాకు 7 సంవత్సరాల వయస్సులో బజారులో షాపుల్లో వున్న దేశభక్తి పటాలు కొన్నాము. ఆషాపు యజమాని కొన్ని బొమ్మల్ని మా ముందుంచి వీటిలో ఎన్నుకోమని చెప్పగా నరకము పటాన్ని కూడా దేవతల ఫోటోలతో పాటు చూచాము. నూనెతో కాల్చబడు కష్టాలు నరకంలో ఎట్లుంటాయో వివరణ ఉంది. వెంటనే చెంపలు వాయించుకుంటూ మా పాపాలు క్షమించి నరకాన్నుండి మమ్ము దూరం చేయమని ప్రార్థించాము. అంతేకాదు ఉప్పుగళ్ళు పరచి మోకాళ్ళపై నడుస్తూ మా పాపాలు క్షమించండి. మేము మా పాపాలకై దుఃఖిస్తున్నామని చెప్పుకున్నాము. అమ్మ ఆదృశ్యాన్ని చూచి బాధపడి ఉప్పుపడిన భాగాన్ని శుభ్రపరచింది. పెద్దక్కయ్య తక్కువగా మాట్లాడేది గాని సత్యదేవుడిని అన్వేషిస్తూ దిగులుగా ఉండేది. 10వ తరగతిలోనుండగా క్రీస్తు గొర్రెల మంచి కాపరిగా నున్న పటము దానిపై మంచి వాక్యమున్న మాట ఇష్టంగా పెద్ద బొమ్మలో నున్న నిర్మలమైన ముఖాన్ని చూస్తూ ఆకర్శింపబడి ఇంటికి తెచ్చుకొని చదువుకునే బల్ల దగ్గర తగిలించింది. ఆరోజుల్లో మా ఇంటికి దగ్గరలో నున్న పల్లెటూరిలో సంబరాలు జరుగుతున్నాయి. మా ముగ్గురి అక్కచెల్లెళ్ళను మా అంకుల్‌గారు, పిన్ని అతని స్నేహితులతో కలసి ఆసంబరాన్ని చూచుటకై వెళ్ళాము. తిరిగి వ్యానులో వస్తుండగా మాపెద్దక్క పక్కనే కూర్చున్న అంకల్‌గారి మాటల్లో అమ్మా మనము చూచినవన్నీ జీవంలేని వట్టి విగ్రహాలేనమ్మా ఒక యేసు క్రీస్తు మాత్రమే మన రక్షకుడు నిజమైన దేవుడాయనేనమ్మా అంటూ చాలా దృఢంగా నమ్మకంగా చెప్పారు. క్రీస్తు కొరకు సాక్షిగా నిలుచుట ఇదే ప్రతి సందర్భంలో మన గుండెల్లో దాగిన నమ్మకాన్ని క్రీస్తు తెలియని వారికి తెల్పుటయే సాక్షము. అక్కమెత్తని హృదయాల్లో చిన్న బీజంగా నాటింది. యేసుతల్లి మరియు యవ్వనంలో నుండగా దూత చెప్పిన మాటల్ని దృఢంగానమ్మి హృదయంలో దాచుకున్నట్లు మా అక్కలో వింత ఆనందం కన్పించింది. అక్క రక్షణపట్ల దేవునికొక ప్రత్యేక ఉద్దేశ్యం ఉండుట చేతనే కాలేజీ విద్యాభ్యాసం ఒక మంచి క్రైస్తవ సంస్థలో అడ్మిషన్ దొరికింది. దానిపేరు బెత్లెహేము పాఠశాల. గొప్ప క్రైస్తవ సిద్ధాంతాలు క్రీస్తు ప్రేమ కనపరచే సంస్థలు ఎందరో క్రైస్తవేతరుల జీవితాల్లో ప్రభావాన్ని కల్గించి వారి జీవితాల్లో గణనీయమైన గొప్ప మార్పును తెచ్చిన జీవితాలు చాలా ఉన్నాయి. ముక్తి పండిత రామాబాయిగారి సంస్థ అట్టిదియే. మా అక్కయ్య కాలేజీలో కొందరు గొప్ప విశ్వాసులు దైవజ్ఞానము, దైవ వాక్యము సమృద్ధిగా కల్గి ప్రార్థనాత్మలో ప్రతి విద్యార్థిని వారి ఆత్మీయ అవసరతలను గూర్చి ప్రత్యేక శ్రద్ధవహించేవారు. కనుక మా అక్కయ్యకు



క్రీస్తు సువార్తను గూర్చి క్రీస్తు ప్రేమను గూర్చి తగిన సమయంలో ప్రబోధన ద్వారా క్రీస్తును ప్రేమించుట కారంభించింది. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన ప్రతి ముఖంలో చెరగని చిరునవ్వు నిర్మలమైన శాంతి కాంతిని కోరుకొనేది రెండు సంవత్సరాలలో ఆమె పూర్తిగా క్రీస్తును వెంబడించాలని ఆశించి వారి ప్రార్థనా సమావేశాలలో పాల్గొనుట ఆరంభించింది. ఏదైనా అద్భుతముల కొరకై ఆశించి ఏదో గొప్ప శాంతి కావాలని తపించిన నేనే మార్గము, సత్యము, జీవము నేనే లోకానికి వెలుగును నేనే మీకు ఆదరణ కల్గిస్తాను. మీహృదయాలలో కలవరం వద్దు నేను నిజమైన ద్రాక్షవల్లని తీగెలుమీరు. ఆత్మవిషయంమై దీనులైన వారు ధన్యులు ధన్యతగల జీవితం కావాలని చాలా ఆశించింది. క్రీస్తు బోధలు తన హృదయాన్ని స్పందించాయి. అక్కలో అవధులులేని ఉత్సాహము నిబ్బరము. ఆనందములో క్రీస్తును అంగీకరించిందని మాకు అర్థమయింది. పాపపశ్చాత్తాపంలో క్రీస్తును ఆశ్రయిస్తే రక్షణాను భవమిస్తారన్న క్రైస్తవ టీచర్ల మాటలు అనుభవంలోకి వచ్చాయి. తన కార్యక్రమంలో మార్పుంది పూజల జోలికి పోలేదు. ఒంటరి ప్రార్థనలు బైబిలు ధ్యానంలో కాలాన్ని గడిపేది. మేము తన వైఖరి చూస్తూ ఉగ్రులమ య్యాము ఆమెను నిరుత్సాహపర్చాలని ప్రయత్నించాము. ప్రతి శుక్రవారాలు మాతో పూజలు చేయమని నేను చిన్నక్క అమ్మనాన్న బలవంత పెట్టాము. మా పెద్దక్క నిరాకరిస్తూ కన్నీటిలో దేవునికి స్తోత్రము అని చెప్పుకొనేది. నేను పట్టరాని కోపం ఆమె తనుపొందిన రక్షణానుభవంతో సరిపెట్టుకోలేదు గాని మా అందర్ని రక్షణకొరకై భారంతో ప్రార్థించింది. తన చెల్లెళ్ళ ఇద్దరితో ఒక్కరైనా ప్రభువుని తెలుసుకోవాలని చాలా తపించింది. రెండవ అక్క పిచ్చిగా పూజలు చేస్తూ క్రొత్త దేవుళ్ళను తెలుసుకోవడంలో తప్పులేదని నమ్మగా అక్క విశ్వాసం ఆమెను అంతగా కదిలించలేదు. మా అక్క తను చదివే ఎందరో భక్తుల జీవిత చరితలెన్నో చదివేది చిన్నక్కకు పుస్తకాలు చదివే ఆశ ఉండేది కనుక ఆపుస్తకాలన్ని చదువుట ఆరంభించింది. ప్రభువు ఒకరిని రక్షించుటకై ఆయన సంకల్పం చొప్పున సమస్తము సమకూర్చగలరనేది సత్యం (రోమా : 8:28) ఒక గురువు నిర్మాణం అనే మంచి పుస్తకం ద్వారా చిన్నక్క చాలా ఆసక్తితో క్రీస్తు సుబోధల్ని తెలిసుకోదలచింది. ఆపుస్తకము తిరిగి ఇచ్చివేయుసమయానికి చిన్నఅక్కలో విశ్వాసం స్థిరపడింది. క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట ద్వారా పెదక్కయ్యకు మంచితోడు దొరికింది. ఆనందంలో పెద్దక్కతో కలిసి క్రీస్తును కీర్తించి స్తుతించి ఘనపర్చుట నాకు వింతగా ఉండేది. మా గృహంలో చీలికలేర్పడ్డాయి. అక్కలిద్దరూ క్రీస్తు అనుచరులుగా నిలస్తే మేము ముగ్గరము విగ్రహాలతోనే ఉన్నాము. నా ఇద్దరి అక్కలు నా కోసం రహస్యంగా ప్రార్థించేవారు. వారి ప్రార్థనా స్థలము వంటగదిలో ఒక మారుమూల విజ్ఞాపనా స్థలంగా మారి నాకోసం

చేసిన ప్రతి ప్రార్ధనను దేవుడే ఆలకించారు. నేను మాత్రం పొలుగా మరని సొలుగానున్న రోజుల్లో హింసించినట్లున్నాను. మా అక్కయ్యల నమ్మకాన్ని ద్వేషిస్తూ బాధించేదాన్ని నేను అన్ని దేవాలయాలు దర్శిస్తూ కుంభాభిషేక వేడుకలకు నేను ఒంటరిగా వెళ్ళేదాన్ని. ప్రత్యేక పాపాలు ఆ రోజుల్లో పోతాయని తలంచాను. నేను గమనించిన విషయాలు నన్ను కలత పర్చాయి. అక్కడున్న ప్రధాన పూజారి ఎక్కడనో దూరం నుండి తెప్పించారు. అతనొక మోసగాడిగా కన్పించాడు వివిధ దేవుళ్ళ వేషాలన్నీ పసిపిల్లలతో వేయించి వారికి పూజలు చేయసాగారు. యజ్ఞమునకు వేదిక సిద్ధపర్చాడు. అగ్ని గుండంములో రూపాయినాణాలు విసురట ఒక ఎఱ్ఱని చీర నేతిలో ముంచి అవన్నీ గుండంలో పడ వేయగా సమస్తమూ భస్మం కాసాగింది. ఎంతో సొమ్ము వ్యర్థంగా నష్టపరచుట గమనించాను. వినోదంగా చేసే ఈ క్రియలన్నీ నాకు చిరాకు కల్గించాయి. అదేసొమ్ము నిరుపేదలకు ఆకలితీర్చగల్గితే ఎంతో పుణ్యం వచ్చేదని భావించాను. చాలా దుఃఖం కల్గింది. అది నా 12వ తరగతి పరీక్షల సమయము. చదువుకోగల పాఠాలెన్నో ఉన్నాయి. మాపెద్దక్క అమ్మనాన్నలతో తిరుచునాపల్లి వెళ్ళింది. చిన్నక్క నాతోనే ఉంది. నామనస్సులో మాట తనతో తెల్పాను. ప్రప్రథమంగా ధైర్యంచేసి నాకిష్టం లేని మత బోధ మా చిన్నక్క చేయసాగింది. చూడు చెల్లీ నేను ఎంతో నమ్మకముతో ప్రేమించే క్రీస్తు మాత్రమే నిజ దేవుడు. సజీవుడు. నీవు చూస్తున్న దేవతలందరూ మట్టివిగ్రహాలే. నీవు ఆలోచించు అని చెప్పిన మాటలను విన్నాను. అసహాయస్థితిలో ఉన్న నాకు కాస్త నెమ్మదికల్గి పరీక్షల కంగారులో ఏదో విధంగా అన్ని దేవతలకు పూజచేసుకొని పరీక్ష వ్రాయుటకు పరుగెత్తాను. పరీక్షహాలు చేరి పేపరు చేతిలోకి తీసుకున్న వెంటనే కంగారు పడ్డాను. లెక్కలు పరీక్షలో గతంలో మంచి మార్కులు పొందిన నేను ఆరోజు పరీక్షసకాలమునకు పూర్తి చేయలేక పోయాను. ఊహలోకి వచ్చి చూసుకొనేసరికి ఒక అరగంట మాత్రమే సమయం ఉంది. గాభరాతో పిచ్చిగీతలు గీసేస్తూ పరీక్ష ముగించి పరుగెత్తుకు ఇంటికి వచ్చాను. నాతోటి వారంతా చాలా బాగా వ్రాశామని చెప్పుట నన్ను మరి బాధించింది. నేను ఫస్ట్‌మార్కులు తేగల సమర్థురాలనని నమ్మకం. నేడు అందరి ముందు అవమానానికి అప్పగించుకు న్నాననే బాధతో చాలా ఏడ్పు వచ్చింది. తీరా ఇంటికి వస్తే ఇల్లు తాళం వేసుంది. ఇంటిలో పడకపై పడి బావురమని ఏడూస్తూ నాతల్లిదండ్రులు నా ఉపాధ్యాయులంతా నన్ను ఏమని మన్నించగలరు. ఈ అపజయాన్ని  ఎలా ఎదుర్కోవాలి. చనిపోవుటయే శరణ్య మని భావించి వెంటనే తలుపు తట్టిన శబ్దం వినిపించింది. చిన్నక్క ఆప్యాయతగా చూస్తూ కన్పించింది. అక్కా నేను పరీక్షలు సరిగ్గా వ్రాయలేదు. అపజయం పొందుట



తప్పదు అంటూ బిగ్గరగా ఏడ్చాను. అక్క తీసుకున్న సమయోచిత నిర్ణయం నన్ను ఆశ్చర్యపరిచింది. కష్టాలలో, నష్టాలలో, బాధలలో, దుఃఖంలో అన్ని సమయాలలో ప్రార్థన గొప్ప ఆదరణ నిచ్చేది. సేదతీర్చగలదని నాకు స్పష్టంగా అర్థమైంది. వెంటనే మోకరించి ప్రార్థించింది. నేను మోకరించుట కలవాటులేదు. హిందూ నమ్మకం కలదాన్ని. కాని అవసరం. దుఃఖం నన్ను విధేయురాలను చేసింది. అప్రయత్నంగా మోకరించాను. ఆ క్షణంలో అక్కయ్య చేసిన దీన ప్రార్ధన ప్రభావం వల్ల నన్ను లేపింది. ముఖాముఖిగా చిన్నక్క ముందు క్రీస్తు నిలబడియున్న ప్రార్ధన శక్తి గొప్ప సుడిగాలిలా వచ్చి నా హృదయ గదులలోనికి దూకుడుగా ప్రవేశించి దాగియున్న భయాలు దుఃఖం, ఆందోళన, విచా రాలు, బాధలన్నీ తరిమివేసిన భావం కల్గింది. చిన్నక్క ఏసు నామములో వినయంగా ప్రార్థిస్తున్నాను. ఆమెన్ అన్న మాటవినేసరికి నా హృదయం కొత్త ఆనందంతో ఉరకలు వేసింది. క్రొత్త భావనతో ఉప్పొంగిన ఉత్సాహంతో నా ముఖంలో నిలిచిన ప్రశాంతతను చూచి మాఅక్క ఆశ్చర్యపడుతూ ఆనందించింది. నా మనస్సులో క్రీస్తుపట్ల ఉన్న వ్యతిరేఖ భావాలు పాపాలన్నీ అక్క ప్రార్ధన చేయు సమయంలో పశ్చాత్తాపముతో క్షమపణ కోరుకున్నాను. ఇదే నా మారుమనస్సు అనుభవం మా అక్కలిద్దరూ ఇట్టి శాంతితో సమాధానంతో క్రీస్తును ప్రేమించుటలో ప్రత్యేకత ఇదేనని పూర్తిగా గ్రహించాను. అంతలో పెద్దక్క ఊరినుండి వచ్చింది. నాలో కల్గిన వింత మార్పుకు తను ఆనందించగా ముగ్గురు మోకరిస్తూ స్తుతించి దేవుని ఘనపర్చాము. అమ్మానాన్నలు ఇంటిలో లేని సమయాలన్నీ ప్రార్ధనలో ఏకీభవించి ఎలుగెత్తి స్తుతిగానాలు చేస్తూదేవుని ఆరాధించేవారము. మాజీవి తంలో గొప్ప ఆనందాన్నిచ్చి మధుర జ్ఞాపకాలన్నీ మేము కలిసి ప్రార్థించి ఆనందించిన సమయాలు ఇంతకాలానికి నా పరీక్ష సమయం విచ్చేసింది. ఎంతో ఆత్రంగా స్కూల్ చేరాను క్రీస్తు అద్భుతాలు చేయుదేవుడు అసాధ్యాన్ని సాధ్యం చేయగల సమర్థుడు తనను ప్రేమించు వారికొరకు దాచిన మేలు చాలా గొప్పది. నాకు లెక్కలలో ప్రథమ స్థానం లభించుట దేవుని అత్యంత గొప్ప కృపయే. దేవునికే స్తుతి, హల్లెలూయా అని అరిచి క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము. నా విద్యాభ్యాసం, వివాహం ప్రభు దయవల్ల విజయవంతమై సాగు తుంది. నా ప్రియ స్నేహితురాలు రూబీ పరిచయం ఈ సాక్షాన్ని నీ ముందుంచిన కృపనిచ్చిన నా రక్షకునికి నా కృతజ్ఞత. క్రీస్తు సజీవుడు. నా జీవితానికి కొత్త అర్థాన్ని ఇచ్చిన ఘనుడు. క్రీస్తు నన్ను వెదకి నన్ను పాపంనుండి విడిపించి రక్షించి, నా బ్రతుకు మార్చారు. ప్రభూ నీ ప్రియబిడ్డగా మలిచావు. ఏరీతిగా నీకు కృతజ్ఞత చెల్లించగలను? నా రక్షణ పాత్రను చేబూని అర్పించు కృతజ్ఞతలు ఆమెన్.



# 45. తల్లి ప్రార్ధన అద్భుతాలకు ఆధారము

**- మారిసన్**

(యెషయా : 58:9) నీవు పిలువగా యేహోవా ఉత్తరమిచ్చును. నీవు మొఱ్ఱపెట్టగా నేనున్నాను నా జీవితానికైన ప్రార్ధన అనే పుస్తకాన్ని రచించిన మారిసన్‌గా ఎన్నో కధలు వ్రాసాను. నా జీవితంలో నా కుమారుని గూర్చి వ్రాసిన వివరాల వ్యాసాన్ని గైడ్ పోస్టువారు నెల సంచికలో వ్రాసారు. నా కుమారుడు చెడు సహవాసాలతో దురభ్యాసాలపాలై నన్ను చాలా దుఃఖపర్చేవాడు. కన్నీటితో ప్రార్ధించగా అద్భుతంగా దేవుడు నా ప్రార్ధనలకిచ్చిన జవాబును నా సాక్షముగా వివరించదలచాను. ఈ వివరాలు అనేకులకు స్ఫూర్తినివ్వాలని నా ప్రార్ధన. నా జీవిత గమనంలో బ్రతుకుభారము కృంగదీసి లొంగదీసాయి. నా ఆశలన్నీ ఎడారి ఏరులవలె ఎండిపోయాయి. అది నాలో దేవుని ప్రేమధారలు నిలిపాయి. అలసిపోయాను. కలత చెందాను. శాంతికై మనశాంతికై తపించాను. మార్పు లేని నా కుమారుని జీవితం ఏనాడు సరిగాగలదోనను చింతలో క్రీస్తు సానుభూతి ఆదివ్యాను భూతికై ఆయన పాదాలు ఆశ్రయించాను. ఆ క్రీస్తు అందించే ఆదరణ స్పర్శకై తపించాను. ఒకరోజు సాయంత్రం నోటిలో ఏదో నములుతూ గెంతుతూ అరుస్తూ ఇంట్లోకి ప్రవేశించాడు. నాకీలోకంతో పని ఏముందీ! అన్నట్లు నిర్లక్షంగా ఉండడము మద్యపానీయాలు అలవాటుగా సేవించడము వల్ల నామాటల్ని లక్షపట్టేవాడుకాదు. కానీ ఆరోజు మాటలు నన్ను ఆశ్చర్యపర్చాయి. అమ్మా నేను నీ సలహా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నా భర్త ఆశ్చర్యంగా నా దగ్గరకు వచ్చి నా కుమారుని మాటవిని మేము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాము. బాబూ అన్నారు. ఎన్నోసార్లు ప్రాధేయపడుతూ బుజ్జగిస్తూ ప్రేమానురాగాలతో బ్రతిమిలాడి తన జీవితాన్ని సరిచేసుకోమని హెచ్చరించే దాన్ని తన చెడు అలవాటుల నుండి మరలిపునరావాస స్థలములైన క్యాంపులలో ట్రయి నింగు ఇప్పించాలని ప్రయత్నిస్తూనే ఉన్నాను. నా స్నేహితుని కుమారుడు డేవిడ్ మాకు దగ్గరలో డ్రింక్‌లిన్ మెమోరియల్ క్యాంపు నిర్వాహకులలో ప్రముఖుడు అది ఫ్లొరిడా ప్రాంతము దానిలో ప్రవేశానికి చాలా కష్టము. 10నెలలు కనిపెట్టాలట నా కుమారుని పేరు జోన్. అతను తన ప్రవర్తన మార్చుకోని ఆకోర్సులో చేరాలని తీవ్రంగా ప్రార్ధించ సాగాను. (లూకా : 18:1) వారు విసుగక నిత్యము ప్రార్ధన చేయుచుండవలెను గతంలో ప్రార్ధనలకు జవాబు రాలేదన్న కారణము చేత సోమరితనంగా యధాలాపంగా చేసే ప్రార్ధన విశ్వాససహితమైన ప్రార్ధనకాదు. జవాబు సమీపంగా ఉందని విశ్వాసంలోభావించి నమ్ముట నిజమైన ప్రార్ధన. దీర్ఘశాంతంతో చేయాలి అనే



నినాదాన్ని పట్టువదలరాదు ప్రార్ధనలోను దేవుని చిత్తాన్ని నెరవేర్చడంలో ఎడతెగక ఉండాలి. గమ్యం చేరేదాకా అనుకున్నదాని సాధించేదాక ఆగిపోని ప్రార్ధన కావాలి. ఈ ప్రార్ధనానుభవంతో రోజూ దేవుని చిత్తాన్ని వెదకుచూ కనిపెట్టే వేళలో నా భర్తనుండి ఫోను వచ్చింది. జోన్ తన ఉద్యోగాన్ని మానివేస్తున్నాడు. ఇంటికి వస్తున్నాడు. నీవు కోరినట్లు క్లబ్‌లో చేరుటకు ఆశిస్తున్నట్లు తోస్తుంది అని విన్నాను. మనస్సులో దేవుని స్తుతించాను. ఇంటి ముందు జోన్ ట్రక్ ఆగింది. జోన్ ఫోను గదినుండి చాలా దురుసుగా బయటకు వచ్చి అరుస్తు న్నాడు. నన్ను డేవిడ్ నమ్మలేడట. ఎంత నమ్మకస్తుడనో తెలిసాక మాత్రమే నాకు సీటు ఇస్తారట. తర్వాత చెప్తానన్నాడు. ఇంతకూ నానుండి అతను ఏ మార్పు కోరుతున్నాడు? పిచ్చి కేకలు వేస్తూ అరుస్తూ తన ట్రక్ ఎక్కి బయటకు వెళ్ళిపోయాడు. ఒక్కసారిగా నిరాశ ఆవరించింది. దగ్గరున్న పుస్తకాన్ని తీసాను. నీ అడుగుల్ని వెలుగులోనికి నిస్సందే హంగా నడిపించే పరమశక్తి ఎదురు చూస్తున్నది నిన్ను ఆదుకోడానికి ఎటూతోచక నిలిచిపోయిన సమర్ధుడైన దేవుడు నీకు తెలుస్తాడు. ఆ మరుసటి రోజు జోన్ తిరిగి వచ్చాడు. గతదినంలో గల కోపఛాయలేమీ లేవు. ఏదో చెత్త జోకులు చెప్తూ వింతగా ఏమీ జరగనట్లు ప్రవర్తించాడు. డేవిడ్ కొరకు మరలా ఫోను చేసాడు. ఈ సారికూడా నిరాకరణ ఎదురైంది. జోన్ నీవలె 20మంది కనిపెడ్తున్నారు. నీకెలా సీటివ్వగలము? అన్నాడు. నా గూర్చి ఆలోచించు నన్ను పిలిచి నీనిర్ణయము త్వరలో తెల్పు నేను వేచి యుంటాను. జోన్ జవాబు నాకు ఆనందాన్ని కల్గించి నిరీక్షణలో ఎదురుచూడ సాగాను. ఈ సారి జోన్ వంటగదిలో బల్ల మీద పిడికిలితో గ్రుద్దుతూ అరుస్తూ ఇదిగో నేనిక వేచియుండలేను. విసిగిపోయాను నా పాత ఉద్యోగం చేసికొనుటకై తిరిగివెళ్ళి పోవుటకు సిద్ధంగా ఉన్నాను? అయినా నేను చేరవలసిన కోర్సు 9నెలలు గడుపుట నాకు పరమబోరు. నేను బయటకు వెళ్ళి రేపువస్తాను. సరే మీ సంతోషం కొరకు నేను మీతో చర్చికి వస్తాను లెండి కాస్త నెమ్మదితో జోన్ తెల్పాడు. ఈ సారి దేవుని చెంత ప్రార్ధించుటకు ధైర్యం తెచ్చుకున్నాను. ప్రతి బలహీనతని భరించే సత్తువ ప్రతి దుఃఖాన్ని గెలిచేందుకు నిబ్బరము వర్షించిన తరువాత హర్షించే సూర్యరశ్మి దేవుడే ఇస్తాడన్న నిత్యనిరీక్షణతో ఈ రోజు కోసమే బ్రతుకుతాను. ఈ ధ్యాన వాక్యం కాస్త నిరీక్షణనిచ్చింది. (విలాప : 2:18) రేయి మొదటి ఝామున నీబిడ్డలకై ప్రార్ధించు అనే హెచ్చరికతో పాటు క్రీస్తు సిలువ భారం భరిస్తూ తల్లులతో యేరుషలేము కుమార్తె లారా మీకోసం మీ బిడ్డల కోసం యేడ్వండి. ఈ మాటలు నా కోసమేనని భావించి దుఃఖంతో ప్రార్ధించుచునే గడపసాగాను. గతంలో నాకుమారుని సరిచేయుటకు 22పైగా ప్రణాళికలు ప్రయోగించి అపజయాన్ని ఎదుర్కుంటూనే

ఉన్నాను. ఈ సారికూడా అపజయమేనా? ప్రభువా నాకుమారుడు నీకు కూడా ప్రియమైన వాడేకద! నీ దేవదూతల్ని కావలి యుంచి అతనిని సంరక్షించి కాపుదలనిచ్చి నడిపించవలసినగా అతి వినయంతో నీ పాదాల చెంత చేరాను. అతనిలో మారు మనస్సు కల్గించండి. ఆమెన్ నా ప్రార్థనకు జవాబుగా తెల్లవారు శుభ్రమైన బట్టలు ధరించి జోన్ మాతోపాటు చర్చి ఆరాధనకై తరలివచ్చాడు. గంభీరమైన ప్రశాంత వాతావరణములో స్తుతిగీతాలు ఆరాధనలో దేవుని ఉనికి స్పష్టంగా గమనించాము. ప్రభువా ఈ దినమే రక్షణదినముగా అతని హృదయంలో రాతి గుండె బదులు మాంసపు హృదయంగా విరిగి నలిగిన మనస్సుతో నిన్ను ఆహ్వానించు కృపనీయందు నా హృదయభారాన్ని తగ్గించగలరా ప్రభూ అంటూ మౌనంగా ప్రార్థించుకున్నాను. ఆరోజు దైవసేవకుని ప్రసంగము అందరి హృదయాల్లో స్పందన కల్గించింది. నిజ క్రైస్తవ జీవితానికి ప్రాముఖ్య వనరులు నాలుగు రక్తము, చమట, కన్నీరు, సాహసము, రక్తము, త్యాగానికి గుర్తు చమట కష్టపడి పని చేయాలి. కన్నీరు కనికరం కల్గియుండాలి. సాహసం ధైర్యంతో క్రీస్తు కొరకు సాక్షమివ్వాలి. (ఎఫెసి : 5:2) త్యాగములో క్రీస్తు మనల్ని ప్రేమించి పరిమళ వాసనా నుండుటకు అప్పగించు కున్నారు. ఆసిలువ త్యాగానికి తగినట్లు ప్రేమతో జీవించాలి. మన సమయాన్ని మన తలాంతులను మన సంపదలను క్రీస్తు కొరకు త్యాగము చేస్తే రెట్టింపు దీవెనలిస్తారు. రెండవది కష్టపడుట (2తిమోథి : 4:5) పౌలు తిమోతితో చెప్పినట్లు అన్ని విషయములలో మితముగా నుండాలి. శ్రమపడాలి. పరిచర్య సంపూర్ణంగా చేయాలి. మూడవ భాగము కనికరము కన్నీరు (గలతి : 6:10) సమయము దొరికినప్పుడు మేలు చేయుటకు దయ చూపుటకు త్వరపడాలి. కన్నీటితో విత్తాలి ఆనందంలో పంటకోస్తాము. చివరి అంశము సాహసం లేదా ధైర్యము. (1కొరింథి : 16:13) మెళకువగా ఉండాలి నిలకడగా ఉండాలి. పౌరు షము కల్గియుండాలి. నా కుమారుడు జోను శ్రద్ధతో వాక్యాన్ని వినుట చూచి సంతోషిం చాను. ప్రభువు నాదీన ప్రార్థన ఆలకించి అద్భుతంగా నా కుమారుడు జోన్ నన్ను అమ్మా నీవు నీతో పాటు వేదిక మీదికి రావాలి. నాకోసం ప్రార్థించాలి. అంటూ బలంగా నాచేతిని ఊపేసాడు. దేవుని హస్తం తాకిన జోన్ మార్పు నాలో క్రొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఏతల్లి కయినా ఈ అమృత వాక్కులు కావాలి. భగ్నహృదయంతో తప్పిపోయిన కుమార్తెలు కుమారుని కొరకు అవిరామంగా కన్నీరు కార్చే తల్లి హృదయానికి ఊరట నిచ్చే వింత అనుభవం ఎంత ధన్యమైనది సామెతలు 31 చివరిభాగంలో కొనియాడబడే స్త్రీల అనుభవం ఇదేనా! ప్రభువా నీవు నా కుమారుని హృదయాన్ని స్పందింపజేసిన అనుభ వానికై నిండు కృతజ్ఞతలయ్యా అని స్తుతిస్తూ ఇది కలా? నిజమా? ఎన్ని సుదీర్ఘ ప్రార్థనల ఫలాన్ని



చూస్తున్నానుకదా! అని తలస్తూ వేదిక చేరాము. పాస్టరు గారి బలమైన హస్తం నా జోన్‌పై నుంచి బిగ్గరగా ప్రార్థించారు. ప్రభూ ఈ దీనబిడ్డ జోన్ పట్ల నీ దివ్యచిత్తాన్ని నెరవేర్చండి. నీ ప్రియబిడ్డగా జోన్‌ను నీకౌగిలిలో చేర్చుకొండి. నాభర్త ఆనందంలో నన్ను జోన్‌ను బాహువులతో బంధించి ప్రభుని ఆనందంలో స్తుతించాడు. జోన్ ఆనంద పర వశుడై థ్యాంక్యు జీసెస్ అంటూ కన్నీళ్ళు సంతోషము కలిసిన అద్భుత అనుభవంలో తేలియాడాడు. అమ్మా నేను డేవిడ్ నిర్వహించే క్రైస్తవ ట్రయినింగ్ క్లబ్‌లో చేరి మరెన్నో సత్యాలను క్రీస్తు సువార్త గురించి తెలిసుకోవాలి. త్యాగము, కష్టము, కన్నీరు, సాహసం నాజీవితంలో సత్యాలు కావాలి. మంచి సాక్షిగా నీవు కోరిన బిడ్డగా జీవించాలని వుందమ్మా అన్నాడు. అందరము ఆనందంగా ఇల్లు చేరే సరికి మరొక అద్భుత మెదురైంది. ఆగక ఫోను మ్రోగుతుంది. మాట్లాడేది డేవిడ్. అతని మాటలు మరింత ఆశ్చర్యాన్ని కల్గించాయి. జోన్ ప్రభువు ఇప్పుడే నాకు బయలు పర్చిన సత్యమేమనగా నీవు రక్షణానుభవాన్ని పొందావనియు విరిగి నలిగిన హృదయంతో క్రీస్తు గూర్చి నేర్చుకోవాలని ఆశిస్తున్నావని నేను నీకోసం ప్రవేశం కల్గించి నీకు వసతి ఏర్పాటు చేయమని నా ప్రభువు నాకు బోధించారు ఇప్పుడే నీకు ఆహ్వానం పంపుతున్నాను. తప్పకరావాలి. నీ స్వంత విశ్వాసంతో కాక దేవుడిచ్చిన విశ్వాసంతో ప్రార్థించుటనేర్చుకుంటే ప్రతికూల పరిస్థితులు చక్కబడతాయి ఈ మాటలు నన్ను స్థిరపరిచాయి. ఉచ్చరింప శక్యముగాని మూలుగులు దేవుడు నిరాకరింప శక్యముగాని ప్రార్థనలే ఈ నూతన అనుభవాన్ని నా ఇతర బిడ్డలతో పంచుకున్నాను. జర్సి, జూలీ, జెనిఫర్ వారిబిడ్డలతో బహుమతులలో ఐస్‌క్రీమ్ కేకులతో ఇల్లు చేరారు. అది మెమోరియల్ సెలవుదినము. క్రిస్మస్ వచ్చేసిందా! అన్నట్లు కేరింతలు ఆనందగానాలతో అందరమూ ఆనందించాము. మా అనుభవాలన్నీ ఎందరో నిరీక్షణ తన వారికి ఆలంబన కావాలని తల్లి ప్రార్థనలు అద్భుత నిలయాలుగా నిలుస్తాయి. అనే సత్యాన్ని నా స్వీయ సాక్షం ద్వారా మీతో పంచుకొను భాగ్యాన్నిచ్చిన నా దేవదేవునికి నిండు కృతజ్ఞత స్తుతి తల్లి వలె తండ్రివలె కనుపాపగా కాపాడు ప్రేమ స్వరూపీ నీకే నాస్తుతి ఆరాధన ఆమెన్.



## 46. అద్భుతాలు చేయు దేవుని ఆరాధిస్తూ క్రీస్తుని ఘనపర్చుట విధిగా గ్రహించాను

"నా ప్రాణము యెహోవాను అనుసరించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని

మరువకుము" (కీర్తనలు 103:12).

**- హన్నా సుశీలమ్మ, విశాఖపట్నం**

నా పేరు హన్నా సుశీలమ్మ. మూడు తరా లుగా క్రైస్తవులము, మరియు విద్యారంగములో గడిపాము. నా బాల్యము క్రైస్తవ అలవాట్లలో చర్చికు వెళ్ళుట, సండేస్కూలు క్రమంలో ఆనందముగా గడిపాను. నాకు దేవరాజు గారితో వివాహము జరిగింది. మొదటి నాలుగు సంవత్సరముల వరకు సంతానము లేదు. ఆ దినాల్లో కృపావరములు గల దైవజనుడు సాధు యోసేబుగారు మా ప్రాంతంలో స్వస్థత ఉజ్జీవ సభలు నిర్వహించి నారు. మా విశ్వాసము స్థిరపడుటకు వారిచే ప్రార్థన చేయించుకున్నాము. ఉపవాస ములో గడిపాము. మొదటి అధ్యాయములోని వాగ్దానములన్నీ సమర్పించుకున్నాను. హన్నా వలె హృదయము కుమ్మరించి ప్రార్థించాము. లూధియా వలె హృదయము తెరిచి వాక్యధ్యానం చేస్తూ కనిపెట్టగా నా గర్భాన్ని తెరిచిన ప్రభుని స్తుతించాను. నాకు కల్గిన కుమారునికి అజర్యా అని పేరు పెట్టుకున్నాను. ఆ కుమారుడు విద్యావంతుడై, క్రీస్తు పిలుపును అందుకుని నేడు అమెరికాలో కటుంబంతో తరలివెళ్ళి డాక్టరేటు, బైబిలు కోర్సు థియాలజీ ముగించుచున్నాడు. విశాఖలో భార్య శిశిరేఖతో "రక్షణ స్వరము" అను ఆధ్యాత్మిక సంస్థను స్థాపించి విలువైన సేవలందించుటయే కాక అమెరికా శుభవార్తలో వారమునకొకసారి మాట్లాడు ధన్యత కల్గి అనేకులు ఆత్మీయ మేలు పొందుటకు కారకులుగా నుండుటనుబట్టి ప్రభువునందు ఆనందిస్తున్నాను. నాకున్న మరొక కుమారుడు, కుమార్తె కూడా సాధారణ జీవితంలో ప్రభువును ప్రేమిస్తారు.

గతంలో నా జీవతానుభవాలన్నీ సాక్ష్యము రూపంలో వ్రాసి దేవుని మహిమను తెలియపర్చు కుతూహలంతో ఆయన చేసిన మేలు జ్ఞాపకము చేసికొని దేవుణ్ణి ఆరాధిస్తున్నాను. 1990 లో ఆరంభించబడిన సేవలో అనేకులు రక్షణానుబంధాన్ని పొందుచున్నారు. గ్రామాలలో సేవను విస్తరించుట దేవుని కృప.

నా గతంలో నెల్లూరులో విద్యాభ్యాసం చేయు రోజుల్లో భక్తుడైన భక్తసింగుగారి ఆధ్వర్యమున బాప్తిస్మం అనుభవాన్ని పొందాను. నేను 1999 సంవత్సరం ఉపాధ్యాయ ఉద్యోగం పదవి విరమణ సంవత్సరములో నా భర్త ప్రభువు సన్నిధి చేరెను. ఆ ఒంటరి జీవితంలో నా ఆరోగ్యమును బట్టి డాక్టర్లు పెద్ద ఆపరేషను చేయవలెను అని తెల్పారు. కన్నీటితో ప్రభువుని ప్రార్థించాను. అద్భుత క్రీస్తు హస్తముతో నన్ను ముట్టి స్వస్థత పరిచారు. ఆ ఒంటరి జీవితంలో పెద్ద కుమారుని సేవలో ఏకీభవిస్తు మంచి విశ్వాస జీవితము గడుపు సమయంలో అకస్మాత్తుగా ఒకరోజు 1999 జనవరి నెలలో సంక్రాంతి సెలవుల్లో



మా అజర్యా నిర్వహిస్తున్న యవ్వనస్తుల మీటింగులో ఆనందంగా పాటలు పాడు సమయాన పక్షవాతం వల్ల కాళ్ళు, చేతులు చల్లబడుట వంకరగా మారుట సంభవించింది. ఆ క్షణంలో నా కుమారుడైన దైవజనుడు నా సేవలో ఉండుటచే తక్షణము నూనె వ్రాసి యేసు నామంలో ప్రార్థించెను.

యాకోబు 5:15 - "విశ్వాస సహిత ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుంది."

నాలో ఉన్న ఒక దుష్టశక్తి ఆవిరివలె నన్ను విడిచిపెట్టుట గమనించారు. అద్భుత స్వస్థతను పొంది దేవుని స్తుతించాను. అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేయు ప్రభువు మనకున్నాడు. హల్లెలూయ. ఆ దురాత్మ నివసించిన రీతి నాకు ప్రభువు చూపించారు. అదే రాత్రి ఒక కల వచ్చింది. అది 1965 సంవత్సరము. ధనుర్వాత వ్యాధితో బాధించాననియు, ఈ క్రీస్తు అద్భుత శక్తికి నిలువలేనని ఒప్పకుని "నేనుండలేను. వెళ్ళిపోతాను" అని దురాత్మ అరుస్తూ వెళ్ళిపోవడం స్వయంగా చూచెను. నాకీ దురాత్మ ఉనికిని గూర్చిన గ్రహింపు లేదు. నా శరీరములో 1965 సంవత్సరము నుండి ధనుర్వాత లక్షణాలు ఉండేవి. శరీరమంతా కాలినట్టు నలుపుగా మారింది. వీపు వంగిపోయి, నోరు తెరవబడి, ఎవరో గొంతు నొక్కినట్లుండి, చాలా బాధపడ్డాను. అది భయంకరమైన వ్యాధి అని తలంచి వైద్య చికిత్స చేయించుకున్నాను. ఫలితము లేదు. కేవలం శక్తిగల క్రీస్తు పాదాలను ఆశ్రయించుట వలన, నా కుమారుని సేవలో ఆయన ఉపవాస ప్రార్థన ఫలితంగా స్వస్థతతోపాటు దేవుడు నా పట్ల చేసిన గొప్ప అద్భుతము. నాలో గణీయమైన మార్పును అందరూ గమనించారు. చెప్పశక్యముగాని ఆనందము. శరీరచ్ఛాయలో కాంతి మెరుగుగా నుండుట మరొక అద్భుతము. దేవునికి స్తుతి మహిమ. ఆ క్షణం నుండి నాలో కొత్త విశ్వాసము అంకురించింది. రక్షణ దినము ఒకరోజే కాని మారుమనస్సు క్రైస్తవ విశ్వాస యాత్ర అనుదినము పరిశుద్ధ పర్చుకొనుట గ్రహించాను. అంతేకాదు, స్తుతి ఆరాధనలో గొప్ప శక్తి ఉండును అని అనుభవం ద్వారా గ్రహించాను. నా కంటికి శుక్లములు రాగా రక్తము కారుచుండెను. ప్రతి విషయము దేవుని సన్నిధిలో ప్రార్థించి పొందుట గొప్ప ధన్యతగా భావించి ప్రార్థన ద్వారా స్వస్థత పొందాను.

కీర్తనలు 116:12

లెక్కించలేని స్తోత్రములు చెల్లిస్తూ నా పట్ల దేవుడు చేసిన మేలును ఏ రీతి స్తుతించగలను?

నా రక్షణపాత్ర చేబూని అర్పింతు కృతజ్ఞతలు. పలు భయములు చుట్టుకొనగా నా రక్షకుడైన ప్రభువు అభయమిచ్చాడు, నిన్ను విడువను, ఎడబాయను అని వాగ్దానము ఇచ్చాడు. జీవితమంతా ఆయన నాకు మేలులు తలంచి రక్షణ స్వరం సహవాసంలో

సహకరిస్తూ క్రీస్తు నన్ను బలపర్చుచున్నందున స్త్రీల మధ్య పరిచర్యలో ప్రభువు పాదసేవలో తరించుచున్నాము. నా కుమారుని రక్షణ న్వరం సేవా కార్యక్రమాలకై ప్రార్థించవలసిందిగా ప్రభువుపేర కోరుతూ

మన ప్రభువు నందు సుశీలమ్మ.



## 47. మరణము తప్పించుటకు సమర్థుడగు క్రీస్తును కీర్తిస్తాను

**- బంగారురాజు, విజయవాడ**

కీర్తనలు : మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము. ప్రభువు నామమున మీకు శుభములు.

నా పేరు బంగారు రాజు. నా ప్రాంతము నాగలపల్లి. నా తల్లిదండ్రులు పైడిరాజు, సీతమ్మగార్లకు హిందూ మతాచారములపట్ల చాలా ప్రీతి. కటిక చీకటి రోజుల్లో బాధపడుతూ తెల్లవారుఝామున 4.30 గంటలకు నదీ స్నానము చేసి గుడి తలుపులు మూసియున్నను, ఎవరిచుట్టు వారే ప్రదక్షిణం చేసికొని చాలా నిష్ఠతో పూజలు చేసేవారు. ఇష్టదైవము వీరభద్రుడు కనుక కొలువచేస్తూ ఆరాధించేవారు.

నేను పుట్టకమునుపు నలుగురు సంతానము మరణించినందున నన్ను అతి గారాముగా పెంచారు. మొండివాడిగా మాట లక్ష్యము చేయకుండా ఇష్టానుసారంగా జీవించాను. భయభక్తులు, క్రమశిక్షణ లేనందున స్నేహితుల ప్రభావం వలన చాలా నష్టపడ్డాను. 10వ తరగతి మూడుసార్లు తప్పాను.

కనీసం పెండ్లి చేస్తే బాధ్యత తెలుస్తుందని 1977లో వివాహము చేశారు. నా తండ్రి అనారోగ్య కారణముగా నేను ఇంటిలో లేని సమయంలో మరణించారు. నాకు చాలా బాధ కల్గించిన అనుభవము. నాకు కూడా ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించారు. నాకు దుర అలవాట్లు వలన ఆరోగ్యము బాగా క్షీణించింది. ఎందరో వైద్యులను సంప్రదించాను. మంత్రాలయానికి వెళ్ళేవారము. నాగేంద్రుని గోత్రికులము కనుక ఆరాధనలు చేస్తు విగ్రహారాధనలో జీవితాన్ని కొనసాగించాము. ఒక సంవత్సరము వినాయక చవితి పండుగ ముందు రోజుల్లో నాకు ప్రమాదకరమైన కడుపునొప్పి సంభవించింది. విరోచనములు, జిగట, రక్తము స్రవించేది. అంతేకాక విరోచనము బంది అయింది. 10 రోజుల వరకు విరోచనము కానందున అనారోగ్యము కలిగి వ్యాధి నిర్ధారణ కూడా కష్టమయింది. మద్రాసులో వైద్య పరీక్షలకు వెళ్ళాను. డాక్టర్లు సిఫారసు ఉత్తరం ఇచ్చారు. ఒక వ్యానులో సిలాయిను ఎక్కిస్తూ నన్ను తరలించారు.



బంధువులు, స్నేహితులు వెన్నంటి ఉండేవారు. అడయార్ ఆస్పత్రిలో చేరాము. నన్ను చూసిన డాక్టర్లు "చాలా తీవ్రంగా వ్యాధి ముదిరిపోయింది. 3 గంటలలో ప్రాణము పోవు ప్రమాదము ఉంది" అన్నారు. తిరుగు ప్రయాణము చాలా దుఃఖము, ఆవేదన, మరణ భయంలోనున్న తరుణంలో వెల్లూరు వరకు చేరినపుడు నా పల్స్ లేదు. నా కుమారుని కేకలు సన్నగా వినిపించాయి. "నాన్నా మమ్ములను విడిచిపోవద్దు." ఈ మాటలు నన్ను చలింపచేశాయి. నా భార్య దుఃఖము, వేదనకు అంతులేదు. యిప్పటికీ ఆ దృశ్యం నాకు తాజా జ్ఞాపకాలను ఇచ్చి, దేవుడు చేసిన అద్భుత స్వస్థతనుబట్టి స్తుతిస్తూ ఉంటాను. ఆ క్షణంలో ప్రభుని ప్రేమ నన్ను వెన్నంటి ఉంది. మెల్లని స్వరాన్ని విన్నాను. నేడు నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. ఉన్నవాడను అనువాడను నేను దేవుడను. నా కనుదృష్టిలో లోకమంతా సంచారము చేస్తుంది. మనుష్యులను వెదికి రక్షించే దేవుడు. ప్రతి వ్యక్తి సమర్థతను బట్టి క్రీస్తుకు తగిన సాక్షులుగా సిద్ధపరచి అనేకులను సిలువ చెంతకు ఆకర్షించి పరిచర్యలో గొప్ప ప్రతిభ చూపువారనియు, అత్యంత కృప, దయ, ప్రేమ కనబర్చు దయామయుడే క్రీస్తు ప్రభువని గ్రహించాను. మరణ పడకపై నున్న నన్ను దేవుడు దర్శించాడు. క్రైస్తవులు నిజ విశ్వాసులైనవారి నమ్మకమైన ప్రేమ, వారి ప్రార్థనలు నన్ను బ్రతికించాయి.

యాకోబు 5:15

నీతిమంతుల ప్రార్థన బహుబలము కలదై రోగిని స్వస్థత పరుస్తుంది. ఏ దేవుడైనా కనికరింపపోతాడా అని అందరి దేవతలతోపాటు, క్రీస్తు అనుచరులను ఆహ్వానించి నా భార్య ప్రార్థించడము చేసిన విన్నపాలను బట్టి కొందరు పాస్టర్లు కన్నీటితో నాకొరకై చేసిన విజ్ఞాపన ఫలితంగా నూనె పరిశుద్ధాత్మ గుర్తుగా వ్రాసి దేవుని తలంచుకోమని సలహా ఇచ్చి హెచ్చరించారు. నాకయితే ఈ విషయము గూర్చి అవగాహన లేదు. అబ్రాహాము విజ్ఞాపన లోతును రక్షించిన రీతిగా దేవుడే రక్షించాడు. క్రీస్తు తెలియని స్థితిలో ఆయన స్వరాన్ని వినగలిగాను.

మధురమైన మెల్లని స్వరము శక్తిగలది. దేవదారులను, దహించు శక్తి గలది. అసాధ్యులను సుసాధ్యులుగా మలిచేది. నేను నా బాధలో విన్న స్వరం మరలా వినిపించి, "నా కుమారుడా, నేను ఇచ్చిన తైలము వ్రాసికో" వెంటనే నా భార్యకు దైవజనులు గతంలో ఇచ్చిన తైలమును నా ఉదరముపై వ్రాసి ప్రార్థించింది. వెంటనే సన్నటి మంట ఆరంభమయింది. అది అర్థరాత్రి సమయము. నేను లేచాను. మేము ప్రయాణిస్తున్న మారుతీ కారు నుండి బయటకు వచ్చి నీర్సంగానున్న స్థితిలో కారు పట్టుకుని ఉన్నాను. పెద్ద విరోచనము అయినందున నీర్సంగా ఉన్నాను. వెంటనే తేరుకున్నాను. దేవుడు

నాకు ఇచ్చిన ప్రియమైన భార్య, బంధువులు నన్ను ప్రేమతో శుభ్రం చేశారు. నాకు ఉన్న ఆక్సిజన్ ట్యూబులన్నీ పెరికివేశాను. నాకు మతి భ్రమణం కలిగిందని తలంచారు. గతంలో డాక్టరు తెలిపినది ఏమనగా సాధారణముగా విరోచనము కాని పరిస్థితి. మందులు వాడుట తప్పదు అన్నారు. కానీ పరమవైద్యుని పరిశుద్ధాత్మ గుర్తుగానున్న నూనె అభిషేక ఫలంగానాకు మంచి నెమ్మది కలిగింది. ఆ పరిస్థితులలో ఒక వ్యక్తి తెల్లని వస్త్రములలో దైవదర్శనము లభించింది. ఆ వ్యక్తి నన్ను ఆదరించి ధైర్యపర్చారు. అది క్రీస్తు ప్రభుని దర్శనముగా గుర్తించాను. అప్పుడు చాలా ప్రశాంతంగా నిద్రపోయాను. ఆ తర్వాత విజయవాడ తీసుకుని వచ్చారు. గతంలో చికిత్స చేసిన డాక్టరుగారు దగ్గరకు నన్ను తీసుకుని వెళ్ళారు. ఆయన నన్ను ఆహ్వానించుటకు నిరాకరించి, లోపలే ఉన్నను నన్ను చూడడానికి ఇష్టపడలేనని చెప్పి నన్ను పంపించివేశారు. అప్పడు క్రైస్తవ మతస్తుల ఆసుపత్రి అయిన అమెరికన్ ఆసుపత్రిలో చేర్చారు. వారు కూడా చేర్చుకోమని తెల్పారు. పోలీసు ఆఫీసరుగారు మా సమీప బంధువు. ఆయన సిఫారసుతో నాకు గతంలో ఆపరేషను కుట్లు మార్చి డ్రెస్సింగు చేయుటకు సమ్మతించారు. ఆ తర్వాత డాక్టరుగారు నన్ను సమీపించి "నీకు వచ్చిన వ్యాధిగూర్చి నీకు తెలుసా?" అని అడిగారు.

అప్పడు నేను క్యాన్సరు కదండి. క్యాన్సరుకు ఆపరేషన్ ఉన్ననూ స్వస్థత లేదు అన్నాను. దేవుడు నాకు ఇచ్చిన ధైర్యము గూర్చి విని సంతోషించి నేను ఇరవై రోజులలో ఆపరేషన్ చేస్తాను. అయినా 90% నీవు బ్రతికే అవకాశం లేదు. ప్రయత్నిస్తాము అన్నారు. నేను ఆస్పత్రిలో ఉండగా అనేకమంది నన్ను దర్శించి ప్రార్థించి సువార్త బోధించేవారు. 20 రోజులు తరువాత ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ సమయంలో నాకు మరలా దర్శనము కల్గింది. నా ఉదరాన్ని కోసి లివరు, కిడ్నీలు తీసి ట్రేలో పెట్టుచున్న దర్శనము కళ్ళారా చూచెను. ఆపరేషన్ మధ్యలో నాకు స్పృహ వచ్చింది. అపుడు డాక్టర్లు వెంటనే మత్తుమంది అందించారు. ఆ తర్వాత నేను చూచిన దర్శనము నాకు ఆపరేషన్ చేస్తున్న డాక్టరు స్థానంలో నా రక్షకుడైన క్రీస్తు ప్రభువే స్వయంగా చేస్తున్నట్టుగా నా ఆత్మీయ నేత్రాలతో స్పష్టంగా చూడగలిగాను. ఆ సుదీర్ఘ ఆపరేషన్ సమయం 10 గంటలు. తర్వాత 48 గంటలు గడిస్తేగాని బ్రతుకుట గూర్చి చెప్పలేము అన్నారు. విరోచన క్రమము సరిగా ఉండినందున నా ఆరోగ్యము సరిగ్గా ఉందని తెలిసింది. అదే ఆస్పత్రిలో 125 నర్సులు నా కొరకై ఉపవాసం, విజ్ఞాపన ప్రార్థనలు చేశారు. నా భార్య, బిడ్డలు కన్నీటితో క్రీస్తును ప్రార్థించారు. 6 మాసాలు పడకపై ఉండాలి అన్నారు.

అద్భుతరీతిలో 45 రోజులలో కోలుకున్నాను. ఈ వ్యాధి తిరిగి తిరగబెట్టగలదు అని అన్నారు. నేటికి 15 సంవత్సరాలు గడిచింది. వ్యాధి నుండి కోరుకున్న తరువాత



నన్ను దర్శించిన క్రీస్తును వెంబడించదలిచాను. పేతరత్తను ముట్టి క్రీస్తు స్వస్థర్చిన తరువాత ఆమె క్రీస్తుకు ఉపచారము చేసినట్లు నేను క్రీస్తు పరిచర్య ఆరంభించాను.

**క్రైస్తవ ఆలయాలు దర్శించుట :** దైవజనుల ప్రార్థనలు, సుబోధలు శ్రద్ధగా వినుటవల్లవిశ్వాసం కలిగింది. నమ్మి బాప్తిస్మము పొందాను. కనిపెట్టాలి మీరు శక్తి పొందుతారు, ఆ తర్వాత భూదిగంతాల వరకు సాక్షులుగా ఉంటారన్న సత్యాన్ని పూర్తిగా నమ్మాను. బాప్తిస్మంద్వారా క్రీస్తు బిడ్డగా మారాను. నేను, నా కుటుంబము యెహోవా దేవుని సేవిస్తామని నిబంధ నాధారంగా నేడు నమ్మకమైన సాక్షిగా విలువలేని పాత్రగా పొంగుపొరలుపాత్రగా దేవుని సేవ చేయుటకు ప్రభువు నన్ను, నా కుటుంబాన్ని సిద్ధపరిచారు. ప్రభువే నాకు ఆత్మల పట్ల భారాన్ని ఇచ్చారు. నశించు ఆత్మలు ఎన్నో చేజారిపోవుచుండగా పరితాపమొందు ప్రజలను పరికించే ఆత్మీయ నేత్రాలను ఇచ్చి సేవను అభివృద్ధి చేస్తున్నారు.

కోత విస్తారముగా ఉంది. పనివారు కొద్దిగా ఉన్నారు. నేటి పరిస్థితులలో యిర్మీయా వలె నేనున్నాను అని ముందుకు వచ్చి సేవ చేయుటకు ఒక సంఘం స్థాపించాను. "పరిశుద్ధ కృపా పరిచర్యలు" అనే పేరుతో ఆరంభించిన సేవ క్రీస్తు ద్రాక్షవలె తీగలుగా ఫలించు భాగ్యాన్ని ఇచ్చారు. అనేకులు ఆత్మీయుల రక్షణతోపాటు అద్భుత స్వస్థతలు జరుగుట యేసు నామంలో ఫలభరిత సేవగా కొనసాగుచున్నాను. రెండు లేదా మూడు ప్రాంతాలలో బ్రాంచీలు ఆరంభించాము. గృహ కూడికల క్రమమువల్ల అనేకులు వ్యక్తిగత అవసరాలు కౌన్సిలింగు చేస్తూ ప్రార్థిస్తూ సంఘానికి నూతన విశ్వాసము చేర్చబడుటను బట్టి ప్రభువు సేవలో నిత్యానంతభరితులుగా కొనసాగు ధన్యతను ఇచ్చారు. మా సంఘంలో విశ్వాసులు ప్రతి వ్యక్తి సాక్ష్యము నింద యిరుకులలో సుగంధంగా మారాలని 5వ సువార్తగా నిలవాలని, పత్రికలుగా క్రీస్తు సువార్త ఫలించాలని నా ఆకాంక్ష. విద్యావంతు డైన నా కుమారుడు తన జీవితాన్ని సమర్పించుకుని నా సేవకు కుడిభుజంగా నిలుచుట ఆయన కృప. నిన్నటి నీడల్లో నివసించే బదులు నేటి వెలుగులో రేపటి నిరీక్షణలలో యేసుని పాదాలు ఆశ్రయించాము. మా పరిచర్యలకై ప్రభువు నామములో ప్రార్థించాలని మనవి చేస్తున్నాను.

దేవునికే మహిమ, హల్లెలూయ, ఆమెన్

సెల్ : 9849140640



## 48. అసాధ్యమైన గొప్ప కార్యాలు చేయు క్రీస్తు నమ్మదగినవాడు - మార్తమ్మ, విజయవాడ

కీర్తనలు 23:1 "యెహోవా నా కాపరి. నాకు లేమి లేదు.

పచ్చికగల చోట్ల నన్ను నడిపిస్తాడు."

యేసు నామమునకు స్తోత్రములు. మేము విగ్రహారాధన చేయు హిందు మతంలో జన్మించాము. మా అత్తగారు దైవజనుల ద్వారా క్రీస్తును తెలిసికొన్నారు. నా భర్త సి.పి.యం. ఆఫీసులో పనిచేసేవారు. నేను పెండ్లి చేసికొనక పూర్వము మా పెద్దమ్మ రాజేశ్వరిగారితో మా యిష్ట దేవుని ఆలయానికి శ్రీశైలము వెళ్ళాము. రాత్రివేళ మార్గ మధ్యములో బస్సు టీ కొరకు ఆగినపుడు ఏదో దుష్టశక్తి ప్రభావం తాకిందని తర్వాత గ్రహించాము. ఆ రాత్రి నుండి నా శరీరము బలహీనమైనది. బాధలు ఆరంభమయ్యాయి. 1999 సంవత్సరము నుండి వాంతులు ఆరంభమై కనీసం ఒక పూర్తి సంవత్సరము శ్రమపడ్డాను. ఎందరో దేవతలనాశ్రయించి పూజలు చేశాము. కాని బైబిలు మిషను వారి ప్రార్థనలకు ఏడు వారాలు వెళ్ళి ప్రార్థించుకుంటే క్రీస్తును నమ్మితే సకల వ్యాధులు తగ్గుతాయని స్నేహితులు తెల్పారు. నేను ఆశతో వెళ్ళి క్రీస్తును ప్రార్థించుకున్న తర్వాత నాకు కొంచెం నెమ్మది కలిగింది. ఆ తర్వాత నా కుమార్తె వివాహము నిర్ణయమయినది. హిందూ శాస్త్రప్రకారము దుర్గగుడిపై పెండ్లి జరిగింది. నా కుమార్తెను అత్తవారంతా చాలా శ్రమలు పెట్టేవారు. అల్లుడు మద్యపానం తాగడం, ఉద్యోగం చేయకపోవుట వల్ల చాలా యిబ్బందులపాలయ్యారు. ఒక బాబు, పాప కలిగారు. మేము నమ్మకంలో 10 సంవత్సరాలుగా సాగిపోతున్నాము.

నేను దేవుని భక్తితో ప్రార్థిస్తూ వాక్యము చదువుకొని సంఘారాధనలో పాల్గొనుట వల్ల దేవుని దయవల్ల అల్లుడు, కుమార్తె సంసారం కుదుటపడింది. మా అల్లుడు ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు. నా కుమార్తె ప్రభువును నమ్మి ధైర్యంగా నర్స్‌కోర్సు కష్టపడి చదివి పనిచేసుకొని తన బిడ్డలను పోషించుకుంటుంది. ఆ తర్వాత అల్లుడు పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది, నా కుమార్తెతో మంచి స్థితిలో స్థిరపడ్డారు. సరిగ్గా ఒక సంవత్స రము నుండి మేమంతా ఆ ప్రభువు కృప వల్ల అందరమూ బాప్తిస్మము పొంది దేవునిలో ఆనందిస్తున్నాము. మా సంఘకాపరిగారి కుటుంబము సంఘస్తులు మమ్ములను ఆత్మీ యముగా క్రీస్తులో అభివృద్ధి కొరకై ప్రార్థనలు, సలహాలు, హెచ్చరికల వల్ల నేను క్రీస్తు కోరిన విశ్వాస జీవితాన్ని జీవిస్తున్నాము. మమ్ములను ఆశ్చర్యముగా రక్షించి, స్వస్థపరచిన ఆ దేవదేవునికి నిండు కృతజ్ఞత చెల్లిస్తున్నాము. మమ్ములను ఈ విశ్వాసములోనికి నడి పించినవారికి మేము వందనాలు చెల్లిస్తున్నాము.

ప్రభువు సన్నిధి, ప్రసన్నత ఎల్లపుడూ మనలో నుండి ఆయన రాకడలో ఎత్తుబడు విశ్వాసులుగా నిత్యజీవ వారసులుగా నిలవాలని ప్రార్థిస్తున్నాను.

**మరొక అద్భుత అనుభవము :** గతంలో నాకు ఇద్దరమ్మాయిలు కల్గారు. ఒక కుమా రుడు కూడా దేవునిదయవల్ల పొందాను. గతంలో నా పెద్ద కుమార్తెకు కడుపులో బిడ్డ



ఎదగనందున లోపల బిడ్డ చనిపోయిన పిండముగా చలనము లేదని డాక్టర్లు తెల్పారు. మేము క్రమంగా సహవాసంనకు వెళ్ళి హోలీగ్రేస్ సంఘము పాస్టరుగారు బంగారు రాజు గారు బ్రాహ్మణవీధిలో మందిరములో ప్రార్థించారు. సంఘమంతా ఏకీభవించి ప్రార్థించారు. మరలా స్కానింగు చేయించాలని డాక్టరుకు చూపాలని ఆస్పత్రికి వెళ్ళాము. అద్భుతముగా పిండములో చలనములు, బిడ్డ బ్రతికే ఉందన్నారు. ఆ తర్వాత 7 నెలలుగా క్రమము తప్పకుండా విశ్వాసముతో ప్రార్థించాము. కుమారీ, నీ విశ్వాసము గొప్పది, సమాధానముతో వెళ్ళుమని క్రీస్తు రక్తస్రావ రోగితో చెప్పిన రీతినా తల్లి, బిడ్డ క్షేమముగా సిజేరియన్ ఆపరేషను ద్వారా బ్రతికారు. దేవుని స్తుతించాము. మా విశ్వాసం స్థిరపడులాగున ప్రార్థించండి. మేము నమ్మిన క్రీస్తు అసాధ్యాలు సుసాధ్యాలు చేయు ఆశ్చర్యకరుడు. హల్లెలూయ.



## 49. వెదకి నన్ను పిలిచి రక్షించిన క్రీస్తు సజీవుడైన నిజదేవుడు - నండూరి పద్మావతి

నిర్గమ 18:26

"నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే."

నా పేరు నండూరి పద్మావతి. విగ్రహారాధన నిష్టగా చేసేవారం. చేయని పూజలు, నోములు లేవు. కేశవా, నారాయణ అని నోటితో ఉచ్ఛరిస్తూ పూజలు ఆరంభించేవారము. పూజారి కుటుంబంలో కౌసిక నామగోత్రంలో మంచి ఆస్థిపాస్తులు, పేరున్న కుటుంబంలో జన్మించాను. తండ్రి పేరు చిలకపాటి సుబ్రహ్మణ్యం గారు. శుచి శుభ్రము మండి అంటూ, ఉమ్మి కూడా పూజ చేయనిదే మ్రింగనిచ్చేవారు కాదు. కార్తీక మాసంలో, మాఘ మాసంలో ప్రత్యేక పూజలు, బ్రహ్మంగారి చరిత్ర, పురాణ కాలక్షేపం చేసేవారం. అత్తగారు వరలక్ష్మిగారు కూడా మడి ఆచారాలలో కులమును గూర్చిన ప్రత్యేకత కలిగి ఉండేవారు. కాని పేదలను ప్రేమగా చూసే క్రీస్తును క్రైస్తవుల ప్రేమను గ్రహించలేక పోయాను. నిజదేవుడు నన్ను గర్భంలో ఉన్నప్పుడే ఏర్పరచుకొన్నారు. నాకు పెండ్లయింది. నా భర్తకు దయ లేదు. నా తండ్రి ఉన్నంతలో కట్నం ఇచ్చారు. 10 వేల రొక్కము, 50 కాసుల బంగారము, 100 తులాల వెండి, ఇత్తడి సామానులతో అత్తగారిల్లు చేరాను. కానీ ఆస్తి ఖర్చు చేసేసి నన్ను అష్టకష్టాలపాలుచేశారు. నాకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. నలుగురిలో చిన్న పిల్లవాడైన సురేష్ ఒక్క సంవత్సరం పసివాడుగా నుండగా నా భర్త మా నలుగురి భారం నాపై వేసి ఎటో వెళ్ళిపోయారు. అద్భుత రీతిగా నేను నర్సు ట్రయినింగు పూర్తి చేయుటనుబట్టి కష్టించి పనిచేసి నా

బిడ్డలను పోషించుకోగల్గాను. అన్నం సకాలమునకు తినకుండా అదనంగా పనిచేసి డబ్బులు కూడపెట్టి పిల్లలను పోషించుకున్నాను. నా పట్ల దయతోనున్న డాక్టరు రామారావుగారిలో దేవుడే మంచి ప్రేమను పెట్టారు. నాకు రక్తస్రావము అధికమై రక్తము కౌంటు 40% కు దిగజారింది. నా మూఢ భక్తి నమ్మకాలవల్ల నా అనారోగ్యమును తిరుపతి దేవుడు తీర్చగలడని నమ్మి 5 తులాల వెండి ఆడబొమ్మను చేసి హుండీలో వేశాను. నా నీర్సమయిన స్థితివల్ల రెండు సీసాలు రక్తము ఎక్కించారు. గర్భసంచి తీసివేయాలని డాక్టర్లు నిర్ణయించారు. నేను అస్వస్థత పాలయితే నా పిల్లలకు పోషణ చాలా కష్టమగునని బాధపడేదాన్ని.

అదే రోజుల్లో నా ఏకైక పుత్రుడు క్రింద పడిపోయాడు. ఆస్పత్రిలో చేర్చాము. నా అనారోగ్య స్థితి వల్ల 10 రోజులకన్నా బ్రతికే అవకాశము లేదని చెప్పారు. నాకే దిక్కూ లేదు. బంధువులు, మామగారు కూడా నిరాదరణతో చూచి, సహాయపడలేదు. ఏకాంతంగా ఎంతో దుఃఖంలో నా బిడ్డలను చేతుల్లోకి తీసుకుని గుండె పగిలే రీతిగా ఏడ్చుట తప్ప నను చేయగల్గినదేమీ లేని సమయంలో ప్రక్కింటి స్త్రీ మా ఇంటికి వచ్చింది. నాకు గర్భసంచి దోషంవల్ల గడ్డలుగా రక్తస్రావంతోబాటు వాంతులగుట వల్ల చాలా నిరసమైపోయింది. రక్తము రెండు చేతులకు ఎక్కించసాగారు. అప్పట్లో నా పెద్ద బిడ్డ వయసు 10 సంవత్సరాలు మాత్రమే. నన్ను పసిపిల్లవలె శుభ్రం చేసేది. నా బిడ్డ సేవలు మరువలేను. ఆ తర్వాత రోజు నాకు గర్భసంచి తీసివేయాలని ఉచితంగా వైద్యం చేయుటకు డాక్టరుగారు నిర్ణయించారు. మా ప్రక్కింటామె నాతోపాటు దుఃఖపడి, ఇంటికి వెళ్ళి క్రీస్తును నమ్మినవారు విశ్వాసులు ఉపయోగించే ప్రార్థన నూనె తెచ్చింది. నేను మా కులంవారితో తప్ప వేరేవారిని అంటుకొనే అనుభవం మాకు లేదు. కానీ అవసరమును బట్టి నా అసహాయ స్థితిని బట్టి నేను మౌనంగా చూస్తూ ఏడుస్తూ లోపల విసుక్కుంటూ గడిపాను. ఇద్దరు చేతులతో పట్టి నడిపించితేనే ఒక్క అడుగు వేయగలిగాను. హిందూమతం నుండి క్రీస్తును నమ్మిన ప్రేమగల విశ్వాసి నా పరిస్థితి చూచి జాలిపడి నా చీర విప్పి, వళ్లంతా నూనెరాసి యేసు నామంలో ప్రార్థిస్తూ నాకు చాలా ప్రేమ చూపింది. ఆమె కూడా పిల్లల కోసం ప్రార్థించగా పుట్టారు గనుక క్రీస్తును విశ్వసించింది. మా చుట్టుప్రక్కలవారంతా నన్ను నా స్థితి చూచారు. ఏడుస్తూ ప్రార్థిస్తున్న ప్రక్కింటి ఆమెను గమనించి నా మరణం గుర్చి దుఃఖపడుచున్నదని ఆమెను తూలనాడారు. ఆమె ఎవరి మాటలూ పట్టించుకోలేదు గానీ తన పద్ధతిలో తాను ప్రార్థించింది.

విశ్వాస సహిత ప్రార్థన ద్వారా నూనె వ్రాసి ప్రార్తన చేస్తే స్వస్థత ఉంటుందని యాకోబు పత్రికలో తెల్పారుగనుక ఆమె నమ్మింది. "వదినగారూ, నేను నమ్మిన దేవుడు



సజీవుడు. నాకు మేలు చేసిన దేవుడు నీకు కూడా చేస్తాడు. నీవు నమ్ము. క్రీస్తు పరమ డాక్టరుగా స్వస్థపర్చు శక్తిగలవాడు" అని తెల్పింది. గర్భసంచి కుళ్ళిపోయి ఎలుక చచ్చిన వాసనగానున్న నన్ను ఏ కుల దేవుడూ, బంధువులూ కనికరించలేదు. నాలో కులభావం ఇంకా ఉంది. కానీ ఆలోచిస్తూ గేటువైపు తేరిచూడసాగాను.

**ప్రభు దర్శనం కలుగుట :** నేను అకస్మాత్తుగా ఒక దర్శనాన్ని స్పష్టంగా చూశాను. అది ఉదయం 11గంటల సమయం. కళ్లు తెరిచే ఉన్నాయి. ఒక వ్యక్తి రైతు వస్త్రాలు ధరించి మా ఇంటివైపు వచ్చారు. ఆయన సరాసరి నేనున్న గదికి వచ్చారు. చేతుల బనియన్ పంచెలో పూర్వకాలపు రైతువలెఉన్నారు. ఆయన నాకు దగ్గరగా వచ్చి మోకాళ్ళ మీద కూర్చున్నారు. తెల్లని గార్డెన్ సిల్కు చీరను చూపించి ఆయనే స్వయంగా కట్టబెట్టారు. తెల్లని చీర బదులు రంగు చీర ఇవ్వవచ్చుగదా అన్నాను. నా చుట్టూ ఉన్నవారంతా నా మాటల్ని వింటూ వింతగా చూస్తున్నారు. "పద్మావతి చనిపోయే ఘడియలోనే ఉంది. ఏవో సంధి ప్రేలాపనగా పిచ్చిమాటలు అర్థం లేకుండా మాట్లాడుతుంది" అన్నారు.

ఆరిపోయే దీపం ఆఖరి వెలుగే ఆమె మాటలు చెప్తుందన్నారు. వారంతా నా బిడ్డలను దగ్గరకు తీసికొని తల్లిలేని పిల్లలయిపోతారేమోనని ఏడుస్తూ ఉన్నారు. అప్పటికే నేను కొంత సొమ్ము అప్పగా వారి నుండి తీసుకున్నాను. నేను చనిపోయే వారికి డబ్బులెవరిస్తారో అనే ఆలోచనలో వారుండుట నేను గ్రహించాను. రైతు రూపంలో వచ్చిన వ్యక్తి ఆప్యాయంగా నా కడుపుపై చేయివేసి తాకి వెళ్ళుచుండగా "అయ్యా, నాకీ జబ్బు తగ్గుతుందా?" అని అడిగాను. ఆ వ్యక్తి తన దక్షిణ హస్తాన్ని చూపించారు. ముఖం నాకు కనిపించలేదు. "అమ్మా, నీకిక రక్తస్రావము కాదు" అన్నారు. వెంటనే రెండు అడుగులు వేయుట చూశాను. ఆ తర్వాత ఆ వ్యక్తి కనిపించలేదు. ఆ క్షణంలో కరెంటు షాకువలె క్రొత్త శక్తి నాలోకి వచ్చింది. నీరసమంతా ఎగిరిపోయింది. హల్లెలూయ. ఆ క్షణం మెల్లగా లేచాను. నేను ఆలోచించగా మార్కు సువార్త 5వ అధ్యాయము 25 నుండి 34 వచనాల్లో క్రీస్తు చేసిన స్వస్థతయే నా పట్ల నెరవేరిందని గ్రహించాను. దగ్గరున్న గోడను ఆనుకొని లేచి బాత్‌రూము చేరాను. రక్తస్రావం జరిగిననూ నాలో గతంలో నిర్సం నాకు రాలేదు. నాకు చాలా కాలము తర్వాత దాదాపు 3 నెలల తర్వాత ఆకలి వేసింది. పెద్దపాపను "అమ్మా, అన్నము పెడతావా?" అని అడిగాను. "అమ్మా, నీవు చనిపోతావని అంటున్నారు కదా, అందుకే అన్నం వండలేదు" అని చెప్పి ఏడ్చింది.

కాస్త ఓపిక వచ్చినందున పిల్లలను దగ్గరకు తీసుకున్నాను. ఏడ్వకండి అన్నాను. ఇంతలో మా ఇల్లు ఓనరుగారు అన్నము తీసికొని దుంపకూరతో వచ్చి అన్నం తినమ్మా అంది. వదినా ఎలాగూ బ్రతికే స్థితి లేదు కదా, ఈ అన్నం తిను లే" అంది. గతంలో నా

కులములోని వారి దగ్గరనే తినేదాన్ని గాని ఆకలి బాధవల్ల ఆమె తెచ్చిన అన్నాన్ని ఆత్రంగా తిన్నాను. చెంబుడు నీళ్ళు త్రాగాను. వాంతి కాలేదు. నా పరిస్థితి చూసిన నా పిల్లలు, గతంలో నూనె వ్రాసి ప్రార్థించినందువలననే ఈ మార్పు కలిగిందని నమ్మినందున ఆమెను పిలిపించారు. ఆమె చాలా సంతోషించి, దేవుని స్తుతించింది. "పిల్లలారా, ఇక మీ అమ్మకు చావు లేదు, బ్రతుకుతుంది. ఆ ప్రభువే బ్రతికించారు." మరలా నన్ను చేరి కృతజ్ఞతతో క్రీస్తు నామంలో ప్రార్థన చేసింది. ఆ ఉదయాన్నే నాకున్న బ్లీడింగు వ్యాధికి స్వస్థత కలిగింది.

నాకు ఉచితముగా ఆపరేషను చేస్తానన్న డాక్టరు దగ్గరకు పరీక్షకై వెళ్ళాము. వెంటనే రానందుననూ, మూడు రోజులు జాప్యం చేశాననీ కోపపడ్డారు. గానీ నా దీన స్థితి గమనించి పరీక్ష చేశారు. "అమ్మా, చాలా ఆశ్చర్యంగా ఉంది. నీకు వ్యాధి తగ్గి పోయింది" అని డాక్టరు చెప్పగా నాతోపాటు వచ్చిన క్రీస్తు విశ్వాసి 'కేవలము యేసు ప్రభువే బాగు చేశారండీ' అని తెల్పింది. అప్పటివరకు అన్య దేవతల శక్తివల్ల జరుగుతుందనే భ్రమను వదిలి, కేవలము క్రీస్తు శక్తిలోనే నాకు స్వస్థత లభించిదని నాలో విశ్వాస బీజముకు అంకురార్పణ కలిగింది. క్రైస్తవ విశ్వాసి చీర ముగుసువేసి ప్రార్థించుట గమనించిన నేను తలపై తెల్లబట్ట కప్పి నాకు తోచిన మాటలలో క్రీస్తు నామములో ప్రార్థించుట కారంభించాను. నేను ఈ రీతిగా ప్రార్థిస్తూ బైబిలు చదువుట ఆరంభించాను. అపుడు కీర్తనలు 115 అధ్యాయములో విగ్రహారాధన వివరాలతో ప్రభువు మాట్లాడారు. ఆ నిజ దేవుడు సజీవుని స్వరాన్ని స్పష్టంగా వినగల్గు ధన్యతనిచ్చారు. ఒక సంవత్సరము వరకు నాలో వ్యాధి లక్షణాల్నీ సమసిపోయాయి. క్రీస్తు నాకు సంపూర్ణ స్వస్థతనిచ్చారు. నన్ను సజీవురాలినిగా బ్రతికించారు. నా పిల్లలకు తల్లిని మిగిల్చారు. నా రెక్కల కష్టాన్ని దీవించారు. నేను నర్సు పని తిరిగి చేయసాగాను. అప్పటినుండి నేటివరకు ఎవరి సహాయము లేకుండానే మేము బ్రతుకగలిగాము. మతంగాని, కులంగానీ పూజలు, వ్రతాలు నాకు సహాయపడలేదు గానీ, అవసరములో ఒక క్రైస్తవ విశ్వాసి ప్రేమ, ప్రార్థన నన్ను సజీవుడైన క్రీస్తును పరిచయం చేసింది. అది అద్భుత స్వస్థత నిచ్చి నా కుటుంబాన్ని నిలిపించి హల్లెలూయ. బాప్తీస్మ అనుభవం కావాలని ఆశించగా చాలా శోధనలు ఎదుర్కొన్నాను. బాప్తిస్మము తీసికొనుటకు ఆలస్యం చేశాను. నా ఎడమచేతి బొటనవేలికి రెండు గడ్డలు కల్గాయి. 106% జ్వరం వచ్చింది. చాలా బాధలో నుండి ప్రార్థించాను. ఎన్నో మేళ్ళు చేసిన దేవుని మరిచానని గ్రహించి 1991 మార్చి నెల 17వ తేదీ జ్వరతీవ్రత లక్ష్యపెట్టక బాప్తిస్మము పొందాను. వెంటనే నా గడ్డలన్నీ మాయమయ్యాయి.

**మరొక శ్రమ :** నా కుమారుడు టపాసులు వేల్చుచుండగా చేయి తీవ్రంగా కాలింది. 13 రోజుల్లో చేయి రంగు మారింది. నీవు బాప్తిస్మము తీసుకున్నావని యీ రీతిగా జరిగిం దని బంధువులంతా కోపపడ్డారు. ఆ వ్రేలు ఆపరేషన్ చేసి తీసివేయాలని డాక్టర్లు తెలి పారు. ఆ రాత్రంతా దుఃఖంతో ప్రార్థించసాగాను. ప్రభువా, నా కొడుకు చేతులలో కష్టం చేస్తేనే వృద్ధాప్యంలో నేను బ్రతికాలి. మరి నా కుమారుని గతి ఏమి? అని ప్రార్థించాను. నరాల డాక్టరు, ఎముకల డాక్టరు ఇద్దరూ రెడీగా ఆపరేషన్ చేయుటకు సిద్ధపడ్డారు. ఆ రాత్రి దర్శనములో క్రీస్తు డాక్టరు రూపంలో నా బిడ్డ దగ్గరకు వచ్చి నా కుమారుని చేయి పట్టుకుని అటూ ఇటూ కదిల్చారు. "ఎందుకమ్మా ఏడుస్తావు? ఏమీ ప్రమాదము లేదు" అన్నారు. "నీకు అన్నంపెడతాడులే నీ కొడుకు" అన్నారు. ఆ క్షణంలో బాబు బాధతో మూల్గుట తగ్గింది. ఆ సాయంత్రమే నా కుమారుని చేయికి స్వస్థత లభించింది. ఆ రోజుల్లో 40 వేలు అప్పు అయింది. ఆ ఖర్చులన్నీ ప్రభువు సహాయంతో తీర్చగలిగాను. నాబిడ్డలందరికీ వివాహాలు జరిగాయి. అందరూ ప్రభువునందు విశ్వాసులుగా ఉన్నారు. వారి బిడ్డలు మంచి కీర్తనలు పాడి క్రీస్తును కీర్తిస్తున్నారు.

ఈ మధ్య బైబిలు చదువుతుండగా మార్కు 12:33 వచనము నా హృదయాన్ని తాకింది. "సర్వాంగహోమముకంటెను బలులకంటెను అధికమైనది దేవుని ప్రేమయే." మా రెండవ అమ్మాయికి కడుపులో గడ్డ ఏర్పడగా ప్రమాదము కలిగి చనిపోయే పరి స్థితి వచ్చి కోలుకుంది. పాస్టరుగారికి ఇంటికి అద్దె నన్ను కట్టమని ప్రభువు తెలిపారు. నేను దేవుని కృపను బట్టి ఇతరులకు సహాయపడు స్థితికి నన్ను వృద్ధి చేశారు. నా పరిస్థితిని బట్టి దేవుడు కష్టసమయములో నా కులముకాని విశ్వాసి ప్రేమను చూపించి, కులానికతీతమైన క్రీస్తు ప్రేమలో నన్ను దీవించారు. 1996 సంవత్సరములో స్వంత ఇల్లు నిర్మించుకోగలిగాను. నేను దేవుని పనులకు ప్రాధాన్యతనిచ్చుటను బట్టి నా పనులన్నిటినీ ఆశీర్వదించారు. నా మూడవ కూతురుకి 3వ కాన్పులో 8 వ నెలలో రక్తస్రావం జరిగింది. రెండు కాన్పులు సరిగా కల్గునట్లు దీవించగా మూడవ కాన్పు ఆపరేషనులో ప్రభువే సహాయం చేశారు. నేను వృద్ధాప్యములో 65 సంవత్సరాలకు పైగా వయస్సులోనున్నను ఏ వ్యాధీ నాకు లేదు. షుగరు గానీ, రక్తపోటుగానీ లేనిరీతిగా దేవుని క్రియలన్నీ ధ్యానించి స్తుతించు రీతిగా నన్ను దీవించిన నా రక్షకునికి స్తుతి ఆరాధన సమర్పించుకుంటున్నాను. నా పిల్లలందరి కుటుంబాలు ఆయన కృపలో స్థిరపర్చి బిడ్డలకు మంచి విద్యనిచ్చారు. ప్రభూ, నీవు నిర్మించుకున్నావు. ఈ రీతిగా గానం చేస్తూ క్రీస్తుకు నమ్మకమైన సాక్షిగా సాగిపోవుట కోసం ప్రార్థించ మనవి.

యేసూ, నా గానము నీ కోసమే

నా ప్రాణము నీ కోసమే

ప్రభూ, త్వరలో రమ్ము. ఆమెన్.



# 50. పాస్టర్ స్టీవెన్‌బాబు గారి రక్షణ సాక్ష్యం

**- స్టీవెన్ బాబు**

**పరిచయం :**

ఇప్పుడు అందరూ నన్ను స్టీవెన్‌బాబు అనిపిలుస్తారు. అయితే ఒకప్పుడు నేను శ్రీనివాస్ బాబునే. ఆ రెండు పేర్లలో ఎంత తేడా ఉందో నేను ఇప్పుడు జీవిస్తున్న జీవితా నికి, నా పాత జీవితానికి అంతే తేడా ఉంది.నాలో జరిగిన ఈ అద్భుతమైన మార్పు విషయం ఆలోచిస్తుంటే నాకే ఆశ్చర్యంగా ఉంటుంది. అందువల్లనే యేసుక్రీస్తు సజీవుడైన దేవుడని, ఆయనతప్ప వేరే దేవుడు లేడని ఈ ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా, ఎంత గొప్పవారి ముందైనా గట్టిగా సాక్ష్యంచెప్పగలను. నా ఆత్మ రక్షణ విషయం నన్ను ఎవరైనా ప్రశ్నిస్తే చాలా స్పష్టంగా, వారికి అర్థమయ్యే విధంగా జవాబు చెప్పగలను. ఇది నాలో జరిగిన విషయం. నేను వ్యక్తిగతంగా అనుభవించిన నిజం. అందుకే నాకంత ధైర్యం.

**ఒకప్పటి నా జీవితం :**

సరే! నేను యేసుక్రీస్తును నిజ దేవునిగా తెలుసుకోకముందు నా జీవితం ఎలా ఉండేదో ముందు మీకు చెప్పాలి. మతాచారాలు, నియమ నిష్టలు, మూఢ నమ్మకాలు విపరీతంగా అనుసరించే ఒక హైందవ కుటుంబంలో నేను పుట్టాను (1970). ఏడు కొండల వెంకన్నబాబు దయవలనే నేను పుట్టానన్న నమ్మకంతో నా తలిదండ్రులు నాకు శ్రీనివాస్ బాబు అని పేరుపెట్టి ప్రతి ఏడాది నన్ను తిరుపతి తీసుకొని వెళ్లి నా జుట్టంతా అక్కడ సమర్పించి బోడిగుండుతో నన్ను వెనక్కు తీసికొని వచ్చేవారు. చిన్నప్పటినుంచి ఈ కార్యక్రమం క్రమంతప్పకుండా జరగడం వలన అది నాకు అలవాటైపోయింది. ఇలాగే మొత్తం మతాచారాలన్నీ నాకు వంటబట్టేశాయి. నా తలిదండ్రులు పద్మశాలీ కులానికి చెందినవారు. అందువలన నాకు 'జంధ్యం' (ఒంటిమీద ఎప్పుడూ ఉండే తాడు) వేశారు. దాన్ని చూసుకుని మురిసిపోతూ, ఈ ప్రపంచంలో ఉన్న చాలామంది కంటే నేను గొప్పవాణ్ణని గర్వించే సందర్భాలు ఎన్నో ఉండేవి. అన్నట్టు మీకు మరో విష యం చెప్పాలి. మా తలిదండ్రులు మార్కండేయ గోత్రానికి చెందినవారు కాబట్టి వారికున్న అనేకమంది దేవుళ్లలో ముఖ్యంగా శివుణ్ణి మరి భక్తితో కొలిచేవారు. నాక్కూడా అదే



అలవాటైంది. మిగతా ముక్కోటి దేవతలను కూడా మా కుటుంబం ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో కొలుస్తూ ఉండేవారు. అదే మనుష్యుల మధ్య జీవిస్తూ, వారి పెంపకం ఫలితంగా నేను కూడా వారిలాగే హిందూ దేవుళ్లన్నా, దేవతలన్నా అమితమైన ఇష్టాన్ని కలిగి ఉండి, ఎంతో భక్తిపారవశ్యాలకు లోనవుతుండేవాణ్ణి. నాకు తెలియకుండానే హిందూ మతం పట్ల ప్రేమాభిమానాలు పెరిగిపోయాయి. చాలా సమయం వెచ్చించి హిందూ మంత్రాలను, వ్రతాలకు సంబంధించిన పూజా విధానాలను స్పష్టంగా చదవడం నేర్చుకున్నాను. ఎంతగాఅంటే నా అంత స్పష్టంగా వాటిని చదవగలిగేవారు మా కుటుం బంలో ఎవరూ లేరు. మా మాటకొస్తే మా వంశంలోనే నా అంత భక్తిపరులు ఎవరూ లేరని మా పెద్దలు చెప్పకుంటూ ఉంటే ఆ మాటలు నా చెవిలో పడినప్పుడు నా జన్మ ధన్యం అయిపోయినట్టుగా సంతోషించేవాణ్ణి. ఏ పూజకైనా, ఏ వ్రతానికైనా శ్రీనివాస్‌బాబు వచ్చి మంత్రాలు చదివితే తప్ప ఆ కార్యక్రమం విజయవంతం అయినట్టు కాదని మా బంధువులంతా భావించేవారంటే నేను ఎంతగా ఆ మూఢ భక్తిలో మునిగిపోయానో అన్న విషయం ఇప్పుడు నాకర్థం అవుతున్నది. నాలాంటి కొడుకును కన్నందుకు మా తల్లిదండ్రులు ఆ రోజుల్లో ఎంతగానో మురిసిపోయేవారు.

**నా యవ్వన దశ :**

అలా జీవిస్తూ నేను యవ్వన దశలో అడుగుపెట్టాను. అందరి యువకుల్లాగే నాకు కూడా శరీర సౌష్టవం గూర్చిన శ్రద్ధ పెరిగింది. వ్యాయామాలు చేస్తూ, కరాటేవంటి యుద్ధ విద్యలు అభ్యాసం చేయడం మొదలుపెట్టాను. ఇలాంటివి నేర్చుకునేవాళ్లంతా సాధారణంగా అంజనేయుణ్ణి ఇష్టదైవంగా కొలుస్తూ ఉంటారు. కాబట్టి నేను కూడా అదే బాటలో నడవడం మొదలుపెట్టాను. ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా ఆంజనే యుని దేవాలయానికి వెళ్లి గుడిచుట్టూ ప్రదక్షిణలు చేస్తూ హనుమాన్ ఛాలీసాను పదేపదే చదువుతూ, వల్లెవేస్తూ ఉండేవాణ్ణి. ఎర్రని సిందూరం నుదుట పెట్టుకుని, చేతిలో కొబ్బరి చిప్పతో, చెవిలో పువ్వుతో నడుస్తూ ఇంటికి వస్తుంటే మా వీధివారంతా నన్నుబట్టి ఎంతో అతిశయిస్తూ ఉండేవారు. ఇలాంటి కొడుకు ఒక్కడు పుట్టినా చాలని చాలామంది తలిదండ్రులు అనుకుంటుండేవారు. దానికితోడు ఆ సంవత్సరం పదో తరగతి ఫలితాలు వచ్చినప్పుడు మా వీధిలో చాలామంది పిల్లలు ఫెయిలయ్యి, కొందమందేమో అరకొర మార్కులతో పాసయ్యిన సమయంలో, నేను ఫస్ట్ క్లాసులో పాసయ్యాను. చాలా ఎక్కువ మార్కులు వచ్చాయి నాకు. ఆ వీధిలో ఉన్న తలిదండ్రులు తమ పిల్లల్ని తిడుతూ, "ఒరేయ్, ఆ శ్రీనుని చూసి సిగ్గు తెచ్చుకోండిరా" అని అంటుంటే, ఆ మాటలు నా చెవిలో పడినప్పుడల్లా నాలో గర్వం పెరిగిపోయింది. నేను అందరికంటే

చాలా తెలివైనవాణ్ణన్న ఆలోచనల్లో తేలిపోతూ లెక్కలేనన్ని గాలిమేడలు కట్టుకుంటూ ఒక రకమైన భ్రమలో బ్రతికేవాణ్ణి.

**నా కాలేజి జీవితం :**

ఇంటర్మీడియట్‌లో చేరాను. కాలేజ్ స్టూడెంట్‌నయ్యాను. తెలుగు భాషలో ప్రావీణ్యం సంపాదించి చిన్న చిన్న కవితలు వ్రాయడం మొదలుపెట్టాను. మా కాలేజ్‌లోని విద్యార్థిని విద్యార్థులందరికీ, లెక్చరర్లందరికీ అభిమానపాత్రుణ్ణయ్యాను. ప్రేమికులు వచ్చి వారి అవసరాలకు తగినట్టుగా నాతో కవితలు వ్రాయించుకొని వెళ్తూ అందరినీ సంతోషపరిచే అపద్బాంధవునిలా, ఒక హీరోలా నన్ను ఆరాధించేవారు. చదువులో కూడా ముందంజలో ఉండేవాణ్ణి కాబట్టి కొంతమంది అమ్మాయిలు నాతో చనువుగా మాట్లాడుతూ ఉండే వారు. దాన్ని ఆసరాగా తీసుకొని ఒకరికి తెలియకుండా మరొకరితో ప్రేమ కలాపాలు జరిపించేవాణ్ణి. ప్రత్యక్షంగా ఆరోగ్యాన్ని దెబ్బకొట్టే సిగరెట్లు, త్రాగుడులాంటి వ్యసనాలకు దూరంగా ఉన్నా, కామవికారపు ఆలోచనలతో నా మనసంతా చెడిపోయింది. పైకి చాలా మంచివాడిలా నటించేవాణ్ణి. కాని నా అంతరంగంలో నేనెంత అసహ్యకరమైన వ్యక్తినో నాకు తెలుసు.

**నా భక్తి జీవితం :**

వయస్సులో ఎదిగేకొద్దీ నాలో దేవతా భక్తి పెరుగుతూ వచ్చింది. ఎందుకో నాకు తెలియదు గాని యేసుక్రీస్తు పైనా, క్రైస్తవుల పైనా విపరీతమైన ద్వేషం కూడా నాలో పెరుగుతూ వచ్చింది. బహుశా నేను అనుసరిస్తున్న హైందవ మతంపై నాకున్న అధికమైన ప్రేమ, క్రైస్తవ్యాన్ని, దానికి చెందిన మనుషులను ద్వేషించేలా చేసిందేమో. ఎవరైనా స్త్రీలు యేసు ప్రభువును నమ్ముకొని, బొట్టు లేకుండా, ఆభరణాలు లేకుండా నాకు కనిపిస్తే, నాకు చాలా కోపం వచ్చేది. అలాంటివాళ్ళంటే నాకు చాలా మంటగా ఉండేది. నా సాటి విద్యార్థుల్లో ఎవరైనా క్రైస్తవులని నాకు తెలిస్తే వాళ్ళను పురుగుల్లా చూస్తుండేవాణ్ణి. వీళ్ళు మా మతాన్ని, మా సాంప్రదాయాలను మంటగలిపే మనుషులు అని తిట్టుకునేవాణ్ణి. వాళ్ళను చాలా ఘోరంగా వెక్కిరిస్తూ, ఏడిపిస్తూ ఉండేవాణ్ణి. నా స్నేహితులు నాతో కలిసి నవ్వుతూ ఉంటే ఆ క్రైస్తవ విద్యారథ్థులు చాలా సిగ్గుపడుతూ మాకు దూరంగా వెళ్ళిపోయేవారు. ఎవరైనా నాతో యేసుక్రీస్తు గురించి వాదించి మాట్లాడడానికి వచ్చినా వాళ్ళు నా తెలివితేటల ముందు నిలబడలేకపోయేవారు. నేను బాగా చదివే విద్యార్థిని కాబట్టి కాలేజ్ లెక్చరర్లు కూడా నన్నే సపోర్ట్ చేస్తుండేవారు.

**నాకిష్టం లేని విషయం :**

నాకు వింతగా అనిపించిన ఒక విషయాన్ని ఇప్పుడు మీతో పంచుకుంటున్నాను. అదేమిటంటే నేను ప్రయాణాల్లో ఉన్నప్పుడు ఎక్కడో ఒకచోట, ఏదో గోడ మీద గానీ,



వాహనం మీద గానీ వ్రాయబడి ఉన్న ఒక బైబిల్ వాక్యం తరచుగా నా కళ్ళలో పడేది. "యేసు చెప్పెను - నేనే సత్యము, నేనే జీవము, నేను మార్గము. నా ద్వారానే తప్ప ఎవరును తండ్రి యొద్దకు చేరలేరు." ఈ మాటలు నన్ను ఇలా వెంటాడుతున్నాయేమిటి? అని ఆశ్చర్యపోయేవాణ్ణి. దాంతోబాటు ఆ బైబిల్ వాక్యం చదివే ప్రతిసారి నాలో కోపం ఇంకా పెరిగిపోయేది. ఏంటి "నేనే" అంటాడేమిటి? నేను కూడా ఒక దేవుణ్ణి అని అంటే పోనీలే, మాకున్న ముప్పై మూడు కోట్ల దేవతల్ల ఈయన ఒకడు అని ఊరుకోవచ్చు. అంతేగాని, నేనే దేవుణ్ణి, మా ద్వారా తప్ప ఎవరూ స్వర్గాని చేరలేరు అంటాడేమిటి? అని నాలో నేనే చిరాకుపడేవాణ్ణి. ఎలా అయినా సరే ఈ క్రైస్తవులకు బుద్ధి చెప్పాలి అనుకునేవాణ్ణి. చాలా సుళువుగా స్వర్గానికి చేర్చే దేవుళ్ళు మా మతంలో చాలామంది ఉన్నారు. మా పెద్దలు చెప్పినదాని ప్రకారం ఎవరైనా 'నారాయణా' అని పలికితే చాలు, వాళ్ళు సరాసరి వైకుంఠానికి చేరుకుంటారు. శివరాత్రినాడు ఉపవాసం ఉంటేచాలు, ఎంత దుర్మార్గుడైనా సరే, ఎంత దుష్టురాలైనా సరే బొందితోనే కైలాసానికి చేరిపోగలరు. అలాంటపుడు ఈ క్రీస్తు మాత్రమే స్వర్గానికి చేర్చగలిగే దేవుడు ఎలా అవుతాడు? అని అనుకునేవాణ్ణి. ఈ ఆలోచనలతో రోజురోజుకూ యేసు ప్రభువు అంటే ద్వేషం పెరిగిపోయి ఆ పేరు వినబడితేచాలా, నాలో భయంకరమైన కోపం తన్నుకొచ్చేది. మా వీధుల్లో గానీ, మా ఊళ్ళో ఎక్కడైనా గానీ క్రైస్తవ సభలు జరగడం చూసినపుడు నాలో ఎక్కడలేని వ్యతిరేక భావం కలిగి ఆ స్థలానికి వెళ్ళి ఆ సభలను ఆటంకపరచాలనుకునేవాణ్ణి. అక్కడికెళ్ళి కూర్చుని ప్రజలు పాస్టరుగారి మాటల మీద దృష్టి నిలపకుండా ఉండేలా ఏదో అల్లరి చేస్తూ ఉండేవాణ్ణి. వెనుక కూర్చుని నా చుట్టూ ఉన్నవారు వినేలా ఎగతాళి మాటలు పలుకుతూ ఉండేవాణ్ణి. ప్రజలు ఆ మటలు వింటే మారిపోతారు కాబట్టి వారిని విననివ్వకూడదని వాళ్ళమీద చిన్న చిన్న రాళ్ళు విసరుతూ ఉండేవాణ్ణి. అక్కడ కూర్చున్నంత సేపూ నా మనసులో విపరీతమైన ఆలోచనలు వస్తుండేవి. ఒకవేళ ఆ మాట్లాడే పాస్టర్‌గారు మా యేసు ప్రభువు జీవంగల దేవుడు అని చెబుతుంటే వెళ్ళి కత్తితో పొడి చేసి - మీ దేవుడు జీవం గల దేవుడైతే బ్రతికించుకోమనండి అని చెప్పాలనుకునేవాణ్ణి.

**నాలో ఒక కోరిక :**

నాకో తీవ్రమైన కోరిక ఉండేది. అదేమిటంటే, ఎవరైనా ఒక పాస్టర్ ఒంటరిగా దొరికితే అతణ్ణి పట్టుకొని భయపెట్టి, చీవాట్లు పెట్టి అతడు ఎప్పటికీ మళ్ళీ బైబిల్ పట్టుకో కుండా చేయాలని. యేసు ప్రభువు గురించి చెప్పకుండా చేయాలని ఉండేది. గానీ అలాంటి అవకాశం నాకెప్పుడూ దొరకలేదు. దానికితోడు వయసునుబట్టి చూస్తే నేను ఆ పాస్టర్లకంటే చాలా చిన్నవాణ్ణి. కాబట్టి నాకు ధైర్యం సరిపోయేది కాదు. అయినా

ఎప్పటికైనా నేను నా వాక్చాతుర్యంతో ఒక పాస్టర్‌ను గెలిచి అతడు నా కాళ్ళమీదపడేలా చేస్తాను అనే దృఢ నిశ్చయంతో సరైన సమయం కోసం, అవకాశం కోసం అన్వేషిస్తూ ఎదురుచూస్తూ ఉండేవాణ్ణి. నేను డిగ్రీ పాసయిన తరువాత ఒక ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం సంపాదించుకున్నాను. ఉద్యోగ నిర్వహణలో భాగంగా నేను కర్ణాటక వెళ్ళాల్సివచ్చింది. ఊళ్ళు తిరగడం అంటే చాలా ఇష్టం కాబట్టి దానికి నేను సంతోషంగా ఒప్పకున్నాను. బెంగుళూరుకు ఐదు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ధాండేలీ అనే ఊరుకు వెళ్ళాను. ఆ ఊళ్ళోనే బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఒక లాడ్జిలో రూమ్ తీసుకని అందులో ఉండేవాణ్ణి. అక్కడ నుండి ప్రతిరోజూ మా కంపెనీకి వెళ్తూ మా ఆఫీసర్స్‌తో మాట్లాడుతూ వాళ్ళు అప్పగించిన పనులు చేస్తుండేవాణ్ణి.

**ఒక అవకాశం :**

ఒకరోజు ఉదయాన్నే లేచి సబ్బు కొనుక్కుందామని లాడ్జికి ఎదురుగా ఉన్న బస్టాండులో ఉన్న ఒక పాన్‌షాపుకు వెళ్ళాను. షాప్ దగ్గర తెలుగు మాటలు వినబడేసరికి ఈ కన్నడ రాష్ట్రంలో తెలుగు మాట్లాడుతున్నదెవరా అంటూ ఆసక్తిగా దగ్గరకెళ్ళాను. తీరా చూసేసరికి అక్కడ ఒక పాస్టర్‌గారు తెలుగులో ఆ పాన్‌షాప్ అబ్బాయికి యేసుక్రీస్తు గురించి చెబుతూ ఉన్న దృశ్యం కనిపించింది. దాంతో నాకు పిచ్చి కోపం వచ్చింది. వీళ్ళు ఎక్కడబడితే అక్కడ తిరుగుతూ మా హైందవ్యాన్ని నాశనం చేస్తున్నారని సణుక్కుంటూ వెనక్కు తిరిగి రూమ్‌కు వచ్చేస్తుంటే నాకు ఒక విషయం జ్ఞాపకం వచ్చింది. ఎప్పుడైనా ఒక పాస్టర్ ఒంటరిగా దొరికితే నా వాక్చాతుర్యంతో వాడి పని పట్టాలని, వాడు ఆ బైబిల్ విడిచిపెట్టి నా కాళ్ళమద పడేలా చేయాలని నాలో ఎప్పటినుంచో ఉన్న బలమైన కోరిక తీరే గొప్ప అవకాశం ఇదేననిపించింది. వెంటనే వెనుక్కి తిరిగి చాలా కోపంగా ఆ పాస్టర్‌గారి వద్దకు వెళ్ళాను. 'ఏమండీ మీతో మాట్లాడాలి, ఇలా వస్తారా' అని కోపంగా పిలిచాను. అతణ్ణి చూస్తుంటే పెద్ద తెలివైన వ్యక్తిలా కనిపించలేదు. అతని తెలుగు భాష కూడా మామూలుగానే ఉండబట్టి అతణ్ణి చాలా సులువుగా ఓడించేయ వచ్చుననుకున్నాను. అతడు నా దగ్గరకు వచ్చి ప్రశాంతంగా కూర్చున్నాడు. అతనితో సంభాషణ ప్రారంభించాను.

**పాస్టర్‌గారితో సంభాషణ :**

నేను చాలా కోపంగా అతనితో ఇలా అన్నాను, 'ఏమండీ, మీకేమన్నా బుద్ధుందా? భారతదేశంలో పుట్టి, భారతీయులుగా పెరుగుతూ మన దేశ మత సాంప్రదాయాలు విడిచిపెట్టి పరాయిదేశం నుండి వచ్చిన ఆ క్రైస్తవ మతం గురించి ఎందుకు బోధిస్తారు? తినడానికి తిండిలేకపోతే ఏదైనా పనిచేసుకుని బ్రతకాలి గాని ఇలా బైబిల్ చంకలో



పెట్టుకుని, ఇంటింటికీ తిరుగుతూ అడుక్కుతినే వాళ్ళలా మారకూడదు. ఎంత సిగ్గుచేటు! మన దేశంలో దేవుళ్ళు లేరా? మనకేమైనా దేవుళ్ళు కొదువా? మనకేం తక్కువని పరాయి దేవుణ్ణి గూర్చి బోధిస్తారు? మనకు ముప్పైమూడు కోట్ల మంది దేవతలున్నారు. వాళ్ళంతా ఉండగా మళ్ళీ కొత్త దేవుణ్ణెందుకు తీసుకొస్తున్నారు? మన ఆచారాలు, సాంప్రదాయాలు, వీటన్నిటి గురించి మీకు తెలియదా? మన పురాణాలు, ఇతిహాసాల కంటే గొప్పదా ఆ బైబిల్?' ఇలా ప్రశ్నల వర్షం అతనిమీద కురిపించాను. నా గొంతు తారాస్థాయిలో ఉంది. నా ముఖం మీద కండరాలన్నీ బిగదీసుకున్నాయి. కోపంతో ఊగిపోతున్నాను. వెంటనే అతడు లేచి నిలబడి మృదువుగా నాతో ఇలా అన్నాడు, "సహోదరా, మీరు చాలా కోపంగా ఉన్నట్టున్నారు. కొంచెం ప్రశాంతంగా మాట్లాడు కుందాం రండి, ఇలా వచ్చి కూర్చోండి." అతని మాటలు చాలా సౌమ్యంగా ఉన్నాయి. అతడు నా కోపానికి భయపడే ఇలా నెమ్మదిగా మాట్లాడుతున్నాడని అనుకున్నాను. కాబట్టి అతణ్ణి చాలా తేలికగానే ఓడించేయవచ్చనే అభిప్రాయం నాలో స్థిరపడింది. ఇలా నేననుకుంటుండగా అతడు నవ్వుతూ "మన మధ్య గొడవలెందుకండీ, మీరడిగిన ప్రతి ప్రశ్నకు నేను సమాధానం చెబుతాను. అయితే మీరు కూడా నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. మీరు సత్యాన్ని తెలుసుకోవాలి. మీరు ఎంతో తెలివైనవారిలా కనిపిస్తున్నారు. మన సంభాషణ చివర్లో మీరే తెలుసుకుంటారు. ఇంతవరకు మీరు చేసిన భక్తి అసలు భక్తే కాదని" అని అన్నాడు. ఆ మాటతో నాకింకా కోపం వచ్చింది. "ఏమిటీ ఇరవయ్యొక్క సంవత్సరాలుగా నేను చేస్తున్న భక్తి అసలు భక్తే కాదని తేలుస్తాడా ఈయన? ఈయన అడిగిన ప్రశ్నలకు నేను జవాబే చెప్పలేనా? ఏం అడుక్కుంటావో అడుక్కో వయ్యా" అని మనసులో అనుకుంటూ బయటికి మాత్రం మామూలుగా కనబడేందుకు ప్రయత్నం చేస్తూ, "మీరేదో  ప్రశ్నలన్నారు కదా, అడగండి చెబుతాను" అన్నాను. ఆయన నన్నడిగిన ముఖ్యమైన ప్రశ్నలు మొత్తం అయిదు. సృష్టిని గూర్చి, పురాణాలు, వినాయక చవితి పండుగ గురించి సంభాషణ జరిగింది.

**నాలో కలిగిన మార్పు :**

ఆయన చెప్పిన ఈ పద్ధతి నాకు నచ్చింది. ఆయన వెళ్ళిపోతూ క్రొత్త నిబంధన గ్రంథాన్ని నా చేతిలో పెట్టి ఇది చదవండి అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ రోజు నుండి ఆ గ్రంథాన్ని చదవడం ప్రారంభించాను. అయితే నాలో ఇంకా చెడ్డ మనసు పోలేదు. ఆ పాస్టర్ నేను నమ్ముకున్న దేవుళ్ళందరిలోనూ చెడును ఎత్తి చూపించాడు. కాబట్టి నేను కూడా ఆయన నమ్ముకున్న యేసుక్రీస్తులోని తప్పలు ఎత్తి చూపించాలన్న పట్టుదలతో ఆ క్రీస్తు వ్యక్తిత్వాన్ని అణువణువు గాలిస్తూ చాలా సునిశితంగా చదివాను. అలా చదివిన

నేను చాలా ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. ఆ యేసుక్రీస్తులో ఎక్కడా ఏ కోశానా చిన్న తప్పుగానీ, లోపంగానీ, పొరపాటుగానీ, పాపంగానీ లేనే లేవు. ఆయన పుట్టుకతోనే పరిశుద్ధుడనీ, ఆయన ఈ లోకంలో జీవించిన జీవితకాలంలో ఏనాడూ పాపమే చేయలేదనీ, పాపమనేదాన్ని ఎరగలేదనీ, పాపులలో చేరలేదనీ, మహనీయుడనీ నేను స్పష్టంగా గ్రహించాను. నేను చాలా మంచివాణ్ణి. నాలో ఏ పొరపాట్లు లేవు అని అంతవరకు అతిశయిస్తున్న నాకు ఆ గ్రంథం చదవడం ద్వారా బోధపడిన సత్యం ఏమిటంటే నేను ఘోరాతిఘోరమైన పాపాత్ముణ్ణి. నేను పూర్తిగా త్రోవతప్పి తిరుగుతూ నీచ కార్యాల చేత ఎంతగా భ్రష్టుణ్ణైపోయానో ఆ పరిశుద్ధ గ్రంథ వాక్యాల ద్వారా నాకు అర్థమయింది. నా తలంపులు దౌర్భాగ్యమైనవి. నా దృష్టి పూర్తిగా అపవిత్రమైనది. నా ఊహలన్నీ చాలా అసహ్యకరమైనవి. నేను ఇంతకాలం పైకి భక్తిగా నటిస్తున్నాను గానీ, నా అంతరంగంలో ఎంతగానో చెడిపోయి ఉన్నానన్న విషయాలు నిజ దేవుని వాక్యపు వెలుగులో గమనించాను. వెంటనే పశ్చాత్తాపపడి కుమిలి కుమలి ఏడ్చాను. పరిశుద్ధత అంటే ఏమిటో నాకిప్పుడు తెలిసింది. యేసుక్రీస్తు నిజమైన దేవుడని, వేరొక దేవుడు ఈ లోకంలో ఎవరూ లేరని నాకర్థం అయింది. ఇక అప్పటినుంచి కొత్త హృదయంతో నిజదేవుడవని మాటలను చదవడం ప్రారంభించాను. అలా చదువుతూ చదవుతూ యోహాను 14వ అధ్యాయానికి రాగానే నేను వెదుకుతున్న నిధి నాకు దొరికినట్లయింది. నా బాల్యం నుండి ప్రేమతో నన్ను వెదుకుతూ ఉన్న ఆ దేవుని ప్రేమ నాకు యోహాను సువార్త 14వ అధ్యాయం 6వ వచనంలో కనబడింది. యేసు చెప్పెను - 'నేనే మార్గము, సత్యము, జీవమునైయున్నాను. నా ద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దకు రాలేడు.' ఈ మాటలే కదా ఎన్నోసార్లు చర్చి గోడల మీద, లారీల వెనుక, ఆటో రిక్షాల వెనుక కనబడుతుండేది. అప్పుడైతే ఆ మాటలుచదివి చిరాకుపడేవాణ్ణి. ఇప్పుడు ఆ మాటల్లోనే నాకు కావలసిన జీవం దొరుకుతున్నది. అవే నాకిప్పుడు గొప్ప వెలుగుగా ఉన్నాయి. నాకిప్పుడు నిజమైన దేవుడు దొరికాడని గొప్ప సంతృప్తి కలిగింది.

యేసు ప్రభువులో పాపం లేదు కాబట్టే ఆయన పాపులను క్షమించడానికి అర్హుడు. ఆయన నా కోసం సిలువ కొయ్యమీద తన పాపరహితమైన రక్తాన్ని చిందించాడు. మానవులందరి పాపాలకు ప్రాయఃశ్చిత్తం ఆయన జరిగించాడు. 'ప్రజాపతి యజ్ఞపశువై భూలోకానికి రావాలని యజుర్వేదంలో ఉన్న శ్లోక అర్థాన్ని ఆయనే నెరవేర్చాడని నేను తెలుసుకున్నాను. 'సర్వ లోక పాప పరిహారో రక్త ప్రోక్షణమవశ్యం: తద్ రక్తం పుణ్యదాన బలియాగం' అన్న వేద శ్లోకాన్ని ఈ ప్రభువే నెరవేర్చాడన్న సత్యం నాకు రూఢిపరచబడింది. నాలో గొప్ప ఆనందం ఉబుకుతూ ఉందిప్పుడు. "యేసూ, నువ్వే నిజమైన దేవుడవు.



నువ్వుమాత్రమే నా పాపాల్ని క్షమించగలవాడివి. నువ్వు మాత్రమే నన్ను మోక్షానికి చేర్చగలిగే మోక్ష ప్రదాతవు..." అంటూ ప్రభువు సన్నిధిలో మోకరించి ప్రార్థన చేశాను. వెంటనే నా హృదయం నిండా ఎంతో తేలికగా అనిపించింది. గొప్ప సంతోషం నాలోకి వచ్చింది.

నాకు ఈ అద్భుతమైన సువార్తను అందించిన పాస్టరుగారిని వెదుక్కుంటూ పరుగు పరుగున వెళ్ళాను. ఆయనతో నా ఆనందాన్ని పంచుకున్నాను. "అయ్యా, నేను నిజమైన దేవుడు యేసుక్రీస్తే అని గ్రహించాను. ఆయనే నా మార్గమని తెలుసుకున్నాను. ఆయన నా పాపాలన్నీ క్షమించాడు. ఆయన తప్ప ఈ ప్రపంచంలో వేరే దేవుడే లేడు" అంటూ నా వ్యక్తిగత అనుభవాన్ని పాస్టరుగారితోనూ, ఆ ఇంటివారితోనూ పంచుకున్నాను. వాళ్లంతా ఎంతో సంతోషించారు. "పరిశుద్ధాత్మ దేవుడే మిమ్మల్ని ఒప్పించాడు బ్రదర్" అంటూ ఆ పాస్టర్‌గారు నన్ను కౌగలించుకుని అభినందించారు. ఆ ఇంటివారి ప్రేమ నేనెప్పటికీ మరచిపోలేను. నేను ఎంతో ఆతృతతో, "అయ్యా, ఇప్పడే నేను క్రైస్తవునిగా మారిపోవాలి. నేను ఏం చెయ్యాలో చెప్పండి" అని అడిగాను.

అందుకా పాస్టరుగారు "అంత తొందరపనికిరాదండీ... మీరు మా గురించి ఎంతో తెలుసుకోవాలి.. ఇంకా ఎక్కువవాక్యం వినాలి. క్రైస్తవ మార్గంలో ఉండే దైవనీతిని మీరు అర్థం చేసుకోవాలి. ఇలా కొంతకాలం అయ్యాక కూడా మీరు ఈ భక్తిలో ఉండడానికి ఇష్టపడితే, మీలో సంపూర్ణమైన మార్పు కలిగిందని మీరు నమ్మకం కలిగితే, అప్పడు వెంటనే మీకు బాప్తిస్మం ఇస్తాం. అప్పటినుండి మీరు క్రైస్తవులుగా అధికారపూర్వక గుర్తింపు పొందుతారు. అయితే మీరు బాప్తిస్మం పొందనంతమాత్రం దేవుని బిడ్డగా మారలేదని మాత్రం కాదు. మీరు ఏ క్షణం అయితే యేసుక్రీస్తుని మీ నిజమైన దేవునిగా గ్రహించి ఆయనను మీ హృదయంలోనికి ఆహ్వానించారో అప్పటినుండి మీరు దేవుని బిడ్డగానే గుర్తించబడతారు" అని చెప్పారు.

**నా క్రైస్తవ జీవిత ప్రారంభం :**

అప్పటినుండి వారితో కలసి ప్రతి ప్రార్థనా కూడికకు నేను వెళ్ళడం మొదలుపెట్టాను. ఆ సంఘంలోఉన్న దేవుని బిడ్డలంతా నన్నెంతో ప్రేమగా చూసుకొనేవారు. వారు నన్నెంతో ఆదరించారు. వారి ప్రేమ వలన, వారి మధ్య దేవుని వాక్యాన్ని నేర్చుకుని దేవుని గూర్చి నేనెంతో తెలుసుకున్నాను. రోజురోజుకూ నా హృదయంలో ప్రభువు మీద ప్రేమ విస్తారంగా పెరిగిపోయింది. "ఇలాంటి ప్రభువును నేను వదులుకుంటానా? ఎట్టి పరిస్థితిల్లోనూ ఆయనను విడిచిపెట్టేది లేదు. ఆయనే నా రక్షకుడని నా జీవితమంతా ప్రకటిస్తాను" అని ఒక స్థిరమైన తీర్మానం చేసుకున్నాను. నా జీవితాన్ని ప్రభువుకు పూర్తిగా అప్పగించేశాను. కొద్దికాలం సంఘమంతా నన్ను గమనించి నా విశ్వాస జీవితం విషయంలో

సంతృప్తిచెందక నన్ను ఒక నది దగ్గరకు తీసుకొని వెళ్ళి నాకు బాప్తిస్మం ఇచ్చారు. నా పాత పేరు శ్రీనివాస్. బాప్తిస్మం తీసుకున్న తరువాత స్టీవెన్ అని క్రొత్త పేరు పెట్టారు. ఆ రోజు నా జీవితంలో ఒక ప్రత్యేకమైన రోజు. అది నా జన్మదినం కంటే ప్రాముఖ్యమైన రోజు. ఆ రోజు నుండి నేను ఇంకా అధికమైన ఆనందంతో నా జీవితాన్ని గడపడం మొదలుపెట్టాను. ఈ విషయాలన్నీ నేను నా తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు ఒక ఉత్తరం వ్రాసి తెలియజేశాను. అది చదివిన నా తల్లిదండ్రులు 'వీడికేదో క్రైస్తవ దయ్యం పట్టింది' అనుకున్నారు. వెంటనే బయలుదేరి వచ్చెయ్యమన్నారు. వారికి నా ఆనందం అర్థం కాలేదు. అయితే వారి మాట ప్రకారం ఉద్యోగం విడిచిపెట్టి నేను ఇంటికి వచ్చిన తరువాత నా మారిన జీవితం వారు దగ్గరగా గమనించి, నాకు క్రైస్తవ దయ్యం పట్టలేదని, నిజంగా నా బ్రతుకు మారిందని నా ప్రవర్తన ద్వారా తెలుసుకున్నారు. అప్పటినుండి నేను మూడు సంవత్సరాలపాటు ప్రతి రాత్రి, ప్రతి పగలు బైబిల్లోనుండి రెండు అధ్యాయాలు అందరికీ వినబడేలా గట్టిగా చదివేవాణ్ణి. అంతకుమించి నాకు ఏమీ చేయకానప్పటికి. అయితే నా ఈ చిన్న ప్రయత్నం ఫలితంగా ఒకరోజు మా అమ్మగారు ప్రభువును నమ్ముకున్నారు. ఆ తరువాత వరుసగా మా నాన్నగారు, మా తమ్ముడు, నా తమ్ముని భార్య, వాళ్ళ తల్లిదండ్రులు, మా చెల్లి, మా బావగారు, నా భార్య, తన తల్లిదండ్రులు ఇలా నా కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా ప్రభువు వద్దకు వచ్చేసారు. నా బంధువుల్లో ఎంతోమంది కుటుంబాలు కుటుంబాలుగా యేసుక్రీస్తే నిజమైన దేవుడని అంగీకరించి ఆ గొప్ప రక్షణను పొందుకున్నారు. ఈ అద్భుతమైన దేవుడు మా జీవితాలను ఎంతగా మార్చేశాడో! అంధకారంలో ఉన్న మా కుటుంబాలను వెలుగులోనికి నడిపించాడు. ఈ ఆనందాన్ని పదిమందికీ చెప్పకోకుండా ఎలా ఉండగలం?

స్నేహితులారా, ప్రభువు మా కుటుంబాలలో ఎన్నో ఆశీర్వాదకరమైన కార్యాలు చేశాడు. ఎనిమిది సంవత్సరాలు నేను విజయవాడలో ఒక సంఘంలో ఎంతో నమ్మకమైన సభ్యునిగా ఉన్నాను. దేవుడు నాకు మంచి స్థితి అనుగ్రహించాడు. నాకు మంచి ఉద్యోగం దొరికింది. 'డాబర్ ఇండియా లిమిటెడ్' లో సేల్స్ ఆఫీసర్గా విజయవాడు హెడ్ క్వార్టర్లో ఉంటూ కోస్టల్ బెల్ట్కి ఇన్చార్జ్గా వ్యవహరిస్తూ ఉండేవాణ్ణి. నా ఉద్యోగంలో కూడా నేను ఎంతో నమ్మకంగా ఉండేవాణ్ణి.

**ప్రభువు సేవ కొరకు నేను పొందిన పిలుపు :** 1999 నవంబర్ నెలలో ఒక రాత్రి నేను బైబిల్ చదువుతూ ఉంటే దేవుడు తన ఉన్నతమైన సేవకు నన్ను పిలిచాడు. అపొస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక రెండవ అధ్యాయం పదిహేనవ వచనం ద్వారా ప్రభువు నాతో మాట్లాడాడు. "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని



పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము" అన్న దేవుని వాక్యం నాతో స్పష్టంగా మాట్లాడినప్పడు నేను ఇక ఎదురుచెప్పలేదు. గానీ నా పిలుపు మరొక్కసారి నిశ్చయం చేసుకొనడానికి దేవుని దగ్గర నుండి ఒక సూచన అడిగాను. అత్యంత ప్రేమగల దేవుడు ఒక్క నెలలోపే నా ప్రార్థనకు జవాబిచ్చాడు. నిజంగా ఆయన నన్ను తన సేవకు ఏర్పాటు చేసుకున్నాడని ఒక స్పష్టమైన సూచన చూపించాడు. వెంటనే నా ఉద్యోగానికి రాజీనామా చేసి 2000 జనవరి 5వ తేదీన రిలీవ్ అయ్యాను. ఆరోజు నుండి సంపూర్ణమైన సేవకునిగా ఆయన పరిచర్యలో కొనసాగుతున్నాను.

నన్ను సత్యమార్గంలోనికి నడిపించే నిమిత్తం దేవుడు వాడుకున్న ఆ పాస్టర్గారి పేరు జోసెఫ్ దేవదాసు గారు. ఆయన కర్ణాటకలోనే ఉంటున్నారు. ఆయన సంఘం పేరు 'గ్రేస్ గాస్పెల్ చర్చ్' దాండేలిలో ఉంటూ ఇప్పడు బెంగుళూరులో కూడా ఆరాధన నడిపిస్తున్నారు. వారిని బట్టి, వారి అద్భుతమైన పరిచర్యను బట్టి దేవునికే మహిమ కలుగును గాక! ఆ దైవజనుని నా ఆత్మీయ తండ్రిగా ఎంచి వారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభువు నన్ను తన పరిచర్యలో నమ్మకంగా వాడుకుంటున్నందుకు దేవునికే మహిమ, ఘనత, ప్రభావముకు తెలియజేస్తున్నాను. ఎన్నో హైందవ కుటుంబాలలో వారి సందేహాలు తీర్చడానికి, వారిని సత్యమార్గంలో నడిపించడానికి దేవుడు నన్ను వాడుకుంటున్నాడు. ఇప్పటికి సుమారు వందకు పైగా హైందవ కుటుంబాలు ప్రభువు మార్గంలోనికి వచ్చేలా ఆయన నన్ను వాడుకున్నాడు. 2009 సంవత్సరం నాటికి రెండు ఆరాధనలు నడిపిస్తున్నాను. సుమారు వందమంది విశ్వాసుల ఆత్మీయ అవసరాలు తీర్చడానికి దేవుడు నన్ను కాపరి పరిచర్యలో వాడుకుంటున్నాడు. రెండు బైబిల్ కాలేజీల్లో బైబిల్ పాఠాలు చెబుతున్నాను. జీవజలములు రేడియో, వీడియో పరిచర్యలో పాలుపంచుకుంటున్నాను.

**మీకు ఒక విన్నపం :**

ఈ పుస్తకం చదువుతున్న మీరు కూడా దేవుని బిడ్డలైతే, దయచేసి నా గూర్చి, నా కుటుంబం గూర్చి, నేను చేస్తున్న సంఘ పరిచర్య గూర్చి ప్రార్థించండి. ఈ పుస్తకాన్ని ఓపికతో చదివినందుకు కృతజ్ఞతలు. క్రింద నా వివరాలు ఇస్తున్నాను. మీకు ఏమైనా ప్రశ్నలు, సందేహాలు ఉంటే ఒక ఉత్తరం వ్రాయండి. ఈ-మెయిల్ కూడా పంపవచ్చు. ఎస్సెమ్మెస్ ద్వారా మీ అభిప్రాయాలు, మీ ప్రార్థనావసరతలు తెలియజేయవచ్చు. వ్యక్తిగతంగా వచ్చి కలుసుకోవచ్చు. దైవాశీస్సులు. పరిశుద్ధుడైన యేసుక్రీస్తు పరిచర్యలో మీ సహోదరుడు

స్టీవెన్‌బాబు
Cell: 9866869180, 9705805348
E.mail: stevenbobt@yahoo.co.in



# 51. పరిశుద్ధాత్మతో సంపూర్ణ సమర్పణ కల్గిజీవించుట

**- మిల్లర్**

(యేషవా :11:2) ఉజ్జీవ జ్వాలలు మంటతో దేవుని సేవిస్తున్న దైవజ్ఞనుడు. మిల్లరు గారు స్టేండ్ మినిస్ట్రీస్ ప్రపంచ వ్యాప్తంగా నిర్వహి స్తున్నారు నిండైన పరిశుద్ధాత్మాభిషేకాన్ని పొందారు. ఆత్మాభిషేకము సూచిక క్రియలు అద్భుతాలు రక్షణ ప్రాముఖ్యత గల ఈ పరి చర్యలో అనేకులకు ఆత్మీయతర్ఫీను ఇస్తూ ఎన్నో ఉజ్జీవ సభలను తరగతులను నిర్వహిస్తూ క్రీస్తుసేవలో అమెరికాలో టెక్సాస్‌లో ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ సంస్థ గుర్తింపు పొందింది. ఈ తరంలో జీవించువారికి జీవిత పరమార్ధాన్ని బోధిస్తూ రాబోవు తరాలు ఆత్మీయంగా మేలుకొల్పుతో క్రీస్తును వెంబడిస్తూ క్రీస్తురాజ్య వారసులు కావాలను కాంక్ష గలవారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏడు దీపములు ఏడాత్మల నిండైన అనుభవాలు కావాలని దేవుడు దర్శనములద్వారా గొప్ప పాఠాలు వివరించారు. దీపస్థంభ మధ్య దీపమే ఆయన సన్నిధి ఆయన సన్నిధి బుద్ధి, అవగాహన, ఆలోచన, బలము, జ్ఞానము, దేవుని యందలి భయం, ఈ దీపస్థంభం మనలో నిలిచియుండాలి. అవధులులేని ఆత్మాభిషేకాన్ని నిండిన వీరిరచన Yielding to the holy Spirit తెలుగులో ప్రత్యేక పుస్తకము ముద్రణకు సిద్ధమగుట ప్రభువు కృప. ఈ పుస్తకంలో భావాలు దైవ చిత్తన్వేషణ కల్గించి జీవితంలో స్ఫూర్తినిచ్చి జీవితానికొక అర్ధవంతమైన జీవితగమనానికి చేయదగు సమర్పణను భవాన్నిస్తుంది. మిల్లరుగారి బాల్యము అమాయకంగా ముగిసింది. క్రీస్తును పిలుపు ఎరుగని అమయకునిగా జీవించాడు. మూడు తరాలుగా త్రాగుబోతులనుగా నున్న కుటుంబీకులు మధ్య పెరిగారు. దేవుని మహాకృప ఆయనను గుర్తించింది. యవ్వనంలో భార్యకు మరణకరమైన వ్యాధిసోకింది. తన కారులో కూర్చొని యేసును ఏడుస్తూ తలంచుకున్నాడు. దిక్కుతోచని స్థితిలో క్రీస్తు స్వస్థత కోరాడు. ఒక వేళ క్రీస్తు అతని భార్యను బ్రతికిస్తే క్రీస్తునే వెంబడిస్తానని వాగ్దానం చేస్తూ సమర్పణా ప్రార్ధన చేసుకున్న అసహాయ తరుణంలో క్రీస్తు అతని మొరను విన్నాడు. నీవు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉతరమిస్తానన్న చిన్న మాటమిల్లరుకు జ్ఞాపక ముంది. అద్భుతంగా భార్య స్వస్థత పొందుటద్వారా తను క్రీస్తుతో చేసిన నిబంధన మేరకు క్రీస్తు



అనుచరునిగా జీవించుట ఆరంభించాడు. రక్షణానుభవంతో క్రొత్త సంతోషంతో విశ్వాసయాత్రను 1989 సంవత్సరములో ఆరంభించాడు ఇక అద్భుతానుభవాలు దర్శనాలు సందేశాలు వెంబడించాయి. ఆ దినాల్లో ఆధ్యాత్మక తపనతో ఆప్రాంతంలో జరిగే పెంతుకోస్తు మహా సబలకు హాజరయ్యాడు. ఆనాటి పెంతుకోస్తూ అనుభవాలన్నీ చవిచూచాడు. అగ్ని నాలుకల రూపంలో మనుష్యులపై వేంచేయగా అన్యభాషల అనుభవాన్ని చవిచూచాడు. ఆ అభిషేకం మిల్లరు జీవితాన్ని మార్చింది. నమ్మలేని నిజాలు జరుగుట ఆశ్చర్యపర్చాయి. స్వస్థతలు అద్భుతాలు సంభవించాయి. తొమ్మిదివారాల ఫలాలు మూడుమూళ్ళుగా విభజిస్తే ప్రేరణ వల్ల ప్రత్యేక్షతల వల్ల ఆత్మశక్తివల్ల మూడు విభాగాలుగా జరిగే స్పష్టమైన అనుభజ్ఞానాన్ని పొందాడు. సాక్షము అనుభవాలన్నీ వినువారిలో పరిశుద్ధాత్మ జ్వాలను రగిలించి జీవజలాలకైన తృష్ణను అనేక దేశాలలో ఆయన సేవ విజయ వంతంగా సాగుతుంది. 1994 నుండి లోతైన అనుభవాలందుకున్నారు. 2002 నాటికి ఉజ్జీవం పంచుటకై పాఠశాలను స్థాపించుట దైవదర్శనాల సమృద్ధితో ప్రతిక్షణం క్రీస్తు ఉనికిని అనుభవంతో కల్గి సాగిపోతున్నారు. ఒక ఆగస్టునెల 3వ తేదీ ఒక ఆరాధనలో మిల్లరుగారు ధ్యానంలో ఉన్నారు. చాలా ఎత్తుగా బలంగానున్న దేవదూత ప్రత్యేక్షమయింది. (యోహోవా : 2:9) ఆ ఉనికి చాలా గంభీరంగా నిలిచింది. నీ నోరు తెరువుము ఇది తినుము ఆజ్ఞగా బిగ్గరగా అరచి చెప్పాడు. నోటికేదో తగిలింది మౌనంగా తినసాగాడు. ఈ వింత ఏమిటో నని ఆలోచిస్తూ గమనించగా అది ఒక పుస్తకపు చుట్టవెంటనే అర్ధం చేసుకొని (ప్రకటన :10:8) బైబిలు గ్రంధం తెరిచాడు. యేహోవా యిర్మియా గార్లకు దేవుడిచ్చిన అనుభవమిదేనని స్పష్టంగా గ్రహించాడు. “నోరు తెరిచి నేనిచ్చు దానిని భుజింపుము. ఈ గ్రంధము భక్షించి ఇశ్రాయేలీయులకు ప్రకటింపుము. అది తేనే కంటే మధురముగా నుండెను ఈ అనుభవాన్ని జీర్ణించుకొనేలోగా మరొక సారి దూత ప్రత్యేక్షత పొందాడు. అది 2002 సంవత్సరము సెప్టెంబరు నెల తెల్లవారు ఝూమున 3గంటల సమయంలో మిల్లరు అకస్మాత్తుగా మెళకువ వచ్చిచూచాడు. దైవ దర్శనం రాబోతుందా? అనే భావం కల్గింది. ఆఫీసుకు వెళ్ళాలనే ప్రేరణ కల్గింది బయలు దేరాడు. ఆఫీసులో ప్రవేశించిన క్షణంలో ఆప్రాంతమంతా వింత ప్రశాంతతతో నిండి పోయింది. పరిశుద్ధ సన్నిదిగా తోచింది. మోషె మండుచున్న పొదవద్ద దేవుని వాక్కు ప్రత్యేక్షమైన రీతిగా తెలియకుండా తన చెప్పులు విప్పాడు. గతంలో పుస్తకం తిను అని ఆజ్ఞాపించిన దూత మరలా కన్పించింది. అది దర్శనం కాదు ప్రత్యక్షంగా కళ్ళకు ముందు వ్యక్తిగానిలిచి నట్లు గ్రహించావు అతని ముఖంలో నవ్వులేదు. దురుసుగా తలుపుతట్టిన శబ్ధం చివరకు మెల్లగా మిల్లరును చేరాడు ఒక్క సారిగా మిల్లరు అత్యానంద భరితుడయ్యాడు. దేవుడు ఏదైన సందేశాన్ని తన కర్తవ్యాన్ని బోధిస్తాడా అనే

ఆశించాడు. తెలియని రీతిగా ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో విజ్ఞాపన ప్రార్థన ఆరంభమై "ప్రభు నాజీవితము నీకేనయ్యా నీచిత్త స్వరూపంలోకి మలిచి నన్ను నీవే వాడుకో దేవా నన్ను ఏ పని చేయాలని నీవు కోరుకుంటున్నావో దయతో తెల్పండి" అన్నాడు. ఓక్కసారిగా కళ్ళముందు సినిమా తెరగా కన్పించింది. ప్రభువు అనేక ప్రాంతాలు చూపించారు. కనీసం 1గంట వివరణగా పరిశుద్ధాత్ముడు అనేక ఆత్మీయ మెళుకువలను భవిష్యత్తు విషయాలను బోధించారు. మిల్లరుకు కాస్త ధైర్యము వచ్చింది. "పరిశుద్ధాత్ముడా మీరు భోదించిన ప్రతి విషయము గ్రహించానండి. మరి ఆపెద్దదూత ఎందుకు కన్పించిందో తెలియుట లేదండి" అంటూ సూటిగా ప్రశ్నించాడు అతి వినయంతో మిల్లరు జవాబుకై వేచియుం డగా ఇదిగో చూడు ఆదూత రెండు చేతులపై ఏదో వ్రాతవుంది. చూడు అని వినిపిం చింది సరిగా ఎదురుగా పెద్ద దూత నిలిచి ఉంది. అతని రెండు చేతులపై ఆకృతి, బలము మిల్లరుకు అర్థమైన సత్యమేమనగా మిల్లరు ఆత్మీయజీవితంలో క్రొత్త ఆకృతినిచ్చి బలంగా వాడుకోగలరని స్వరం విన్పించింది. అంతలో తిరిగి "నీ ఆత్మీయ జీవితంలో మరొక మెట్టు నీవు అధిరోహిస్తున్నావు. నీ ఆత్మాభిషేకము నీకు తగిన ఆత్మస్థైర్యాన్ని బలాన్నిస్తుంది. నీవిక బలహీనుడవు కావు వెంటనే తనలో వెయ్యి ఏనుగుల శక్తి ఆవరించింది. అంతర్మపురుషుడు బలపడ్డాడు. దేవుడిచ్చిన ఆత్మాభిషేకముతో ఆత్మీయ పరినతలో క్రీస్తుకొరకు మంచి సాక్షులుగా ఉండాలని మిల్లరు దృఢంగా భావించాడు. మిల్లరు నిరంతర ప్రార్థన ఒక్కటే "ప్రభు పరిశోధించి నా హృదయాన్ని చూచి ఆయాసకర మైన మార్గాలన్నీ తొలగించండి. స్వశక్తిచే ఆధారపడక సంపూర్ణంగా దేవునిపై ఆధారపడు కృపనియ్యండి. అని ప్రార్థించాడు. 2002 సెప్టెంబరులో దైవవాక్యాన్ని భోధించుటకై ఆహ్వానం వచ్చింది. ఆ దినం కొరకు వాక్యంతో సిద్ధపడుచుండగా పరలోకం తెరవబడుట గొప్ప మహిమతో సర్వశక్తి వంతుడను ప్రభువు తెల్లని కాంతితో ఠీవిగా ధవళ సింహాసన నాసిసుడిగా నుండి దర్శనం చూచాడు. తన్మయత్వంలో ఆరాధించుట ఆరంభించాడు. ఆ గొప్ప దివ్యానుభూతి మాటలలో వర్ణించలేనన్నాడు. ఊపిరి ఆగిపోతుందా! అని భావిం చాడు ఒక దూత చేతిలో ఒక కవరు ఉండుటను చూచాడు. క్రీస్తు దూతతో సందేశ మిచ్చాడు. "ఇదిగో ఈ కవరు మిల్లరు చేతి కందించాలి. ఆ కవరు గాలిలో ఎగిరిపోతుంది. దూత వెంటనే అందుకుంది కవరును మిల్లరు చేతికిచ్చింది. ఆ కవరులో రెండు బైబిలు రెఫ రెన్సులు వ్రాయబడియున్నాయి. ప్రకటన 4:5, యోషయా 11:2 ఏడు దీపాలుగల దీపస్థంభంలో ఏడు ఆత్మలను వివరణ ఉంది. ఏడు ఆత్మలను సూచించే ఆ అనుభవాలన్నీ విశ్వాసి జీవితంలో సమృద్ధిగా పొందుకోవాలని అనేకులకు బోధించుట తన బాధ్యతగా ప్రభువు దూతద్వారా తెలియజేయుటగా గ్రహించాడు. తన పుస్తకంలో వివరంగా వర్ణించారు.



వారి భావంలో ప్రతి విశ్వాసి జీవితంలో క్రీస్తు కొరకు దుప్పినీటి వాగుల కొరకై తపించే తపన కావాలి. పసిపిల్ల ఆకలితో తల్లి రొమ్మును కొరకు అందుకోవాలన్న ఆశకావాలి. ఆశించిన రీతిగా సహనంతో ఏడు ఆత్మలను గూర్చి గ్రహించాలి. "మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలు పరిచియున్నాడు. మనకు అనగా క్రీస్తును వెంబడించు విశ్వాసులకే బయలు పర్చగలరు. ఇక్కడికి ఎక్కిరమ్ము ఇక మీదట జరుగవలసిన వాటిని నీకు కనపరిచెదను నేను "ఆత్మవశుడనైతిని యోహాను పరలోక (ప్రకటన :4:1) దర్శనాల్ని చూచిన రీతిగా మిల్లరు జీవితంలో ఎన్నో దర్శనాలు చూచు కృపప్రభువిచ్చారు. ఒక రోజు పాస్టరు గారింట్లో ప్రార్థనా సమావేశంలో ఒక స్త్రీ ఒక కేసెట్టు నందించి ఈ దైవజనునికి మిల్లరుగార్కి పోలికలున్నాయి చూడండి. అని చెప్పగా విడియో చూడగా ఆత్మాభిషేకంలో ఆ భక్తుడొక స్త్రీతో నీకు ఆత్మాభిషేకం కావాలా? అని ప్రశ్నించుట మిల్లరు చూచాడు ఆత్మను కోరితే పొందగలమా? అనే ఆశతో ఆతర్వాత రెండు సంవత్సరాలు ఆత్మాభిషేకం కోసం కనిపెట్టి ప్రార్థించేవాడు. (నిర్గ:33:14) "నా సన్నిధి నీకు తోడుగా వచ్చును ఆమాట ధైర్యం కల్గించాయి. కీర్తనలు 63లో భావము తన దినచర్య మారింది. నీ బలము ప్రభావములను చూడవలెనని ఆశతోడనీ కొరకై దాహమొంది నాశరీరము కృషించుచునది ప్రభూ అని ప్రార్థించాడు. 1994వ సంవత్స రంలో మార్చినెలలో దైవవాక్యాన్ని చదువుచుండగా ప్రభూ నాకు నీ శక్తి కావాలి. డ్యూనా మిస్ శక్తి అనగా అద్భుత కార్యాలు చేయుశక్తి కోరాడు. అదేరోజు కేసెటులో దైవజనుని ప్రసంగం విన్నాడు ఒక కుంటె బాలుడు అద్భుత స్వస్థత కళ్ళారా చూచాడు ఆ భక్తుడు కన్నీటిలో దేవుని స్తుతించుట చూచి ఆభక్తుని వంటి జీవితం నాకు కావాలనే తపన ఆరంభంకాగా మిల్లురు టివిని చూస్తూ ఉండగా అద్భుతం జరిగింది. ఆటివి ప్రసంగీకుడు మిల్లరును చూస్తూ టివీ చూస్తున్న యవ్వనుడా నీవు ఎంతో ఆశతో నావంటి ఆత్మాభి షేకం కావలని తపిస్తున్నావు నీవు కోరిన అనుభవాన్ని యేసు నామంలో పొందగలవు. ఆమెన్ అన్నాడు. ప్రతి ఉదయం 5.30 నిమిషములకు ఒకరికి తెలియకుండా భార్యభర్తలు టి.వి.లో భక్తుని ప్రసంగాలు వీక్షించేవారు. సరిగ్గ కొద్ది రోజుల్లో అమెరికా డెల్లాస్‌లో ఈ స్వస్థత వరము గల సిడిలో భక్తుని మాటలు జరుగుచున్నాయి. మిల్లరు తెలిసికున్నారు. ఆ మీటింగులో ప్రార్థనలో పార్టనర్లుగా నున్న వారికి ప్రత్యేకము అని తెలిసుకొని ప్రార్థన చేసుకొని ధైర్యంగా కార్యకర్తలను సంప్రదించి భార్యబిడ్డలతో మిల్లరు ప్రత్యేక ఆత్మకృమ్మ రింపు కావాలనే ఆశతో ప్రయాణమయ్యాడు. అతి కష్టముపై మూడవ వరసలో సీట్లు సంపాదించి ఆరాధనలో పాల్గొన్నారు. చక్రాల కుర్చీలో గ్రుడ్డి మూగ, చెవిటి వారు స్వస్థ పడుటయేసు నామము మహిమపర్చబడుట చూచాడు. బోధకునిస్వరం గంభీరంగా పలికింది స్వస్థతాద్భుతాలు జరుగు పరిశుద్ధాత్మ ప్రవాహం ప్రవహిస్తుంది. ఆ ప్రవాహంలో

మునిగి ఆత్మాభిషేకానుభవంతో సాక్షులుగా జీవించండి మిల్లరు మనస్సులో చిన్న ఆశ జనించింది. ఆ భక్తుడు నన్ను సమీపించి నాతలపై చేయి పెట్టి ఆత్మకై ప్రార్థిస్తే నాకు చాలు ప్రభూ అని మెల్లగా ప్రార్థించాడు. అంతలో ఆత్మకోరు వారు వేదికకి రండి అనే ఆహ్వానంతో ఒక్కగంతులో వేదిక చేరిన మిల్లరుకు తల్లిమాట గుర్తుకు వచ్చింది. ఎన్నడూ దురుసుగా ప్రవర్తించకు మృదువుగా ప్రర్తించు. ఆక్షణంలో మెడను ఎవరో తాకినట్లుంది. ఎవరో బకెట్టు నిండుగా నూనెను తలపై కుమ్మరించిన అనుభవం పొందాడు. శరీర మంతా పులకింపుతో నిండింది. ఆ తర్వాత ప్రప్రథమంగా తన ప్రాంతంలో మిల్లరు జీవితంలో తనకు మారుడు జస్టన్ కంటి స్వస్థత చూచాడు. ఆటల్లో బంతికొట్టుకోగా కన్నుచూపు బలహీనమయింది. ఆకంటిలో నూనె ఉంచి ప్రార్థించాడు. క్రిందకి ఒరిగిన జస్టిన్ పూర్తి స్వస్థత పొందాడు. ఆతర్వాత రోగులు ప్రార్థనకై వేచియున్నారు. అతని తల్లి కోసం ప్రార్థించంగా చేతివ్రేళ్లలో మంట మిల్లరు తలను తాకి ఆపిదప మిగిలిన వ్యక్తులను స్పష్టంగా తాకింది అనేకులలో స్వస్థత చూడగల్గి ప్రభువుని స్తుతించారు. మిల్లరు జీవితంలో ప్రార్థన ప్రతి విశ్వాసి ప్రార్థన కావాలి. నిన్నటి అభిషేకం నేటికిచాలదు. ప్రతిదినం నూతనముగా ప్రవహించే దైవాభిషేకం కావాలి. ఆ శక్తి ప్రభావంతో ప్రజలకు సేవ చేయుటంలో నూతన అనుభవాలు అద్భుతాలు చేయు సామర్థ్యాన్ని ప్రభువులో పొంద గలము. క్రైస్తవుల మతం కాదు దివ్య మార్గం 30నిమిషాలు ఆరాధంచే ప్రక్రియ కాదు దేవుని మహిమ పర్వే జీవితము పరలోక గవినులను తెరచి పట్టజాలని అవధులు లేని అభిషేకాన్నివ్వగల దివ్యఅనుభవ జీవితం మాత్రమే 1996వ సంవత్సరం నాటికి మిల్లరు ఆత్మీయజీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలందుకున్నారు. అంధకారత శక్తులను ఎదిరించి వాటిని పారద్రోలు అనుగ్రహం పొందాడు. ఒక దేశంలో తర్జుమా చేయువ్యక్తి దురాత్మ పీడితునిగా గుర్తించి. ప్రార్థించాడు డాక్టర్లు స్వస్థత పర్చలేని రోగులు రాగా ఒకరికి దవడ ఎముక ప్రసంగం జరుగుచుండగనె ముఖంలో ఖాళీభాగం పూడిపోయింది. అద్భుతాన్ని చూచినవారు మరికొందరిని ఆహ్వానించగా గొప్పప్రార్థనా శక్తి ద్వారా అనేకులు మేలు పొందారు ఒకపాపకణితి మాయమయింది. నూనె ప్రవాహం అర్థంకాసాగింది. పౌలు, పేతురు జీవితంలో జరిగిన అద్భుత సేవానుభవాల్ని మిల్లరు క్రీస్తు శక్తితో చేస్తున్నారు. సాధారణ జీవితాన్ని కొనసాగించు మిల్లరును దేవుడు ఎన్నుకొని అతని ఆశను బట్టి దేవుడు అతన్ని ఆత్మలో నింపి సంపూర్ణ అభిషేకంలో క్రీస్తు సేవలో కొనసాగించి అనేకులకు ఆత్మీయ మేలులనిచ్చే మిల్లరు జీవితం విశ్వాసులకు స్ఫూర్తి కావాలి. మిల్లరు కున్న ఆత్మీయ తపన ప్రతి విశ్వాసిలో కల్గినచో ఉపయోగించగల సాధనలు కాగలరు. "దేవుని సంపూర్ణత యందు సంపూర్ణులుకావాలి. ప్రేమయందు వేరుపారి స్థిరపడాలి." సమస్త భక్తులలో క్రీస్తు ప్రేమలోతుల్ని అంటే పొడవు, వెడల్పు



లోతు గ్రహించాలి. ఎడతెగని ప్రార్థన మనలో కార్యసాధకమైన శక్తిని ఉత్పత్తి చేస్తూ ఊహించని దేవుని మహిమకు తలంచిన శక్తి కల్గిస్తుంది. ప్రతి విశ్వాసి ఆత్మీయనేత్రాలు తెరచి, వినగల చెవులను గ్రహించగల హృదయాన్ని పొందాలని మిల్లరుగారి వినయంలో దేవునికోరకు ప్రార్థన అంటే విశ్వాసంలో చదవగలవారు విశ్వాసవీరులై గొప్పసాక్షులుగా నిలవాలి. దేవునికి క్రీస్తులో మహిమ ఆమెన్.



## 52. అవధులులేని ఆత్మాభిషేకము

**- సేమ్‌వాల్టెన్**

(యిర్మియా : 6:16) యెహోవా సెలవిచ్చుచున్నాడు. పురాతన మార్గములగూర్చి విచారించుడి మేలుకలుగు మార్గమేది అని అడిగి అందులో నడుచుకొనుడి. అప్పుడు మీకు నెమ్మది కల్గును. అనేక గొప్పభక్తుల ఆత్మీయ విజయాలకు రహస్యము కేవలము భక్తితో తల క్రీస్తు పాదాలపై నుంచి సంపూర్ణ సమర్పణతో కన్నీటి ప్రార్థనలతో రాత్రంతా కనిపెట్టి ఆ తర్వాత వేదికపై విజయవంతంగా ఆత్మాభిషేకాన్ని అందుకోగలరు భక్తుల జీవితాలు ఎందుకు చదవాలి? వారి ప్రాచీన అనుభవాలు నేడు అవసరమా? గతంలో పూర్వీకులు ప్రతిదినము ఆత్మాభిషేకంతో అద్భుతాలు చేయగల్గు రహస్యము యుద్ధోపకరణాలు (ఎఫిసి : 6:12) వాక్యము, ఖడ్గంగా విశ్వాసముడాలుగా రక్షణ శిరస్త్రాణంగా సిద్ధమనస్సు జోడుగా సత్యమును దట్టీ నీతియగు మైమరుపు తోడుగుకోవాలి. ప్రతి దినమూ ధరించే యుండి ప్రత్యేక ఉపకరణాలైన ప్రార్థన వాక్యము. కన్నీరు ముఖ్యమైన పరిశుద్ధాత్మ నింపుదలలో నిండిన భక్తులను దేవుడు వాడుకుంటారు. సేమ్‌వాల్టెన్‌గారు గిల్లిదంపతులు గొప్ప విశ్వాసులు వారి కుమారుడు ఫ్రాంక్లిన్ వాల్టెన్ జీవితం 50 సంవత్సరాలుగా అద్భుతాల నిలయముగా సర్వశక్తి వంతుడు వాల్టెన్ కుటుంబాన్ని ఎన్ను కున్నారు. సేమ్ వాల్టెన్ ప్రత్తి పొలంలో పని చేసికొనేవారు. 10డాలర్ల 80సెంటులకోసం 10మైళ్ళునడిచి వెళ్లి పని చేసేవాడు. తల్లి ఇంట్లో పిల్లల్ని చూచుకొనేది తండ్రి 30సంవత్స రాలు తల్లి 20 సంవత్సరాల ప్రాయంలో వివాహం జరిగింది. వీరిది అట్లాంటా అమెరికా ప్రాంతం చాలా ఎకరాల పొలము పెద్దషాపు ఉండేది. వ్యాపారమే వారివృత్తి వెర్లాండు నుండి వలన వచ్చారు. సేమ్‌గారు మంచి భార్య కోసం ప్రార్థించేవారు. తల్లి కూడా విశ్వాసి నన్ను ప్రేమగా చూచుకొనే భర్తనివ్వండి. అంటూ భార్య ప్రార్థించేది. ఇద్దరి ప్రార్థనల ప్రతిఫలమే ఆశీర్వాధకరమైన గొప్ప భక్తుల సేవకు పునాదిగా నిలిచింది. భార్యను భర్త గౌరవించాలని ఫ్రాంక్లిన్ తల్లిదండ్రులను చూచి నేర్చుకున్నాడు. 8మంది సంతానంలో ఒకరుచనిపోగా 7మంది గొప్పవిశ్వాసులుగా సేవ చేసారు. ఆత్మపూర్ణురాలైన తల్లి దేవుని

ఉనికిని ఎల్లవేళలా నిలుపుకొనెది వారి జీవితంలో స్వల్ప వసతులు స్వల్ప అనుకూలత లుండేవి. ఎలక్ట్రిక్‌పంపులేదు చెక్కస్టవ్‌తోను సరియైన స్నానాలగది వసతిలేదు ఎన్ని లేకపోయినా దేవుని ప్రేమ అనే ఐశ్వర్యం ఐక్యత అనే గొప్ప సంపద నిండుగా ఉండేది. వారి కుటుంబంలో దేవుని మాటను గూర్చిన శంకలు లేవు. దేవుని మాటల్ని తప్పక నెర వేర్చునని నమ్మడం తన నీతిని కృపను కనపరచే ఆయన పలుకులను స్వీకరించడం ఆయన వాగ్దానాలను ప్రతి అక్షరము యధాతధంగా నమ్మి నిరీక్షించడం ఇవే వారి ఉత్సాహనందాలకు రహస్యం ఆశయ అడుగంటినప్పుడు విశ్వాసంతో నిలచి నిరాశలో చతికిల బడడం కంటి తెగింపు గుండెనిబ్బరము నిండుగా కల్గియుండేవారు. ఇంటి ఖర్చులు సర్దుకోవాలని తల్లి సబ్బును స్వయంగా తయారుచేసేది. పనులు చేస్తూ భక్తి గీతాలు శ్రావ్యంగాపాడేది ఆపాటల్లో అర్థాలు బిడ్డల హృదయాల్లో బీజాలై విశ్వాసాన్ని నిలిపాయి. ప్రభూ నీతో కొంచెము. మాట్లాడితే చాలా నీతో ఎతైన స్థలాల్లో ఎరిగి పోవాలని ఉంది. విస్తరించిన కృప కోరాను. ప్రతి వాగ్దానం మీద నాపేరు వ్రాసుకున్నాను. అదృశ్యమైన మహిమ నాగదిలో నిండింది. నా బ్రతుకులో నిండింది నోటి మాటలు కాదు. నాహృదయంలో ప్రేమని దేవా నీవే చూస్తావు. ఫ్రాక్లిన్ తల్లి గానీ తండ్రి గానీ పెద్ద కుటుంబ సంరక్షనలో ఏనాడూ సణుగుకోలేదు. పాత ఓకు చెట్టు క్రింద చెల్లి పిల్లలతో పాత అనుభవాల్ని పంచుకొనే ప్రభువే ప్రవచనాత్మకంగా ఫ్రాంక్లిన్ పుట్టుక గూర్చి సవివ రంగా తెల్పారు. సేమ్ నీభార్య గర్భవతి. ఆమె గర్భంలో శిశువు సామాన్యుడు కాడు. అతను గొప్ప బోధకుడై అనేకులను నా చెంతకు నడిపిస్తాడు. భూదిగంతాల్లో సాక్షిగా ఉంటాడు. అనేకుల ఆత్మను మనస్సు శరీరాన్ని సంరక్షిస్తాడు. అద్భుతాలు సూచిక క్రియలు అతని సేవలో అనేకులు చూచి నావైపు ఆకర్షింపబడతారు. ఎందరో తిమోతిలను సిద్ధపరుస్తాడు. ప్రభువు మాటల్ని ఫ్రాంక్లిన్ తండ్రి తల్లి హృదయంలో భద్రపర్చుకొన్నారు. అవి అక్షరాల నెరవేరాయి. సేమ్‌గారి జీవితంలో దైవాభిషేకం గమనించి అనేకులు ఆత్మీయ శారీరక అవసరాలకై వచ్చేవారు. వారిలో పేదలు గొప్పవారు మధ్య తరగతి కుటుంబాలుండేవి. ఒకసారి వారింటికి పెండ్లి కాని జంట విచ్చేసారు వారిద్దరు ఒకగదిలో నిద్రించుటకు సిద్ధపడ్డారు. వివాహ వ్యవస్థపట్ల గౌరవంతో వారిని నిరాకరించాడు. మరొక సారి దయ్యము పట్టిన వ్యక్తిని తెచ్చి ఈ ప్రాంతంలో భూతవైద్యుడెవరు? అని ఎదురు తిరిగిన వ్యక్తిని యేసునామంలో గద్దించాడు. వెంటనే సైతాను శక్తులు దూరమ య్యేవి. ఆత్మాభిషేకంలో నిండి చేయు అద్భుతాలను చూస్తూ సేమ్‌కు పిచ్చి పట్టిందని కొందరు విమర్శించేవారు. దేవునికొరకైన మంచి పిచ్చి వాడినేనని ఎంతో గొప్ప విశ్వాస వీరునిగా ఎంతో గొప్పవిశ్వాస వీరునిగా నిలిచారు. చదువుకోనివాడైన సేమ్ వ్యాపా రంలో ప్రావీణ్యత చూపేవాడు. నల్ల వారింటిని ప్రేమలో దర్శించి వ్యాధులకొరకు స్వస్థత




ప్రార్థనలు చేసేవారు. గొప్ప భక్తునిగా అనేకులు గౌరవించేవారు. ఒకసారి ఒక వ్యక్తికి కేవలము జలుబు చేయగా ప్రార్థన కోరారు. దేవుని శక్తితో వివేచన వరంకల్ల ప్రవచనా త్మకంగా చెప్పినదేమనగా దేవుడు పరలోకానికి త్వరలో ఆహ్వానిస్తున్నారు. సిద్ధపడాలి అని సూటిగా తెల్పారు. అదేరోజు మరొక వ్యక్తి వ్యాధితో బాధపడుచూ డాక్టర్లు తాము చేయగల్గిన చికిత్స లేదు అంటూ ఆశలు వదులుకున్నారు. ప్రార్థించు శక్తి గల సేమ్‌గారిని చేరారు. యేసేబు చెరసాలలో ఇద్దరి గూర్చి చెప్పిన ప్రవచనం నెరవేరినట్లే ఆతర్వాత జలుబు చేసిన వ్యక్తి చనిపోయాడు. వ్యాధి గ్రస్తుడు సంపూర్ణ స్వస్థత పొందాను. దేవుని చిత్తం గ్రహించుటకెవరికీ సాధ్యము కాదు. పసిపిల్లవాని విశ్వాసంతో దేవుని ఒడిలో పవళించాలి ఊరకుండడంలో ఉత్తమత్వము పరికించాలి. ఊరకుండుటయే వారి బలము సేమ్ గారిని దేవుడు అధికంగా ప్రేమించి అసాధారణ అద్భుత ఆత్మాభిషేకాన్ని ఇచ్చారు. ఏస్థలమైనా ప్రార్థనకు వేదికగా ఉండేది. ఒకసారి బ్యాంకు పని మీద వెళ్ళినప్పుడు కార్గ్‌అనే స్నేహితుడు కలిసాడు. అతనికి భయంకరమైన తలనొప్పి వల్ల బాధలో ఉన్నాడు. సెమ్ నాకోసం ప్రార్థించగలవా? అని అడిగిన వెంటనే అందరి సమక్షంలో జేబులో నూనె సీసాను తీసి అతని తలపై చేతులుంచి యేసునామంలో ప్రార్థించాడు. తక్షణం స్వస్థత దొరికింది. జంతువుల పట్ల దయతో ఉండాలని నేర్పాడు. తమ ఇంటిలో నుండు ఆవులు గుఱ్ఱాలు సహయపడేవి. వీటిపై గట్టిగా అరుస్తూ ఉండేవాడు. తండ్రి మరణ పడకచేరినప్పుడు ఆ జాలిగా చూచుట గమనించిన ఆవృద్ధుడు ఆశ్చర్యపడ్డాడు. సేమ్ నేను చేసిన పొరపాటు నీ వెన్నడూ  చేయకు ఆరీతిగా పశ్చాత్తాప పడిన తక్షణం ప్రభువులో నిద్రించాడు. (ఆది : 9:5) ప్రతి జంతువును నరులను విచారణ చేయును. అర్థరాత్రి వేళ ప్రార్థనా సహాయం కోరిననూ విసుగు విరామం లేకున్నను ప్రార్థించి ఇతరులను ప్రేమించేవాడు. సేమ్ తన విజ్ఞాపనలకు గుర్తుగా ప్రార్థనా వేదిక నేర్పరచి రాళ్ళను ఉంచేవారు. త్రాగుబోతుల గూర్చి వారి రక్షణ గూర్చి ప్రార్థింస్తూ ఏఒక్క వ్యక్తి రక్షణ పొందినను ఆవ్యక్తి గుర్తుగా ఒక రాయిని ఉంచే వాడు. తండ్రి ప్రార్థించి వదిలి పెట్టిన ఒక త్రాగుబోతుకై ఫ్రాంక్లిన్ ప్రార్థించగా ఆవృద్ధుడు మరణ పడకపై నుండి అయ్యా ఏ సంఘానికి చెందిన వారు? అని అడుగగా విక్టరీ ప్రార్థనా మందిరము వాల్టైస వారిదే అన్నాడు. సేమ్ చదువుట రానప్పటికీ ప్రభువే బైబిలులో సత్యాలన్నీ బోధించేవారట చదవలేరు వ్రాయలేరు గానీ ఎలా బోధించేవారో విన్న వారంతా ఈ అద్భుతాలకు ఆశ్చర్యపడేవారట ఒకసారి ఆయన పాత ట్రంకు పెట్టిలో 5డాలర్లు ఉంచారట ఆరాత్రి దర్శనంలో ఎందరో ప్రముఖులు జ్ఞానం గలవారు బారులు తీరి తరలి వచ్చుట చూచా రట ప్రభువు గమనిస్తూ వుండగా సేమ్ గారు ప్రశ్నించారట. సేమ్ వీరంతా రాబోవు దినాల్లో డబ్బు కోసం సేవ చేయు బోధకులు వీరే ఆత్మల భారము తేనివారు అని

తెల్లారట. దేవుని వాక్యాన్ని బోధించుటకు దేవుడు నేర్పిన అనుభవాల్లో యూదా ఇస్కరియేతు రాళ్ళ శబ్ధం ఉరిత్రాడు శబ్ధం విన్పించింది. అని చెప్పిన సేమ్ మాటలన్నీ వింతగా ఉండేవట సేమ్‌గారి దర్శనాలు కుమారుడైన ఫ్రాంక్లిన్ గార్కి వివరించేవారట బాబూ ఒకసారి క్రీస్తు కన్పించినప్పుడు 12మంది శిష్యులలో 6మంది ఎడమవైపు నుండగా మధ్యలో క్రీస్తున్నారు. ఎలావున్నారండీ అని ప్రశ్నించగా మెడవరకు జుట్టుతో ఉన్నారు శిష్యులు కూడా అట్లే ఉన్నారు. క్రీస్తు రాకడ పర్యంతము  అశాంతి ఉంటుంది. ఒక వ్యక్తి గుట్టపై నిలిచి కత్తిపట్టు కొని యుండుట చూచాడు. నేను వచ్చు వరకు లోకంలో శాంతి ఉండదు ఎన్నో బోధించేవారట. ఇంటిలో తోట పెంచుటలో కూడా విశ్వాసాన్ని ప్రదర్శించేవారు. ప్రభువు ఒకసారి కన్పించి సేమ్ మీ ఇంటి ప్రక్కవారికి విశ్వాసం అవసరము అది అభివృద్ధి కావాలంటే నీతోటలోనే అద్భుతం చేస్తాను. నీవు పండించు పంటకు చీడపురుగులు రాకుండా భద్రపరుస్తాను. నీవే చూచుకో నీతోటను త్రవ్వి ఎప్పటి వలె బాగు చేసికో ప్రార్ధించు అన్నారట ఆసంవత్సరం ప్రభువు చెప్పినట్లే నీరు కూడా పెట్టలేదట కానీ అద్భుత రీతిగా ప్రతి సంవత్సరము పండిన పంట కంటె 3రెట్లు అధికముగా కాపు కాసిందట అనేకులీ విషయం అద్భుతంగా చూచారట అనేకులీ విషయం అద్భుతంగా చూచారట. దేవుడే నీరు పెట్టారు అని సాక్షమిచ్చిన సేమ్ గార్కి బట్టి దేవునిలో విశ్వాసముంచారట తల్లిదండ్రులలో ఏకత్వం వల్ల భక్తి వల్ల బిడ్డలు భక్తితో ప్రేమతో సమర్ధవంతమైన మానవత్వ విలువలలో పెంచబడ్డాయి. విలువలలో పెంచబడ్డారు. సేమ్‌గారి కుమారుడు కెనడాలో మీటింగులో నుండగా కలవచ్చింది. నాన్న గారి మరణాన్ని చూచాడు. ఆకలలో నాలుగు గదుల ఇల్లు సందడిగా ఉంది. ఎవరో చూడు అని ఆగదికి ఫ్రాంక్లిన్‌ను పంపారు అక్కడ వాళ్ళ నాన్న సేమ్ 33 సంవత్సరాల వయస్సులో నున్నట్లుగా కన్పించారు. ఇంత ఆరోగ్యంగా ఎలా ఉన్నారండీ అని తండ్రిని అడుగగా పరిపూర్ణ ప్రేమతోనే సాధ్యమన్నారు. మరణించిన నాన్నను గూర్చి అమ్మతో తెలుపగా ఆరోజంతా నాతోనే నాన్న గడిపారు బాబు మానాన్న నాకోసం కనిపెడ్తున్నారు. ప్రభువు సన్నిధి ఉంది. మనస్సు నిబ్బరంగా ఉంది. అని అన్నారట కొన్ని రోజుల తర్వాత ఫ్రాంక్లిన్ వాళ్ళ అమ్మగారు. బాబూ నేను ఇంటికి వెళ్ళాలి. అనేవారు అదే దేవుని ఇల్లు పరలోకము నాన్న గారి పరలోకంలో నివసించాలని అమ్మకోరేవారు. ఒకరోజు బాబూ పరలోకంలో నాన్నను చూచాను. ఆయన నన్ను రమ్మని పిలుస్తున్నారు. అయితే చనిపోయిన అందర్నీ చూచాను. ఆపైన పైకి చూస్తు ప్రశాంతంగా ప్రభుని చేరింది. (కోరింథి : 5:8) ఇట్లు ధైర్యం కలిగి ఈ దేహమును విడిచిపెట్టి ప్రభువు నొద్ధ నివసించుటకు ఇష్టపడుచున్నాము. ప్రభువుని ప్రేమించి ఆయన కొరకు  జీవించిన



సేమ్ వాల్టెన్ దంపతులు ధన్యజీవులు జీవిత ద్వారాలు తెరిచి దైవజ్ఞానాన్ని తెరిచి సందేహాలు మరచి ఆసర్వకృపా నిధియైన దేవుని వెంబడిస్తే చేయిపట్టి పరలోక రాజ్యం చేర్చగలరు  హల్లెలూయా.



## 53. అవధులులేని ఆత్మాభిషేకము

**- ఫ్రాంక్లిన్ వాల్టెన్**

(యేషయా : 49:2) తన చేతినీడలో నన్ను దాచియున్నాడు నన్ను మెరుగు పెట్టిన అంబుగా చేసి తన అంబుల పొదిలో మూసిపెట్టియున్నాడు. దేవుడు వాడుకొనే విశ్వాసి విశ్వాసాన్ని చెబోని సందేహాల్ని త్యజించి అసాధ్యాలను సాధ్యం చేసే అద్భుతమైన శక్తిని ధరించి వాక్యంలో ప్రార్ధనలో సహవాసంలో స్థిరపడి అడ్డంకులను చేదిస్తూ అనుదినం క్షణం దేవుని అవధులు లేని ఆత్మాభిషేకాన్ని పొందిసాగిపోవాలి. ఫ్లాంక్లిన్ వార్డెన్‌గారు అర్ధశతాబ్ధంగా అట్లాంటా ప్రాంతంలో దైవ సేవను అద్భుతాలలో కొనసాగిస్తున్నారు. వీరి జన్మవిధము వాగ్దన పూరితమై తనతల్లి గర్భంలో నున్నప్పుడు తండ్రి గొప్ప దైవ జనుడుగాన ప్రవచనం ద్వారా ప్రభువు మాట్లాడారు. నీభార్య గర్భవతి మీ కుమారుడు కారణ జన్ముడు. భూతిగంతాలలో సాక్షిగా నుండి అనేక అద్భుతాలలో అనేకులను నాపాదాల చెంతకు ఆకర్షిస్తాడు. చూడు తల్లిదండ్రుల భక్తి జీవితము అన్యోన్యత ఫ్రాంక్లిన్ జీవితాన్ని గొప్పగా ప్రభావితం చేసింది. బాల్యంలో అద్భుతము ఫ్రాంక్లిన్‌గారు 8నెలల పసిబాలుడుగానుండగా తల్లి పాలిచ్చి పడకపై పరుండబెట్టింది. క్రింద పడిపోకుండా ఆధారమునకు దిండు అడుగునుంచింది. వంటప్రయత్నాలు చేస్తూ వంటగదిలో పరుగెత్తింది. అంతలో ఆపసిబాలుడు దొర్లిపడి ప్రాకుతూ అమ్మను చేరి క్రిందనున్న వేడి చిక్కుడు కాయలు ఉడకబెట్టిన పాత్రపై బోర్లాపడిపోయడు. ఆవేడి పదార్ధమంతా ఒళ్ళంతా అలుముకోగా శరీరం కాలిపోయింది. ఆరాత్రి చనిపోతాడని ఇంటి ప్రక్కవారంతా భావించారు. కానీ తల్లిదండ్రులు నిరీక్షణ గలవరైనందున ప్రక్కఇంటి నల్లని స్త్రీతోడుగా నుండగా ప్రార్ధిస్తూ గడిపారు కుమారుడు జన్మించకమునుపే సువార్త సేవకుడై అనేకుల రక్షణకు కారణజన్ముడని దేవుడు ప్రవచనము తెల్పినందున ఆవాగ్దానంపై ఆధారపడి ఏ మాత్రము సందేహపడలేదు. ఆ అచంచల విశ్వాసము అవిరామ ప్రార్ధనలవల్ల బాలుడు త్వరలో కోలుకున్నాడు. సైతానుకు దైవసేవకులంటే పగతో ఉండి వారి నాశనాన్ని కోరుకుంటాడు. సైతాను శక్తి ఓడిపోయింది. మరొక పర్యాయము సైతాను ఫ్రాంక్లిన్ మరణ ప్రయత్నంగా 2సంవత్సరాల వయస్సులో జబ్బుపడి ఊపిరి అందని రీతిలో నీలిరంగులోకి మారాడు అతని తండ్రి సేమ్‌గారు గాలిలోనికి

తీసికొని వెళ్లి కన్నీటితో ప్రార్థించగా ఊపిరందింది. అన్న అద్భుతాల మధ్య దేవుని అపార ప్రేమను గ్రహించారు. 3వసంవత్సరంలో ఒక రోజు చిన్నారి ఫ్రాంక్లిన్‌ను తీసికొని అడవి ప్రాంతంలో ప్రార్థించడానికి సేమ్‌గారు తీసుకొని వెళ్లారు. గోళీలు ఆడుట తండ్రి భుజంపై ఆనుకొనుట చాలా ఇష్టపడేవాడు. తండ్రి ఆత్మపూర్ణుడై దావీదు వలె నాణ్యమాడుచూ స్తుతించ సాగిన సమయంలో చిన్నారి దగ్గర గోళీలన్నీ పడిపోయాయి. తన కుమారుడికి తెలియక పోయినా అతని ఇష్టం గ్రహించి వెదకి తర్వాత రోజు బాబుకిచ్చారు. దీనిని బట్టి తండ్రికి తనపట్ల శ్రద్ధను బట్టి ఫ్రాంక్లిన్ ఆనందపడ్డాడు. అంతేకాదు ఒంటరి ప్రార్థనలో ఆనందించుట నాట్యమాడుట చెరగని ముద్రగా విశ్వాసం అతనిలో నిలిచింది. సైతాను కనిపెట్టి విశ్వాసిని పూర్తిగా నాశనము చేయకపోవచ్చుగాని విశ్వాసాన్ని సామాన్య జీవితాన్ని చిన్నాభిన్నం చేయాలని తీవ్రంగా ప్రయత్నించగలదు. జగత్తుపునాది వేయబడక పూర్వయే ప్రతి వ్యక్తి జీవితాన్ని నిర్ధేశించగల గొప్ప ప్రతిభ దేవునికే ఉంటుంది. (యిర్మియా : 33:3) మనలను గూర్చిన నిగూఢమైన సంగతులన్నీ ఎరిగినవాడు దేవుడే ఆశక్తిగల దేవుని ప్రణాళికను అడ్డగించుట కేశక్తిచాలదు. (యేషయా : 55:10,11) దేవుని మాటలు వ్యర్థం కావు వర్షము మంచు ఆకాశం నుండి భూమిని చేరి విత్తనాలను మొలకెత్తింపజేస్తుంది. ఫ్రాంక్లిన్‌లో ఆత్మీయ బీజం జీవంతో బలంగా అభివృద్ధి కాసాగింది. విజ్ఞాపన చేయు తండ్రి సేమ్‌గారు ప్రార్థన వేదికనమర్చి వ్యక్తుల గుర్తుగా రాళ్ళుంచి విజ్ఞాపన ఫలితాలు గణించేవారు ఎల్లప్పుడూ ఇంటిలో ప్రార్థనలు జరిగేవి. ప్రతి విశ్రాంతి దినము దైవారాధన తదనం తరము వ్యానులో చుట్టు ప్రక్కల వారిని దర్శించి వాక్యాన్ని బోధించి ప్రార్థించేవారు. రాత్రి వేళల్లో ప్రార్థనలు తప్పేవికాదు. ఫ్రాంక్లిన్ బాల్యంలో సియోను చర్చి ఆవరణంలో గుండ్రని డేరా వేసి ఉజ్జీవ సభలు జరిగేవి బాల్యంలో నేర్చుకున్న పాట దేవుని ప్రేమ అద్భుతమైనది. ఎత్తైనది అందుకోలేనిది లోతైనది చేరలేనిది వెడల్పయినది విశాలమైనది ఆప్రేమ కొలువలేనిది. మారనిది శాశ్వతమైనది. నేడు నల్లమబ్బులు కప్పినా విశ్వాసం ప్రదర్శిస్తే సూర్యుడు వెలుగుతాడు నీ నా బాటల్ని సిద్ధము చేసాడు దేవుడే ఇప్పుడూ ఎప్పుడూ విశ్వాసం విడనాడేదిలేదు. ఫ్రాంక్లిన్ దైవ పిలుపు అందుకొనుట ప్రధమదర్శనము పొందుట తండ్రికి ఫ్రాంక్లిన్ పట్ల దేవుని పిలుపు స్పష్టంగా ఉందని తెలిసిననూ ఏనాడూ నిర్బంద పెట్టలేదు ఫ్రాంక్లిన్ 12వ యేట దేవుని స్వరాన్ని స్పష్టంగా విన్నాడు. ఫ్రాంక్లిన్ నిన్ను దేవుని వాక్యపరిచర్య చేయుటకే పిలిచాను. తనను వెంబడించాలని సూచిస్తూ దర్శనము ద్వారా తన సేవాభారము స్పష్టీకరించారు. ప్రార్థించే ఫ్రాంక్లిన్ పై ఆకాశమునకు ఆత్మలోకొని పోబడ్డాడు. ఆఎత్తైన స్థలము నుండి క్రిందికి చూస్తూ ఉండగా సర్వప్రపంచము స్పష్టంగా కన్పించింది. ఫ్రాంక్లిన్ నీవు భూదింగములో నున్న ప్రజలకు నా సువార్తను బోధించాలి ఈ మాటల్ని తన



జీవితాంతము గుర్తుపెట్టుకొని ఆవాగ్దానాన్ని స్థిరపరచుయున్నాడు. సైతాను ఆటంక పర్చుట తప్పలేదు. సేవకై పిలిచిన దేవుని చేతిలో తన చేయిని ఉంచి ప్రతి అడుగు స్థిరపర్చు దేవునిపై అనుక్షణమూ ఆధారపడుటకు నేర్చుకున్నాడు. అదే సత్ఫలితాలలో సేవ కొనసాగించు ధన్యతనిచ్చంది. అతి శ్రేష్టమైన విలువైన వాగ్దానాల మీద బోర్లాగాపడి పోయి వాటి విశ్వం అంతటిని కౌగిలించుకుంటే అవన్నీ మనమే ఫ్రాంక్లిన్ అనుభవంతో కొద్ది విశ్వాసము మన హృదయాలను పరలోకానికి తీసికొని వెళ్ళగల్గితే గొప్పవిశ్వాసం కల్గి ఉంటే పరలోకమే మన హృదయాల్లోకి ఎగిరివచ్చి నిలిచియుండుట ఫ్రాంక్లిన్ తరుచుగాతన బాల్యంలో అనుభవించిన పేదరికాన్ని గుర్తుంచుకొనేవాడు. కాళ్లకు సరియైన బూట్లుండేవి కాదు. అడవిలో కుందేళ్లను పట్టి అమ్మి దానితో వచ్చిన సొమ్ములో బట్టలు చెప్పులు కొనుక్కోనేవాడు. గవర్నమెంటువారు ఉచితంగా అందించే వస్తువులు పొందేవాడు. డబ్బులేక 1సంవత్సరం స్కూలు మానివేసాడు. గాలేగారు ఫ్రాంక్లిన్ పరిస్థితి గ్రహించి సహాయపడేవారు. దేవునికి గాలేగారికి తప్ప తన పేదరికం గూర్చి మరెవరికీ తెలియదు పేదరికమంటే అసహ్యాపడేవాడు. స్కూల్లో తోటి విద్యార్ధులు చులకనగా చూచేవారు. ఫ్రాంక్లిన్ దృష్టిలో సర్వశక్తి మంతుడైన దేవుడు అతని నాన్న పక్షంగా ఉన్నాడని దేవుని స్వరం వినేభాగ్యశాలియని అట్టి ధన్యత అందరికీ రాదని ఈ విషయాలు హేళన చేసేవారికి తెలియదని మనస్సులోనే సంతోషిస్తూ ధైర్యంగా గడిపేవాడు యవ్వన ప్రాయంలో పేదరికం తన దరిచేరగా అన్నంత గొప్పవాడిగా జీవించికార్లు బట్టలు, ఇళ్ళు, ఇవన్నీ అనుభవించాలని ఉత్సాహపడేవాడు. క్రమంగా దేవునికివ్వవలసిన ప్రధమ స్థానాన్ని రెండవ స్థానానికి మార్చాడు 14వ ఏట చదువు ఆపి పనిచేసి డబ్బు గడించాలని తపించాడు. చుట్టు ప్రక్క వారింట్లో గడ్డికోయుట ద్వారా డబ్బులు సంపాదించేవాడు ఆతర్వాత బిల్డింగు నిర్మాణంలో నీళ్ళు అందించుట క్రమంగా తాపీపని వారిని తనిఖీ చేయు స్థాయికి ఎదిగాడు. పని పట్ల శ్రద్ధ ఉండేది వడ్రంగి పని నేర్చుకొన్నాడు. చిన్న వయస్సులో ఇంటి నిర్మాణం చేయుటలో నేర్పు కనపరచేవాడు. అతనికి మార్చి ఫిక్స్ ఇట్ ఏదేనా అమర్చే వాడు అని పేరు వచ్చింది. క్రమంగా వారి నాన్న పనిచేసే పెద్ద సంస్థలో అధికారిగా గొప్పస్థాయికి ఎదిగాడు. ఆసంస్థ యజమాని హ్యూవేగారు నాస్థికుడు నాన్నగారు సేమ్ చేతులెత్తి భక్తితో ప్రార్థించుట నచ్చేదికాదు. చిరాకుపడి పనివేళలో ప్రార్థన తగదనే నెపంతో ఉద్యోగం తీసివేసారు. ఫ్రాంక్లిన్ పరిస్థితి గమనించి నచ్చజెప్పి తన వద్ద పనికి స్థిరపర్చాడు. యజమాని వీరికి దూరంగా ఉండి శ్రమ తప్పించాడు. దేవుని సేవకై పిలుపు ఫ్రాంక్లిన్ లోకంలో రాజీపడి జీవించుట దేవునికి చిత్తం కాదని గ్రహించునట్లు రెండవ సారి దర్శన మిచ్చినిలదీసి ప్రశ్నించారు. నీవే మాత్రము ఈ వ్యాపారం ఉద్యోగంలో రాజీపడరాదు. సంపూర్ణ సేవ కొనసాగించు బాధ్యత నీపై ఉంది.

ఫ్రాంక్లిన్ కాస్త గ్రహించాడు. 1950 సంవత్సరంలో 750వేలడాలర్ల యజమాని ఫ్రాంక్లిన్ మంచితనం చూచి పెంచు కోవాలని ఆస్థి అప్పచెప్పాలని ఆశించాడు. ఫ్రాంక్లిన్ డబ్బు హూవా అంతా నిరకరించాడు. తండ్రి సేమ్ ఫ్రాంక్లిన్‌పై కోపం వచ్చింది. కాని వారి ప్రేమ సాక్ష జీవితాన్ని గ్రహించి క్రీస్తు ప్రేమకు ఆకర్షితుడై గ్రహించి ఫ్రాంక్లిన్ దైవ సేవలో సమకారాన్నందించాడు. ఆతర్వాత మరణించిన ధనికుని గూర్చి చాలా ప్రేమగా ఫ్యూనరల్ సందేశమిచ్చాడు. తోబుట్టువులపై ప్రేమ గల ఫ్రాంక్లిన్ ఒక అన్నయ్య హోవర్ట్ ఫ్రాంక్లిన్ పట్ల శ్రద్ధ తీసుకొనేవాడు ఒకసారి వాళ్ళ అన్నయ్య పొలము పనిచేస్తూ నాన్న గారితో అన్నదమ్ములిద్దరూ వ్యానులో ప్రయాణం చేయగా తల్లక్రిందులైన వ్యాను క్రింద అన్నయ్య పడగా తల చిదికింది. మెదడు దెబ్బతిన్నది. తండ్రి అద్భుత స్వస్థతా వరం ద్వారా డాక్టర్ల పరిచర్య ద్వారా కోలుకున్నాడు. ఫ్రాంక్లిన్ కారు కొనిపెట్టి ఉద్యోగమిప్పించి సహాయపడ్డాడు. మైరా అనే అమ్మాయిని అన్నయ్య వివాహమాడాడు. అన్నదమ్ములిద్దరూ కొంతకాలము సేవలో నున్నారు.

**తమ్ముడు జాన్ మరణమునుండి జీవములోనికి వచ్చిన అద్భుతము** :

అతనికి కూడా కారు ప్రమాదంలో తల చిదికి పోయింది. ఎమ్రితల ఆస్పత్రిలో చికిత్స జరిగింది. ఆపరేషన్ చేయు సమయంలో మరణించాడు తలపై బట్ట కప్పారు అంతలో వాళ్ళ నాన్న సేమ్ స్నానాలగది చేరి దుఃఖించి ప్రార్థించారు. ఆత్మవశుడై తలపై దుప్పటి తొలగించి ఫ్రాంక్లిన్ చూస్తూ ఉండగానే యేసు నామమున ప్రార్థించగా జాన్ అకస్మాత్తుగా లేచాడు. బ్రతికాడు. తన జీవితంలో వాళ్ళ నాన్న చేసిన అద్భుతాలలో ముఖ్యమైన సంఘటనకు తనే ప్రత్యక్ష సాక్షినని నేడు సాక్షమిస్తున్నాడు. క్రీస్తు చెప్పిన మాట సత్యమైనది. నా కంటె గొప్ప కార్యాలు మీరు చేస్తారు. యవ్వనారంభంలో స్వంత ఇష్టం మీద ఆర్మీలో చేరాడు. తనకు 19 సంవత్సరాలు దేవుని చిత్తమునకు వ్యతిరేఖ దిశలో పయనస్నేయోనాను వారి మరల్చిన రీతిగా ప్రతి విశ్వాసిని మార్చి తను కోరిన పని చేయుంచుటలో మన దేవుడు నేర్పరిమైయున్నాడు. ఆర్మీచేరాలని ఆశించి స్వంత చిత్తంతో వెళ్ళాడు ఆర్మీకాల్పులలో ఫ్రాంక్లిన్ నడుము క్రింది భాగంలో కాల్పుల ప్రభావం వల్ల మచ్చలు చేతి వ్రేళ్ళు మెలికలు పడిపోయాయి మిలటరీ నుండి తొలగించారు. కండ్లు దెబ్బతిన్నాయి. తండ్రి ప్రార్ధనలో కండ్లు స్వస్థత పొందాయి. వెంటనే దేవుని హస్తం తనను సేవకై ఆకర్షించుట తనుత్వర పడిచేదుని, చిత్తాన్ని వ్యతిరేఖించుట గ్రహించాడు. సైతాను మరణం కోరాడుగాని దేవుడు బ్రతికించి స్వస్థపర్చి ఆర్మీలో యేసు గూర్చి చెప్పుట ఆరంభించాడు. నమ్మకంతో పని చేసేవాడు కనుక ఒకరోజు తనను పరిక్షించాలని అధికారులు ఒంటరిగా నున్న ఫ్రాంక్లిన్‌ను ప్రశ్నించారు. ఓ సైనికుడా నీపనేమి? నాకీ రోజు పనిలేదండి అన్నాడు. వారు ఆర్మీ ఆఫీసర్లు అని సెల్యూట్



చేయకపోవుట నాకు పని లేదని చెప్పకూడదట వెంటనే వారు నీవు సైనికుడిగా పనికిరాదని గుర్తింపుకార్డు ఉంది. కనుక రాత్రంతా నిద్రమాని మిగిలిన సైనికులకు తనికీ చేయాలన్నారు. ఆ తర్వాత రోజు గడ్డికోయమని మిషనందించారు. చాలా భారమైనపనులు ఓర్పుతో చేయుట ఏకాంత ప్రార్ధనను చూచి తోటి సైనికులు ప్రార్ధన కోరేవారు ప్రభువును ఆశ్రయించి శ్రద్ధగా ప్రార్ధిస్తూ ప్రభువా నన్నీ బందీ జీవితం నుండి విడిపిస్తే నిన్ను సేవిస్తాను అన్నాడు. త్వరలో విడుదల పొందాడు. కానీ లోకాశలు తనను పూర్తిగా వదల లేదు. ప్రతి భావంతుడిగా ఇళ్ళు కట్టు పనిలో నేర్పరిగా మంచి ఇల్లు కొనుక్కొని 50మంది పని వారితో ఇళ్ళు కట్టు కాంట్రాక్టులో డబ్బు పొందాడు. మరలా గొప్ప ప్రమాదము ఎదుర్కొన్నాడు. ఒకరోజు ట్రక్కుప్రమాదంలో మొత్తము బరువు ఫ్రాంక్లిన్‌పై పడగా ఆస్పత్రికి తరలించారు మరలా మూడవసారి ప్రభువు మెల్లగా పడక చేరి మృదుమధుర స్వరంతో ఫ్రాంక్లిన్ ఇప్పటికి మూడుసార్లు నాతో వాగ్దానముచేసి సేవ చేయునన్న మాట నిలబెట్టుకోలేదు నీ సేవ నాకుకావాలి. వెంటనే పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. తన పరిస్థితి చూచిన డాక్టరు వార్‌లాక్ ఫ్రాంక్లిన్ 6నెలలలో మరణిస్తాడన్నాడు. డాక్టరుగారు ఫ్రాంక్లిన్ మనస్సు ఆనందంగా ఉంచుటకు ఫ్లొరిడా వంటి ప్రాంతాలు దర్శించాలని సలహాఇచ్చారు. ఒంటరిగా ఉండాలంటే మరణభయం బాధించేది ఎడమచేయి నీలిరంగుగా మారింది. గుండె నీర్సమయింది. అప్పటికే వాళ్ళనాన్న సేమ్‌గారు కొందరు ప్రముఖులతో ఒక సంఘం ఏర్పరచగా మిడ్‌వే చర్చి ఆఫ్ గార్డ్ ఆసంఘంలో ప్రముఖులు కాల్విన్ కారలి, సిస్టర్ మిన్ని, లీ కార్లీ, సిస్టర్ మెర్జీస్మిత్ వీరంతా రోగిగానున్న ఫ్రాంక్లిన్‌ను వంతుల వారిగా చూచుకొనే వారు ఒకరోజు ఇంట్లో నున్న ఫ్రాంక్లిన్ ఎవరికీ చెప్పకుండా దగ్గరలో నున్న గ్లాడ్ టైడింగ్ టెండర్ దగ్గర ప్రార్ధన జరుగుచున్నదని తెలిసి ట్రక్కుతో ఒక్క చేతితో నడిపుచూ వెళ్ళి పోయాడు. గుండె ఆగిపోయిందా అనిపించింది. పాస్టరుగారి ఫ్రాంక్లిన్ స్థితి చూచి అందరినీ హెచ్చరించి ప్రార్థించాలి అన్నాడు. అందరూ చుట్టూ గుండ్రంగా చేరారు. పాస్టరు గారితో పాటు ఆర్లిన్ కెల్లి పియోనా వాయించే స్త్రీ తక్షణం చేతితో గుండపై తాకి ఆత్మాభిషేకంలో ప్రర్థించగా దేవుడు దర్శించాడు. వెంటనే అగ్ని రూపం ద్రవంగా మారి నడినెత్తి నుండి కాలివరకు ఆవరించింది. గుండె చప్పుడు క్షణం ఆగింది. చనిపోయాడని ఆలోచిస్తున్న పాస్టరు సాండర్స్‌గారు హల్లెలూయా దేవునికే స్తుతి అని అరిచారు అంతా తేరి చూడగా ఆనందంగా ఆరోగ్యంగా తీస్తున్న ఫ్రాంక్లిన్ అద్భుత స్వస్థత అందరిని అత్యానంద భరతుల్ని చేసింది. ఫ్రాంక్లిన్ ఆక్షణంలో రక్షణానుభవాన్ని మరలా పొంది నూతన ఉత్సాహంతో రక్షణ నిశ్చయతను పొంది విశ్వాసంలో స్థిరపడ్డాడు. సైతానును ధైర్యంగా ఎదురించుట నేర్చుకున్నాడు పూర్తిగా లోకాశలు వదలలేక పోయాడు. భాగస్వామిలో పరిచయం ఒక

రోజు హాలులో డాన్స్ జరిగే స్థలంలో ఒకమ్మాయిని నాతో డాన్స్ చేస్తావా అనిఅడిగాడు నాకు చేతకాదంది. ఆమె క్రీస్తు గూర్చి విశ్వాస ప్రేమలు సువార్త వివరంగా బోధించింది. ఆతర్వాత వారం కూడా అదే స్థలంలో కలిసారు ఆమె సండేస్కూలు ఉపాధ్యాయిని 3ఆమె తనపిన్నికి తోడుగా వచ్చింది. ఫ్రాంక్లిన్‌తో సూటిగా మాట్లాడుతూ డాన్సు స్థలాల్లో నిలుచుట దేవునికిష్టం లేదు అంది అదే రాత్రి పెద్ద అగాధంలో నరకంలో పడిపోతున్నట్లు కన్పించి ఫ్రాంక్లిన్ పెద్దగా అరిచాడు. (యేషయా : 59:1) రక్షింపనేరక యుండునట్లు యేహువా హస్తం కురచకాలేదు మీ పాపాలే అడ్డుగా వస్తున్నవి. నరకం చూచుట నిజమైన అనుభవంగా ఫ్రాంక్లిన్ సాక్షమిచ్చాడు. క్రమంగా సంతృప్తి కల్గియుండుటకు నేర్చుకున్నాడు. చాలా కాలంగా దేవుని చిత్తాన్ని దూరం చేసుకున్నానని గ్రహించి సాండర్స్ పాస్టరుగారిని సంప్రతించి సేవ చేయాలనే ఆశను గూర్చి తెల్పాడు. అప్పటి వరకు చేసే ఇళ్లకాంట్రాక్టు పని అన్నయ్యకు అప్పజెప్పి యవ్వనస్తుల పాస్టరుగా 45 మందికి సేవ చేయుట ఆరంభించాడు. విధేయత ఆత్మానుభవాల్ని ఆత్మాభిషేకాన్నిస్తుంని గ్రహించాడు. ఫ్రాంక్లిన్ ఆరంభ సేవలో సేమ్‌బాక్‌గారి పరిచయం వారి గొప్ప విశ్వాసంతో కూడిన ప్రసంగాలు ఉత్తేజపర్చాయి. ఆరోజు ప్రత్యేక ప్రార్ధనలో ఆత్మీయ అన్యభాషలతో మాట్లాడు ఆత్మనింపుదలపొంది పరమానంధభరితుడయ్యాడు. ఒక రోజు ఉజ్జీవ సభలలో ఫ్రాంక్లిన్ ప్రసంగాన్ని సిద్ధపర్చారు. ఒక ఆదివారం ఇప్పుడు నీకు అవకాశమిస్తున్నామన్నారు. గంభీరంగా దేవుడిచ్చిన వాక్యాన్నందించాడు. దేవుని వాక్యం హృదయాల్లో హత్తుకుపోవాలి. ఆత్మలు రక్షింపబడాలి. డబ్బు ఘనతకు ప్రాధాన్యత నివ్వరాదు. దేవుని రాజ్యం నీతిలో నిండాలి పవిత్రతతో కూడినదైనప్పుడు అద్భుతాలు స్వస్థతలు జరుగుతాయి. ఫ్రాంక్లిన్ ప్రసంగించు ముందు రాత్రి ప్రభువు తన పడకగదిలో దర్శించారు. తెల్లని దేవదూత కన్పించింది. బైబీలు తెరువబడి ఉంది. (తీతు : 2:11) దేవుని కృప వారందరిపై నిలిచింది. అతని శరీరం పూర్తిగా ఆరోగ్యంగా లేదు దేవుడు బోధించుటకు వాక్యము నందించారు. కేవలము 16 నిమిషాలు బోధించగా గొప్పగా పరిశుద్ధాత్మ నిండుగా ఆవరించింది. దేవుడు అతని ప్రధమ ప్రసంగాన్ని అంగీకరించారు. గొప్ప భక్తులతో ప్రాంక్లిన్ సహవాసం దేవుని కృపవల్ల సంపూర్ణ సేవలో ప్రవేశించిన ఫ్రాంక్లిన్ జీవితంలో ఆత్మీయంగా గొప్ప ప్రభావాన్ని చూపిన భక్తుడు ప్రవచనాత్మ పూర్ణుడైన రెవరెండ్ బాబ్‌కోల్‌గారు బాబ్‌కోల్‌గారు అట్లాంటాలో మారుమూల పనిచేస్తున్నారు. దక్షణ బాప్తిస్టు సంఘంలో శక్తిగల ప్రసంగీకుడు గొప్పధనికుడు 6జండాలున్న ప్రాంతం వారి స్వంతమే క్రీస్తును ప్రేమిస్తూ కట్టు బట్టలతో కాళ్లకు సరియైన చెప్పులు లేని వాడిగా పేదరికాన్ని కోరుకున్నాడు. గొప్ప త్యాగమూర్తి ఒక ప్రార్ధనా సమావేశంలో మారుమూలనున్న



ఫ్రాంక్లిన్‌ను చూచి మన వినికిడిలో ఒక చిన్న దైవసేవకుడున్నాడు. అతనికి గొప్పదైవ జ్ఞానాన్ని వివేకాన్ని ఆత్మీయవరాలను దేవుడు ఇవ్వదలిచారు. ప్రతి హృదయంతో సూటిగా మాట్లాడు ప్రజ్ఞాశాలిగా మారగలడు దేవుడే చేయిపట్టి ఆయన సేవను అభివృద్ధి చేయ దలచారు. హల్లెలూయా అని చెప్పిన మాటల్ని వినిలేచి నిలబడ్డాడు ఆక్షణంలో దైవవరాలు పనిచేయుట ప్రారంభించగా అదే మీటింగులో నున్న ఒక వ్యక్తి హృదయాలోచనలు దేవుడు బయలు పర్చాడు. ఆవ్యక్తి పరుగునవచ్చి తన జీవితాన్ని సేవకు సమర్పించాడు. రెండవ వ్యక్తి ఒక  స్త్రీనుద్దేశించి వాక్య సందేశానందించాడు. కోల్‌గారి సమక్షంలో ప్రప్రధమంగా ఆత్మీయవరాల ప్రత్యేక్షత జరిగింది. ఫ్రాంక్లిన్ సేవలో గొప్ప, పేద, వృద్ధులు పడుచువారు వీరందరి వృద్ధులు పడుచువారు వీరందిరి హృదయాల్లో చనలన్నీ బహిరంగంగా తెలియజేయువిధం కొందరు ఆక్షేపించేవారు. కోల్‌గారి వద్ద సేవలో మెళుకువలన్నీ నేర్చుకోవాలని ఆశించి ఆయన్ని చేరాడు. ఇళ్ళు ఎన్నెయే కట్టగలవు గాని దేవుని రాజ్యాన్ని కట్టుటతెలుసా? ఈ రీతిగా గొప్ప ఆత్మీయ సత్యాలన్నీ ఒకేరోజు 3గంటలు ఏకధాటిగా ఇచ్చిన సలహాలన్నీ ఎన్నడూ మర్చిపోలేదు. ఆత్మీయవరాల అనుభవాలు ప్రతి వ్యక్తిలో లోపాలు సరిచేసి కోవలసినదిగా హెచ్చరించగా వారిలో స్వస్థతలు జరిగేయి. ఒక పాస్టరుగారిని తన ప్రవర్తన విషయం జాగ్రత్తపడమని శోధన జయించాలని తెల్పారు. ఒక సంఘస్తుడు ఇంటిలో లేని సమయంలో ఆ ఇల్లు దర్శించుట వల్ల అతని భార్యతో శోధన రావచ్చునని జాగ్రత్తగా మెలగాలని తెల్పాడు. ఈ విషయం బహిరంగంగా తెల్పుట ఆహ్వానించుటకు సంశయించేవారు. సైతాను పట్టు శోధనను లక్ష్య పెట్టక క్రీస్తు వైపు చూస్తూ సాగిపోయాడు. ఆతర్వాత 20సంవత్సరాలకు ఆపాస్టరు చేతులు పట్టుకొని కృతజ్ఞత తెల్పాడు. నీ జ్ఞానాత్మ ద్వారా నా శోధనన తప్పించుకోగల్గాను నా సేవకు కాపాడావని కృత తప్పించుకోగల్గాను నా సేవకు కాపాడావని కృతజ్ఞత తెల్పాడు. ఆత్మీయ సహకారాన్నందించిన మరొక వ్యకి అతను ఫ్రాంక్లిన్ సోదరునికి మామగారు గతంలో డ్యాన్సు హాలలో కన్పించి క్రీస్తుగూర్చి బోధించిన యువతి పేరు కారలీన్ 4 పూర్తి సంవత్సరాల తర్వాత ఒక సారి దర్శనంలో ప్రభువు బహుజన సమూహాల్ని చూపాడు. గతంలో తనుతో డాన్సు చేసిన యువతి కన్పించింది. సరిగ్గా గుర్తించలేక పోయాడు. ప్రభువా ఇదియేమి? అని అడిగాడు ఆమెయే నీకు కాబోవు భార్య ఆమె అందరివంటిది కాదు. నీ ఆశయాలలో పూర్తిగా సహకరించేతోడు నీవు దయ్యాలను విదిలించు నప్పుడు రోగులను స్వస్థపర్చు వేళల్లో నీకు అండగా ఉండి ప్రార్ధించగలదు నీవు ఎదుర్కొనే యుద్ధాలలో నీకు మంచి సహకారి నీకోసం తలవంచి ప్రార్ధించుట నీవు ఇప్పుడే చూస్తావు. నీవు నాసేవలో ఆమెలో దివ్యంగా సాగిపోతావు అన్నారు. కొంతకాలానికి కారొలీనాలో వివాహ నిర్ణయమేయింది. ఆమె శ్రావ్యంగా పాటలు పాడేది. కెంటకీ ఉజ్జీవ

కూటం గూర్చిన దర్శనము ఒక రాత్రి ప్రయాణంలో ఫ్రాంక్లిన్ ఒక దర్శనాన్ని చూచాడు. బాబ్‌కోల్ ధనికుడేగానీ త్యాగంతో సేవ చేయుభక్తుడు ముందుగా కెంటకీ దర్శించి ఆతర్వాత ఫ్రాంక్లిన్‌ను ఆహ్వానించాడు. ఫాంక్లిన్ దర్శనంలో చిన్న స్కూలు బిల్డింగులో వసతి ఏర్పాటు చేసినట్లు చూచాడు. ఒక కుటుంబము అతిథ్యమిచ్చారు. వారికిద్దరు అమ్మాయిలు ఆతర్వాత ఆదివారం ఆ స్థలానిదర్శించగా సుపరిచితంగా కన్పించింది. స్త్రీని ఇద్దరికుమార్తెలను దర్శనంలో చూచినట్లు కోల్‌గారు పరీక్షపెట్టారు. ఒకే వయస్సున్న కొందరి బాలికలును గుంపుగా పిలిచి ఎవరిని చూచారో దర్శనంలో చెప్పగలరా? వెంటనే ఇద్దరిపాపలను చూపించాడు మీరు దర్శించిన గది ఇదే అది అని ఆ స్త్రీ అడిగింది. లేదు కొద్దిగా మారింది అన్నాడు గతవారమే పడక గదిలో మంచం స్థానం మార్చాను అన్నది. ఈ రీతిగా అద్భుతాల ద్వారా దేవుడు ఫ్రాంక్లిన్ సేవను స్థిరపర్చారు. కోల్‌గారి సహకారంతో గొప్ప ఉజ్జీవసజలను జయకరంగా నిర్వహించారు. సాండర్స్ పాస్టరు గారి చర్చిలో స్వస్థత పొందిన స్థలంలో కారొలీనాతో వివాహం వైభవంగా జరిగింది. హనీమూను బదులు ఉజ్జీవసభలకు హాజరయ్యారు. సేవ చేస్తున్న స్థలంలో ఫ్లొరిడాలో జరిగిన సభలపట్ల శ్రద్ధతో నున్న ఫ్రాంక్లిన్‌ను గూర్చి కొత్త పెళ్లి కూతురిగా సణగలేదని ఆయన సంతోషించాడు. ఫ్రాంక్లిన్ సేవలో అద్భుత స్వస్థతలు ఆరంభమయ్యాయి. ఒక బాలుడు కాళ్ళు 8అంగుళాల తేడాతో కుంటితనము ఒక కాలుసన్న బడినరీతితో ప్రత్యేక బూట్లు ధరించాడు ప్రార్థన ద్వారా స్వస్థత జరుగబోతుంది. మీ అబ్బాయికి రెండూ ఒకేసైజు బూట్లురేపుకొని ప్రార్థనకు రండి క్రీస్తు స్వస్థపర్చును అని సవాలు చేసాడు. అందరూ చూచుచుండగా కాలు పెరిగింది. పరుగెత్తి గెంతుచున్న బాలేపి చూస్తు కేకలు స్తుతి గానాలతో స్తుతించారు. కెనడాలో సభలు దివ్యంగా సాగాయి. కుమార్తె జననం గూర్చి ప్రభువు వివరణ ప్రభువు ఫ్రాంక్లిన్ దర్శనములో నీ భార్యకు కుమార్తె కల్గుతుంది ఆమె పేరు న్యూయాన్ సెప్టెంబరు నాల్గవ తేదీ 4,5 గంటల ప్రాంతంలో సుఖప్రసవము కల్గుతుంది. ఆపాప 7టన్నుల బరువు కల్గిఉంటుంది. అని ఇంటికి తెలియజేయగా ముందుగా అత్తగారు నమ్మింది. ఆతర్వాత డాక్టరును సంప్రదించగా ఇంకా ప్రవసానికి సమయముంది. అన్నారు. రెండు వారాలు సమయం చెప్పిన డాక్టరుకు దేవుడు దర్శనములో ఫ్రాంక్లిన్ చెప్పిన సమయమే సరియైనది. అది నా నిర్ణయమని తెల్పాడు. దేవుడు తన బిడ్డల పట్ల నడిపించే నిర్ణయాలు అద్భుతాలే సరిగ్గా ఇదే సరిగ్గా ఇవే వివరాలలోనే పాప ఆసమయంలో పుట్టి అందరినీ ఆశ్చర్యపడునట్లు ప్రభువు కృప చూపారు. రెండవ సంతానం అబ్బాయి కావాలంటే మరలా తెరెసా అనే అమ్మాయి పుట్టింది. ఆమె గూర్చి దర్శనమిచ్చాడు. నల్లని జుట్టులో చూచాడు. పెద్దమ్మాయి నెవానా ప్రత్యేకమైన బిడ్డగా ప్రత్యేక ఉద్దేశ్యములో పెరిగి భక్తిగల



సేవకుని పెండ్లాడుతుందని ప్రభువు తెల్పారు. పెద్దమ్మాయికి 15సంవత్సరాలు చిన్నమ్మాయికి 9సంవత్సరాల వయస్సులో ప్రభువు దర్శనమిచ్చారు. 2సంవత్సరాల బాలుడు తోటలో ఆటలాడు నట్లుగా చూచాడు. దేవుడు అబద్ధమాడుటకు నరుడుకాడు. ఫ్రాంక్లిన్ జూనియర్ అని పేరు పెట్టారు. నేడు గొప్ప దైవసేవకులుగా బిడ్డలందరితో అద్భుతసేవ కొనసాగిస్తున్నారు. ఫ్రాంక్లిన్ నాన్న గారి జీవితం అతని జీవితం అద్భుతాల నిలయాలు ఫ్రాంక్లిన్ జీవితంలో మరపురాని ప్రమాదానుభవం ఎదుర్కొన్నారు. సుచన క్రియలు అద్భుతాలు ఫ్రాంక్లిన్ జూనియర్ బాల్యంలో బాంబుప్రేలి పొగతో ఊపిరిసలపనప్పుడు తండ్రి ప్రార్థించి రక్షించుకున్నారు. మరొక సారి ఫ్రాంక్లిన్ నదిలో స్నానం చేస్తూ అలలలో చిక్కుకున్నాడు. దేవుడే కాపాడారు ఫ్రాంక్లిన్ నాన్నగారు కూడా ఎన్నో అద్భుతాలు చేసేవారు ఒక స్త్రీ మెడపై పెద్ద గడ్డతో మీటింగుకైవచ్చింది. ఓరలు రాబర్టుగారు అతిథిగా వచ్చి ఆకణిత కళ్ళుమూసి తాకగా అద్భుతంగా మాయమయింది. ఈ అద్భుతం నాన్న గారి అద్భుతాలకు భిన్నంగా ఉన్నను ప్రభువు శక్తిని బట్టి ఆశ్చర్యపడ్డాడు. వాళ్ళంతా ఏడుగురు కలిసి బాల్యంలో గదిలో పరుండగా కరెంటు షాకు తగిలె ఫ్రాంక్లిన్ తల్లి చనిపోవుట ఫ్రాంక్లిన్ స్పష్టంగా చూచాడు. ప్రక్కనే వున్న ఫ్రాంక్లిన్ కూడా పక్షవాతం వల్ల కూలబడ్డాడు. డాక్టర్లు దగ్గర్లో లేరు అమ్మగర్భవతిగా ఉంది. వెంటనే సేమ్‌గారు తల్లి తలను ఒడిలో పెట్టుకొని ఏడుస్తూ బిగ్గరిగా ప్రార్థించారు. తల్లిలో చలనం కల్గింది. ప్రభూ నాకు నాభార్య కావాలి. నీవే నాకు తోడునిచ్చావు నా బిడ్డలను సంరక్షించడానికి ఆమె నాకు అవసరం ఆయన కన్నీరు ఆమె చెంపలపై పడింది. అమ్మ లేచి కూర్చుంది. దీనికి ఫ్రాంక్లిన్ ప్రత్యేక్ష సాక్షి వింతైన కలల ద్వారా ఎన్నో అనుభవాలు ప్రభువు తెల్పురీతి ఆశ్చర్యం కల్గించేయి ఒక దర్శనంలో ఒక స్త్రీ ముందుభాగం భక్తి గల స్త్రీవలె వస్త్రధారణగా ఉంది. వెనుక భాగం చాలా అసభ్యంగా ఉంది. మోసంగా కపటంగా అనేకులుంటారని దేవుడు వివరించారు. ఎందరో డబ్బు ఖర్చుపెట్టి టివిలో ప్రవేశపెడ్తామని మిలియన్ల వ్యాపారం చేయవచ్చని ప్రలోభపెట్టారు. డబ్బు కోసం ఏనాడూ ఆశించలేదు మనుష్యుల నిర్ణయాలు కాదు దేవుడే నిర్ణయించి నడిపించిన సేవనాకు చాలనేవాడు. 2003 సంవత్సరం సెప్టెంబరు 6వతేదీ ఫ్రాంక్లిన్ ఉదయాన్నే లేచి అల్పాహారానికి కనిపెట్లే వేళలో దేవుని స్తుతిస్తూ నన్ను పట్టించినందు వల్లనే దేవుని ప్రేమ కనుక్కొన్నాను కదా! అని స్తుతించాడు. ఆవెనువెంటనే స్నానాల గదికి వెళ్ళాడు. రక్తప్రవాహం చూచి భార్య ఆస్పత్రికి తరలించింది. డాక్టరుగారు పాస్టరు గారు ఎమర్జెన్సీకి వచ్చారు. పూర్తి 21 రోజులు కోమాలో నున్నారు ఫ్రాంక్లిన్ గారి జీవితంలో 21రోజుల్లో దేవుడు చూపిన అద్భుత దర్శనాలు ఆశ్చర్యపడేలా చేస్తాయి. అసాధారణ దర్శనం ఒక వంలెన చూచాడు. ఒక స్త్రీ కన్పించింది. ఎందరో చనిపోయిన వ్యక్తులను చూచాడు భూలోకంలో వారుకూడా

కన్పించారు. పసితనంలో చేపలు పట్టురోజులు కన్పించాలి. ఆతర్వాత రోజుల్లో లెసా అనే స్త్రీకి కలవచ్చిందంట కలలో ఫ్రాంక్లిన్ తలపై చేయిఉంచి ప్రార్థించారట. ప్రభువు పరలోకాన్ని నరకాన్ని కూడా స్పష్టంగా చూపించారు హిట్లరు వంటి వ్యక్తులు కన్పించారట పరలోకం కేవలము ఆవలి ప్రక్క ప్రాంతమే ఎన్నుకొనబడిన వధువుకై సిద్ధపరచుచున్న భవనాల దృశ్యము. ఆదేశం చేరాలని ఆశించాడు కానీ కాస్త కనిపెట్టు అని ప్రభువు తెల్పారు. ఆతర్వాత బ్రతికించి అందర్ని ఆశ్చర్యపరిచారు. ఈ పాత ప్రపంచాన్ని వదలి ఆదేశాలన్ని చేరాలనే తపన ఉన్నట్లు తెల్పారు పరలోక ధ్యానం నిండిన వ్యక్తిగా సదాకాలము ప్రార్థిస్తూ దేవుని సేవిస్తూ ఆపరలోక వైభవాన్ని ఆసౌందర్యాన్ని వర్ణించాలంటే మాటలు చాలవు. ఆప్రభువురానై యన్నారు. అందరూ సిద్ధపడదాం పరలోకం నాదేశం పరదేశినేనిల మాయలోకమేగా నేను యాత్రకుడను.



## 54. స్వస్థతనిచ్చి రక్షణనిచ్చిన రక్షణ కర్త నా క్రీస్తు

- లక్ష్మి

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే".

నా పేరు లక్ష్మి ఇండియాలో మంచి క్రైస్తవ గృహంలో నా బాల్యం గడిచింది. దేవుని కృపవల్ల అమెరికా 1993లో చేరాను. కంప్యూటరు కోర్సులో డిగ్రీ సంపాదించాలని విద్యాభ్యాసం ఆరంభించాను. ఆ రోజుల్లో సర్వం సవ్యంగా సాగిపోతున్న రీతిగా హాయిగా ఆనందంగా గడిపేసాను. అనుకోనిరీతిగా నా శరీరం అతి బలహీనం కాసాగింది. అసాధారణమైన వాపు కొట్టొచ్చినట్లు ముఖంలో కన్పించింది. వెంటనె డాక్టర్లను సంప్రదించగా అది మూత్రపిండంలో కల్గిన వ్యాధిగా నిర్ధారణ చేసారు. ఒక వారం గడిచేసరికి ఒళ్లంత వాపు ఆరంభమయింది. 10 రోజుల్లో 140 పౌనుల బరువు అద నంగా పొందాను. కంటిచూపు సన్నగిల్లింది. లోపలినున్న అవయవాలన్నీ పనిచేయుటకు నిరాకరించగా, శరీరస్వేదరంధ్రాల ద్వారా నీరు ప్రవహించసాగింది. వెను వెంటనే రష్ ప్రెసిపిటేరియన్ చర్చికి చేరాము. అప్పటికే స్పృహ లేని స్థితికి చేరాను. కనీసం 20మంది డాక్టర్లు చికిత్స ప్రారంభించారు. నీ సరిస్థితి చాలా ప్రమాదస్థితికి చేరినట్లు నిర్ధారణ చేసారు. ఎందువల్లననగా కిడ్నీ మార్పిడికి నా పరిస్థితి అనుకూలంగా లేదు అంతేకాక మరణం సమీపించిందని నిరాశతో చెప్పితప్పు కున్నారు. అప్పట్లో నేను ఒక విద్యార్థిగా నున్నందున ఆస్పత్రిలో భీమా ఇన్సూరెన్స్ లేనందున నన్ను ఇంటికి పంపివేసారు. అప్పటికే నడుము నుండి క్రింది భాగం వరకు స్పర్శ లేనందున ఏక్షణమైన మరణాన్ని ఎదుర్కొవాలి గనుక అంత్యక్రియ సన్నాహాలు ఆరంభిం చాలని అందరూ తలంచారు. జగత్తుపునాది వేయబడక మునుపే నన్ను పిండముగా



ఉన్నప్పుడే దేవుని నా స్థితిగతిని గ్రహించిన వాడు దేవుడే నాలో దైవభక్తిని పెంచి అతి సన్నిహితంగా దేవుని ప్రేమను గ్రహించాలనే ఉన్నత ప్రణాళికలో నన్ను శ్రమకు గురి చేసిన దేవుడు సమస్త మహిమకు యోగ్యుడు హల్లెలూయ. ఆస్థితిలో నున్న నాకు పరిచర్యతో పాటు ప్రేమించి ప్రార్థించే సంతానాన్ని నా దేవుడు ఇద్దరు అమ్మాయిలను గ్రహించారు. పెద్దమ్మాయి 13 సంవత్స రాల వయస్సుగలది. చిన్నమ్మాయి నిధికి 8 సంవత్సరాలు పెద్దపాప స్వేత చాలా తెలివిగా చురుకుగా నున్నందున ఉపాధ్యాయును లంతా అధికంగా ప్రేమించే వారు నా పరిస్థితి చూచి మరణపు అంచుల్లో నుండి బాధ పడుతల్లిని బట్టి దుఃఖంతో నిండి చదువు నిర్లక్షం చేయసాగారు. ఉపాధ్యాయునులో ఒక భక్తి గల ప్రేమగల వ్యక్తి దేవుని వాక్యం నుండి ఒక మాటను చెప్తూ నాకుమార్తెకు దేవుని బట్టి ధైర్యం తెచ్చుకోమని వివరించింది. యెషయా 53:5 మన అతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. అతను పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. ఇదే వాక్యాన్ని శవం వలె పడియున్న నన్ను చేరి చెవిలో చదివి వినిపిస్తూ రోజూ కన్నీటితో ప్రార్థించుట ఆరంభించింది. ఎంతో ఆశావాదంలో, అచంచల విశ్వా సంతో "దేవా నాతల్లి ఆరోగ్యాన్ని తిరిగి ఇస్తున్నందుకై వందనాలు" ఈ మాట పదే పదే నా చెవిలో చెప్పేది. ఆ చిన్న వయస్సులో ఉపవాస ప్రార్థన 13 రోజులు నా స్వస్థతకై చేసింది. నాకైతే ప్రార్థించే అవకాశంలేని అసహాయస్థితిలోనే ఉన్నాను. ఒక రోజు ఆశ్చర్య రీతిగా బాత్‌రూముకు వెళ్లాలనే భావం కల్గింది. పదేపదే 2,3 నిమిషాలకు ఒంటిలోని నీరు అంతా నీరుడు రూపంలో బహిర్గతం కావడం అత్యద్భుతం బంధువులంతా ఆశ్చర్య పడ్డారు. ఇక వైద్యపరిక్షలు జరిగాయి. దేవుని కసాధ్యమైన దేదైనా కలదా? సర్వశక్తి మంతుడు దీనుల ప్రార్థన ఆలకించువాడు నా మూత్రపిండాలలో లోపం సరియైనదని నిర్ధారణ చేసారు. దేవునికే స్తుతి మహిమ ఇక పూర్తి స్వస్థత పొందుటకు సరిగ్గా 3 సంవత్సరాలు పట్టింది ప్రభువు దయతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాను. దేవునికి ఘనత మహిమ చెల్లించి స్తుతించాము. స్వస్థపర్చు దేవుడు యెహోవా అనుటకు నా జీవితమే ప్రత్యక్ష సాక్షము. ఈ పరిస్థితి కేవలము నా కుమార్తె తన పూర్ణ హృదయంలో దేవుని వెంబడించి సేవించాలనే నిర్ణయానికి పునాదిగా నిల్చింది. దేవుని పాదసేవ చేయుటలో నమ్మకమైన విశ్వాసిగా జీవించుట మావిధి. నా కుటుంబము ప్రభు ప్రేమలో నిలిచి విశ్వాసంతో క్రీస్తును వెంబడించుట మా ధన్యతగా భావిస్తున్నాము. ఈ సాక్షాన్ని పుస్తక రూపంలో మీకందించు అవకాశమిచ్చిన ఆప్రభుకే స్తుతిమహిమ ఆమెన్.



# 55. ఫలించే కొమ్మగా నిలిపిన క్రీస్తు నన్ను సాక్షిగా మార్చారు. - ఝాన్సీ

(యెషయా : 41:14,15) పురుగు వంటి యాకోబు స్వల్ప జనమగు ఇశ్రాయేలు భయపడకుడి. కక్కులు పెట్టబడిన పదును గల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను. నాపేరు ఝాన్సీ రేపల్లె సమీపంలో తడికెలపూడి ప్రాంతంలో హిందూ కుటుంబములో 1956 సం॥లో జన్మించాను. విగ్రహారాధనలో నున్న తల్లిదండ్రులకు ముగ్గురు సంతానం చనిపోగా నేను అన్నయ్య చెల్లి ముగ్గురము జన్మించగా అతి గారాబంగా పెరిగాము. దేవుని ప్రార్థించే క్రైస్తవులతో పరిచయాలుండేవి. ఎందుకనగా మానాన్నగారు సమీప 10గ్రామాలకు మునసబు గారిగా పెద్దగా వ్యవహరించేవారు. చర్చి నిర్మాణాలకు పేదలకు సహాయము చేయునప్పుడు వారు ప్రార్థించుట వినేవారము. దైవసంకల్పంలో నా 10వ తరగతి ఒక పల్లెటూరిలో చదివిన తర్వాత ఇంటరు చదువుకై తెనాలిలో జె.యం.జె. క్యాథలిక్కు లకాలేజీలో చేరాను. హాస్టలు జీవితంలో అందరితో కలిసి క్రైస్తవులు పాడేపాటలు పార్థన క్రీస్తు సందేశాలు వినేదాన్ని అందరి దేవుళ్ళతో పాటు ఒక మంచి దేవుడేనని పండుగలలో ఆరాధనలో పాల్గొనుట పరిపాటి నాభర్తవి బసవయ్య చౌదరిగారితో 1972లో ఇంటరు చదివే రోజుల్లో వివాహమయింది. అప్పటికీ లోకంపోకడ తెలియని అమాయకత్వంలో వారింట్లో అధిక పూజలు చేస్తూ ఇద్దరు కుమార్తెలు కల్గారు. వల్లిక లాయరు చదువు చదివించాము. లత రెండవ పాపను డాక్టరు కోర్సుకై కోయంబత్తూరు పంపాము. నా పెద్దమ్మాయి వివాహం చేసాము. చిన్నమ్మాయి వైద్యవిద్యలో నుండగా నాభర్త తన 1996లో 44వ సంవత్సరములోనే అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించారు. నాకు చిన్న వయస్సులో వైధవ్యం చూస్తు నాతండ్రి కృంగిపోయారు. కష్టకాలము అద్భుత కార్యాలకు తగిన సమయమనియు కష్టకాలము అంటె అద్భుత కార్యాలకు మొదటిరంగమనియు అవి అత్యాశ్చర్యకరంగా దేవుడు మలుస్తాడని నేనీ రోజుల్లో గ్రహించి దేవుని స్తుతించుచున్నాను. దేవుడు స్వీకరించే బలులు విరిగినలిగిన హృదయాలే దేవుడు పని చేసేవిధానంలో ఒక సామాన్యత ఉంది. ఏ సందార్భానికైనా సరిపోయే వివేకము ఉంది. తనపై నమ్మక ముంచిన వారి పట్ల ఆయన విశ్వాస్యత అచంచలమైనది తన సంకల్పాల్ని నెరవేర్చడములో ఆయన కొక దీక్షఉంది. నా ఒంటరి జీవితానికి దేవుడు తోడుగా ఉండాలని ఆశించి అద్భుత రీతిగా నా రెండవ కుమార్తె లత వివాహాన్ని ఒక గొప్పవిశ్వాసి కృపానిధి సంఘం వ్యవస్థాపురాలైన మొదటి సాక్షి తాతినేని విజయలక్ష్మిగారికి కోడలుగా సంబంధం కుదిరింది. అది ఒక అద్భుత అనుభవం భర్త అండలేని నేను మా బంధువులైన డాక్టరు ప్రసాదరావుగారి సలహామేరకు మ్యారేజి బ్యూరో ద్వారా వివాహ ప్రయత్నాలు సాగిం



చాము. అనుకోని రీతిగా డాక్టరు కోడలేకావాలనియు విశ్వాసి మీ ఇంటికి కోడలుగా వస్తుందని పెండ్లి చూపులలోనే విజయలక్ష్మి గుర్తించింది. పెండ్లి చూపులు పూర్తయిన వెంటనే కోయంబత్తూరు ప్రయాణమైన నాకు ఫోను అందింది. లత గూర్చి మా అబ్బాయి అమెరికా వెళ్ళి పోతున్నాడు. మీ అమ్మాయి నచ్చింది. రేపే నిశ్చితార్థానికి సిద్ధపడితే మీరు వెంటనే స్థిపడగలరా? మా అమ్మాయి లత ట్రయినుకు సెల్ ఫోను చేసి తిరిగి రప్పించాను. మాకునచ్చిన కుటుంబంలో వివాహమునకు నిశ్చితార్థము చేసికున్నాము. ఆ మరుసటి రోజు విజయలక్ష్మిగారు వాళ్ళ చెల్లెలుగారైన విజయకుమారి గారింటికి ఆహ్వానించగా వెళ్ళాము. పూజలు చేస్తున్న లతను బట్టి కాస్త బాధపడ్డారు. విశ్వాసి కోడలన్నారు. కదా! పూజలో ఉన్న కుటుంబముగా ఉంటున్నారేమి? అని ఆలోచిస్తున్న వారందిరికీ ప్రభువే ధైర్యమిచ్చారు. మా అమ్మాయి లత అత్తయ్య మీరు ప్రార్థించే క్రీస్తు ప్రభువంటే నాకు మా అమ్మకు చాలా ఇష్టమేనండీ అంటున్న మాటలకు ఆశ్చర్యంతో ఇద్దరు అక్కా చెల్లెళ్ళూ ఉత్సాహంతో స్తుతించారు. ఆక్షణం నుండి లత అత్తగారు ఆమె అంచంచల విశ్వాసాను భవాల్ని చెప్పడం ఆరంభించగా మాఇద్దరిలో విశ్వాస బీజాలు మొలకెత్తాయి. నన్ను అనుసరించు నిన్ను సరిచేస్తాను. నా కరుణకుపాత్రురాలినిగా చేస్తాను. నీవు సాధించ లేనిది నీకిస్తాను. ప్రేమ నిరీక్షణ పరిశుద్ధతతో నింపుతాను. నా రూపానికి నిన్ను మారుస్తాను. ఈ మాటలు నాహృదయానికి నెమ్మది నిచ్చాయి. బైబిలు చదువుట ఆరంభించాను. సరిగ్గా అర్థంకాలేదు. లతకు బాబు పుట్టుసమయంలో అమెరికాకు ప్రయాణం చేసి వెళ్ళాను. నా కంతా క్రొత్తగా ఉంది శోధనల ఆరంభంగా బాబుకు అస్వస్థతగా ఉండేది. చేసేది లేక బాబును తీసికొని ఇండియా వచ్చేసాను. ఈ పరిస్థితుల్లో మానాన్నగారి మరణం నన్ను చాలా కృంగదీసింది. బాబు పెంపకం వారి నానమ్మగారికి అప్పగించేసాను. ఆమె విశ్వాసి కనుక బాబున ప్రార్థనతో ధైర్యంగా శ్రద్ధగా పెంచారు. ప్రభువు సూటిగా ఆమెలో మాట్లాడేవారు. బాబు పుట్టుక పేరు కూడా ప్రదీప్‌గా తెలిపారు. ఈ మధ్య కాలంలో క్రీస్తు గూర్చి తెలుసుకున్నాను. బాప్తీస్మం తీసుకుంటే అవ్యక్తంగా ఉండే గుబులు చింతపోతుందని శాంతి నెమ్మది కల్గుతుందని నమ్మాను. రక్షణ స్థిరత తెలియని రీతిలో బాప్తీస్మాన్ని తీసికోదలచి కృపానిధి సంఘంలో ఎ.జి. చర్చి పాస్టరుగారైన జాకబ్ జాన్‌గారి ద్వారా నీటి బాప్తీస్మము తీసుకున్నాను. విగ్రహారాధన జోలికి పోలేదు. వాక్యము ప్రార్థనను ఆశ్రయించాను. బాబును అమెరికాకు తీసుకొనివెళ్ళి ప్రథమ పుట్టిన రోజు జరుపుకోవాలని మా అమ్మాయి లత కోరిక మేరకు తిరిగి అమెరికా చేరాను. అమెరికా చేరుటకు కొన్ని నెలల ముందుగా క్రీస్తు సువార్త బోధలలో లీనమగు టకు ఆస్థానికంగా క్రీస్తును నమ్మిన హిందూ మతం నుండి క్రైస్తవ విశ్వాసిగా నున్న లక్ష్మి కుమారిగార్కి పరిచయం చేసికున్నాను. ఆమె బహుప్రేమతో నన్ను క్రీస్తు గురించి సవి వరంగా సాక్షం ద్వారా బోధిస్తూ మరొక పాస్టరుగారి కుటుంబానికి పరిచయం చేసారు. వీరి ముగ్గురిసాహ చర్యంలో అనుదిన ప్రార్థనలు సంఘప్రార్థన బైబిలు స్టడీ ధ్యానాల

ద్వారా క్రీస్తునుస్వంత రక్షకునిగా స్వీకరించాను. చెప్పనశక్యముగాని ఆనందం క్రీస్తు వాక్యం పట్ల తపన ఆరంభమయ్యాయి. క్రీస్తును అంగీకరించి ఆయనను హత్తుకొనే రోజుల్లో మూడవ సారి అమెరికా ప్రయాణముతో నిండైన విశ్వాసిగా నిలిచాను. ఒంటరిగా సమయం దొరికినప్పుడు నన్ను ప్రార్ధన చేయుటలో బలపరిచి వాక్యంలో అర్ధం గ్రహించు జ్ఞానము కావాలని ప్రభువుని ప్రార్ధించాను. వరుసగా అనేక గంటలు వాక్య ద్యానం ద్వారా మూడు నెలల్లో 7 సార్లు బైబిలు మొత్తము 66 పుస్తకాలు చదివాను. నేడు నేను ఎవరైనా బైబిలు రిఫరెన్స్ చెప్పిన వెంటనే నా బైబిలులో ఏ పుస్తకం తర్వాత ఏ పుస్తకముందో, ఆ ప్రత్యేక వచనం ఏ భాగంలో ఏ లైనులో ఉందో ప్రభువు నాకు తెలియజేయు అద్భుత వరమిచ్చారు. ఎంతో వివరంగా అర్ధం చేసుకోగల ధన్యత ఏకాంతంలో దేవుడే నేర్పారు. ఆ తర్వాత నేను మా ఇంటిలోని ప్రార్ధనలు, ఉపవాసాలు, బైబిలు స్టడీ ఆరంభించాను. క్రీస్తు ప్రేమలో సాగిపోతున్న రోజుల్లో యేసన్న గారి సహవాసంతో పరిచయం ఏర్పడింది. వారి బృందంలో ఎలిజబెత్తు అనే సోదరి, వారంతా ఇశ్రాయేలు దేశాన్ని దర్శించదలిచామనియు, ఇష్టమైనచో 50 వేలు తెచ్చుకోమని ఆహ్వానించారు. గతంలో సింగపూరు వంటి దేశాలు దర్శించే ఆశ వుండేది. దేవుని నమ్మిన తర్వాత క్రీస్తు నడచిన స్థలం దర్శించాలనే ఆశ కల్గింది. నా పెద్ద కుమార్తె వల్లిక మా బంధువుల అమ్మాయి ద్వారా ఈ ఆహ్వానము, ప్రయాణము చేయు తారీఖు వివరాలు తెలిపారు. ఆలోచనలో ఉంచి ప్రార్ధన చేస్తూ కనిపెట్టసాగాను. మరొక అద్భుతమైన అనుభవాన్ని ఎదుర్కొన్నాను. మా రెండవ అమ్మాయి లతకు ఆ రాత్రి కలలో ప్రభువు ప్రేరేపణ కల్గించారట. “మీ అమ్మకు 50వేలు అవసరము. ఆమెకు పంపుటకు ఏర్పాటు చేయాలి” తెల్లవారిన వెంటనే తన భర్తతో తెలిపి, “అమ్మకు బ్యాంకులో 50 వేలు జమచేయండి. తనకిష్టమయితే ఇశ్రాయేలు దేశం వెళ్ళి చూడడానికి ఆశించవచ్చును” ఆమె చెప్పిన వెంటనే నాకు ఫోనులో ఈ వివరాలు తెలిపింది. నేను, నా పెద్ద కుమార్తె వల్లిక చాలా ఆశ్చర్యపడ్డాము. మేము సంప్రదించిన వివరాలేమీ లతకు ఏమాత్రము తెలియదు. దేవుని చిత్తము ఎంతో స్పష్టంగా బయలుపరిచారు. ఎంతగానో దేవుని స్తుతించి ప్రయాణమై వెళ్ళాను. అద్భుతమైన విశ్వాస యాత్రలో గొప్ప భక్తుల సహవాసంతో మంచి బైబిలు జ్ఞానంతో యేసన్నగారి వివరణలో క్రీస్తు నడిచిన ప్రాంతాలు కళ్ళారా చూచి గొప్పగా స్తుతించాను. గతంలో క్రీస్తును సరిగా తెలిసుకోని రీతిలో బాప్తీస్మమునకు త్వరపడిన విషయం యేసన్నగారికి వివరించగా అమ్మా నిజమైన మారు మనస్సు పాపా క్షమాపణ పొందిన నేటి అనుభవాలతో యొర్ధానులో క్రీస్తు బాప్తీస్మము పొందిన అద్భుతస్థలంలో తీసుకోండి అని ధైర్యపరచగా బాప్తీస్మం తీసుకున్నాను. ఆనాటి ఆత్మాభిషేకము నాడు నేను పరిశుద్ధాత్మ ఉనికిని అనుభవించాను. దేవుని ఆరాధించాను. సేవకై పిలుపు 2006 సంవత్సరంలో ప్రభువు నన్ను ప్రత్యేక సేవకై ప్రతిష్టించుటకు దర్శనముల ద్వారా స్పష్టంగా నడిపించారు. అప్పటికే



పాస్టరు గారి కుటుంబం లక్ష్మి కుమారితో పాటు కొందరు విశ్వాసులు నాఇంటిలో కూడుకొనుటకు ప్రతి ఆదివారం 11గం॥ నుండి 2 గంటల వరకు ఆరాధన ఉపవాసాలు తపనలో క్రీస్తును సేవించుట ప్రభువు నన్ను దృష్టించారు. పాస్టరుగారికి వారి సంఘము సేవ ప్రత్యేకంగా ఉంది కనుక నాఇంటిలో కూడిన సభ్యులకు నన్ను ప్రత్యేక సేవకురాలిగా ప్రతిష్టించాలని ప్రభువు సూటిగా తెల్పారని చెప్పి గంభీరమైన ఉజ్జీవ సభలను ఏర్పాటు చేసారు. అనేక మంది పాస్టర్లు విశ్వాసుల సమక్షంలో వారి చేతులుంచి దైవ ఆశీర్వాదంలో నన్ను దేవుని సేవకై ప్రతిష్టించారు. నేను గతంలో గృహిణిగా బయట ప్రపంచంలో పనిలేనట్లుగా జీవించిన నేను క్రీస్తు కొరకు పేదవారిని దర్శించి సాక్షమిస్తూ నాఇంటికి ఆహ్వానించుట హిందూ కుటుంబీకులంతా ఆశ్చర్యపడి ఈ క్రొత్త మతములో క్రొత్త బోధలేమిటో క్రీస్తు సువార్త అనగా ఎట్లుంటుంది అని నిర్వహించే ప్రార్ధన ద్వారా స్వస్థతలు ప్రార్ధన ద్వారా అద్భుత రీతిగా అవసరాలు తీరుట ద్వారా కొందరు క్రీస్తును నమ్ముచున్నారు. నా భర్త ద్వారా మేలు పొందిన పంచయితీ ఉద్యోగి ఇస్సాకు కుటుంబము నా సేవలో ఒక ప్రత్యేకత కల్గిఉన్నారు. కుమారికి దేవుడు దర్శనమిచ్చి నా సేవపట్ల దేవుని చిత్తాన్ని చాలా వివరంగా బయలుపర్చారు. మేముండే ప్రాంతము తెనాలి దగ్గర అమర్తలూరు. దానికి దగ్గరలో పెదపూడి వద్ద పేదవారికి షెడ్యులు ట్రయిబ్ అనగా ఎరుకలు యానాది వారికి స్థలాలు ఇళ్ళకు మంజూరుచేసారు. ఆ స్థలాన్ని కుమారికి దేవుడు చూపించారు. ఆమె కలలో చాలా వర్షము బురద ఎక్కువగా ఉంది. ఆవల గట్టుపై అతి పేదవారు కొందరు ప్రార్ధనకై వేచియున్నా. అమ్మా కుమారీ గారూ మీ అమ్మగారు ఝాన్సీ గారే వచ్చి మాకు క్రీస్తు బోధలు చెప్పి ప్రార్ధన చేయాలండి అన్నారు. మా అమ్మగారు రారు ఆమెకు నడుము నొప్పికూడా ఉంది. అని కుమారి జవాబిచ్చింది. ఆమెకు సమీపంగా నేనున్నానట కుమారీ ఎన్ని ఆటంకాలున్నా బురద ఉన్ననూ దేవుని గూర్చి సాక్షమివ్వడానికి బోధ చెప్పుటకు నేను సంసిద్ధమే నేను అని జవాబు చెప్పినట్లుగా ఇది పూర్తిగా దర్శన వివరాలు ఈ అనుభవాన్ని పాస్టరుగారితో చెప్పిన కుమారి మాటల్ని విని అమ్మా ప్రభువు చిత్తాన్ని మరింత వివరంగా కనిపెట్టి ప్రార్ధించి ఆ తర్వాత ఈ స్థలానికి వెళ్ళవచ్చును అన్నారు. మరలా కుమారీ ద్వారానే స్పష్టంగా దేవుని నిర్ణయాన్ని తెలిపారు ఏరీతిగా ప్రభువు నిర్ణయాన్ని నెరవేర్చగలరో మానవ హృదయానికి అగోచరమని అందరూ గ్రహించి దేవుని స్తుతించారు. కుమారి పాపకు అనారోగ్యం కల్గింది. ప్రభువును స్వస్థత నిమ్మని ప్రార్ధించింది. ప్రభువు ఆమెతో స్వరంతో సూటిగా మాట్లాడారు. అమ్మా నేను చెప్పిన పని నీకు గుర్తుందా? ఝాన్సీ తప్పక ఆపేద వారికి సేవ చేయు పనిచేస్తే నీపని నేను చేస్తాను. నీవు కోరినట్లు నీ బిడ్డకు స్వస్థత నిస్తాను అన్నారు. ఈ అనుభవాన్ని పాస్టరుగారు విన్నారు. సరేనమ్మా నీవు ఇస్సాకు కుమారి కలిసి ఆప్రాంతం దర్శించి వారికి క్రీస్తును పరిచయం చేయండి దేవుడు మీకు ఇమ్మాను మేలుగాతోడై యుండి నడిపిస్తానని దర్శనము ద్వారా స్థిరపరిచాడు ధైర్యంగా వెళ్ళండి అన్నారు. మరొక

అద్భుతము దేవుడు నాపట్ల చేసారు. ఇస్సాకును పిలిచిన పంచాయితీ అఫీసరుగారు ఇదిగో ఆ ఎరుకల వారి ఇండ్ల స్థలాల్లో చుట్టూ బ్లీచింగుచల్లి శుభ్రపరచాలి. చాలా కాలమయింది అన్నారు. సరిగ్గా ప్రప్రథమంగా ప్రభువు చెప్పినట్లు ఆప్రాంతాన్ని దర్శించగానే చాలా పరిశుభ్రంగా కన్పించింది. ఆస్థానికులంతా నేనే స్వయంగా శుభ్రం చేయించానని తలంచారు. నా పక్షంగా దేవుడే సహాయం చేసినందుకు మరొక సారి స్తుతించాము. ప్రార్థనకు సమస్తం అనుకూలంకాగా నేను వినయంతో లేచి నాసాక్షాన్ని తెల్పి వారిపట్ల దేవునికిగల ప్రేమను బోధపరచి క్రీస్తు సేవ చేయుటకు సంసిద్ధమని ఆ క్రీస్తు ప్రేమగల దేవుడనియు ఆఖరిబొట్టు వరకు రక్తాన్ని చిందించి చనిపోయిలేచి పరిశుద్ధాత్మగా మన మధ్య ఉంటున్నారని తెల్పాను. నమ్మినవారికి దేవుడు నడిపిస్తాడని బోధించి అవసరాల్లో ఆదుకుంటాడని చెప్పగా అందరూ ఆశ్చర్యంతో వాక్యాన్ని అంగీకరించారు. "అమ్మా గొప్పింటి బిడ్డవు గొప్ప కులంలో నుండి వచ్చావు. నీఇంటి మీదిగా మా వ్యాపారం కోసం నడుస్తూ చూస్తే బయటి ఏనాడూ కన్పించలేదు" అనేవారు. నన్ను రాజకీయాల్లోకి ఆహ్వానించారు వద్దన్నాను. నా భర్తకున్న ఆధిక్యత పదవులు కొఆపరేటివ్ ప్రతినిధిగా నన్ను ఎంచుకొన్నారు. ప్రభువు శక్తితో కొంత కాలమా పదవి స్వీకరించాను. మా ప్రాంతం రావడానికి మాతో ప్రేమతో మాట్లాడడానికి ఆక్రీస్తు ఎంతగొప్పగా నిన్ను నిలబెట్టాడో మాకు తెలుస్తుంది. ఎందరో క్రీస్తు బోధకులు వచ్చి మాచందాలు చాలడంలేదని వెళ్లిపోయేవారు. ఏమీ స్వార్థం లేకుండా మంచి బోధలు చెప్తున్నావమ్మా దండాలమ్మా అంటూ ఆప్యాయత కనపరుస్తున్నారు. అద్భుతానుభవం స్వస్థతలు ఆప్రాంతంలో వారికి ఇండ్ల వసతులు కరంటు నీరు అనారోగ్యాలు ఆర్థిక అవసరాలు ఇవన్నీ దర్శనాలు కలలు ద్వారా చూపించి ప్రభువు తీర్చుటవల్ల మెల్లగా ఒక్కొక్క కుటుంబము సంఘంలో చేరుచున్నారు. హాల్లెలూయా నేనున్న నాయింటిలో ఆదివార ఆరాధన 9నుండి11.30ని॥ల వరకు పెదపూడిలో ఆరాధన జరుపు కృప నిచ్చారు. ప్రభువు నాకిచ్చిన ఆస్తితో ఒక 100మంది కూర్చుండు చర్చి నిర్మించు భాగ్యం కల్గింది. స్థానికంగా తెలిసిన పాస్టర్లు టి.వి. ప్రసంగీకులైన రంగరాజుగారు హిందూ పురం నుండి విచ్చేసి ఎందరో విశ్వాసులు 600మంది కూడిరాగా ప్రతిష్టారాధన ఘనంగా జరిగించాము. అనేక హిందూ ప్రజలు పెదపూడిలో రోడ్డు పక్క దేవాలయం మైకులో ప్రార్థన పాటలు విను అవకాశముంది. 8నెలల గర్భంలో నున్న తిరుపతమ్మ దురాత్మ పీడితురాలై పెద్ద బరువులు రేపేస్తూ భీభత్సంగా ప్రవర్తింపగా ఆలయానికి మోసుకొని వచ్చారు. యేసు నామంలో లాయిత్తులు తీసివేయాలని ప్రభువు ప్రేరణలో ఆజ్ఞాపించి ప్రార్థించగా ఆమెకు పూర్తి స్వస్థత లభించింది. మంచిపాప పుట్టింది. ఆకుటుంబం సంఘంలో విశ్వాసులుగా నిలిచారు. 2009 జూలై నుండి సెప్టెంబరు వరకు అమెరికాలో నుండి క్రొత్త విశ్వాసుల ఫోను పరిచయాలు ప్రార్థనలు నన్ను విశ్వాసంలో స్థిరపర్చాయి. ఆ వ్యవధిలో రెండు సంఘూరాధనలకై దేవుడే ప్రశాంతి అనే నిలవ్వనిస్తున్న ఆత్మీయ ఆహారాన్నిస్తున్నారు.



నేను విధవరాలిగా నున్ననూ తండ్రి నాతో ఉన్నాడు. కనుక ఒంటరిగా లేను. క్రీస్తును వెంబడించుటలో నమ్మకంగా ఉన్నప్పుడు తలాంతులను అధికం చేసి వాడుకోగలరని నా జీవితమే సాక్షము. చర్చి ప్రతిష్ట నాడు అనేక సంఘాల కాపరులంతాకలిసి నన్ను ప్రముఖ వ్యక్తిగా ఎంచి సేవలో పదవి ఇవ్వాలని ఆడిగారు నా పరిచర్య కావాలన్నాను. వారంతా ఎవాంజిలిస్ట్  నన్ను సంచారం చేస్తూ అవసరమైన సంఘాల్లో సాక్షంగానీ వాక్యపరిచర్యగాని అర్థించినప్పుడు తన సంఘం నష్టపడని రీతిలో సహాయపడుటకు అంగీకరించాను. అది గొప్పకృపగా స్తుతించాను. శారద అనే మహిళ నాకు సహకారిగా శ్రమలో నన్ను చేరింది. నా ద్వారా క్రీస్తు ప్రేమ రుచిచూచి అనేకుటకు సాక్షిగా ఉంటుంది కుమార్తె కుమారుడు ప్రార్థన ద్వారా అద్భుతంగా చదువుకొనుటకు దేవుడే సహాయపడ్డు న్నారు. జీవితంలో ఒడిదుడుకులు లేకుండా సాగిపోవాలని ప్రార్థించండి దేవునిలో బల వంతులై వుండేందుకు ప్రార్థించాలి. సుఖానుభవం కాక కష్టపడి క్రీస్తుపై ప్రయాసపడుకాల మిది. దేవుని పేరట గొంతెత్తి మాట్టాడే రోజులివి దుష్టులెంత వర్థిల్లుతున్నారో చూడకు యుద్ధమెంత తీవ్రంగా చెలరేగుతున్నదీ చూడకు. విజయభేరి మ్రోగుతుంది. బలవంతుడవై యుండు ఈ మాటలు నన్ను బలపర్చి ఆయన సేవలో స్వేచ్ఛగా సాగిపోవు ధన్యతనిస్తు న్నాయి అనేక పేదలు క్రీస్తు ప్రేమ రుచిచూచునట్లు నా సేవకై ప్రార్థించండి. యేసుకై ఇలజీవించెద భాసురముగ నేనను దినము యేసురమ్ము ఆమెన్.

## 56. ఆశ్చర్యకరుడు - మన అద్వితీయ దేవుడు



**- శ్రీమతి గ్రేస్ టి.యస్.**

అది క్రిస్మస్ కాలము. 1992 డిశంబరు నెలలో సర్వప్రపంచం వేడుకలతో బహు సందడిగా ఉంది. అందమైన అలంకరణ లతో రంగురంగుల దీపాలతోరణాలతో ప్రతి ఇంటా క్రిస్మస్ చెట్టు వెలుగులు విరజిమ్ముతూ ఉండే కాలం. అతి ప్రియమైన వారికి బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడంలో ఆనందించే రోజుల్లో పాస్టర్ జాన్ భార్య డోరతికి మంచి బహుమతిని అందజేసారు. సుతిమెత్తని రంగుల కాగితాల రెపరెపల్లో అను రాగంతో అందించిన ప్రేమకానుకను తెరచి చూడగా అది కళాత్మకంగా లిఖితమైన సైన్‌బోర్డు. బంగారు రంగులో అక్షరాలు మెరుస్తూ కన్పించింది. "ప్రార్దన ద్వారా ఆశ్చర్య కార్యాలు సాధ్యమే!" అమెరికాలో నూజెర్సి ప్రాంతంలో ఒక మారుమూల చిన్న సంఘానికి కాపరిగా నున్న జాన్ దైవ భక్తి, విశ్వాసము, ప్రేమగల దైవ సేవకుడు. వారి సంతానము దూరంగా నివసించడం వలన బార్య డోరతి, తను మాత్రమే ఉంటారు. అనుకోని రీతిగా జనవరి నెలలో వారు శ్రమను ఎదుర్కోవలసి వచ్చింది. క్రొత్త సంవత్సరంలో ప్రత్యేక సందేశంలో యేహోవాకు అసాధ్యమేదైనా కలదా! "ప్రభువా నీవు మహాత్మము గలవాడవు. ఆశ్చర్య కారములు చేయు వాడవు. నీవే అద్వితీయ దేవుడవు. ప్రభువా దేవతలలో నీ వంటి వాడు లేడు. నీ కార్యములకు సాటియైన కార్యములు లేవు కీర్తనలు

86:8) అనే అంశం మీద వాక్యమందించారు. డోరతి అందుకున్న క్రిస్మస్ బహుమతి, క్రొత్త సంవత్సర సందేశం దాదాపు ఒకే భావాన్ని కలిగి ఉంది. అదే వారికి గొప్ప అనుభవ పాఠాన్ని నేర్పింది. అద్వితీయ దేవుని ఘనపరిచే అవకాశాన్ని కలిగించింది. ఒక ఆదివారం జాన్ ప్రార్థనా సహవాసానికి వెళ్లే సమయానికి డోరతికి జ్వరంగా వుండడంతో ఎప్పటిలా ఆయనతో వెళ్లలేక పోయినందుకు విచారిస్తూ ఇంట్లోనే ఉండిపోయింది. ఆయన ఇంటికి వచ్చేసరికి ఆమె పరిస్థితి దారుణంగా తయారయింది. తీవ్ర జ్వరంతో పాటు కండరాలన్నీ మెలితిరిగిపోయి చెప్పలేనంత బాధలో మూల్గుతుంది. జాన్ వెంటనే ఆమెని ఎమర్జెన్సీకి తరలించాడు. చకచక అన్ని రకాల పరీక్షలు చేసేసారు. వాటి ఫలితం వింటే గుండెలు పిండేస్తాయి. సరియైన మందులేని ఆవ్యాధి పేరు ఫెబ్రో మయాల్జియా దేవుని భక్తిలో సేవలో జీవితాన్నంతా ఆయనకు సమర్పించిన ఆ దంపతులకిది విశ్వాస పరీక్ష జాన్ ఇంత వరకు తను చేసిన ప్రసంగాలను కార్య రూపంలో పెట్టే సమయమిది అని గ్రహించాడు. విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుందని గాఢంగా నమ్మేవారిలో జాన్ ఒకడు. సంఘం ఆయనతో ఏకీభవిం చింది. అంతే అందరూ కలిసి పట్టువదలని విశ్వాసంతో రోగిగా ఉన్న డోరతి గురించి బలమైన ప్రార్థనలు చేయసాగారు. జాన్ తను డోరతికి బహుమతిగ ఇచ్చిన సైన్ బోర్డును తమ ఇంటి ముందు వచ్చేవారు వెళ్లే వారు చదివేరీతిగా పెట్టాడు. ఇప్పుడు ఇంటి పని వంట కూడా తన పరిచర్యకి తోడైనా ఏమాత్రం విసుక్కోకుండా పసిపిల్లని సంరక్షించిన రీతిగా ఆమెకి పరచర్య చేస్తున్నాడు. ఒకవైపు సడలని విశ్వాసంతో పట్టుదలగా ప్రార్థిస్తున్నాడు. ఎంత విశ్వాసికైనా శోధనలు, బాధలు వచ్చినప్పుడ భక్తిలో హెచ్చుతగ్గులు ఎదుర్కొనడం సహజం గాని జాన్ విషయంలో మాత్రం అది తారుమారయింది. ఎందుకంటే భక్తిగల సహవిశ్వాసుల సహకారం, ప్రేమ, అప్యాయతలు, భక్తి పూరితమైన సందేశాలు అతనికి చాలా ఊరటనిచ్చేవి. జాన్ నీవెన్నడు ఆశాభావాన్ని వీడకు మన దేవుడు ఆశ్చర్యకరుడు. నీ ఆలోచనా సరళిని అత్యంత విశాలంగా ఆశావాద దృక్పధాలతో దేవుని ధ్యానిస్తు గడపాలి. నీవెప్పుడు మన సంఘం వారందరికీ ఎంతో ధైర్యాన్నిచ్చే దైవ సందేశాలనందించావు. క్రీస్తు పొందిన గాయాలలో మనకు స్వస్థత ఉంది. క్రీస్తు మీరు శక్తి పొందుతారు. నాకంటే గొప్ప కార్యాలు చేస్తారు. చూస్తారు అన్నారు కదా! చనిపోయిన వారిని మాటమాత్రంచే బ్రతికించిన ఆశ్చర్యకరుడు, మనము నమ్మిన సజీవుడైన క్రీస్తు అని తరచు ధైర్యపరిచేవారు. ప్రతి రోజు ఉదయం కాగానే జాన్ డోరతీ ఈ రోజు ఎలా ఉన్నావు? నేను నిన్ను ప్రేమిస్తున్నాను. అని ఆమె చెవిలో చెప్పేవాడు. జవాబు చెప్పలేని స్థితిలో మగతగా ఉన్న డోరతికి ఆ మాటలు వినిపించాయో లేదో కాని జాన్ మాత్రం నమ్మకంగా ప్రతిరోజూ చెప్పిన మాటలే చెప్తూండేవాడు. ఆమె బాధగా మూల్గడం తప్ప మాట్లాడి చాలా కాలమైపోయింది. ఇలా ఉండగా ఒక రోజు ఎప్పటిలా జాన్ డోరతి ముఖాన్ని టవలుతో తుడుస్తుండగా ఒక అద్భుతం జరిగింది. ఏమిటంటే డోరతి మాట్లా డింది. ఉలిక్కిపడ్డాడు జాన్. "జాన్ నేను తప్పక బాగవుతాను. అద్భుతాలు చేసే దేవుడు



నాకు స్వస్థత నిస్తారు. మన విశ్వాసాన్ని నిరీక్షణను సజీవంగా ఉంచాలి" వెంటనే గతవారం తను సంఘంలో ఇచ్చిన సందేశం గుర్తుకొచ్చింది. సమాజంలో మానక ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థించాలి. ప్రతి వ్యక్తి పేరు ఉచ్చరిస్తు ప్రార్థించడం మేలు. శ్రమలో నీవే శరణం దేవ అని స్వయంగా ప్రార్థిస్తే దీవెనలు ప్రాప్తిస్తాయి. నీ చిత్తమేనంటూ ప్రార్థించాలి. కొన్నిసార్లు ఫలితం ఆలశ్యమైనా జవాబు దేవుని వద్ద ఉందని స్వస్థత నిచ్చి ఆశ్చర్యకార్యాలను చేసిన దేవుని నమ్మి ఆయన భక్తుల ద్వారా చేసిన ఆశ్చర్యకార్యాలను గుర్తు చేసుకుంటూ ప్రతి వ్యక్తి ఆత్మీయంగా పరిణతి చెందాలి. అదే క్రైస్తవ విశ్వాస జీవితం. నా ప్రాణమా నీవేల కృంగి యున్నావు? దేవుని యందే ఇంకను నిరీక్షణ నుంచాలి. అని తనకి తానే చెప్పుకుంటూ జాన్ కారు చీకట్లో చిన్న కాంతి రేఖలా ఈ రోజు భార్య మాట్లడడాన్ని బట్టి దేవుని స్తుతిస్తూ ఆమె లేచి నడిచే రోజు కోసం నిరీక్షించసాగాడు. అయితే ఆయన విశ్వాసానికి సవాలుగా ఉన్నట్టుండి డోరతి పరిస్థితి విషమించింది. ఆమెను మరల ఎమర్జెన్సీకి తరలించాడు. డాక్టర్లు వెనువెటనే వైద్యం చేయసాగారు వెయింటింగ్ రూంలో జాన్ రెండు చేతుల్లో తల పెట్టుకుని కళ్ళుమూసు కున్నాడు. మానసికంగా శారీరకంగా అలసిపోయిన అతనికి ప్రార్థన ద్వారా ఆశ్చర్య కార్యాలు సాధ్యమే అన్నదైవవాక్యంతో నున్న సైన్ బోర్డు మదిలో మెదిలింది. వెంటనే ప్రభువా నా ప్రభువా నా భార్యకు దయతో స్వస్థతనీయ గల సమర్థుడవు నీవే. నేను సంపూర్ణంగా నిన్ను విశ్వసిస్తున్నాను. నేనేమీ పరిస్థితుల్ని మార్చలేను. ఆశ్చర్యకరుడవు ఆలోచన కర్తవు బలవంతుడైన దేవుడవు మహోత్మ్యము గల అద్వితీయ దేవుడవు నీవే. నీకే మా ఇద్దరి జీవితాలు సమర్పిస్తున్నాను తండ్రీ ఆమేన్ చుట్టూ నిశ్శబ్దంగా ఉన్న ఆ సమయంలో చల్లని, మెల్లని స్వరం పిల్లగాలిలా అతని చెవిని సోకింది. నన్ను నమ్ముకో జాన్‌కి పూర్తిగా అర్థమైంది. అది ఖచ్చితంగా ప్రభుని స్వరమే. స్వస్థతనిస్తానని ప్రభువు తనకు స్పష్టంగా చెప్పారు. ఇంతలో లోపల గదిలో కలకలం వినిపించి లోనికి చూచాడు. డోరతి కళ్ళు తేలవేసి మరణయాతన పడుతున్నట్లు కనిపించింది. అప్పుడే వాగ్దానం చేసిన ప్రభువు తన భార్యను తప్పక స్వస్థపరుస్తారన్న విశ్వాంతో జాన్ చేతులు జోడించి మరింత దీనంగా మొరపెట్టుకోసాగాడు. అది ఫిబ్రవరి 11, 2005వ తేదీ సుదీర్ఘసంవత్స రాల జాన్ పరిచర్య అకుంఠిత దీక్షతో విశ్వాసాన్ని సడలిపోనీయక సపర్యలు చేసిన ఫలితంగా దేవుడు ఆ దీన సేవకుని ప్రార్థనలు ఆలకించి మాట ఇచ్చి నెరవేర్చిన అద్భుతం ఏదంటే ఆ రోజు ఉదాయాన్నే డోరతి పండుకుని దుప్పటిలో చలనం ఆమెలో కదలిక కళ్లలో కాంతి, తలలో ఊపు అనుకోని రీతిగా వెనువెంటనే మార్పు కలిగింది. జాన్ ప్రభువు నన్నుతాకారు. ఆశ్చర్యకరుడైన క్రీస్తు మన విశ్వాస నిరీక్షణలకు జవాబిచ్చి నన్ను బ్రతికించారు. నాకు ఆకలేస్తుంది. అంటూ ఒకేసారి మాట్లాడడంతో జాన్‌కు ఆశ్చర్యంతో నోట మాట రాలేదు. వెంటనే ప్రెయిజ్ ద లార్డ్ అని ఆనందంతో అరిచాడు. ఆశ్చర్యకరుడు నా యేసు నా ప్రియ మిత్రుడు అద్వితీయ ప్రభువు నా యేసు నా రక్షకుడు అని

కీర్తించాడు. ఆ తరువాత కొంతకాలానికి ఆ దంపతులు కృతజ్ఞతగా సంఘమంతటికీ విందు ఏర్పాటు చేసారు. ముందు తన అనుభవ సాక్ష్యాన్ని జాన్ ఇలా చెప్పాడు. కీర్తనలు 86:8లో ఉన్నట్లు నా ప్రియ సంఘమా మీ రంతా ఏకమనస్సుతో ప్రార్థించి నన్ను బలపరచి నిరీక్షణతో నాతో పాటు ప్రయాణించి ఫలితంగా ఈ నాడు మనం దేవుని అద్భుత కార్యాన్ని డోరతి జీవితంలో చేసిన క్రీస్తు ఎంతైన నమ్మదగిన వాడు. నా జీవితంలో క్రీస్తు సేవకై పిలుపును ఏ పరిస్థితిలో అందుకోగల్గానో మీలో చాలా మందికి తెలియదు. అది నేను పదిహేనేళ్ల ప్రాయంలో ఉన్నప్పుడు స్నేహితులతో నీటిలో బోటు షికార్లు ఈత కొట్టడంలో సరదాగా కాలం గడిపేవాడిని. ఆ ఒక రోజు నేను డేవిడ్ కలిసి బోటులో కాసేపు షికారు చేసి ఈత కొట్టాలనుకున్న సమయంలో ఒక పెద్ద కెరటం మమ్మల్ని ముంచెత్తింది. దాని తీవ్రతకి మేమున్న బోటు తీరానికి చాలా దూరం నెట్టివేయబడింది. మేము ఎంత ప్రమాదంలో ఇరుక్కున్నామో మాకు అర్థమయ్యేసరికి ఇంటికి చాలా దూరమైపోయాము. పిలుపుకి అందనంత దూరంలో దాదాపు వారం రోజుల పాటు నిద్రాహారాలు లేకుండి బోటులోనే ఉండిపోయాము. ఇప్పుడు మీరంతా ఎంత ఆసక్తిగా ప్రార్థించారో మా తల్లిదండ్రులు వారి సంఘస్థులలో కలసి కన్నీటి ప్రార్థనలు చేసారు. నా తల్లి ప్రార్థనలో ఏమడిగిందంటే ప్రభువా యోనాను చేప గర్భంలో దాచి 3రోజుల తర్వాత అద్భుతంగా బ్రతికించావు. ముగ్గురు హెబ్రీ బాలురను అగ్ని నుండి ఆశ్చర్యంగా రక్షించావు. మోషె ద్వారా అద్భుత కార్యాలు చేయిస్తూ సముద్రాన్ని పాయలు చేసి ఆరిన నేలను నడిపించావు. నా బిడ్డను బ్రతికిస్తే నీ సేవకై హన్నా వలె సమర్పిస్తాను. ప్రభువా దయ చూపండి. నేను నా ప్రమాద పరిస్థితుల్లో బాల్యంలో వి.బి.యస్ లో నేర్చుకున్న పాటలన్నీ పాడుకుంటూ జెల్లి చేపల్ని తింటూ సముద్రపు నీరే త్రాగుతూ దేవుని నుండి అద్భుత కార్యాన్ని ఎదురు చూస్తూ గడిపాను. అంతలో తీరంలో ఉన్న గార్డులకి మా ఉనికి ఆధునిక పరికరాల ద్వారా తెలిసి వచ్చి మమ్మల్ని క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. అప్పుడు కూడా ఇదే రీతిగా కూటం ఏర్పాటు చేసి సాక్ష్యం చెప్పాము. నేను అమ్మ కోరిన రీతిగా దైవసేవకు అంకితమయ్యాను. నాడు, నేడు నా నమ్మకాన్ని బలపరిచిన నా ప్రభువు ఎంతైనా నమ్మదగినవాడు. ఆ నాడు కూటంలో నా స్నేహితుడు డెవిడ్ ఆలపించిన గీతం నా కిప్పటికీ మదిలో మెదులుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా నేను అదే పాట మీకందరికీ వినిపించాలని ఆశపడుతున్నాను. నేను యేసులో నడిచి వెళ్తాను నేనొక్కడినీ ఏమీ చేయలేను యేసుతో అన్నీ చేయగలను నా జీవిత నావ చెలరేగే సముద్రములో నేనొక్కడినే ఏమీ చేయలేను నాతో కలిసి నడిచే అద్భుత శక్తిగల యేసుతో అన్నీ చేయగలను ఇద్దరం కలిస్తే నావ తీరం చేరుతుంది. యేసుతో అన్నీ చేయగలను నేను నమ్మిన నా అద్వితీయ దేవుడు సజీవుడు. ఆశ్చర్యకార్యాలు చేయువాడు మహోత్మ్యము గల మహారాజు హల్లెలూయా హల్లెలూయా పరవశంగా పాడుతున్న జాన్‌తో కలసి సంఘమంతా గొంతు కలిపారు.



# 57. యెహోవాఈరే

హల్లెలూయా!

దేవునికి మహిమ కలుగును గాక. నాపేరు తాజుద్దీన్ మసీహ. నిష్ఠ కలిగిన ముస్లీం మతస్థుడను. గతించిన దినాలలో నర్సింగ్ పట్నంలో వ్యాపారము ఇన్‌స్టాల్‌మెంట్ వ్యాపారము, చిట్‌ఫండ్ వ్యాపారము, స్కీమ్‌ల వ్యాపారము చేసుకుంటూ చాలా ఉన్నతమైన స్థితిలో జీవిస్తూ జీవిస్తూ ఉండేవాణ్ణి. ఆ సమయంలో నర్సీపట్నం మసీదు కమిటీకి నేనొక నెంబరుగా ఉంటూ మా అల్లా అంటే చాలా భయభక్తులు కలిగి జీవిస్తూ ఉండేవాణ్ణి. సిగిరెట్ కాల్చిన నా దేవుడు కోపపడతాడేమోనని భయము కలిగి జీవించేవాడిని. ప్రతి రాత్రి కూడా నా ఇద్దరి బిడ్డలని "ఖురాన్" చదివిస్తూ, నమాజు చదివించడం నేర్పిస్తూ తదుపరి నా బిడ్డలు ఇద్దరిని పడుకోబెట్టెవాడ్ని. రంజాన్ వచ్చిందంటే 30 రోజులు ఉపవాసముండి, ఉపవాసము ఉండేవాళ్లని మా ఇంటికి పిలిచి ఇఫ్తార్ విందు ఇస్తూ ఉండేవాడ్ని. చాలా ఉన్నతమైన స్థితిలో జీవిస్తూ నా బ్రతుకు ఇలాగే ఉంటుంది. అని అనుకునేవాణ్ణి విశాఖ జిల్లాలో ఎక్కడైనా మసీదు కడుతున్నారో అంటే నా దగ్గరికి వచ్చిన వారికి సిమెంట్ రూపంలో ఇసుక, ధనరూపంలో సహాయం చేస్తూండేవాడిని. కాని 2003వ సం॥ వచ్చేసరికి నేను చేస్తున్న అన్ని వ్యాపారాలు కూడా నష్టపోవడం జరిగింది. వడ్డీకి డబ్బులు తీసుకెళ్ళిన వాళ్ళు మనుషులు కనబడకుండా పోయారు. చీటీలు పాడుకుని డబ్బులు తీసుకున్నవారు తరువాత చీటీల డబ్బులు సరిగా కట్టేవారు కాదు. అనేక స్కీములు పెడుతుండేవాణ్ణి. స్కీముల్లో నా దగ్గర పనిచేసేవాళ్ళు నా పేరు చెప్పుకుని డబ్బులు వసూలు చేసుకొని తినేశారు. స్కీము అయిపోయిన తరువాత వాళ్ళందరికి నేను డబ్బులు ఇవ్వవలసి వచ్చింది. నేను చేస్తున్నటువంటి అన్ని వ్యాపారాలలో కూడా నష్టపోయాను. నాకు నా డబ్బు ఇచ్చే వారుకాదు కాని నేను ఇవ్వవలసిన వారు మాత్రం నా ఇంటికివచ్చి ఇష్టానుసారంగా మాట్లాడేవారు. నా ఇంటికి వచ్చి ఎవరికి ఏ వస్తువు అందితే ఆవస్తువు తీసుకువెళ్లేవారు. నా ఇంటిలోని సొమ్ము అయిపోయింది. బ్యాంకు బ్యాలెన్స్‌లు అయిపోయాయి. నా భార్య తాలుకు మాత్రం ఇచ్చేవారుకాదు. ఒక్క దినాన నా ఇంట్లో బియ్యం లేక నా పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకు భోజనం చేయక సాయంత్రం నా దగ్గరకు వచ్చి ఆకలేస్తుంది. డాడీ! అని చిన్న పిల్లవాడు అడిగే సరికి నా దగ్గరికి తీసుకుని నా గుండెలు బాదుకుని ఏడ్చాను. నా భార్యకున్న అనేక పట్టుచీరలలో ఒక పట్టుచీర 5,000రూ॥ల చీర ఒక కిళ్ళీషాపు దగ్గరకు వెళ్ళి 5,000రూ॥ల చీర 500రూ॥లకు ఇచ్చి ఇంటికి వచ్చి బియ్యం తెచ్చుకొని వంట చేసుకొని భోజనం చేస్తూ ఉంటే అప్పుల వాళ్ళు వచ్చి మీరేమి మానేసుకున్నారు బాగానే తింటున్నారు కదా! అని మా ఇంటికొచ్చి గొడవపడితే అదే కంచంలో చెయ్యి కడిగేసుకుని లోపలికి వెళ్ళిపోయేవాళ్ళము. తినడానికి బియ్యం ఉండేవికావు, 30,000రూ॥లు ఖర్చుపెట్టి మా అబ్బాయికి 2002లో ఫంక్షన్ చేశాను.

అదే అబ్బాయికి 2003వ సం॥లో ఒంట్లో బాగోలేక హాస్పటల్ తీసుకెళ్ళడానికి రూపాయి లేక 3 దినాలు నా బిడ్డ కళ్ళు తెరవలేదు. నా బిడ్డ ఏమైపోతాడో అని భయపడి నా పదవ తరగతి సర్టిఫికెట్‌ను తీసుకెళ్లి ఒక వ్యక్తి దగ్గర 100రూ॥లకు తాకట్టు పెట్టాను. నాబంధువులు, నా రక్తసంబంధీకులు, నా స్నేహితులు ఎవరికి ఏ కష్టమొచ్చినా ముందుగా నా దగ్గరకు వచ్చి డబ్బులు తీసుకెళ్ళేవాళ్ళు. కాని నా ప్రతికూలమైన సమయంలో ఎలా ఉన్నావురా? అని అడిగేవారే కనబడలేదు. నా దగ్గర నుండి డబ్బులు తీసుకెళ్ళిన వారు కూడా కనీసం ఫోన్ చేస్తున్నా ఎత్తేవారు కాదు. రోజురోజుకి నా పరిస్థితి దిగజారిపోతూ ఉండేంది. నవ్వు అనేది ఎలా ఉంటుందో నా భార్య, బిడ్డలు నేను పూర్తిగా మరచిపోయాము. గుండెలు పగిలేటట్టు అరుస్తూ “అల్లాబచ్చావో, అల్లాచ్చావో” అని నేను నమ్ముకున్న నా ‘అల్లా’ నాకు సహాయం చేయలేదు. నేను చదివిన “నమాజులు” నాకు సహాయం చేయలేదు. రంజాన్ నెలలో నేను చేసిన దానధర్మాలు నాకు సహాయం చేయలేదు. ఇంతటి శోధనలో నేనున్నప్పుడు నర్సీపట్నంలో ఒక రౌడీషీటర్ దగ్గరకు వెళ్ళి వడ్డీ అవసరంలేదు. అసలు వసూలు చేసి పెడతారా! అని నేను బతిమాలుకున్నాను. నా డబ్బులు వసూలు చేసి పెట్టండి. మీకు ఎంత కమీషన్ కావాలన్నా ఇస్తాను అని బతిమాలుకుంటే నా పేరు చెప్పుకొని డబ్బులు వసూలుచేసి తినేశారు. చట్ట వ్యతిరేకమైన పనులకు నన్ను వాడుకోవడం జరిగింది. అతను చెప్పినవన్నీ చేస్తే నా బాకీ వసూలు చేసి పెడతాడని అతను ఏది చెపితే అది చేసేవాడిని. ఆ విషయం పోలీసులకు తెలిసి పోలీసులు మా ఇంటికి వచ్చి నన్ను కొట్టుకుంటూ తీసుకువెళ్ళేవాళ్ళు. ఎన్నో కేసులలో ఇరికించాలని చూశారు. ఒక కేసు నిమిత్తం విశాఖ జిల్లాల్లోని చోడవరం పోలీసులు వచ్చి నన్ను కొడుతూ తీసుకెళ్లారు. వారు కొడుతున్న దెబ్బలకి “అల్లా ముజె బచ్చావో! అల్లా ముజె బచ్చావో! అని అరుస్తూ కేకలు వేస్తున్నారు. నా ఒంటిమీద మచ్చలు కనబడకూడదని ఒంటినిండా నీళ్ళుజల్లి మరి కొట్టేవారు. కాళ్ళు, చేతులు చైన్‌తో కట్టి పైన ఒక కొక్కానికి వ్రేలాడదీశారు. ఒక పక్షివలె వ్రేలాడుతుంటే అరికాళ్ళల్లో, అరిచేతుల్లో, పొట్టపై వారి ఇష్టానుసారముగా కొట్టేవారు. వారు కొడుతున్నటువంటి దెబ్బలకు అరుస్తూ, కేకలు వేస్తున్నాను. అయ్యా! నాకేం తెలీదు అని చెప్పి బతిమిలాడినా పరే వినిపించుకోలేదు. వారు కొట్టి, కొట్టి నేను స్పృహతప్పి పడిపోతే కాళ్ళు, చేతులు విప్పి క్రిందకు వదిలేసి వెళ్ళిపోయారు. కదలలేని స్థితిలో, కూర్చోలేని స్థితిలో, పడుకోలేని స్థితిలో ఒక శవంవలె పడిపోయానక్కడ. గుండెలు బాదుకుని ఏడుస్తున్నాను. ఏంటి నా బ్రతుకిలా అయిపోయింది. నేనంటూ జైలుకి వెళితే నా భార్య తలెత్తుకు తిరగలేదు ఉరేసుకొని, ఏదో తాగేసి చచ్చిపోతుంది. నాపిల్లలు రోడ్డుమీద అడుక్కొని తింటారేమో అని బయపడిపోతున్నాను. రాత్రంతా ఏడ్చి ఎడ్చి స్పృహ తప్పిపోయాను.

తెల్లవారుఝామున సుమారు 5,6 గంటల మధ్యలో నా ప్రక్కన అలికిడి అయితే మరలా పోలీసులు వచ్చారేమోనని వణుకుతూ, భయపడుతూ లేచి చూశాను.



వేసిన తాళంకప్ప వేసినట్లే ఉంది. వేసిన తలుపులు వేసినట్లే ఉన్నాయి. లోపల రెండు కాళ్ళు, చేతులు ముడుచుకొని పడుకున్నాను. నా ఎదురుగా తెల్లగోడ ఉంది. ఆగోడ మధ్యలో ప్రభువైన యేసుక్రీస్తు వారి ఫోటో ఉంది. మహిమ క్రీస్తుకు కలుగును గాక! నేనాఫోటో వంకా అలా చూస్తూ ఉన్నాను. ఆ ఫోటో నా ఎదురుగా ఉంది గనుక క్యాజువల్‌గా చూస్తున్నాను. కొద్దిసేపటికి నాకు మూడడుగుల దూరంలో ఒక వ్యక్తి నిలబడి రెండు చేతులు చాపి, నావైపు చూస్తూ కళ్లతో సైగచేస్తున్నాడు. నా దగ్గరికి రా! అని! నేనాయన ముఖం వైపు చూస్తుంటే జాలిగా ఉంది. దీనంగా ఉంది. ప్రేమతో చూస్తున్నాడాయన! ఇన్ని దెబ్బలు ఎలా తినగలిగావురా! అన్నట్టుఉంది ఆయన చూపు. ఇంత నరకం ఎలా భరించగలిగావురా! అన్నట్టుంది ఆయన చూపు. నేనాయన ముఖంలోకి చూస్తూ ఉంటే ఆయన ముఖంలో నా భార్య నాకు కనబడుతుంది. ఆయన ముఖంలో నా బిడ్డలు నాకు కనబడుతున్నారు. నా బిడ్డలు నా దగ్గరకి వచ్చిడాడీ! ఆకలి వేస్తుంది. నాకు ఒక అర్ధరూపాయి ఇవ్వవా ఐసు కొనుక్కుంటాము అన్నారు. నా బిడ్డలు రాత్రులు గుండెలు బాదుకుంటూ ఒకంటరిగా ఏడుస్తున్నారు. అప్పులు వాళ్ళు వచ్చి నా గుమ్మం దగ్గర నిలబడి బూతులు తిడుతూ ఉంటే తల వంచుకొని కన్నీరు పెట్టుకొని నిల్చుండిపోయే వాడిని. ఆ దృశ్యమే ఆయన ముఖంలో నాకు కనబడుతుంది. నా జీవితమంతా ఆయన ముఖంలో కనబడుతుంటే కన్నీరు పెట్టుకొని, ఏడ్చి ఏడ్చి నేను ముఖం తుడుచుకొని మరలా కళ్ళు తెరిచాను. అప్పటి వరకు నా ముందు చెయ్యి చాపి నిల్చున్న ఆయన నాకు కనబడలేదు. ఎవరో ఇక్కడ నిలబడ్డారే! ఎవరూ అని మొత్తం చుట్టూ చూస్తున్నాను. వేసిన తలుపు వేసినట్టే ఉంది కదా! అని ఆశ్చర్యపోయి చూస్తున్నాను. మరలా ఎదురుగా ఉన్న ఫోటో వైపు చూశాను. గోడ మధ్యలో ఉన్న ఫోటో వంక క్యాజువల్‌గా చూసి ఆశ్చర్యపోయాను. అదే గడ్డం, అదే అంగీ, అదే జుట్టు, ఆ ఫోటోలో ఉన్న వ్యక్తే కదా! ఇక్కడికి వచ్చి నిలబడింది. ఈ తక్కువ జాతి దేవుడు నా ముందుకొచ్చి నిలబడ్డాడేంటి అని అలాగ ఆలోచన చేస్తున్నాను. ఇంతలో నా మనసు నాకు చెప్తుంది. ఆయన తక్కువ జాతివాడయితే పవిత్రమైనవి ఖురాన్‌లో ఎందుకు అతని గురించి వ్రాయబడింది. “యేసుక్రీస్తు” ఒక పెద్ద ప్రవక్త అని “అల్లానే” “ఖురాన్”లో సాక్ష్యం చెప్పాడు కదా! మరి ఆయన తక్కువ జాతివాడెలా అవుతాడు. అని ఖురాన్‌లో ఆ మాటలే నాకు గుర్తుకు వస్తున్నాయి. నిజమే కదా! అని ఆ ఫోటో వంక చూస్తూ కొద్దిసేపటి ఆయనను అడిగాను. నీవు నిజంగా భూమి మీద ఉన్నావా! నాకు సహాయం చేయడానికి వచ్చావా! నీవు ఉంటే పోలీస్ స్టేషన్ నుంచి నన్ను బయటకు పంపించు నువ్వు ఉన్నావని నమ్ముతానయ్యా! నువ్వు సహాయం చేసేవాడివని నమ్ముతానయ్యా! అని కన్నీళ్ళు పెట్టుకుంటూ ఆ ఫోటో వంక చూస్తూ అడుగుతున్నాను “నాకు మొఱ్ఱ పెట్టుము నీకు ఉత్తరమిచ్చెదను. రక్షింపకుండునట్లు నా హస్తము కురుచకాలేదు. విననెరక ఉండునట్లు నా చెవులు మందము కాలేదు నిజముగా నాకు మొఱ్ఱపెట్టువారికి నేను సమీపముగా ఉంటాను”. అని చెప్పిన ఆ దేవాది దేవుడు ఆ దినమే నా పక్షాన

వ్యాజ్యమడాడాయాన. ఏ CA నన్ను పట్టుకొని కొట్టాడో, ఏ CA అయితే వీడికి మంచినీళ్ళు ఇవ్వవద్దని చెప్పాడో, అదే CA నా దగ్గరకు వచ్చి ఈ కేసుతో నీకు సంబంధం లేదయ్యా! నీ బట్టలు వేసుకొని నీ ఇంటికి వెళ్ళిపో జాగ్రత్తగా! ఇదిగో నీ ఊరు వెళ్ళడానికి బస్సుకి డబ్బులు తీసుకో అని జేబులో పెట్టి పంపించాడు. మహిమ యేసుక్రిస్తుకి కలుగునుగాక! ఇంటికొచ్చిన తరువాత ఎందుకొచ్చిన బ్రతుకు ఇది! ఎందుకొచ్చిన జీవితం ఇది! నా భార్య, నా బిడ్డలకి భోజనం కూడా పెట్టలేకపోతున్నానే! ఎంతకాలం పగలు అప్పులవాళ్ళు, రాత్రులు పోలీసువాళ్ళు నా ఇంటిచుట్టూ తిరుగుతూ ఉంటారు. ఎంతకాలం దాక్కొని బ్రతుకుతాను. ఈ బ్రతుకు ఎందుకొచ్చిన జీవితం ఇది! నేను ఉరివేసుకొని చనిపోవాలి అని అనుకున్నాను. మరుసటి రోజు ఉదయాన్నే బయటకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఒక వ్యక్తి నన్ను పిలిచి ఒక పత్రిక చేతిలో పెట్టి నువ్వు ఇంటికి వెళ్ళి చదువు. దీన్ని చింపవద్దు. నేను ముస్లింగా ఉన్నప్పుడు నాకెవరైనా పత్రిక ఇస్తే ప్రక్కకు వెళ్ళి చింపేసి పారేస్తూ ఉండేవాడిని. చింపవద్దు అంటాడేంటి ఈయన అని ఆశ్చర్యపోయాను. ఇంటికి వెళ్ళి చదివితే ఆ పత్రికలో నా బ్రతుకంతా కనబడుతుంది. యోబబు గురించి బైబిల్‌లో వ్రాయబడిన సంగతులన్నీ అందులో ఉన్నాయి. ఆ యోబు గురించి చూస్తుంటే నా బ్రతుకే కనబడుతుంది. నా భార్య, నా బిడ్డలు, నీ జీవితం అందులో కనబడుతుంది. కన్నీళ్ళు పెట్టుకుంటూ చదివాను. ఆ మాటలకు అర్థాలు తెలీక ఒక చర్చ్‌కి వెళ్ళి ఈ కాగితానికి అర్థం చెపుతారా! అని అడిగాను. యేసయ్య మిమ్మల్ని పిలుస్తున్నారండీ! అని యేసయ్య గురించి అనేక విషయాలు చెప్పారు. అవన్నీ తెలుసుకొని ఇంటికొచ్చి యేసయ్యా! నీవు నిజంగా నాకు సహాయం చేస్తే నీ పేరే చెప్పుకుంటానయ్యా! నీకొక సాక్షిగా నిలబడతానయ్యా! అని కన్నీరు పెట్టుకొని ప్రార్థన చేయడం మొదలు పెట్టాను. నా ఇంట్లో నాభార్య, నా బిడ్డలకి తెలుస్తుందేమో నేను చర్చికి వెళుతున్నాను. ప్రార్థన చేసుకుంటున్నానని! బాత్రూమ్‌లోకి వెళ్ళి ప్రార్థన చేసుకున్నాను. ఒంటరిగా రాత్రుళ్ళు మేబమీదకి వెళ్ళి కన్నీళ్ళు విడచి యేసయ్యా! నాకు సహాయం చేయవా! కన్నీళ్ళు తుడవ్వా! అని గుండెలు బాదుకుంటూ ఏడుస్తే ప్రార్థన చేసుకొనేవాడ్ని. మూడేసి దినాలు ఒక గదిలోకి వెళ్ళిపోయి ఏమీ తినకుండా గుండెలు బాదుకుంటూ "యేసుప్రభువా"! అని ప్రార్థన చేసుకుంటే, బైబిల్ చదువుకుంటూ ఉండేవాడిని, మూడు దినాలు ఉపవాస ప్రార్థన చేసి బయటకొచ్చే సరికి ఏ వ్యక్తుల దగ్గరకయితే వెళ్ళి నాకు వడ్డీలు వద్దు అసలు ఇవ్వండి మీకు ఉత్తినే ఇచ్చాననుకుంటా అని కన్నీళ్ళు పెట్టుకుంటూ బతిమాలుకున్నా నాకివ్వలేదు. కాని "యుద్ధం యెవాహిదే"! అని నా పక్షాన ఆయన యుద్ధం చేశాడు. నాకు అనేకులు డబ్బులు తెచ్చి యిచ్చేవారు. నేను కుడిచేత్తో తీసుకొని నేన ఇవ్వవలసిన వారికి ఎడమచేతితో ఇస్తు ఉంటే ఆకాశంలో మబ్బు విడిపోయినట్లుగా నా అప్పులన్నీ తీర్చాడాయన! మోకాళ్ళు వంచి యేసయ్యా! అని కన్నీళ్ళు పెట్టుకుంటూ ఉంటే "నీ చింత యావత్తు నా మీద మోపూడి"! అని చెప్పిన దేవాది దేవుడు, ఆశ్చర్యకరమైన కార్యాలను నా గృహంలో చేస్తుండేవాడు. ఏ మనుష్యులైతే నన్ను బూతులు



తిట్టారో, డబ్బులు తీసుకొని వెళుతూ వాళ్ళే సిగ్గుపడి నన్ను పొగుడుతుండేవారు. ఇది నా బ్రతకేనా! అని ఆశ్చర్యపోతుండేవాణ్ణి. నేను చర్చ్‌కి వెళుతున్నానని తెలిసి మసీదులో అందరు నా ఇంటికొచ్చి గొడవగొడవ చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు. చంపాలని చూశారు. పోలీసుకేసుల్లో ఇరికించాలని చూశారు. "నీకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుధము వర్ధిల్లదు. నీ శత్రువులు నీ పాద ధూళిని కూడా తాకలేరు"! అని చెప్పిన దేవాదిదేవుడు ఆనాటి నుండి కూడా ఆయన దూతల రెక్కల చాటున దాచి కాపాడుకున్నాడాయన! నేను ప్రార్థన చేస్తున్నాను. చర్చ్‌కి వెళుతున్నాను. అన్నవిషయం నా భార్యకు తెలిసి ఏ దేవుడైతే ఏమండీ! ప్రతికూడమైన సమయంలో వచ్చినవాడే నిజమైనదేవుడు. ప్రతికూల సమయంలో కన్నీళ్ళు తుడచిన వాడే నిజమైన దేవుడు. ఈ రోజు మనం గుప్పెడు మెతుకులు తింటున్నామంటే ఆయన ఇస్తున్నదే కదా! నేను ప్రార్థన చేస్తాను. అని నాతో పాటు నా భార్య బిడ్డలు కూడా ప్రార్థన చేయడం మొదలు పెట్టామో దేవుడు బలమైన ఆశీర్వాదాలు మాకిచ్చాడు. ప్రతికూలమైన కుటుంబం అంతా ఎప్పుడైతే ప్రార్థన చేయడం మొదలు పెట్టామో దేవుడు బలమైన ఆశీర్వాదాలు మాకిచ్చాడు. ప్రతికూలమైన సమయంలో కేజీ బియ్యం ఇవ్వడానికి రాని నా బంధువులు, నా స్నేహితులు, నా రక్త సంబంధీకులు, నా మతపెద్దలు నేను చర్చ్‌కి వెళుతాన్నానని తెలిసి అడగడానికని వచ్చారు! "కలిసిపోయావా" అని ఎన్నో మాటలు నన్ను అంటుండేవారు. ఇప్పుడు నేను గుర్తొచ్చానా! ఇంతకాలం ఏమౌపోయారు మీరు నా కులం నాకు కూడు పెట్టలేదు, నా మతం నాకు మార్గం చూపించలేదు. నాప్రతికూలమైన సమయంలో నాకు ఆదరణ ఓదార్పు ఇవ్వలేదు. ఆరోజు నేను బ్రతికున్నానంటే ఆయన ఇచ్చిన ఉచితమైన కృప అని నేను చెపితే చివరిగా మా అత్తగారు, మామగారు ఊరి నుంచి వచ్చారు. మీరు మాకిచ్చిన మీ ఇల్లు మీకు ఇచ్చేస్తున్నాం, మీ కాగితాలు మీరు తీసేసుకోండి అని నా భార్య తీసుకెళ్ళి అమ్మ, నాన్న గారికి కాగితాలిచ్చేసింది. ఆ రాత్రి గుండెలు బాదుకుంటూ అటిగాను నేను, యేసయ్యా! ఉన్న ఇంటి ఆధారం పోయింది. ఎక్కడికి వెళ్ళమంటావయ్యా! అంటే ఆ రాత్రి ప్రభువు నాతో మాట్లాడాడు. "నా కుమారుడా నా కాడి ఎత్తుకో! భూదిగంతముల కొరకు నా సాధనంగా నిన్ను నిలబెడుతున్నాను" యేసయ్యా! అని ఏడ్చాను. మరుసటి రోజున విశాఖపట్టణం నుంచి ఒక ఫాస్టరు గారు వచ్చిమేము ఒక బైబిల్ కాలేజ్ పెట్టాం. నీవు బైబిల్ కాలేజికి వస్తావా! ట్రైనింగ్ ఇస్తాం అని అడిగారు. R.T.C కాంప్లెక్స్ నుంచి బైబిల్ కాలేజీకి వెళ్ళడానికి ఆటోకి డబ్బులు లేక నా చిన్న పిల్లలను తీసుకొని నడుచుకుంటూ వెళ్ళాను నేను ఒక సం॥ ట్రైనింగ్ అయిన తరువాత ఆయన ఆశీర్వాదం, ఆయన అభిషేకం, ఆయనకృప, ఆయన ప్రేమ నాకిచ్చారు. మనిషి మనిషిగా ఎలా బ్రతకాలో నేర్పించారాయన! మనిషి ఎలా ప్రేమించాడాయన గతించిన దినాలలో నేను ఒక మనిషినే అనుకున్నాను. కాని యేసుక్రీస్తు పాదాల దగ్గరకు వచ్చిన తరువాత ఎలాగ జీవించాలో నేర్పించాడాయన. దేవుడు మమ్మల్ని బహుగా ఆశీర్వాదించాడు. 2003వ సం॥లో సెప్టెంబరు 24వ

తారీఖున యేసయ్య నన్ను దర్శించి తన రెండు చేతులు చాచాడు. 2005వ సం॥లో సేవకు సమర్పణ చేసుకొని ఆయన కాడి ఎత్తుకున్నాను. బలమైన అభిషేకంతో ఈ రోజున దేవుడు కాళీలేని పరిచర్యకు వాడుకొంటున్నాడు. సుమారుగా 500 చర్చీలలో సాక్ష్యం, ఆయన వాక్యం చెప్పుకొనే అదృష్టం నాకిచ్చారు యేసయ్యా. నా కుటుంబంలో ఎవరికి లేని ఖ్యాతి, ధన్యత, గౌరవము ఈ రోజు యేసయ్య నాకిచ్చారు. ఎవరైతే నన్ను ఛీ అన్నారో ఈ రోజు వారు సిగ్గుపడుతున్నారు. నాభార్య చేసే ప్రార్ధన ఈ రోజు నన్ను ఆయన సేవలో వాడుకంటుంది. లక్షాధికారిగా ఉండి, చేతినిండా ఉంగరాలు ధరించి తిరుగుతూ ఉన్నప్పుడు కూడా లేని గౌరవము, ఆత్మ నెమ్మదిని పొందుతున్నాను. నిజమైన ఆత్మనెమ్మది, మనశ్శాంతి అంటే ఎట్లా ఉంటుందో "యేసుక్రీస్తూ" ను నా రక్షకునిగా అంగీకరించిన తరువాత నేను పొందుకున్నాను. ఆ మహిమా స్వరూపి ఆయన రక్తంలో కడిగి ఒక మనిషిగా మార్చాడాయన. మహిమ యేసు ప్రభువుకే కలుగును గాక! నన్ను దీవించిన యేసయ్య ఈ దినమున నిన్ను ఆశీర్వదించబోతున్నాడు. ఆ మహోన్నతుడైన దేవుడు ఈ దినం ఈ క్షణమే నిన్ను కూడా ఆశీర్వదించబోతున్నాడు. మహోన్నతుడువైన దేవా! సర్వోన్నతుడువైన ప్రభువా! నా సేవను ఆశీర్వదించారు. పేరు పెట్టి పిలిచారు. ౖపభువా ఎవరికి లేని అదృష్టాన్ని నాకిచ్చారు. స్తోత్రం. ఇదిగో నీ ప్రియ చిడ్డలు ప్రభువు కన్నీళ్ళతో, నిందలతో, అవమానాలతో, రోగాలతో, గుండెల్లో బాధను చెప్పుకోలేక బిడ్డలున్నారయ్యా! తండ్రి ఈ దినం. ఈ క్షణమే బిడ్డలను ఆశీర్వదించండి! ఈ క్షణమే బిడ్డలను స్వస్థపరచండి! మీ బలమైన ఆశీర్వాదాలను ఈ బిడ్డలకు విడుదల చేస్తున్నాను. మీ బలమైన అభిషేకాన్ని ఈ బిడ్డలకు విడుదల చేస్తున్నాను. Release is the power in the name of the jesus. Release the power in the neme of jesus. యేసు నామంలో స్వస్థత విడుదల చేస్తున్నాను. యేసుక్రీస్తు నామంలో సంపూర్ణ ఆరోగ్యాన్ని విడుదల చేస్తున్నాను. Release the power in the neme of jesus. పరిశుద్ధాత్ముడా, నీ నూతన శక్తిని ఈ బిడ్డలకు విడుదల చేస్తున్నాను. మీ కృప, కనికరం, నీ మహిమా ఐశ్వర్యములు ప్రతి అవసరములను తీర్చండి. క్రీస్తు యేసు నామంలో ప్రార్ధించి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తూ బతిమాలి వేడుకొనుచున్నాను తండ్రీ! ఆమేన్!



## 58. తొందర చేసే క్రీస్తు ప్రేమ

**- హైడా బెకర్**

హైడా బెకర్ తన జీవితాన్ని క్రీస్తుకు అంకితం చేస్తూ దేవుని ప్రేమ ఎట్టిది? ధన్యతల ద్వారా ప్రేమను పేదవారిలో క్రీస్తు ప్రతి బింబాన్ని చూస్తు చేస్తున్న అద్భుత పరిచర్యలో నేడు 7000 మంది ఆఫ్రికా మరియు ఇతర ప్రాంతాల్లో అనాధులు ఆదరణ పొందుట ఆశ్చర్యం కల్గిస్తుంది. ఇండోనేషియా, హాంకాంగ్, లండన్ వీధుల్లో క్రీస్తు ప్రేమను చాటిన యవ్వన బాలిక



ప్రభుని దర్శనం పొందింది. ఇంగ్లాండులో గణనీయమైన పేరెన్నిక గలి విశ్వవిద్యాలయంలో డాక్టరేటు డిగ్రీపొందింది. అపొస్తులుల కార్యాలలో 2 అధ్యాయంలో గల ఉజ్జీవజ్వాలలచే దహించబడి ఆ జ్వాల ప్రేమ జ్వాలగా ప్రభువు పిలుపుకు లోబడి ఆఫ్రికాలో మొజాంబిక్ ప్రాంతంలో నేడు భర్తతో కలిసి గణనీయమైన సేవలందించుచు విలువైను ఆత్మీయ పాఠాల్ని పుస్తకరూపంలో వెల్లడించింది. ముఖ్యంగా ఈ మూడు పుస్తకాలు విశ్వాసుల ఆదరణ పొందాయి. ఐడా జీవితాన్ని ప్రభావితం చేసిన బైబిలు వాక్యాలు మత్తయి సువార్తలో కొండమీద ప్రసంగము (మత్తయి : 5:1-12) ధన్యతలు విలువైన ధన్యత 2 కొరింథి 5: 14-15 "క్రీస్తు ప్రేమ మమ్ముబలవంతం చేస్తుంది. జీవించు వారిక తమ కొరకుకాక తమనిమిత్తము మృతి పొంది తిరిగి లేచిన వాక్కు కొరకే జీవించుటకకు ఆయన అందరి కొరకు మృతిపొందెనని నిశ్చయించుకొనుచున్నాము. ఐడా కృపప్రార్థన "నా సేవ నీకే సమర్పిస్తున్నాను. నా జీవితమునాది కాదు. నీదే నా ఊపిరికూడా నీ ప్రేమ బహుమతి నాకు గల ఘనత మహిమ కేవలము నీవే. నా జీవితము రచన, సాక్షము ద్వారా అనేకులు ప్రేమతో పేదలను ఆదరించు కృపనీయండి. ఆమెన్ ఐడా తన సేవాజీవితాన్ని 1980 నుండి ఆరంభించింది. భర్త రోలాండ్‌గారు, ఎలీషా జేమ్స్ క్రిస్టరిన్ జోయి తన ఇద్దరి బిడ్డలతో కలసి ఈ సేవలో సాగిపోతుంది. శారా అనే ఆత్మీయ బిడ్డ పుస్తక రచనలో సహకారాన్నిస్తుంది. ఐడా భర్త గొప్ప విశ్వాసి చైనాలో జన్మించారు. బాల్యంలో క్రైస్తవులు మాటల్లో చెప్పలేని హింసలు పొందుటను గూర్చి బాల్యంలో దుఃఖపడేవాడు వారి తాతగారు మంచి అనుభవాలతో పుస్తకాలు రచించేవారు. ముసుగు మాటున దర్శనాలు అవి చదివినా రోలాండ్ దేవుని గూర్చి సేవగూర్చి తెలుసుకోగల్గారు. ఎందరో అభాగ్యులైన పేద వారి పట్ల తాతగారి అవధులు లేని ప్రేమ పట్ల రోలేండ్ పసిహృదయం ప్రేమతో తపించేది నిర్లక్షం చేయబడిన దీనుల పట్ల తాతగారి దయ పరవశుణ్ణి చేసేది. వీరికి దయ, ప్రేమ అనే ఐశ్వర్యాన్ని ఎందరికో పంచేవారు. ఆభాగ్యం లభించిందని ఆనందించేవాడు గుండెలోతుల్లో నిజక్రైస్తవ్యమెట్టిది? అన్ని ఆలోచించే రోనార్డ్ జీవితంలో 1970లో ఐడా బేకర్‌తో అపూర్వ స్నేహితురాలిగా పరిచయం దేవుని సంపూర్ణ చిత్తమని నమ్మాడు. అది అమెరికాలో కాలిఫోర్నియాలో సండేస్కూలు తరగతులలో 6వతరగతిలో నున్న ఐడా టీచరుగారు ఐడాకు దేవుని పట్ల అపారప్రేమకు ముచ్చట పడేవారు. చివరకు ఆటీచరుగార్కి ప్రియమైన కోడలిగా రోలేండ్‌ను వివాహం చేసుకోగల్గింది. వేర్వేరు దేశాలలో విభిన్న సంస్కృతిలో నున్న వారికి చేయూతనివ్వాలన్న బలీయమైన వాంచ ఆమెలో నిరంతరం ఆరని జ్వాలగా రగిలింది. రోలాండ్ ప్రప్రధమంగా ఐడాను చూడగానే

ఆమెలో స్వచ్ఛమైన తాజా గులాబీ పసిపాపవంటి అందం కన్పించింది. పవిత్రత నిండిన ముఖవర్చస్సులో క్రీస్తు రూపం కన్పించింది. ఆమె తన సాక్షంలో 16వ ఏట పరలోక దర్శనాన్ని పొందింది. దైవ సందేశాన్ని అందుకున్నది. ఆసియా, ఇంగ్లాండు, ఆఫ్రికా వెళ్ళి పేదలమధ్య సేవ చేయాలన్న క్రీస్తు పిలుపుకు లోబడింది. ఆమె తన నిర్ణయాన్ని ఎన్నడూ వెనక్కి తీసుకోలేదు. ప్రతి పరిస్థితిలో క్రీస్తు చాలును అని భావించింది. పరిపూర్ణుడైన క్రీస్తును నమ్మింది. నమ్మిన సత్యాన్ని ప్రకటించింది. దేవుడే నడిపించి ప్రతి అవసరములను తీర్చగలరని ఆశతో గడిపింది. దేవుని సన్నిధిలో ఆరాధిస్తూ తీయని గొంతెత్తి గంటలతరబడి ప్రార్ధించే వేళల్లో తన్నుతాను మరిచిపోయేది. ఆ సమయాల్లో క్రీస్తు స్వరంలో బోధించే సందేశాలను అభాగ్యులపై  అపారప్రేమను కనపర్చేది. ఎందరో విమర్శకులను నిరుత్సాహపర్చేవారిని ఉపేక్షిస్తూ క్రీస్తును చూస్తూ సాగిపోయేది. (రోమా : 14:17) దేవుని రాజ్యాన్ని ముందుగా వెదకాలనియు అదినీతి సమాధానం పరిశుద్ధాత్మ యందలి ఆనందం నిస్తుందని భావించి పసిపిల్లల విశ్వాసంలో భూమిపై పరలోకానుభవాన్ని అనేకులకు అనుభవంలోకి తేగల్గింది. ఆమె భర్త రోలెండ్ ఐడా అనుభవాల ద్వారా క్రీస్తు నేర్పిన ధన్యతల అర్ధాన్ని నేర్చుకోగల్గానని సగర్వంగా సాక్షమిస్తారు. ఐడా ఆరంభ సేవ ఐడా రోలెండ్ల పెండ్లి తర్వాత రెండు వారాల్లో ప్రయాణ టికెట్లుతో పాటు కేవలము 30డాలర్ల సొమ్ముతో విదేశాల్లో సేవను ఆరంభించారు. నేటికి 38 సంవత్సరాలు ధన్యతలలో యిమిడిన సంపూర్ణ భావాల్ని గ్రహించి ధన్యుల మయ్యామని చెప్తారు. వీరి జీవితాల్లో వీరు బోధకులు ఉపాధ్యాయులుగా కాక దేవుడే వీరికి ఉపాధ్యాయుడై బోధించిన విలువైన పాఠాలు విధేయత వినయములో దేవుని చిత్తాన్ని సదా అన్వేషించారు. దైవ చిత్తాన్వేషకులకు దేవుని రాజ్యం వెదకువారికి ఐడా అనుభవాలన్నీ దేవుని పరిపూర్ణత విశ్రాంతి ప్రేమ సాహచర్యము దేవుడిచ్చు జవాబులు గూర్చిన జ్ఞానవగాహన కల్గిస్తాయి. ఐడా రచనానుభవాలన్నీ గొప్ప కాంతి పుంజమై సమృద్ధిగా దివ్యకాంతిని వెదజల్లుతాయి అవి విలువైన ఆధ్యాత్మిక సంపదల నిధులే ఆదేవుని రాజ్య మహిమను పొందుటకు ఆ రాజ్య ప్రభావము భూలోకమునకు దిగివచ్చుగాక అన్నట్లు ఆ దేవుని హృదయాలోచనల్ని అవగాహన చేసుకోగల దర్పణాలే వీరి రచనాభావాలు వీరు ఎక్కువ సేవ చేసిన ప్రాంతము మెజాంబిక్ ఈ ప్రాంతంలో సేవా ఫలితాలు గణనీయమైనవి వినయము, ప్రేమ, శక్తికి నిలయాలు వీరిని చూడాలని ప్రజలు గుంపులుగా వస్తారు. జయప్రధంగా కొనసాగు విచ్చేసినవారు క్రీస్తు ప్రేమకు ప్రతినిధులయ్యారు. ఐడా స్నేహితులు వీరి సేవను చూడాలని అమెరికా నుండి వచ్చి వీరితో కలిసి సేవ చేయదలచారు. వీరంతా సేవచేసి తిరిగి వెళ్లిపోవునప్పుడు చాలా



దుఃఖపడ్డారు. ఎందుకనగా మేము యేసును దూరము చేసుకుంటున్నాము క్రీస్తు పేదవారైన జాలరులతో సేవ చేసారు. ఆరోజులు అనుభవంలోకి వచ్చాయన్నారు. క్రీస్తు గొప్ప సందేశాలను అపారశక్తి సంపదను వెలుగులోకి తెచ్చారని ఐడా కుటుంబాన్ని ప్రశంసించారు. క్రీస్తు సేవ ఇదేనని గ్రహించారు. ఐడా ఆమె భర్త వారిసేవాకాలాన్ని మూడు భాగాలుగా విభజిస్తే రెండు భాగాల కాలము మెజాబిన్ ప్రాంతంలోను ఒక భాగం కాలము విదేశాలలో గడిపేవారు. వివిధ దేశాలలో వారి సేవా పరిచర్య గూర్చి సాక్షం చెప్పుచూ క్రీస్తు ప్రేమను సువార్తగా తెల్పుచు వధువు సంఘాన్ని క్రీస్తు కొరకు సిద్ధపర్చేవారు. వారి ఘనత గూర్తింపు కోరుకొనేవారు కాదు పేదల ప్రేమను వారి అవసరతలను గుర్తించు ఆకలిదప్పులు తీర్చుటయేవారి జీవితలక్ష్యం అనేక గొప్ప దేశాలలో ప్రజలు వారి ఆత్మీయ పేదరికాన్ని గుర్తించని వారిగా నుండగా నిజమైన పేదలు వారు ఆత్మీయంగా శారీరకంగా అతి పేదలమని పూర్తిగా గ్రహించగలరని ఐడా సేవలో గుర్తించారు. ఐడా భర్త రోలాండ్‌గారి రాండీకర్క్ అనే ప్రవచనము చెప్పు భక్తునితో పరిచయమయింది. అది ఒక పెద్ద చర్చి ఆవరణము వెనుక బెంచీలో కూర్చుని ప్రసంగం వినాలని ఆశించింది. దహించు అగ్నిని గూర్చి మాట్లాడుచున్నాడు. ప్రసంగము పూర్తి కాకుండగానే పరుగెత్తి వేదిక చేరిన ఐడా గూర్చి ప్రవచనము చెప్పారు. అమ్మా నీకు సేవకై మెజాంబిక్ దేశము కావాలా? ఆ స్థలంలో ప్రభువునిన్ను బలంగా వాడుకోదలచారు. గ్రుడ్డివారు చూస్తారు. కుంటివారునడుస్తారు, చెవిటివారు వింటారు,  చనిపోయిన వారు బ్రతుకుతారు, పేదలు సువార్త వింటారు. నీకు సమ్మతమేనా? వెంటనే ఐడా తన అంగీకారాన్ని తెల్పి తలవంచి దేవుని ఆరాధించి ఘనపరచింది. ఆత్మాభిషేకంలో నిండినదై లేచి నడువశక్తి లేనిదైనది. అదే ఆత్మీయశక్తి నేటికి ఆమె కల్గిఉంది. చివరకు ఆ ప్రాంతంచేరింది కొంతకాలము ఆ ప్రాంతంలో గడిపాక ప్రవక్త తెల్పిన స్థలములో అనాధలు బాధలోనున్నారు. వాళ్ళనివాస స్థలాలు హస్టలు తుపాకీగుళ్ళ ప్రభావంతో వినాశ స్థితికి చేరింది. వింతమలేరియా వల్ల ఐడా కుటుంబం చాలా బాధలకు గురయ్యారు. ఐడాకు మూర్ఛలరోగం వల్ల బాధలు ఎదుర్కొంది. 320 మంది అనాధలతో వారి కుటుంబము అష్టకష్టాల పాలయ్యారు. ఈ బాధలన్నింటిలో దేవుని అద్భుత వాగ్దానాలన్నీ నమ్మింది విశ్వాసంతో ప్రభువు ఇచ్చిన స్వస్థత నెరవేరు తరుణం కోసం 1 సంవత్సరము ప్రార్ధించింది. మట్టితో సంఘాలు నిర్మించింది. ఒక రోజు ఐడా ప్రయాణంలో ఒక గ్రుడ్డి స్త్రీని చూచింది. ఆమె అడుక్కుని బ్రతుకుతుంది. రెండు చేతులతో ఆమెను గుండెలపైకి హత్తుకొని ఆహ్వానించింది. ఐడా ప్రార్ధించగానే అరుస్తూ క్రింద పడింది. ఆమె కండ్లు తెలుపు రంగు నుండి బూడిద రంగుగా మారాయి. ఆ తర్వాత మట్టిరంగుకు చేరాయి.

అద్భుతంగా ఆమె స్పష్టంగా చూడ గల్గింది. ఐడా మామ్మా చూడగల్గుతుంది అని గట్టిగా అరిచారు. ఐడా పేరుతో నున్న గ్రుడ్డి వ్యక్తి స్వస్థత పొందుట ప్రప్రథ అద్భుత స్వస్థతగా ఐడా స్తుతించింది. రెండవ వ్యక్తి కూడా 8 సం॥ల నుండి గ్రుడ్డి తనంలో బాధపడే 30 సంవత్సరాల వయస్సు గల స్త్రీ అదే రీతిగా ఆలింగము చేసికొన్న ఐడా ప్రార్థించిన వెంటనే కళ్లల్లో స్వస్థత లభించగా అమ్మా నీవు నల్లదుస్తులు ధరించావు. నేను చూడగల్గు చున్నాను. అని అరిచింది. ఊరివారు, దగ్గరివారంతా ఐడా తల్లికి చూపువచ్చిందదండి అంటూ అరిచారు. రెండవ గ్రుడ్డి వ్యక్తి పేరు ఐడాగా గ్రహించి ఆశ్చర్యపడింది. మూడవ రోజు వెళ్లింది. అది ఒక పాత భవనము సేవలపై గుంటలన్నీ ఉన్న ప్రాంతాల్లో చాపలు పరిచారు. రగ్గులు కప్పి వేదిక సిద్ధపరిచారు ఏదో ప్రమాదము జరుగునట్లుగా ఐడా తలంచింది. దేవుని సువార్తను గంభీరంగా బోధించింది. మనము ఉపయోగించు యుద్ధోపకరణాలు విలువైనవి. ప్రార్థన, వాక్యము, కన్నీరు, పరిశుద్ధాత్మ వీటిలో ప్రతి దినం సర్వాంసకవచాన్ని ధరించాలి. అన్ని బాణాలు వేయు సైతానును గొర్రెల వలెకాక యుద్ధ గుఱ్ఱాలవలె ఎదుర్కోవాలి అని హెచ్చరించింది. ఎవరైనా గ్రుడ్డి వారికి స్వస్థత కావాలంటే వేదిక చేర్చండి అంటూ ఆహ్వానించింది. ఒక్కచిక్కున ఒక గ్రుడ్డిస్త్రీ అడుక్కుని బ్రతికే ఆ పేద స్త్రీ మెల్లగా వేదిక చేరింది ఐడా వెంటనే యేసునామంలో చూడు అని అరిచింది. వెంటనే ఆస్త్రీ క్రిందపడింది. ఇది ఐడా స్వస్థపర్చిన గ్రుడ్డి వారిలో ఈమె మూడవ వ్యక్తి ఆమె ఎదుర్కొన్న ముగ్గురు గ్రుడ్డి వారికి కల్గిన అనుభవమేమనగా తెలుపు నుండి బూడిద రంగుగా కండ్లు రంగు మారుట ఆ తర్వాత మట్టి రంగుకు మారి చూపులభించుట మాత్రమే కాదు ముగ్గురిపేర్లు ఐడాగా ఉండుట చాలా ఆశ్చర్యపర్చింది. అది దేవుని చిత్తమని స్తుతించారు. జర్మనీ దేశంనుండి మిషనెరీగా విచ్చేసిన స్త్రీ ఐడా స్వస్థతలు పేర్లు కళ్లార చూస్తూ ఆ ఊరి వారి సాక్షాలు విని అద్భుతంగా తలంది దేవుని స్తుతించి ఘన పర్చింది. ఆ రోజు ప్రసంగం బదులు ఈ అద్భుతము చూచి స్వస్థపర్చు శక్తినిచ్చిన క్రీస్తును అనేకులు విశ్వసించి ఘనపర్చి ఆరాధించారు. ఐడా ఆరోజు వినయంతో మట్టి నేలపై మోకరించి ప్రభూ నీ వాగ్దానము గొప్పది. నీవు నాకిచ్చిన వాగ్దానం నెరవేర్చారు. నేను చాలా ఆనందిస్తున్నాను. గొప్ప అద్భుతాలు చేయు శక్తిగల కాథరిన్ కౌల్‌మెన్ గారి వలె నా జీవితంలో అద్భుతాలు చేయుటకు సిద్ధంగా నన్ను మార్చుచున్నారా? అని ప్రశ్నించగా ఐడా నీకే స్వస్థత కావాలి. నీవు ఇంకను ఆత్మీయ గ్రుడ్డి తనంలోనేనున్నావు అన్నారు. ప్రభువా నేను మిషనెరీగా ఉన్నాను. నీకే తెలుసుకదా! అని జవాబిచ్చిన ఐడాకు గ్రహింపు కల్గింది. తన చేతులు ఆమె కండ్లపై నుంచి ప్రభువా దయతో నాకండ్లు తెరవండి. వెంటనే ఐడా కండ్లకు గొప్ప దర్శనము



లభించింది. అగ్ర దేశాలలో నున్న ప్రజలను దర్శనములో చూడగా వారంతా బల్ల క్రిందపడిన రొట్టెముక్కలను ఏరుకొనుట చూచింది. వీరంతా పరలోక విందుకు ఆహ్వానించబడి రుచికరమైన భోజనము తినుటకు బదులుగా తెల్లగా పాలిపోయి. ఆహార లేమివల్ల నీర్సంగా నిలిచిన ప్రజలను చూచింది. వారి శరీరాలపై గొప్ప ఖరీదు గల వస్త్రాలకు బదులుగా దిగంబరులుగా కన్పించారు. ఐడా చాలా ఆశ్చర్య పడింది. దీని అర్ధమేమిటి ప్రభువా? అని ప్రశ్నించింది. ప్రభువు జవాబిచ్చారు ఎందరో ఆకలితో వస్త్రాహీనులై పేదలుగా బలహీన స్థితిలో నున్నారు. గ్రుడ్డి వారిగా నున్నారు. నీవు వారిని ప్రేమించుట లేదా? వీరందరికీ పరలోక మన్నా కావాలి. నాకంటిలో నున్న ప్రేమ దయతో వీరిని ఆదరిస్తాను. నీవు కూడా ప్రతిస్థలంలో ప్రతి వ్యక్తికి వారి ఆత్మీయ అవసరములను గుర్తించి పోషించాలి. గ్రుడ్డి వారిని రోగులను చనిపోవు వారిని కుంటివారు అసహాయులు వీరంతా అన్ని స్థలాల్లో ఉంటారు. పచారీకొట్లు, పెద్దషాపులు, పోస్టాఫీసులు ప్రయాణాల్లో దేవుని కార్యాలు చూడలేని వారు కన్పిస్తూనే వుంటారు. అమెరికా ఇంగ్లాండు వంటి అగ్రదేశాలలో కూడా ప్రజలు ఆత్మవిషయమై పేదలుగా నున్నారు. దేవుని పరిచారకులందరూ వీరికి గుర్తించి పరిచర్య చేయాలని దేవుడు కోరుచున్నారని హైడా దర్శనం ద్వారా సందేశం ద్వారా స్పష్టంగా గ్రహించింది. ప్రతి విశ్వాసిని క్రీస్తు ఆయన ప్రేమలో ఆత్మీయ శక్తితో వాక్యంతో పోషించి మంచి బట్టలు ధరింపచేసి దేవుని ప్రేమ కొరకు ఆకలిదప్పులు కల్గి పూర్తిగా దేవుని ప్రేమ కొరకు పూర్తిగా ఆధారపడునట్లు తర్ఫీదు చేసి ఆ తర్వాత ఈ అనుభవాలు లేనివారికి నీ చుట్టూ చూపించి వారికి క్రొత్త అనుభవాలన్నీ కల్గించుటకు నీ ప్రేమ పరిచర్య చేయాలని క్రీస్తు కోరుచున్నారు. ఎడారులలో దప్పిగొన్నవారు చావ సిద్ధమగువారికై సేవచేయుటకు దేవుని ప్రేమ ఐడాను బలవంత పెట్టి ఆయనకు గల ప్రేమతో సేవ చేయాలని నేర్పించి అనేకులకు ఉపకారిగా సేవ చేయు భాగ్యాన్ని హైడాకు ఆ పేదల ప్రాంతంలో పరిచర్యను దేవుడే అందించి సంతోషిస్తున్నారు. దేవుడు వాడుకొనే దైవ సేవకులు ధన్యులు దేవునికే మహిమ ఘనత కల్గుగాక ఆమెన్.



## 59. ప్రార్థన జవాబును ఇస్తుంది

**- లిండ్సే రాబర్ట్**

యిర్మీయా 33:3

"ప్రభూ, నన్నీ చిక్కు నుండి తప్పించు." ఈ ప్రార్థన చేయని వ్యక్తి ఉండరు. అసహాయ స్థితిలో ఆవేదనలో ఎలుగెత్తి చేసే ప్రార్థన

లకు ఫలితము లభించుట తప్పదు. కలలు నెరవేరని సమయాల్లో కన్నీటితో చేయు ప్రార్థనలు మన మనోభావాలను నేరగా దేవుని హృదయానికి అనుసంధానం చేయగల శక్తి భారంతో చేయు ప్రార్థనలే.

ప్రభూ, ఈ పరిస్థితులలో నీ మనసులో నా పట్ల గల ఉద్దేశ్యము ఏమీ? అని ఆందోళన పడుట సామాన్యమే. అమెరికాలో యిద్దరు దంపతులు దేవుని సేవ చేయాలని చాలా ఆరాటముతో ఆరంభించారు. వారు మిషనరీలుగా ఆఫ్రికా వెళ్ళారు. కష్టపడి సేవ చేయసాగారు. అనుకోని రీతిగా అతని భార్య ఆరోగ్యం క్షీణించింది. ఆ ప్రాంతంలో ఉండాలంటే చాలా క్లిష్ట పరిస్థితులు ఏర్పడగా తిరిగి అమెరికా వచ్చేశారు. ఒక రాత్రి భర్త ఎలుగెత్తి నిరాశతో ప్రార్థించాడు.

"మేమంతా ఆశతో నీ సేవ చేయాలని తలస్తే దుఃఖంలో వెనుతిరుగు దుస్థితి ఏర్పడింది. ఇపుడు మా కర్తవ్యం ఏమి? మా జీవితాల పట్ల నీ చిత్తమేమిటి?" దేవుని జవాబులు చాలా స్పష్టంగ చేరింది.

"నీ ఒప్పందము నెరవేర్చుట కాక ప్రత్యేక ప్రణాళిక ఉంది. నీ సేవ ద్వారా అనేకులు ఆత్మీయ బలాన్ని పొందవచ్చు. నీ తండ్రి వ్యాపారంలో చేయూతనిచ్చి, ఆ సొమ్మును మిషనరీలకు పంపు. వెళ్ళెదవా లేక పంపెదవా? నినాదాన్ని గుర్తుంచుకో.

"యుద్ధరంగంలోనున్నవారితో పాటు, కాపలా కాయువారికి జీతమిచ్చువాడనను నేనే" అన్న దేవుని మాటలు పనిచేశాయి. మంచి జవాబుకై దేవుని స్తుతించాడు. ఆ తర్వాత వాళ్ళ నాన్నగారు చేయు వ్యాపారంలో ప్రభు రాత్రి సంస్కారము లోపు ప్రయోగముచ్చే ద్రాక్షరసము పంపిణీ ద్వారా చాలా డాలర్లు లాభాన్ని పొందగలిగాడు. ఆ సొమ్ము ఆయా ప్రాంతాలలోనున్న మిషనరీలకు పంపుట ద్వారా ప్రభుని సేవ దిగ్విజయముగా కొనసాగించి దేవుని మహిమపర్చు ధన్యత పొందుచున్నారు. హల్లెలూయ.

అసాధ్యమైనవి సుసాధ్యము చేయగల సమర్థుడు మన ప్రభు యేసే. ఓరల్ రాబర్ట్సుగారు అమెరికాలో ఒక రెహోమా ప్రాంతంలో తిరుగుతూ స్వస్థతలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా గొప్ప పేరు పొందిన దైవజనుడు. ఆయన కుమారుడు రిచర్డు రాబర్ట్. అతని సతీమణి లిండా గణనీయమైన సేవలందిస్తూ దేవుని మహిమ తెలియపర్చుచు న్నారు. ఒకసారి లిండా దేవునితో రోజంతా సంపూర్ణంగా గడపాలని ప్రార్థనలో లీనమగుటకు నిర్ణయించుకుంది. ఆమె స్నానాల గదిలో సహితము దేవుని స్మరిస్తున్న సమయంలో "అమ్మా, లిండా, నీ స్వరం నాకు కావాలి" అని వినిపించింది.

"అమ్మా, నా చిత్తము భూమి మీద నెరవేరునట్లు నీ స్వరాన్ని నేను ఉపయోగించు కుంటాను. దానికై ప్రార్థించు" అని ప్రభువు మాట్లాడారు. వెంటనే ప్రభువే ఒక దేశం



పేరు తెల్పి, నీవు ఇండోనేషియా కొరకు ప్రార్థించాలి అన్నారు.

రోమా 8:26

1కు దిన 14:15

కొన్ని వారాలుగా భారంలో ఆ దేశం కోసం ప్రార్థించగా, ఒక వ్యాపారవేత్త తన భర్తను ఆ దేశానికి ఆహ్వానిస్తున్నట్లుగా స్పష్టంగా చూసింది. ఆ తర్వాత రోజుల్లో అనుకోని రీతిగా తన భర్త రిచర్డ్ షూటింగులకై వెళ్ళారు. అది పెద్ద సంఘంలో ఉజ్జీవ మహాసభలు నిర్వహించు సమయంలో లిండాకు భర్త ఫోన్ చేసి మా కార్యక్రమమును తక్షణమే కంప్యూటరు ద్వారా వీక్షించమని చెప్పారు. లిండా తన భర్తను అందంగా అలంకరింప బడిన వేదికపై నిలిచియుండుట చూడగల్గింది. వాయిద్యాల గంభీర స్వరాలన్నీ వినిపిస్తు న్నాయి. కాంతివంతమైన దృశ్యంలో ఆమె కలలో చూచిన వ్యాపారవేర్తను స్పష్టంగా చూచింది. ఆయనే కల నెరవేర్చగా తన భర్తను జకార్తా ప్రాంతానికి ఆహ్వానించారు. రిచర్డ్ సేవ ఆసియా ఖండాలకు ప్రప్రథమంగా ఆహ్వానం పొందుట ఈ భక్తుని ద్వారానే నని లిండా గ్రహించి దేవుడు తన చూపించిన రీతినిబట్టి స్తుతించింది. ఆసియా సంఘంలో ఉజ్జీవము, రక్షణ, స్వస్థత, విడుదలకై దేవుడు తన కొరకు పనిచేసే వ్యక్తులను సిద్ధపరచి వాడుకోగలరని స్పష్టంగా తెలిసింది.

ఇదే రీతిన దేవునికి అందుబాటులో నున్న వ్యక్తులను ప్రభువు వాడుకోగలగనే సత్యం ప్రతి విశ్వాసి గ్రహించాలి.

మత్తయి 6:10

"నీ చిత్తము నెరవేరుగాక అని నమ్మి వారికి క్రొత్త ద్వారాలు సేవార్థము తెరువబడ తాయి." లిండా తన భర్త సేవలో అద్భుతంగా సహకరిస్తూ అనేకులకు అందుబాటులో ఉండూ ప్రభుని ప్రేమిస్తూ విశ్వాసయాత్రలో సాగిపోతుంది.

దేవుడు వాడుకొను ద్వారా ధన్యులు.

## 60. దేవుడు రహస్యంగా సేవించదగువాడు కాడు



**- రిచర్డ్ రాబర్ట్**

సామెతలు 11:30

ఆత్మలను దేవునికై సంపాదించువాడు జ్ఞాని. దేవుని గూర్చి తెలిసికొని ప్రేమించి సేవించు ప్రతి వ్యక్తి ఆయనను గూర్చి పంచుకో వాలి. ఆయనతో మనకున్న సన్నిహిత బంధాన్ని గూర్చి ఇతరులకు సాక్ష్యమివ్వాలి. సువార్తను అతి సులువైన రీతిలో బోధించి భూదిగంతాల వరకు సాక్షులై

యుండాలని దేవుడు, దీనికై మనము తగినవారమనిఎంచుకున్నప్పడు పరిశుద్ధాత్మను మనలో నింపిన ఇత రుల ఆత్మీయ శారీరకఅవసరాలు గుర్తించి, సరిచేస్తూ సున్నితంగా వ్యవహరిస్తూ మన అనుభవాల్ని పంచుకోవాలి. వారి హృదయంలో ఆత్మీయత, జాలి కలిగించాలి. తోటివారిని బెదిరించి, లేదా తలబాది ఈరోజే మారుమనస్సు పొందాలని కంగారు పెట్టరాదు. సిలువ అనుభవం లేనిదే కిరీటం రాదు. డబ్బు లేనిదే వస్తువు రాదు. ఇది ఒక వరము.

**రాబర్ట్ మరియు లిండా ప్రార్థన విజయాలు :**

అనే ఒక కార్యక్రమమును 1997 జూన్‌లో ఆరంభించారు. యేసే 100000 అద్భుతమైన జవాబులను పొందారు. వాటిలో ముఖ్యమైనవి విడుదల, స్వస్థత, సంతానం పొందుట. అది సెప్టెంబరు నెల 1997. జాన్ అనే వ్యక్తికి కడుపులో క్యాన్సర్ వ్యాధి సోకింది. 6 నెలలు బ్రతుకుతారని తెలిపారు. జాన్ విశ్వాసంతో ప్రార్థించాడు. అతని ప్రార్థన దేవుడు విన్నాడో, లేదో అర్థంకాని అయోమయ స్థితిలో ఉన్నాడు. రిచర్డ్, లిండా జాన్ వ్యాధి కోసం దేవుని ప్రార్థించారు. దేవుని గూర్చిన జ్ఞానం లేనందున ప్రజలు నశిస్తారు అనే వాక్యం గూర్చి టి.వి.లో బోధించారు. క్రీస్తును విశ్వసించుట గూర్చిన వాక్యబోధన జాన్ హృదయాన్ని తాకింది. దేవుని ఆశీర్వాదాన్ని, స్వస్థతలను పొందాలంటే వాక్యం నమ్మాలి. వెంటనే జాన్ తన పాత రోత జీవితాన్ని, అలవాట్ల నుండి విడుదల పొంది క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడు. ఆ తర్వాత సంపూర్ణ స్వస్థత లభించింది. సరియైన ఆపరేషన్ కేమొథెరిపి ద్వారా సంపూర్ణ స్వస్థత పొంది దేవుణ్ణి స్తుతించాడు.



**మరొక అద్భుతము :** కేన్సరు వ్యాధి నుండి విముక్తి పొందిన జాన్ అతని భార్యకు బిడ్డలు కలగాలని ఆశించాడు. స్వర్శ లోకం వలన జాన్ బిడ్డలను పొందడం లేదు. భార్యలో కూడా సంతాన యోగం లోపించిందని భావించి ప్రార్థించారు. క్రమంగా టి.వి. ప్రోగ్రాంలో వాక్యాన్ని స్వస్థతానుభవాన్ని తిలకించుటద్వారా వారివిశ్వాసము అధికమైంది. ఏ రకమైన వైద్యము చేయించుకోలేదు. ఎవరినీ డోనర్సును ఆశ్రయించలేదు. అద్భు తంగా జాన్ భార్యకు ఆశ్చర్యం కలిగింది. 2000 సంవత్సరం అక్టోబరు 20వ తేదీ ఆరోగ్యవంతమైన మగబిడ్డను జాన్ దంపతులు పొందారు. అతనికి జాషువా అని పేరుపెట్టారు. జాన్ జీవితంలో స్వస్థత ఒక అద్భుతము కాగా, తనకు జాషువా జన్మించుట మరొక అద్భుతము. దేవునికి అసాధ్యమేదైన కలదా? దేవునికి స్తుతి మహిమ కల్గుగాక... ఆమేన్.